# దేవుడు

## తన లేఖనముల ద్వారా

# మాట్లాడుచున్నాడు



BK 2

## ప్రభువు యొక్క వెబ్‌సైటు నుండి




ఆంథోని ఎ. ఎడ్డీ

# తొలిపలుకులు

## దేవుని రాజ్యము యొక్క జెండా



“నా రాజ్యము యొక్క జెండా చాలా ప్రత్యేకమైనది. ఇప్పుడు అది భూమిమీద అందరికి పరిచయము చేయబడుచున్నది.

భూమి మీద దేవుని ఘనతను గూర్చిన అన్ని అంశములను జరిగించుటకును,
మనిషి నిత్యత్వమును చేరువరకు ఇప్పటినుండి తోడుగా నుండుటకు,
నా రాజ్యము యొక్క జెండా, భూమి మీదనున్న అన్ని దేశములకు తెలియపరచుటకు,
ఘనతకు గురుతుగా,
ప్రయత్నమునకు,
నీతికి,
సత్యమునకు,
సత్యముతోపాటు న్యాయమును సూచించుటకు,
కాలానుగుణమైన ప్రేమ మరియు కరుణను,
ప్రతి హృదయ పరిస్థితినిబట్టి రక్షణతో కూడిన విడుదలను చూపుటకు,
నా పరిశుద్ధుల సమాగమము, ఇప్పుడును, రానున్న రాజ్యమునకు అనుగుణముగాను జరిగించును.

మారుతున్న పరిస్థితులలో నా రాజ్యము యొక్క జెండా, నిరాటంకముగా ఎగురును.
స్థిరమైన పరిస్థితులలో,
దేవుని యొక్క అనుకూల పరిస్థితులలో నిరాటంకముగా ఎగురును.

**లేఖకుని అంశము : ప్రభువైన యేసు నుండి, రెండవ గ్రంథము యొక్క మలిపలుకుల కొరకు 2015 నవంబరు 5 గురువారం 12.04-12.23 మధ్య అందుకొనబడినది.**

# దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు

# ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఆంథోనీ ఎ. ఎడ్డీ

# ముందు భాగంలో

కవరు వివరములు

దీ వెబ్‌సైట్ ఆఫ్ లార్డ్
నుండి
మొదటి పేజీ

**అంత్యకాలమునకైన దేవుని పనులు**

**ద్వారా హెచ్చుగా చూపబడినవి**

# దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడు చున్నాడు

మనిషి యొక్క ప్రయోజనము కొరకు తన హృదయమునకు
సమీపముగా నుండు స్వేచ్ఛాప్రవర్తన వలన
భూమి మీద ప్రతివానికి కలుగు ఫలితము,
తన కృపాకాలమును బట్టి శిష్యులను
సిద్ధపరచుటకు
తన యొక్క సందేశము

## ప్రభువు యొక్క వెబ్‌సైట్ ద్వారా

ఇచ్చట మనుష్యుని యొక్క గమ్యము ఆతని
ముందుంచబడి, తన లేఖనముల
ద్వారా నేర్చుకొని మనిషి
గ్రహింపు లేనివాడుగా కాక,
దేవుడు నిర్ణయించినట్లు
సిద్ధమగుటకు.


**ఆంథోని ఎ. ఎడ్డీ**

(లేఖకుడు)

# Publishing Details

Titles as below are published by : **Firebaptized Publishing, U.S.A.**
through Amazon and Ingram in print (6"x9" Imperial Format) and as eBooks.
Printed in America

The Nine English books (in excess of 1080 items) in Sampler form together with the Telugu Translations (Books 1, 2, 4, 5 & 6) may be be downloaded at www.thewebsiteofthelord.org.nz

These Companion Volumes are each a Part of The End-time Psalms of God

| | Pages | Words | Published U.S.A |
|---|---|---|---|
| 1. GOD Speaks of Return and Bannered | 414 | 86,388 | Dec 2017 |
| 2. GOD Speaks to Man on The Internet | 505 | 131,288 | Aug 2017 |
| 3. GOD Speaks as His Spirit Empowers | 370 | 98,708 | Jan 2018 |
| 4. GOD Speaks to Man in The End-time | 162 | 37,345 | Apr 2017 |
| 5. GOD Speaks in Letters of Eternity | 200 | 47,129 | May 2017 |
| 6. GOD Speaks to His Bridal Presence | 342 | 77,812 | Jun 2017 |
| 7. GOD Speaks to All of His Edifices | 510 | 125,794 | Sep 2017 |
| 8. GOD Speaks of Loving His Creation | 252 | 64,828 | Oct 2017 |
| 9. GOD Speaks Now of a Seal Revealed | 118 | 23,865 | Nov 2017 |

Also printed in NZ by : The Advent Charitable Trust, Hamilton, New Zealand
email via : www.thewebsiteofthelord.org.nz
Visit website for NZ Based titles and covers

Covers, Layout, Manuscripts and series Content ©® Copyright 2008, 2010, 2012, 2014, 2015, 2016, 2017 The Advent Charitable Trust, Hamilton, New Zealand
All rights reserved worldwide.

**Book 2 (English)**

**'Gods Speaks in His Scrolls on The Website of The Lord'**

**ISBN : 978-0-9941100-1-5**

**Paperback Print, 2nd Edition, 548pp NZ A5 size Metric Format**

Manuscripts prepared on a 27 in iMac™©
with the use of Nisus®© Writer Pro.

All trademarks™ and intellectual rights remain the property of their respective owners.

# Printing History

Translation Details
Translated into Telugu
by
**Bro. Vallury Abraham Lincoln**
Lecturer in English (Retd.)
Vijayawada, Krishna Dist., A.P., South India.
Cell : 9949070757

Publishing Details:
**Published in Telugu in 2017 AD**
By The Advent Charitable Trust, Hn, New Zealand
www.thewebsiteofthelord.org.nz

for Print and eBook editions
Under the auspices of
Brother John Annavarapu,
Director:
**REACHING FORWARD MINISTRIES**
D.No. 23-20-7, Mother Theresa Nagar,
TENALI - 522 201, Guntur Dist.,
Andhrapradesh, South India.

Ph: 08644 - 220723, Cell: 99480 38559
email: reaching_4word@yahoo.co.in

**PRINT Bk2 ISBN 978-0-9941100-8-4**
**eBOOK Bk2 ISBN 978-0-9922546-2-9**

Printers:
**SRI MITHRA PUBLICATIONS**
Swimmingpool Road, Gandhinagar, VIJAYAWADA - 520 003.
Ph: 0866 - 2579145
E-mail: srimithrapublications@gmail.com

**ముద్రణా వివరములు**

**తెలుగు అనువాదము :**

**సహో॥ వల్లూరి అబ్రహాంలింకన్**

ఆంగ్లోపన్యాసకులు (రిటైర్డు)

విజయవాడ, కృష్ణాజిల్లా.

ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఇండియా.

సెల్ : 9949070757

ప్రతులకు :

**తెలుగులో ప్రచురణ కర్త :**

**సహో॥ జాన్ అన్నవరపు,** డైరెక్టరు

రీచింగ్ ఫార్వార్డు మినిస్ట్రీస్,

ఇ.నెం. 23-20-7, మదర్‌థెరిసా నగర్,

తెనాలి - 522201, గుంటూరుజిల్లా.

ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఇండియా.

ఫోన్ : 08644 - 220723, సెల్ : 9948038559


ముద్రణ :

**శ్రీ మిత్రా పబ్లికేషన్స్**

స్విమ్మింగ్‌పూల్ రోడ్, గాంధీనగర్, విజయవాడ - 520 003.

ఫోన్ : 0866 - 2579145

E-mail : srimithrapublications@gmail.com

## A Word from Annavarapu

## "REACHING FORWARD MINISTRIES"

It is with great pleasure that I wish to present this book "God Speaks In His Scrolls On The Website of God" in Telugu, a regional language in South India. It is initially scribed, through Divine dictation, by Anthony A. Eddy. We are grateful to this child of God, as he encourages us all to declare our faith in God and for all who read to seek the gifts of God and the establishing of His divine relationship. To this end, we are involved with evangelism in rural and urban areas, church plantings, social development through orphanages, homes for widows, rehabilitation schemes, tribal schools, Street Children's programmes, bore well water schemes and others. Major advances are enabled by The Holy Spirit as a result of the prayers and assistance of Brother Anthony A. Eddy, a willing servant in his taskings within the vineyard of God. His ongoing efforts in visiting India, encouraging our pastoral commitments under the covering of The Lord's ministry, as our beloved God-parents Adrienne J. Eddy and Anthony A. Eddy, are appreciated and our whole-hearted thanks are due to this lovely family. We are thankful to Brother V.A. Lincoln, an elderly man, who translated this book into Telugu. We, in presenting this book, sincerely trust it will be a blessing to all those who read it. May they all delve deeply into these matters for they are of God.

Yours in Him

Brother **John Annavarapu**

Director

Reaching Forward Ministries

Tenali, Guntur Dist.

# విషయసూచిక - ఇవ్వబడిన క్రమంలో...


మొదటి కవరు పేజీ మీది ఫోటో II

దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు III

Printing History V

ముద్రణా వివరములు VI

A Word from Annavarapu VII

1. శత్రువును జయించుట 1
2. మనిషి యొక్క గాఢమైన కోర్కెలు 2
3. ప్రభువు యొక్క వెబ్‌సైట్ 3
4. రక్షణ యొక్క సంభవ క్రమము 6
5. విశ్వాసుల నిమజ్జనము 8
6. జీవితపు అందములు 10
7. ప్రభువు యొక్క రాకడ 12
8. యువకుల క్రీడలు 13
9. ప్రపంచము యొక్క పరిపక్వత 15
10. నీతిమంతుడైన మనిషి 16
11. వార్తాహరుల కాలము 19
12. దేవుని సృష్టి ప్రణాళిక 21
13. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సమాచారము) 22
14. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (నెట్) 24
15. ఒక్కక్షణం పరిశీలిద్దాం 26
16. దేవుని మార్గములు (2) 28
17. స్వేచ్ఛాయుత సమయముల జ్ఞాపకము 29
18. ఒంటరి దినములు 31
19. శరీరము కొరకు మెరుపు సందేశము 33
20. సింహాసనము యొక్క రోజు 35
21. నా ప్రజలకు సమృద్ధి నిచ్చుట 36
22. విపత్తులు కలుగుట 37
23. మానవుని వంశానుక్రమము 38
24. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (కలుగబోవు పొగమంచును గూర్చి) 40
25. దేవదూతల సమక్షము 42

| | | |
|---|---|---|
| 26. | దేవుని జ్ఞానము | 44 |
| 27. | ఆరాధన ఆయుధములు | 46 |
| 28. | చెట్టు నుండి వస్తున్న ఢంకా శబ్దములు | 48 |
| 29. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (కారణము) | 50 |
| 30. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (నిత్యత్వం) | 52 |
| 31. | మనిషికి అంతిమ పిలుపు | 54 |
| 32. | పాపము యొక్క ఫలితము | 57 |
| 33. | ముందుకు పోతున్న మనిషి ప్రయాణము | 59 |
| 34. | ఉన్నతస్థాయి కొరకు ప్రయాణము | 61 |
| 35. | పరిశుద్ధుల పయనము | 63 |
| 36. | గొఱ్ఱెల మందకు ఆహారము | 65 |
| 37. | ప్రభువు స్థావరములు | 67 |
| 38. | ప్రభువు యొక్క ప్రసంగము | 69 |
| 39. | దండయాత్ర మేఘములు | 71 |
| 40. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఉద్దేశము) | 73 |
| 41. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సామర్థ్యము) | 75 |
| 42. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఉనికి) | 77 |
| 43. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ప్రయత్నము) | 79 |
| 44. | నా కృపాదానము | 81 |
| 45. | అంతరంగము యొక్క సువాసన | 84 |
| 46. | అంతరంగము యొక్క పవనములు | 86 |
| 47. | మనిషి యొక్క జాప్యము | 88 |
| 48. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (దానములు) | 90 |
| 49. | గొఱ్ఱెపిల్ల యొక్క పీఠము | 92 |
| 50. | ఒక యువతి యొక్క గమ్యములు | 94 |
| 51. | దేవుని కార్యములు | 97 |
| 52. | ఉరుముల రోజులు | 99 |
| 53. | మనిషి యొక్క అంతిమ జననము | 101 |
| 54. | రాజు యొక్క రాకడ | 103 |
| 55. | దేవుని యుద్దేశము | 105 |
| 56. | గుర్తింపు కలిగిన ఇంగ్లీషు వారి బంగారము | 107 |
| 57. | మనిషి యొక్క ఎదుగుదల విధానము | 116 |

58. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (కారణము) 118
59. ప్రభువు యొక్క బిందుస్థానము (వెబ్‌సైట్) 120
60. ప్రభువు యొక్క వ్రాతలు 121
61. దేవుని న్యాయము 123
62. ఆత్మ యొక్క తైలము 125
63. మనిషి యొక్క నమ్మకము 127
64. ప్రభువు యొక్క విధానము 129
65. ఐక్యతా కెరటము 131
66. ఇంగ్లీషువారి గుర్తింపుగల బంగారము 137
67. యువకుల అడుగుజాడలు 142
68. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (చెప్పుచున్నది) 144
69. గుర్తింపు కలిగిన ఇంగ్లీషువారి బంగారము (3) 146
70. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సేవచేయును) 149
71. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఆహారపు మెతుకులు) 153
72. గొఱ్ఱెపిల్ల జీవగ్రంథము 155
73. ఈనాడు 157
74. దేవుని కార్యకలాపములు 159
75. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఫలితములు) 161
76. మనిషి యొక్క కీటకము 162
77. దఫదఫాలుగా మనిషి స్పందన 164
78. యెరూషలేము యొక్క వర్షము 167
79. సిలువ మీద యాగము 171
80. మనిషి కన్నీళ్ళు 175
81. భూమి మీద దేవతలు 177
82. సిలువ యొక్క నింపుదల 179
83. మనిషి ప్రయత్నముల ఫలితములు 182
84. మనిషి యొక్క లేఖనములు 184
85. ఒక సింహాసనముపై నధిరోహించుట 186
86. దేవుని జ్ఞానము 188
87. మనిషి యొక్క విస్మయము 190
88. కుమారుని జన్మదినము 192
89. దేవుని అలలు 193

| | | |
|---|---|---|
| 90. | మనిషి యొక్క పద ఘట్టనలు | 195 |
| 91. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సాధ్యపరచును) | 198 |
| 91a. | ప్రకటనగ్రంథం దైవిక విశ్లేషణ | 369 |
| 92. | ప్రకటనగ్రంథం 1వ అధ్యాయము | 370 |
| 93. | ప్రకటనగ్రంథం 2వ అధ్యాయము | 375 |
| 94. | ప్రకటనగ్రంథం 3వ అధ్యాయము | 383 |
| 95. | ప్రకటనగ్రంథం 4వ అధ్యాయము | 390 |
| 96. | ప్రకటనగ్రంథం 5వ అధ్యాయము | 394 |
| 97. | ప్రకటనగ్రంథం 6వ అధ్యాయము | 398 |
| 98. | ప్రకటనగ్రంథం 7వ అధ్యాయము | 405 |
| 99. | ప్రకటనగ్రంథం 8వ అధ్యాయము | 409 |
| 100. | ప్రకటనగ్రంథం 9వ అధ్యాయము | 415 |
| 101. | సృష్టికి నామకరణము | 200 |
| 102. | ప్రకటనగ్రంథం 10వ అధ్యాయము | 421 |
| 103. | ప్రకటనగ్రంథం 11వ అధ్యాయము | 423 |
| 104. | ప్రకటనగ్రంథం 12వ అధ్యాయము | 432 |
| 105. | ప్రకటనగ్రంథం 13వ అధ్యాయము | 441 |
| 106. | ప్రకటనగ్రంథం 14వ అధ్యాయము | 455 |
| 107. | ప్రకటనగ్రంథం 15వ అధ్యాయము | 462 |
| 108. | ప్రకటనగ్రంథం 16వ అధ్యాయము | 465 |
| 109. | దేవుని పిలుపు | 202 |
| 110. | నూతన జీవితము | 204 |
| 111. | ఆధ్యాత్మిక విశ్లేషణ ప్రకటనగ్రంథం 17వ అధ్యాయము | 472 |
| 112. | భూమి మీద స్నేహములు | 207 |
| 113. | కోతకాలపు అగ్ని | 209 |
| 114. | ప్రభుత్వముల రహస్యములు | 211 |
| 115. | మనిషి యొక్క కదలికలు | 213 |
| 116. | ధనవాంఛ | 215 |
| 117. | పునరుద్ధరణ దినము | 217 |
| 118. | ప్రేమగల ఆ దేవుడు | 219 |
| 119. | సిలువ నిబంధన | 221 |
| 120. | మార్పు కలిగిన రోజులు | 223 |

| | | |
|---|---|---|
| 121. | ఆధ్యాత్మిక విశ్లేషణ ప్రకటనగ్రంథం 18వ అధ్యాయము | 480 |
| 122. | ప్రకటనగ్రంథం 19వ అధ్యాయము | 487 |
| 123. | ప్రకటనగ్రంథం 20వ అధ్యాయము | 494 |
| 124. | ప్రకటనగ్రంథం 21వ అధ్యాయము | 500 |
| 125. | ప్రకటనగ్రంథం 22వ అధ్యాయము | 509 |
| 126. | భూమిమీద భూతములు | 224 |
| 127a. | దానియేలుగ్రంథం ఆధ్యాత్మిక విశ్లేషణ ఉద్దేశము | 282 |
| 127. | దానియేలుగ్రంథం 1వ అధ్యాయము | 284 |
| 128. | దానియేలుగ్రంథం 2వ అధ్యాయము | 287 |
| 129. | మనిషి యొక్క బలహీనతలు | 226 |
| 130. | మనిషి యొక్క భూప్రకంపనలు | 229 |
| 131. | రాజు యొక్క పైవస్త్రము | 234 |
| 132. | మనిషి యొక్క కదలికలు | 236 |
| 133. | మనిషి యొక్క వ్యర్థఖర్చులు | 238 |
| 134. | దానియేలుగ్రంథం 3వ అధ్యాయము | 298 |
| 135. | దానియేలుగ్రంథం 4వ అధ్యాయము | 306 |
| 136. | దానియేలుగ్రంథం 5వ అధ్యాయము | 313 |
| 137. | దానియేలుగ్రంథం 6వ అధ్యాయము | 319 |
| 138. | దానియేలుగ్రంథం 7వ అధ్యాయము | 325 |
| 139. | దానియేలుగ్రంథం 8వ అధ్యాయము | 332 |
| 140. | దానియేలుగ్రంథం 9వ అధ్యాయము | 346 |
| 141. | దానియేలుగ్రంథం 10వ అధ్యాయము | 351 |
| 142. | దానియేలుగ్రంథం 11వ అధ్యాయము | 356 |
| 143. | దానియేలుగ్రంథం 12వ అధ్యాయము | 361 |
| 144. | మనిషి యొక్క ఆత్మ | 240 |
| 145. | మార్పు పవనాలు | 241 |
| 146. | మనిషి నడత | 244 |
| 147. | మనిషి కొరకు బలంగా వ్రాయబడినది | 246 |
| 148. | మనిషి కొరకైన ప్రేమగల దేవుడు | 247 |
| 149. | మనసు యొక్క గరాటాలు | 248 |
| 150. | కాలము యొక్క మార్పిడి | 250 |
| 151. | ప్రభువైన నేను లేచిన ఆరోజు | 252 |
| 152. | నా ప్రజల యుద్ధము | 254 |
| 153. | ప్రభువు యొక్క అనుగ్రహము(2) | 256 |

| | | |
|---|---|---|
| 154. | మనిషి వైఖరి | 258 |
| 155. | దేవుని శబ్దము | 261 |
| 156. | మనిషి అనుభవము | 262 |
| 157. | ఒక బిడ్డ యొక్క స్థితి | 264 |
| 158. | మనిషి వలన కలిగే కష్టాలు | 266 |
| 159. | మనిషి యొక్క అనాగరిక చర్యలు | 268 |
| 160. | మర్త్యుడైన మనిషి మృతి | 270 |
| 161. | మనిషికి తీర్పు | 271 |
| 162. | నరక ప్రవేశము | 273 |
| 163. | మనిషి యొక్క చంచలత్వము | 276 |
| 164. | ఈయుగపు నా ప్రవక్తలు | 278 |
| 165. | దేవుని సింహాసనములు | 280 |
| 166. | ఇంటర్నెట్ యొక్క నా ప్రజలు | 516 |
| 167. | దేవుని అంగీకారములు | 519 |
| 168. | పరిశుద్ధుల ప్రశ్నలు | 522 |
| 169. | నా ప్రజలను ఒకచోట ఐక్యపరచుట | 528 |
| 170. | మనిషి యొక్క తెరలు | 531 |
| 171. | దేవుని యొక్క తెరలు | 533 |
| 172. | నా వధువు సంఘమును ఇంటికి చేర్చుట | 537 |
| | అదనముగా చేర్చబడినవి (అపెండిక్స్) | 540 |
| | నా లేఖనముల గ్రంథమును గూర్చి సాక్ష్యము | 541 |
| | ఉపోద్ఘాతము | 544 |
| | అంకితము | 545 |
| | కృతజ్ఞతలు | 546 |
| | వ్యక్తిగత విషయము | 547 |
| | పుస్తక పరిచయము | 548 |
| | రచనలోని ముఖ్య అంశముల కొరకు | 549 |
| | రచయిత గురించి | 550 |

# విషయసూచిక

**అకారాది పట్టిక :**


**అ**

45. అంతరంగము యొక్క సువాసన 84
46. అంతరంగము యొక్క పవనములు 86

**ఆ**

27. ఆరాధన ఆయుధములు 46
62. ఆత్మయొక్క తైలము 127
111. ఆధ్యాత్మిక విశ్లేషణ ప్రకటనగ్రంథం 17వ అధ్యాయము 478
121. ఆధ్యాత్మిక విశ్లేషణ ప్రకటనగ్రంథం 18వ అధ్యాయము 486

**ఇ**

66. ఇంగ్లీషువారి గుర్తింపుగల బంగారము 137
166. ఇంటర్నెట్ యొక్క నా ప్రజలు 516

**ఈ**

164. ఈ యుగపు నాప్రవక్తలు 278
73. ఈనాడు 157

**ఉ**

52. ఉరుముల రోజులు 99
34. ఉన్నతస్థాయి కొరకు ప్రయాణం 61

**ఐ**

65. ఐక్యతా కెరటము 131

**ఒ**

50. ఒక యువతి యొక్క గమ్యము 94
85. ఒక సింహాసనముపై నధిరోహించుట 186
18. ఒంటరి దినములు 31
157. ఒక బిడ్డ యొక్క స్థితి 264
15. ఒక్కక్షణం పరిశీలిద్దాం 26

**క**

150. కాలము యొక్క మార్పిడి 250
113. కోతకాలపు అగ్ని 209
88. కుమారుని జన్మదినము 192

## గ


56. గుర్తింపు కలిగిన ఇంగ్లీషువారి బంగారము (1) 107
69. గుర్తింపు కలిగిన ఇంగ్లీషువారి బంగారము (3) 146
36. గొఱ్ఱెలమందకు ఆహారము 65
49. గొఱ్ఱెపిల్ల యొక్క పీఠము 92
72. గొఱ్ఱెపిల్ల జీవగ్రంథము 155


## చ


28. చెట్టు నుండి వస్తున్న ఢంకా శబ్దములు 48


## జ


6. జీవితపు అండములు 10


## ద


77. దఫదఫాలుగా మనిషి స్పందన 164
39. దండయాత్ర మేఘములు 71
12. దేవుని సృష్టి ప్రణాళిక 21
16. దేవుని మార్గములు (2) 28
25. దేవదూతల సమక్షము 42
26. దేవుని జ్ఞానము 44
109. దేవుని పిలుపు 202
51. దేవుని కార్యములు 97
55. దేవుని యుద్దేశము 105
61. దేవుని న్యాయము 123
74. దేవుని కార్యకలాపములు 159
86. దేవుని జ్ఞానము 188
89. దేవుని అలలు 193
155. దేవుని శబ్దము 261
165. దేవుని సింహాసనములు 280
167. దేవుని అంగీకారములు 519
171. దేవుని యొక్క తెరలు 533


## ధ


116. ధనవాంఛ 215


## దా


127a. దానియేలుగ్రంథం ఆధ్యాత్మిక విశ్లేషణ (ఉద్దేశము) 282
127. దానియేలుగ్రంథం 1వ అధ్యాయము 284
128. దానియేలుగ్రంథం 2వ అధ్యాయము 287

134. దానియేలుగ్రంథం 3వ అధ్యాయము 297
135. దానియేలుగ్రంథం 4వ అధ్యాయము 304
136. దానియేలుగ్రంథం 5వ అధ్యాయము 314
137. దానియేలుగ్రంథం 6వ అధ్యాయము 320
138. దానియేలుగ్రంథం 7వ అధ్యాయము 326
139. దానియేలుగ్రంథం 8వ అధ్యాయము 333
140. దానియేలుగ్రంథం 9వ అధ్యాయము 347
141. దానియేలుగ్రంథం 10వ అధ్యాయము 353
142. దానియేలుగ్రంథం 11వ అధ్యాయము 358
143. దానియేలుగ్రంథం 12వ అధ్యాయము 364

## న

162. నరక ప్రవేశము 273
152. నా ప్రజల యుద్ధము 254
21. నా ప్రజలకు సమృద్ధినిచ్చుట 36
44. నా కృపాదానము 81
169. నా ప్రజలను ఒకచోట ఐక్యపరచుట 528
172. నా వధువు సంఘమును ఇంటికి చేర్చుట 537
110. నూతన జీవితము 204
10. నీతిమంతుడైన మనిషి 16

## ప

35. పరిశుద్ధుల పయనము 63
117. పునరుద్ధరణ దినము 217
32. పాపము యొక్క ఫలితము 57
118. ప్రేమగల దేవుడు 219
3. ప్రభువు యొక్క వెబ్‌సైట్ 3
7. ప్రభువు రాకడ 12
9. ప్రపంచము యొక్క పరిపక్వత 15
13. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సమాచారము) 22
14. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (నెట్) 24
24. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (కలుగబోవు పొగమంచును గూర్చి) 40
29. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (కారణము) 50
30. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (నిత్యత్వము) 52
37. ప్రభువు స్థావరాలు 67
38. ప్రభువు యొక్క ప్రసంగము 69
40. ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఉద్దేశము) 73

| | | |
|---|---|---|
| 41. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సామర్థ్యము) | 75 |
| 42. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఉనికి) | 77 |
| 43. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ప్రయత్నము) | 79 |
| 48. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (దానములు) | 90 |
| 58. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (కారణము) | 118 |
| 59. | ప్రభువు యొక్క బిందుస్థానములు (వెబ్‌సైట్) | 120 |
| 60. | ప్రభువు యొక్క వ్రాతలు | 121 |
| 64. | ప్రభువు యొక్క విధానము | 129 |
| 68. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (చెప్పుచున్నది) | 141 |
| 70. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సేవ చేయును) | 149 |
| 71. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఆహారపు మెతుకులు) | 153 |
| 75. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఫలితములు) | 161 |
| 91. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సాధ్యపరచును) | 198 |
| 114. | ప్రభుత్వముల రహస్యములు | 211 |
| 151. | ప్రభువైన నేను లేచిన ఆరోజు | 252 |
| 153. | ప్రభువు యొక్క అనుగ్రహము (2) | 256 |
| 91a. | ప్రకటనగ్రంథం దైవిక విశ్లేషణ | 369 |
| 92. | ప్రకటనగ్రంథం 1వ అధ్యాయము | 370 |
| 93. | ప్రకటనగ్రంథం 2వ అధ్యాయము | 375 |
| 94. | ప్రకటనగ్రంథం 3వ అధ్యాయము | 383 |
| 95. | ప్రకటనగ్రంథం 4వ అధ్యాయము | 390 |
| 96. | ప్రకటనగ్రంథం 5వ అధ్యాయము | 395 |
| 97. | ప్రకటనగ్రంథం 6వ అధ్యాయము | 398 |
| 98. | ప్రకటనగ్రంథం 7వ అధ్యాయము | 405 |
| 99. | ప్రకటనగ్రంథం 8వ అధ్యాయము | 409 |
| 100. | ప్రకటనగ్రంథం 9వ అధ్యాయము | 415 |
| 102. | ప్రకటనగ్రంథం 10వ అధ్యాయము | 421 |
| 103. | ప్రకటనగ్రంథం 11వ అధ్యాయము | 425 |
| 104. | ప్రకటనగ్రంథం 12వ అధ్యాయము | 423 |
| 105. | ప్రకటనగ్రంథం 13వ అధ్యాయము | 441 |
| 106. | ప్రకటనగ్రంథం 14వ అధ్యాయము | 455 |
| 107. | ప్రకటనగ్రంథం 15వ అధ్యాయము | 462 |
| 108. | ప్రకటనగ్రంథం 16వ అధ్యాయము | 465 |
| 122. | ప్రకటనగ్రంథం 19వ అధ్యాయము | 487 |
| 123. | ప్రకటనగ్రంథం 20వ అధ్యాయము | 494 |
| 124. | ప్రకటనగ్రంథం 21వ అధ్యాయము | 500 |

125. ప్రకటనగ్రంథం 22వ అధ్యాయము 509
168. పరిశుద్ధుల ప్రశ్నలు 522

## భ

126. భూమి మీది భూతములు 224
112. భూమి మీద స్నేహములు 207
81. భూమి మీద దేవతలు 177

## మ

2. మనిషి యొక్క గాఢమైన కోరికలు 2
47. మనిషి యొక్క జాప్యము 88
53. మనిషి యొక్క అంతిమ జననము 101
57. మనిషి యొక్క ఎదుగుదల విధానము 116
149. మనిషి యొక్క గరాటాలు 248
63. మనిషి యొక్క నమ్మకము 127
147. మనిషి కొరకు బలంగా వ్రాయబడినది 246
76. మనిషి యొక్క కీటకము 162
158. మనిషి వలన కలిగే నష్టాలు 266
83. మనిషి ప్రయత్నముల ఫలితములు 182
159. మనిషి అనాగరిక చర్యలు 268
84. మనిషి లేఖనములు 184
170. మనిషి యొక్క తెరలు 531
80. మనిషి కన్నీళ్ళు 175
163. మనిషి చంచలత్వము 276
87. మనిషి యొక్క విస్మయము 190
154. మనిషి వైఖరి 258
90. మనిషి యొక్క పద ఘట్టనలు 195
148. మనిషి కొరకై ప్రేమగల దేవుడు 247
115. మనిషి యొక్క కదలికలు 213
156. మనిషి అనుభవము 262
129. మనిషి యొక్క బలహీనతలు 226
146. మనిషి నడత 244
31. మనిషికి అంతిమ పిలుపు 54
130. మనిషి యొక్క భూప్రకంపనలు 229
132. మనిషి యొక్క కదలికలు 236
133. మనిషి యొక్క వ్యర్థఖర్చులు 238
161. మనిషికి తీర్పు 271

144. మనిషి ఆత్మ 240
160. మర్త్యుడైన మనిషి మృతి 270


## మా


23. మానవుని వంశానుక్రమణము 38
120. మార్పు కలిగిన రోజులు 223
145. మార్పు పవనాలు 241


## ము


33. ముందుకుపోతున్న మనిషి ప్రయాణము 59


## యు


8. యువకుల క్రీడలు 13
67. యువకుల అడుగుజాడలు 142
78. యెరూషలేము యొక్క వర్షము 167


## ర


4. రక్షణ సంభవ క్రమము 6
54. రాజు యొక్క రాకడ 103
131. రాజు యొక్క పైవస్త్రము 234


## వ


11. వార్తాహరుల కాలము 19
5. విశ్వాసుల నిమజ్జనము 8
22. విపత్తులు కలుగుట 37


## శ


1. శత్రువును జయించుట 1
19. శరీరముకొరకు మెరుపు సందేశము 33


## స


17. స్వేచ్ఛాయుత సమయముల జ్ఞాపకము 29
20. సింహాసనము యొక్క రోజు 35
79. సిలువ మీద యాగము 171
82. సిలువ యొక్క నింపుదల 179
119. సిలువ నిబంధన 221
101. సృష్టికి నామకరణము 200

# విషయసూచిక - అంశములవారీగా
# వెబ్‌సైట్, Divine.com, ఆధ్యాత్మిక విశ్లేషణ

**7. సువార్త గురించి**


004. రక్షణ యొక్క సంభవములు 6
005. విశ్వాసుల నిమజ్జనము 8
011. వార్తాహరుల కాలము 19
089. దేవుని అలలు 193
132. మనిషి యొక్క కదలికలు 236
147. మనిషి కొఱకు బలంగా వ్రాయబడినది 246
156. మనిషి అనుభవము 262


**8. నా పునరాగమనం గురించి**


002. మనిషి యొక్క గాఢమైన కోర్కెలు 2
007. ప్రభువు యొక్క రాకడ 12
020. సింహాసనము యొక్క ఒక రోజు 35
054. రాజు యొక్క రాకడ 103
085. ఒక సింహాసనముపై నధిరోహించుట 186
117. పునరుద్ధరణ దినము 217
154. మనిషి వైఖరి 258


**3. నా పతాకము గురించి**


036.. గొఱ్ఱెల మందకు ఆహారము 65


**14. నా ప్రేమ గురించి**


016. దేవుని మార్గములు (2) 28
056. గుర్తింపు కలిగిన ఇంగ్లీషువారి బంగారము (1) 107
066. ఇంగ్లీషువారి గుర్తింపు గల బంగారము (2) 137
080. మనిషి కన్నీళ్ళు 175
101. సృష్టికి నామకరణము 200
110. నూతన జీవితము 204
112. భూమి మీది స్నేహములు 209
118. ప్రేమగల ఆ దేవుడు 219
119. సిలువ నిబంధన 221
149. మనసు యొక్క గరాటాలు 248
153. ప్రభువు యొక్క అనుగ్రహము (2) 256

157. ఒక బిడ్డ యొక్క స్థితి 264

**45. సిద్ధపాటు గురించి**

006. జీవితపు అండములు 10
008. యువకుల క్రీడలు 13
009. ప్రపంచము యొక్క పరిపక్వత 15
010. నీతిమంతుడైన మనిషి 16
012. దేవుని సృష్టి ప్రణాళిక 21
015. ఒక్క క్షణం పరిశీలిద్దాం 26
017. స్వేచ్ఛాయుత సమయముల జ్ఞాపకము 29
018. ఒంటరి దినములు 31
019. శరీరము కొరకు మెరుపు సందేశము 33
021. నా ప్రజలకు సమృద్ధి నిచ్చుట 36
047. మనిషి యొక్క జాప్యము 88
050. ఒక యువతి యొక్క గమ్యములు 94
051. దేవుని కార్యములు 97
052. ఉరుముల రోజులు 99
053. మనిషి యొక్క అంతిమ జననము 101
057. మనిషి యొక్క ఎదుగుదల విధానము 116
065. ఐక్యతా కెరటము 131
067. యువకుల అడుగుజాడలు 142
076. మనిషి యొక్క కీటకము 162
077. దఫదఫాలుగా మనిషి యొక్క స్పందన 164
078. యెరూషలేము యొక్క వర్షము 167
083. మనిషి ప్రయత్నముల ఫలితములు 182
084. మనిషి యొక్క లేఖనములు 184
087. మనిషి యొక్క విస్మయము 190
113. కోతకాలపు అగ్ని 209
114. ప్రభుత్వముల రహస్యములు 211
116. ధనవాంఛ 215
120. మార్పు కలిగిన రోజులు 223
126. భూమి మీద భూతములు 224
129. మనిషి యొక్క బలహీనతలు 226
130. మనిషి యొక్క ప్రకంపనలు 229

131. రాజు యొక్క పైవస్త్రము 234
133. మనిషి యొక్క వ్యర్థ ఖర్చులు 238
145. మార్పు పవనాలు 241
146. మనిషి నడత 244
149. మనసు యొక్క గరాటాలు 248
152. నా ప్రజల యుద్ధము 254
156. మనిషి అనుభవము 262
158. మనిషి వలన కలిగే నష్టాలు 266
159. మనిషి యొక్క అనాగరిక చర్యలు 268
160. మర్త్యుడైన మనిషి మృతి 270
161. మనిషికి తీర్పు 271
162. నరక ప్రవేశము 273
163. మనిషి యొక్క చంచలత్వము 276
164. ఈ యుగపు నా ప్రవక్తలు 278

**17. అంత్యకాలము గురించి**

001. శత్రువును జయించుట 001
022. విపత్తు కలుగుట 37
023. మానవుని వంశానుక్రమము 38
025. దేవదూతల సమక్షము 42
026. దేవుని జ్ఞానము 44
027. ఆరాధన ఆయుధములు 46
031. మనిషికి అంతిమ పిలుపు 54
033. ముందుకు పోతున్న మనిషి ప్రయాణము 59
034. ఉన్నత స్థాయి కొఱకు ప్రయాణము 61
037. ప్రభువు స్థావరములు 67
039. దండయాత్ర మేఘములు 71
055. దేవుని యుద్దేశము 105
061. దేవుని న్యాయము 123
064. ప్రభువు యొక్క విధానము 129
115. మనిషి యొక్క కదలికలు 213
150. కాలము యొక్క మార్పిడి 250
165. దేవుని సింహాసనములు 280

## 7. సిలువచేత రావించబడినవి


| | | |
|---|---|---|
| 63. | మనిషి యొక్క నమ్మకము | 127 |
| 072. | గొఱ్ఱెపిల్ల జీవగ్రంథము | 155 |
| 073. | ఈనాడు | 157 |
| 074. | దేవుని కార్యకలాపములు | 159 |
| 079. | సిలువ మీద యాగము | 171 |
| 082. | సిలువ యొక్క నిలుపుదల | 179 |
| 090. | మనిషి యొక్క పద ఘట్టనలు | 195 |


## 17. ప్రభువు యొక్క వెబ్‌సైటు గురించి


| | | |
|---|---|---|
| 003. | ప్రభువు యొక్క వెబ్‌సైటు (తాజాది) | 3 |
| 013. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సమాచారము) | 22 |
| 014. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (నెట్) | 24 |
| 024. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (కలుగబోవు పొగమంచును గురించి) | 40 |
| 029. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (కారణము) | 50 |
| 030. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (నిత్యత్వం) | 52 |
| 040. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఉద్దేశము) | 73 |
| 041. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సామర్థ్యము) | 75 |
| 042. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఉనికి) | 77 |
| 043. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ప్రయత్నము) | 79 |
| 048. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (దానములు) | 90 |
| 058. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (కారణము) | 118 |
| 068. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (చెప్పుచున్నది) | 144 |
| 070. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సేవ చేయును) | 149 |
| 071. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఆహారపు మెతుకులు) | 153 |
| 075. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఫలితములు) | 161 |
| 091. | ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సాధ్యపరచును) | 198 |


## 15. నా కృపను గురించి


| | | |
|---|---|---|
| 028. | చెట్టు నుండి వస్తున్న ఢంకా శబ్దములు | 48 |
| 032. | పాపము యొక్క ఫలితము | 57 |
| 035. | పరిశుద్ధుల పయనము | 63 |
| 038. | ప్రభువు యొక్క ప్రసంగము | 69 |
| 044. | నా కృపాదానము | 81 |
| 045. | అంతరంగము యొక్క సువాసన | 84 |

046. అంతరంగము యొక్క పవనములు 86
049. గొఱ్ఱెపిల్ల యొక్క పీఠము 92
059. ప్రభువు యొక్క బిందుస్థానము (వెబ్‌సైట్) 120
060. ప్రభువు యొక్క వ్రాతలు 121
062. ఆత్మ యొక్క తైలము 125
088. కుమారుని జన్మదినము 192
109. దేవుని పిలుపు 202
144. మనిషి యొక్క ఆత్మ 240
151. ప్రభువైన నేను లేచిన ఆ రోజు 252

**22. ప్రకటన గ్రంథమును గురించిన ఆధ్యాత్మిక విశ్లేషణ గురించి**

091a. ప్రకటనగ్రంథం దైవిక విశ్లేషణ 369
092. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 1వ అధ్యాయము 370
093. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 2వ అధ్యాయము 375
094. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 3వ అధ్యాయము 383
095. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 4వ అధ్యాయము 390
096. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 5వ అధ్యాయము 394
097. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 6వ అధ్యాయము 398
098. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 7వ అధ్యాయము 405
099. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 8వ అధ్యాయము 409
100. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 9వ అధ్యాయము 415
102. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 10వ అధ్యాయము 421
103. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 11వ అధ్యాయము 423
104. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 12వ అధ్యాయము 432
105. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 13వ అధ్యాయము 441
106. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 14వ అధ్యాయము 455
107. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 15వ అధ్యాయము 462
108. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 16వ అధ్యాయము 465
111. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 17వ అధ్యాయము 472
121. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 18వ అధ్యాయము 480
122. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 19వ అధ్యాయము 487
123. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 20వ అధ్యాయము 494
124. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 21వ అధ్యాయము 500
125. ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం 22వ అధ్యాయము 509

## 12. దానియేలు గ్రంథము ఆధ్యాత్మిక విశ్లేషణ గురించి


127a. దానియేలు గ్రంథము ఆధ్యాత్మిక విశ్లేషణ (ఉద్దేశము) 282
127. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 1వ అధ్యాయము 283
128. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 2వ అధ్యాయము 286
134. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 3వ అధ్యాయము 298
135. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 4వ అధ్యాయము 306
136. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 5వ అధ్యాయము 313
137. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 6వ అధ్యాయము 319
138. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 7వ అధ్యాయము 325
139. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 8వ అధ్యాయము 332
140. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 9వ అధ్యాయము 346
141. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 10వ అధ్యాయము 351
142. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 11వ అధ్యాయము 356
143. ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు గ్రంథము 12వ అధ్యాయము 361

# శత్రువును జయించుట

శత్రువును జయించుట జరుగబోవుచున్నది.

కాలము గతించినప్పుడు శత్రువును జయించుట జరుగును.

దేవుని వాక్యప్రకారము,

కుమారుని వెలుగులో,

ఆయన యున్న రీతిగానే ఆయనను చూచునట్లు,

సంకెళ్ళు ఉపయోగించబడినప్పుడు,

మనుష్యుని కళ్ళముందు పరలోకపు ఘనత బహిర్గతమగునప్పుడు శత్రువును జయించుట జరుగును.

# మనిషి యొక్క గాఢమైన కోరికలు

మనిషియొక్క బలమైన కోరికల రోజులు పూర్తికావస్తున్నాయి.
అవి ఎంతో ఎత్తుకు ఎదిగి తిరిగి ఇప్పుడు తగ్గిపోతున్నాయి.
అవి ఆతని మర్త్యస్థితిలో పట్టబడుతున్నాయి.
అవి చివరి స్థాయికి చేరుతున్నాయి.
అధికారమునకు లోబడుచున్నవి.
పిలుపును ఆపుటకు సమీపిస్తున్నాయి.
మనుష్యుని బలమైన కోరికలు శత్రువునుండి సౌఖ్యమును పొందవు.
బలపరచే విషయంలో ఎటువంటి వివాదములు ఉండవు.
చీకటిలో కనబడగల ఏవిధమైన ప్రయోజనమును పొందవు.

ఒక ఓడకొరకు చేయబడు బూర శబ్దము ఆగిపోవునట్లు, మనిషియొక్క బలమైన కోరికలు కూడా ఆగిపోవును.

# ప్రభువు యొక్క వెబ్‌సైట్ (ఆధునికీకరించబడినది)

ప్రభువుయొక్క పనులు చేయుటకు ప్రభువుయొక్క వెబ్‌సైటు ఉన్నది.
రానున్న రాజ్యము యొక్క అభివృద్ధి కొరకైయున్నది.
పెంపుచేయబడిన ప్రదేశమునకు ముందుభాగములో నున్నది.
మనిషి యొక్క స్థావరములలోనికి అది చేరును.
ప్రతిస్పందన వెంటనే వుండగలుగునట్లు వెబ్‌సైటు ప్రదర్శించబడును.
వాక్యములో కల్పితము లేకుండా ప్రదర్శించబడును.
కాలము మరియు స్థానమును సంపాదించుటలో చాలా సుళువుగా నుండునట్లు ప్రదర్శించబడును.

ఆత్మయొక్క అభిప్రాయమును అది బహిర్గతము చేయును.
జ్ఞానముతో కూడుకొనినది.
మనిషియొక్క వ్యాపారస్థావరములలో ప్రదర్శించబడినది.
ప్రభువుయొక్క అర్పణను మనుష్యుని గృహమునకు తెచ్చును.
మనిషియొక్క కష్టమునకు తగిన గొప్ప ప్రాముఖ్యతగల సందేశమును తెచ్చును.
ఆత్మకు చూపబడు కృపయొక్క సమయమును ప్రకటించును.

ప్రభువుయొక్క వెబ్‌సైటు అనునది బాబెలు కోటయొక్క పైభాగములో కూర్చుండును.
బాబెలు శిఖరముమీద కట్టబడినది,
బాబెలు శిఖరము, విడచిపెట్టునట్టి, అది భరించునట్టి వాటినన్నింటిని వినిపించుకొనును.

ఆత్మయొక్క పరిశీలన కొరకు అది వేరుపరచి చూపును.
మనిషియొక్క ఆత్మను భద్రంగా నుంచుటకు, ప్రభువు వెబ్‌సైటు దానిని ఆహ్వానించును.
దాచబడిన సంపదను పరిశీలించుటను ఆహ్వానించును.
అవుసరమైనప్పుడు భద్రపరచుటకు ఆత్మయొక్క సంపదను ఆహ్వానించును.

ఆత్మయొక్క సంపద వెంటనే పొందవలసినదికాదు,
అది నిర్లక్ష్యము చేయబడవచ్చును.
మరియొక దానికొరకు దీనిని వదలిపెట్టి ముందుకుపోవచ్చును.
మనిషికి అది విలువలేనిదిగానున్నది కనుక అది చౌక వస్తువుగా తలంచబడవచ్చును.

ఆత్మసంపద అమ్మకానికి దొరకదు.
మనిషి ఎంత ధరకైననూ కొనలేడు.
వేర్వేరు గ్రేడులలో రాదు.
అది అందరికి దొరుకును.
ఆత్మయొక్క కార్యక్రమమును నూతన పరచును.
ఆత్మయొక్క కార్యక్రమమును మార్చును.
అది ఆత్మయొక్క శక్తియుక్తులను పెంపొందించును.
ఆత్మయొక్క పరిధిని పెంచును.
దాని అవకాశములను విశాలపరచును.

ఆత్మను నూతన పరచుట అనునది, పరిసరములలో జరుగుచున్న పనివిధానమును అంగీకరించుటను, అనగా ఇంకను పూర్తికాని వాటిని సూచించును.
అది నిరభ్యంతరముగా దొరుకును,
ఒక సూచనను పెంపొందించును,
అది పూర్తిగా దేనికొరకు గుర్తింపబడినదో దానిని విచారించియుండక పోవచ్చును,
దానిని కనుగొని యుండకపోవచ్చును.
దానిని గుర్తించి యుండకపోవచ్చును.

ఆత్మను నూతన పరచుట అనునది, సత్యమునెరిగినట్లు భావించబడుచు గొప్పగా గౌరవించబడుటకు సంపదను పెంపొందించును.
ఆత్మను నూతన పరచుట అనునది ప్రాధాన్యతగల అంశము,
అది వృద్ధిపొందునట్టి ఫలితము కలిగియుండును,
మనిషియొక్క ఊహలను పరీక్షించునట్టి ఫలితములు కలిగియుండును.

ఆత్మను నూతన పరచుట అనునది దశలవారీగా చేయవచ్చును.
అలా చేయుట ఎప్పుడూ క్షేమకరము,
శరీరమును మూసివేయదు,
హానికరమైన దానిని సరిచేయును,
వైరస్‌ను తీసివేయును,
మూలము మాత్రము చురుకుగానే యుండును.

అది క్రొత్త ఆకాశమును ప్రారంభించును,
మనకు కనబడని స్థానములోనున్న గమ్యమును తెరచును,
ఏమాత్రము రాజీలేకుండా ఒక వాగ్దానమును తెచ్చును,
చేతిమీదనున్న తొడుగు పడిపోయినప్పుడు, అదనపు శక్తులను కలుగజేయును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ప్రభువు యొక్క వెబ్‌సైట్ ద్వారా ఆత్మయొక్క ఆధునికీకరణ జరుగుచున్నది.

జీవజలములను వేగంగా పడునట్లు చేయునట్టి ప్రభువుయొక్క మొలకలను, ఆ మొలకలకు లోబడి ఆత్మయొక్క ఆధునికీకరణ జరుగును.

ఆత్మయొక్క ఆధునికీకరణ అనునది, దేవుని వాక్యము నుండి, దేవుని వాక్యముచేత, పగటికాలమంతయు ప్రవహించు జీవజలములగుండా జరుగును.

ఆధునికీకరణను వెదకువారు, దేవుని జ్ఞానమును పొందుదురు.

వారు ఆత్మయొక్క సంపదను మరియు ఆత్మయొక్క ఉత్థానమును పొందుదురు.

# రక్షణ యొక్క సంభవక్రమము

రక్షణ క్రమము పూర్తియగుటకు సిద్ధంగానున్నప్పుడు,

అది జీవమును బహుమతిగా నిచ్చును.

ముందుకు పోవడానికి అవకాశం లేకుండా, ఆగిపోయే పరిస్థితికి చేరి, నిమజ్జనమైపోయే పరిస్థితికొరకు ఎదురుచూస్తున్న జీవితములో కనిపించు సోపానముల వరుసలవలె రక్షణ క్రమములు కనిపించును.

రక్షణక్రమము అనునది ఒక శరీరముయొక్క బరువును మోయుచూ దానిని ఒక దేవాలయముగా మార్చగలుగునట్టి రాళ్ళ వరుసవలె నుండును.

రక్షణ క్రమము అనగా పాపవిమోచన అనునది సాధించుటకొరకు ప్రభువు ఆజ్ఞాపించిన మెట్లున్నవి.

ప్రభువు ఇచ్చిన ఆ మెట్లు అనగా :

దేవుని పిలుపును మనిషియొక్క అంతరంగము వినునప్పుడు,

దేవునియొక్క పిలుపు మనిషియొక్క ఆత్మను రేకెత్తించినప్పుడు,

మనిషియొక్క ఆత్మలో విశ్వాసము అనబడే ఆవగింజలు మొలకెత్తునప్పుడు,

విశ్వాసము అనునది నిబద్ధతకు మూలంగానుండి,

యేసుక్రీస్తు ప్రభువునందు భయము, నీతికలిగి, మనిషి తన ఆత్మను వికసింపజేసికొనునట్లు చేయును.

ఒక క్రొత్త గృహంలో నుండునట్లు యేసుక్రీస్తు ప్రభువు పరిశుద్ధాత్ముని పంపును.

నూతన జన్మ సంబంధమైన జలముతో ఆత్మను కడుగుట ద్వారా ఆ గృహము శుద్ధియగును.

ఆత్మ యొక్క దీవెనలు పొందును,

గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో పేరుచేర్చబడుటను ఎరుగును,

ఏడవ అడుగు, వాగ్దత్త స్థానమునకు చేరుటకు మధ్యనున్న నదిని దాటుటకు ఉపకరించును.

అంతరంగము, దేవుని సందేశమును అగ్రభాగమునకు తెచ్చును,
ఒక నూతన దేవాలయము చేరుటకు తగిన లక్ష్యము నిర్ణయించుకొనుటకు,
సిద్ధపాటు ప్రయాణమును సంతోషముతో అంగీకరించును,
దారిలో పడునట్టి తప్పటడుగులను గురుతుగా వ్రాసికొనును,
ఈ పందెములో గెలిచినవారిని అభినందించును.
దేవుని బిడ్డగా చేరినప్పుడు అభినందించును.

# విశ్వాసుల నిమజ్జనము

విశ్వాసుల నిమజ్జనము వెంటనే తెలియుటలేదు.
విశ్వాసుల నిమజ్జనము అనునది ఐక్యత నడిపింపులో,
తక్కువ పరిణామములు కలదిగాగానీ,
తక్కువ తొందర కలదిగాగానీ,
తక్కువ ప్రాధాన్యత కలదిగాగానీ తలంచబడుటలేదు.
విశ్వాసుల నిమజ్జనము ఎల్లప్పుడు దాని పనిని సాధించును.
ఎల్లప్పుడు జ్ఞప్తియుండును,
పాపపు తెరలను ఎల్లప్పుడు తీసివేయును.
విశ్వాసుల నిమజ్జనము, అన్ని ప్రాంతములను శుభ్రపరచును,
మురికిని లేకుండా చేయును,
వ్యతిరేకులను ఎదిరించినప్పుడు వెనుకాకూడదు.
విశ్వాసుల నిమజ్జనము ఒకనావయొక్క అంతర్భాగములన్నింటిని శుభ్రపరచును.
దానిని ప్రయాణమునకు తగినట్లుగా చేయును,
నీటి ప్రవాహమునకు దిగువను వుండు ఓడయొక్క అడ్డలను తొలగించును.
విశ్వాసుల నిమజ్జనము అనునది ఓడనాయకుని సంకెళ్ళను విడిపించును,
ఒక క్రొత్త నావయొక్క తాళపు చెవులను అప్పగించు,
వంతెనపైనున్న కంపాస్ సహాయముతో ప్రయాణమునకు తగిన ఏర్పాట్లు చేయును.
ఓడకు దారిచూపే కంపాస్ అనునది ఎల్లప్పుడు సత్యమునే చూపును,
ఒక గమ్యమునకు చేరుటకు కావలసిన నడిపింపు నిచ్చును,
క్షేమకరమైన ప్రయాణము నెరిగియుండును.
ఎల్లప్పుడు నీళ్ళలోనుండు కొండలను తప్పించి క్షేమంగా నడుపును.
కూరుకుపోయే ఇసుకమేటలను గురించి హెచ్చరించును.
ముంచివేయు అలల పైనుండి నడిపించును,
దారిచూపే కంపాసు అనునది నావకు ప్రియమైనది గనుక అది క్షేమంగా ఇంటికి నడుపును.
చేరవలసిన రేవును ఎరుగును,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

సముద్రపు దొంగల నుండి తప్పింపబడును.
ఆరోగ్యము కలిగిన ఒక నావ అనునది,
స్వేచ్ఛగానున్న ఒక ఓడనాయకుడు,
ఉపయోగించబడిన ఒక కంపాసు,
జీవితపు తుఫానులను ఎదుర్కొనగలుగునట్టి
మూడు పేటల బలమైన త్రాడుతో కట్టబడిన ఒక లంగరును కలిగి యుండును.
నావలోపల తొట్లు మరియు పీపాలతో నిండియుండు ప్రదేశము కలదు.
గుర్తుంచుకొనవలసిన ఖరీదును నావలో నొకవైపున వ్రాయబడినది.

# జీవితపు అండములు

జీవితపు అండములు పవిత్రమైన సంపద.

అవి మనుష్యుణ్ణి కృత్రిమ ఎదుగుదలనుండి తప్పించును.

ప్రతి ఆత్మకు ప్రత్యేకమైన నివాస స్థానమును రప్పించును.

అవి తరువాత ఉపయోగించుటకు సమీకరించబడలేదు.

ఒక సీసాలో భద్రపరచబడలేదు,

ఒక గడ్డకట్టిన మంచులో నుంచబడలేదు.

జీవితపు శుక్రము వుంచబడిన తరువాత అవి పోషింపబడుచున్నవి.

పవిత్రమైన పానుపుకు లోబడి అవిభద్రము చేయబడును.

జీవితపు ఘనమైన ఆకృతికి వెలుపల పారవేయబడవు.

ఒక నిర్మాణాత్మక లేబరేటరీలో నుంచబడవు,

అందుచేత జీవితపు అండము వేరైన రూపముతో,

తనదైన మార్గములో ఉంచబడును.

పెండ్లికుమార్తె వాటిని, నష్టపరచరాదు.

మార్పిడికి తగినవిగానుండవు, మనిషియొక్క ప్రమాణములకు భిన్నంగా మార్చబడవు.

జీవితపు అండములు అనునవి, గర్భము యొక్క శక్తికి సంబంధించినవి.

మనిషియొక్క ఉత్పత్తి వ్యాప్తికి సంబంధించినవి,

మార్పులోనుండు భిన్నత్వమును రక్షించే అవకాశము కలిగియుండును.

జీవితపు అండములు, వధువుయొక్క ఆటవస్తువులు కాదు.

అవి భద్రపరచబడుటకు మాత్రమే లేవు,

అవి చూపబడడానికి మాత్రమే లేవు.

తగినకాలంలో చొరబడడానికిగాను, అవి యుండుటలేదు.

జీవితపు అండములు, సంఖ్య తరుగుచున్నట్లు గమనించగలము.

ఒక పద్ధతి ప్రకారము అభివృద్ధి పరచుటకు లభ్యమయే విధంగా సమయ నిర్దేశము కలిగియుండును.

వాటిని స్వీకరించని గర్భములో ఫలించక, మనిషియొక్క

మాతృత్వమును అవకాశము కలిగినప్పుడు నిర్ణయించుటకు ఉండును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

స్త్రీలయొక్క గర్భములు తమయొక్క అస్థిత్వమును నిలుపుకొనవలెను,
వ్యతిరేకించుటయొక్కయు,
ఆపుటయొక్కయు,
ఋతువులకు వెలుపల నాటుటకు,
కాలముగానికాలములో నాటుటకు,
ఏ రకమైన మోసము యొక్క సూచనలు లేకుండా,
అన్నింటిని వెలుతురులోనికి నెట్టునట్టి సమయము పూర్తిగా నిర్ణయించ బడేటందుకు అస్థిత్వము కలిగియుండును.

# ప్రభువు యొక్క రాకడ

ప్రభువు రాకడ దూరంగా లేదు.
ఆయన రాకడ భూమిని శుద్ధిపరచును.
ప్రభువు యొక్క రాకడ భూమి యొక్క కంపముతో కలుగును.
తమ ముఖములు క్రిందికి దించుకొనినవారితో కలుగును.
ప్రభువు యొక్క రాక, తల వంచుకొన్న స్థితిని కోరదు.
ఎరుగనివారు భయపడునట్టు చేయదు.
చెడ్డ భావనలతో వచ్చు వదంతులతో రాదు.
ప్రభువు రాకడ సంతోషం జరుపుకొను కాలమును చూపును.
తాము ఎదురు చూస్తున్న విశ్వాసపు నింపదల కాలమును చూపును.
తమ హస్తములలో బంధింపబడినవారిని విడుదల కాలమున వచ్చును.
ప్రభువు రాకడ ముందుగానే పరిపూర్ణ మగును.
మారుమనస్సు పొందువారి కొరకు,
ఆలస్యము చేస్తున్న దొంగల కొరకు
విశ్వాస సహాయము లేకుండా, ఒక దృఢ నిశ్చయతకు వచ్చుటకు ఎదురు చూస్తున్నవారి కొరకు వచ్చును.
ప్రభువు రాకడ మనుష్యునిపట్ల దయ చూపునట్టి అవకాశమును మార్చివేయును.
తన ఇష్ట ప్రకారము జీవించినదానికి ఫలితముగా ఒక గమ్యమును స్థిరపరచును.
మనిషి కూర్చుండుటకు అవకాశముగల కృపాస్థానమును తీసివేయును.
ప్రభువు రాకడ, విశ్వాసులను న్యాయబద్ధము చేయును.
ఈ సృష్టితో నున్న సంబంధమును తీసివేయును.
నిబంధనపట్ల నమ్మిక కలిగినవారందరినీ గౌరవించును.
ప్రభువు రాకడ, నిత్యత్వమునకు సంబంధించిన వాగ్దానమును,
దేవుని చిత్తమునకు దగ్గరగా నుండు ప్రవక్త యొక్క మాటలను,
విశ్వాసము శాశ్వతముగా నుండుటకు ప్రకటించబడినట్టి దైవ వాక్కులు, అనాదిగా అవి తరువాతి తరములకు చేర్చబడునట్టి వాటిని ప్రభువు రాకడ శుద్ధి పరచును.
ప్రభువు రాకడ పరము నుండి సాంగత్యము కలదిగా నుండును.
అది యొక ఘనమైన సందర్భము.
భూమి మీద స్థాపించబడు ఒక ధ్వజముతో కలిసి యుండుటను కలిగించును.

# యువకుల క్రీడలు

యువకులు ఆడుచున్న ఆటలు – కాలమును వృధా పుచ్చుటకుగాను,
జీవన విధానమునకు పనికిరానిదిగాను,
మానవత్వమునకు ఒక వ్యర్థమైనదిగాను చెప్పబడును.
యువకులు ఆడుచున్న ఆటలు – టి.వి. మొదలైన వాటిలో చూపబడే ఆటలు,
మనిషి యొక్క యవ్వనకాలమును వృథాపరచును.
చదువును పాడుచేయును, మనిషికి ఉండే శక్తియుక్తులను వ్యర్థ పరచును.
అట్టి వ్యర్థమైన ఆటలు మనిషి యొక్క నరకమునకు మార్గము వేయును.
మనిషి యొక్క హింసాయుత ప్రవృత్తికి దారితీయును.
ఇతరులు అసహ్యించుకొనునట్టి వ్యభిచార స్థితికి నడుపును.
మనిషి యొక్క అంతరంగమును పరిశీలిస్తే అవి మనిషి దృష్టిని పాడుచేయు చున్నవి.
అవి మనిషి యొక్క చెడు అలవాట్లను పెంచును.
ఒంటరిగా నున్నసప్పుడు అతని ఆత్మను పట్టుకొని చెడుకు నడుపును.
యువకులుతాము ఆడే ఆటలలో తెలివితేటలు చూపవలెను.
ఆత్మను ఎదుగుదలకు నడిపే ఆటలు,
ఆత్మను వికసింపచేయుటకు,
శరీరమును శక్తివంతము చేయుటకు,
మంచి సహవాసము కొరకు తాపత్రయము కలుగజేయునట్టి ఆటలు
జ్ఞాపకశక్తిని పెంచేవి, స్నేహమును పెంపు చేయుటకు తోడ్పడునట్టివి చూచుకొనవలెను.
యువకులు తమ తెలివి తక్కువతనము చేత రాక్షసత్వము చూపు ఆటలలో పడుదురు.
మంచిని బోధించడానికి పనికిరాని వాటిని,
దురలవాట్లకు దారితీయు ఆటలను,
జీవిత సుగుణముల నుండి మనిషిని దూరపరచే ఆటలను,
ఎల్లప్పుడు ఎగుడుదిగుడుగా నుండునట్టివి,
ఎవరూ బలపరచని ఆటలను,
తమ యందున్న అలవాట్లను, వాగ్దానములను పాడుచేయునట్టి పరిస్థితిని కల్పించే ఆటలలో పడుదురు.
ఇతరుల స్థలములలో మనిషి తిరుగుచుండుటను చూచి,
ఇతరుల స్థలము అనబడు అడవిలో, తమ యొక్క జీవితములలోని మంచి కాలమును విలువ కట్టకుండా.

శత్రువు వచ్చి మీద పడిపోవు స్థితిని గూర్చి జాగ్రత్త పడవలెను అని ఆత్మ ఈనాడు మనిషితో చెప్పుచున్నది.

మనిషి శరీరమును ఏవిధంగా తర్ఫీదు చేస్తే అది ఆవిధంగానే తయారవుతుంది.

ఆత్మ ఎట్టి ప్రయోగమును చేస్తే అదే ప్రతిఫలించును.

మనిషి అంతరంగము ఏవిధంగా మలిస్తే ఆవిధమైన గౌరవమునే పొందును.

యువకుల ఆటలు ప్రేమగా నడుపవలెను.

అనుభవముచేత నడుపవలెను.

వారి సంక్షేమమును గురించి పర్యవేక్షించవలెను.

మనిషి యొక్క పేరాశచేత నడుపబడని నడవడికతో, పూర్తి పరిపక్వత వరకు పెరుగునట్లు చూడవలెను.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# ప్రపంచము యొక్క పరిపక్వత

ప్రపంచము యొక్క సంకెళ్ళు గొప్పవి.
ప్రపంచము యొక్క బంధములు చాలా గొప్పవి.
ప్రపంచము యొక్క నడిపింపు చాలా గొప్పది.
ప్రపంచము యొక్క నిలకడ గొప్పది.
ప్రపంచము యొక్క ముద్ర గొప్పది.
ప్రపంచము యొక్క వెలుగు గొప్పది.
ప్రపంచము మీదనున్న ఆకాశములు గొప్పవి.
భూమి మీదనున్న సముద్రములు ఘనమైనవి.
భూమి మీదనున్న మానవ నివాసములు గొప్పవి.
భూమి మీద మనుష్యుడు చేయు శ్రమ ఎంతో గొప్పది.
భూమి మీద మనుష్యుని సాటిలేని జీవన విధానము గొప్పది.
భూమి మీద మనుష్యుని భాషా విధానము గొప్పది.
మనుష్యుడు సాధించినవి ఎంతో ఘనము.
మనుష్యుని గురుతులు ఎంతో ఘనము.
భూమి మీద మనుష్యుని ప్రభావము ఎంతో ఘనము.
భూమి ఇంకను తన ఘనతను సాధించుకొనాలి,
దాని పరిపూర్ణతను, దానిని ఆవరించి యుండు ఘనతను సాధించుకొనాలి.
అది ఇంకా పెరుగుదల స్థితిలోనే యున్నది.
సిద్ధపడునట్టి కాలములోనే యున్నది. తన కొలతలను విస్తరించుకొనునట్టి స్థితిలో నున్నది.
అది పూర్తిగా తన దృశ్యమును చూపలేక పోతున్నది.
తన గమ్యమును చేరలేకపోతున్నది.
అది తన రాజును ఇంకా పొందలేదు.
భూమి మారబోతున్నది.
అది పూర్తిగా పరిపక్వత చెందబోతున్నది.
అది తిరిగి జన్మించబోతున్నది.
భూమి పరిపక్వతను పొంది అన్నింటిని ముందుకు తెచ్చును.
అన్నింటినిగొప్ప స్థితికి తీసుకొని వచ్చును.
దేవుని గృహమును తీసికొని వచ్చును.

# నీతిమంతుడైన మనిషి

మనిషి యొక్క చర్యలు దేవుని చిత్తమునకు అనుకూలముగా స్థిరపడవు.
దేవుని చిత్తమును చాలా అరుదుగా ఎరుగును.
అరుదుగా దేవుని చిత్తము కొరకు వెదుకుచున్నవి.
మనిషి యొక్క పనులు, మనిషి ఆలోచనలను ఒప్పుకొన్నట్లు చేయును.
మనిషి యొక్క ఉద్దేశమును, మనిషి హృదయమును ఒప్పింపజేయును.
నీ హృదయములో కలిగిన అభిప్రాయములో. ఏది
మాట వినునట్లు చేయుటలేదో,
పొందటానికి ఇష్టపడుటలేదో,
సిద్ధపడటానికి ఇష్టపడుటలేదో,
విడిచిపెట్టవలసినది విడిచిపెట్టడానికి అంగీకరించుటలేదో,
ఇతరులకు చెప్పడానికి, దేవుని చిత్తమును ప్రతిష్ఠించడానికి ఇష్టపడుటలేదో గమనించవలయును.

హృదయములో కలుగు ఆలోచన ఏది
లక్ష్యపెట్టుటలేదో, ఏది విజ్ఞానయుక్తముగాలేదో,
కారణమును ఎరుగుటకు అంగీకరించుటలేదో, ప్రభావము ఎట్లు వచ్చుచున్నది గమనించుటలేదో, దేవుని నడిపింపును గ్రహించుటలేదో ఎరుగవలెను.

నిర్ణయములలో దాగివున్న నాశనకరమైన విషయములను గ్రహించవలయును.
ఇతరులను నొప్పించుట చేత,
ఇతరుల మీద అధికారము చూపుట చేత,
ఇతరులతో అనవసరమైన మాటలతో సమయము వ్యర్థపరచుట చేత
దేవుని వాక్యమునకు దూరస్థులుగా, దేవుని మార్గములకు దూరస్థులుగా,
దేవుని చిత్తమునకు దూరస్థులుగా నుడుట చేత కలుగు నాశనకరమైన విషయములను గ్రహించవలెను.

ఎక్కువగా స్వంతమును ప్రేమించుట, విషయ నిర్ణయము త్వరగా చేయక పోవుటచేత,
దయ్యపు సహవాసము చేత, పనిని ఆలస్యము చేయుట చేత,
మనిషికి ఉపకరించునట్టి ఆలోచన నెరుగనిస్థలములలో నుండుట చేత,
పాడుచేయు సలహాలకు దూరముగా నుండవలెను.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

నీతిమంతుడైన మనుష్యుడు -

ఏకాంతముగా నడచును.

దేవుని చిత్త ప్రకారము సలహా నిచ్చువారు ఉండరు.

తమకు దర్శనము కలవారు ఉండరు.

మంచిదానిని వ్యతిరేకించువారు అనేకులు ఉందురు.

దేవతల నుండి నేర్చుకొనిన విషయములను పూర్తిగా వ్యతిరేకించువారు అనేకులుందురు.

చాలామంది తమ జీవితములకు ఒక దిశానిర్దేశము లేనివారు,

ఇతరుల కలలను తృణీకరించువారు,

దేవుని పిలుపునుబట్టి అనేక ఆశ్చర్య కార్యములను సాధించిన ఇతరులను తృణీకరించువారు ఉందురు.

ఎందుకనగా, నీతిమంతునికి, సత్ప్రవర్తన యను శక్తి యుండును.

అంతరంగములో ధైర్యము కలిగి యుందురు.

తన ఆత్మ యొక్క సహాయము కలిగి యుండును.

వారందరు, సాతాను తన రాజ్యమును సిద్ధపరచునప్పుడు

కలిగించు కుయుక్తులు, చెడ్డ పన్నుగడలు, తిరుగుబోతుతనము,

అడ్డదిడ్డపు పనులు, మరణకరమైన ఎత్తుగడలు, కృప నుండి వైదొలగిపోవుట

మొదలైన వాటిని జయింతురు.వాటిని అధిగమించి, వాటిని తిరస్కరించి వాటిని లక్ష్యపెట్టకుండా ఉందురు.

నీతిమంతునికి భవిష్యత్తుకు సంబంధించిన దర్శన ముండును.

అంతరంగములో బలముండును, దేవుని యొక్క కాపుదల యుండును.

నీతిమంతుడు దుష్టవాంఛ కలిగి యుండడు.

అసూయను దూరముగా పారద్రోలును.

కొండలెక్కడు. చెడు సంపాదనకు వెళ్ళడు.

పరనింద, దూషణలకు వెళ్ళడు.

వాగ్దానము భంగపరచడు.
నీతిమంతుడు అలసత్వమును దరికి రానీయడు.
శరీరములో నీరసమును కలిగి యుండడు.
ఏమీలేనివాడు సోమరిగా నుండునట్లుండడు.
వలను అల్లుచూ సమయం గడపడు.
నమ్మకం కోసం ఆశపడుతూ కూర్చుండడు.
సరదాగా కాలం గడిపేవారి కోరికలవంటి కోరికలుండనీయడు.

నీతిమంతుడు సాతాను యొక్క గురుగులను ఏరి పారవేయును.
దయ్యముల ఎడారులను దరిచేరనీయడు.
పడిపోయినవారితో విందుకు వెళ్ళడు.

నీతిమంతుడు రాజ్యాధికారపు ఆశీర్వాదము కలిగియుండును.
విజయ సంకేతమైన దర్శనము కలిగియుండును.
జరుగబోవు దానిని గురించిన వివరములు కలిగియుండును.
అతని శరీరము, ఆత్మ, అంతరంగములు స్వేచ్ఛకు సంబంధించిన ధ్వజము కలిగియుండును.
ప్రేమ కలిగియుండువారి స్థానములను వెదకును.
క్షమాపణ పొందినవారికి ఇవ్వబడిన వాగ్దానములను వెదకును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# వార్తాహరుల కాలము

ప్రభుడనైన నేను

యవ్వనులైన జనాంగము,

మనుష్యులలో యవ్వనులైన వారికి ఒక పిలుపును ఇచ్చుట,

యవ్వనుల యొక్క దర్శనమును కలిగియుండుటను కోరుచున్నాను.

ఎందుకనగా యవ్వనులు, ఈనాటి వార్తాహరులుగా పిలువబడుదురు.

ప్రభువు యొక్క బల్ల యొద్ద సేవకాజనంగా అనబడుటకు,

ఉత్సాహముతో కూడిన ఆనంద ధ్వనులకు నాందిగా వారు పిలువబడుదురు.

ఎందుకనగా ప్రభువు యొక్క యవ్వనులు భూమి గురించి పూర్తిగా ఎరుగుదురు.

వినుటకు సిద్ధంగా ఉన్న లక్షలాది జనులకు చెప్పగల వార్తాహరులుగా నుండుటకు శక్తి కలిగియున్నారు.

ఈ కృపాకాలంలో సంచరిస్తున్న దయ్యపు శక్తుల దాడికి తట్టుకొనగల శక్తి కలిగియుందురు.

ప్రభువు యొక్క యవ్వనులు భూమిని చుట్టి రాగలరు.

బలమైన ప్రయత్నము చేయగలరు.

గౌరవప్రదమైన కారణము కొరకు స్వార్థ త్యాగమునకు పూర్తిగా కట్టుబడి యుందురు.

మనుష్యుని ఆత్మలకు ఆహ్వానమును –

అంతరంగము యొక్క దీవెనల సాక్ష్యములను,

కృపాకాలము పూర్తియగు వరకు అంతరంగమును నింపుటకు తగినట్లు ఉండగలరు.

మనుష్యుని యొక్క నశ్వరమైన ఈ కాలములో

మనుష్యుని కొరకు ఇవ్వబడు ఆఖరు పిలుపును ప్రకటించుటకు ,

ఒప్పుదల కొరకు చివరి పిలుపును,

సిలువ సందేశము నిచ్చుటకు ఆఖరు ఘడియను ప్రటించుటకునై యున్నది.

ముందుకు పోతున్న మానవుని కాలంలో, తరతరాలవారి జ్ఞానము, ఇప్పుడు ఇంటిలో పొందుటకు,

ఇప్పుడు బహు సమీపమున లభించుటకు,

మనుష్యుని ప్రశ్నలకు ఒక్కక్షణంలో జవాబు లభించుచున్నది.

మనిషి యొక్క అంతిమ విలువ నిర్ణయంలో

దేవుని చిత్తము పొందుటకు,

భూమిమీద దేవుని త్యాగము నిండినట్టి ఆయన చిత్తము,

విశ్వాసము లేనివారికి మరల అవకాశములేని స్థితికి పంపబడునట్టి సమయము అది.

భూమి మీద విశ్వాసము లేనివారలారా,

అంతరంగము విశ్వాస బీజములతో నింపబడును గాక.

నేడు అనునది ఉండగానే,

కృపాయుగము భూమి మీద నిలచియుండగానే

మనుష్యుని ఆత్మ రక్షింపబడుటకు ఇంకను సమయము కలిగి యుండునుగాక.

పరిశుద్ధత అను గమ్యము కొరకు ఇంకను అంగీకరించదగిన సమయముండగానే

దేవునితో నడచుటకు ప్రారంభింపవచ్చును.

ఎందుకనగా మనుష్యుల క్రియలు ఉన్నత స్థానము చేరినవి. దానివలన వచ్చే ఫలితములు కూడా హెచ్చుగానున్నవి.

శక్తి లేమి అనునది శాశ్వత అగ్నిని రగులచేయును.

మనుష్యుని ఆత్మను కదలించివేయుచు, మనిషి అంతరంగమును నాశనము చేయుచు,

కిరీటమును ఎన్నడూ కోరలేని స్థితిలో, వస్త్రం లభ్యంకాని స్థితిలో మిగిలిపోవును.

# దేవుని సృష్టి ప్రణాళిక

నా స్వరము వినగలవారు ధన్యులు.

నేను సాక్ష్య మిచ్చునట్టివారు ధన్యులు.

నా సేవకులని పిలువబడువారు ధన్యులు.

వాక్‌శక్తి గలవారు ధన్యులు, ఆయన రాజ్యము కొరకు ముందుకు పోవువారు ధన్యులు.

దేవుని అంగీకారమే దానికి అంతిమ గౌరవము.

దేవుని నోటి నుంచి వచ్చిన వాక్యమే ఈ శరీరులకు మహోన్నత ప్రాముఖ్యత కలిగినది.

దేవుని వాక్యమును పూర్తిగా అర్థం చేసుకోవాలి.

దేవుని వాక్యమే సమస్త నిత్యత్వమును కలిగియున్నది.

మనుష్యుని వినికిడికి దృష్టికి తేటగా నుండునది దేవుని వాక్యమే.

తెలివైనవారు దేవుని వాక్యమును అవగాహన చేసుకొనగలరు.

తెలివి తక్కువవారే దేవుని వాక్యమును నిర్లక్ష్యము చేయుదురు.

దేవుని సృష్టి ప్రణాళికను వివరించుటయే దేవుని వాక్యము యొక్క ఉద్దేశము.

సమస్తమైన సృష్టి, స్థితికి, వాస్తవ ప్రతివంటిది దేవుని సృష్టి ప్రణాళిక.

అది దేవుని బంగారు అక్షర సమదాయము వంటిది.

దానికి కాలము వలన ఎట్టి మార్పులు కలుగవు.

# ప్రభువు యొక్క వెబ్‌సైట్ (సమాచారము)

ప్రభువు యొక్క వెబ్‌సైట్ అనునది మనిషి యొక్క వెబ్‌సైట్‌తో పోల్చడానికి కాదు.

దానిని చూపుట ద్వారా పోలిక తెలుపడానికి కాదు.

అందలి సమాచారమును పోల్చుకొనడానికి కాదు.

ఏదీ దీనిని మించి పోలేదు, ఏదీ పోటీకి నిలువదు.

అది పాతబడిపోదు.

ప్రభువు యొక్క విషయ సంచికలో వివరంగా గ్రహించవలసిన సమాచారము కలదు.

ఇంకా ముందు ప్రకటించ వలసినదానికి లోబడి యుండును.

ప్రార్థనలో దాని కొరకు ఎదురు చూడదగినదై యున్నది.

దానిలో ఆజ్ఞాపించబడిన సమాచారము ఉన్నది.

మనుష్యునితో మాట్లాడునట్టి సమాచారము, అంతరంగమునకు ఉపదేశించగల సమాచారము ఉన్నది.

అది చక్కని అవగాహనా దృశ్యము ఏర్పరచును.

మనిషి యొక్క పరిపూర్ణతా దృశ్యమును, పరిణామక్రమముల దృశ్యమునుకలిగియుండును.

మనిషి తన ఇష్టానుసారము నడచుట వలన వచ్చే ఇబ్బందులను అవగాహనకు తెచ్చును.

దేవునితో సహవాసమునకు నాందీప్రస్తావనగా, ప్రాథమిక విషయంగా మనిషి యొక్క పరిపూర్ణతా దృశ్యము కన్పించును.

దాని పరిణామక్రమము యొక్క దృశ్యము సత్యము. అంతేగాని అది ఒక డొల్లవంటిది కాదు.

ఫలితముల దృశ్యము కన్పించునదిగాను, మనిషి యొక్క ఆత్మలో కలిగిన లోటుపాటులను చూపునదిగానూ ఉండును.

తన స్వేచ్ఛావర్తన ద్వారా కలిగే నష్టములను పొందకుండా, తన గమ్యము యొక్క గతిని మార్చుకొన వచ్చును.

దేవుని స్థలములలో మనిషి యొక్క స్వేచ్ఛావర్తన గౌరవించబడును.

దేవుని స్థలములు చాలా చీకటిని కలిగియుండి, మనిషి స్వేచ్ఛావర్తనను గౌరవించును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

వెలుగులో స్వేచ్ఛావర్తన ఇంకా సంపూర్తిగా గౌరవించబడును.

దేవుడు చీకటి స్థలములలో నివసింపడు.

ఆయన బాగుగా ఎరిగినవాడు, తరచుగా వెలుగు కలిగిన ప్రదేశములలో సంచరించుచూ, అచ్చటనే నివసించును.

# ప్రభువు యొక్క వెబ్‌సైట్ (నెట్)

ప్రభువైన నేను, ఈరోజు,

ప్రభువు యొక్క విషయ సంచికను సిద్ధపరచుచున్నాను.

నా రెండవ రాకడకు సంబంధించిన వెబ్‌సైట్.

నా ధ్వజము యొక్క వెబ్‌సైట్.

నేను ప్రజల కీయదలచుకొన్న గ్రంథమును క్రమపద్ధతిలో నుంచు వెబ్‌సైట్.

ఈ భూమిని చుట్టివచ్చునట్టి నా వెబ్‌సైట్

నా ప్రకటనకు సంబంధించిన శబ్దము.

ప్రేమలో నిర్వచించబడినది.

ఈ యుగాంతమును తెలుపునట్టియునైన వెబ్‌సైటు నిచ్చుచున్నాను.

ప్రభువు యొక్క వెబ్‌సైట్‌లో,

జనాంగములకు త్రోవను, అంతరంగమును పరిశుద్ధాత్మ ఏలునట్టి త్రోవను,

వెలుగు నిచ్చునట్టిది మరియు నిలిచియుండు నట్టిదియునైన త్రోవను దానిలో నుంచును.

ఆయా ప్రాంతములలో దగ్గర మరియు దూరములో చేపలు పట్టు వల వలె ఆ త్రోవ యుండును.

ఈనాడు, ఈ కాలంలో, ఈ కృపాయుగంలో వల వేయబడును.

ప్రభువు యొక్క వల కొందరిని విడిచిపెట్టదు..

కొందరిని తప్పించుకొనుట కంగీకరించదు.

వలలో చిక్కుకొని ఎగిరిపడుతున్నవాటిని పట్టుకొనును.

ఎందుకనగా ప్రభువు యొక్క భూమి నంతటిని వ్యాపించి యుండును.

భూమి మీద చేపలు పట్టును, ఆకాశములో చేపలు పట్టును.

సముద్రములలో చేపలు పట్టును.

మనిషి కోరినప్పుడు ప్రభువు యొక్క వల తన పనిని ఆపి విశ్రాంతికి పోదు.

రాత్రియందు, పగటియందు కూడ ఎంతో చురుకుగా నుండును.

ఈనాటి కాలంలో, కోత కాలంలో ప్రభువు యొక్క వల సిద్ధముగా ఉన్నది.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

వలను వేయుట కుపకరించు నావను ఎక్కుటకు, దాని చలనము వలన కలిగే శబ్దము కొరకు,

అనగా జాలరి, గలిలయ తీరముల నెరిగిన జాలరి యొక్క నావను ఎక్కుటకు సిద్ధముగా నున్నాడు.

ప్రభువు వలకు బాగుచేయవలసిన రంధ్రములు లేవు. అడుగు భాగము వరకు పోదు.

లోతైన నీటిలోనున్న అందరికి క్షేమము నిచ్చును.

ప్రభువు యొక్క వల ఇతరులను నోరూరించదు.

అది బహుమతిని చూపి ఆకర్షించదు.

అది పనుగడతో పట్టుకొనదు.

ప్రభువు యొక్క వల అనునది,

అందరికి తెలిసేవిధంగానే యున్నది.

నోరు మూసుకొని యుండదు.

చిక్కుదారులలో నడిపించదు.

ప్రభువు యొక్క వల ఇబ్బందిని కలిగించదు.

పట్టుబడిన వారిని దోషులుగా చేయదు.

నావ యొక్క బల్ల మీది చేపలను పట్టుకొనదు.

ప్రభువు యొక్క వల లోతుగా తరచి చూచును.

అన్నింటిని వెలుగులోనికి, పైకి లేపును.

ప్రతియొక్కరిని పేరు పేరున ఎరుగును.

ప్రభువు యొక్క వల మునిగి పోతున్నవారికి క్రొత్త జీవితము ప్రసాదించును.

ఈతగాళ్ళకు క్రొత్త జీవితము నిచ్చును.

ఖాళీ ప్రదేశములలో ఆటలలో మునిగి యున్నవారికి నూతన జీవితము నిచ్చును.

# ఒక్కక్షణం పరిశీలిద్దాం

మనిషి యొక్క ప్రయత్నములు దుష్టుని నుండి ప్రారంభమగును.
అతడు ఇతరులను ఏమీ చేయలేనివారుగా చేయుటకు అవకాశములు వెదకును.
ఇతరుల యొక్క సదవగాహన కొరకు అవకాశములు వెదకును.
దారిలో అడ్డంగా లభించే అవకాశముల కొరకు వెదకును.
స్వేచ్ఛగా ఇచ్చే పిలుపును వినడానికి సిద్ధంగా ఉంటాడు.
దుర్బోధ కొరకు పిలుపును,
అదుపు తప్పి పోవుటకు,
ఒక్కక్షణం దారితొలగి పోవుటకు పిలుపును ఇచ్చును.
దారితొలగుటకు పిలుపనేది, దానిననుసరించే ప్రమాదము లోనికి పోవుటయే.
చేతిలోనున్న కొరడాతో కొట్టుకొనే స్థితికి మారును.
తిరిగి వచ్చే దారిని ముసుగులో నుంచును.
కాళ్ళయొద్ద ఉంచబడు వెలుగును అర్థం కాకుండా ఉంచును.
ఒక్కక్షణం పరిశీలను అనునది ఆలోచనకు పరీక్ష వంటిది.
త్వరగా అలవాటైపోవును. అత్యాశకు లోబడిపోవును.
ఒక్కక్షణం పరిశీలన
అనేక ఆహ్వానములకు దారితీయును.
ఆత్మలో అంగీకారము కలిగి శరీరము శోధింపబడుటకు,
ఇంతకు ముందు తెలియని వాటిని, చీకటి రహస్యములను దాచిపెట్టుటకు దారితీయును.

ఒక్కక్షణం పరిశీలన అనునది త్రాగుడుకు బానిస కావడానికి ముందుండే స్థితి.
మనిషి యొక్క రక్తములోని జీవమును తీసివేసి మొద్దుబారి పోవునట్లు చేయును.
అడుగుపెట్టటానికి వీలులేనివిధంగా తీగను అమర్చినట్టి మెట్ల గదివలె నుండును
అడుగు పెట్టడానికి వీలులేని మెట్లగది అనునది
మనిషిని అంగవైకల్యము కలిగినవానిగా చేయుటకు,
మంచిగా ఉన్న దానిని విరుగగొట్టుటకు,
గూనివాడుగా మార్చుటకు, చక్రాల కుర్చీలో, ఒకప్రక్కను సూది యుంచబడిన దానిలో నుంచుటకు తయారు చేయబడినది.

మనిషి రహస్యంగా ఖర్చు పెడుతూ ప్రయత్నించడాన్ని గమనించండి.
మనిషి యొక్క శరీరమును, ఆత్మను పాడుచేయగల ప్రయత్నాల్ని గమనించండి.
మనిషి తాను పడుతున్న బాధ నుండి తప్పించుకొనుటకు, తప్పించుకొను మార్గమును చూపలేని మనిషి యొక్క ప్రయత్నములను చూడండి.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆత్మను అంతరంగాన్ని చేతి తొడుగుల మధ్యనే బంధించండి.

ఒక కొండ పైభాగపు చరియలో మనుష్యుణ్ణి ఉంచగల స్థానముల నుండు శత్రువును గుర్తించండి.

అచ్చట క్షేమము ఉండదు. ఒక క్రొత్త గమ్యము నాహ్వానిస్తూ సముద్ర జలములు కదులుచున్న స్థితిని చూడండి.

# దేవుని మార్గములు (2)

మనిష్యుని దృష్టిలో దేవుని మార్గములు చాలా ఆశ్చర్యకరములు.

మానవుని జీవితంలో దేవుని మార్గములు ఆశ్చర్యకరములు.

మనుష్యునిపట్ల దేవునికున్న తలంపులతో నుండు దేవుని మార్గములు ఆశ్చర్యకరములు.

దేవుని మార్గములు విశ్వాసులైనవారి మీద క్రుమ్మరించబడును.

దేవుని బిడ్డలైన ప్రతివారి కొరకు అవి సిద్ధపరచబడును.

ఆయన కుటుంబమునకు సంబంధించిన సభ్యులందరి ముందు ఉంచబడును.

ఆయన సహచరులు ఆయన మార్గములను బట్టి ఆనందింతురు.

ఒక తోటలోగల గమ్యమును గురించి నిబ్బరంగా నున్నవారికి విశద పరచబడును.

తెల్లని వస్త్రముతో కప్పబడిన అంతరంగము కలిగి నివశిస్తున్న వారందరు దానిని పంచుకొందురు.

దేవుని మార్గములు ఆయన సృష్టిని ఆవరించును, భూమి నంతటిని అవి చుట్టియుండును.

మనిషి శరీరముతో నుండగా దేవుని మార్గములు అచ్చట యుండును. మర్త్యుడైన మనిషి సంచరించగల స్థలములలో నుండును. మనిషి నిత్యత్వమును పొందు నప్పుడు అక్కడ ఉండును.

దేవుని మార్గములు మనుష్యునిపట్ల తన చిత్తమును తెలుపును.

ఆయన అమితమైన ప్రేమను, ఆయన ఘనతను, ఆయన శక్తిని, ఆయన ఠీవిని, సృష్టి యంతయు ఆయన సృష్టిలోని విజ్ఞానమును గ్రహించి శిరస్సు వంచి గ్రహించి పొగడును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# స్వేచ్ఛాయుత సమయముల జ్ఞాపకము

మనిషి యొక్క జ్ఞాపకశక్తి పూర్తిగా గుర్తు తెచ్చుకొనగలదని నమ్మకము లేదు.

ఆతడు శరీరముతో పుట్టకమునుపు,

ఇంతకు ముందున్న శరీరమును గురించి,

మత్తులో మునిగిన అతని మెదడు యొక్కయు,

ప్రతిరోజూ జరుగుచున్న విషయములను దాచుకొని అవుసరమైనప్పుడు గుర్తు చేసుకొనగలిగే మెదడు ఉన్నట్టు ఖాయమైన పరిస్థితి లేదు.

మనిషి యొక్క జ్ఞాపకశక్తి, జీవితములో ముఖ్యమైన మలుపులను,

జీవితములో జరిగిన సంఘటనల ప్రభావమును,

గౌరవప్రదమైన సంఘటనలను, అతనికి అవమానము మిగిల్చిన సంఘటనలను వివరంగా భద్రపరచును.

మనుష్యుని జ్ఞాపకశక్తి గౌరవమును తెచ్చిపెట్టు పనులు, అవమానమును కలిగించిన అంశములను, చివరకు గుర్తు చేసికొనగలుగునట్లు భద్రపరచును.

అది మనుష్యుని ఆత్మ యొక్క నడకను, శరీరము యొక్క మనుగడను,అంతరంగము యొక్క అస్థిత్వమును కూడా, మనిషి స్వేచ్ఛా జీవితపు కార్యకలాపముల వలన అనుభవములోనికి వచ్చిన వానిని భద్రపరచును.

మనిషి యొక్క స్వేచ్ఛాయుత నడవడి, నొసటిమీద ప్రకాశిస్తున్న ప్రకాశమానమైన నక్షత్రము యొక్క వెలుగు వలెను, ఆతని కాళ్ళకుబంధములుగా ప్రతి అడుగును భారయుతంగా అనిపించునట్లును ఉండవచ్చును.

మనిషి స్వేచ్ఛా జీవితము, తెలివిగా ఉపయోగించునట్లుగా కనిపించును.

జీవితపు ఆభరణములను ప్రోగుచేయునట్లు, అవుసరమైనప్పుడు నడిపించడానికి అవుసరమైన సహాయమునుఅందించునదిగా కనిపించును.

మనిషి యొక్క స్వేచ్ఛా జీవితము, శాసనోల్లంఘన కొరకు ఉపయోగపడును.

వాగ్దానము లన్నింటిని భంగము చేయును.

ఎల్లప్పుడు చీకటిలో అర్పించు త్యాగబలిగా నుండుటకు నడిపించును.

మనిషి యొక్క స్వేచ్ఛాజీవితము అనునది జీవితంలో ఒక గొప్ప ప్రత్యేకతను కలిగి యుండును.

**దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు**

మనిషి యొక్క స్వేచ్ఛాజీవిత విధానము, జీవితంలో చాలా ప్రత్యేకతగల ప్రాముఖ్యత కలిగి యుండును.

అది మనిషి జీవితంలో చేసే ప్రయత్నాలలో ఎల్లప్పుడు ముందుభాగంలో నుండును.

ఈ భూమి మీద మనుష్యుడు ప్రవర్తించిన స్వేచ్ఛాజీవితమును బట్టి అతడు లెక్క అప్పగించ బద్ధుడైయుండును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# ఒంటరి దినములు

మనిషి జీవితంలో ఒంటరి దినములు వస్తూ ఉంటాయి.

ఒంటరి దినములు వ్యాపారపు సమయంలో,

ఒత్తిడి పనులు కలిగియున్న వేళలతో

త్వరత్వరగా గతించుచున్న గంటలతో, కురుచయై పోతున్న దినములతో, అవి పోరాడును.

ఒంటరి దినములు కలవకుండా ఉన్న స్నేహితులను గుర్తు చేయును.

వ్రాయవలసిన ఉత్తరములను, అందించవలసిన శుభాభివందనములను గుర్తు చేయును.

అవి ఒక తోట ముందున్న పూల వలెను, గాలికి ముందు వచ్చు మేఘము వలెను,

చంద్రకాంతికి ముందుండు నీటివలెను, సముద్రపు ఒడిలో నుండు తీరము వలెను, వెదజల్లబడియుండును.

ఒంటరి దినములు తలుపు మీద తట్టిన మోత వలన కదిలిపోవును.

ఒక దారిలో నడిచిన పాదఘట్టనల చేత, సామూహిక కార్యక్రమము ప్రారంభించుట ద్వారా కదిలిపోవును.

ఒంటరి దినములు అనేక స్థలములను దర్శించిన అనుభవములను,

ఎండలో చేసిన ప్రయాణములను, సంతోషంంగా జరుపుకొన్న కార్యక్రమంలో పాల్గొన్న చిన్న బిడ్డల నవ్వును గుర్తు చేయును.

ఒంటరి దినములు ఒక పుస్తకమును చూచుట కొరకు,

వెళ్ళి ఏదైనా పని చేయుటకు నిర్ణయమును, స్నేహమును మరలా చేయుట కొరకైన ఆశను, విలువైన బిడ్డతో గడిపిన ఒక రోజును గుర్తు చేయును.

ఒంటరి దినములు సంతోష దినములుగా పచ్చనిగడ్డిపై మోపిన పాదముద్రలు కల దినములుగా, మంచి కుటుంబమును హత్తుకొను రోజుగా మారగలవు.

ఒంటరి దినములు యవ్వనకాలపు కార్యకలాపములతో వ్యర్థము చేయగలవు.
అవి త్యాగముతో కూడిన ప్రేమను పారద్రోలగలవు.
ఒక స్థానము కొరకు స్తబ్దంగా ప్రయత్నించే స్థితిని మార్చివేయ గలవు.
ఒంటరి దినములు భాగము పంచుకొనుటకై యుంచబడినవి.
ఒక ఆహ్వానమును అంగీకరించుటకు సమయముగా నుండును.
కంటిని, ముక్కును, నోటిని సంతృప్తిపరచే ఒక భోజన పదార్థమును తీసుకొనే సమయముగా నుండును.
అవి ఒక ఆశీర్వాదముగానుండే సమయముగాను,
సహాయము చేయడానికి కోరునట్టి సమయముగాను,
ఇతరులు చెప్పునది వినగలిగే సమయముగాను ఉన్నది.
అవి తెరలు తీయుటకు కాదు, కలిగియున్న సంబంధమును పాడు చేయుటకు కాదు.
పాత స్నేహములను విడిచిపెట్టుటకుగాని,ఒంటరిగా నుండి కన్నీళ్ళు కార్చడానికిగానీ కాదు.
ఒంటరి దినములు దేవుని ఫలభరితమైన స్థితి పొందటానికైయున్నది.
కృపకు క్రియారూపముగా చూపవచ్చును.
మనిషి ఎదగడానికి అవుసరమైన రోజులుగాను,
తన యొక్క స్వేచ్ఛాయుత ఆలోచనలు ప్రాధాన్యత పొందటానికి రోజులుగాను,
సజీవమైన వస్త్రమునకు ఒక భూషణము చేర్చదగిన సమయముగాను ఉండును.
ఒంటరి దినములు నిజంగా ఆలోచిస్తే కరిగిపోయేవిగా ఉండకూడదు.
సూర్యరశ్మి తగిలినప్పుడు మంచు బిందువులు పోయినట్లు,
మనిషి ఆత్మలో అవగాహన అనునది లోగొనునప్పుడు
ఎందుకనగా నా వాక్యము ధృవపరచుచున్నది.
"అయ్యో ! నేను ఎల్లప్పుడు, ఈ యుగాంతము వరకు కూడా మీతో నున్నాను."

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# శరీరము కొరకు మెరుపు సందేశము

అధికముగానుంటే నీళ్ళు మనిషికి ప్రమాదకరము.

ఏవైనను, అనగా మనిషి ఆడునట్టి, తినునట్టివి, చూచునట్టివి,

అధికంగా ఉంటే అవి ఆ మనిషికి ప్రమాదకరములు మరియు ప్రాణముకు భయమును కలిగించును.

మనుష్యుడు తన ప్రాణమునకు హానియున్న పరిసరములలో నుండరాదు.

తన అజమాయిషీ లేని స్థలములలో, తనకు ఉన్న శరీర బలమును, లేక అది అతని ఎముకల యొక్క శక్తిని మించిపోయిన శక్తులుండు పరిసరములలో నుండరాదు.

అతడు తన శరీరమును స్పందింపజేయు సందర్భముల అన్వేషణలో అనేకసార్లు తెలివిని, వివేకమును పోగొట్టుకొనును.

మనిషి శరీరము యొక్క నిర్మాణ మిశ్రమములు, జాగ్రత్తగా అజమాయిషీ కలిగి,

సరైన రీతిలో నిలబడగలిగే విధంగా అమరిక కలిగి,

ఒక్కక్షణంలో అవుసరమైన మార్పు కొరకు మనిషి శక్తియుక్తులను పెంచ గలుగునట్లును,

అగ్నిలో నుండి చేతిని వెనుకకు తీసికొనగలుగుటకు,

తెరచిన కంటిని తగిన విధంగా మూయగలిగే స్థితిలో అమరియున్నవి.

ఇట్టివాటిని దుర్వినియోగపరచరాదు.

సహాయము అవుసరమైనప్పుడు గట్టిగా అరచుటకు వీలుగా నున్నది.

భద్రత కొరకు మెరుపు పిలుపు పిలువవలసి వచ్చినప్పుడు వీలుగా నుండునట్లు అమరిక కలిగి యున్నవి.

మనిషి శరీరము కొరకు మెరుపు పిలుపులను అంగీకరించినప్పుడు, త్వరగా పిలచిప్పుడు అతడు జ్ఞానమును ఉపయోగించడు.

మాటిమాటికి మెరుపు పిలుపులు అనునవి, జీవించి యుండు సమయమునకు ప్రతిస్పందన సమయమును మార్చును.

ప్రతిస్పందన రక్షణను, శరీరము యొక్క పిలుపునకు సంబంధించిన ప్రత్యేకతను మార్చును.

మరల మరల మెరుపు సందేశములు శరీరము యొక్క ప్రతిస్పందనను మార్చును.

మెదడు యొక్క చురుకుదనమును తగ్గించును.

ఎక్కువ ఒత్తిడి యున్నప్పుడు గుండె చప్పుడును పెంచదు.

త్వరపడి అతుకు పెట్టనివారు ధన్యులు.

ఉన్నత స్థానము కొరకు శక్తులన్నింటిని ఏకీకరించనివారు ధన్యులు.

మెదడును పోషించుటకు, శరీరము ఒక ఆటవస్తువుగా ఉపయోగించనివాడు ధన్యుడు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# సింహము యొక్క రోజు

సింహము యొక్క గర్జన, అందరిని మేల్కొనజేసి అభినందించును.

బడలిక నుండి లేచునట్లు వారిని అభినందించును.

నిన్నటి కలలు మరచిపోవునట్లు మేల్కొలిపి అభినందించును.

నిద్రించుచున్న వారినందరిని లేపును., చిన్న జంతువులను ఉదయకాల భోజనము కొరకు మేల్కొలుపును.

ముఖము కడుగుకొనునట్లు ముఖము మీద నున్న అశుభ్రతను గుర్తు చేయును.

సింహము యొక్క గర్జన ఒక క్రొత్త రోజును ప్రకటించును.

వారివారి అవుసరతల కొరకు సిద్ధపరచును, కొలదిమంది యొక్క హద్దులను పెంచును.

సింహము యొక్క గర్జన ఎంతో దూరములో నున్న వారిని పిలుచును.

అవకాశమునుబట్టి వెదకును, నిశ్శబ్దతనుబట్టి దాని కారణమును చూచును.

ఇవ్వబడిన సందేశము యొక్క స్థితిని వెదకును.

సింహము యొక్క గర్జన గర్వమును మూసివేయును.

ప్రత్యేకించబడిన స్థానమును మూయును.

కలుగజేసికొనుట చేత మంచి వార్తను ఆపివేయును.

సింహము యొక్క గర్జన కొల్లగొట్టేవారిని భయపెట్టును.

భయపెట్టుచుండెడి వారిని భయపెట్టును.

భయంకరమైనవారిని బెదిరించును.

సింహపు గర్జన సహాయకులను బలపరచును.

వంటవారిని రావించును.

ఉతికేవారిని రావించును.

సింహపు గర్జన అనునది గర్వమునకు తోడ్పడువాటిని ఆహ్వానించును.

సింహము గుర్రుపెట్టుట, అబద్ధికులను ప్రోత్సహించును.

మనసు మార్చుకొన్నవారిని అగ్నికి సమీపముగా నడపును.

బిడియపడుతున్న వారిని దగ్గరకు కదలునట్లు చేయును.

సింహము గుర్రు పెట్టుట అనునది ఆ దినము జరిగిన సంభవములపట్ల గల ఆనందమును ఖాయపరచును.

# నా ప్రజలకు సమృద్ధి నిచ్చుట

నిజంగా,

నిజంగా నేను నా ప్రజలను ప్రేమించుచున్నాను.

వారు నైపుణ్యము చూపి చేసిన వస్తువులను నేను ఆనందంతో చూస్తున్నాను.

వారి యొక్క భావనను నేను నిజంగా ప్రేమించుచున్నాను.

నా ప్రజలతో నాకు సంతోషము, జ్ఞానము వెదకువారితో నాకు సంతోషము.

భూమిమీద దేవుని బోధనలను, జ్ఞానమును తెలియజేయువారితో నేను సంతోషిస్తున్నాను.

పరలోక రాజ్యపు తాళపుచెవుల కొరకు వెదకువారు ఆశీర్వదింపబడినవారు.

పరలోక రాజ్యపు తాళపుచెవులను ఎరిగినవారు నిజంగా ధన్యులు.

పరలోక రాజ్యపు తాళపుచెవులు కలిగి, వాటిని తమ హృదయములలో భద్రపరచుకొనువారు పూర్తిగా ధన్యులు.

దేవుని ఆశీర్వాదములు ఎవరిమీదికి వచ్చునో వారిని దేవుడు న్యాబద్ధంగా నుంచును.

దేవుని ఆశీర్వాదములు పొందినవారిని అవి పవిత్రపరచును.

దేవుని పరిశుద్ధత, ఆయనను సేవించుచున్నవారికి వస్త్రము బహూకరించును.

ఆశ్చర్యకరమైన నడకను అనుగ్రహించును, అద్భుతములకు మార్గమును ఎత్తి చూపును.

సహోదర ప్రేమకల దారిలో నడచువారి చేత దేవుడు మహిమపరచ బడుచున్నాడు.

అద్భుతమైన మార్గము అనగా దేవుని చిత్తమును గౌరవించు దారిలో నడచువారు దేవుని మహిమ పరచుచున్నారు.

# విపత్తులు కలుగుట

మనుష్యుని జీవితంలో విపత్తులు కలుగుట,
ప్రవచనముల నెరవేర్పును చూపును.
హఠాత్తుగా కలుగు మార్పుల సమయమును నింపును.
ఈ యుగంలో జరుగవలసిన వరదలను పూర్తి చేయును.
భూమి మీద పుట్టుచున్న చెడులకు నాందిగా నుండును.
విపత్తులు పరలోకములో విపత్తులుగా పిలువబడవు.
అవి భూమి మీద మనుష్యునిచేత అట్లు పిలువబడును.
నూతన యెరూషలేము రాకముందు,
యుగ సమాప్తిలో మానవుని అంతము వచ్చుటకు ముందు,
ఒక నూతన ఆరంభము రావడానికి ముందు,
విపత్తులు కలుగుట ఆగిపోవును.
జ్ఞానము కలవారు వాక్యమును చదువుదురు గాక !
బుద్ధిహీనులు తమ ఆనందములో అలాగే నడచుదురు గాక !
తమ జ్ఞానమును మించిన ఫలితములతో అనుభవము కలిగియుండువారు జ్ఞాన శూన్యులుగా నుందురు గాక !
అవగాహనను వెదకుచూ గడుపుదురు గాక !
వారు, తమ మోకాళ్ళ మీద నుండి ఎక్కువ సమయము ధ్యానింతురు గాక !
ఆత్మను రక్షించు పవిత్ర స్థలములో సమయము గడుపుదురు గాక !
సమయమును తెలివిగా అనగా
సమయముండగానే,
యుగ సమాప్తి ముందుగానే,
ప్రభువు యొక్క విజయ మేఘములు కన్పించక పూర్వమే తెలివిగా గడుపుదురు గాక !

# మానవుని వంశానుక్రమణము

మానవుని వంశానుక్రమము యొక్క శాస్త్రము ప్రపంచమునకు ఒక చిక్కు ప్రశ్నయై యున్నది.

జన్యుసంబంధమైన శాస్త్రం మొక్కలు అభివృద్ధి చెందుటతో ప్రారంభింపబడినది.

జంతువుల పెంపొందుటతో ముందుకు సాగినది.

మనుష్యుడు అనబడే జీవి యొక్క అభివృద్ధితో అది ఆగిపోతున్నది.

మనిషి యొక్క అభివృద్ధి అనేది అతని పరిసరముల చేత ప్రభావితము.

జ్ఞానము వలన కలిగే ఫలితము కాదు, ఇతరుల గురించి ఆలోచించే మనస్తత్వము చేత జరుగదు.

ఇతరుల గురించి ఎక్కువగా ఆలోచించే కారణముల ఫలితము కాదు.

రేపటి బాగును గురించి ఆలోచించగలిగిన ఒక రాజనీతిజ్ఞుడి జాగ్రత్త వలను కాదు.

మనుష్యుని అభివృద్ధి పనులు, అతని రాజ్యములో నిజ జీవితము మీద వచ్చిన మార్పులు, మనిషి మీదికి వచ్చి, రేపటి మంచి గురించి మనిషి ఆలోచించునట్లు చేయుట వలన వచ్చిన ఫలితము కాదు.

మనిషి పొందిన అభివృద్ధి, తలవని తలంపుగా వచ్చునట్టి టైం బాంబులు.

ముందుగా తలంచని,

అనీతిమంతులవి,

సిద్ధపడని వారిదినై యున్నది.

మనిషి యొక్క జ్ఞానమునకు మించినవి, ఈ మనుష్యుడు పొందిన అభివృద్ధి, క్రొత్త విషయములను లోతుగా గ్రహించగలిగే జ్ఞాన యుక్తమైన ప్రయత్నములకు వెలుపల యుండును.

మనిషి పొందిన అభివృద్ధి కార్యములు, మనిషి యొక్క వశములో నున్నవి ఉపయోగించినప్పుడు

మనిషి యొక్క జీవన చరిత్ర యంతటిలో

వాని యొక్క చేతి తొడుగుల మీద ప్రయోగించబడితే అవి అభివృద్ధి కార్యములుగా నిర్ణయింపబడతాయి.

మనిషి యొక్క ఆత్మ ఎక్కడ నున్నది, మనిషి అంతరంగం ఎక్కడ నున్నది ?

ఒక శాశ్వతమైన గమ్యమును కలిగి యున్న మనిషి,

ఒక టెస్ట్ ట్యూబ్ అనగా తయారు చేసిన టెస్టుట్యూబ్.

అతడు సృజింపబడిన స్థితికి కారణము నుండి, మనసులోని భావన ఎక్కడ నున్నది ?

దేవుని చట్టములకు దూరంగా మనిషి చేసికొన్న అనేక విషయములు ఎక్కడ నున్నవి ?

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఒక గొప్ప ఉద్దేశముతో చేయబడిన ఆతని జీవితమును, బుద్ధి హీనతతో నింపుకొన్న బుద్ధిహీను డెవరు ?

మనిషి భవిష్యత్తుకు ఇబ్బంది కలుగజేయు అధికారము లేకపోయినను, హాని తలపెట్టునట్టి వాడు ఎవరు ?

తన స్నేహితుల ముందు, ఆటంకములలో చిక్కుకొన్నను, జీవితమును తానే సిద్ధపరచినట్లు మాట్లాడునట్టి బుద్ధిహీనుడు ఎవరు ?

కావున ప్రతిదీ గుర్తుంచుకొనబడును.

ప్రతిదానిని ఏదో ఒక ఆటంకముతో నుండును.

ప్రతి హృదయములోని తలంపును, బహిర్గతము చేయవలసిన అవుసరము ప్రతియొక్కరికి కలదు.

లోపల ఏర్పాటు చేయబడిన రసాయనశాలలో గాని,
జ్ఞానయుక్తమైన అజమాయిషీగల స్థానములలో,
లౌకిక బహుమతినొందు స్థానములలో
చేతిలో డబ్బు వలన కలిగే అనుభవముగల క్యాంపులలో,
ఏకాకిని చేయగల క్యాంపులలో,
ఇట్టివారు లెక్కకు పిలువబడుదురు.

వారు చెడ్డవారి ప్రయత్నముల వలన కలుగుచున్న నష్టము అంచనా వేయుదురు.

# ప్రభువు యొక్క వెబ్ సైట్
# (కలుగబోవు పొగమంచును గూర్చి వార్త)

చెడుతో నిండిన ప్రపంచమునకు, ఈ వెబ్ సైట్, పొగమంచును గూర్చిన హెచ్చరికవలె ఉన్నది.

క్షేమము కొరకు విన్పించబడే పొగమంచు హెచ్చరిక, సంక్షేమ రేవువంటిది.

తప్పిపోయిన వారికి దారి చూపే సంక్షేమ పొగమంచు హెచ్చరిక వంటిది.

ప్రభువు యొక్క పొగమంచు హెచ్చరిక భూమి మీద అంతటా ప్రకటించబడును.

దగ్గరవారిని, దూరపువారిని కూడా అది మోయగలదు.

సమీపములో లభిస్తున్న రక్షణ యొక్క శుభ వర్తమానమును మోసికొని పోగలదు.

చేయి కలపడానికి అందించగల హస్తమును కలిగి యుండును.

పొగమంచు హెచ్చరిక అడిగినప్పుడు మ్రోగును.

సౌకర్యవంతమైన స్థితి కొరకు వినిపించబడును.

ఆత్మను ఎత్తిపట్టుకొనుటకు మ్రోగును.

ఈ శబ్దము మందను నూతన పరచుట కొరకైనది.

మార్గము తెలియనివారి కొరకైన దేవుని పిలుపు.

సిద్ధపడుట కొరకైన అవసరతను గూర్చిన హెచ్చరికయై యున్నది.

సిద్ధముగానుండుట కొరకైన అవుసరతను హెచ్చరించుటకొరకై ఉన్నది.

ప్రేమతో నిండిన హెచ్చరిక అది.

దేవుని రక్షణ హస్తము సౌకర్యవంతముగాను, రక్షణ కవచముగాను ఉండుటను తెలుపుచూ హెచ్చరించును.

ప్రభువు యొక్క పొగమంచు హెచ్చరిక పవిత్ర స్థానమునకు రావడానికి ఇష్టపడుతున్నవారి కొరకును,

సమీపములో నున్నవారి కొరకును, దాని విషయమును వినుటకు మనస్సు కలవారి కొరకును, ప్రతి విషయమును విపులంగా పరీక్షించుకొనువారి కొరకును అయి ఉన్నది.

ప్రభువు యొక్క పొగమంచు హెచ్చరిక ప్రభువు యొక్క ఉపదేశము ప్రచారము చేయును.

ప్రభువు చేయు సౌకర్యవంతమైన పరిస్థితిని, ప్రభువు సమీపముగానున్న సంగతిని ప్రచారము చేయును.

రాత్రి కాలపు చీకటిని పారద్రోలును, ఉదయకాలపు పొగమంచు స్థితిని, ఆనాటి యొక్క వివాదభరితమైన స్థితిని, సాయంకాలపు పొగమంచు స్థితిని పోగొట్టును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ప్రభువు యొక్క పొగమంచు హెచ్చరిక శబ్దము మారుమ్రోగే పరిస్థితి యుండదు.

శబ్దము యొక్క పవిత్రతను కలిగి యుండును, ఆ ధ్వనికి కారణమును పరిపూర్ణము చేయుటకు ఎల్లప్పుడు కోరును.

ప్రభువు యొక్క పొగమంచు హెచ్చరిక అనునది సమగ్రత కొరకు చేయబడిన సూచికయై యున్నది.

ఇంటికి వచ్చుటకు సంకేతము నిచ్చును. జీవితకాలమంతటిలో నమ్మ దగినది.

# దేవదూతల సమక్షము

దేవదూతల అడుగుజాడలు భూమి మీద మనుష్యులకు కనబడు గుర్తులు కలిగి యుండవు.

దేవదూతల పాదములు పాపసంచయముల మీదికి రావు.

అన్నిచోట్లకు దేవదూతల పాదములు అడుగుపెట్టవు.

ఎంతో పరీక్షించిన తరువాతనే అడుగు పెడతాయి.

ఎంతో అనుభవము కలిగినవారిని బట్టి మాత్రమే వస్తుంటాయి.

నివశిస్తున్న ప్రజల మీద ఏవిధమైన బరువును మోపవు, దేవాలయమును ఎన్నడూ చెడగొట్టవు.

భూమి పైభాగమున ఎట్టి గుర్తును విడిచిపెట్టవు.

దేవదూతల సమక్షము తోడుగా నుండునట్లు, గుర్తులు మిగుల్చును.

భూమి మీదనున్న జలముల పైభాగముననున్న వ్రాత మీద గుర్తులుంచును.

క్షయమైన జీవితపు స్థితి నుండి మారుతున్న ఆత్మ యొక్క సహవాసపు వ్రాతల గుర్తులు ఉంచును.

దేవదూతల సమక్షము చుట్టూర వ్యాపించి యుండును.

వారి ప్రయాణ కారణమైన పనులను, వారి భద్రతలో నున్న విషయములను,

అభివృద్ధి చెందుటకుగాను గమ్యము ఏర్పరచిన విషయముల చుట్టూ వ్యాపించి యుండును.

దేవదూతలు గుంపులుగా వస్తారు, గుర్తింపు కలిగిన స్థాయిలతో వస్తారు.

ఆతిథ్యమిచ్చు వారివలె వస్తారు, ఎంతో ఎక్కువమంది గుంపుగా వస్తారు.

దేవదూతల సమక్షము పవిత్రమైన పని కలిగియుంటుంది.

పరిశుద్ధమైన పని కలిగి యుంటుంది.

పరిశుద్ధమైన పని కలిగి యుంటుంది, యుగములకు సంబంధించిన పనులను కలిగి యుంటుంది.

దేవదూతల సమక్షము జాగ్రత్తను సూచించును, దేవుని చురుకైన చిత్తము కొరకైన జాగ్రత్తను,

దేవుని అభివృద్ధికరమైన చిత్తము కొరకు,

దేవుని ప్రవచనాత్మక చిత్తము కొరకు జాగ్రత్త కలిగి యుండును.

దేవదూతల సమక్షము సూర్యరశ్మిలో కనబడుతున్న దుమ్మును రేపును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఖాళీ చేయబడుచున్న పొగను కదిలించుచుండును, అంతా ప్రశాంతముగా నుండగా పొగమంచును అధికంగా వెదలించును.

దానిని గ్రహించు తలంపుగలవారు దూతల సమక్షమును చూడగలరు.

నీతిమంతుల చేత అంగీకరించబడును, అభినందన సమయంలో సంతోషంగా చెప్పబడుతుంది.

# దేవుని జ్ఞానము

దేవుని జ్ఞానము మనము అంగీకరించు స్థితిమీద నాధారపడి యుండును.
వెదకువారిని బట్టి, వాని ఆత్మను బట్టి, అంతరంగమును బట్టి,
దానిని పొందుకొనే విషయంలో ఉండే జాగ్రత్తను బట్టి యుండును.
జ్ఞాన సంస్థలలో చేరినవారు,
ఎన్నడూ త్రోసివేయబడ లేదు. ఎన్నడూ నిర్లక్ష్యము చేయబడ లేదు.
అది ఎన్నడో పోగొట్టుకొనబడినది అని అనిపించలేదు.

దానిలో చేరినవారికి, ఈ విషయ పరిజ్ఞానము కలిగిన విద్యార్థికి,
వాగ్దానము పొందిన ప్రతి విద్యార్థికి, నిబంధన కలిగిన ప్రతి విద్యార్థికి,
అతనిని ప్రేమించే ఒక ఉపాధ్యాయుడు ఉన్నాడు.
చేరిన ప్రతివారికి, ఆ కోర్సులోని ప్రతి విషయమును,
కోరిన ప్రకారము ముందుకు పోతున్న ప్రతి సందర్భమును,
కృతజ్ఞత కలిగిన హృదయము నుండి ప్రకటించబడుతున్న ఇష్టమును కలిగియున్న, ప్రేమగల ఉపాధ్యాయుడున్నాడు.

దేవుని జ్ఞానము మనుష్యునికి నేర్పలేము. వ్యవధులు తీసుకొనిగానీ,
అవగాహన కలిగిన జీవితకాలములోగానీ, ప్రత్యేక సమయముల హద్దుల మధ్యను బలంగా ప్రయత్నించిగానీ, నేర్పలేము.

మనిషి జీవితంలో పాఠముల క్రమంలో దేవుని జ్ఞానము బోధింప నారంభింప బడినది.

కాలమునుబట్టి దానిని జరుపుతూ యుండవచ్చును, అది నిత్యత్వపు లక్షణమై యున్నది.

వినగల చెవులు గలవారుచెప్పుచున్న మాటలను ఆపగలది దేవుని జ్ఞానము.
ఒక్క వాక్యముతో దానిమీద నున్న చర్చను పూర్తి చేయవచ్చును.
సమయము వచ్చిన వారి ఆలోచనతో విషయములో సమగ్రతను రాబట్ట వచ్చును.
దేవుని జ్ఞానము, అంతరంగపు ఆలోచనలను వెలికి తెచ్చును.
ఒక సమావేవమునకు ముందు సత్యమును తెచ్చును.
కోరబడిన సందేశము కొరకు కావలసిన జ్ఞానము నిచ్చును.

## ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

దేవుని జ్ఞానము పనులకు తగిన బాధ్యతను తెచ్చిపెట్టును.

ఒక వ్యక్తిత్వమునకు పొడిగింపును, ఆత్మకు వికాసవంతమైన స్థితిని తెచ్చును.

దేవుని జ్ఞానము ఆత్మీయతను సంతరించుకొనుటకు కావలసిన జ్ఞానము యొక్క మూలములను పెంపు చేయును.

మాటలను క్లుప్తముగా వాడును. ముఖము మీద చూపు లక్షణములను ఆపియుంచును.

ఆ ఆత్మ యొక్క స్థితిగతులను చక్కబెట్టును.

ఆశ్చర్యపడు వారికి మరీ ఎక్కువ చిక్కుముడిగా వచ్చును.

మధ్యలో కలుగజేసి ఆపడానికి అవకాశముండదు.

నిశ్శబ్దముగా నున్నప్పుడు మాట్లాడును.

శబ్దము పెంచవలసిన అవుసరముండదు.

ప్రకటించుటలో తేలిక విధానము కలిగి యుండును.

దేవుని జ్ఞానమునకు సమానమైనవారు లేరు.

మనుష్యుల కోర్టులలో న్యాయాధిపతులను శబ్దము లేకుండా చేయగలదు.

అబద్ధము మాట్లాడుతున్న మనుష్యుని హృదయమును బహిర్గతము చేయగలదు.

నీతి నిలబడియుండు స్థానములలో దేవుని జ్ఞానము ఎన్నడూ తిరస్కరింపబడదు.

# ఆరాధన ఆయుధములు

ఆరాధన ఆయుధములు బయటకి వచ్చి,

ఒక క్రొత్త బిడ్డను ఒడిలో నిచ్చును. పుట్టుక ఇబ్బందుల నుండి క్రొత్త బిడ్డను తీసికొనును.

ఒక కుటుంబమునకు ఒక బిడ్డను చేర్చును. ఒక వాగ్దానముతో చేర్చును.

ఆవిష్కరణ కొరకు బిడ్డను తీసుకొనును, ఒక ప్రయాణమునకు బిడ్డను తీసుకొనును.

పూజాయుధములు రక్షణ సంబంధమైన అవకాశమునకు,

బంధుత్వ భావనమును రేకెత్తించుటకు, నడిపింపుతో కూడిన పద్ధతిని,

అవుసరమైనప్పుడు సహవాసమునకు అవకాశమును, ప్రేమతో అంగీకరించునట్టి అవకాశముతో,

వచ్చిన నమ్మకమును కలిగించునట్టి అవకాశమును కలిగించును.

సంతోషముతోను, చిరునవ్వుతోను అవి బలపరచబడుచున్నవి.

అవి తల్లిగానుండు అనుభవమును గూర్చి మాట్లాడగలవు.

తండ్రిగా నుండు అనుభవమును,

అనుకూలంగా మారడానికి సిద్ధంగా ఉన్న రక్తసంబంధీకుల యనుభవ మును కలిగియుండును.

ఆరాధన ఆయుధములు ఎంతో జాగ్రత్తగా పరిక్షించును.

ఎంతో మర్యాదగా వ్యవహరించును.

ఆ సమయము యొక్క గౌరవము నెరుగును.

ఆరాధన ఆయుధములు ఎక్కువ ఆలస్యముగా నుండవు.

ఒక పిలుపు సిద్ధంగా నుండి జవాబిచ్చును.

కావలసిన దానిని వెంటనే గ్రహించును.

అవి ప్రతి బిడ్డకు కావలసిన నిలకడ నిచ్చును.

అభివృద్ధిని జరుగుతూ ఉండటానికి కావలసిన అభివృద్ధిని కనిపెట్టును.

ప్రతి ఆత్మ యొక్క సంక్షేమమును పరిశీలించును.

ప్రతి అంతరంగమునకు కావలసిన ఉపదేశమును పరిశీలించును.

ఆరాధన ఆయుధములు ఆగిపోవు లేక మధ్యలోనే పనికిరాకుండాపోవు.

శరీరమునకు హానిని కలిగించవు, శరీరమును ఇబ్బంది పెట్టవు.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

చిన్నతనంలో అవి ఎంతో నిబ్బరంగా ఉంటాయి.
పరిపక్వదశలో నిబ్బరంగా ఉండును.
అవి బోధనా సామర్థ్యము అను ఆశీర్వాదము నిచ్చును.
తర్ఫీతు అను ఆశీర్వాదమును కలిగించును.
సంతోషము అను ఆశీర్వాదమును, ప్రేమతో, ఆశీర్వాదములతో అనగా గృహములో వీటిని కలిగియుండు ఆశీర్వాదమును ఇచ్చును.
సమీపంగా, సమానత్వమును కలిగియుండే ఆశీర్వాదమును,
దూరప్రాంతలయందు కూడా ఆశీర్వాదములు కలిగించునట్లును,
ఇంటి నుండి వెలుపలికి వెళ్ళుటకు, తిరిగి ఇంటికి చేరుటకు కావలసిన అవకాశము బహుమతిగా నీయగలవు.

# చెట్టు నుండి వస్తున్న ఢంకా శబ్దములు

మనిషికి కలుగు అనారోగ్యము అతడు తీసికొనే ఆహారమును బట్టి యుండును.

మనిషి యొక్క మనోభావాల పరిస్థితినిబట్టి ఆతని అనారోగ్యత కలుగును.

వాని పరిసరములను బట్టి, మనిషి ధరించే బట్టలనుబట్టి,

అతను తీసుకొనే జాగ్రత్తలనుబట్టి, అతడు ఉండే నివాసములను బట్టి ఉండును.

మనిషి అనారోగ్యము పోవుటకు అతని శరీరము మంచిస్థితికి రావాలి.

అతని నివాసములు మారాలి, అతని సంబంధ బాంధవ్యములలో మార్పు,

అతడు చేస్తున్న వ్యవహారశైలి మార్పు, అతని భాషలో మార్పు,

అతని హృదయములో నుండు రహస్యములలో మార్పు అవుసరమై యున్నది.

అతని అనారోగ్యము, అతని ఆరోగ్యము మార్పు చెందవలెనను అవుసరతను తెలుపుచున్నది.

మనిషి యొక్క శరీరము అధికముగా ఆహారము తీసుకొనినప్పుడు

వ్యతిరేకతను అనుభవించునప్పుడు, మనిషి పరిచయమైన మధ్యేమార్గము కొరకు ఆశపడును.

మనిషి ఉండాలనుకొని వెదకుచున్న ప్రాంతములో, అందుబాటులో నున్న రేవు కొరకు అనగా తీరంలో దగ్గరలో ఉన్న రేవును వెదకును.

మనిషి శరీరము మానవ చట్టమునకు లోబడి యుండును.

మానవజన్మలో సహజంగా వచ్చే చట్టములకు, జీవితమంతయు ఉండే చట్టము లకు, లోబడియుండును.

మానవునికి శత్రువు వలన మనిషి యొక్క ఆత్మకు అస్వస్థత కలుగును.

మనిషి యొక్క అంతరంగము, అతడు తన జ్ఞానేంద్రియములను ఆచరణలో పెట్టుచుండగా, అది అస్వస్థమగును.

మనిషి ఆత్మ,

మనిషి అంతరంగము, చట్టములను చాలా బలంగా వ్యతిరేకిస్తాయి.

ఒక చెట్టు మీదనుండి వినబడుతున్న ఢంకా నాదము చేత మార్పులు చేయబడిన చట్టములను ఎదుర్కొనును.

ఢంకానాదము, శబ్దము చేయకుండా ఆపినప్పుడు,

ఒక ఢంకానాదము, మరల ప్రారంభమైన ఢంకానాదము,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

శతాబ్దముల కొలది ఒక సందేశమును వినిపించుచున్న ఢంకా శబ్దము,
ఆత్మకు వేడిమి కలిగించునట్టి, ప్రత్యేకత కలిగినట్టి ఒక ఢంకాశబ్దము.
అంతరంగమును వరుసలో నుంచునట్టి శబ్దము.

యాత్రకు సంబంధించిన గృహమునకు పోవుచున్న వారందరి కొరకు సమయమును చూపును.

మనుష్యుడు తప్ప మరి ఎవరు అక్కడికి చేరగలరు ?
మనుష్యుడు తప్ప మరి ఎవరు అంటుకొనగలరు ?
మనుష్యుడు తప్ప మరి ఎవరు పరీక్షించగలరు ?

ఆ సందేశమును అనగా, ఆ చెట్టు నుండి ఢంకా శబ్దము నుండి వినబడిన శబ్దము గౌరవము గల ఒక ఢంకా మ్రోగించునట్టి, ఇట్టి ప్రత్యేకమైన సమయమును ఎవరు పొందగలరు ?

# ప్రభువు యొక్క వెబ్ సైటు (కారణము)

ప్రభువు యొక్క వెబ్ సైటు చూడటానికి ఆనందంగా ఉంటుంది.

తెలివైన ఉపదేశములుంటాయి.

ప్రభువు యొక్క వెబ్ సైట్ ఒక ప్రామాణికతను తెచ్చును.

సజీవ మార్గమును ప్రకటించును. కృపాకాలములో అది చురుకుగా పని చేయును.

ప్రభువు యొక్క రాకడ గురించి యున్నట్టి ప్రభువు యొక్క వెబ్ సైటును చూడండి.

ఒక పతాకమును చూపుచున్న వెబ్ సైట్‌ను చూడండి.

అంగీకారమును గురించిన వివరణ కలిగిన వెబ్ సైట్‌ను చూడండి.

ఒక ఫలకముపై నుంచబడిన, అందరూ చూచే విధంగా నుంచబడిన,

రాజు యొక్క విన్నపమును బట్టి యుంచబడిన వెబ్ సైటును చూడండి.

ప్రభువు యొక్క వెబ్ సైటు మనిషికి సాధ్యముకాని ఒక గమ్యమును చూపుటకు సహాయము చేయును.

ప్రభువు తన యొక్క అంతరంగము నుండి మనస్ఫూర్తిగా సలహా నిచ్చును.

ఆలస్యము చేయుట ద్వారా నరకమునకు దారితీయు పరిస్థితులను నిలువరించును.

ఒక టికెట్‌ను అంగీకరించుటకు, ఒక ఒప్పుదలకు, ఒక వాగ్దానము కొరకు,

వెలుగు యొక్కయు, పరలోకమును గురించిన ఆలోచనలతో నిండుకొనిన,

దేవునితో నడచునట్టి మార్గము వెదుకుట కొరకు ఆహ్వానము నిచ్చును.

ప్రభువు యొక్క వెబ్ సైట్ అనునది కేవలము ద్వందార్థము కొరకు కాదు.

వెంటనే త్రోసిపుచ్చుటకు తగినది కాదు.

ప్రభువు యొక్క వెబ్ సైట్ అనునది మనిషి కొరకు ముఖ్యమైన కారణము కలది.

ఈ సమయము కొరకు ప్రత్యక్షత కలది, ఎంతో కాలంనాడే ప్రకటించబడిన ప్రత్యక్షత కలది.

ఎల్లప్పుడు నిలచియుండునట్టిది ఎన్నడో నిర్ణయింపబడినదినై యున్నది.

ఆతృతతో ఎదురు చూస్తున్న ఒక అంగీకారము,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆ ప్రకటన మరల ప్రకటించుటకుగాను పుట్టిన ఒక ముఖ్య కార్యక్రమము.

# ప్రభువు యొక్క వెబ్ సైటు (నిత్యత్వము)

నిత్యత్వపు వెబ్ సైటు అనునది

ఒక బావిలో ఎంత లోతుగా నీరు నున్నదో తెలియనంత నీటివలె వుండు ప్రేమను గూర్చి,

దాని అంతు, లేక అడుగు భాగమును కొలుచుటకు వీలులేనంత నీటివలె ఉండు ప్రేమను గూర్చి,

భూమి యంతటిమీద వ్యాపించగలుగునంత నీటి మొత్తము వలె ఉండు ప్రేమను గూర్చి,

ఎవరినీ తేలిక చేయనంత ఎట్టి రాజీలేని రీతిలో ప్రేమను కలిగి యుండుటను గూర్చి,

అనాథలు వీరు అని అనని స్థితిలో గల ప్రేమను గూర్చి మాట్లాడును.

నిత్యత్వపు వెబ్‌సైట్ – ప్రతిదానిని పైకి ఎత్తిపట్టుకొనే ప్రేమను గూర్చి,

ఎదురు చూచుటను ఇంకా నడిపిస్తూ ఉండే ప్రేమను గూర్చి,

దేవుని పరిసరములకు మాత్రమే మార్చగల ప్రేమను గూర్చి మాట్లాడును.

దేవుని చిత్తమునుబట్టి, దేవుని చిత్తము యొక్క, దేవుని చిత్తము చేత, దేవుని చిత్తములో, దేవుని చిత్తము మనుష్యునికి తెలియునట్లు నిత్యత్వపు వెబ్‌సైట్, ఉనికిని కలిగి యున్నది.

నిత్యత్వపు వెబ్‌సైట్ మోసపరచదు,

విడిచిపెట్టదు.

మనిషికి విరోధియైన సాతానుకు పట్టుబడినవారికి ఏమాత్రము రాయితీ ఇవ్వదు.

నిత్యత్వపు వెబ్‌సైటు ఆహ్వానము నందించును.

తలుపు తెరిచియుంచి వెలిగించబడిన దీపము యొక్కయు,

కృపతో తన బిడ్డ కొరకు చీకటిలో వెదకుచున్న ఒక తండ్రి యొక్కయు ఆహ్వానము నందించును.

ఆహా ! పరలోకమందలి అత్యధిక సంపదను మదింపు చేయగలుగుట,

వార్త యొక్క ఆశీర్వాదమును,

భజాలు తట్టుటను, తప్పిపోయిన ఆత్మ లన్నింటిని తిరిగి పొందగలిగి ఆయా ఆత్మలను చూడగలుగునట్టి ఘనత, మనుష్యుని అదృష్టమే.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆహా ! ప్రతి ఆత్మ యొక్క అస్థిత్వమును కొలువగలిగినట్టి మనిషి,
తిరిగి పొందుటకు చేయబడిన ప్రయత్నమును,
ఆ పిలుపునకు తోడై యున్న బ్రహ్మాండమైన పరిమాణమును,
భూమి మీద అంతటా విన్పిస్తూ మారుమ్రోగుతున్న ఆ పిలుపు
ఘనమైనదయ్యును సామాన్యులకు వినిపించుచుండగా దానిని కొలవగల మనుష్యుడెంత ఘనుడు !

ఆహా ! మనిషి ప్రశాంతంగా నున్నప్పుడు వినుటకు కొద్ది సమయం ఆగుటయూ,
ఆతని అంతరంగములో నుండి వచ్చునట్టి శబ్దము అనగా ఆత్మ కొరకు చేయబడు శబ్దమును వినుటకు మనుష్యునికే అర్హత ఉంటుంది.

తన కాలవ్యవధిని గురించి లెక్కించగల శబ్దములు వినుచూ, సమయమును గడుపుచూ ఉన్న మనిషి, ఆ శబ్దములు ఎప్పుడు ఆగిపోవునో తెలియదు సుమా !

మనిషి సిద్ధపడి యుండగలిగి,
సిద్ధము చేయబడి యుండి,
ప్రశ్నలకు వచ్చిన జవాబుల యొక్క భయోత్పాతము అనునది,
ఏ సమయంలో కృపాసమృద్ధి గలిగి, ఆత్మకు ఆనందము కలిగించుటకు,
మనిషి ఎల్లప్పుడు సిద్ధంగా నుండును.

# మనిషికి అంతిమ పిలుపు

ప్రభువునైన నేను,

ఈరోజున మనిషికి ప్రకటిస్తున్నాను.

నేను ప్రేమిస్తున్న మనిషి,

నా కనికరమును, నా ప్రేమను నేను క్రుమ్మరించునట్టి మనుష్యుణ్ణి ఎవడైతే తీర్పుదినమున అవమానకరమైన స్థితిని తననెత్తిమీదికి తెచ్చుకొంటాడో ఆ స్థితిరాకుండా, నా చివరి పిలుపును వినవలసినవాడైన నరుని, ఆతని పొరుగువారికి, ఆతని స్నేహితులకు, ఆతని కుటుంబమునకు, నిశ్చయించుకొనడానికి సమయము చాలనియట్టి కొందరి కొరకు, మనుష్యుని కొరకు నాయొక్క అంతిమపిలుపును ప్రకటిస్తున్నాను.

నా చివరి ప్రయత్నమునకు సాక్ష్యముగా నుండవలసిన నరుణ్ణి,

ఆతని పరిసరములలో,

ఆతని ఆలోచనలను సమీకరించుటకు,

నాయొక్క ప్రణాళికలు ఆతనిముందుంచుటకు,

అంతములేని ఒక ప్రయాణమును,

చేయుచు, ఇప్పుడు భూమిమీద నివసిస్తున్న మనిషిని ప్రోత్సహించుట కొరకు నా చివరి ప్రయత్నము.

చూడండి,

చివరి పిలుపైన ఈ పిలుపు, మనిషి అంతిమ కాలములో వినవలసినది, అనుసరించ వలసినదియునై యున్నది.

క్షేమకరమైన ఒక స్థానమునకు వెళ్ళుట, చివరి వాహనముగా ఎక్కుటకు పిలుపై యున్నది.

సమృద్ధిగల ప్రదేశమును, అందమైన స్థలమునకు, శాంతియుతమైనది, గ్రహించదగినది మరియు ఆకాశ నక్షత్రములలో వెదకుచూ కనుగొనవలసినదియునైన చివరి పిలుపు.

ఆ దినము త్వరగా ఉదయించును.

గౌరవమైన వ్యక్తిని ఆహ్వానించును,

అతిథికాని వానిని, అక్కడ వుండుటకు వచ్చిన వానిని,

రాచరికపు పుట్టుకకలవానిని, ఒక కారణము కలిగినవానిని,

అధికారము కలవానిని,

అనేకమంది పరివారము కలవానిని ఆహ్వానించును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఎందుకనగా ఆ దినము త్వరగా ఉదయించును,
వాగ్దానములు పవిత్ర పరచబడునప్పుడు,
ప్రవచనములు నెరవేరునప్పుడు,
భూమి మీద నాయంతరంగము నిండుగా దీవెన నొందునప్పుడు అది వచ్చును.
మనిషి యొక్క క్రోధము దేవుని చిత్తమును ఎదుర్కొనునప్పుడు,
అది త్వరగా ఉదయించును.
మనిషియొక్క శత్రువైన సాతాను దేవుని చిత్తమును ఎదిరించునప్పుడు,
నాశనమగునట్టి సృష్టము దేవుని చిత్తమును ఎదుర్కొనునప్పుడు,
వివాదమునకు సంబంధించిన పరిష్కారము ముందుకు వచ్చినప్పుడు ఆ దినము ఉదయించును.
దేవుని చిత్తము ఒక వ్యక్తియొక్క తలమీద ఒక కిరీటము నుంచునప్పుడు అది ఉదయించును.
సూర్యుడు ఉదయించు రీతిగా, దైవకుమారుడుదయించును,
సూర్యుడున్నట్లుగా, దైవకుమారుడుండును,
సూర్యుడు ప్రకాశించురీతిగా, దైవకుమారుడు ప్రకాశించును,
సూర్యుడు కన్పించురీతిగా, దైవకుమారుడు కన్పించును,
సూర్యుడు నిలచియుండురీతిగా, దైవకుమారుడు నిలచియుండును,
సూర్యుడు జీవమునిచ్చు రీతిగా, దైవకుమారుడు నూతన జన్మనిచ్చును.
సూర్యుని వలన వర్షము కలుగునట్లు, దైవకుమారుని వలన జీవజలము దొరుకును.
ఆ దినమున,
తన జీవనవిధానము మార్పుకొరకు వ్యక్తి సిద్ధపడియుండాలి.
ఒక వ్యక్తి వస్త్రము కలిగియుండాలి.
తన దేవుణ్ణి అతడు ఎరిగియుండాలి.
ఆ దినమున ఒక మంచి లేఖనములే నిండు దూరమునుండి పెండ్లివిందును చూడవలసి యుండును.
లేఖనములేనిచో వానికి ఆహ్వానము లేదు,
లేఖనములేనివాడు దుమ్ములో కదలాడుచుండవలెను,
దుమ్ములో కదలాడుచుండువారు కన్నీరు కలిగియుందురు,
అట్టివారు తమకొరకు ప్రేక్షకులను కలిగియుండరు,
అట్టివారికి లేఖనము గురించి ఏమీ తెలియదు.

**దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు**

మట్టిలో పాదములు మోపి కదులుచుండువారు తమ నిర్ణయము ప్రకారమే జీవించవలెను.

వారికి చెప్పబడిన స్థానమునకు వారు వెళ్ళవలెను.

ఒకరితో నొకరు కలసి యుండవలెను.

వారు అసూయకు కారణభూతులుకారు.

భూమిమీద నిస్సత్తువగా నుండువారు సాతానుకు బానిసలు,

అంతరంగము యొక్క స్వేచ్ఛను వారు ఎరుగరు,

ఆత్మయొక్క స్వేచ్ఛను ఎరుగరు,

తెలివైన ఉపదేశమును వారు గ్రహింపరు, ఒక ఉన్నత స్థానమును ఎరుగరు,

చెడిపోయిన ఒక ప్రదేశమును వారు ఎదిరించరు,

వారికి హీనవృత్తితో కూడిన జీవితమే తెలియును.

భూమిమీద నిస్సత్తువ గలవారు, నీడలు అలముకొన్న ప్రదేశములలో నుందురు.

వ్రేళ్లూనుకొనియున్న దానిని వెలికి తీసికొని వచ్చి సూర్యకాంతిలో నిలుపుతారు,

ఒక సాక్ష్యము మీద తమ విశ్వాసమును నిర్మించుకొందురు.

మునిగిపోతున్న వ్యక్తి ఒక గడ్డిపరకను పట్టుకొని రక్షింపబడాలి అని అనుకొనునట్లుగా అతని విశ్వాసముండును,

అదియే ఒక నావగా అవతలి ఒడ్డుకు చేర్చును అనే భ్రమలో నుండును.

అయినను నిస్సత్తువలోనున్న వ్యక్తి తిరిగి మేల్కొనగలడు,

ఎత్తిపట్టుకొనబడగలడు, తిరిగి శక్తి పొందగలడు,

రక్షణ పొందగలడు, ధైర్యము నొందగలడు,

శిష్యుడుగా మారగలడు,

వారు పూర్తిగా హస్తములు చాచి బయటికి రాగలరు,

చేతులను పైకెత్తగలరు, నిండుగా చేతులతో పొందగలరు,

ఆ నిండైన హస్తములముందు సంతోషించగలరు,

ఆ హస్తములయందే దానిని నిర్వహించగలరు,

దేవుని యొక్క నిండైన చేతులు భూమి మీద నిస్సత్తువగల వారివైపుకు చాచ బడుచున్నవి.

లోయలలోను, తమ ముందుంచబడి దృశ్యమును, పర్వతములెక్కి చూస్తున్న వారికొరకు చేతులు చాచబడి యున్నవి.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# పాపము యొక్క ఫలితము

పవిత్ర లేఖనములలోనున్నట్లు పాపము యొక్క ఫలితములుండును.
పాప ఫలితము ఒక్క దృశ్యకావ్యమువలె సుస్పష్టము,
అవి మనిషియొక్క నివాస స్థలములలో నొక క్యాన్సరు వంటివి.
భయంకరమైన మృతుడుగా ఆ వ్యక్తిని చేయగలవు,
శుభ్రము చేయవలసిన ఒక అచ్చువలె,
దైవకుమారుని వెలుగు సమయము గడుపవలసిన అచ్చువలె,
ఒక రక్తతర్పణ చేత తుడిచివేయబడవలసిన అచ్చువలె నుండును.

ఒక మనిషి మెడలోనున్న గొలుసువలె, కమ్మరి దిమ్మమీద నలుగగొట్టబడి కలపబడిన సంధానపు రింగులవలె.

మనిషియొక్క స్వాతంత్ర్యము కొరకుగల కోరికచేత చేయబడని సంధానములవలె.

అడుగు భాగములోని లోతులకు మనిషిని లాగివేయునట్టి గొలుసువలె నుండును.

పాపపు ఫలితములు – క్షణికమైన ఆనందమును కలిగించునవిగాను,
ఆత్మకు నష్టము కలిగించు విగ్రహారాధనకు దారితీయును,
దారి తప్పినవారి ప్రవర్తనలోగల నీతిమాలిన చర్యలవలె నుండును,

పాపముయొక్క ఫలితములు, సంబంధిత మూసకు వెలుపల నుండును,
మనిషియొక్క మనస్సాక్షికి వెలుపలనుండును.
గ్రహించదగిన వాటినుండి వెలుపల నుండును, ప్రతిబింబించే విషయముల కావలనుండును,
పునరాలోచన చేయవలసిన స్థితిని దాటిపోయి యుండును.
పాపపు ఫలితములు సంపూర్ణతను పొందును,
మెడకు చుట్టుకొనును,
చెడుచేసిన వారిని లెక్క అడుగునట్లు చేయును,
అవి ఊహించుటకు కూడా భయంకరములు,
ఒక సింహాసనము ముందుంచ బడినప్పుడు ఇంకను అధిక భయంకరములగును.
ఆత్మయు, అంతరంగము, ఇనుప ఊచల చట్రములో నిలబడినప్పుడు,
ఒక ఆసనము ముందు సంకెళ్ళతో నిలబడియుండినప్పుడు,

సాక్ష్యమును మూయించి వేయునప్పుడు,
చివరిగా జరుగబోవు ఫలితమును మనిషి గ్రహించునప్పుడు,
ఆతని నోరు మెదపలేని పరిస్థితిని కలిగియుండును.
పాపపు ఫలితములు,
మనిషి బ్రతికియుండగానే ఆలోచించదగినవి,
అవి కలిగిన వారిని అందరూ గౌరవించే పరిస్థితి,
మచ్చ కలిగిన ఆత్మకు ఎంతో బాధ మరియు క్షోభకు కారణముగా నుండును,
అవి మనుష్యుడు గ్రహించుటకొరకు,
గుర్తుంచుకొనుట కొరకు,
ఎల్లప్పుడు మనస్సులో నుంచుకొనుట కొరకు,
ఒక శిక్షను ఇచ్చే వాగ్దానము కలవిగా నున్నవి.
ఒక శిక్షతోనున్న వాగ్దానము అనునది,
ఎన్నడూ మనిషికొరకు కాదు,
అది కేవల పడిపోయి దూతలు వాటి నాయకుడైన సాతాను కొరకునై యున్నది.
మోసపూరితమైన వేషములతో నున్న సాతాను,
అబద్ధములతో నిండిన నోరు కలిగిన సాతాను,
చెడుకు నడిపే సాతాను,
మనిషిని మోసగించే సాతాను యొక్క దూతలకొరకునైయున్నది.
ఎవరైతే ఇట్టి శిక్షనుండి తప్పించుకొంటారో వారు తెలివైనవారు.
దానిలో పడిపోవువారు బుద్ధిహీనులు.
ఈ మచ్చను పోగొట్టుకొని కుమారుని వెలుగులోనికి వెళ్ళ వలెనని ఆశపడనివారు బుద్ధిహీనులు.
ప్రవర్తను పూర్తిగా మార్చుటకు సాతానుయొక్క ప్రభావములో నిలచి యుండు వారు బుద్ధిహీనులు.
మంచిగా చేయబడిన ఉక్కువంటి ప్రవర్తన కలిగినవారు తెలివైనవారు,
అది సాగుతుంది కానీ వంగదు, దేనినైనను భద్రంగా మోయగలదు.
అది శత్రువగు సాతానుయొక్క ఉద్దేశమును కొనిరాదు.
ఒక ఆశీర్వాదముతో కూడి వాగ్దానము నంగీకరించు వాడు జ్ఞానముకల వ్యక్తి.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# ముందుకు పోతున్న మనిషియొక్క ప్రయాణము

ఎక్కడో దూరతీరంలో, ఒకానొక దీవిలో మనిషియొక్క పుట్టుక జరిగింది.
మనిషియొక్క పుట్టుక స్థలము అందరూ చూచునట్లు వ్రాయబడినది,
అందరికి తెలియునట్లున్నది, మనిషి అజ్ఞానముచేత అది దాచబడినది,
మనిషి ఎదురుదెబ్బను ఎదుర్కొనును,
శతాబ్దముల కొలది మనిషి సంచరించినచోట,
తనపుట్టుక ప్రదేశముగా దానిని క్రొత్తగా ప్రకటించును,
అతడు తన పుట్టినరోజును గురించి ఊరించును,
మనిషి తన సంభాషణలో తడబడును,
తన పనిముట్లను గురించి తడబడును,
తన శరీరసౌష్ఠవమును బట్టి తడబడును,
మనిషి తన ఆహారమును గురించి తడబడును,
తాను సాధించిన వాటిని గురించి ఆశ్చర్యపడును,
తన యొక్క విచక్షణాజ్ఞానమును బట్టి వింతపడును.
మనిషి ఎన్నడూ దాస్యంకులోనైనవాడు కాదు.
భూమిమీద గొణుగుతూ బ్రతికెవాడుకాదు,
చెట్లమీద వేలాడుతూ వుండె జీవికాదు.
మనిషి, ఎప్పుడు శబ్దంచేసే పేడపురుగుకు బంధువుకాదు,
నిర్లక్ష్యమువైపుకు తప్పిపోయినవాడు కాదు.
జరిగిన ఒక అపాయము వంటివాడు కాదు.
మనిషి అపారమైన తెలివిగలవాడు,
తన ప్రదేశమును పూర్తిగా తన వశములో నుంచుకొని యజమానిగా నున్నాడు.

తనయొక్క దేహమును, తనయొక్క అంతరగము మరియు ఆత్మలతో కూడిన తన అస్తిత్వమును హెచ్చుగా గౌరవించుకొనే పరిస్థితి కలిగియున్నాడు.

మనిషియొక్క తెలివి సందర్భమునకు తగినట్లుగా పెరిగినది,
సంగీత బద్ధంగా, వాక్యమునకు అనుగుణంగా పెరిగియున్నది.
మనిషి తెలివి అతనిని మంచిగా సేవిస్తున్నది.
అలాగే తక్కువగా ప్రేమిస్తున్నది.
అతనిని సాధించగలిగే శిఖరముల మీదికి నడిపినది.
అతనిని విశ్వాసలేమికి నడిపినది.

**దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు**

మనిషి యొక్క తెలివి, చుట్టూరనున్న పరిసరముల అద్భుతములు చూడ లేనట్లును,

అతని స్వంత అస్థిత్వము యొక్క అద్భుతమును గ్రహించలేనట్లును,

సాగిపోయే ప్రయాణమునకు ప్రణాళికవేసికోగల అద్భుతమును, గ్రహించలేనట్లు చేసినది.

ఆతని ఉనికికి కారణము ఆయన సాగిపోయే ప్రయాణము,

ఆతని మనస్సు పరిపక్వతతో, ఆతని ఊహలకు కావలసిన బలమును, శక్తిని ఇచ్చి వాటిని పరిపుష్టితో నింపినది ఆయన ప్రయాణము,

ముందుకు సాగిపోయే ప్రయాణమునకు ఆలోచనలో పవిత్రత,

పనిలో పవిత్రత,

ఉద్దేశములో పవిత్రత అవుసరమైయున్నవి.

ఆతని పరిపక్వతను ఋజువు చేయుటకు,

అనగా అతడు ఎక్కడికి వెళ్ళాలనుకొన్నాడు,

ఈ మానవ జీవితంలో ఆతనిని అలముకొన్న సమస్యలను విడిచి పెట్టవలసిన స్థలము,

ఎక్కడ అతడు తేలికగా ప్రయాణించవలెను, ఎక్కడ వేగంగాపోవాలి,

వెనుకకు తిరిగి చూడకుండా అనగా తలవెనుకకు త్రిప్పకుండా నుండుటకు మనిషికి ఇవి అవుసరము.

అక్కడ అతడు భూత, భవిష్యత్, వర్తమానములలో,

తనను సమృద్ధిగా నింపుకొనుటకు,

అనవుసరమైన త్రుప్పును వదిలించుకొనుటకు,

సమాధికి చేరే మార్గములో కన్పించునట్టి ఉత్సాహపూరిత దారికొరకు అవుసరమైన ఆశీస్సులు పొందియుండునట్లు అతడున్నాడు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# ఉన్నతస్థాయి కొరకు ప్రయాణము

ఉన్నతస్థాయి కొరకు ప్రయాణము, మనస్సుయొక్క అద్భుతము,
జ్ఞాపకశక్తి యొక్క అద్భుతము, ఒక ఉన్నతమైన మనస్సుకు సంబంధించిన అద్భుతము,
ఉన్నతస్థాయి కొరకు ప్రయాణము అనునది, కాలమునకుమించినది, కాలము కనబడని ప్రదేశమునకు సంబంధించినది.
కాలగమనంలో విడుదలకు దోహదపడునట్టిది,
జ్ఞాపకశక్తిని అదుపులోనుంచుకొనగలుగు క్రొత్త కోణముకలది,
ముందుకు రావలసినది ఏమిటి అనుదానిని నిర్వహించుటకు ఒక క్రొత్తకోణము కలది.
ముందు కాలంలో జరుగగలదని క్రొత్తకోణములో నిర్వహించునట్టిదియునై యున్నది.
రాజ్యమునకు వేయబడిన తాళములో నుంచబడిన తాళపుచెవికొరకు కదలుటతో, ఉన్నతస్థాయి ప్రయాణమునకు శక్తికలదు.
సమయము అనబడే తాళపుచెవి, మరలమరల మార్పులను చేయవచ్చును.
ఒక ప్రయాణమునకు చివరిలో నున్నప్పుడు అంతిమనిర్ణయము చేయవచ్చును.
సమయము మొదలుపెట్టకపూర్వము, ప్రయాణమును నష్టపరచకుండా,
సంతోషము చూపునట్లు ఆ తాళపుచెవి ఉపయోగపడును.
రాజ్యమునకు తాళపుచెవులు చూడడానికి అద్భుతములు,
గొప్పశక్తితో ఉపయోగించబడును.
అవి ఎంతో నునుపుగాను, నిగనిగలాడుచూనుండును,
సాగిపోయే ప్రయాణమునకు ఒకేఒక గౌరవము ప్రయాణము.
ఉన్నతస్థాయి కొరకు ప్రయణము అనునది, టోపిలోనలంకరించుటకు పనికివచ్చు ఒక రెక్కవలెగాక,
అప్రతిష్ఠ తెచ్చిపెట్టునట్లుగాక,
కేవలం అది ఒక ఆవులింతవలె నుండును అనకుండునట్లుగా గ్రహించవలెను.
ఉన్నతస్థాయి కొరకు చేయు ప్రయాణము పాపమును ఏనాడో విడిచిపెట్టును.
అది ఈనాడు భద్రంగా గ్రహింపబడుతున్నది,
నూతన స్థలములలోనికి పాపమును తీసికొనిరాదు.
దేవునిచేత పరిపూర్ణత పొందిన రీతిగా ఉన్నతస్థాయి కొరకు చేయు ప్రయాణమున్నది.

**దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు**

సత్యమును ఎత్తిపట్టుకొనుటద్వారా నేర్పిన వాని జ్ఞాపకములు కలిగి,

ప్రార్థనలో, ఆరాధనలో, ఒక దేవాలయములోని జీవితములో ఘనతతో నింపబడి ప్రకాశిస్తున్న దేవాలయములోని జ్ఞాపకములతోనుండును.

అక్కడనున్న వారందరియొక్క ఆలోచనలను ఆకర్షించి,

అనేక జ్ఞానేంద్రియములను ఉపయోగించుటను కలిగియుండి,

ఆశ్చర్యముతో అన్ని విషయములను పెంపుచేయుచుండుటను తెచ్చిపెట్టును.

జ్ఞానేంద్రియముల నుపయోగించుట ద్వారా, అనగా వాటిని ఆచరించుట లోను దాని వివరములన్నింటిని పూర్తిగా గ్రహించుట కొరకు,

లోనికిపోవు ద్వారములను చేరుటను ఆరంభించుట కొరకు,

ప్రేమామయుడైన దేవుని సమక్షంలో, ఆయా కాలములలో నివ్వబడిన సాక్షములను, ఒకచోటికి చేర్చి కావలసిన సంగీతనాదమును నడిపించగల శక్తిని పొందవలయును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# పరిశుద్ధుల పయనము

పరిశుద్ధుల ప్రయాణము దేవునికి సంగీతమువలె నుండును.

పరిశుద్ధుల ప్రయాణము, ముందుకుపోతున్న ఒక ప్రజను గురించి తెలుపును.

ఒక గమ్యముతో, పొందదలచిన ఒక లక్ష్యమును కలిగి నడచుటను గురించి మాట్లాడును.

పరిశుద్ధుల ప్రయాణము, తాముపోతున్న మార్గమును గూర్చి మాటిమాటికి పలుకదు.

నమ్మించేపనులు చేయదు, చెవులు కలిగి వినునట్టి ఆత్మలను రక్షించునట్టి సంభాషణలను వెనుకకు తీసికొనదు.

పరిశుద్ధుల ప్రయాణము అధికారము కొరకు వాంఛ కలిగియున్నట్టిది కాదు.

భయపడుతున్న సైన్యముల ప్రయాణము వంటిదికాదు,

మనిషికి నాశనము కలిగించునట్టి యుద్ధసామగ్రి కలిగియున్నట్టిది కాదు,

పరిశుద్ధుల ప్రయాణము అనునది అనేక జనాంగములకు తెలుపబడినది,

మొట్టమెట్టుగా వెళ్ళునదికాదు, అది స్థిరంగా నడిచేదికాదు.

పరిశుద్ధుల ప్రయాణము అంతరంగముచేత చూపబడును,

ఒక పిలుపు వినబడినచోటునుండి, ఒక దర్శనభాగము తిరిగి కన్పించు చోటు నుండి,

ఎక్కడికి చేరవలెనని ఆత్మకు విశ్వాసము కలదో,

ఆత్మకు నమ్మిక కలదో, ఏనాడో చెప్పబడిన కథను నమ్ముటతో అట్టి స్థానమునకు పోవుటను చూపును.

పరిశుద్ధుల ప్రయాణము,

విగ్రహములకు పెట్టబడిన వానిని విచ్ఛిన్నము చేయుటకు,

పీఠములు కలిగిన విగ్రహములను విచ్ఛిన్నము చేయుటకు,

రాతి చెక్కడములైన భిన్నరూపములలోనున్న దేవతలను,

పాడైపోతున్న దేవతలను, మనుష్యులకు జవాబులిచ్చుటకు శక్తిలేని వాటిని విచ్ఛిన్నము చేయుటకైయున్నది.

రానున్న విషయములను ప్రకటించునట్టి వార్తాహరుల కొరకు,

అంగీకారము తెలుపునట్టి గీతములకు,

ఆనంద గీతముల కొరకు, కృపాసహితమైన గీతముల కొరకు,

పరిశుద్ధుల ప్రయాణము ఉద్దేశించబడినది.

దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు

కొండల మీదను, లోయలలోను, సాగుతున్న పరిశుద్ధుల ప్రయాణము భవిష్యత్తును గురించి కోరిక కలిగిన పాదముద్రికలు, సువార్తను తెచ్చునట్టి పాదములు, ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఆత్మీయ ఆహారమును కొనివస్తున్న పాదములు, హృదయ పరివర్తన అను ఆత్మీయ ఆహారమును,

ఆత్మను వెలిగించి, అంతరంగమునకు స్వేచ్ఛను తెచ్చునట్టి రాయబారుల ఆత్మీయ ఆహారమును తీసికొనివచ్చు పాదముల ముద్రలుండును.

పరిశుద్ధుల ప్రయాణము జనాంగముల మీద ప్రభావము కలిగియున్నది.

నూతన జీవితముయొక్క జలము ఒయాసిస్సులవంటి వాటిని విడిచిపెట్టును.

ఇవ్వబడిన దీవెనల మీద వెలుగుచుండునట్లు దీపములు వెలిగించి గృహములలో నుంచును,

ప్రతి ఉదయము కన్పించునట్లు, వ్యాపించునట్లు అంతరంగమునందలి ఆలయములను విడిచిపెట్టును.

# గొఱ్ఱెల మందకు ఆహారము

నా గొఱ్ఱెల యొక్క పచ్చిక బయలు బలవర్ధక ఆహారములతో నిండియున్నది.

అవి ఎదుగుదలను పెంచును,

మందకు కావలసిన ఆహారపు నిల్వలను త్వరగా పెంచును,

ఆ పచ్చిక బయలును అంగీకరించుటకు సిద్ధపరచును,

ఆయా జాతులవారికి ఆ యాహారమును ఇచ్చును.

నా గొఱ్ఱెలు ఆహారమును, పరిశుభ్రముగా అప్పటికప్పుడు,

తాము నమలునట్లు ఆయా దేశములవారికి ఇవ్వజూపును.

శరీరమును మాత్రమే పోషించుగట్టి పదార్థమువలె నున్నట్టియు,

శరీరము మీదనున్న తోలును నమలునప్పుడు మ్రింగడానికి తగిన ఆహారమేమి లేనట్టియు.

ఇతర ప్రాణులు తిని కొద్దిగా మిగిల్చిన ఆహారమును ఎముకల నంటియున్న ఆహారము తినునట్టియు దానిని ఇచ్చుచున్నవి.

నా గొఱ్ఱెలు ఒకచోటికి గుమికూడాలి, నేర్చుకొనాలి.

ప్రతి ఆత్మయొక్క అంతరంగములోని ఆకలిని తీర్చుటకు తగిన, పచ్చిక బయళ్ళ ఆహారము ఆయా దేశముల వారిముందుంచుటకు సంపాదించాలి.

సిద్ధపరచిన ఆహారము మోసికొనుచూ నా గొఱ్ఱెలు భారము కలిగి యుండాలి,

బలవర్ధకమైన ఆహారము దూరముననున్న వాటికి కూడా ఇచ్చుటకు తగిన అదనపు ఆహారమును కలిగియుండాలి.

ఎందుకనగా నా గొఱ్ఱెలు మోసికొనిపోవు ఆహారము, గొఱ్ఱెపిల్లల యొక్క ఎదుగుదలను పరిశీలించాలి,

గొఱ్ఱెలకాపరియొక్క సంరక్షణలోనున్న గొఱ్ఱెలమంద యొద్దకు కొనిపోవాలి.

ఆరుబయటనే ఈ ఆహారము మంచిగా పెరుగును.

మందకొరకైన ఆహారము సహజంగా పచ్చగానుండదు.

ఆహారముగా ఇచ్చునప్పుడు అది పచ్చగా నుండదు,

ఒక మేటగా వేయునప్పుడు, పరిపక్వత లేకపోవుటచేత అది పచ్చగా నుండదు.

గొఱ్ఱెల మందయొక్క ఆహారము అజీర్తిని కలిగించదు,
గాలికి ఒక కారణముకాదు, గొంతునుండి వాంతి చేసికొనబడదు,
ఆయాహారము నమలుటకై యున్నది,
ఒకసారి మ్రింగడానికి తగినట్లుగా,
నాలుకమీదవేసి రుచిచూచుటకుముందు,
ఒక బుగ్గలోపల నోటిలో దాచుకొన్నది వెంటనే బయటికి తీసికొని,
దగ్గు వస్తుందేమోననే అనుమానముతో, పన్నునొప్పి నెమ్మదిగా ప్రారంభము కాగా ఒక అతిథిముందు భోజనపు బల్లమీద ఆత్రుతతో వడ్డించబడినట్లుగా నుండును.

గొఱ్ఱెమందల ఆహారము నమలవలసియున్నది.
ఆ వస్తువు మనకు తెలియనిదైతే దైవధ్యానముతో నమలాలి,
విచిత్రమైన రుచిని అది చూపించినయెడల,
అంతరంగములో గల జిజ్ఞాసను తృప్తిపరచలేకపోయినయెడల,

గొఱ్ఱెల ఆహారము జాగ్రత్తగా సిద్ధపరచబడినది,
తగిన పరిమాణములో దానిని వడ్డిస్తారు.
ఒక గొఱ్ఱెకు ఇచ్చుదానికి భిన్నంగా ఒక గొఱ్ఱెపిల్లకు ఇచ్చుదానిని వేర్వేరుగా ఇస్తారు.
తగినంత ఎక్కువ ఆహారము అచ్చట సిద్ధపరచబడును,
పోగొట్టుకొనిన ఒక దినపు ఆహారము కొరకు ఎక్కువగా ఇచ్చును.
మనిషి ఒక దినము కోల్పోయిన ఆహారము కొరకు అదనముగా నిల్వ యుంచనవసరములేదు.
మనిషి ప్రయోజనముకొరకు, సిద్ధపరచబడును.

గొఱ్ఱెలమంద యొక్క ఆహారము, ఎక్కువగా వాక్యముమీద నాధారపడి యున్నది.

అది ఆహారములో ముఖ్య పాత్ర వహించుచున్నది,
అది ఆహారమంతటిలో ముఖ్యభాగముగా నున్నది.
మనిషి ప్రయోజనముకొరకు దానిని వాడరాదు.
సజీవమైన రొట్టె మరియు సజీవమైన రక్తము అనునవి.
గొఱ్ఱెల అందమైన ఆహారము, గొఱ్ఱెల కొరకే ప్రత్యేకించబడినది.

# ప్రభువు స్థావరాలు

ప్రభువు స్థావరాలు భూమియందంతటా వ్యాపించియున్నవి.
ప్రభువు యొక్క స్థావరాలు,
ఐక్యతారాగంతో, ఒకే నిర్ణయం ప్రకటిస్తూ,
దేవుని స్వరముతో ఏకీభవించునట్టి ఒకే స్వరముతో, మాటలాడవు.
ప్రభువు స్థానాలు తమ స్వంత కార్యకలాపకేంద్రాలు కలిగియుంటాయి.
ఆ సమయమునకు అవుసరమైన సందేశము కలిగిన కార్యకలాపాలు కలిగియున్నాయి.
హృదయంలో ఇమిడియున్న చౌకరకపు వస్తువులను శుద్ధిచేయునట్టి కార్యకలాపమున్నది.
ప్రభువు స్థావరాలు, మనిషియొక్క కార్యకలాపముల కేంద్రములవలె పనిచేయును.
మనిషి అభిప్రాయములను పొందును,
మనిషియొక్క ఆలోచనలతో నిర్మితమైన కేంద్రకములను కలిగియుండును.
ఊహించునట్టి కార్యకలాపముల కేంద్రము,
పవిత్రముకాని కార్యకలాపముల కేంద్రమును,
సంఖ్యలు లెక్కించునట్టివి, పవిత్రతను గురించి ఆలోచనగలవి మాత్రమే ప్రభువు యొక్క స్థావరములు కలిగియున్నవి.
ప్రతి స్థావరములో ఐక్యతను నేర్పును,
ఇద్దరు లేక ముగ్గురి అధికారమును గమనించని స్థితికి,
ఎన్నుకొనబడిన దానికి లోబడిపోదు.
ప్రభువుయొక్క స్థావరాలు అన్నీ ఒకటికావాలి,
ఒక్కడు నడిపే స్థాయిలో, వర్ణనము కలిగినవాని స్థాయిలో,
జ్ఞానముతో పాటు తెలివిని కూడా సంపాదించిన వానితో,
ప్రభువును ప్రేమించు వానితో, ఐక్యము కావాలి.
ప్రభువు స్థావరాలు, కారణములో ఐక్యత,
కార్యక్రమములో ఐక్యత,
సమాజముగా ఒకచోటకూడి ప్రార్థించుకొనే విషయంలో ఐక్యతకు పూర్తిగా కట్టుబడి యుండాలి.

ప్రభువు స్థావరాలు అనేవి, ప్రయాణించడానికి అవకాశములేని ఒక లంకలో నున్న ఒక స్థానమువలెగానీ,

ఇతరుల ఆక్రమణకు తట్టుకోగల స్వంత కట్టడమువలెగాని,

ప్రతి సాహసికుడు చూడగలిగేవిధంగా సంపూర్ణత్వము గల కేంద్రము వలెగాని ఉండరాదు.

ప్రభువుయొక్క స్థావరాలు,

మోసముతో సంపాదించిన బిరుదులు కలిగియుండి,

తమ సమావేశములలో అనేక అబద్ధములు కలిగియుండి,

అమాయకత్వము నటిస్తూ తమ అజమాయిషిగల స్థావరములను వేరుపరచిన వాటినుండి,

నిజాయితీగా వచ్చిన కోపమును తట్టుకొనగలిగి,

జయించిన దేవుని వాక్యముముందు తేలిపోయే పరిస్థితిలోనుండి,

విచక్షణా సిద్ధాంతములను దేవుని గృహములో నుండి తీసివేయ వలయును,

ప్రభువుయొక్క స్థావరాలు,

తనయొక్క గురిని నిజాయితీగా పెట్టుకొని,

తమ జయశీలమగు పనులను,

నా గొఱ్ఱెల క్రమశిక్షణను,

వారి అంతరంగము సిద్ధమగుస్థితిని,

పోరాటంలో, నిస్స్వార్థము అనునది వున్నది వున్నట్టుగా ఉంటుంది.

ఒక జాతియొక్క హృదయ ఆకాంక్ష, ఐక్యతకొరకు చేయబడు హృదయ స్పందన, మనము చూడగలము.

ఒకానొక కాలములో ఆనాటి పరిస్థితిని చక్కగా చదువగలవారు,

ఒక యుగంలో ఒక భాగమైన సమయము,

ఒక యుగంలో భాగమైన ఒక వాగ్దానములో,

శాశ్వతమైన హృదయ స్పందన కలిగినట్టి వారేవారు,

ఐక్యత కలిగిన హృదయముతో నున్నవారు,

ఇష్టము, ఇష్టముతో కలపగలిగినవారు,

స్థావరములను ఒకటిగా చేయగలరు.

తిరిగి స్థానము ఏర్పరచి ఐక్యపరచి దేవుని చిత్తములో ఐక్యతను కలిగించుడి.

ఆహ్వానములో అట్టి వారే ముందుండునట్లుగా,

సిద్ధపడువారి కూడికలలో నిలబడియున్నట్లుగా,

నాయొక్క పవిత్ర స్థలములలో, పరశుద్ధుల ఐక్యతను వారు చూచెదరు.

నా పవిత్ర స్థలములు, కలతలు కలిగించు విచ్ఛిన్నకర అభ్యాగతులను కలిగియుండవు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# ప్రభువు యొక్క ప్రసంగము

ప్రభువు ప్రసంగమును, అభ్యంతర పెట్టుటకాదు,
వార్తలను ఆపివేయుటకు కాదు,
సగము వాక్యములో ఆగుతూ ముక్కలుగా మాట్లాడునదికాదు,
అది సత్యము అనబడు కొడవలి పదునువలె నుండును.
సరియైన స్థానమునకు కోయుటకు వీలగును,
సున్నతి చేయునట్టి కత్తి, వారి హృదయమును కోయునదిగానుండును.
ప్రభువు యొక్క ప్రసంగము, గాయములను కప్పదు,
ముసురుకొంటున్న దానిని తొలగించును, మలినము యొక్క గురుతుల కొరకు పరీక్షించును.
అది అంతరంగమును ఎత్తిపట్టుకొనును, ఆత్మకు నడిపింపు నిచ్చును,
ఆలయముల యొక్క బాగునుకోరును.
అది హృదయము ద్వారము మీద మేకులతో కొట్టబడినది,
లోనికి ఒకసారి చూచుటకైయున్నది,
అది ప్రభువుయొక్క వీడ్కోలు వలెనున్నది.
హృదయములోని అంతర్భాగములకు, ద్వారము మీద ఏమిమేకులతో కొట్టారో, తెలియును.
తీసివేయు దానితో పోరాడగలదు,
దానిని లోలోపల జాగ్రత్తగా భద్రపరచగలదు.
హృదయపు గదులు, ప్రసంగముతో కలసి ఏకంగా, కొట్టుకొనగలవు.
ఒకానొక నడకమీద ప్రత్యేకమైన తిరుగుబాటుగా తీసికొనవచ్చును.
హృదయపు గదులు ఊరించగలవు,
ప్రకటించగలవు, ఒక చీకటి గదిలో దాగుకొనగలవు,
ఒక పద్ధతిలో శుభ్రపరచుచున్నట్లు చూపగలవు,
ఒక అబద్ధమునకు కట్టుబడి గమ్యమును పూర్తిచేయుటకు ఇష్టపడక ముందుగా మానివేయుటను అంగీకరింపవు,
అపరిశుభ్రంగానున్న వస్త్రమును శుభ్రముచేసి తిరిగి తీసికొనగలవు.
ప్రభువు సేవకులను, ప్రభువు వస్త్రము అలంకరించును.

ప్రభువు యొక్క వస్త్రము ఎల్లప్పుడు ఏమాత్రము మచ్చలేని శుభ్రత కలిగి యుండును.

వస్త్రము అంచులలో ఉన్న మురికిని ప్రోగుచేయ గలదు.

ఒక హృదయము వలన నలుపు చేయబడును.

ప్రభువు యొక్క వస్త్రము సేవకుని వస్త్రముగ నగును.

ప్రభువు సేవకుని నడవడికను ప్రతిబింబించును.

ఆయన నిబ్బరముగా నుండుటను, పతనమును కూడ చూపును.

ప్రభువు సేవకుని వస్త్రము చాలా విమర్శనాత్మక స్వాస్థ్యము.

జీవిత వస్త్రముగా కత్తిరించబడినది.

సేవకుని జీవితము యొక్క చురుకుదనము లేక సోమరితనము వలన కలిగిన ఫలితముల దృశ్యముగా నున్నది.

ప్రభువు సేవకుని వస్త్రము

ఈనాటి ఆతని సంపదను,

ఒక స్థలములో భద్రపరచబడిన సంపదను,

అతని పేరున ఉన్న సంపదను,

అతని ఎరుకలో దాచబడిన సంపదను,

గౌరవమును కలిగించునట్టిదిగా ఉంచబడిన సంపదను,

జీవితపు ఆభరణములు, భద్రంగా ఉంచుకొనబడి మరణానంతరము ఉపయోగపడు సంపదను,

సూచించును.

సేవకత్వపు జీవితము యొక్క వస్త్రము, అది చివరిదిగా ప్రకటించబడినది.

దాని ఆభరణములు యథావిధిగా నుంచి, అది సంపాదించిన పూల మాలతో,

సమాధి యనంతరము రెండవ జన్మకు తగినట్టి స్థితి కలిగి సిద్ధంగా నున్న పరిస్థినిబట్టి అది ప్రకటించబడును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# దండయాత్ర మేఘములు

దండయాత్ర మేఘములు ఒక క్రొత్త ఉదయమును కొనివచ్చును.

ఒక నూతన ప్రారంభమును, పెండ్లి కుమారుని పిలుపును త్వరగా కొనితెచ్చును.

ఈ మేఘము ఆకాశమంతయు వ్యాపించును.

ఆకాశములో ఒక వేదిక నేర్పరచును, ఆకాశము నుండి ఒక ప్రకటనను తెచ్చును.

అవి ఒక అంచువలె వ్యాపించును.

సరిహద్దును అతిక్రమించినట్లుగా ప్రకటించును.

వాని నీడలో అనేక విషయములను చూపును.

అవి, వ్యాపిస్తూ మూసివేయుచుండును.

ఉదయకాలమందు ప్రశాంత వాతావరణము నుండి వచ్చును.

దైవకుమారుని దాచవు.

వేదిక పైన ఇక రంగస్థలమును సిద్ధపరచును.

తెర లేకుండా నుండు రంగస్థలమును వేదికపై సిద్ధపరచును.

వినువారికి ఇష్టమైన సంగీతముగల ఒక రంగస్థలమును సిద్ధపరచును.

దండయాత్ర మేఘములు, పరలోకపు గాలుల ననుసరించి వచ్చును.

భూమి మీద ఒక ప్రత్యేక స్థలము మీద జరుగుతున్న కార్యక్రమమును పర్యవేక్షించును.

అవి దేవుని చేతిపనియై యున్నవి.

పరలోకములో అలంకరించబడిన అనేక కార్యకలాపములకు వేదికను బలపరచును.

రాజులకు తగిన దృశ్యముతో పెండ్లికుమార్తె కొరకు బహుఘనంగా అలంకరించబడిన ఒక వేదికను మోసికొని వచ్చును.

ఒకానొక రాజ్యము మీద పడుటకు, దండయాత్ర మేఘములు సిద్ధపరచ బడినవి.

వెలుగుమయంగా నుండిన ప్రదేశము ఇప్పుడు చీకటిని తీసికొని వస్తుండగా దాని మీద దండయాత్ర కొరకు సిద్ధపరచబడినవి.

దండయాత్ర మేఘములు, భూమి మీద ఉన్న చీకటి స్థానముల తొలగించుట కొరకుగాను ఉన్నవి.

అందమైన అలంకరణలను వ్యాపింపజేయునవి,

భూమి మీద బట్టలు శుభ్రపరచుటకు, వాటిమీది మురికి పోగొట్టి, శుభ్రంగా నుంచగలవి ఈ మేఘములు.

దండయాత్ర మేఘములు కృపాయుగమును స్థిరపరచును.

# ప్రభువు యొక్క వెబ్ సైటు (ఉద్దేశము)

ప్రభువు యొక్క వెబ్ సైట్ పూర్తి కాగానే దానిని ఆధునీకరించవచ్చును.

కాలగర్భంలో కలిసిపోవు ఒక విగ్రహము వలె కాదు.

ఒక చంటిబిడ్డ పుట్టినప్పుడు అనేక ఆశలు, అభివృద్ధి కోరునట్లు ఇది యుండును.

దానికి ఒక వ్యాసంగము కలదు. ఒక ప్రణాళికలో ముఖ్యమైన వాగ్దానము కలదు.

ప్రకటనకు సంబంధించిన గుర్తు కలిగియుంటుంది.

మనిషి జీవితకాలంలో అది పూర్తి అయిపోవడానికి అవకాశము లేదు.

జీవితము లనే రొట్టె మీద పెరుగునట్టి బూజు వంటిది కాదు.

దాహము తీర్చలేని ఒకానొక గుంటలోని నిల్వనీటిని ఇచ్చునట్టిది కాదు.

ప్రభువు యొక్క వెబ్ సైట్ సిద్ధాంతములతో నిండిన జనాంగముల అసంతృప్తి ఛాయలను వ్యాప్తి చేయును.

ఈ సిద్ధాంతములు బయంకరమైన మరణము యొక్కయు,

సర్వ నాశనమునకు సంబంధించినవియు,

నేను ఆజ్ఞాపించని శాసనముల ముసుగులో చెప్పబడునవియు,

మరణ మృదంగములకు ఎంతో ఆనందమును జోడించునవియునైన సిద్ధాంతములై యున్నవి.

ప్రభువు యొక్క వెబ్ సైట్ ఒక ఆలయములో విశ్వాస బీజములు మొలకెత్తి నూతన జీవితమును ప్రసాదించునట్లు పెంపొందును.

దానిని ఇష్టపడి రుచి చూచువారికి అది ఎల్లప్పుడు తాజాగా నుండును.

వివిధమైన సువాసనలతో నుండును. తగినట్లుగా ఆకలిని తీర్చును.

విశ్వాసమును బట్టియు, భోజనపు బల్ల వద్ద గడిపిన సమయమున కనుగుణంగాను అది ఎల్లప్పుడు తాజాగా నుండును.

అది ఒక పవిత్ర స్థానమునకు ప్రయాణము వంటిది.

ముఖము మీది ముసుగును కొలదిగా తొలగించుటకు చేయు ప్రయాణము వంటిది.

ఎంతో కాలము నుండి కప్పబడియున్న తెరను కొద్దిగా తీయునట్టి ప్రయాణము వంటిది.

అది చీకటిలోనికి వెలుగును ప్రసరింపజేయును.

మనిషి అభివృద్ధికి తగిన వెలుగు నిచ్చును.

ప్రకటనకు తగిన కాలము కొరకు వెలుగై యున్నది.

అది, మనిషి అభివృద్ధిని తాకునట్టి సంతృప్తిని కలిగించును.

భావ ప్రకటనవైపుకు నడుపునట్టి ఊహలు కలిగియున్నది.

మనిషి చేస్తున్న ప్రయాణము ముందుకు సాగిపోవుటకు కోరుతున్నవారి కొరకు ఇప్పుడు సలహాలను కలిగి యున్నది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ సత్యమును వెల్లడిపరచును.

అబద్ధములు మోసములలో పడకుండునట్లు వాటిని చూపును.

ఉన్నతమైన గమ్యమును సూచించును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్, ప్రేమమయుడగు దేవుని ఉపదేశము కలిగి యుండును.

కనికరముగల దేవుని యొక్కయు, సృష్టికర్త యయిన దేవుని యొద్ద నుండియు ఉపదేశము కలిగి యుండును.

మనిషి స్వేచ్ఛగా పోగలుగు ఉన్నత మార్గములో, నతడు నడచి పోజాలునట్లు శాశ్వతమైన గమ్యము వైపుకు అడుగులు పడునట్లును ప్రభువు వెబ్‌సైట్ చేయగలదు.

# ప్రభువు యొక్క వెబ్ సైటు (సామర్థ్యము)

ప్రభువు యొక్క వెబ్‌సైట్, ఇప్పుడు మనిషి కళ్ళ ముందున్నది.

అది ఒక కారణము నిమిత్తమై ఉంచబడినది.

మనిషికి అరమరికలు లేని అంగీకారము కొరకు ఉంచబడినది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్, ద్విమనస్కుడుగా నుండునట్టి నెరిసిన వెంట్రుకలు కలవానిని ఎరుగును.

భూమి మీదనున్న ప్రజల యొక్క నెరిసిన వెంట్రుకల చేత కలిగిన అనుభవమును అంగీకరించదు.

నీతికి రంగు వెలిసిపోతుంటే దానిని మార్చడానికి ప్రయత్నించదు.

దానికి నలుపు రంగు తెలుసు, తెలుపురంగు తెలుసు.

ఘనత నిండియుండు ప్రాంతముల యొక్క రంగులు కూడా ఎరిగి యున్నది.

వెలుగు ముందుకు రాగా నల్లగానుండు స్థితి మరాపోవుననియు,

భూమి మీది వెలుగు పెరుగతుండగా, చీకటి నెమ్మదిగా తరిగిపోవు ననియు దానికి తెలియును.

రాజ్యములు తగ్గిపోవుచుండగా, అవి మాయమగుచుండగా జరుగు చున్న యుద్ధములు ప్రభువు యొక్క వెబ్‌సైట్‌కు తెలియును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్‌కు, రాత్రి యొక్క కవచము, పగటి యొక్క కవచము తెలియును.

రాత్రికి సంబంధించిన ఆయుధములు, పగటికి సంబంధించిన ఆయుధములు తెలియును.

రాత్రి కొరకైన సైనిక వ్యూహములు, పగటి కొరకైన యుద్ధ క్రమమును ఎరిగియుండును.

పోరాడు ఎదురెదురు సైన్యముల పోరాటము నెరుగును.

గెలుచువాని యొక్క నిబ్బరమును, నిలచి చివరి వరకు ఉండి, వాని స్థితిని ఎరుగును.

అది సత్యములో సాక్ష్యముగా నుండును, ప్రేమలో సాక్ష్యముగా నుండును.

అబ్రహాము దేవుడిచ్చిన నూతన నిబంధన ద్వారా సాక్ష్యమును,

ఇశ్రాయేలు దేవుని వలన, సిలువ మీదనున్న దేవుని యొక్క నిబంధన ద్వారా సాక్ష్యమును కలిగియుండును.

దేవుని వెబ్‌సైటు సత్యమును లోతుగా గ్రహించును.

నూతన జీవితము యొక్క లోతులను,

మనిషి జీవితమునందు నిత్యత్వపు అర్థము యొక్క లోతులను గ్రహించును.

ప్రభువు యొక్క వెబ్‌సైటు,

శతాబ్దాలుగా వస్తున్న తప్పు భావనలను త్రోలివేయును.

బలమైన స్థితిని మరల పొందిన మనిషి యొక్క కళ్ళముందు మబ్బుగా నున్నదానిని త్రోలివేయును.

ఆలని మనస్సులో వివేకము ప్రవేశించుట చేత, మనస్సులోని గందర గోళమును తొలగించును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ అనునది సత్యమును వెదకుట నాహ్వానించును.

తెలివి మేఘముల చేత కప్పబడినప్పుడు,

విద్యార్థి సమక్షమునకు అరమరికలులేని ఆలోచనా ధోరణి ముందుకు వచ్చినప్పుడు,

చుట్టూరా ఉన్న పరిసరముల దోషము చేత కలిగిన ఆలోచనల చేత మనిషి మనసు పట్టబడకుండా ఉన్నప్పుడు,

సరివారి నుండి వచ్చే వత్తిడిని లక్ష్యపెట్టని స్థితి కలిగినప్పుడు,

మనిషికి, దేవునికి మధ్య సరిహద్దు తొలగిపోయినప్పుడు,

దానికి అనువాదము అవసరము లేనప్పుడు, దాని భావము చెప్ప నావశ్యకత లేనప్పుడు,

ఒక దైవ పీఠమునొద్ద, ఒక మధ్యవర్తి అవుసరము లేనప్పుడు, అది ఆహ్వానము పలుకును.

ప్రభువు యొక్క వెబ్‌సైటు సత్యమును వెదుకుట నాహ్వానించును.

మారుమనస్సు పొందిన ప్రతి ఆత్మతోను, దేవుని ఆత్మ మాట్లాడు నప్పుడు,

స్థిరపరచబడిన బహుమతులను తెచ్చును, చీకటిలోనికి వెలుగును తెచ్చును.

మనిషి జీవితములో మార్పు తెచ్చును, సందిగ్ధావస్థలో ఉన్న ఒక హృదయము లోనికి ప్రేమ కలిగిన దేవుని ప్రవేశమును తెచ్చును.

# ప్రభువు యొక్క వెబ్‌సైటు (ఉనికి)

ప్రభువు యొక్క వెబ్‌సైటు అనునది ఒక మంచి ఆలోచన నుండి రాలేదు.
సంపద కొరకు కోరిక వలన రాలేదు, కీర్తి కొరకు కోరిక కలిగియుండుట వలన రాలేదు.

ప్రభువు యొక్క వెబ్‌సైటు అనునది,
ప్రభువు బలమైనరీతిలో సుదూర ప్రాంతాల్లో పనిచేయుట వల్ల వచ్చినది.
ప్రపంచములో ఏ ప్రదేశము నుండి అయినను, చేరుకోగల శక్తిగల సైన్య సమూహము యొక్క శక్తి మీద నాధారపడి వచ్చినది.

ప్రభువుయొక్క వెబ్‌సైటు అనునది ఆకాశ మండలమున ఉనికిని కలిగి యున్నది.
దేశముల మధ్య ఉండు హద్దులను దాటుకొనగలుగు ఉనికియై యున్నది.
స్వంతము లేక రహస్యము అనుదానిని విడిచిపెట్టునది.
వెదకుచున్న ఆత్మకు, ఆనందించుచున్న అంతరంగమునకు,
దేవుని బిడ్డగా మారుతున్న ఒక మనుష్యునికి దూరంగా, రహస్యము ఏమీ లేనిది.

అంతరంగము యొక్క ఉనికి కలిగి ప్రభువు యొక్క వెబ్‌సైటు,
దేవుని చిత్తము కొరకైన ఒక బలమైన శక్తియై యున్నది.
దేవుని నుండి పుట్టిన ఉపదేశమును వ్యాపింపజేయుటకున్నది.
దేవుని ఉపదేశమును బహిష్కరించిన దేవములకు సంబంధించిన దైవికమైన బట్వాడా స్థావరము,
భూమి యందంతట వ్యాపించియున్న ఆకలిగల ఆత్మలకు చేరవేయునట్టి ప్రసార స్థావరము,
ప్రత్యేకించబడిన దేశములకు పోవుచున్న రాయబారుల కొరకు సహజ వనరు వంటిది.
యుద్ధ వార్తలతో నిండిన గదికి ఒక బూర వంటిది.
ఆ గదిలో మార్పు అంగీకరించబడదు.
జ్ఞానేంద్రియము సక్రమంగా, చురుకుగా ప్రసరించబడుచున్నవి.

ప్రభువు యొక్క వెబ్‌సైటు, అంతరంగము యొక్క ఉనికిని కలిగియున్న దానితో ఒక సూచన కొరకు ఎదురుచూస్తూ ఒక గదిలో సలహా కొరకు ఎదురుచూస్తున్నట్టిది ఈ వెబ్ సైట్.

మనిషి యొక్క ఆత్మ మరియు అంతరంగముల రెండింటి క్షేమము కొరకు, ప్రకటనలో సందేహం లేకుండా మాట్లాడుచున్న అంతరంగము యొక్క స్వేచ్ఛ, ప్రభువు యొక్క వెబ్ సైట్, అంతరంగము యొక్క ఉనికి స్వతంత్రత కలిగియున్నది.
జరిగినది, జరుగుచున్న, జరుగబోవునది
ప్రభువు యొక్క వెబ్‌సైట్ ప్రకటించును.

ప్రభువు యొక్క వెబ్‌సైటు అనునది ప్రభువు ఉపదేవమును ప్రకటించును.

అది చెప్పబడినట్లుగా, ఎరుకపరచబడిన రీతిగా, అది ఉద్దేశించబడిన విధంగా ప్రకటించబడును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ ప్రసారము చేయు సాధనము.

ప్రక్కనున్న సముద్రములోనికి త్రోయబడిన ఒక సీసాలోని ఉపదేశము,

స్వంతము మరియు నిజమైన ఒక సీసాలోని ఒక ఉపదేశమును,

తాను ఉద్దేశించిన రీతిగా ప్రయాణము పూర్తి చేయగల ఒక సీసాలోని ఒక ఉపదేశమును,

ఒక ప్రాణమును రక్షించునట్టి ఒక సీసాలోని ఉపదేశమును,

ఎంతో ముఖ్యమైనదిగా బట్వాడా చేయవలసిన ఒక సీసాలోని ఉపదేశము యొక్క ప్రసార సాధనముగా ఉన్నది.

ఓహో ! అట్టి ఉపదేశమును చేర్చుకొనటం ఎంత గొప్ప !

చేతిలోనికి, ఒక జీవితమును మార్చగల ఉపదేశమును పొందటం ఘనత.

# ప్రభువు యొక్క వెబ్‌సైటు (ప్రయత్నములు)

ప్రభువు యొక్క వెబ్‌సైటు కేవలం మనిషి యొక్క ప్రయోజనము కొరకై యున్నది.

ప్రభువు యొక్క వెబ్‌సైటు,

మనిషి అనుసరించుటకు ఎన్నుకొనగల ఒక గమ్యమును,

మనిషి స్వేచ్ఛగా ఆలోచించగలుగు ఒక గమ్యమును ఎన్నుకొనునట్టి,

దానిని ప్రకటించగలుగునదియై యున్నది.

మనిషి యొక్క స్వేచ్ఛా వాతావరణము నుండి, ఆతని ప్రాతినిధ్యము నుండి, అతడు ఇవ్వగల స్థితి నుండి వచ్చు నిర్ణయపు ఎంపికను ప్రకటించ గలుగుతున్నది.

అది మనుష్యుణ్ణి, ప్రేమగల దేవునితో సంబంధము కలిగి యుండునట్లు చూచును.

దేవునితో సంబంధము కలిగియున్నప్పుడు మనిషికి కలుగు మేళ్ళను వివరంగా తెలిసికొనగలుగునట్లు చేయును.

జరుగబోతున్న విచ్ఛిన్నతను అవగాహన చేసికొనగలుగునట్లు చూచును.

ప్రేమగల దేవుడు అంగీకరిస్తాడా లేక వ్యతిరేకిస్తాడా అనే విషయాలను గ్రహించునట్లు చేయును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ అనునది మనిషి స్వేచ్ఛతో ఎల్లప్పుడు పోరాడును.

దేవుడిచ్చు స్వేచ్ఛాయుత బహుమానమునకు గౌరవమును తెచ్చునట్లు,

ఒక నిర్ణయము చేయగల విశ్వాసములోనికి నడచుటను ప్రోత్స హించును.

ఆతడు అర్థము చేసుకొనగలుగునట్లు, విశ్వాసములో, ప్రేమలో, ఆశలో, అన్నింటిలో ప్రభువును ఎరిగి, ఆత్మలో ఒక ఒప్పుదల కలిగి, సకాలములో ప్రభువును ఎరుగునట్లు చేయును.

మనిషి హృదయమును, దేవుని అంతరంగము ప్రభావితం చేయగల తృప్తిని ప్రభువు యొక్క వెబ్‌సైటు కలిగియున్నది.

అతని అంతరంగములో సూటిగా మాట్లాడును.

సహాయము కొరకు ప్రతి ప్రాథమిక అవుసరతకు జవాబు నిచ్చును.

ఉన్నతస్థాయిలో జ్ఞానము నిచ్చును.

ఒక ఆత్మలో విరోధియైన సాతాను యొక్క అడుగులు ప్రవేశించి యుండగా వచ్చు వివాదములను పరిష్కరించగలదు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ ఆశ్చర్యకరమైన ప్రపంచము లోనికి నడుపును.
త్వరలో సంభవింపబోవు దర్శనమునకు నడుపును.
కాలము నిర్ణయించలేని అనుభవమును పంచుకొనుటకు నడుపును.

ప్రభువు యొక్క వెబ్‌సైటు అనునది, ఆనందమైన గమ్యమునకు నడుపుటకు, న్యాయము మరియు మనిషి జీవితానికి కావలసిన వెలుగును ఇచ్చుటకు ఉపయోగ పడును.

చీకటితో నిండియున్న న్యాయమునకు ఈ వెబ్‌సైట్ ఒక సవాలును విసరును.

అంతరంగము యొక్క ఆలోచనను అంగీకరించక,
విశ్వాస బీజములు మొలకెత్తకుండా, సలహాను పాటించకుండా,
చూపిస్తున్న మార్గమును చూడకుండా,
చెప్పబడిన దానినంతటిని గ్రహించకుండా ఉండువారికి న్యాయము తీర్చును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్, మనిషి జీవిత కాలములో,
పూర్తిగా ఆలోచించునట్లు, దానిని పునర్విమర్శ చేసికొనునట్లు,
మరల వెదకునట్లు హెచ్చరించును.
దీనివలన సూర్తిగా ఆత్మను లోబరచుకొనకుండునట్లు చేయుటకు,
ఆతని యొక్క స్వేచ్ఛాయుత నిర్ణయముల బాహుళ్యతను తగ్గించి గౌరవమును పొందగల ప్రమాణము వైపునకు నడుపును.
సాతాను తన అనుచరులతో నిలిచియుండునట్టి స్థానంలో
మనిషి ఉండకుండా తప్పించుకొనునట్లు చేయును

ప్రభువు యొక్క వెబ్‌సైట్ అనునది, చీకటియే అంతముగా నుండు గమ్యము వైపుకు పోవునట్లు దానిని కౌగలించుకొనుటను అసహ్యించుకొనును.
ప్రతి ఆత్మను ఆవిధంగా ప్రభావితం చేయునట్టిది
ముందుకు సాగిపోయే ప్రయాణమును ఆటంకపరుచునట్టిది,
మనస్సును ఆవిధంగా మోత మ్రోగించే దానిని
అది అసహ్యించుకొనును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్, ఒక్క మాటలో చెప్పాలంటే,
క్రొత్త నిబంధన కృపనుబట్టి ప్రేమగల దేవుడు తన ద్వారా ఇచ్చే వాగ్దానములు ఈ వెబ్‌సైట్‌లో ఇమిడి యున్నవి.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

# నా కృపాదానము

ప్రభుడనైన నేను,

అన్ని దేశముల ప్రజలతో మాటలాడుచున్నాను.

వివిధ భాషలలో మాటలాడువారితో,

తమ పొరుగువారిని వ్యతిరేకించువారిని,

ఒకానొక ప్రయాణములోనున్న ప్రయాణీకులను, తనతోపాటు భోజనపు బల్లలో పాలు ఇవ్వనివారిని,

ఒకానొక నది నుండి, ఒక పర్వతము నుండి,

దేవుని దృష్టికి తప్ప మరెవ్వరికి కనబడని ఆయుధములు మోసికొని వచ్చు ప్రజలతో మాటలాడుచున్నాను.

ఇతరులకు కీడు తలపెట్టువారికి, స్నేహశీలురు కానివారికి,

తమ కనుబొమలపై ఒక కోపదృష్టిని నిలుపువారిని,

నడచుటకు ఇష్టపడక ముఖము త్రిప్పుకొనువారిని,

గౌరవించదగిన వ్యక్తి ముందు ఉమ్మివేయువారిని,

తమ పొరుగువారి కొరకు కత్తులను సిద్ధపరచువారిని,

సంతోషము కలిగించని మోసపూరితమైన చూపులు కలిగి చేయి కలుపు వారికిని,

యుద్ధ రంగానికి ఘనతలేని సైన్యములను నడిపించునట్టి

భూమిమీద ప్రజలకు ఆయన

తెలియజేయుచున్నాడు.

వారు దేవుని వైపుకు తిరుగుటకు సలహా నొందినవారు, ఒక క్రొత్త మార్గమును అనుసరించునట్టివారు,

ఒక ప్రత్యేకమైన గమ్యమును వెదుకుటకు,

మోకాళ్ళ మీద నున్నవారిని పైకి లేపుటకు చేతి నందించునట్లు అంగీకరించుటకును సిద్ధంగా నున్నవారితో మాట్లాడుచున్నాడు.

ప్రభువైన నేను,

ప్రతి ప్రదేశములో నుండు ప్రజలతో మాట్లాడుచున్నాను.

కృప యొక్క అవుసరత కలవారు, క్షణం మరిచపోవలసిన అవుసరత కలవారిని,

వివాదమును మరచిపోవునట్టివారు,

గతంలో అనగా నిన్న జరిగిన తప్పులను, నేడు తప్పుగా వ్యవహరించి ప్రేరేపించువానిని శుద్ధి చేయుదును.

వారు తమ హృదయమును గ్రహించుకొని మార్చుకొనాలి,

తమ జీవితములలో పాలుపంచుకొనిన భయంకరమైన పరిస్థితులను గ్రహించువారితో మాటలాడుచున్నాను.

ప్రభువైన నేను,

ఈ ప్రపంచ దేశముల జనులందరు రక్షించలరను అబద్ధపు రక్షణ కలిగియున్నట్టి ప్రతివానితో నేను మాట్లాడుచున్నాను.

ప్రతి హృదయము, తన చీకటిని, ఆలోచనలలో తప్పును,

గ్రహించగలిగి తన రంగును ద్వేషించదు.

వేరొకదాని నుండి వచ్చిన మురికినిబట్టి, తనను పట్టుకొన్న వ్యాధినిబట్టి,

ఇతరులను నిందించరాదు, వారు స్వేచ్ఛగా నుండి చేసిన అనేక పనులను బట్టి,

అంతరంగమును నీరసపరచు నట్లుండునట్టి దానిని,

ఒక మోసపూరితమైన ఆత్మను,

అట్టి ఆత్మ విడిచిపోవునప్పుడు, వంగిపోయిన శరీరము కలిగి యుందురు.

అప్పుడు మనిషి నిజంగా పట్టుబడతాడు.

చెడ్డ రాజ్యమును బట్టి, చెడ్డ నాయకుని వలన,

చుట్టూర చుట్టుకొనే చెడ్డ ప్రాణుల వలన,

ముడులతో ఆ రోజులలో నుండు వారికి,

అబద్ధములను ప్రోత్సహించునట్టిది, కోరికను,

విగ్రహారాధనను, అపనమ్మికను, తిండిపోతుతనమును,

అసభ్య రచనలు, శరీనమును తన వశములోనికి లాగునట్టివి,

మనుష్యుని బంధించగలుగు నట్టిది,

ఇకమీదట ఏమాత్రము స్వేచ్ఛగా లేని మనిషి యొక్క స్వేచ్ఛా వాదమును ప్రోత్సహించును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

జీవిత సమరాంగణములో విజయమును సాధించి తలనెత్తుకొననిన బహుమానమును,

మనుష్యునికి విరోధియైన సాతానును జయించుట వలన తలపై కెత్తుకొనిన బహుమానము,

చీకటి హృదయమునకు నిర్ణయింపబడిన నల్లని హృదయమునకు కలిగిన బహుమతి,

ఆత్మలో కృంగిపోతున్న వాస్తవికత కలిగిన ఒక వ్యక్తి యొక్క ప్రయాణమును ఆపునట్టి లక్షణము కలిగియున్నది.

నడవటానికి అనుకూలతలేని, ఒకానొక మైదానములో నున్న గదిలో బంధింపబడిన ఆత్మను ఆపివేయును.

ప్రభుడనైన నేను, ఈ రోజున మాట్లాడుచున్నాను. వీరు నా కృప కొరకు
అవుసరత కలిగి యున్నారని నాకు తెలుసు
నా ప్రేమ వలన కలిగిన పవిత్రత,
నా త్యాగమును పవిత్రపరచుట అనువాటిని పొందవలసి యున్నది.
దేవునితో మనుష్యునికి కలుగవలసిన పునరేకీకరణ,
మారుమనసు కలిగినవానికి నేనిచ్చునట్టి ఈవి,
మారదలచినవారికి, తమ భూతకాలపు ప్రవర్తన నుండి స్వేచ్ఛ నొంది ఒక క్రొత్త యారంభము కావలయునని కోరుకొనేవారికి నేనిచ్చునట్టి ఈవి.

ప్రభుడనైన నేను,
నా కృపను అంగీకరించు వారందరికి, విశ్వాసములో నెదుగువారికి,
బాధ్యత కలిగియుండువారికి, నా అంతరంగమును గ్రహించువారికి,
వెదకుచు, తట్టుచూ నుండు వారికి, మనస్ఫూర్తిగా అడుగువారికి,
నా అంతరంగము ఎదురుచూచే వారికి, గత జీవితములో మునిగియున్న వారు తమ చరిత్ర మరచిపోవు వారికి, నా స్వేచ్ఛాయుత పిలుపు,
గతంలో ఉండిన మలినమును విడిచిపెట్టగోరు వారికి,
బాగుచేసికొనదలచు వారికి, ఆత్మను నవీకరించుకొనుటకు,
అంతరంగమును ఎత్తి పట్టుకొనుటకు, ఒక క్రొత్త స్నేహితుణ్ణి కలిగి యుండుటకు,
ఘనమైన గమ్యమును చేరుకొనుటకు,
ఇవ్వబడుతున్న సలహాపట్ల, కృతజ్ఞత కలిగి యుండుటకు,
దేవుని ఆశీస్సులు పొందుటకు, క్రొత్త నిబంధన సంబంధమైన, శాశ్వత జీవనమును పొందే వాగ్దానము పొంది, నూతన వస్త్రపు ఛాయలలో నుండుటకు,
అట్టివారికి ఎంతో ఆనందముతో గొఱ్ఱెల మందలోనికి ఆహ్వానించుచున్నాను.

# అంతరంగము యొక్క సువాసన

అంతరంగపు సువాసన మనిషికి ఇంపైనది.

ఏమాత్రము ఆలస్యము లేకుండా అతనిని ఆకర్షించును.

దాని మూలమును గురించి ఆలోచిస్తూ తన తలను త్రిప్పునట్లు చేయును.

దేవుని యొక్క సమక్షము కలదని ధృవీకరించునది ఈ సువాసన.

అది ఒక గురుతువలె మనుష్యునికి కనిపించును, కోరుకొనిన విధంగా సవాసన కలిగి యుండును.

అంతరంగపు సువాసన ఎక్కడబడితే అక్కడ సమృద్ధిగా నుండదు.

అత్తరుతో పోటీ పడదు, చెడు వాసనను కప్పివేయదు.

మూత కలిగిన సీసా నుండి వచ్చునది కాదు, ఒక చేతిరుమాలపై వేయబడినది కాదు.

మనిషి చర్మముపై కనిపించదు.

ముక్కు మీద అది తేలుతూ కనిపించదు.

తన ఇష్టము ప్రకారము వచ్చును లేక పోవును, మూసిన కన్ను తెరిచేలోగా మాయమగును.

అది చాలా సున్నితము మరియు తేలిక చైనది.

అది ఇహలోక సంబంధమైనది, మరియు తాత్కాలికము. ఒక్క క్షణము కనిపించును.

ఒక్క అడుగు ముందుకు వేస్తే కనిపించకుండా పోవును.

అంతరంగపు సువాసన అనునది ముక్కుకు ఎల్లప్పుడు ఆనందము కలిగించును.

అది పాత జ్ఞాపకాలను గుర్తు చేయును, ఒకానొక సందర్భనను గుర్తు చేయును.

అంతరంగపు సువాసన వెదుకుతుంది గానీ దుస్తులు ధరింపజేయదు.

ముక్క దగ్గర ఎగురును, జారిపోవును.

అంతరంగమునకు మాత్రమే తెలుపునట్టి నిశ్శబ్దత కలిగి యుండును.

అంతరంగమును పైకి ఎత్తిపట్టుకొనునట్టి నిశ్శబ్దత కలిగి యుండును.

ఆత్మకు ఇచ్చు సందేశమును నిశ్శబ్దంగా అంతరంగము అందించును.

అంతరంగపు సువాసన మనిషి యొక్క ఆత్మను అందుకొనును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

మనిషి యొక్క అంతరంగమును ఎంతో మర్యాదగా అంటుకొనును.
అనుకొనని రీతిగా చేరదు.
జారిపోతూ అలా చేరదు.
అంతరంగపు సువాసన, దేవుని చిత్తమునకు లోబడి వచ్చును మరియు పోవును.
చూచినవారు తెలిసికొనునట్లు నోటిమాటలు కలిగియుండును,
అది అసూయకు మూలము కాదు.
అభ్యంతరము కలిగించలేని దయ కలిగినది,
ఆ క్షణములో వచ్చు ఆశీర్వాదము యొక్క అందమును బట్టి ఎంతో కాలము గుర్తుంచుకొనబడును.

# అంతరంగము యొక్క పవనములు

అంతరంగము యొక్క పవనములు దాని సమగ్రతలో మార్పులు కలిగి యుండును.

దీని పరిణామములు పునుగాలి కావచ్చును.

ఒక బుగ్గ మీద ఊదబడిన చిన్న గాలి కావచ్చును.

అది స్ఫూర్తి నిచ్చునట్టిది కాచ్చును.

ఆ ప్రాంతములో బలంగా వీచే గొప్ప గాలిగా ఉండి అన్నిటిని తుడిచిపెట్ట వచ్చును.

అంతరంగము యొక్క పవనము ఒక వ్యక్తిని మోకాళ్ళమీద ఉండునట్లు చేయును.

ఒక వ్యక్తి భూమి మీద సాష్టాంగపడే విధంగా చేయును.

దేవుని సేవ కొరకు పనిచేయ సిద్ధంగా నుండునట్లు మారుమనసు నొందునట్లు చేయును.

అంతరంగమును యథాలాపంగా నుండకుండా చేయును.

మనిషి జీవితంలో ఒక తుఫాను వంటి కదలిక చేయగలదు.

ఆత్మలోని నిలకడగా నున్న నీటిని కదపగలదు.

ఆత్మ యొక్క నీటిని కదల్చినప్పుడు పాపమును పైకి తీసికొని రాగలదు.

ఆత్మను శుద్ధి చేయుట కొరకు,

పనికిరాని చెత్తను వేరుచేయుటకు,

నురుగును వేరుచేయుటకు,

ఎక్కడో అడుగు భాగములో నున్న మాంత్రికులను తీసివేయుటకు అంతరంగము యొక్క పవనము ఉపయోగపడగలదు.

ఆత్మ యొక్క నీటిని కదలించుట అనునది, ఒక పరీక్ష వలన కావచ్చును,

ఉపదేశము వలన కావచ్చును.

సిద్ధపాటునుబట్టి కూడా కావచ్చును.

నీటిని మార్చుటకు, లోతు మార్చుటకు, అంతా సహించుటకు ఒప్పుదల కలిగిన ఒకానొక మురికిగుంట యొక్క గండిని తీయుటకు పనికివచ్చును.

నీటిని కదల్చుట అనునది, ఎల్లప్పుడూ జాగ్రత్త కలిగి యుండుటకును, అంతరంగము ఈదులాడు నీటిని శుభ్రంగా నుంచుటకును, ఆ నీటిని, అనగా జీవజలమును

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

తన ఆత్మ సంక్షేమము కొరకు ఆ మనిషి ప్రవర్తన, ఎల్లప్పుడు దానిని పరిశీలించుచుండును.

ఆత్మకు బలము చేకూరుటకు, ఆత్మ యొక్క అభివృద్ధి కొరకు,

ఒక తీగ అల్లుకొనునట్లు మరొకదాని మీద ఆధారపడకుండా ఉండునట్లు,

చీకటిలో నున్న మురికినీటిలో నిలబడియున్న దానిని కదుపుటకు పనికి వచ్చును.

అంతరంగపు పవనము చెడువాసనను వెదజల్లదు.

ఒక బలమైన పిలుపుకు తగిన పరిస్థితిని గురించి మాట్లాడును.

అంతరంగపు వాయువు ఒక ఖాళీ ప్రదేశము నుండి వస్తున్నది కాదు.

అది ఒక కాలనిర్ణయ పట్టిక ననుసరించి యుండదు.

మనిషి ఇష్టానుసారముగా నుండదు.

అంతరంగపు గాలి దేవుని చిత్తప్రకారము వచ్చుచూ, పోవుచూ నుండును.

ఆయన తన ప్రత్యక్షతను తెలుపవలెనను ఆయన ఉద్దేశము ప్రకారము

ఎన్నడూ ఒంటరిగా విడువబడని మనిషి యొక్క అభివృద్ధి మరియు రక్షణను సంపూర్తి చేయుటకు ఉపకరించును.

# మనిషి యొక్క జాప్యము

మనిషి యొక్క జాప్యము అనునది, శరీరములోని పుండు వంటిది.

దానిని బాగుచేయని యెడల అది పోదు.

ఆలస్యము చేసినందుకు అది అలాగే కనబడకుండా ఉండిపోవును.

ప్రతిరోజూ అది పెరుగుచుండును, అలాగే నిలచియుండును.

అది మానసిక ఆందోళన యనబడు సుడిగుండము వలె నుండును.

ఒక కుక్క తన తోకను నోట కరచుకొన ప్రయత్నించినట్లుండును.

చెడిపోయిన బట్ట మీద మాసిక వేయుటకు సూదిని ఉపయోగించి నట్లుండును.

శరీరములో కమలిన స్థానములను చూపునట్లుండును.

పట్టుకొనుటకును, వెచ్చగా నుండునట్టి యంత్రమును పోలియుండును.

సాతాను వలన కలిగిన వ్యాధిని సూచించును.

అది వ్యాపించునట్టి సాతాను చేత కలిగిన వ్యాధి,

అనగా తాను క్షేమంగా ఉన్నాననుకొంటున్న మనిషి ఉద్దేశమును,

ఆపివేయునట్టిది, అనుకొన్న దానిని జరుగకుండా ఆపియుంచగలది,

ఆందోళన కలిగించునదియునైన ఒక గమ్యమును చేరకుండా చేయు నదియునైన వ్యాధిని కలిగియుండి, దానివలన గమ్యము చెదరిపోవునట్లు చేయును.

మనిషి చేసే తాత్సారము అనునది ఆయన భవిష్యత్తును పాడుచేయును.

అతడు చేయవలసినది చేయలేనట్లుగా చేయును.

అది అతని మరణపర్యంతము ఆలస్యమగునట్లు చేయును.

అది రేపటిని గురించి ఊహించలేదు.

మనిషి నేడు చేయవలసిన నిర్ణయములను నేడు అనునది ఉండగానే చేయాలి.

జాప్యము వలన గంటలగ్లాసు యంత్రములో గంట అనునది మారిపోవును.

దానిని తిరిగి నింపలేము., అందరికి ఎరుకైన ఒక నిర్ణయ సమయమును చూపును.

గుండె ఆగిపోయినప్పుడు తిరిగి దానిని పని చేయించలేము.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

మనుష్యులలో మూర్ఖులైనవారు, వారి శరీరములు సమాధులలో చుట్టబడిన వస్త్రములలలో బిసుకుపోయే వరకు తాత్సారము చేయుదురు.

ముందు జరిగిన దానిని గుర్తు చేసికొని దూతలు తమ ముఖములలో నిరాశను కలిగి కనబడుదురు.

ఒక ఇన్సూరెన్స్ పాలసీ మీద వారు, తాత్సారము వలన క్లెయిమ్ చేయలేక పోవుదురు.

స్థాపించబడని దానిమీద వారికి హక్కుండదు.

జత చేయబడని దానితో, అంగీకరించి తీర్మానించియుండని దానిమీద వారికి హక్కుండదు.

ఒక వాగ్దానము ద్వారా దానిని సరిచేయుటకు,

విలువ కలిగిన కృపను చూపడానికి అంగీకారము కలిగియుండుటకు,

బురదతో నిండిన జీవిత మార్గము నుండి తప్పుకొనుట కొరకు హక్కు కలిగియుండరు.

మనిషి యొక్క జాప్యము ఒక భయంకరమైన ఫలితమును కలిగియుండును.

అది మనిషిని ఒక్కొక్క అడుగు క్రిందికి త్రోసివేయును.

మరిచిపోయే స్థితికిగాక భయంకరమైన ద్వారము వద్దకు చేర్చును.

అది చివరకు శాశ్వత నరకమునకు సమీపముగా అతని పాదములను నిలుపును.

# ప్రభువు యొక్క వెబ్‌సైట్ (దానములు)

ప్రభువు యొక్క వెబ్‌సైట్, దేవుని సందేశాన్ని గ్రహింపజేస్తుంది.

దేవుని మనస్సును. దేవుని చిత్తమును గ్రహించుటకు అవకాశం కలిగిస్తుంది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్, దేవుని జ్ఞానమును గ్రహించుటకు అవకాశం కలిగిస్తుంది.

ఆయన వాక్యములను చూచుకొనుట, మనిషిని హెచ్చరించే విషయముల కొరకు,

వానిని ప్రోత్సహించుటకు కావలసినవాటి కొరకు, మనుష్యునితో కలసి ఉత్సహించే విషయముల కొరకు అవకాశము కలిగిస్తుంది.

దేవుని సహవాసంలో యాత్రికునిగా మనిషిని సిద్ధపరచేందుకు మనిషి జీవితంలో అవుసరమైన అవకాశాలు తెస్తుంది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ –

గొప్ప విలువగల విషయములను, అంతరంగము యొక్క సంపదకు సంబంధించిన విషయములను ఇచ్చును.

తెరచిన పర్సులోనికి, తెరచిన సంచిలోనికి,

మంచిగా ఎంచే ఒక వ్యక్తి, ఉత్సవములు, పండుగలకు ఎంతో ఖర్చు చేయగల వ్యక్తి,

అలాగే అతనంటే ఇష్టమున్నవారికి అవకాశము కలిగించును.

ఇలాంటివి తక్కువ విలువ ఏమీ కాదు.

ఎంతో విజ్ఞతతో వచ్చును. అందుచేత ఎంతో గౌరవమును సాధించుటకు తగిన విలువ కలిగియుండును.

విలువలేని దానిని మనిషి గౌరవించడు.

తక్కువ ప్రయత్నముతో సాధించిన దానిని విలువగా ఎంచడు.

ఆత్మకు మేలు చేకూర్చుట కొరకు అంతరంగముతో మాట్లాడు విషయమును మనిషి ఎంతో విలువగా ఎంచడు.

నా గొఱ్ఱెలు, నా అంతరంగము మాట్లాడునట్టి దానియొక్క విలువను ఎరుగును.

ప్రభువు యొక్క వాక్యమునకు చెవులు ఇచ్చి వినే లక్షణము నా గొఱ్ఱెలకు కలదు.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

నేను ప్రేమించు నా గొఱ్ఱెలు, నా రాక కొరకు ఎంతో ఎదురు చూస్తున్నవి.
అవి తమ వస్త్రములను పరీక్షించుకొనుటకు, నా పతాకమును కనుగొనుటకు
నా గురించిన సాక్ష్యమును తమ హృదయములో నుంచుకొనుటకు,
తండ్రిని గూర్చిన సాక్ష్యమును, పరిశుద్ధాత్మ యొక్క సాక్ష్యమును మోసుకొనిపోవుటకు నా గొఱ్ఱెలకు ఇది సమయము.

నేను తప్పనిసరిగా తిరిగి వస్తానని ఎరుగుటకు, తమ సిద్ధపాటును పూర్తి చేసికొనుటకు,

దేవుని భయము కలిగి, చేరవలసిన ద్వారము చేరుటకు సిద్ధపాటు కలిగి యుండుటకు నా గొఱ్ఱెలకు ఇదియే సమయము.

# గొఱ్ఱెపిల్ల యొక్క పీఠము

గొఱ్ఱెపిల్ల పీఠము అనునది ప్రభువ యొక్క స్థావరము.

విడదీయుటకు ఎట్టి తెర యుండదు, దేవునియందు భయము కలిగి యుంటే చేరవచ్చును.

గొఱ్ఱెపిల్ల పీఠము

గుండె పగిలిన స్థితిని చూపే సిలువను,

అనేక శతాబ్దాలుగా జరుగుతున్న కాలమునకు సంబంధించిన సిలువను,

మనిషి యొక్క మౌనమును తొలగించునట్టి సిలువను,

పునస్సమాగమము కొరకు అడ్డుగానున్న ఆటంకమును తొలగించునట్టి సిలువను చిత్రీకరించును.

గొఱ్ఱెపిల్ల పీఠము పశ్చాత్తాపము పడువారిని పిలచును.

దెబ్బతిన్నవారి కొరకు చూచును.

జీవగ్రంథములో చేరుటకు ప్రయత్నించుచున్న వారిని ఆహ్వానించును.

అది ఎన్నటికి పాపమునకు స్థానము కాదు, సిలువ పైన విడువబడిన పాపము,

గుండె పగిలినవాని సిలువ అని దానిమీద విడువబడిన పాపము,

ఆ సిలువ మీదనే తొలగించబడును.

మనిషి యొక్క పాపము పవిత్రమైన సింహాసనమును చేరరాదు.

పాపమును గొఱ్ఱెపిల్ల పీఠము దగ్గరకు తీసుకొని రాకూడదు.

గుండె పగిలినవారి సిలువ, విజయము ధరించిన సిలువ యైనది.

మనిషి తన సర్వస్వమును అర్పించిన ఘనమైన సిలువగా మారినది.

మనిషి తన సర్వస్వమును విడిచిపెట్టినప్పుడు, అతనికి కృపాసహితమైన సిలువ దొరుకును.

రెక్కలు చాచుకొని ఒక ముఖ్యమైన దానము కొరకు ఎదురు చూచును.

సృష్టి పిత వలన, అతని పాపమునకు విలువ కట్టి ఆ విలువ చెల్లించ బడిన గొప్ప దానము ఎదురు చూచును.

కృపాసహితమైన సిలువ, కొండ మీద వెలుగుచున్న దీపమువలె ఉండును.

మనిషి రక్షణకు గురుతుగా నుండును.

ప్రేమపూర్ణుడైన దేవునితో పునస్సమాగమనము సిద్ధపరచునట్లుండును.

మారుమనస్సుకు దారితీయునట్టి ద్వారము దగ్గరకు, కృపాసిలువ, అందరిని ఆహ్వానిస్తున్నది.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఒక చురుకైన అంతరంగముతో, ఒక బలమైనలాత్మతో నుండుటకు ఆహ్వానించును.

కృపాసహితమైన సిలువ, ఆతని వెనుక తలుపు మూయబడిన తరువాత వచ్చినది కాదు.

సంపద చూపుట వలన వచ్చినది కాదు.

బలము ప్రయోగించుట చేత, కోపము ప్రదర్శించుట చేత, సాధ్యము అయ్యేది కాదు.

నలిగిన హృదయమును, శాశ్వతమైన ప్రేమతో హత్తుకొనునట్టి అంగీకారముతో, కృపాసహిత సిలువను చేరుకొనును.

కృపగల సిలువ ముందు మోకరించిన వారందరిని ఈ గొఱ్ఱెపిల్ల యొక్క పీఠము ఎరుగును.

వారిని ఒక సంఘముగా నగుటకు ఆహ్వానించును.

పెండ్లి కుమారుని కలిసికొనుటకు ఆహ్వానించును.

పెండ్లి విందు ప్రారంభింపబడునట్టి గొఱ్ఱెపిల్ల వేదికముందు ప్రోగగునట్లు వారిని సమకూర్చును.

# ఒక యువతి యొక్క గమ్యములు

ఒక యువతి యొక్క గమ్యములు, కన్నీటితో దిండును తడుపుచుండు నట్లుండును.

ఒక చేతి రుమాలుపై కన్నీరు కార్చునట్లు,
ఒక భుజము మీద కన్నీరు కార్చునట్లును ఉండును.
ఆమె యొక్క గమ్యస్థానములు ఆమె కన్నీటికి కరిగిపోనీయరాదు.

యువతి యొక్క గమ్యములు తేలికగా గుర్తింపబడును.

తేలికగా నిలుప వచ్చును, తేలికగా తప్పు పట్టవచ్చును.
తేలికగా దాటిపోవచ్చును, తేలికగా పెకలింపవచ్చును.
తేలికగా నాటబడవచ్చును.
అవి, ఆమెకు వికాసము వచ్చిన కొలది మారుచుండును.
తన యొక్క స్నేహితుల అభిప్రాయము చొప్పున మారును.
ఒక గృహములోని సలహానుబట్టి మారుచుండును.
పన్నుగడను బట్టి అది మారుచుండును.
ఒక ధ్యేయము నాటబడినప్పుడు మారుచుండును.
స్నేహితుడు బెదిరించునప్పుడు మారుచుండును.
తేనెకారు పెదవుల మాటలవంటి మాటలు వినినప్పుడు మారును.

ఒక యువతి యొక్క గమ్యములు –

కాలమునుబట్టి మారకూడదు.
ప్రయోజనము కొరకు అటు ఇటు మారరాదు.
కలలను బట్టి మారరాదు.
వాగ్దానము భంగమైనప్పుడు
హృదయము విచ్ఛిన్నమైనప్పుడు,
కల చెదిరినప్పుడు అవి మారరాదు.

ఒక యువతి యొక్క గమ్యములు –

వెనుకకు తిరిగి చూచి అర్థము చేసికొని ఏర్పరచుకొనవలయును.
సత్యము యొక్క బలము మీద,
అంతరంగములో వస్తున్న మార్పులను బట్టి ఏర్పరచబడవలయును.
నాట్యము చేయుచున్న పాదములను బట్టి మారవలయును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఒక నిజాయితీగల కారణము కొరకు, ఈ గయ్యములు సూటిగా నుండాలి.

తెలివి గలవారి సలహాకు లోబడి నిశ్చయాత్మకంగా ఉండాలి.

ఒక అడుగులోనే ఇవి తెలియబడాలి.

నిలకడలేని స్థితిలో లేకుండా,

అంతా పూర్తి చేయబడాలి.

అంతా సాధించబడాలి.

అంతా సాధించబడాలి.

కాంతివంతమైన ముఖమునకు గౌరవమునకు లోబడి,

ఒక అంతరంగములో నుండి వచ్చిన స్థితిలో ఈ గమ్యములుండాలి.

ఇవి స్వంత గౌరవము కొరకు ఏర్పరచబడాలి.

ఆమె అందమును గౌరవించుట కొరకు,

చిరునవ్వు గల ముఖమును గౌరవించుట కొరకు,

కృప వలన వచ్చిన శక్తికి లోబడి కలిగిన అభివృద్ధిని గౌరవించుట కొరకు కలవు.

యువతి యొక్క గమ్యములు ఆమె అంతరంగములో వెలుగును గౌరవించుట కొరకు ఉండాలి.

ఆమె లక్షణమంతటిలో గల అందమును,

మాట్లాడుచున్నప్పుడు ఆమె పెదవుల యందము,

ఆమె కళ్ళలో ప్రేమను ప్రకటించునప్పుడు చూపునట్టి అందము గౌరవించవలసి యున్నది.

ఒక యువతి యొక్క గమ్యములు, ఓరిమి లేనితనమునకు లోబడరాదు.

ఉన్నత స్థితి కొరకు పేరాశ కలిగినవియై యుండరాదు. అప్పటి పరిస్థితులలోగల తెలివి తక్కువతనమునకు లోబడి యుండరాదు.

ఒక ఒడ్డునకు లాగిన వలలో నిండియున్న పనికిరాని కలుపు మొక్కల మధ్యను కనిపించవు.

సముద్రములో నున్న పనికిరాని వన్నింటిని పట్టుటకు దూరంగా లోతులో వేయబడు వలలో కనిపించవు.

ఒక కొండగుహలో చీకటిలో వెదకుచున్నప్పుడు, ముళ్ళు మొదలైనవాటి మధ్యను అవి కనబడవు.

ఆమె ఆత్మలో పాపముండి ఆమెకు విచారము కలిగించునట్టి స్థలములో అవి కనబడవు.

ఒక యువతి గమ్యములు తమ కొరకు అనుకూలమైన స్నేహితులను వెదకుట–

అంతరంగములో గల తృప్తిని బట్టి ఒక దీపము వెలిగించుట ద్వారా.

అంతరంగము యొక్క విలువలను బట్టి ఒక దీపమును వెలిగించుట ద్వారా.

గుర్తింపు కలిగిన ప్రదేశమును ఖాయపరచి, ప్రత్యేకతనుగల లక్షణములను స్థిరపరచుట ద్వారా.

అనగా స్నేహము తలుపు తట్టును, ప్రకటనకు ద్వారములు తెరచును.

మంచి ప్రేమగల అంతరంగములో మిత్రులను గౌరవించునట్టిదిగా నుండును.

యువతి యొక్క గమ్యములు, మనిషి యొక్క భవిష్యత్తుకు సంబంధించిన కోరికలతో సమానముగా ఉండును.

పెళ్ళి నిబంధనకు లోబడి, ఒక కుటుంబ పరిసరములలో,

అంతరంగమునకు ఇవ్వబడిన వాగ్దానము యొక్క రక్షణనుబట్టి,

మోసపరచు ఆలోచన మనసులో కలిగియుండక ఒక వాగ్దానము కలిగి యుండాలి.

అవి ఆమె యొక్క ఒంటరి ప్రయాణము మీద నాధారపడి యుండును

నిరర్థకమైన ప్రయాణము మీదను, భవిష్యత్తు విడిచిపెట్టునట్టిదియునై యుండరాదు.

ఆమె గమ్యములు – ఆశ్చర్య కార్యములు నిండుగా వెదకునట్లును,

బలమైన కాంక్షతో వెదకి చూచునట్టి అద్భుతములను వెదకవలెను.

ప్రేమగల వాతావరణములో పిల్లలను పెంచుటకు,

కృపగల వాతావరణంలో, ప్రేమపూర్ణుడైన దేవుని సహాయము కలిగి,

ఒకప్పుడు ఒక కుటుంబముల నుండి భవిష్యత్తులో జరుగు విషయమును ఖాయముగా తెలిసికొని యున్నవారు వెదకవలయును.

యువతి యొక్క గమ్యములు నిజమైనవి మరియు ఉండదగినవి.

అవి సాధ్యము మరియు విజయవంతమైనవి, అవి విలువ గలవి మరియు ఆశ్చర్యములు.

నిత్యమైన వాటిమీద తమ హస్తముద్రలు కలిగియుండును.

సమాధి నుండి లేచి పాదముద్రలు పరిశీలించిన తరువాత,

ప్రేమపూర్ణుడైన దేవుడు గౌరవంగా అందించు నూతన నిబంధనను,

ప్రతి యువతి, ఒక దర్శనము కలిగి తన ఇంటి మార్గములో పోవుచుండగా,

ఏనాడో స్థిరపరచబడిన నిబంధనా వాగ్దానాల మధ్య కూర్చుండగలరు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# దేవుని కార్యములు

ఆశ్చర్య కార్యములు ఈ భూమిమీద సంభవించ బోవుచున్నవి.

ఆశ్చర్యకరమైన దినములు, మానవుల కన్నుల ముందు ఉండబోతున్నవి.

ఆ రాజ్యము యొక్క రాకడకు ముందే, సంహాసనములు పడిపోక మునుపే వచ్చును.

ఆశ్యర్యకరమైన దినములు, అంతకు ముందున్న దానినంతటిని మించిపోవును.

నిల్వయున్న సమస్తమును ఇచ్చును. ఆ భయంకరమైన ధ్వనికి ముందు వచ్చును.

అవి పరిశుద్ధాత్మతో పాటు దర్శించును.

దేవుని కృప కలిగి దర్శించును, భవిష్యత్తుకు తగినట్లు దర్శించును.

భవిష్యత్తుకు కావలసిన ఆ రూపము, అంత్యకాలమును సూచించును.

అంత్యకాలము కొరకు సిద్ధపరచును. దాని కొరకు నేర్పును బోధించును.

అంత్యకాలమును పరిచయము చేయును.

భవిష్యత్తుకు సంబంధించిన రూపము, ముందుగానే చెప్పబడిన జీవిత విధానము,

తెలివైనవారు ఎదురు చూస్తున్న ఆ జీవిత విధానము అది.

బుద్ధిహీనులైన వారికి అందుబాటులో లేనిదియునైన జీవిత విధానము

భవిష్యత్తును గూర్చిన రూపము, నాశనము యొక్క భ్రమపరచు రూపము కాదు.

ఎడారిలో ఎండమావి వంటిది కాదు.

అది ఎదిరించడానికి వీలులేని వట్టిది కాదు.

భవిష్యత్‌ను గూర్చి అచ్చు అనునది చాలా జాగ్రత్తగా సిద్ధపరచబడినది.

చాలా జాగ్రత్తగా వనరులు ఏర్పరచబడినది.

ఒక నూతన దినమునకు చాలా సమీపముగా నుండును.

అది దేవుని కార్యములను బలపరచును.

దేవుని పనులను మనుష్యుడు పరిశీలన చేయును.

ఆ పనులను మనుష్యుడు గమనించును.

దేవుని పనులు ఆయన ఉనికిని మనుష్యునకు ప్రకటించును.

రానున్న తన ఉగ్రతను గురించి హెచ్చరించును.

ఆయన కృప దాటిపోవుచున్న విషయమును గూర్చి హెచ్చరించును.

మనిషి దేవుని కార్యములను, జ్ఞాపకముంచుకొనుట మరువరాదు.

ఆయన కార్యములు చర్చించుటకు తగినట్లు ఎదురుగా నుండును.

దేవుని కార్యములు పెద్ద అక్షరములతో చూపదగినవి.

జరుగుతున్న విషయములకు సంబంధించిన వార్తలు,

ఏది జరగకూడదో, అది జరుగుతున్నట్లు వార్తయై యున్నది.

దేవుని కార్యములు, ఆయన చిత్తానుసారముగా జరుగును.

ఆయన యుంచిన రీతిగాను, మనిషి యొక్క విశ్వాసము మొలకెత్తు దశలో నుండునట్లుగా కనిపించును.

దేవుని కార్యములు తేలికగా కొట్టివేయబడవు.

తేలికగా అర్థమగునట్లు చేయలేము, మరియొక కారణమునకు వానిని మరల్చలేము.

దేవుని కార్యములు, సిద్ధపాటు కొరకు ఇవ్వబడిన పిలుపుతో వచ్చును.

వణకు వలన కలుగును, దేవుని భయమునకు సంబంధించిన పిలుపు వలన కలుగును.

దేవుని కార్యములు మనుష్యుని మోకరింపజేయును.

అతడు సాగిలపడునట్లు చేయును.

విశ్వాసరహిత ప్రార్థనను అవమానకరముగా చేయునట్లు చేయగలవు.

దేవుని కార్యములు, భూమి మీదినుండి దేవుడు లేడని తలంచే మనుష్యులు లేకుండా చేయును.

తాముండుటకు కారణము తెలిసికొనునట్లు చేయును.

మనుష్యుడిని మారుమనస్సు పొందునట్లుగానీ, లేక పాపము వైపుకు మరల పరుగులెత్తునట్లు చేయును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# ఉరుముల రోజులు

ఉరుముల దినములు భూమి మీద శబ్దములు వినిపించు కాలమైయున్నది.

అది ఒకరి నొకరు ఢీకొను కాలము.

ప్రభావము చూపు కాలము, ఈకలు ఎగురుతూ కనబడే కాలము.

అకస్మాత్తుగా పెరుగుదల కాలము, నీటితో నింపబడి మునిగిపోయే కాలము.

వెనుకాడే కాలమునై యున్నది.

ఉరుముల దినములు మనిషి జీవితంలో ఒక కాలముగా కనబడును.

తాత్సారము చేయు మనుష్యుని కాలము, ఇతరులను తేలికగా భావించు మనుష్యుల కాలము.

మనిషికి విశ్వాసము లేనికాలము, పాపములతో నిండిన మనుష్యుల కాలము.

దైవభయం లేనివారి కాలము, విగ్రహారాధికుల కాలము.

అట్టి మనుష్యుడు తన ముఖము దాచుకొనుటకు చోటుండదు.

క్షేమంగా ఉండగల స్థలముండదు.

జరుగబోవు హింస నుండి రక్షించగలవారి నుండి వ్యతిరేక సమాధానము ఇవ్వని చోటుండదు.

ఉరుముల రోజులలో ఆకాశములో వెలుగు రేఖలు కనిపించును.

భూమి వణుకుట కనిపించును, కట్టడములు పడిపోవును.

భూమి మీద తుపాకి పేల్చువారు ఎక్కువగా నుందురు.

సేనలు నెమ్మదిగా ప్రాకుచూ వస్తాయి.

మనుష్యుని బలగములు పోరాటమునకు ప్రోగగుదురు.

తెరలవెనుక ప్రోగగుదురు, యుద్ధమునకు సిద్ధమయినట్లు సిద్ధపడుదురు.

ఉరుముల దినములు దేవుని కార్యములకు సాక్ష్యముగా నుండును

మనుష్యునిపనులకు సాక్ష్యముగా నుండును

ఆ దినములు బాగుచేయును, జయించి నాశనము చేయును.

ఆ దినములలో యుద్ధరంగములో కవచము లేకుండా కనబడువారిని రక్షింపరు.

నిబంధన కలిగిన వారిని రక్షించుట అనునది కనిపించును.

ఉరుముల దినములు, భవిష్యత్తుకు సంబంధించిన రూపమును
గుర్తించి,
ఊహించి,
అంగీకరించును.

# మనిషి యొక్క అంతిమ జననము

కాలము యొక్క ప్రారంభము అనునది దేవుని చిత్తము నుండి కలిగినది.

కాలము యొక్క ఆది అనేది కన్పించలేదు.

దానికి గుర్తింపు రాకపూర్వము, అర్థము చేసికొనవలసిన అవుసరము లేనప్పుడు,

గతంలో జరిగినది గుర్తు చేసికొనవలసిన అవుసరము రాకపూర్వము అది లేదు.

కాలము ప్రారంభము అగుట అనునది ఇటీవల సంభవించిన విషయము.

భూమి యొక్క ఉనికిలో, భూమిని సిద్ధపరచుటలో,

మనిషి ఉపయోగించుకొనుటకు వస్తువులను సమకూర్చుకొనుటలో జరిగిన అభివృద్ధిలో కన్పించునట్టిది.

కాలము యొక్క ఆది అనునది కాలము స్థిరత్వము కలిగియుండుటను తెలుపును.

మనిషి అంతరంగమునకు ఒక క్రొత్త కోణమునకుకాలము చేరునప్పుడు అనగా కాలాంతమునకు అది చేర్చును.

ఒక క్రొత్త ఆరంభముతో కాలము సంపూర్తి అగును.

అది ఒక క్రొత్త తెలివితేటలకు నాందిగా ఉండును.

ఉనికికి ఒక ప్రత్యేక అర్థము వచ్చునట్లు జరుగును.

యుగాలలో ఉన్న లెక్కలు, ఇప్పుడున్నది ఏమిటి అనే దానిని చిత్రించును.

యుగాల లెక్కలు, ఆత్మకు మరియు అంతరంగముల మేలుకలయిక వలన వచ్చిన మార్పులను చూపును.

యుగాల లెక్కలు మంచి ప్రతిబింబములను చూపును.

మిగతా రకములైన తెలివితేటలతో కలిపి, జ్ఞాన సంబంధమైన అమరికలను సృష్టించును.

ఆశ్చర్యమును కలిగించే పరిసరములను అర్థము చేసికొనే శక్తిని సృష్టించును.

'సమాప్తము' అను మాటకు ఒక అర్థము లేకుండా, అనేక ఆశ్చర్యములను సృష్టించును.

తెలివైనవారు జ్ఞానములో సిద్ధపడుదురు.

తమ ముందు ప్రయాణములో తెలివైనవారు తెలివిగా తిరుగలాడుదురు.

తెలివైనవారు జ్ఞానము నుపయోగించి నిత్యత్వమునకు నడుపు మార్గము ననుసరింపజేయును.

కృపచే ఇవ్వబడునట్టిదానిని తెలివిగలవారు జ్ఞానముతో అంగీకరింతురు.

పూర్తి అయిపోతున్న కాలమును అంగీకరింతురు.

అంతిమ పుట్టుకకు లోబడిపోవునట్టి మానవ మర్త్యజీవితమును అంగీకరింతురు.

ఒక ప్రత్యేక స్థితికి సంబంధించిన గమ్యమును, అంతిమ పుట్టుక అనునది హామీ నివ్వదు.

పొరపాటుకు తగిన గమ్యము నుండి తప్పించుకొనగల హామీ నీయదు.

అంతరంగమునకు లోబడిన జీవితమునకు హామీ నీయదు.

మనిషి యొక్క అంతిమ పుట్టుక అనునది కార్యరూపమైనది.

తెలుపబడిన ఎంపికపై నాధారపడి,

నిబంధన కార్యమునుసరించి, విశ్వాసకార్యము మీద నాధారపడి,

మనిషి ప్రయోజనము కొరకు ఒక త్యాగము నంగీకరించునట్టి ఒప్పందము మీద నాధారపడును.

సమాధికి లోబడిన, అంతిమ పుట్టుక అనునది, మనిషి యొక్క వికాసమును చూపును.

ఆత్మల కొరకున్న ద్వారము నుండి ఒక గమ్యము కొరకు ఎంపికను సూచించును.

మార్పును గూర్చి ఎరుగని కంపనలు లేని ఒక గమ్యమును చూపించును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# రాజు యొక్క రాకడ

రాజు యొక్క రాకడ, జరిగిపోయిన వాటిని ప్రశంసిస్తూ జరుపుతున్న ఒక విషయమై యున్నది.

అంతా ఎరిగినవాడు నవ్వినట్లు నవ్వు ఒక నాస్తికుని ముఖము మీద కన్పించునట్లుండును.

ఒక విసుగుదలను చూపించు ఆవలింతను కలిగించును.
విషయము తెలుపబడని వారినుండి సరిగా తెలుపబడని వారినుండి
పూర్తిగా తెలుపబడని వారినుండి నిరుత్సాహము కలుగును.
అందరూ చుట్టూరా చేరునట్లు, అందరూ పరీక్షించునట్లు,
రాజు రాకడ, వాక్యమును అందరి ముందు ఉంచును.

రాజు యొక్క రాకడ ఒక వలను పైకి లాగినట్లు,
వలలో చేరిన ఆత్మలతో మాట్లాడును.
లోబడిన వారినందరిని అంగీకరించును.

రాజు యొక్క రాకడ, అవకాశము కొరకు ఆలోచింపజేయును.
ఊహిస్తున్నవారి జీవితములలో సిద్ధపాటు కొరకు పిలుపు నిచ్చును.
ఒక గమ్యములేని ప్రయాణముకలవారితో , విశ్వాసము కోల్పోయినవారితో,
మనిషి యొక్క పుట్టుక పెరుగుదల మీద ఆలోచన కలిగినవారికి,
ఒక హృదయపు మార్పిడి కొరకు పిలుపు నిచ్చును.
ఒక కప్పులో ఉన్నదానిలో టీ ఆకులవలె, రాజు యొక్క రాకడ ఉండదు.
ఒక కట్టగా ఉన్నదానిలో నుండి జారిపడిన ఒక కార్డువలె,
ఒక యొడిలో పడిన ఒక నాణెము యొక్క రూపము వలె నుండదు.
అది ఒక యాదృచ్ఛికముగా పడినదాని వలె తలంచబడదు.
దయ్యము యొక్క అభిప్రాయమును బట్టి కాదు.
తెలివైనవారి హృదయముల నిండి ఉండు ఒక విషయం కూడా కాదు.
అది దేవుని వాక్యమునుబట్టి ఉండుటకు ఉద్దేశించబడి ఏర్పరచబడినది.
ప్రవక్తల పిలుపులనుబట్టి యుండును.
ఒక యుగము పూర్తి యగుటనుబట్టి యుండును.

వాక్యము మొత్తము చుట్టివచ్చునట్లు ఎదురు చూడబడును.
సేవా సంస్థలను ధృవపరచుటను తెలుపును.
వెలుగును గూర్చి వార్తవలె ఉండును.
రాజు యొక్క రాకడ భూమి యంతటిని తడుపును.
భూమి మీద వర్షించును, భూమిని మరల విత్తును.
శాంతి బీజములను మొలకెత్తజేయును.
భూమి నంతటిని భాగములుగా చేయును.
అవుసరతనుబట్టి విభాగించును.
అవుసరము తెలిపిన దానినిబట్టి,
అవుసరమును గూర్చి వినిన దానినిబట్టి విభాగించును.
రాజు యొక్క రాకడ, దేవుని కలిగియుండుటను ప్రతిష్ఠించును.
దేవుని ఆలయమును, దేవుని పరిపాలనను స్థాపించును.
పూర్తి విశ్వాసముతో నిండిన హృదయములను ఎంపిక చేసికొనును.
వెదకి పట్టుకొనబడిన ఆత్మలను, దేవుని సహవాసములో నడచుచున్న అంతరంగములను ఎన్నుకొనును.

రాజు యొక్క రాకడ, సిలువ మీద త్యాగము చేయబడిన దానిని గౌరవించు హృదయములను ఎన్నుకొనును.

# దేవుని ఉద్దేశము

మనుష్యుల చట్టము దేవుని చట్టములను ఎన్నడూ దాటిపోలేవు.

దేవుని చట్టములను ఎన్నడు మార్చలేవు.

దేవుని చట్టములను ఎన్నడూ దాటిపోలేవు.

దేవుని గృహములో, పగ తీర్చుకొనునట్టి అధికారము మనిషికి లేదు.

ప్రేమగల దేవుని నుండి వేరుగా మనిషి నుంచుటకు వానికి అధికారము లేదు.

సిలువ మీద వ్రేలాడి దేవుని నుండి

స్వంత ఇంటికి చేరుటకు దారి నేర్పరచిన దేవుని నుండి మనుష్యుని విడదీయలేదు.

మనిషి తన స్వంత మార్గము నేర్పరచుకొను అధికారము కలిగి యుండడు.

విగ్రహారాధన ద్వారా వచ్చిన దేవతలపట్లను,

ఎల్లప్పుడు నోరు మెదపక నిశ్శబ్దముగా నుండు దేవతలపట్లను,

మారుచున్న మనిషి యొక్క సిద్ధాంతములను అంటిపెట్టుకొనియుండు దేవతలపట్లను,

మనిషి యొక్క సమాధుల రూపములను మాత్రము కలిగి ఇతర ఏ సాక్ష్యము లేని దేవతలపట్లను, అవకాశము కలిగి యుందురు.

ప్రేమస్వరూపియయిన దేవుడు తన శక్తిని ప్రదర్శించుచున్నాడు.

తన ఏకైక జెండాను మాత్రమే ప్రతిష్ఠించుటకు,

అది రూపించునట్టిది, అది హత్తుకొనునట్టిది, సముద్రముల మీద ఉన్న భూములన్నింటిలోను దేవుడు తన అధికారమును ప్రకటించుచున్నాడు.

ఎవరు ఆపుతారో వారిమీదను, నాశనము చేయువారి మీదను,

నా ధ్వజము మోస్తున్న వారిపేర్లు నాకు తెలుసు. అట్టివారిని ముంచివేయుటకు ప్రయత్నించు వారిమీద దేవుని ఉగ్రతను వచ్చును.

పిలుపు కలిగినవారిని వెనుకాడునట్లు చేయువారి మీదను,

ప్రభువు యొక్క ధ్వజమును మోయుచున్న వారిని శిక్షించువారి మీదికిని,

ప్రవచనముగల దేవుని యొద్ద మోకరిల్లునట్టివారిని, చెడ్డవారి ఇష్ట ప్రకారము, చెఱసాలలో వేయువారి మీదను దేవుడి యుగ్రత వచ్చును.

దేవుని యుగ్రత తేలికగా తీసివేయదగినది కాదు.

వాక్య చరిత్రలో అది ప్రారంభించబడినదిగా ఉన్నది.

సాతాను ఆత్మకు వ్యతిరేకముగా అది పైకి వచ్చును.
దేవుని ఆస్థిని, దేవుని చిహ్నములను, దేవుని వాక్యమును
బలవంతంగా త్రోసివేయువారి మీద దేవుని  యుగ్రత దిగివచ్చును.
మనిషి యొక్క స్వేచ్ఛను గౌరవించు మనసుగల దేవుని యొక్క పగ తీర్చుకొను మనస్సును బలంగా అణగగొట్టడానికి ప్రయత్నించవద్దు. జాగ్రత్త.

# గుర్తింపు కలిగిన ఇంగ్లీషువారి బంగారము

ఈనాడు, ప్రభువునైన నేను, శాగ్జాను (ఇంగ్లీషు) వారి బంగారపు నిల్వ కలిగి యుండి, దానిని ఆ పేరుతో పిలచుచున్న వ్యక్తితో మాట్లాడెదను.

ఈనాడు, ప్రభువైన నేను

దాని మూలములో గల ప్రాశస్త్యమును ప్రకటించెదను.

దాని పుట్టు పూర్వోత్తరములను గురించి, దాని స్వంతదారును గూర్చి,

ఇంగ్లండులో భూమిలో అది పాతిపెట్టబడిన దానికి కారణమును గూర్చి మాటలాడెదను.

ఈ రోజున, ప్రభుడనైన నేను,

మనుష్యునిదైన ఈ సంపద యొక్క చరిత్రను గుర్తు చేసికొంటాను,

ఏ మనుష్యుల మీద దాని ప్రభావముండినదో, ఒకానొక కాలములో సంభవించిన ఆ రహస్యము, ఈనాడు బహిర్గతమై మనిషికి తెలియునట్లు మాట్లాడెదను.

ఈనాడు, ప్రభువైన నేను,

చరిత్ర ప్రకారము మనిషి యొక్క జ్ఞానము అభివృద్ధి చెందుటను ప్రకటిస్తాను.

కనుక విజ్ఞానము అనునది, చీకటితో నిండుకొని చెడగొట్టబడి, దాని గుర్తింపును రికార్డులలో నుండి పోగొట్టుకొనబడి, ఆనాడున్న స్థితిలోనే కనబడచున్న దానికి వెలుగును తెచ్చుటకు అవకాశము కలిగియుండుటను ప్రకటించుచున్నాను.

ఈనాడు, నేను, సత్యము అనబడు వెలుగును,

ఒక యుగములోని చీకటి మీదికి పంపుటకును,

మనిషి హృదయములో ప్రతిబింబిస్తున్న చీకటిని,

దయ్యములు సలహానిచ్చుటను కోరుచూ, సాతానుశక్తులచేత చీకటి నింపబడిన దానిని, దాని రికార్డులను, ఆ గృహ కట్టడములను తగులబెట్టునట్లు చేసి, ఆనాటి కాగితముపై వ్రాయబడిన మనిషి యొక్క మోసమును గుర్తింపజేయగలను.

ఈనాడు, ప్రభుడనైన నేను,

మానవ విరోధియయిన సాతాను తీసికొని వచ్చిన చీకటిఎల్లకాలము ఉండదనియు,

ఒక అంతిమ దశను త్వరలో వచ్చుననియు,

ఒకప్పుడు మనిషితో నుండి ఇప్పుడు పోగొట్టుకొన్న జ్ఞానము, తిరిగి పొందడానికి తగిన కార్యకలాపముల ద్వారా, విజయము కొరకు సాతానుచేత గణింప బడిన విషయమును, ప్రకటించగలను.

పురాతన జ్ఞానమునకు పనికివచ్చునట్టిది, భూమిలో దాచబడినదియు, ఆ స్థలము ఒకప్పుడు ప్రత్యేకత కలిగినదియునైయుండినది,

మధ్యాహ్న వెలుగును తగ్గించగల వృక్ష సముదాయమున్నచోటు,

ఆ ఉన్నతంలోనున్న జంట, తమకు అనుకూలమైన మార్గము లేకుండా,

ఒక పటమును గీచే పరిస్థితి లేకుండా,

ఒక గొప్పతనము కలిగియున్న చక్క నిగుబురుగానున్న చెట్టు,

ఒక బలమైన ఓక్ చెట్టు వుండునట్లు,

తిరిగి వచ్చుటకు ఆలోచించని ఆ వ్యక్తులు వుండు స్థానమును గ్రహించి యుండవలయును.

మనిషియొక్క బలహీనతచేతవచ్చు రహస్య కార్యక్రమములు, సాధారణంగా ఆతని చావు వరకు అనగా సమాధివరకు వెంటాడుతుంటాయి.

అదేవిధంగా, ఆ నేరస్తులు వెంటనే పట్టబడతారు,

వారు వెంటనే ఉరితీయబడతారు.

అలాగే గౌరవమునకు తగిన విషయములు మామూలుగానే తమ స్థానములో గౌరవింపబడతాయి,

భూమి దున్నబడునప్పుడు మనిషి వలన ఆ పని చెడిపోవును,

ఆ దినపు వెలుగుకొరకు, ఆయా అంశములు, కనిపెట్టబడుటకు అనగా మనిషి కొనిపెట్టుటకు అనుకూలత కలిగియుండును.

అదేవిధముగా ఆ అంశములు విలువగా గమనించబడును,

ఆ అంశములు మదింపు చేయబడును,

మనిషి యొక్క పురాతనకాలము నుండి దాచి యుంచబడిన జ్ఞానము భద్రపరచబడిన స్థానములలో ఆ అంశములు చూపబడును.

జాగ్రత్త లేకపోవుటచేతను, మనిషికిగల పేరాశ వలనను, అవి మరల సరియైన రీతిలో విలువ కట్టబడలేదు.

ఈ పురాతన అనుభవములు భద్రపరచబడినవి.

ఆక్రమణల తుఫానుల నుండి, పేరాశగల కన్నుల నుండి,

దండయాత్రల భయమునుండి, కృతజ్ఞతలు అప్పగించుట నుండి,

పన్నులు ప్రోగుచేయుట నుండి, వారి దొంగతనములు మరియు అమ్మకముల నుండి భద్రపరచబడినవి.

మనిషి తన కుడిచేతులతో పనిచేయుచు, గౌరవము సంపాదించుటకు పూర్వము మనిషియొక్క పాపములు నిర్మూలించబడునట్లు జరుగును.

మనిషియొక్క పూర్వ అనుభవములు ఎల్లప్పుడు భద్రత గల స్థలమును కలిగి యుండును.

సముద్రములలో ముంచివేయబడినప్పుడు,
భూమిలో పాతిపెట్టబడినప్పుడు,
మనిషికి అందని ప్రదేశములలో వుంచబడినప్పుడు భద్రంగా ఉండును.
పాతిపెట్టబడినప్పుడు మనిషి పూర్వ అనుభవములు అలా ఉండవు.
సమాధిలో అలా వుండవు,
వెలుగువైపుకు త్రిప్పబడుటచేత,
శతాబ్దాల చీకటి ప్రమాణము ఆపివేయుట వలనవచ్చును.

అలంకరించబడినరాళ్ళు, నిర్లక్ష్యము చేయబడి, ఇంకను వెలుగుకొరకు ఎత్తిపట్టుకొనబడుచున్నవి.

ఇవి, సమాధి దగ్గరలేని ఒక స్వంతదారు కొరకు కాదు.

ఇవి వ్యాపారపు ఫలితములు, సంపాదించిన సంపదకు సంబంధించినవి.

ఆకర్షించుటకుగాను వ్రేలాడదీయబడిన రేటు చూపు కాగితము మీద నున్న బహుమతుల యొక్క ఫలితములు,

పూర్వీకుల స్వాస్థ్యము వున్నది వున్నట్లుగా, నడిపించబడి,

ఒక రాజు ఆస్థానమునుండి ఐదుతరముల వరకు వచ్చిన సంపదయై యున్నది.

653 సంవత్సరములో 8వ పౌర్ణమి సాయంత్రము కనబడినవి,

ఒక ప్రత్యేకమైన పేరుతో, ఆకులు రాలు కాలమునకు ముందుగా కనబడినవి,

ఇవి పనిచేయు టేబుల్ నుండి తీసికొనబడినవి,

దాని పరిసరములు, తాళము వేసియుంచి తాళపు చెవి కలిగియున్నవి,

గొప్ప పేరుగల నిపుణతగల పనికి, వ్యాపారములో తగినంత ప్రోత్సాహము లేదు.

ఆయా వస్తువులను తీసికొనుటలో కుమ్మక్కయిన బంగారు పనిమనిషి బాగు చేయుటలో ఆతని శ్రద్ధను,

సమాధుల దొడ్డిమీద అజమాయిషీగల శ్రద్ధను,

వ్యాపార స్థావరములకు సంబంధము పెంచుకొనుటలో శ్రద్ధను,

ఒక మెట్టు పైకి ఎగబ్రాకుటకు గల శ్రద్ధను,

ఒక సెట్‌కు, మరియొక సెట్‌ను చేర్చగల నేర్పును,

చూపింపబడుచున్న వస్త్రముయొక్క ఘనత చేర్చగల నేర్పును,

ఆ దినము, అదే రీతిలో, మరల ఉపయోగించుటలో గల నేర్పును,

దానిని ధరించుకొనుట వలన తిరిగి దాని స్థాయికి తీసికొనివచ్చే శ్రద్ధను,

అమ్మకమునకు తగిన విధంగా కావలసిన స్వంతదారు లక్షణమును,

ఆలోచనను బట్టి స్వంతదారు యొక్క మార్పుకొరకు గల శ్రద్ధను,

ఒక స్త్రీ యొక్క అభిమానము కొరకు ఎదురుచూచుటలో శ్రద్ధను,

యుద్ధభూమిలో గల ప్రభువుతో దగ్గర సంబంధముగల మనుష్యుని గౌరవించుటకు స్వంతదారు యొక్క శ్రద్ధను,

ప్రత్యేకత కలిగిన ఒక విధవకు చెల్లించుటలో స్వంతదారుయొక్క నిరీక్షణ, యుద్ధములో పతకములు పొందుటకు, పరిపాలిస్తున్న రాజు యొక్క కృతజ్ఞత కొరకు నిరీక్షిస్తున్న స్వంతదారు యొక్క శ్రద్ధను గమనించగలము.

రాజముద్ర కలిగియున్న తొమ్మిది వస్తువులను తయారుచేయు పనివాడు ముందుగానే ఎంపిక చేయునట్టిది వాటి ఖరీదు.

అవి అతనియొద్దగానీ, అతని ఆవరణములోగానీ లేవు,

అట్టి రూపముగానీ, అట్టి టైపుగానీ, ఆ పనితనముగానీ, ఉపయోగముగానీ, దానిని పనిచేయించు విధానముగానీ, గమనించవలసిన ఒక ప్రకటన, అనగా బంగారము మీద పనిచేయబడి, యుంచబడిన ఒక గురుతుయొక్క అర్థముయొక్కయు ఉనికి దానిమీద యుండదు.

ఆ కలయిక గరిటల నిండుగానుండి,

ఒక్కసారిగా బయటికి లాగుటకును, సంచులలో వేయుటకును,

రెండు సంచులలోవేసి ప్రయాణించు ఉద్దేశము కలిగియుండి,

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

గుఱ్ఱముపై వెళ్ళి ఓడలో వేయునట్లు, అనగా ఆ ఓడ ఐర్లాండుకు వెళ్ళి ఆ సామగ్రిని మరల అమ్ముటకు ఏర్పరచి, చేరవలసిన గమ్యమునకు పంపుట జరుగును.

ఒక గుఱ్ఱము చీకటిలో కాలు జారిపడుట,

అది ఒక మనిషి క్రిందపడుటకు దారితీసెను,

కుమారుని అణకువనుబట్టి, మార్పుచెందిన ఆలోచనకు మారినది.

ఆ సంచులను దాచుటకు కావలసిన చెక్కతో కప్పబడిన ప్రదేశము వెంనటే వెదకుటకు ఆలోచన కలుగును.

వారు చేతులతో మరల మరల గీయుచుండగా,

తమ కత్తులతో వాటిని ఊడదీయుచుండగా,

వారు ఒక బోలుగానున్న భూమిలోని గుహను పూర్తిచేయగా,

నా చేతుల కొలతగల లోతులో,

అన్యాయంగా సంపాదించిన లాభములను, దానిలో వుంచి కాళ్లతో త్రొక్కి పూడివేయుదురు.

వారు తమ అమాయకత్వమును ప్రకటించుట,

స్వంతదారు ఎవరో తెలియని, కుంటుతున్న గుఱ్ఱముతో నుండి,

చాలా త్వరపడుతున్న విషయమును వినిపించునట్టి, గుఱ్ఱపు డెక్కల శబ్దమును గుర్తుచేస్తూ,

వినిపించుకొనడాన్ని ఇష్టపడనివారి ముందు చేయబడు నిరసనలను లెక్కచేయకుండా,

ఒక చెట్టు దగ్గరకు వారిని నడిపిన గుంపు,

ఒక గుబురులోనున్న రెండు త్రాళ్లు,

క్రింద రెండు గుఱ్ఱములతో నున్నట్లు తెలిసికొనెను,

అధికారంలోనున్న రోమీయులు కదలి వెళ్ళిపోవుటచేత,

స్వాతంత్ర్యముగల జ్ఞానయుక్తమైన కాలము అనునది ఈ సంపద పుట్టుటకు కారణమైయున్నది.

అక్కడ మనిషియొక్క నేర్పు వృద్ధిచెందును,

వ్యాపారపు సంపదతో,

ఒకానొక పెద్దకోర్టులో కనిపించు ప్రజల సంపదను కలిగి,

ఒక భూభాగమును గ్రాంటుగా ఇవ్వబడిన ప్రజలతో ఆకాలంలో మంచి వాసనగల ఇంటిలో నివసించు ప్రజలతో కలిసి, ఒక రోమా వంశావళిగల ప్రజలతో,

భద్రతగల స్వాతంత్ర్యము కలిగియుండిన వారితో నుండి యున్నది.

ఆ సంపదను మొదట్లో ఎవరు పొందియుండిరో వారు,

కనబడుతున్న దానిని ప్రోగుచేసిన ముక్కలు,
ఆ ప్రోగు చేయబడిన ముక్కలను ఉపయోగించుకొనుట,
ఒక ప్రకటన నందించునట్టి ముక్కలు,
తన స్వంత ఘనతయొక్కయు,
పుట్టుకను బట్టి వచ్చిన అధికారముయొక్కయు,
విజయముతో నిండుకొని పూర్తిచేయబడిన, జీవితకాలపు యుద్ధభూమి నుండి సాధించుకొన్నవి కలవు.

అవి తీసికొన్న తరువాత రెండు శతాబ్దములు, ఈ సంపద కొరకు వ్యర్థ పోరాటము జరిగినది.

అక్కడ వున్నవారి చేతను,
నష్టమును గణించుటకు, బంగారుపని చేయువాని ఇంటిలో వున్న వారిచేత,
ఆనాడు వినపడిన రూమర్లను బట్టి అవి నిజమనుకొన్న వారిచేత పోరాటము జరిగినది.

ఆ సంపద అందని ఒకవిధవ తప్ప, మరియెవరు ఆ సంపదను పొందుటలో ఇబ్బంది పడలేదు.

తనయొక్క క్షేమము పూర్తిగా దెబ్బతిన్న ఒక విధవ తప్ప ఎవరును ఇబ్బంది పడలేదు.

పిల్లలేకుండా నుండి, ఆర్థికస్తోమత కూడా లేకుండా పోవుటచేత,
ఆ విధవ మాత్రమే ఆ డబ్బు సంచినుండి, దాని సహాయమును గురించి, ఆలోచించినది.

ఆకలిగొనిన తన బిడ్డల ఆకలి తీర్చుటకు, ఒక ఖాళీ బల్లపై ఆహారము పెట్టబడవలెనని ఆశించినది.

ఆ విధవరాలు తరువాతికాలంలో సంతోషంగా పెళ్ళి చేసికొని ఆనందించినది,

సిలువను ప్రచురింపజేయునట్టి సంపద అచ్చట కలదు. దానిని ఆ దేశపు కుగ్రామములకు, దూరప్రాంతాలలో నివసిస్తున్నవారి జీవితాలలోనికి రైతుల జీవితములలోనికి, తమ టోపీలను మార్చినవారి జీవితములలోనికి, ముందున్న తాళము వైపుకు తమచేతులు చాపిన వారి జీవితములలోనికి బానిసత్వములో మ్రగ్గుచున్న యజమాని, యజమానురాలిని ఆహ్వానించిన వారి జీవితములలోనికి సిలువవార్త చేరినది.

చిన్న చిన్న పన్నులు చెల్లించినవారు, తమ శక్తికి లోబడి తృప్తిపడినారు.
అణచబడినవారు, అణగారి వారితో చేతులు కలిపి బాధలుపడినారు.

## ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

తన గదిలోనికి రోగము కలిగించినట్టిది, తన స్థానమునకు సమాధిని తెచ్చిన ఆ జనాంగముతో నుండిరి.

ఈ సమయము ఒక క్రొత్త ఆరంభముగానున్నది,

పనిచేయువారికి ఒక ఆనందమయ తొలకరిగా కనబడెను,

ఎంతో ఐక్యతతో, దేశమంతయు గురువుల మతములు వచ్చినవి,

భిన్న సంస్థానములు కలిగి, ఎక్కడికక్కడే పరిపాలనా బలము కలిగిన భాగములుగా నుండి, వాటిని ప్రోత్సహించే స్థితి కలదు.

మనిషి తన ఆధిక్యతను పెంచుకొనుటకు ప్రత్యేకమైన పోరాటాలతో విశ్రాంతిలేకుండా యుండెను.

నా ఆలయము ఆ ప్రాంతమంతయూ వ్యాపించగా,

ఒక విశ్వాసము మీద కట్టబడి నిలబెట్టబడియుండెను,

అవి ప్రజల త్యాగములకు ప్రతీకలుగా నుండెను.

వారి జీవితాలలోనొక పీఠంగాను,

గుర్తింపు కలిగిన ఒక ఆశ్రమంగాను,

చదువుకొన్న వారు పఠించడానికి వీలుగాను,

యూదులయొక్కయు మరియు క్రైస్తవులయొక్కయు దేవునికి,

మనిషి చెల్లించునట్లు ఉదారంగా నడచునట్టి వారియొక్క సాక్ష్యము కనబడుచుండెను.

దేవుని వాక్యము ప్రచారము చేయుకొలది ప్రజలు దేవుణ్ణి గ్రహించగల స్థితికి రావడం జరిగింది.

వాక్యము వినిన కొలది, దైవ పీఠముఎదుట, ఏనాటికైనా తిరిగి పరిపాలనకు వస్తారనే అవకాశము కలవారు దాని స్థానమును రక్షించుటకు పనికివచ్చు పీఠముముందుకు వచ్చారు.

హృదయములో తగిన కట్టుబాటు కలిగియున్న వారికి నీతిమత్వము యొక్క వెలుగు ప్రకాశించుచున్నది.

ఒక క్రొత్త నీతిని నేర్చుకొన్న హృదయములు కలవారికి,

ఎంతోకాలము నాటి బోధలుకాకుండా,

ఎంతో దూరమైనవి కాకుండా, క్రీస్తుయొక్క సందేశముగా నేర్చిన విషయమును కంఠస్థము చేసిన బోధకుని మొదలు అనుచరుని వరకు, వెలుగు ప్రకాశించుచున్నది.

ఆ కాలంనాటి చీకటికి, జ్ఞానంలేకుండానున్న నాలు శతాబ్దములకు వ్యాపించి యుండినది.

ఆ ప్రతులు తిరుగబడినప్పుడు జ్ఞానము ప్రతిఫలించినది.

మనుష్యుని హృదయములో నెలకొన్న పనికిరాని స్థానములలోనికి,

ఆయా ఆశ్రమములోనున్న గ్రంథాలయములను, మనిషియొక్క చర్యలు, పాడుచేసినవి. అనేక శతాబ్దములుగా దాచబడిన వాక్కులు అనేకమంది రచనా సామర్థ్యము కలిగినవారు వ్రాసి వానిని వెలికితీశారు.

ఆ మంటలు ఎగసిపడుతుండగా, మనుష్యుని యొక్క ఆనందము పెరిగినది,

ఆ మంటలకు అనుగుణంగా, టార్చిలైట్లు తిరిగి వెలిగించబడినవి,

క్రొత్త మంటలు ప్రారంభింపబడినవి, రికార్డులు నాశనము చేయబడినవి,

మంటలు సంతృప్తికరంగా పెరిగినవి,

భూమి పునాదులు తగినదానికంటె ఎక్కువగా కదలియున్నవి.

ఆ మంటల వలన వచ్చు బాధచేత, మనిషి తన ఉనికిని గురించి మరచి పోయాడు.

మనిషి, దేవునియందుగల గౌరవమును పోగొట్టుకొన్నాడు.

కనుక మనిషి తాను దేవునికి సన్నిహితుడుగానున్న స్థానమును, క్రియలు గల వ్యక్తిగా నుండుటను పోగొట్టుకొన్నాడు.

మనుష్యుల జీవితమార్గమును పాడుచేయునట్టి వారివలన దేవునికి సంబంధించిన విషయములలో మిగిలియున్నవి అలా ఉన్నవి.

సంఘముయొక్క ప్రభావమువలన, దేవుని అధికారమువలన, ఆయన సేవకుల అధికారమువలన,

హత సాక్షులు బోధించి ప్రచారము చేసిన ప్రవర్తనా సరళివలన యుద్ధంలో విజయం తప్ప వేరొకటి ఎరుగని విజయుల యొక్కయు, క్రియలను కలిగి ముందుకు సాగే వారియొక్కయు పనియైయున్నది.

చెడును అనుసరించనివారు మేథావులు,

వ్యతిరేకించి మోత చేయనివారు,

ప్రభువుయొక్క మూలస్తంభములను పాడుచేయనివారు తెలివిగలవారు,

నేర్చుకొనుటకు గల మూలస్తంభములను,

కట్టుటకు పనికివచ్చు స్థానములను,

మనిషి చెడ్డ ఆత్మయొక్క కార్యముల వలన వేలాది సంవత్సరములలోనున్న రికార్డులు చెడియుండగా,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

మనుష్యునికి విరోధియైన సాతాను ప్రోద్బలముతో, దానితో కలసియుండుటచేత, ఆతడు మనిషిని పట్టుకొనుట కొరకు, మార్చుట కొరకు, ప్రతి ఆత్మను పాడుచేయుటకు సిద్ధపడుతుండగా మనిషి కలసిపోవుటచేత పాడగుచున్నాడు.

తప్పు అడుగుల ద్వారా సంపాదించినవి, పగటి వెలుగులోనికి కొనిరాబడును, బలంగా ఆ పనిని చేసినా అతనికి సంపద అబ్బలేదు.

పేరాశగల మనిషి, బంగారు పనిచేయగల నేర్పు కలవాడైనను,
అబద్ధముతో కూడియున్నప్పుడు ఏమీ ప్రయోజనము పొందలేదు.
స్టాంపు కలిగిన ఆ తొమ్మిది అంశములను వదలున్పుడు
అవి బలవంతముగా ఆతని నుండి తీసివేయబడినవి.

ఒక అబద్ధములో కూడియుండినట్టిదైన ఆతని ఫిర్యాదుకు ఏవిధమైన జవాబు లేకుండెను.

కనుక ఈనాడు వచ్చిన ఈ అంశములు,
అనగా ఒకప్పుడు కలిగియున్న శక్తి యుక్తులను బట్టి వచ్చినవి.
ఒకప్పుడు ఉన్న పనితనము వలన వచ్చినవాటి యొక్కయు,
మనిషి మనసులో నిలబడి యున్న ఆకృతులను బట్టియు
అవి ఈనాటి కళాత్మక పనులుగా చూడబడును.
ఆ నేర్పు కనిపించకపోవుట వలన,
ఆ రికార్డును గురించి ఎవరూ మాట్లాడటానికి అవకాశము లేకుండా,
మనిషి తెలిసికొనవలసిన వాటిని గ్రహించకుండునట్లుండి,
ఆతని వంశము యొక్క చరిత్ర అసంపూర్తిగా విడిచిపెట్టబడినది.

# మనిషి యొక్క ఎదుగుదల విధానము

మనిషి యొక్క ఎదుగుదల కార్యక్రమము పూర్తి కావస్తున్నది.

ఆతనిని పడక నుండి పైకి మేల్కొలుపుచున్నది.

ఆతనిని పెంచునట్టి చేతులకు అప్పగించబడుచున్నాడు.

అతడు నడువగలిగినట్లుగాను, పరుగెత్తగలుగునట్లుగాను,

ఆతడు ఆలోచించుట కంటే ఎక్కువ గ్రహించగలుగునట్లు చేయబడును.

మనిషి ఎదుగుదల విధానము వలన అతడు నూతన స్థలములను కనుగొన్నట్లు,

అవగాహనలో, అభివృద్ధిలో, ఆతడు పెంచబడునప్పుడు చుట్టిన గుడ్డల నుండి వెలుపలికి వచ్చిన అభివృద్ధి కొరకు సిద్ధపరచబడును.

ఆతని ఎదుగుదల కార్యక్రమము ఆతనిని,

పరిపక్వతగల ప్రయాణములకు సిద్ధపరచెను.

తన ఇష్టానుసారమైన ప్రయాణము,

అంతములేని ప్రయాణమునకు తగినట్లు సిద్ధపరచెను.

తన పాత చర్మమును విదలించునట్టి సమయమును,

భూ సంబంధమైన పరిసరములకు కట్టుబడి యుండని స్థితికి,

ఒక ఉన్నత స్థితికి ఆతని జీవితము చేరుటకు బంధములను విడిపించు స్థితికి నడుపును.

మనిషి ఎదుగుదల విధానము అతనిని ఒక స్వరూపము కలవానిగా చేయును.

ఎగురగలిగిన వ్యక్తిగా, కాలగమనమును తట్టుకొనగలిగిన వ్యక్తిగా,

భూమి యొక్క ఆకర్షణ శక్తి నుండి విడుదల పొందగలవాడుగా చేయును.

సమీకరించిన విషయమును సిద్ధపరచువాడుగా,

ఆతని ఆత్మ యొక్క స్థితిని బట్టి,

ఆతని మనస్సుకు తగినట్లుగా ఉండు ప్రవర్తన కలవాడుగా చేయును.

ఈ ఎదుగుదల విధాన సమయమే నేర్చుకొనుటకు తగిన కాలము.

ఎన్నుకొనుటకు, వేరుపరచుకొనుటకు,
దానిలో ఇమిడియున్న ప్రయోజనము లన్నింటిని సాధించుట కొరకు
ఈ విధానము తగియున్నది.

నేలమంటి పురుగువంటి వాడైన మనుష్యుని ఒక పవిత్రమైన దేవుని పావురముగా మార్చును.

ఈ ఎదుగుదల విధానము ప్రోత్సాహమునకు తగిన రంగస్థలము.

దేవుని చిత్తము ప్రకారము, తన దేవుని సాన్నిహిత్యముతో నూతన ప్రారంభము కలిగి యుండుటకు,
ఆతని మనస్సు నడిపించినట్లు,
ఆతని గమ్యము నిర్వహించబడును.
ఆతని గృహము తీర్చి దిద్దబడును.
ఆతడు చీకటిలో విడువబడును లేక వెలుగులో పైకి ఎత్తబడును.

# ప్రభువు యొక్క వెబ్‌సైటు (కారణము)

ప్రభువు యొక్క వెబ్‌సైటుకు ఒక ప్రత్యేక కారణము కలదు.

ఒక మంచి ఉద్దేశము కలిగి యున్నది.

మనిషికి ప్రయోజనము కలిగించు కారణము కలిగి యున్నది.

అది దేవుని వాక్యమును మన ముందుకు తెచ్చును.

వ్రాయబడిన దేవుని వ్యామును,

ప్రకటించబడిన దేవుని వాక్యమును మనముందుకు తెచ్చును.

ఎరిగింపబడిన దేవుని వాక్యమును, మనిషి వినుటకు నేర్చుకొనిన వాక్యము,

వ్రాయుటకు నేర్చుకొనినది, చదువుటకు, చూచి నేర్చుకొనుటకు,

ముద్రించుటకు, పుస్తకము చేయుటకు, దానిని పోస్టులో పంపుటకు,

నేర్చుకొనిన దేవుని వాక్యమును ముందుకు తీసుకొని వచ్చును.

తన శబ్దము కంటె ఎక్కువ శబ్దముతో తెలుపుటకును,

అతడు ప్రయాణించకయే తన మాటలను పంపుటకును,

అనేక స్థలములలో నెలకొనియున్న స్థావరములగుండా దేవుని జ్ఞానమును పంపుటకును,

సమాచారము యొక్క సమూహములను పంపు శక్తిని కలిగినవాడై

మనిషికి తెలిసిన భాషలలో, ఆతడు అర్థము చేసికొనునట్లు, దేవుని వాక్యము విస్తరింపబడుచున్నది.

ప్రభువు యొక్క వెబ్‌సైటు దేవుని చిత్తమును ప్రతిబింబించును.

పాపమునకు సంబంధించిన విషయములు ఉండవు.

సత్యమును చూపునప్పుడు, నిరాశపరచు అంశములు ఉండవు.

మానవ జాతికి అవుసరమైన సందేశమును ఈ వెబ్‌సైటు విడుదల చేయును.

దేవుని సత్వర పిలుపును చేర్చును, దేవుని చే ముద్రించబడిన వైవిధ్యము కలిగిన విషయము కలిగి యుండును.

పరిశుద్ధాత్మ యొక్క సాక్ష్యమును,

దేవుని దృష్టిలో ఆ అంశములు ఎట్లుండవలెనో అట్లే ఉండునట్లు చేయును.

ప్రభువు యొక్క వెబ్‌సైటు మారకుండా ఒకే రకముగా నుండునది కాదు.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

మనిషి సంక్షేమము కొరకు ప్రాధాన్యతగల విషయము,
ప్రభువు యొక్క సందేశమును క్రోడీకరించి, చూచుకొనుట కనుకూలమైన రీతిలో లభ్యమగునట్లు చేయును.

ప్రభువు యొక్క సందేశము
తేలికగా అనుసరింపదగినది,
దొరకనిది అనే జవాబుకు ఆస్కారము లేదు.
ఖాళీగా ఉన్నప్పుడు చదువకొనదగినది.
ఆకలిని తీర్చుకొనునట్లు, సమయములో తీసుకొనదగినది.
ఒక నిర్ణయముచేయునప్పుడు, స్వేచ్ఛాయుతంగా నిర్ణయించుటకు,
ప్రతి ఆత్మ మీద ప్రభావము కలిగినది ఉండును.

# ప్రభువు యొక్క బిందుస్థానము (వెబ్‌సైట్)

ఈరోజున,

యేసుప్రభువునైన నేను,
దేవుని కుమారుడనైన నేను,
యూదుల మెస్సయ్యానైన నేను.
క్రొత్త నిబంధనలోని క్రీస్తునైన నేను,
ఉన్నవాడనైన నేను,
మార్గమును, మానవులకు వెలుగునైన నేను,
ఆకాశపు మూలముల నుండి మానవజాతితో మాటలాడుచున్నాను.
ఈ యుగ సమాప్తికి, ఈనాడే, ఆకాశములు తెరువబడుచున్నవి.
ఈనాడే చివరిగా అందమైన గీతములు ఆలాపించబడుచున్నవి.
సత్యము కొరకు వెదకు వారికి ఈరోజే దాహము తీరుచున్నది.

ఈనాడే ప్రభువు యొక్క బిందుస్థానము భూమి మీద ఈనాడే స్థాపింప బడుచున్నది.

భూమి మీద కేంద్రముగా నుండును.

పరమందు కలయిక స్థానముతో, భూమి మీద ప్రభువు యొక్క బిందు స్థానమును అనుభవించుటలో ఈరోజే తగియున్నది.

ప్రభువు యొక్క బిందుస్థానమునకు తోడుగా, ప్రభువు యొక్క వెబ్ సైట్, ఈనాడే కలియుచున్నది.

# ప్రభువు యొక్క వ్రాతలు

ప్రభువు యొక్క వ్రాతలు చదవడానికి కష్టమైనవి కావు.

చేర్చుకొనడానికి కష్టమైనవి కావు, ఆత్మకు గానీ, అంతరంగమునకు గానీ కష్టమైనవి కావు.

ఈనాటికి కావలసిన సందేశము ప్రభువు యొక్క వ్రాతలలో కలవు.

మనిషియొక్క సంపూర్ణ వికాసము కొరకైన సందేశము, నీతిమత్వమున కైన మార్గమును అనుసరించుటకు కావలసిన సందేశము కలదు,

అవి భిన్నముగా ఉంటాయి, అవి ఆక్రమించు స్థలము భిన్నము,

ఒక నూతన భావము పుట్టుటకు అవుసరమైన భిన్నత్వము కలిగి యుండును.

ప్రభువు యొక్క వ్రాతలు, భోజనపు బల్లయొక్క విలువను కలిగియుండును.

మనిషిని గొప్పచేయుటకు కావలసిన దానిని,

నోటిలోనికి వెళ్ళిన తరువాత చేదుగా నుండునట్టివిగా నుండవు.

ప్రభువు వ్రాతలు మనిషికి చాలా అవుసరమై యున్నవి.

దానిని సిద్ధపరచునట్టి సమయములో,

అతడు లోబడవలసిన విషయములు అవుసరమై యున్నవి.

మనిషి యొక్క గతమును, వర్తమానమును, అతని మరణానంతరము వచ్చు భవిష్యత్తును గురించి, అవి మాటలాడును.

తాను ఏమి మార్చుకొనగలడో, మార్చుకొనలేడో తెలిసినవాడు తెలివి కలవాడు.

ఒక నివేదన ఎప్పుడు పూర్తియగునో, ఎప్పటి వరకు నిలచియుండునో ఎరిగినవాడు,

వేటిని అతడు అనుసరించవలెనో, వేటిని నిర్లక్ష్యము చేయవచ్చునో తెలిసినవాడు జ్ఞానము కలవాడు.

వేటిని ఒప్పుకొనవలెనో, శోధనకు లోబడనివాడెవడో,

తాను పొందగలదానిని పొందుటకు చూచువాడెవడో,

రెండవ స్థానముతో సరిపెట్టుకొనని వాడెవడో అట్టివాడు తెలివి గలవాడు.

తాత్సారము అను తప్పును తెలిసికొనువాడు తెలివిగలవాడు,
బుద్ధిహీనుడు తాత్సారమును, చాలా సమయము వరకు పొడిగించును.
ఆ టైమ్‌గ్లాసులో నుండి ఇసుకజారిపోయిన తరువాత,
అది మనిషియొక్క తప్పు వలన కలిగిన చెడు గమ్యమునకు నడపును,
అందువలన మనిషి ఎల్లప్పుడు క్రింది స్థానములో మిగిలిపోవును.
అతని భవిష్యత్తును కోల్పోతున్నట్లుగా ఆ ఇసుకను చూచి నేర్చుకొనువాడు తెలివి కలవాడు.

ఒక ఇసుకతో నిండిన సమాధినుండి పైకి చేరుటకు ప్రయత్నించుటకు ఎంపిక కలవాడు తెలివి కలవాడు.

ఈ వ్రాతల యొక్క హెచ్చరికలను ఎరిగి, గ్రహించువాడు,
శాశ్వత క్షేమము కొరకు, ఒక అవకాశమును అంగీకరించవలసిన అవుసరము,
దానివలన ఒక వాగ్దానము పొందుట, అనగా ఎంతో కాలమునాడే మనిషికి తోడుగా నుండుటకు ఇవ్వబడిన వాగ్దానము కలిగియుండువాడు తెలివైనవాడు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# దేవుని న్యాయము

దేవుడిచ్చు న్యాయము మనుష్యునికి అందనిది.

అది మనుష్యుని అంచనాకు అందదు,

ఒక హృదయములోని సత్యమును చూడలేని మనుష్యుని శక్తికి మించినది మనిషి తన ఇష్టానుసారము ప్రవర్తించుటను కలిగియున్న ఆశగానీ, ఆలోచనకు గానీ మించినది.

దేవుని న్యాయ నిష్ట అనునది – కరుణమీద ఆధారపడని మనిషియొక్క ప్రార్థనను మించినది.

క్రొత్త సత్యములు ముందుకు రావడంవలన నిర్ణయము మారుటను మించి యుండునది.

ప్రభువు యొక్క బెంచి సభ్యులచేత మదింపుచేయుటలో వచ్చిన తప్పును మించియుండునది.

దేవుని న్యాయము నిక్కచ్చియైనది మరియు అది నిలబడును,

అది సత్యముయొక్క వెలుగులో అంతయు ఎరిగినదియై యున్నది.

పలుకబడపోతున్నదంతయు ఎరిగియున్నది.

ఆపివేయబడునదంతయు ఎరుగును, అబద్ధమునకు మూలము వెదకుటను ఎరుగును.

ప్రభువు బల్ల యెదుట అబద్ధము చెప్పుటకు ప్రయత్నించువారు నిజంగా బుద్ధిహీనులు.

ప్రభువు యొక్క బల్ల అనునది నిత్యత్వపు విషయములను నిర్ణయించును.

మానవజీవితము నుండి పుట్టునట్టి నేరము మోపగల అక్షరములను చూపును.

ఒప్పుదల యొక్క వ్రాతలు, గాయపడునట్టి వ్రాతలు, తప్పుడు మరణము యొక్క వ్రాతలు,

శాశ్వతమైన ఆత్మతతో మనిషి చేయు పోరాటమునకు సంబంధించిన వ్రాతలు,

అతని పనులవలన వచ్చునట్టి వ్రాతలు,

స్వేచ్ఛాభావనలయొక్కయు, ఇతరులను ఇబ్బందిపెట్టు స్థితియొక్కయు,

ఎన్నడూ తుడుపుపెట్టబడని మనుష్యుని పాపకార్యముల యొక్కయు, వ్రాతలు చూపబడును.

ప్రేమగల దేవుడు మనుష్యుని అన్యాయముగా చూడడు,

మనిషిని తేలికగా చూడడు, ప్రభువుయొక్క బెంచిదగ్గరకు మనిషి వచ్చినప్పుడు,

పరీక్ష కొరకు అన్ని విషయములను ముందుపెట్టగా జవాబిచ్చుట కొరకు మనిషి ప్రభువు సమక్షానికి వచ్చినప్పుడు,

చీకటిలోనుండి వెలుగులోనికి వాని అవగాహన మారినప్పుడు దేవుడు తేలికగా చూడడు.

ప్రేమగల దేవుడు ఒదిగియుండువాడుకాదు, ఏమి జరుగుచున్నది అను పరిస్థితిని గురించి అడుగవలసిన అవుసరములేదు, ఆయన ఎక్కడున్నను ఆ స్థలములో ఆయనే ఘనుడు.

ప్రేమగల దేవుణ్ణి గురించి చెడుగా మాట్లాడువాడు బుద్ధిహీనుడు,

ఆయన సమక్షంలో దూషణలు వాడునట్టివాడు,

దేవదూతలు తమతలలు ఊచునట్టి ఆయా పరిసరములలో,

అమర్యాదకరమైన రీతిలో ప్రవర్తించువాడు బుద్ధిహీనుడు.

తమకున్న అలవాటును గూర్చి బయటికి మాట్లాడకుండా వుండుట మంచిది.

అవమానకరమైన భాషను ఆపుకొనుట మంచిది.

తాము మాట్లాడు ప్రతిదానిని రికార్డు చేస్తారు గనుక, నోటిని అదుపులో నుంచుకొనుట మంచిది.

# ఆత్మయొక్క తైలము

ఆత్మ యొక్క తైలము అరచేతిలో, సత్యమైనదిగా నుండును.
ఆకారము మీదను, ఆత్మ మీదను నూనెతో నింపుటకు ఉద్దేశించుటయు సరియైనది.
ఆత్మయొక్క తైలము, చర్మము మీద నునుపును బట్టి వచ్చును,
కళ్ళముందుగల సాక్ష్యమును బట్టి వచ్చును,
ముఖాముఖి ఒకరినొకరు అభినందించుకొనునట్టి కరచాలనమును బట్టి వచ్చును.
ఆత్మయొక్క తైలము, దేవునితో సహవాసమును, స్థిరపరచును.
ఆరాధనను ఆయన అంగీకరించుటను, ధృవీకరించును.
ఆవిధంగా హృదయముల తలంపులు అంగీకరించబడుటను,
ఆయన ప్రత్యక్షతను ఎరిగించవలెనను ఆయన చిత్తమును ధృవపరచుటకును.
ఆయన యొక్క వధువు సంఘమును శుద్ధిచేయుటను,
ఒక గొప్ప స్థితి కొరకు, వధువు సంఘమును సిద్ధపరచుటకును ధృవపరచును.
ఒక ఆత్మ యొక్క వెలుగును, ఆత్మ యొక్క తైలము మండించును.
అది ఇప్పుడు ఆరిపోయి స్తబ్దంగా వున్నది, అది ప్రస్తుతము పొడివలె నున్నది.
ఒక చీకటి గదిలో మిణుకుమిణుకుమంటున్న బలహీనమైన వెలుగుగా ఇప్పుడు కన్పిస్తున్నది.
ఒక గట్టి దుప్పటి వెనుక దాచబడిన దీపమును, ఆత్మ యొక్క తైలము వెలుగుచుండ నీయగలదు.
ఒంటరిగానున్న గుహలో దాచబడినది, ఒక ఏకాంత స్థానములో దాచబడిన దీపమును పోషించగలదు.
నీతిమత్వము యొక్క మంటను, ఆత్మ యొక్క తైలము ఎగసిపడునట్లు చేయును.
చీకటి లోతులను వెలుగులో నింపగలదు,
నిరాశలో నుండి, వెదకుచున్న వానిని, విశ్వాసముతో కూడిన ఆశను పుట్టింపగలదు.
ధైర్యము కలిగిన స్థానములలో, ఆత్మతైలము ఒక ప్రత్యేకతను కలిగియున్నది.
ప్రకటించబడిన స్థానములో, సాక్ష్యస్థానములో, ఊసరక్షేత్రముగానున్న స్థానములో,
భూమి తన యొక్క పచ్చదనమును చూపని స్థానములో,
భూమి మీద రక్షణ మరియు పునర్జన్మ అనువాటి అవుసరము కలిగిన చోట ఎంతో ఎన్నిక కలిగియుండును.
ఆత్మ యొక్క తైలము అనునది, ప్రత్యక్షతకు సంబంధించిన సేవయై యున్నది.
అది దేవుని సేవయై యున్నది.

ఒక ఆత్మ యొక్క నడిపింపునుబట్టి అంతరంగములో కృతజ్ఞతను చూపుటకైన సేవయై యున్నది.

ప్రశాంతంగా వున్న వారిమీద ఆత్మ యొక్క తైలము పడును,

ప్రభువు చేతులలో ప్రశాంతంగా విశ్రాంతి కలిగియున్న వారిమీద పడును,

మనిషి యొక్క గ్రంథుల నుండి వచ్చే చెమట లేకుండా చర్మము మీద ఈ తైలముండును,

పరిశుద్ధత, సంబంధిత స్థితిగతు లున్నప్పుడు, ఆత్మ యొక్క తైలము ఉపయోగపడును.

ఆశీర్వాదపు తైలము లేకపోయినను ఆత్మ యొక్క తైలము పనిచేయును.

మనిషి యొక్క ఆలోచనలు, తన దేవుని మీద కేంద్రీకృతమైనప్పుడు, ఆత్మ యొక్క తైలము పని చేయును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# మనిషి యొక్క నమ్మకము

ప్రేమమయుడైన తన దేవునియందు మనిషికి నమ్మికయుండుట అనేది,
అతని మనసులో చిక్కులు కలిగించునదిగా యుండరాదు.
ప్రభువుయొక్క సమావేశములలో భేదము కలిగించు అంశముగా నుండరాదు.
స్వంతనీతితో కూడిన మనస్సుతో, విషయమును ప్రకటించునట్లుండ రాదు.

మనిషిగల నమ్మిక, ఆతని విశ్వాసమును నిర్వచించును, అతని నడవడికను, అతని గమ్యమును నిర్వచించును.

అది భేదాభిప్రాయములకు తగిన విషయముగా నిర్వచించబడరాదు.
వేరగుటకు దోహదము చేయరాదు, తేడాలు చూపునదిగానుండరాదు.
అది అతని స్థానమును కోపముతో నింపరాదు,
అతని శబ్దము పెంచకుండా నిరోధించవలెను,
అతడు వెనుదిరుగుటను నిరోధించవలెను,

మనిషి యొక్క మనసులో వాగ్వాదములను స్థానమునిచ్చు సమయములో, ప్రేమమయుడైన దేవునియందు గల నమ్మిక నిష్కర్షగా నుండవలయును.

ప్రేమ గల తన దేవునియందు గల విశ్వాసము, అనునది పోల్చి చూపుటకు తగిన ప్రకటన చేయనవసరము లేదు.
ఇతరుల తప్పిదము ఎత్తిచూపనవసరములేదు,
అతని ఆత్మలోనికి నడపుటకు,
అతని అంతరంగమును మసకబారునట్లు చేయుటకు,
ఆలస్యము చేయుటకు, పొడిగించుట మొదలైనవాటి వలన దేవునితో గల సంబంధమును పొందుటకు ఆతనికి అవుసరము లేదు.
తన ప్రేమగల దేవునియందు మనుష్యునికి గల నమ్మిక,
సిలువ యొక్క సందేశముతో, సాక్షుల యొక్క సందేశముతో,
ప్రభువు యొక్క మాటలకు కట్టుబడిన సందేశముతో,
మనుష్యునికి, ఒక క్రొత్త నిబంధనను తెచ్చిపెట్టిన, నిబంధనా సందేశముతో,
మనుష్యునికి గల నమ్మిక మారియుండవచ్చును.

## దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు

తన ప్రియమైన దేవునియందు గల విశ్వాసము, ఇప్పుడు ప్రతివానికి దేవునితో గల సంబంధమును తెలుపును,

మరొకనిచేత ఏర్పరచబడిన సంబంధమును, అది రూపుమాపదు.

మరొకరి నుండి అనుకరింపబడదు, మరొకరి మీద అధికారము కలిగి యుండదు.

తన ప్రియమైన దేవునియందు గల నమ్మిక, నా వాక్య బోధనలను అనుసరించవలెను.

సేవ చేయుటకు అతనియందు గల ఇష్టమును, బలపరచును,

ఒక పిలుపును అంగీకరించునదిగా, తన ప్రవర్తనను, తన ఆత్మయు, అంతరంగములో నుండు, ఇష్టమును గ్రహించి, అతని స్వంత పరిజ్ఞానమును తిరిగి రాబట్టుకొనును.

సరియైన మార్గములో నడుపబడు నడక, హద్దులతో కూడిన యుద్ధమును నడపుటకు, ఒక దర్శనము, అనగా తన కొరకు గుర్తుచేసికొనినదే ఒక దర్శనము వచ్చుచుండెను.

ఆతని హృదయమంతయు సత్యము అయినప్పుడు, దేవుని వానిని తన ఇంటికి చేర్చును.

మనుష్యుల యొక్క తప్పులను గూర్చి మాట్లాడని పెదవులతో పరము నుండి అనుగ్రహించబడు బంగారు భాషలను ఎరిగిన నాలుక కలిగి, అంతరంగములో ముద్రింపబడిన సేవా దృక్పధముకల ఆత్మతో అతడు గృహము చేరును.

ఒక సాక్ష్యము కలిగిన వ్యక్తిగత అనుభవము నుండి తాను ప్రేమించిన దేవుని ద్వారా, మనిషి యొక్క నమ్మిక యుండును.

ఆతనికి దేవుడనగా నెవరోయను అర్థము కలిగి,

ఆయనను అతడు ఎట్లు సేవించాలి అనుకొంటున్నాడు,

తాను ఆశీర్వాదములను ఎట్లుపొందియున్నాడో వాటిని తెలిసికొని,

అద్భుతములను ఇంతకుముందే అనుభవించి,

ఆతని ప్రాణమును బాగు చేయుటకైన పిలుపును గూర్చి తన హృదయ ములో, తన గమ్యమును గురించి కలిగియున్న ఆశ యొక్కయు సాక్ష్యము కలిగి యుండును.

హృదయము ననుసరించి వ్యక్తియొక్క జీవన వివరణ యుండును.

# ప్రభువు యొక్క విధానము

ప్రభువు యొక్క విధానము ఆయన ఏమైయున్నాడో దానిని కాపాడుటయై యున్నది.

ఆయన ఎవరై యున్నారో దానిని,
ఆయన ఎప్పుడు కన్పిస్తాడో అనుదానిని కాపాడుటయై యున్నది.
మనిషి యొక్క స్వేచ్ఛను కాపాడుట అనునది ఆయన విధానము.
మనిషి యొక్క స్వేచ్ఛాయుద్దేశమును గౌరవించుట లేక దానిని ఘనంగా నుంచుట ఆయన విధానము.
ఏ మాత్రము అనుమానమునకు తావులేకుండా, స్పష్టతలేని దానికి స్థానము లేకుండా,
అన్యాయమునకు తావు లేకుండా వుంచుటయే ప్రభువు విధానము,
ఆయన విధానము ఆయన కృపను బట్టి నడుపబడుచున్నది,
ఆయన దయనుబట్టి, తండ్రి యొక్క చిత్తమును బట్టి నడుపబడుచున్నది.

ప్రభువు యొక్క విధానము ప్రేమ ద్వారా పర్యవేక్షించబడును,
పరిశుద్ధాత్మ ద్వారా, జ్ఞానము వలన పర్యవేక్షించబడును.
పాపమునకు ఏమాత్రము సహించదు.
పాపము యొక్క అస్తిత్వమును సహించదు, పాపమును మోసికొనిపోవు వారిని కూడా ఏమాత్రము సహించదు.
ఒక పాపహృదయము పశ్చాత్తాపడినప్పుడు దానిని గౌరవించుట ప్రభువు విధానము.
ఇంటికి తిరిగి ప్రయాణము చేయుటను ప్రోత్సహించును,
వెదకునట్టి పాదములకు వెలుగు మార్గమును చూపును.
ఆయనకుగల హక్కు అనగా పగతీర్చుకొనగల ఏకైక హక్కును,
ఆయన కష్ట దినములలో, ప్రభువు కోపాగ్ని గల దినములలో ఆదుకొనుట ప్రభువు యొక్క విధానము అయియున్నది.
చెడును పారద్రోలుట ప్రభువు విధానము,
ప్రతి ఆత్మయు తీర్పు దినమున సమావేశమైనప్పుడు ఆయన న్యాయాధిపతిగా ప్రతివాని ఆలోచనను వినుట ఆయన విధానము.

ప్రభువు యొక్క విధానము,
అనేక యుగాల నుండి బహిర్గతము చేయబడుచున్నది,
ఎంతో విలువపెట్టి అది చెప్పబడుచున్నది.

సిలువ ధ్వజము ద్వారా తెలుపబడుచున్నది.
బందీలను విడిపించుట ద్వారా తెలుపబడుచున్నది.
వాక్యముద్వారా తెలుపబడుచున్నది.
మనిషికి ఫిర్యాదు చేయుటకు అవకాశము లేకుండా,
అతడు నిందించుటకు అవకాశము లేకుండా,
ఒక నూతన జీవితమునకు సంబంధించిన వెలుగురేఖలు గమనించి వాటిని వెంబడించి ప్రయోజనము పొందలేని స్థితిరాకుండానుండుట తెలుపబడుచున్నది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# ఐక్యతా కెరటము

మనిషితాను చేస్తున్న పనులపట్ల ప్రేమకలిగియున్నాడు,
ఆతడున్న స్థితిపట్ల, ఆతడు పొందిన ఆస్థిపట్ల ప్రేమ కలిగియున్నాడు.
ఒక మార్గమునకు బదులు మరియొక మార్గమును అనుసరించే విధానముచేత అసహ్యంగా కనబడును.
ఒకదానిమీద మరియొకటి, మిగతా వాటన్నింటికంటె ఒక మార్గమును గొప్పగా ఎంచుకొని ఏవగింపును కలిగియున్నాడు.
మనిషికి ఏమి సంభవించునో, ఏమి సంభవించగలదో, ఏమి సంభవించుచున్నదో తెలిసికొని సౌఖ్యంగా ఉంటాడు.
అతడు తన కెదురుగా ముఖం మీదనేయున్న దానిని చూడలేని తనముచేత తనకు తానే శత్రువగుచున్నాడు.
అతడు అంగీకరించిన మార్పు యొక్క విజయమును పొందిన చరిత్ర కలిగియున్నాడు.
తన స్వంత ఇష్టముచేత నడుపబడిన చరిత్రను మనిషి కలిగియున్నాడు.
తనకు అనుకూలంగా వ్యవహరించువారికి అనుకూలత చూపును.
ప్రయోజనము కలిగించే వాగ్దానము వలన అతడు అంగీకరించ బడవచ్చును.
మనిషి తన హద్దులను దాటిపోవునట్టి అలవాటు కలిగియన్నాడు.
మనిషి తాను లోబడియుండవలసిన హద్దులను దాటిపోవునట్టియు,
ఆత్మను కాపాడునట్టి హద్దులను దాటిపోవునట్టి అలవాటు కలిగి యుండును.
మనిషి స్వేచ్ఛా స్వాతంత్ర్యముల పట్ల కాంక్షతో కూడిన చరిత్ర కలిగి యున్నాడు.
క్రొత్తవి కనుగొనుటకు కాంక్షను, నూతనమైన వాటిని ఆవిష్కరించుటకు ఆశను కలిగియున్నాడు.
ఆతని కోరికలు అతనిని తప్పుత్రోవలోనికి నడచునట్లు చేయుచున్నది.
ఒక ఉన్నత దర్శనము లేకుండా యుండెను, సాధారణంగా క్రొత్తవాటిని వెదకుచూ కనిపింతురు.
ధనము సంపాదించుట కొరకు నిరంతరము ప్రయత్నించుట,
అతనికి అందుబాటులో గల ప్రయోగమును చేయుటకు,
సిద్ధపడవలసిన సమయములో ఆత్మకు అంతరంగము పట్ల చూపవలసిన పద్ధతి లేకుండా యుండును.
మనిషి యొక్క వాంఛలు పరమండలము చేత అంగీకరించబడనివి.
అవి సాధారణంగా పరముయొక్క అనుమతిని కలిగి యుండవు,
పరలోకముచేత అవి ఆశీర్వదించబడినవి కావు.

మనిషి యొక్క కాంక్షలు చివరికి,
సహాయము కొరకు ఆకాంక్షించి, రక్షించుమని అడిగేవి,
పోగొట్టుకొనిన దానిని మరల ఇప్పించుమని ప్రాధేయపడే స్థితికి నడపును.
మనిషి ఆక్రందనలు, గుహలో మారుమ్రోగుతున్న శబ్దములవలె,
వెలుగును చేరనట్టి, వాటిని గురించి తెలిసికొనే లోపల వెనుకకు పోవునట్టి,
మనము లక్ష్యము చేయనంత అతిస్వల్పమైన శబ్దముగా నుండును.
మనిషి యొక్క ఆక్రందనలు, నేర్పుగా పెద్ద శబ్దములుగా చేయవచ్చును.
ఎంత ఘనమైనవిగా చేసినను ఇంకను వినబడనివిగా చేయవచ్చును.
దూరతీరాలకు చేరునట్లు ఆకాశంలో వినిపింపబడగలవు.
మనిషి తన శక్తియుక్తులు చాలవని తలంచువరకు, ప్రేమగల దేవుని ముందు, మనిషి యొక్క ఆక్రందనలు వినిపించబడవు.
మనిషి యొక్క పిలుపులు,
ఒకే కారణము కలిగియున్నవి,
వ్యక్తిగతంగా ఉంటాయి,
ఆతని అనుభవం మీద నాధారపడియుండును,
ఒక గనిలో పనివాడు విడిచిపెట్టబడిన స్థితిని, ఈ పిలుపులు గుర్తు చేయును.
అక్కడ ఏవిధమైన క్షేమము లేదు,
సూర్యుడస్తమించగా చీకటి అలముకొనినట్లుండును.
మనిషి కదలడానికి భయపడుతున్న సమయములో ఆక్రందనలు వినబడును,
ప్రతిదీ అతనిని క్రిందికి లాగుతున్నట్లుండా ఈ ఆక్రందనలుండును.
వెలుగులోనికి అతడు నడిపించబడును అను సంగతి ఏనాడో మరచి యుండుటచేత ఈ కేకలు వచ్చును.
మనిషి అభిప్రాయములు సాధారణంగా ఆలోచించబడవు,
అవి వాస్తవమునకు దగ్గరగా నుండవు,
ఒకవైపు మొగ్గుకలిగిన జీవితమును చూపించని స్థితి సాధారణంగా ఉండదు,
తిరిగి అవగాహనపరచే స్థితికి అనుకూలంగా ఉండదు,
ఆటంకము లేకుండా ఎన్నడూ వినిపింపబడదు,
ఒక మార్పుకు ఉద్దేశింపబడినప్పుడు ఆ అభిప్రాయములు, పూర్తియగునట్టి స్థితి యుండదు.
మనిషి యొక్క ఆలోచనలు కొన్నిసార్లు, గొప్ప సుగుణముతో నుండును,
వినుటకు తగిన విలువగలవిగా కొన్నిసార్లు కనబడును,
కొన్నిసార్లు మార్పును కొనిరాగలవియై యుండును.
మార్పు తీసికొని వచ్చువారు, దానికొరకు సిద్ధపరచబడిన రాయబారులు,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఒక సందేశముతో వస్తున్నవారు,

ఒక నియోగింపబడిన పనికి తగినవిధంగా ఉద్దేశములు కలిగియున్న రాయబారులు మార్పు తీసికొనివచ్చు రాయబారులు,

అంగీకారమును పొందిన విషయమునకు సంబంధించినవారు,

వారికి మించిన వ్యతిరేక భావనలు కలిగియున్నట్లు కనుగొందురు,

ఆ అలలో ముందుభాగములో వుండవలసిన ఐక్యత లేనట్లు కనుగొందురు,

పెదవి కదలుటకు ప్రారంభించిన తరుణంలో ఉండవలసిన ఐక్యత ఉండదు.

శరీరము నాశనమగునప్పుడు కూడా ఐక్యత కనిపించదు.

శరీరము ఇసుక పర్రలమీద పడినప్పుడు, ఒక ఘనమైన అల తిరిగి వెనుకకు వెళ్ళునప్పుడు ఒకచిన్న ప్రవాహముగా కనబడినప్పుడు.

ఒక ఘనమైన అల చూడదగిన దృశ్యముగా ఉండును,

అది లోతులలో నుండును,

ఆ నురుగును ఆకర్షణీయంగా కనబడునట్లు చేయును,

బీచ్‌లో చేరునప్పుడు వెనుక కనబడును,

నీటి ఖాళీ భాగములలో కనిపించును,

తరువాతి దండయాత్రకు తన శక్తినంతటిని సమీకరించుకొనును,

ఒక ఘనమైన అల దేనికి భయపడదు,

ముందుకు దూకుమని చెప్పిన పిలుపునకు భయపడదు,

దాని పని విషయములో అది భయము లేకుండును,

ఒక ఘనమైన అల దాని యొక్క దండయాత్రలో రూపము మార్చగలదు,

దేనిమీద పడుతుందో దాని రూపము నూతనముగా మారును.

అది వెనుకకు వెళ్ళురీతిగానే దాని రూపము నూతనత్వము పొందవలెను.

అది ముందుకుపోతున్న విధములోనే, అది నిలువచేయు రీతిగానే మార్పు చెందును.

ఆ అల యొక్క ప్రాణము, దానికి ప్రాణము నిచ్చిన ఆ శక్తి,

రాళ్ళను తొలగించుటకు, ఇసుక మీద ప్రభావము చూపుటకును అది మార్చబడును.

దానికి ప్రాణమిచ్చిన శక్తి,

మార్పుతో శక్తిని భద్రపరచుకొనును,

మరల మరల భద్రపరచును,

ఒక వరదగా ఆ అల మారుటకు కావలసిన నీటిని శక్తితో నింపి భద్రపరచును.

దానికి ప్రాణమిచ్చిన శక్తి, ఆ ఘనమైన అల ముందున్న సమస్తమును తీసికొనిపోవునట్లు చేయును.

మార్పు వచ్చువరకు, అది చేరినప్పుడు దానిహద్దు ఖాయమగు వరకు,

మరియొక ప్రదేశమునకు ఆ కార్యక్రమము నడుపబడు వరకు అది అన్నింటిని తీసికొనిపోవును.

స్థిరపరచునట్టి చట్టములు, అనేక స్థానములను మలచినవి,

అనేక భేదములున్నచోట్లను,

తాము వేరొక తీరములో నున్నట్లూహించి మాట్లాడని వాటిని,

ఇసుకను మార్చగల స్థలములను, నీటిని మార్చగల స్థలములను,

అల అంత ఎత్తుగాలేని స్థానమునకు పోవుటకు ఇష్టపడు వానిని,

తమచుట్టూ నీటితో అన్నింటినీ నింపగల స్థలములను,

పెద్దవి, చిన్నవియైన అలలు కొన్నిసార్లు ఆ స్థలములను ముంచడానికి వీలున్న స్థానములను,

అలలు వచ్చి అక్కడనున్న వాటిని శుభ్రపరచకుండా ఆపే స్థలములను మార్పుకు గురిచేస్తాయి.

సృష్టించే అలను ఎరుగనట్టివిగా నుండు స్థలములను ఏర్పాటు చేసిన చట్టముల సముదాయము వానిని ఎరుగును,

ఒక ప్రత్యేకమైన కారణమును కలిగియున్న అలను,

తనకు దాపులోనున్న ప్రతిదానిని తడుపుచూ, ఒక ప్రత్యేకమైన నమ్మకమును మోసికొనివచ్చు అలను ఎరుగును,

ఆ స్థలమును జలముతో తడుపుట అనునది ఒక పవిత్రమైన క్షణము,

ఎందుకనగా వారి నమ్మకములు తుడిచిపెట్టబడినవి.

ఆ ఘనమైన అలలు తమవైన ప్రత్యేక నమ్మకములను స్థాపించును,

అది పోయిన ప్రతి స్థలములో ఒక ప్రత్యేకమైన నమ్మకమును గమనించుచున్నది.

వ్యతిరేక భావములు గల మష్టును ఆ ఘనత వహించిన అలలు సముద్రము లోనికి కొనిపోవును,

ఆయా స్థలములలోని భేదాభిప్రాయములు ఇప్పుడు ఫేలవమై పోయినవి.

మనిషిని గజిబిజిలో పడవేయునట్టి మష్టు,

ఇసుకను మూసివేయునట్టి స్థాయిలో పంపివేయబడును,

ఈ ఘనమైన అల వలన తడుపబడిన ఇసుక,

అందరికి అవుసరమైన కారణమును ఎరుగును,
అందరికి అవుసరమైన ఒకే నమ్మకమును, ఆ ఘనమైన అల కొనిపోవునట్టి ఆ గమ్యము కూడా అందరు ఎరిగినదిగా నుండును.
నీటితో తడిసిన ఆ ఇసుక ఏమాత్రము అణచివేయబడదు,
కొండలచేత, తమ మధ్యలో అవి అణచివేయబడవు,
కదలి వాటిమీదపడి అణచివేయగలవి,
ఆయా స్థలములను మించి కనిపించునట్టివి,
ఒత్తిడి కదలుచున్న కొండలు,
మార్పు కొరకు వేగంగా వచ్చే అలను తట్టుకొని నిబ్బరంగా వుండగల కొండలు,
అవి నిలచియుండు స్థానములో అవి పెద్దదిగా నిర్ణయించబడిన కొండలు,
కాలక్రమములో కనబడు ఇసుకపై తమ నీడను పరచియుంచు కొండలు ఏమాత్రము అణచివేయబడవు.
ఐక్యత గల ఆ స్థానములు చూడడానికి ఆనందముగా ఉంటాయి,
దర్శించడానికి ఆనందంగా ఉంటాయి.
అవి వాతావరణమును అందుకొంటాయి.
అవి ఆత్మ యొక్క అజమాయిషీని ఎరుగును,
ఆత్మయొక్క అగ్నిని ఎరుగును, త్వరలో రానున్న ఆక్రమణ మేఘము కొరకు ఎదురు చూచును.
ఒక నూతన ఉదయము కన్పించు దినముకొరకు ఎదురుచూచును.
ఐక్యతకల స్థలములు, అంతరంగములో భాషలు అగ్నివలె నుండునట్టి ఒక అలను ఆహ్వానించును.
ఇవ్వబడిన ప్రతి బహుమతిని ఎంతో ఆశ్చర్యముతో తెరచునట్లును,
వారు ఊహించి చూడగలుగునట్టి అలను గురించి తమ సాక్ష్యములో ఎంతో ఆనందంతో చెబుతారు.
ఐక్యతా అల అనునది ఎంతో బాధ్యతగా వచ్చును,
వస్తున్న ఆ అల, రక్షణ పూర్తిగా వుండుట వలన ఆ స్థలమును తడుపుట జరుగదు.
అది వేగంగా వెళ్ళిపోయి దానిని మేల్కొలుపులో నుంచును,
వస్తున్న ఆ అల, ఆ కొండలను ప్రేమతో ముట్టుకొని, అవతలికిపోవు,
అవి అక్కడి నుండి మరియొక స్థలమునకు అనగా ఇసుకపట్ల మీదికి పోవును,
రానున్న ఆ అల, విశ్వాసముతో కూడిన కోరికను, సంతోషముతో కూడిన దానిని,
తమ కాలివ్రేళ్ళు దానిలో ముంచు వారికి,
ఈ ఆశ్చర్యకరమైన అలలోనికి,
ఘనతగల ఈ అలలోనికి,

భూమి మీద త్వరలో, పగిలిపోవునట్టి ఈ అలలోనికి తమ పాదములు ఉంచుదురు.

ఆశ్చర్యము అనబడిన ఈ అల, ప్రతి ఆత్మను గురించిన నిర్ణయములో అందరూ పాల్గొనునట్లు ఆహ్వానించును.

ప్రతి ఆత్మలో నిక్షిప్తమైయుండు విశ్వాసబీజము మొలకెత్తునట్లు,

ఆశ్చర్యము అనబడే ఈ అల, నిత్యజీవమును కోరుకొనే ప్రతివారిని ఆహ్వానించును.

తమ ఆత్మలు మారుమనస్సు నొందునట్లు, తమ విశ్వాసమును ఒప్పుకొనే కుటుంబములను ఐక్యపరచుటకు ఈ అల ఆహ్వానించును.

మనిషియొక్క ఆత్మలో, ఒప్పుదలలో స్థానములు ఒక్కటగుటకు,

ఆ అల బయలుదేరినప్పుడు, సాక్ష్యములు ఖాయపరచబడినప్పుడు,

ఆశ్చర్యము అనబడే ఈ అల ఆహ్వానించును.

అది రాజులను, రాణులను ఆహ్వానించును,

వారి రాజ్యములలో గల పౌరులకు – ఏమి జరుగబోతోంది,

అనగా తమ చట్టములు సవరించుటకు,

నిత్యత్వమును ఆవిష్కరించునప్పుడు వారంతా భాగస్వాములగుటకు కావలసిన జ్ఞానముతో నింపును.

సాతాను బంధకములు లేనివారిని,

అనగా రక్తపిపాసత ముందుకు వచ్చి ఇబ్బంది పెట్టనివారిని,

పాపము ఒప్పుకొనుటకు, ద్వారమును పూర్తిగా తెరచియుంచిన ప్రేమగల దేవుని నుండి క్షమాపణ కోరుటకు ఈ అల ఆహ్వానించును.

సాతాను బంధకములు కలిగినట్టి వారు,

అందరి ముందు తన నమ్మకమును మూడుసార్లు తప్పు ఒప్పుకొనుటకు,

పరిశుద్ధాత్మగల దేవాలయము ముందు, అనాదిగా వస్తున్న పాపములను,

అందరి ముందు వదలివేయుటకును,

ఒకానొకప్పుడు సిలువ మీద, మనుష్యుడుగా, చనిపోయిన ఆ ప్రేమగల దేవునితో ఒక నూతన ఒప్పందము నొందుటకు వారిని ఆహ్వానించును.

ఈ కృపాకాలము, ఆ సమర్పణను,

అనగా జీవితపు పలకల మీద వ్రాయబడియున్న పాపములు తుడిచి వేయుటకు,

ప్రేమామయుడగు దేవునితో పునరనుబంధము నొందుటకు,

నిత్యత్వపు స్థలములలోనున్న వారితో కలసివారి సాహచర్యములో నుండుటకు,

తగిన సమర్పణ కొరకు ఇవ్వబడినది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# ఇంగ్లీషు వారి గుర్తింపు గల బంగారము (2)

శాగ్జాన్ రాజుల కాలంలో, ఒక కొండమీద కన్పించిన బంగారము పూడ్చి వేయబడినది.

రాత్రి కాలములో వేగంగా పూడ్చబడినది,

మనిషి దానిని లూటీ చేయడానికి వీలులేని ఒక ప్రత్యేక రహస్య స్థానములో పూడ్చివేయబడినది.

ఆ బంగారమును, దూర ప్రాంతములకు పంపడానికి అవుసరమైన వస్తువుల కొరకు మార్పిడి వ్యాపారము కొరకు ఉపయోగించబడినది.

సాహస నావికులచేత తేబడినది, దానివలన లాభము పొందుటకు,

ఆనాటి లోహములు సంపాదించుటకు,

ఆనాటి వస్త్రములు సంపాదించుటకు,

యుద్ధములో ఎండ తీవ్రతను తట్టుకొనగల బట్టలను,

శరీరములో పొడుచుకొనకుండా చేయగలవి,

వేగంగావచ్చే కత్తిదెబ్బను తట్టుకొనగలది,

ఒక హృదయము మీదికి వచ్చు దెబ్బను,

ఒక కంటిలోని నలుసును, ఆపలేని వస్త్రమును, పొందుటకు వ్యాపారము చేయబడినది.

మిగిలిపోయి ప్రోగు చేయబడిన బంగారము,

ఆనాటి పరిస్థితుల కనుగుణంగా మార్చబడినది,

తాత్కాలిక అవుసరతను బట్టి, దూరప్రాంతము నుండి రావలసిన ఓడ యొక్క రాకనుబట్టి మార్చబడినది.

చిన్నచిన్న విషయముల కొరకు ఈ మిగిలిన బంగారము విభాగింప బడలేదు.

ఒక మోతాదులో ఆగిపోయినది,

రహస్యంగా సరఫరా చేయగల బంగారు పనివానికి అనుకూలంగా ఉంచబడినది.

మిగిలిన ఆ బంగారముతో, అందమైన వస్త్రధారణలో, ఆకర్షణీయంగా వుంచ బడిన బంగారు పిన్నుగా తయారు చేయబడును.

వెంట్రుకలపై అలంకారప్రాయముగా నుంచబడు ముడివలె నుండు నట్టిది,

బాగుగా సంపద కలిగియున్న వారికి గురుతుగా నుండునట్టి చిహ్నము.

సంపదకు ఆలవాలంగానుండి, తేలికగా వదలిపెట్టడానికి వీలులేనిదిగా,

ఒక క్రొవ్వొత్తి దీపము, అనగా సంపదకు గుర్తుగా వుంచబడిన దీపము,

ప్రాముఖ్య స్థానము కలిగి దానిని చూచిన వారిని ఆకర్షించుటకు వుంచబడిన ఒక ఆకర్షణీయ వస్తువును చేయుదురు.

ఆ మిగిలిన బంగారము కరిగించుట కొరకై యున్నది.

ఒక బల్లమీద వుంచినప్పుడు అర్పణలకొరకైనది,

మనిషి ఉపయోగించుకొనుట కొరకై యున్నది.

మిగిలి ప్రోగు చేయబడిన బంగారము, తీపి జ్ఞాపకాల కొరకైనదికాదు,

అది సంపాదించిన సొత్తుగా తలంచబడుచున్నది,

అది లూటీ చేయబడినదిగా,

అవినీతి కార్యక్రమములకు భద్రపరచబడినదిగా అనేకసార్లు అనిపించు చున్నది.

ఈ బంగారమును పొందినవారు, ఒకవైపున ఆశీర్వదించబడినవారు, మరియొకవైపున శపింపబడినవారు.

ఒక కుటుంబము ఐశ్వర్యమును పెంచుకొన్న కొలది వారి పనులలో అది సహకరించును.

వారి పరిసరముల నుండి దారిద్ర్యమును తొలగించిన కొలది వారిస్థాయి మారును,

తమ ప్రయోజనములు పెరిగినకొలది దాని ప్రభావమును పొందుదురు,

ఒక దైవ సేవకుని నుండి అనుకూలత,

ఒక గౌరవమైన వ్యక్తినుండి అనుకూలత,

బంగారముకొరకు ఆశతో ఎదురుచూస్తున్న నావికుని నుండియు అనుకూలత పొందగలడు.

ఆ కుటుంబము, దగ్గరలోనే వ్యాపారమునభివృద్ధి పరచుకొనెను,

రోమీయుల రోజులలో దూరతీరములకు తీసికొనిరాబడిన దానిని,

కష్టకాలములలో భవంతులలో నుండి కొల్లగొట్టిన దానిని,

చట్టము లేనికాలములో, మనిషి ఇష్టానుసారము తిరుగుచుండగా పట్టించుకొనని రోజులలో,

మనసులో దయాదాక్షిణ్యములు లేకుండా వ్యతిరేకత మాత్రమే కన్పించే రోజులలో,

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఇంగ్లీషు వారి భూభాగములలోనున్న సామగ్రిలో విలువైనదిగా ఎంచబడి రేవు నుండి బయటికి పంపబడే వస్తువు, అది విలువైనదిగా ఎంచబడినది.

ఆయా ప్రదేశములు తగరము, మట్టి, ఇనుము, వెండి మరియు బంగారముతో నుండి, ఎల్లప్పుడు ఒక ఖాళీ ఓడ, వస్తువులతో నింపబడుటకు సిద్ధంగా ఉంటుంది.

ఓక్ చెట్ల చెక్కలు చాలా ఎక్కువసంఖ్యలో నున్నవి,

అవసరమును బట్టి వ్యాపారము సాగుటకు,

జ్ఞానము స్థిరపరచబడగా,

ఓడలు నిర్మించి వాటిని దూరతీరాలు పంపగల నేర్పు నేర్చుకొనగా చాలా ఎక్కువ సంఖ్యలో అవి యున్నవి.

ఆ కుటుంబము, ఒక వ్యాపారి కొన్నట్లుగా కొనడం ప్రారంభించినది.

తమ సరకులను భద్రపరచుట ఒక స్థలము వెదకుచూ విదేశముల నుండి వచ్చు క్రొత్త జనము వెదకుచుండగా దానిని,

దూర ప్రాంతములలో గౌరవప్రదమైనదిగా నున్నట్టిది,

వధ భూముల నుండి లూటీ చేయబడియుండగా,

ఒక ప్రయాణములో ముందుకు పోతున్న వారికి అమ్మజూపగా,

అది సంపద ప్రోగు చేసికొనడానికి ఉపయోగకరంగా ఉంటుంది.

వ్యాపారమునకు కావలసిన డబ్బుగా ఇవ్వబడినది,

తమ జేబులలో సంపదను మోసికొని వస్తున్న క్రొత్త వ్యాపారులచేత అమ్మజూపబడినది యునైనది.

అల యొక్క ఎత్తు పల్లములకు అనుగుణంగా బంగారము ఉంటుంది.

ఆ కుటుంబము, నగరములలో దాచబడిన దానిని పొందగోరుచున్నది.

రోమా దేశపు బానిసలు, పర్వతములలో పనిచేయుచూ, విదేశీయులతో వివాదము కలిగియున్న స్థలము నుండి,

దేవుని యొక్క స్వభావము నెరిగి పనిచేయువారు, మనుష్యుల యొక్క పనికిరాని స్థితి కొరకు పనిచేయుచుండగా ఆ కుటుంబము సాధించతలచినది.

ఆ కుటుంబమునకు కలిగిన విధంగానే, ఆ పిల్లలు అభివృద్ధి చెందారు,

ఆ పిల్లలు వివాహములు చేసికొన్నారు,

తమ తండ్రి యొక్క రాజు ఇష్టప్రకారము ఆ స్థలమును ఆ పిల్లలు స్వంతము చేసికొన్నారు.

ఒక ధాన్యపు పడికి, పొలంనుండి వచ్చిన పంటకు అనుగుణంగా కప్‌బోర్డులలో ఖాళీగా వున్న పాత్రలను ఆహారముతో నింపారు.

ఇండ్లలో మరియు తమ పొలములలో నుంచగా,

ఆ కాలమునకు అనుగుణంగా మంచు పడుతుండగా అనేక భూములను దున్నుచున్నారు.

చావుద్వారా పూర్తి కాకుండావున్న, ఒక పొలమునకు చేయు సేవకు వుండవలసిన కృతజ్ఞతను, ఒక అభిమాని గుర్తుచేసికొంటున్నాడు.

తన చేతిలో త్రిప్పుటకు వీలైన ఒక ఖడ్గమును కలిగియున్న వానికి గల సేవా సంబంధమైన నియమములను ఆ అభిమాని గౌరవిస్తున్నాడు.

ఆ ఖడ్గము త్రిప్పుచున్న ఆ వ్యక్తి, ఒక ఆజానుబాహుడు, బలము కలవాడు, అతడు తన గుండెలపై సిలువను ధరించుకొన్నాడు.

ఆ వ్యక్తి గౌరవముగల ఖడ్గధారి,

ఆ యుద్ధమునకు, కదలికలకు ఎంతో గౌరవము కట్టబెడుతున్నాడు.

ఎప్పుడు వెనుకకు తగ్గవలెనో తెలిసినవాడు,

ఎప్పుడు ముందుకు పోవలెనో తెలిసినవాడు,

ఆతడు నేలమీద సురక్షితంగా తన పాదములను ఎట్లు నిలుపవలెనో ఎరిగియున్నాడు.

ఆ కత్తిని ఝుళిపించువాడు రెండు చేతులతో త్రిప్పగల, యుద్ధ గొడ్డలిని గూర్చి ఆలోచన కలిగియుండాలి.

నిరాశలో నుండి వేసిన ఒక్కవేటు, మత్యు తుల్యముగా అయినది,

ఒక వ్యక్తి వెనుకకు తిరిగినప్పుడు భూమిమీదికి వేయబడినయట్టి గొడ్డలిని కలిగియుండాలి.

రెండు నెలలలో ఆ అభిమాని తన పరుపుమీద చనిపోయినట్లు,

అదే సంవత్సరములో ఆకురాలు కాలములో, అతడు చనిపోయినాడు.

ఆ కత్తి త్రిప్పువాడు చనిపోగా మిగిలిన అప్పును, ఆతని భార్యయైన ఆ విధవ తీర్చుటకు మనస్సు కలిగియుండదు.

ఆమె గౌరవముపోయినది గనుక నెమ్మదిగా ఆ విధవ తన సంపదను అమ్మవలసిన స్థితిని గ్రహించును.

కనుక సంబంధిత బంధములు పూర్తియయినవి,

ఒక చెట్టుకు వ్రేలాడదీయబడి తండ్రి మరియు సోదరుడు చనిపోగా,

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

చెడిపోయిన ఆ కుటుంబములో, ఆమె పినతండ్రి అన్యాయార్జిత విత్తము కల సంచులతో వెళ్ళిపోగా, అంతా మారిపోయినది.

ఆ బంగారము దొంగిలించబడుట అనునది ఆ కుటుంబ సభ్యుల మోసమనియు, దానివలన చాలాపెద్ద పన్నుగడ కలదని ఇతరులు అర్థం చేసుకొన్నారు. కుటుంబమంతయు దానిలో చిక్కుకొనియున్నారని గ్రహించబడినది.

ఆ కత్తి త్రిప్పువాని భార్యయైన విధవ తిరిగి పెళ్ళి చేసికొనగా,

సిలువ సమక్షంలో, ఆమె విశ్వాసమునకు లోబడి,

తనను ప్రేమిస్తున్న పెండ్లికుమారుని కొరకు ప్రమాణపూర్వకముగా,

ఏమాత్రము దోషములేని పెండ్లికుమారుడు, తన చేతులు వున్న విధంగానే యుండగా, ఆమె విశ్వాసము నవ్వినది.

విధవరాలి యొక్క పతనము కొరకు విరోధులు ప్రయత్నిస్తున్న కాలంలో,

వారు ఆమెను మట్టిలో కలపాలని అనుకొంటుండగా,

ఆమె తన బంధువుల వలన జరిగించినదని, ఆ మోసము జరిగిన దానికి కారణమని నమ్మారు.

ఆ కథ మరల చెప్పబడగా, సత్యములు హెచ్చు అయినవి.

సంవత్సరములు శతాబ్దములుగా మారుచుండగా, చరిత్రను కోల్పోతున్నది.

వివరములు వ్రాయుట యొక్కయు, దానిలోనున్న కుటుంబము యొక్కయు ఆనాటి రికార్డులతో నుండిన పత్రములు అగ్నితో కాల్చబడిన సమయం వస్తుంది.

# యువకుల అడుగుజాడలు

మనిషి జీవితంలో యవ్వనం అనునది ఆతని జీవితంలో రెండుసార్లు వస్తుంది.
అతడు నరుడుగా నుండగా మరియు అతడు నిత్యత్వంలో నుండగా.
అతడు జరుగుతున్న విషయములను అనుభవములోనికి తెచ్చును.
అతని దృష్టిలో యవ్వనం అంటే ఏమిటి,
యవ్వనం స్వభావరీత్యా, శక్తియుక్తులరీత్యా ఏమైయున్నది తెలిసికొనాలి.
అతడు కాంక్షిస్తున్న దానితో సరిపోల్చడానికి ఎక్కువ సామ్యములేకపోగా,

సంవత్సరములు జరుగుచుండగా వయసుకు తగిన పరిపక్వత నొందు చుండగా,

జీవితంలో అనేక పాఠములు నేర్చుకొని, కాలంతెచ్చే విషయాలను మించి తెలిసికొన్నవాడై యుండాలి.

మానవ యవ్వనకాలము అనునది, క్రొత్త విషయములను వెదకునది,

నేర్చుకొనే సమయము, సంపూర్ణత కొరకు అవుసరమైన మంచి ప్రవర్తన కారణము నిర్ణయించుట, గమ్యమును గురించి, అతని స్వంత నిర్ణయమును బట్టి యుండే ప్రతిఫలము తెలిసికొనునట్టి సమయము.

మనిషి యవ్వనములోనున్న అడుగుజాడలు, భారముగానుండవు,

అవి పాడుకావు, ద్రమ్ము శబ్దము తప్పుగా వినబడుటవలన అడుగులు తడబడవు.

కొన్నిసార్లు అవి గుండ్రముగా పడును, కొన్నిసార్లు అటుఇటు కాకుండా తిన్నగా పడును.

కొన్నిసార్లు విశ్రాంతి కొరకు ఆగవు, రాత్రియంతయు చురుకుగా నుండును,

తన యొక్క ఆత్మను నడిపించుటలో, జ్ఞానము తప్పినట్లు అనిపించును.

కొన్నిసార్లు అవి పడిపోవుటకు తడబడును, కొన్నిసార్లు శరీరమును ఇల్లుగా భావించి, విశ్రాంతి తీసికొనక యుండును.

ఆకాశంలో సూర్యుడు ఉదయించుటకు ఇంకను పైకి ఎక్కని పరిస్థితిని చూపును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

యవ్వనములోనున్న మనిషి పాదముద్రలు, అతనికి మాత్రమే ఉపయోగపడును.
మరియొకని వలన కలిగినవికావు, అతడు కోరుకొన్న మార్గముననే పోవునుగానీ సామాన్యులైన అందరికి కాదు.
అవి సాధారణంగా మనిషి యొక్క ఉచ్ఛస్థితికి సంబంధించి యుండును,
అవి అందరికి సంబంధించిన కారణము కలిగి యుండును,
సామాన్యమైన గమ్యమును కలిగి యుండును,
ప్రారంభములోకల ప్రయోజనములు సామాన్యమైనవియైయుండి, కాల క్రమంలో అలవాట్లుగా నగును. అంతరంగము యొక్క ప్రభావము లేకుండా శరీరము ప్రకారము నడచును.
మనిషి యవ్వనపు అడుగుజాడలు, ఆతడు వెనుకచూపు కలిగియుండు నట్టివి.
ఒక ఖచ్చితమైన విలువ కలిగినవి, చీకటినుండి వెలుగులోనికి నడచు నట్టివి,
అవి సాధారణంగా పరీక్షింపదగినవి, ఎవరికైనను, వెంబడించు వారికి, ముందువెళ్ళుచున్న వారికి కూడా పరీక్షింపదగినవి.
అవి చాలా లోతైన అనుభవము కలవి, నిశ్చయత కలిగి పాదముద్రగా నుండవలెను.
దానిని గ్రహించుటకు కష్టమైనదిగా నుండరాదు.
ఇతరులు దానిని తుడిచివేయగలుగునట్లు, ఇతరులు కఠినంగా నడచుటకు వీలుగా,
అవి ఒక మోకుతో కట్టబడి, దారిలో అవి చలించిపోకుండా వుండునట్లు,
ఎక్కడికి వెళ్తున్నది తెలియని స్థానమునకు నడచిపోకుండా కట్టబడి యుండును.
అవి ప్రోత్సాహమునకు మార్గముగా,
అనుకరించుటకు తగినవిగా,
సంప్రదించుటకు వీలైనవిగా చూపించును.
తన యొక్క ప్రేమ గల దేవుని సమక్షమునకు అవకాశము కలిగించు నవిగా ఉండును.
యౌవనములోనున్న మనుష్యుని అడుగుజాడలు, అతడు ఇంతకుముందు నడచిన మార్గములో నమోదు కలిగియుండవలెను.
ఆతని అంతరంగము పోషింపబడిన స్థలములో,
అతని ఆత్మ మెరుస్తున్న పాలిష్‌ను పొందిన స్థానములో,
అతని శరీరము ఘనుడైన దేవుని ఆలయముగా వచ్చిన స్థలము,
అతని నైపుణ్యము,
అతని సాన్నిహిత్యము, అనువాటికి, రాజ్యమునకు సంబంధించిన తాళపు చెవులకువున్న సాన్నిహిత్యము అనునవి, ఆతనికి ప్రేమగల దేవుని యెడలగల ప్రేమను తెలుపును.

# ప్రభువు యొక్క వెబ్‌సైటు (చెప్పచున్నది)

మనిషి జీవితములోనికి ఈ వెబ్‌సైట్ స్వాతంత్ర్యమును ప్రవేశపెట్టును.

మనిషితో మాట్లాడుటకు కావలసిన వాక్కులను సిద్ధపరచును,

త్వరలో రానున్న వాక్కులు, త్వరలో ప్రణాళికాబద్ధంగానుండు వాక్కులు,

ఆనాటి పరిస్థితులను బట్టి, చూపింపబడునట్టి విషయములను కలిగియుండును.

ప్రభువుయొక్క వెబ్‌సైటు అనునది, అంతరంగమునకు పోషణకొరకు కావలసిన వాక్కులను, దాని వెలగా ఇవ్వబడును.

ఆత్మను పరిశీలించుటకు, శరీరమును కాపాడుటకు అవి పనికివచ్చును.

అది, జయశీలుడైన దేవుని కలిగియుండని వారికి,

ప్రేమామయుడైన దేవుని కలిగియుండని వారికి,

మనిషి పాపములు క్షమించునట్టి దేవుని కలిగియుండని వారికొరకునై యున్నది.

కృపగల దేవుని గూర్చిన తలంపులేనివారు,

ప్రాణమును హరించుటను ఆపగల దేవుని తలంపును కలిగి యుండనివారు,

శాంతి సమాధానకర్తయగు దేవుని తలంపులేనివారికొరకు ఈ వెబ్‌సైట్ శ్రద్ధ కలిగియుండును.

తమ దేవుడు జవాబివ్వని వాడుగాను, శ్రద్ధచూపనివాడుగాను,

ఇతరులను తమనువలె ప్రేమించునట్లు తలంచనివారికి బోధించని వాడుగాను తమ దేవుడున్నట్లు తెలిసికొన్నవారికి ఉపయోగకరంగా ఉండును.

ఒక క్రొత్త నిబంధనను తెచ్చుటకు శ్రమపడిన దేవునిగూర్చి,

పాతవి సిలువమీద తొలగించిన దేవునిగూర్చి బోధించిన దేవునిగూర్చి,

లోబడి ఒక త్యాగమును చేసిన దేవుని, అంతేగాక

కంటికి కన్ను అను విధానము, పరలోక ద్వారమును తెరవదనియు,

ఆత్మను కదలించదనియు, సమాధినుండి అంతరంగము ఎత్తి పట్టుకొన దనియు ఎరిగించిన దేవుని గూర్చి తెలుపును.

కంటికి కన్ను అనునది, దేవునిచేత కోరబడిన స్వాస్థ్యము.

## ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

దేవుని కొరకు మాత్రమే ప్రత్యేకించబడినది,
ఆయన కొరకు మాత్రమే పూర్తిగా ఉపయోగించబడునది,
పగ తీర్చునట్టి స్వాస్థ్యము, మనిషికి అప్పగించబడనిది అంతేగాక అతని అజమాయిషీలో నుంచబడనిది అయిన స్వాస్థ్యమును చూపును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ అనునది, తాను కలుగజేసికొనునట్టి దేవుని ఆశీర్వాదము లిచ్చు దేవుని, స్వస్థపరచునట్టి దేవుని, విడుదలనిచ్చు దేవుని,
మనిషికి వరములిచ్చు దేవుని గురించి చెప్పును.
అద్భుతములు చేయు దేవునిగూర్చి,
తాను నివసించియుండు ఆలయముగా మనిషి శరీరము మార్చగల దేవుని గూర్చియు,
వారు కోరినట్లు వారి జీవితములలో అస్థిత్వము కలిగియుండు దేవుణ్ణి ఆవిధంగా ఒప్పుదల కలిగిన వారికి, అంగీకరించినట్లుగా వారితో నుండునట్టి వాడును,
వారి అంతరంగములపై ప్రేమగల దేవుని సార్వభౌమత్వము కలిగినవారు,
వారి ఆత్మలపై, వారి శరీరములపైనను అధికారము కలిగి యుండినవారు,
సమస్త నీతిమత్వమును వారి అంతరంగములపై అధికారము కలిగి యుండునట్లు మనకు తెలుపుచున్నది.
అది రక్షణకు అది యొక బలమైన స్థంభమై యున్నది.
పాపక్షమాపణకు ఒక ద్వారము,
ఒక పవిత్రతకు సంబంధించిన వెలుగునై యున్నది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ సిద్ధపడుటకు సంతోషించును,
సిలువను అంగీకరించుటకు ప్రోత్సహించును,
శాంతి సమాధానములుకల ఒక క్రొత్త జీవితమును తగిన అవకాశమును ఎరుకపరచు పిలుపులు కలిగియుండును.
మనిషి యొక్క తప్పు ప్రవర్తన మీద అడుగువేయును,
హింసాత్మకమైన అబద్ధములమీదను,
తన్ను ప్రేమించు దేవుని నుండి వేరుపరచునట్టి ఆటంకయుతమైన చట్టముల నుండి మనిషిని వేరుచేయుటకు అడుగు ముందుకు వేయును.

# గుర్తింపు కలిగిన ఇంగ్లీషువారి బంగారము (3)

అనేక తరాలుగా వున్న ఇంగ్లీషువారి బంగారము మనిషి దృష్టిలో పడినది.

అనేక యుగాలుగానున్న ఆ బంగారమును మనిషి లాగివేసికొన్నాడు.

అది కనబడగానే దానిని లాగివేశాడు,

గుర్తింపబడిన చోటనే తీసివేయబడినది,

ఒక ప్రార్థనతో దానిని లాగివేశారు,

మనిషి దృష్టికి కనబడకుండా దాచబడినది,

అందుచేత అది గతంలో ఎలావున్నది, ఇప్పుడు ఎలావున్నది గమనించాలి.

జరిగిపోయిన సంవత్సరాల బాగును గురించి సాక్ష్యమునిచ్చును.

చరిత్రలో వెలుగుగానుండుటకు అది తన అధికారమును అడుగవచ్చును.

దేవుని చరిత్ర వెలుగులో అది నిలబడుటకు అధికారమును అడుగవచ్చును.

కొద్ది అధికారములు కలిగినవారు, ఇంగ్లీషు వారి బంగారమును చూడలేదు,

క్రుళ్ళిపోయి ఎండిపోయిన దానిని ఖండించువారు చూడలేదు,

ఆహారము చేసేవారిచేత,

ముఖముమీద కోపంగా చూపించబడినప్పుడు ఒకడు కనికర పడవలెను,

ఇవ్వబడిన ఒప్పుదల ప్రకారము,

దాని యాసీస్సులకొరకు పైకివచ్చును, దాని వివరములు మదింపు కొరకు పైకివచ్చినది.

అనేక యుగాలుగా వున్న బంగారు ఇప్పుడు బయట పడినది.

అది కనబడునప్పుడు,

మనిషి తనయొక్క ఆశను తగ్గించుకొనునప్పుడు,

గతంలోనున్న కాలపట్టికయొక్క పత్రములలోనికి ఒక సూదిని గ్రుచ్చి, వారి భేదములను వ్రాసియుంచారు.

రాచరికపు డిక్రీ గురించి విని, దానితో సంబంధము కలిగియున్న కొందరు ఆలోచనపరుల చేత, విభేదముల వరుస అకస్మాత్తుగా ఆగిపోవును.

ఆ విషయమును గురించి ఆలోచించువారి యొక్క ప్రణాళికను పోలిన దానిని వారు పొందలేదు.

అందుచేత బాధపడుతున్న బంధువులు తమ పన్నుగడను దాచడానికి ప్రయత్నించారు.

ఆ విధవరాలి రాత్రి భోజనములో విషప్రయోగము అనునది మార్చబడినది.

ఆమె యొక్క అమాయకత్వము చాలామంది చేత పొగడబడినది.

కేవలము ఏడు సంవత్సరముల వ్యవధిలో ఆమె అదృష్టము మారినది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఆమె తన భర్త చేయిపట్టుకొని యుండుటచేత ఆమె ఆ భూమికి హక్కుదారు రాలయినది.

ఆమె భర్త పెద్దమనిషి అతనికి భయపడుటకు అవుసరము లేదు,

అందుచేత వారి ప్రథమ సంతానము కళ్ళనిండా సంతోష బాష్పములు నిండాయి.

అతడు మంచిగా తగుకాలము బ్రతికాడు, ఆతడు తన 50వ పడిలో ఉపయోగపడే మనిషిగా, మంచి సలహాను ఎరిగిన ఒక మనిషిగా, ఆతడు కూడా మంచి సలహాను ఇవ్వగలిగినవాడుగా నుండి,

కత్తిని త్రిప్పగల వ్యక్తియొక్క భార్యయైన ఆ విధవ, తన రక్తపు బంధుత్వమును పూరించుచున్నది.

ఆతని యొక్క విధవ, హక్కుదారురాలయిన విధవ, ఆ ప్రాంతపు మహిళ, ఆ మైదానభాగంలో ఆడుకొనగలుగునట్లు ఆమె మనుమలు, మనుమరాళ్ళు బ్రతికియున్నారు.

వారు తమ సోదరులయొద్దకుపోతారు,

యుద్ధ తంత్రము నేర్చుకొని, ఆ మనుమళ్ళు బ్రతికియుండిరి.

ఆమె చుట్టూర వారు ప్రోగుపడుటను చూచి,

ఆమె తన యొక్క వారసత్వపు నింపుదలను గమనించగలదు.

ఆమె ఎరిగిన లేక ఆమె ప్రేమించిన వారి హృదయములో నిండుటకు తగియున్నవి.

ఇట్టివారు హాజరయిరి, ఇంగ్లండు తీరములకు లోబడియుండు, నా సంఘములో వారు చేరారు.

ఇక్కడ లాటిన్‌భాష వినబడును, వారికి అవుసరమైనప్పుడు లాటిన్ మాట్లాడారు.

నా శుభవార్తను నేర్చుకొన్నారు,

ఒక రోమను చక్రవర్తి నుండి తేబడిన సువార్తను వారు నేర్చుకొన్నారు.

ఆ ప్రాంతపు స్త్రీ, చూచి, ముట్టుకొని, ప్రార్థించి, మరల ప్రార్థించి, తన కన్నీటిని కార్చి, నిజంగా ఆమె ప్రార్థించింది.

## దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు

ఘనత కలిగిన బంగారు సిలువ, ఆమె యుక్తవయసులో చివరి రోజులలో గుర్తుంచుకొనదగిన గౌరవము కలిగియుండినప్పుడు, చూచినది.

బంగారము కల పినతండ్రి, అవమానకరమైన స్థితిలోని బంగారు పనివాడు, కేవలం బట్టలు తీసికొని మార్గము వెంబడి తప్పించుకొనిపోయాడు.

తన పెద్దకుటుంబాన్ని సంప్రదించలేదు, పొరబాట్లు అంగీకరించలేదు.

కొలది క్షణాలలో అతడు చరిత్రలోనికి మాయమయ్యాడు,

అతని ఆత్మను పరీక్షించిన దీపము అతని ప్రవర్తనను వెలుగులోనికి తెచ్చినది.

ఇంగ్లండులోనున్న వారికి ఆతని సమాధిని గురించి వివరాలు ఎన్నటికి తెలియలేదు.

ఆ బంగారముయొక్క బాబాయి, ఆతని చిన్నతనము గురించి జ్ఞాపకాలు వినలేదు.

ఆ తోడేళ్ళ అరుపులు, ఎలుగుబంట్ల శబ్దములు, ఆ ఇంగ్లీషు దేశపు అరణ్యములలో ఏమాత్రము వినబడలేదు.

బంగారు పరికరములను గురించిన విషయములు కలవు,

దొంగతనము జరిగిన సమయములో కనబడకుండా పోయిన వాటితో సరిపోలునట్టివి కొన్ని కనబడినవి.

శాగ్జాన్ భూములలోనున్న జర్మనీకి సంబంధించిన జాతివారిలో ఉపయోగించబడుచున్నవి కనబడినవి.

ఆ రిపోర్టును గురించి ఎన్నడూ పరిశీలించలేదు,

తమదేనని ఆ బంగారమును గురించి మాట్లాడిన వారి ఎదుటికి ఆ బంగారపు పనిని గురించిన వివరములు రాలేదు.

అందుచేత దేవుని బంగారము ఆయన చేతిలోనుండి మనుష్యుని చేతిలోనికి వచ్చింది.

కనుక శాశ్వతమైన దేవుని బంగారము మనుష్యుల జీవితములలో కనబడుచుండును.

అందు దేవుని బంగారము, ఒక హృదయముయొక్క పరిస్థితిని, ఒక హృదయపు సంపదను తెలియజేయును.

నమ్మకముతో నుండి పొందవలసినది వారి బుద్ధిహీనతవలన, ఉన్నత స్థానమును పొందుటకు ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది.

# ప్రభువు యొక్క వెబ్‌సైటు (సేవ చేయును)

ప్రభువు యొక్క ప్రజలకు, ప్రభువు ఉపదేశమును అందించుటకు ప్రభువుయొక్క వెబ్‌సైటు ఉన్నది.

తమ ఉద్దేశములను వివాదము ద్వారా పరిష్కరించుకొనవచ్చును అని నమ్మువారికి ఉపదేశము ద్వారా సేవ చేయుటకు ఈ వెబ్‌సైటు ఉన్నది.

ఎల్లప్పుడు హింసాయుత మార్గములలోనుండి తమ మార్గములలో నిలబడని వారికి ఉపదేశించుటకు ఉన్నది.

బ్యాంకులలో ధనము మూలుగుచున్నవారికి, ఈ వెబ్‌సైటు ఉపదేశించును క్రమము అవుసరమైనప్పుడు, క్రమమును మార్చును,

మొదటివారు కడపటివారగుదురు,
చివరివారు మొదటివారగుదురు,
అవుసరమైనప్పుడు వారివారి శ్రేణులలో మార్పులు జరుగును,
కఠిన మనస్కులు అవకాశము పొందుదురు,
స్వార్థపరులు ప్రయోజనము పొందుదురు,

బలహీనమైన మనస్సు, చలితమైన ఆలోచనా సరళి కలిగినవారు వెనుకకు పంపబడుదురు.

క్రమము అవుసరమైనప్పుడు, వరుసగా మారుటవలన ప్రయోజనము లేదని ప్రభువుయొక్క దూతలు నిర్ణయాత్మకంగా తెలుపుదురు.

ప్రభువుయొక్క వెబ్‌సైట్ ప్రజలకు బోధించుటకు,

వారి బ్యాంకులలోనున్న సొమ్ము ఇతరుల అధీనములోనున్నవారికి,

మార్కెటు స్థలములలో పూర్తిగా ఉపయోగమునకు తమ డబ్బును పెట్టిన వారికి,

వేరొక దేశములో పెట్టుబడిగా పెట్టిన వారికి,

తమ అవుసరములకు మించి విస్తారముగా కలవారికి,

వారు దానిని పరిశీలించుటకు అనువుగాని మొత్తములలో కలవారికి,

తమ జీవితకాలములో ఖర్చు చేయుటకు అవుసరమైన దానిని మించియున్న వారికి,

బోధించుటకు ప్రభువుయొక్క వెబ్‌సైట్ ఉపయోగపడును.

తమ అక్కౌంటులలోనున్న మొత్తమును విడదీయగా వచ్చిన భాగములను,

బ్యాంకులలో విస్తరించియున్న అక్కౌంటులను,

విదేశములలో పెట్టుబడికి పన్నులేకుండా వుండు మొత్తము కలవారిని,

అట్టి వారందరిని దేవుడు చూచి, గేలిచేయుట చేత, బలహీనులైన వారికి బోధించుటకు అది ఉన్నది.

దీనికి తుది ఏమిటి అని తెలియని పరిస్థితులలో,

దూరప్రాంతములో ఒకానొక స్థలములో అదృష్టమును సంపాదించుట ప్రతివారికి ఆనందము కలుగునట్లు అదృష్టము కొరకు ఎదురుచూచుట, లాభమును పెంచుటకు,

ఒకసారి పైకి ఎగురు సమయము, ఒక గోడమీదికి ఎగురుటకు పట్టుకాలము,

వెలుగులోనికి వచ్చినప్పుడు కలుగు మెప్పు, ఇట్టి వాటిని ఒక గొప్ప కారణమునకు బహుమతిగా నిచ్చుటకు నీతిమత్వము కొరకు భద్రపరచుదురు.

ఒక ఆత్మ అంతరంగములో మార్పులేకుండా వుండుటచేత అది రక్షింపబడును.

తన జీవితములో ప్రేమగల దేవుని కార్యమును, ఆ వ్యక్తి చూడగలడు,

పాప విముక్తి పొందిన వారికి కావలసిన సౌకర్యము అచ్చటనే యుండును.

కృపవలన నెమ్మదిగా వచ్చునట్టి పదియవ భాగమును ప్రభువుయొక్క వెబ్‌సైట్ ఎరుగును.

ముందుగానే సంబంధిత పనిని పూర్తిచేయునట్టి విధమైన పదియవ భాగమును ఎరుగును.

దేవునికి ఇచ్చునట్టి దశమభాగమునకు సరియైనదిగా నుండని దశమభాగముగా అది ఉండును.

హృదయపూర్వకముగా ఇచ్చునట్టి బహుమతిని గురించి ప్రభువుయొక్క వెబ్‌సైటుకు తెలియును.

బ్యాంకు బ్యాలన్సును తగ్గిపోవునట్లు చేయనట్టి, ఒక ప్రోత్సాహక బహుమతిని,

బలహీనుడైన వాని విశ్వాసమును తిరిగి ఉదయింపజేయునట్టి బహుమతి,

ఇబ్బందిపడునట్టి అంగవైకల్యము గలవారు, మనస్ఫూర్తిగా జరుగు గాయమునుండి,

శరీరముయొక్క బలహీనతనుండి, ఒక పాడు అయిన ఆత్మ, నిర్లక్ష్యమునకు గురియయిన ఒక అంతరంగము కలిగి, దారికి ఒకవైపున మాత్రమే నిలబడి అవతలివైపున పోతున్నవారిని పిలువగలిగే స్థితిని ఎరుగును.

బాధ పడకుండా చెక్కును ఇస్తున్న వారిని అనగా జాగ్రత్తగా ఇచ్చే విధవరాలి శక్తిని బట్టి, ఇవ్వబడే మొత్తమును ఎరుగును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఒక్కొక్కరి హృదయముననుసరించి, వారు కాంక్షిస్తున్న బహుమతిని బట్టి, హృదయములో నిర్ణయించుకొనిన దానినిబట్టి, అట్టివాటిని దీవించును.
సహాయము కొరకు అర్థించు వారిని బట్టి ప్రభువుయొక్క వెబ్‌సైట్ ఎరుగును.
తమను దీవించుమని అడిగే హస్తము, తమపట్ల దయచూపుమని అడిగే వారిని,
అడుగుకొనడానికి కావలసిన శబ్దములేని వారిని,
పడిపోయిన రొట్టెముక్కలను ఏరుకొనుటకు అవకాశముగల భోజనపుబల్ల లేనివారిని,

చాలా తక్కువ నీరు కలిగి, చాలాతక్కువ ఆహారము కలిగి, తమయొద్ద ఇవ్వడానికి తగిన పానీయములేని వారిని,

తీసికొనడానికి కావలసిన ఆహారపు గిన్నెలేని వారిని,

రాత్రియందు తన శరీరమును వాల్చి విశ్రాంతి తీసికొనుటకు కావలసిన పడకలేని వారిని, ఎరుగును.

తన ప్రజలయొక్క సంపదను ప్రేమమయుడైన దేవుడు ఎరుగును,

తమ పొలములలోని సంపదను, వారు ఉండుటకు, బ్రతుకుటకు, అలాగే ఇతరులకిచ్చుటకు వారికి గల సంపద నెరుగును.

త్యాగమూర్తియంయిన ప్రేమగల దేవుడు, తన కళ్ళలో నీళ్ళు కలిగియున్నాడు.

తాను వ్యతిరేకించని, స్వయంగా తాను వ్యతిరేకించని పనులలోనున్న వారిని చూచి కన్నీళ్ళు నింపుకొంటున్నాడు.

ప్రేమగల దేవుడు, పాపులను వారి కష్టములనుండి రక్షించుట ఎట్టిటో ఎరిగియున్నాడు.

వారిని వెలుగులోనికి నడిపించుట ఎట్టిదో ఎరుగును.

ఒక పాడయిపోయిన అంతరంగము కలిగి తప్పిపోయిన ఆత్మయొక్క విలువను, రక్షకుడును, ప్రేమామయుడును అయిన దేవుడు ఎరుగును.

తన ఇష్టము వచ్చినట్లు ప్రవర్తించుటవలన ఏమి పోగొట్టుకొంటున్నాడో ఆ మనిషి ఎరిగినట్లయితే, ఒక మృదువైన కరస్పర్శతో, ఆలోచనను స్థిరపరచగలిగేదిగా నున్న సంచి, ఈనాడు సంతోషము కలిగించదు, ఆ సంచియొక్క స్వంతదారునికి అర్థం కాదు.

దానిని కనుగొనడానికి అతడు ప్రయత్నించదు, దాచబడిన సంపదను ఎలా పొందాలి.

**దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు**

చనిపోయిన తరువాత, అగ్ని పరీక్ష అనంతరము, ఒక గొప్ప జీవవస్త్రమును కలిగి నిలబడ గలుగుటకు, తనయొక్క సాక్ష్యములచేత ప్రకాశవంతంగా అలంకరించబడి యుండునను సత్యమును గ్రహించుటలేదు.

అవుసరములోనున్న వారి హృదయములలోనున్న సాక్ష్యములు,
నిరాశలో మునిగియుండినవారు, విడిచిపెట్టబడినవారుగానున్నవారు,
వారిని తిరిగి తమ పాదములమీద నిలబెట్టగలుగునట్టి,
సమీప భవిష్యత్తులోనే నిరాశను పోగొట్టి ధైర్యము కలిగించనట్టిది,
అంతరంగములోనుండి నమ్మకము తొలగింపబడియుండగా,
ఆత్మలో అట్టిది లేకుండా నుండునట్లు వారి హృదయములు నిండి యుండును,

ఒక వస్త్రముకొరకు, అనగా ఒక కిరీటమును కలిగిన వారికి ధరింప జేయుటకు, ఇలాంటివన్నియు, ఘనత కలిగిన ఆభరణములుగానుండును,

ఒక మనిషి తాను సంపాదించిన సంపదను బట్టి తీర్పుతీర్చబడడు,

ఒక బ్యాంకు ఖాతావలననూ కాదుగానీ తనయొద్ద అదనంగా మిగిలియున్న దానితో ఏమిచేశాడు అనే దానిమీద, తన సహోదరులకు దానిని ఏవిధంగా ఉపయోగించాడు అనే దానిమీద నాధారపడియుండును.

కృప ఏమాత్రములేని స్థానమునకు, మనస్సు త్రిప్పుకొననివాడు వివేకము కలవాడు ఇతరులపట్ల చూపబడిన దయనుబట్టియే మరల కృప చూపబడును.

ఆ దయను ఆపివేస్తే, అతనికి కూడా అది చూపబడదు.

ఒక వ్యక్తి కృపతో రోజు గడిపినట్లైతే, ఆతనికి అట్టి రికార్డే నిలిపి యుంచబడును.

అతడు అడిగిన కృప అతనికి చూపబడును.
దేవుణ్ణి నిర్లక్ష్యము చేస్తే అదే విషయము గుర్తుంచుకొనబడును.
దేవుణ్ణి వ్యతిరేకిస్తే అదికూడా మరచిపోబడదు,
దేవుణ్ణి తృణీకరిస్తే, ఆ మనిషికి ఆత్మలో స్థిరపడిన నిర్లక్ష్య భావమునుబట్టియే తగిన ప్రతిఫలముండును.

# ప్రభువుయొక్క వెబ్‌సైట్ (ఆహారపు మెతుకులు)

ఈనాడు నా వెబ్‌సైట్, దేవుని కాలనిర్ణయ పట్టికను బట్టిపోతున్నది.
నా చిత్తమునుబట్టి, మనిషియొక్క పరిస్థితులను అంగీకరిస్తున్నది.
ఈనాడు నా వెబ్‌సైట్, మనిషియొక్క అభిప్రాయమును పూర్తిచేయుట,
ఒక దర్శనమును పూర్తిచేయుట, సిద్ధపడుటను పూర్తిచేయుట జరుగుచున్నది.

పరలోకపు అంచులకు చేరుకొనుటకు మార్గమును, భూమి అంచులకు చేరుటకు మార్గమును, వెదకుచున్న అంతరంగములను, చేర్చుటకు, ఈనాడు నా వెబ్‌సైట్ సిద్ధంగా ఉంది.

ఈరోజు నా వెబ్‌సైట్ అనునది, దానిని సిద్ధపరచినవారికి కృతజ్ఞతచూపును,
దాని నిర్మాణమునకు జాగ్రత్తవహించు వారికి,
చేరవలసిన గమ్యస్థానమును చేరనుద్దేశము కలిగియుండు వారికి కృతజ్ఞత చూపును,
గౌరవ ప్రదమైన వారికి గౌరవమును,
ఆశ్చర్యపడు వారికి సాక్ష్యమును,
విశ్వాసముయొక్క సలహానుపాటించు వారిని ఆదరించును.

అవుసరతలోనున్న ప్రపంచమునకు ప్రకటించుటకు,
ఉపయోగించబడే మేజాబల్లమీద డబ్బించుటకును,
జీవాహారముతోపాటు జీవజలముకొరకు ఎదురుచూస్తున్న జనములను ఈ వెబ్‌సైట్ సిద్ధపరచును.

ప్రభువుయొక్క వెబ్‌సైట్ అనునది దూరతీరములనుండి వచ్చును,
అది పంపుతుంది, మరియు పొందుతుంది, సముద్రముల మీద విస్తరిస్తుంది,
పర్వతములన్నింటిని అధిగమించును.
అది దేవుని చేతిలో ఒక పనిముట్టు, పరలోకపు పనిముట్టు, శాంతిసాధనము, అయియున్నది.
అది సత్యముయొక్క మెతుకులను కలిగియుండును,
మనిషి అంతరంగమునకు ఆహారముగా పనికివచ్చు మెతుకులను,
అతని ఆత్మను ప్రభావితం చేయు ఆత్మకు ఆహారపు మెతుకులు కలిగియుండును.

ప్రభువు యొక్క మెతుకులు, ఆయా ప్రదేశములలో విరివిగా వాడబడును, ఆత్మ యొక్క ఆకలి సంతృప్తి పరచుగలదు, అంతరంగము యొక్క దాహమును తీర్చ గలుగుటకు సిద్ధముగా నున్నవి.

ప్రభువు యొక్క ఆహారపు మెతుకులు, మచ్చుకు ఇవ్వబడుటకు సిద్ధంగా ఉన్నవి,

వారివారి ఆసక్తినిబట్టి, తమయొద్దగల విషయమునుబట్టి,

దొరుకుటనుబట్టి, ప్రతిహృదయము యొక్క మదింపునుబట్టి, ప్రభువు యొక్క ఆహారపు మెతుకులు సిద్ధము.

ప్రభువు యొక్క ఆహారపు మెతుకులు భూమిని చుట్టివచ్చును,

ఆకలిగొన్నవారికి ఆహారము నిచ్చుటకు, అవుసరతను తీర్చుటకు,

ఎక్కువ ఆసక్తి కలిగినవారు వెదకుటకు, ఒక ప్రార్థనకు జవాబుగా నున్నవి.

ప్రభువు యొక్క ఆహారపు మెతుకులను గ్రహించువారు తెలివైనవారు,

వారి మార్గములో వచ్చిన దానిని గ్రహించువాడు తెలివిగలవాడు,

ప్రభువు యొక్క ఆహారపు మెతుకులను వృద్ధి చేయువాడు, భద్రపరచువాడు, ఎక్కువగా భావించువాడు తెలివైనవాడు.

తాము చూచిన మెతుకులను దాచుకొన్నవారు, తమ చేష్టలలో తెలివైనవారు.

ఆహారపు మెతుకులను దూరప్రాంతములకు వ్యాపింపజేయు రాయబారులు క్రియచేత తెలివైనవారు.

ప్రభువు యొక్క ఆహారమును ప్రోగుచేసి, రుచిచూసి, వాటిని పంచుకొనువారు తమ క్రియలో తెలివిగలవారు.

వాగ్దానములను నెరవేర్చు పనిలోనుండి, నా వాక్యములలోని ప్రవచనములను అర్థము చేసికొనగలుగువారు తమ పనిలో తెలివైనవారు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# గొఱ్ఱెపిల్ల జీవగ్రంథము

గొఱ్ఱెపిల్ల జీవగ్రంథము శాశ్వతంగా ఉండును.

ధర్మశాస్త్రకాలములో, కృపాయుగములోను ఉండును.

ప్రతి నామమునకు అది ముఖ్యమైన సూచికయైయున్నది.

ఒక పేరు వ్రాయబడినప్పుడు దానిని పొందుపరచును.

సహాయము కొరకు పైకివచ్చిన పేరును రికార్డు చేయును.

తెల్లని రాతిమీద వ్రాయబడిన పేరు మాసిపోవునప్పుడు, ఆ క్రొత్తపేరు కన్పించనప్పుడు దానిని పొందుపరచును.

వ్రాయబడిన ప్రతినామమును ధృవపరచును, పరిశీలించును మరియు సాక్షీకరించును.

అంతరంగము కొరకు రికార్డు చేయబడిన సమస్తమునకు అవకాశము గల సూచికను కలిగియుండును.

ఆత్మ మరియు శరీరములకు సంబంధించి, ప్రత్యక్షతకు వచ్చునట్టి సందర్భములో మనుష్యులుగా తనువు చాలించువరకు అవకాశము కలిగియుండును.

అది మనుష్యునికి తెలియకుండా దాచిపెట్టినదికాదు.

అది ఆశ్చర్యమును కలిగించేదిగా కనబడకూడదు.

అక్కడ చూస్తున్న వారి జ్ఞాపకాలను గూర్చి చెప్పవలసిన అవుసరత లేదు.

అన్నింటిని చూచుట ద్వారా గుర్తు చేసికొనిన వాటిని వ్యతిరేకించ వలసినది లేదు.

తెరచబడే నోటిని అది మూసివేయును,

ప్రథమంగా మార్గములోపోతున్న వాటిని ఆపును,

సంబంధముగల పనుల కదలికకు సంబంధించి కారణములను వాటి విలువను కనుగొనును.

దానిలో వ్రాయుబడిన పేరులు గలవారి యొక్క స్వేచ్ఛాయుత కార్యకలాపముల వేగమును గొఱ్ఱెపిల్ల జీవగ్రంథము కలిగియున్నది.

గొఱ్ఱెపిల్ల జీవగ్రంథము, కృపాయుగము పూర్తియగువరకు, ప్రతి సమాధిని నింపుట ద్వారా, సంబంధిత పేర్లను వ్రాయుదురు.

ఇప్పుడు ఆత్మ, అంతరంగమును మించియున్నట్లయితే, ఆ పుస్తకములో నున్న ఒక అంశమును కన్పించకుండా చేయునది ఈ గ్రంథము.

శరీరము స్వేచ్ఛకొరకు తన ప్రవర్తనలో చూపుతున్న మార్పుకు తగిన గౌరవము, ఒకప్పుడు హృదయములో స్థిరపరచబడినట్టి సత్యమును వ్యతిరేకించునప్పుడు స్థిరముగా నుండును.

వారు మారుమనస్సు లేనివారుగాను, వారి నోటినుండి వచ్చినమాటలు,

వారు చేసిన పనుల కొరకు,

రాబోయే కాలంలో జరిగే ఫలితములను పట్టించుకొనకుండా,

ప్రతి హృదయముయొక్క స్వేచ్ఛాయుత ఆలోచనలయొక్కయు మార్పుకొరకు ప్రయత్నించును.

ఒకప్పుడు అంగీకరించి ఒప్పుకొన్నప్పటికీ, ఈనాడు అది మారిపోయినది అని చూపబడి, వారు తిరిగి ఒప్పుదలకు రానిసమయంలో, అది గొఱ్ఱెపిల్ల జీవ గ్రంథములో ఒక పేరును సంపాదించుకొన్నది.

తమ ఆకలిని తృప్తిపరచుకొనుటకు ప్రపంచములో తిరుగుచున్నట్టి వారు, చాలా దూరంనుండి తిరుగాడుచు, తిరిగిరానివారు, ముందుపోతున్న దీపమును బట్టి ఇంటికి వెళ్ళేమార్గమునకు రానివారిని గురించి వ్రాయబడును.

దేవదూతల కన్నీటిని నిర్లక్ష్యముచేసి, కుటుంబముయొక్క కన్నీటిని మరచి, నిరాశా నిస్పృహలతో కూడిన ప్రార్థనలను మరచి, వారికి ఒక నదియొద్దన ఒక ప్రాణరక్షణ నావను తెచ్చినదిగాను,

గాలి అనుకూలంగానుండినప్పుడు, ఒక తెప్పను తెచ్చునట్టి స్థితిని మరతురు, వారు సజీవమైన జలములను నిర్లక్ష్యము చేసి, జీవితంలో చాటుగా నుండు మురికి కాలువల నుండి దాహము తీర్చుకొను తలంపు కలిగిన వారిని గమనించును.

ఏమిటి, ఎప్పుడు, ఎలా సహాయాన్ని నిరాకరించారు,

కాలము చూపే ఇసుక, అనునది, క్రింది పాత్రలోనికిపోయి, ఖాళీ అయిపోయిన సమయంలో సహాయ నిరాకరణ ఎలా జరిగిందో తెలుపగలదు.

గొఱ్ఱెపిల్ల జీవగ్రంథము మనిషికి చాలా ప్రాముఖ్యమైనది.

తన దేవుని సన్నిధిలో అతని ప్రత్యక్షతను అతడెట్లు చూచెనో రికార్డు చేయును,

మనిషి ఈ విషయమును వ్యతిరేకించలేనిదిగానున్నది.

గొఱ్ఱెపిల్ల జీవగ్రంథము ఒక బంగారు లేఖనమైయున్నది,

మనిషికి తన దేవునితో గల సంబంధమును రికార్డు చేయును,

మనిషి యొక్క ప్రతి విషయములోను ప్రేమగల దేవుడు ఏవిధంగా కలుగచేసికొంటాడో అనే విషయాన్ని పొందుపరచును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# ఈనాడు

ఈనాడు, ప్రభువైన యేసునైన నేను,

ప్రపంచమునకు వెలుగైయున్న నేను,

పరిశుద్ధాత్మను అనుగ్రహించువాడనైన నేను,

తండ్రి చిత్తమును నెరవేర్చువాడనైన నేను,

మనిషి నివసించు ప్రాంతములకు, ఆ ప్రాంతములలో నివసించు వారికి, ప్రేమా మయుడైన దేవుని యొక్క జ్ఞానము కొరకు ఆకలిగొని మనిషియొక్క మర్త్య జీవితముతో ముడివడియున్న దేవుని గురించిన ఆకలి కలిగియున్న వారికి ఈ సందేశమును తెచ్చుచున్నాను.

ఈ భూమి మీదికి, పాపక్షమాపణ, సమాధానము, రక్షణ ఈనాడే రానిమ్ము.

ఈనాడు నీ హృదయము ప్రేమమయుడగు దేవుని వైపుకు ఆకర్షింపబడనిమ్ము,

గతంలో చెప్పిన, ఆచరణలో పెట్టిన, నిబంధన చేసినవాడు వర్తమానంలో, భవిష్యత్తులో కూడా తాను మాట్లాడిన లేక లేఖనములలో తెలిపి ఒడంబడిన దేవుని వైపునకు నీ హృదయము తెరువబడనిమ్ము.

నీ ప్రియమైన దేవుడు, తాను లిఖించిన వాక్యమును,

ఈనాడే స్థిరపరచును,

గతంలోవలెనే ఆయన నిలబడియుండును,

వర్తమానంలో, మరియు శాశ్వతకాలం వరకు ఏమీ మార్పులేకుండా నిలబడును,

భూమిమీద నివసించు వారందరితో శాశ్వత సంబంధమును కలిగి,

ఈ సృష్టియంతటిని చేసిన దేవుడు,

శాశ్వతంగా వుండు దేవునితో మంచి సంబంధము కలిగి, వాగ్దాన నిబంధన కలిగి,

దీపము తన ముందు కలిగి, ప్రయాణిస్తున్న ప్రయాణములో,
దేవుని సహవాసము,
ఆయన అంతరంగము యొక్క సలహాను,
శాశ్వతమైన అస్థిత్వము కలిగి ఒక దేవాలయముగా మారుటకు,
అతని కొరకు ఒక స్థానమును సిద్ధపరచని తన దేవుని సముఖంలో నుండుటకు సిద్ధపడుచున్నాడు.

దేవుని మార్గములు ఘనమైనవి,
ఆయన ఓరిమి,
ఆయన ప్రేమ, ఆయన కలిగించుమేళ్ళు ఆయన ఆక్రమించు స్థానము,
ఇతర దేవుళ్ళ నామములకంటే ఘనమైన నామమును అయియున్నది.

ఈనాడు,
యేసు ప్రభువైన నేను, చెప్పునదేమనగా మనిషి తన కాలము సమీపించినది అని గ్రహించాలి.
అలసత్వముయొక్క గుంటలోనుండి, అబద్ధపు ప్రవక్తలు అరుస్తుండగా, దానిలో జ్ఞానము కలవారు పడకుందురుగాక,
సమయముండగానే వారు తమ స్థితినిగురించి గ్రహించి వెలుగు నొందుదురుగాక. అవగాహన కలిగినవాడు, తిరిగి ఆలోచించి, పశ్చాత్తాపపడి, ఒప్పుకొని యుండును గాక.
జ్ఞానము కలవాడు అర్థముచేసికొనునుగాక, జ్ఞానములేనివాడు మూర్ఖుడుగానుండకపోవునుగాక,
జ్ఞానము కలవాడు ప్రభువుయొక్క అడుగు జాడలమార్గమును వెంబడించి,
సిలువ యొక్క కృపకొరకు, మరియు జీవజలము కొరకైన కాంక్ష కలిగియుండునుగాక.

# దేవుని కార్యకలాపములు

మనుష్యుని ఇహలోక జీవితములో, దేవుడు తన చిత్తము నెరవేర్చుట అనునది, వైవిధ్యము కలిగియుండును.

ఈ లోకజీవితములో మనుష్యునిపట్ల బహిర్గతము చేయబడు దేవునికి సంబంధించిన ఆరోపణలు ఏవిధంగా, ఎప్పుడు, ఎందుకు, ఎలా చూపబడతాయో అను దైవశాసనములు నిబ్బరంగా ఉంటాయి.

మనిషితో దగ్గర సంబంధములు స్థాపించుటలో, మనిషిపట్ల నిశ్చయమైన అవకాశములు, ఆతని జీవితములో చూపబడును.

దేవుని లేఖనములు, దేవుడు మాట్లాడిన ఆయన వాక్యము, దేవుని చర్యలు, దేవుని లక్ష్యములు, శాశ్వతమైన గుర్తింపు కలిగియుండును.

తన ప్రియమైన దేవుని గృహమునకు వెళ్ళు మార్గమును,
వెదకుటకు, దానిని బలపరచుకొనుటకు, దానిని వెంబడించుటకు,
ప్రోత్సహించవలెనని అవి గుర్తింపు కలిగియుండును.

ప్రేమామయుడైన సృష్టికర్తయగు దేవుడు, ప్రేమకలిగియున్న వారిని ప్రేమలేని వారిని ఎరిగియున్నాడు. ఎందుకనగా ప్రతివాడు అడుగు వేయుటలో లేక అడుగు తీయుటలో, తన స్వంత మార్గమును అనుసరించ ప్రయత్నిస్తాడు.

వేస్తున్న అడుగులు, ఒక గమ్యమును ఖాయంగా ఎరిగినట్టి మనుష్యుల యొక్క కదలికయైయున్నది మరియు ఒక డోలు శబ్దమును ఎరిగినదియైయున్నది.

సాధారణంగా నడిచే నడక అనునది గుండ్రంగా వుండేదికాదు, అది మరల ప్రారంభ స్థానమునకు నడిపించదు.

ఆతని ముక్కున వున్న గుండ్రని వస్తువును బట్టి మనిషి యొక్క నడక ఉంటుంది.

అది ఆతని నరకమునకు నడిపించేదిగా సిద్ధపరచబడినది.
ఆతని ముక్కునవున్న ఆభరణము, ప్రతిమార్పులో సంతోషమును,
ఒక ఉన్నతి నుండి పడద్రోయుట,
బంధుత్వములను విడగొట్టుట,
ఒక నడవడికను పాడుచేయుట, అంతరంగపు ఉత్సాహమును పోగొట్టుట,
ఆత్మను బంధించుటయు తెచ్చును,

సజీవుడైన దేవుడు తన కోపమును చూపడు,

మనిషియొక్క స్వేచ్ఛా ప్రవర్తనను వ్యతిరేకించకుండా,

హెచ్చరిక గుర్తుగా ఒక బూరశబ్దమును చేయకుండా,

స్వేచ్ఛా వర్తన వలన వచ్చే పరిణామములను అర్థము చేసికొనుటను నిర్ధారించు కొనకుండా మనిషిపై కోపగించడు.

అందరికి ప్రేమనందించే దేవుడు, సృష్టికర్తయైన దేవుడు, మనిషి కొరకు తానుచేసిన త్యాగమువలన పునస్సమాగమమును చూపును.

ఆయన కృపను చూపును, తన గృహమునకు మార్గము చూపును,

ప్రేమగల దేవుడు, సమస్త సృష్టిచేసిన దేవుడు, శాశ్వతత్త్వమును పొందుటకు తన సృష్టి ద్వారా కరచాలనము చేయుటకు చేయి చాపును.

# ప్రభువుయొక్క వెబ్‌సైట్ (ఫలితములు)

ఎంతో ఆసక్తికల ప్రపంచమునకు కనబడుటకు, ప్రభువు యొక్క వెబ్‌సైటు సిద్ధపడుతుండగా,

అందుకొరకు దూతలు సిద్ధంగా ఉన్నారు.

దూతలు నియోగించబడినవి, దూతలకు స్థానములు ఇవ్వబడినవి, దూతలకు ఆజ్ఞలు ఇవ్వబడినవి.

ప్రభువుయొక్క వెబ్‌సైటు, ఏమీ తగ్గింపులు లేకుండా,
ప్రపంచముందు పెట్టబడగా,
ఆకలి గొనిన వారికి ఆహారము,
దాహము గొనిన వారికి నీళ్ళు,
ఆహారములేక బాధపడుచున్నవారికి ప్రభువుయొక్క ఆహార పదార్థములు ఇవ్వబడును.

ప్రభువుయొక్క వెబ్‌సైట్, ఉంచబడగా,
దాని విలువ రుచి చూపబడును, దాని లేఖనములు అవగాహన లోనికి వచ్చును.
దాని గ్రంథము పైకి ఎత్తబడును.

ప్రభువుయొక్క వెబ్‌సైట్ తెలియజేయబడగా,
దాని సందేశము విస్తరించబడును,
ఆయన రాజ్యము పెరుగును.

ప్రభువుయొక్క వెబ్‌సైట్, ప్రభువుయొక్క పనిని చూపగా,
అదేవిధంగా ఈ భూమి స్పందించును,
ఆవిధంగా భూమి వెంబడించును,
అదేవిధంగా భూమి కృతజ్ఞత చూపును,

ప్రభువుయొక్క వెబ్‌సైట్, మనిషి అవుసరతలను తీర్చగా,
మనుష్యుల ఆత్మలు మారుమనసు నొందును,
మనుష్యుల ఆత్మలు ఒప్పుదలకు వచ్చును,
అంతరంగము యొక్క సందేశమును, ఆత్మలు అంగీకరించును.

# మనిషి యొక్క కీటకము

ఒక జీవిత విధానము యొక్క ఆడంబరము,

ప్రయోగము చేయుటకు ఇష్టపడుట అనునది,

అపాయమునకు నెట్టబడుటకు పూర్తి కాంక్ష కలిగియుండుట,

గుహలలోనికి నెట్టబడుట, వివిధ సంస్కృతులతో కలసిపోవుట,

పూర్వపు ఆచార వ్యవహారములతో మమేకమగుట,

వెదకుచున్న ఆత్మను గురించి, ఇంకను దేవుణ్ణి గురించి తెలిసికొనని ఆత్మను గురించి అందరూ తెలిసికొందురు.

తన జీవిత స్థాయిని గురించి అందరు అసంతృప్తితో మాట్లాడు తుంటారు,

తన శరీరమునకు సంబంధించి, తన అంతరంగము గురించి, తన ఆత్మయొక్క స్థాయిని గురించి అసంతృప్తి కలిగియుంటారు.

ప్రతివారు దాని సంపూర్ణత గురించి, అనగా ఇంకను దానిని సాధించని పరిస్థితి, అవగాహన చేసికొనే స్థితి రావలసియుండగా,

వెదకుచుండగా కలుగు విసుగును మరచిపోగల తెలివిని అది కలుగజేయ వలసియుండగా దానిని గురించి అందరు మాట్లాడుకొనుచుందురు.

ఎందుకనగా, ప్రేమగల దేవునితో, మనిషి ఆత్మకు ఒక గమ్యము కలదు.

దేవుని ప్రేమ నిరాశా వాదమును, లోనున్న కోరికలు,

ప్రతి జీవితమునకు కారణమును, ప్రతి జీవితమునకు సంబంధించిన హేతువును, బ్రహ్మాండమైన ప్రతి రూపముయొక్క ప్రత్యక్షత, ప్రేమమయుడైన దేవుని ప్రత్యక్ష్యతను, మనిషి తిరిగి మొదటికి వెళ్ళిపోగల శక్తిని ప్రశ్నించడానికి మనిషికి సమయము కలదు.

కరువురాగా నీరు కనబడవు,

చీకటి యుండగా వెలుగు కనబడదు,

యుద్ధముండగా శాంతి యుండదు,

అలాగే మనిషియొక్క ఆత్మలో నీతిలేకపోవుటచేత చెడు అలముకొన్నది.

మనిషియొక్క చెడు తలంపులను బట్టి ఆత్మయొక్క పురుగు తలయెత్తును.

చెడిపోయిన ఆత్మనుండి, చెడిపోయిన పురుగు బయటికి వచ్చును.

చెడిపోయిన అంతరంగమునుండి, శరీరముయొక్క కీటకము లేచును, దానికి విశ్వాసము యొక్క కోరికయుండదు.

ప్రేమతో చేసిన నిబంధనలో చూపిన ధ్యేయము కొరకు నిరీక్షణ యుండదు,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

తొలుచు పురుగుకల అంతరంగము, గతంలోగానీ, వర్తమానంలోగానీ, భవిష్యత్తులోగాని, ఒక పవిత్రతకు సిద్ధపరచిన ఆత్మను ఆవహించలేదు.

తొలుచు పురుగుచేత పట్టబడిన అంతరంగముయొక్క స్థితినిబట్టి మనిషికి ఎంతో శ్రమ,

మనిషియొక్క ఆత్మను పురుగు ఆక్రమించగా, అది సమాధినుండి లేపబడడానికి దూరమయిపోతున్నది.

తన సమాధి వరకు తొలుచు పురుగును తీసికొనిపోవు మనిషికి, శ్రమ.

అంతరంగంలో కలసిపోయియుండిన, ఆత్మలోనిండిపోయి యుండిన, తన శరీరమున కనుగుణంగా మలచబడిన పురుగును కలిగినవానికి శ్రమ.

తన జీవనశైలిలో తొలుచు పురుగును కలిగియుండువానికి,

దానిని తొలగించని వానికి, కృపాకాలమునకు ముందుగానే, సమాధికి చేరకముందే, ఈనాడు అనునది యుండగానే మార్చుకొనని వానికి శ్రమ.

ఈ పురుగును కలిగియుండి నిత్యత్వమునకు చేరిన వానికి శ్రమ.

ఈ పురుగు తనకు ఒక భూషణముగా తలంచువానికి, తన స్వీయ ఆలోచనలతో తన ఇష్టప్రకారము నడచువానికి శ్రమ.

# దఫ దఫాలుగా మనిషి యొక్క స్పందన

తన ప్రేమగల దేవునిపట్ల, మనిషి యొక్క స్పందనలు అనునది మనిషికి ప్రయోజనకారి కావు.

పునస్సమాగమనము కొరకు కాంక్షించు దేవుని నుండి ఎంతో ఎక్కువ సహాయము కలిగియుండును,

మనిషి యొక్క విరుద్ధ ప్రవర్తన వలన ఈ సహాయము తగ్గిపోతున్నది.

మనిషి దేవునితో కలిగియుండు సంబంధము కొరకు అతడు ప్రయత్నించు దానినిబట్టి దేవుని సహాయము వుండును,

ప్రేమామయుడైన దేవునిపట్ల మనిషి యొక్క స్పందనలు స్థితి,

మనిషి అవుసరతలను బట్టి, మనిషి అత్యవసర పరిస్థితులను బట్టి,

మనిషికి సంబంధించిన విషయములలో కలుగు ఆకస్మిక నాశనములను బట్టి,

మనిషి జీవితములో కలుగు కలతలను బట్టి,

మనిషికి మరణము సమీపించునప్పుడు,

అపవిత్రమైన భయములను బట్టి,

మరియు పవిత్రమైన మనిషి యొక్క భయమును బట్టి,

మారి వాటి విలువ పెరుగును.

మనిషి యొక్క స్పందనలు,

ఆతని యొక్క ఆభరణములను బట్టి,

ఎవరూలేని ఎడారిలో ఒంటరి ప్రయాణములో నుండుట వలన,

సుఖ భోగాలకు అలవాటుపడిన వారితో పోటీపడి జీవన విధానము కలిగినప్పుడు, చాలా కష్టతరమైన పరిస్థితులలో దేవుణ్ణి కనుగొనగలిగే పరిస్థితులలో నుండి యుండినప్పుడు, ఒక మంచిని కలిగియుండినప్పుడు, అనగా

దేవుడు కనుగొనబడలేదనియు, దేవుడు కనిపించడనియు,

మనిషి తన గతంనుండి వంటగదిలోని రసము నుండి వంటకము తయారయినట్లు, తయారయినాడని గ్రహించినప్పుడు, అవి తగ్గింపును పొందును.

అవి, ఎరుకపర్చబడిన వాక్యముతో,

జీవజలము ప్రవహించుటను బట్టి,

చుట్టూరవున్న ప్రదేశములు ఆశ్చర్యకరములుగా మారుటను బట్టి,

ఒక దారి ఏర్పరచడానికి అవకాశములేని వైవిధ్య భరితమైన జీవితమును బట్టి,

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

తన కాలములో బయటపడిన ఒక రాయివలనను,

సాక్ష్యముకొరకు సిద్ధపరచిన నివాసము అనగా దానిలో రాజులు పరిపాలించునట్టి స్థలమును కలిగియుండి,

ఎవ్వరికీ తెలియని భూములుకల పరలోకమును అందంగా అలంకరించుట వలనను,

దేవునిపట్ల మనిషి యొక్క స్పందనలు పెరుగును,

తన ప్రియమైన దేవునిపట్ల మనిషికి గల స్పందనలు ఒక దానిమీద నొకటి ఉంచబడినవి.

మనిషి ఈలోకంలో నున్నప్పుడు ఆతడు సిద్ధపడుతున్నట్లుండిన యెడల,

మనిషికి ఇవ్వబడే సంకేతాలు ప్రతిమనిషి తన ఇంటికి వచ్చేటందుకు దోహదపడుతుంటాయి.

క్రొత్తనిబంధనను, దేవుని వాగ్దానములతోపాటు మనుష్యుడు పొందుటకు ప్రయత్నిస్తే, అవి ఒక క్రమంలో ఉంటాయి.

దేవునిపట్ల మనిషికి గల స్పందనలు, దేవుని వాగ్దానములమీద ఏమీ లేనట్లున్నది.

అతడు రోజంతయు ఆడుతుండగా, రాత్రియంతయు ఆడుతుండగా,

పగలు అతడు ఆడుతూ సంతోషంగా వుండగా, రాత్రికూడా సంతోషంగా వుండగా,

అనగా ఆతని పగలు, రాత్రికూడా తనయొక్క కాలమానయంత్రములోని ఇసుక క్రిందికిపోవుటను ఎరుగును.

ఎందుకనగా అట్టివారు తమ సంభాషణలో దైవదూషణను యాదృచ్ఛికంగా వాడుతుంటారు.

దేవుని నామమును దూషిస్తారు.

ఆత్మకు మించిన మాటలతో తెలివితక్కువగా సమయము గడుపుదురు,

ఎక్కువ సంపద కొరకు ఎక్కువ పనిని,

ఎక్కువ ఆదాయము కొరకు ఎక్కువగా అసూయపడుచు,

పెద్దస్థానము కొరకు తనను తాను ఎక్కువగా చూపుకొనుచు,

ఎక్కువ ముందుకు సాగుటకు, ఎక్కువ విగ్రహారాధన సలుపుచు,

ఎక్కువ స్వార్థము కలిగి, ఎక్కువగా సంబంధాలను చెడగొట్టుకొనుచు,

ఎక్కువ ఆనందము కొరకు ఎక్కువగా త్రాగుడుకు బానిసయగుచు,

నరకమునకు పోవు ద్వారములకు ఎక్కువ సాన్నిహిత్యముకొరకు, ప్రేమగల దేవుణ్ణి ఎక్కువ పర్యాములు తృణీకరించుచూ,

తమ బ్రతుకు గడపుదురు.

ఒకానొక దినమున తాము చేరిన గమ్యమును గురించి వారు ఖచ్చితంగా బాధపడే సంబంధమును కుదుర్చుకొందరు.

ఈ కృపాయుగంలోనే వారు దానిని విడిచి వ్యతిరేకించే అవుసరమును,

## దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు

ఈలోకంలో జీవించియుంటూ ఆత్మను, అంతరంగమును కలిగియున్న కాలములో,

ఒకవేళ జీవితము కళంకమైన పలకవలెవుంటే దానిని శుభ్రపరచుకొనే అవకాశముగల ఈ కాలంలోనే సంపాదించుకొనాలి.

అట్టివారు ప్రేమమయుడగు దేవుని కలిగియున్నారు ఆయన వారి స్పందనకొరకు ఎదురుచూచును.

ప్రేమగల దేవుడు అనగా కృపాదీవెనను ఎరిగినట్టివాడు,

తిరిగి గృహమునకు ఆహ్వానించుటను ఎరిగినవాడు,

క్షమాపణయొక్క అవుసరత నెరిగిన ఆత్మను ఎరిగినవాడు,

అంతరంగము తలదించుకొనియుండగా ఎరిగినవాడు,

శరీరము నీటిలో మునగడానికి ఎదురుచూస్తున్నట్టి విషయము నెరిగినవాడు,

సమాధి నీటిలో ముంచబడియుండుటను ఎదురుచూస్తున్నట్టిదియు,

పరిసరములన్నియు సిద్ధపరచబడగా, జీవితము ఇంకా సాగిపోయే స్థితికి నడిపే స్థితిని ఎరిగినట్టి దేవుణ్ణి కలిగియున్నాడు.

ముందుకు నడుపబడుతున్న ప్రేమను దేవునినుండి అనుగ్రహింపబడుచున్నది.

పరిశుద్ధాత్మ యొక్క ఆశీర్వాదములను అనుగ్రహించబడుచున్నవి.

దేవుని సాన్నిహిత్యమును, దేవుని గృహమును, వాగ్దానము చేయబడిన సమస్తమును, అనుగ్రహించబడుచున్నది. ఆ పలకమీది వ్రాతలను శిష్యరికము పూర్తికాగా, పూర్తిగా తుడిచివేయుటను అనుగ్రహించును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# యెరూషలేము యొక్క వర్షము

యెరూషలేము పరిశుద్ధుల నగరము.
యెరూషలేము గొప్ప ద్వారములు గల నగరము.
యెరూషలేము జ్ఞాపక చిహ్నములుగల నగరము.
నేను స్వారిచేసిన నగరము అది,
నేను నడచినది, నేను బోధింపబడినది,
నేను బోధించినదియునైన నగరము,
నేను తీర్పు తీర్చబడిన నగరము,
నేను బాధింపబడినది, నేను గేలి చేయబడిన నగరము,
దాని గోడల లోపల నేను సిలువవేయబడిన నగరము,
మనుష్యులచేత నేను పాతిపెట్టబడిన నగరము,
తండ్రిచేత నేను లేపబడిన నగరము,
నేను పరిశుద్ధాత్మతో నింపబడి లేపబడిన నగరము,

యెరూషలేము ఒక రాజ్యము, యెరూషలేము తిరిగి ఒక రాజుచేత పాలించబడును.

యెరూషలేము తిరిగి పునరుజ్జీవింపబడును.

ఆ రాజ్యపౌరులుగా రాజులను, రాణులను కలిగియుంటుంది.

యూదా గోత్రము మొదలుకొని యూదాగోత్రపు సింహము వరకు వున్న గోత్రకర్తలచేత స్థాపించబడిన హద్దులు కలిగి తిరిగి స్థాపించబడుతుంది.

ఈ భూభాగమును ఆక్రమించుకొనువారు, దేవునిచేత నిర్ణయించబడిన విలువైన నిబంధనను తేలికగా కొట్టివేయలేరు.

అట్టి నిబంధన దేవునిచేత సిద్ధపరచబడుతుంది.

విలువగల ఈ నిబంధన దేవుని వాక్యమును బట్టి గట్టిది, నిర్ణయింపబడినది, పవిత్రమైనదియునై యున్నది.

ఎందుకనగా దేవుని వాక్యము అబ్రహామును ఆ జాతికి తండ్రిగా గుర్తుచేయును.

నిబంధన గల ఒక జాతి, బాంధవ్యముగల జాతి, సున్నతిగల జాతియునైయుండి దేవునితో కలసి నడచుచున్న జాతియై యున్నది.

సున్నతిగల ఈ దేశము, దేవుని భయములో నడచినది,

తన గౌరవమును నిలబెట్టుకొన్నది,

ఘనత గల తన దేవుని గుర్తుంచుకొనదగిన అనేక దండయాత్రలను గుర్తుచేయును.

దానిని దేవుడు శత్రువులనుండి రక్షించుటకు తన ఖడ్గము నెత్తును,

దాని ద్వారములయొద్ద అల్లరిచేయుచున్న శత్రువులనుండి రక్షణకొరకు తన ఖడ్గము నెత్తును.

తమ హింసాత్మక పద్ధతుల ద్వారా సాధించలేని దానిని సాధించుటకు ఇప్పటికిని తమ బలమును చూపవలెనని, శాంతితో నున్నట్లు పైకి కనబడుచున్నను, ఇప్పటికి బలముతో ప్రయత్నించ జూచుచున్నారు.

అట్టివారు దేవునితో యుద్ధము చేయుటకు చూస్తున్నవారు,

యుద్ధము చేస్తున్నవారు, ఏ మాత్రము విజయము లేనివారు, కేవలం బుద్ధిహీనులు.

తమ హృదయములలో విశ్వాసము నింపుకొనిన సున్నతిగల జాతియది,

వారు తమ కుటుంబముల వారి రక్తపు మడుగులలో తలపడుదురు,

వారి స్థావరము పాడగును,

వారు స్వయంగా తమ ఇష్టానుసరాము తమ జీవితములను, దాని ఘనతను కోల్పోతున్నారు.

ఆ నాశనము ఎంతో ఘోరమైనది, యుద్ధ మైదానములు తడిసిపోయి భయంకరంగా నుండును,

యుద్ధరంగములో మిగిలినవి హెచ్చుగా నుండును,

ఆ మచ్చలు, ఆ ప్రాంతము పాడైన స్థితి, తమ భార్యల స్థితి,

దేవునికి భయపడువారిమీద పోరాడి కనబడకుండా పోయినవారి స్థితి భయంకరము,

నాకు ఇష్టమైన దేశముమీద యుద్ధము చేసినవారు,

ఇంకను పాఠము నేర్చుకొనలేదు, ఈనాడు కూడా పాఠము నేర్వరు.

వ్యర్థముగా పోరాడువారు ఇబ్బందిపడ్డారు,

తమ వారితో కలసి నష్టపోయి నిలిచారు,

తమ ప్రయత్నములలో తమ గర్వమును కోల్పోయారు.

తమ సలహాదారులపట్ల విశ్వాసము పోగొట్టుకొన్నారు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఇంతకుముందు వారికిగల సరిహద్దులు, వారి అధికారములకు వారికి గల సాన్నిహిత్యమును కోల్పోయారు.

వ్యర్థముగా పోరాడినవారికి, తమ వంశపెద్దల మీద హక్కును కోల్పోయారు.

తన పురముమీద ఏమాత్రము హక్కు కలిగియుండలేదు,

విశ్వాసమును పోగొట్టుకొన్న స్థితిలోనుండుట వలన వారికి ఆ భూమిమీద అధికారములేదు,

దేవుడు చూచి చూడని పరిస్థితులలో విడచిపెట్టునట్టి స్థితిని కూడా పోగొట్టుకొన్నారు.

వ్యర్థముగా పోరాడినవారు,

ఓడిపోయిన దానిని తిరిగి పొందాలనీ,

నిబంధనా దేశమును జయించాలి అనియు,

తాము నిలచియుండిన భూమిమీదనుండి వారిని త్రోలివేయాలనీ,

పటములోనుండి ఒక దేశమును తొలగించాలని చూశారు.

ప్రభువైన నేను చెబుతున్నాను –

ఇది ఎన్నడు జరుగదు.

ప్రతిరోజు ఒక మంచు బిందువును సూర్యుడు ఆవిరిగా మార్చునట్లు వారి ప్రయత్నములు అలకనగానుండును.

ఆ బిందువును మేఘములకు చేర్చును,

గాలితోపాటు అటుఇటు కొట్టబడిన సమయము నుండి,

ఇతరుల అజమాయిషీలోనున్న కాలము నుండి,

తన గుర్తును విడిచిపెట్టాలని తలంచుచున్న సమయము నుండి దానిని పైకి లేపును.

ఎందుకనగా సూర్యకాంతి బిందువును పైకిపంపును,

దానిని మరల వర్షముగా కురిపించును, ఋతువును బట్టి భూమిని సాఫీగా చేయగలదు.

ఈ కృపాకాలములో అది తన పంటను చూడగలదు,

పైకివచ్చిన పంటకంకులన్నింటిని ప్రోగుచేయుటకు కోతకాలమును చేరును,

ఆవిధంగా ఆ కంకుల మీద నీటిబిందువు నిలచి యుండును,

ఆ మొక్కలకు జ్ఞానమును ఈ నీటిబిందువు కలుగజేయును,

ఆవిధంగా ఆ బిందువు మొక్క పెరుగుటకు హేతువైనది,

అది పండుటకు కారణమైనది,

ఆ పంట ప్రోగుచేయుటకుగాను పనిని పూర్తి చేయుచున్నది.

ఆ నీటి బిందువుయొక్క జ్ఞానము, తన గుర్తును నిశ్చలంగా వుంచినది,
ప్రభువు నాటుటను బట్టి అది ఎంతో నమ్మకముగా నుండినది,
తడిసి యున్నది, వర్షించినది, దానికి తటస్థపడిన ప్రతిదానికి సహక రించినది.

ఆ బిందువు యొక్క జ్ఞానము ఏ ప్రాంతమును విడిచిపెట్టలేదు,
అది దేనిని ఎడారిగా విడువలేదు,
దాహము గొనిన ప్రతివారిని తృప్తిపరచునట్లు జీవజల నదులను ప్రవహింపజేయును.

ఈవిధంగా పైకి లేచిన బిందువు, చివరికి కృపను వర్షించి, ఏడురంగుల ఇంద్రధనస్సును చూపుటకు హేతువై యుంటున్నది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# సిలువ మీద యాగము

ప్రభువైన నేను -

ఈనాడు నా వాక్యము చదువుచున్న ప్రతియొక్కరితో మాట్లాడుచున్నాను.

ఒకానొక దినమున నన్ను ఎరుగువారితో, మనుష్యుల దూషణ రూపములో నా మాటను విన్నవారితో,

వారి వారి చర్చలలో నన్ను గురించి విన్నవారితో,

తమ చిన్నతనములో నన్ను గూర్చి వినిన వారందరితో,

నన్ను గూర్చి విని ఇప్పటికి అనుభవములోనికి తేనివారితో,

జీవితము యొక్క అర్థమును గ్రహించ తలంచి, ఇప్పటికి తగిన జవాబు పొందనివారితోను మాట్లాడుచున్నాను.

ఈ సృష్టిని చేసిన నేను, ఇట్టి వారందరితో,

నన్ను నేను ఎరుకపరచుకొందును. కృపాకాలము ముగియకముందు సూచక క్రియలతోను, అద్భుతములు చూపుట ద్వారా తెలియపరచుకొందును.

ఇట్టివారికి, నేను, అనగా వాటిపట్ల ఎంతో బాధ్యత కలిగియున్న నేను,

నా ఈ వెబ్‌సైటును ఇచ్చుచున్నాను, నా యొక్క జీవవాక్యముల ద్వారా, నా లేఖనముల ద్వారా సలహా రూపములో ఇస్తున్నాను.

ఈలాటి వారికి, ప్రభువైన నేను -

నేను వున్నానని గ్రహించగలుగునట్లు పరిశుద్ధాత్మయొక్క బహుమతులను ముందుంచుచున్నాను.

అట్టి గురుతులు నా ఆత్మ యొక్క సేవను అనుసరించునట్లు,

నా యాత్మ యొక్క ప్రత్యక్షతకు సాక్ష్యముగాను, ప్రేమగల దేవుని నుండి ఇవ్వబడే వాటికి నిదర్శనంగాను చూపుతాను.

అట్టి వారికి, వారి ఆత్మల నుండి వచ్చే ప్రశ్నలకు జవాబులు, అంతరంగములు మరియు ఆత్మలను పోశించగలుగునట్టి కుప్తమైనవిగా ఇవ్వబడతాయి.

వాటి అర్థము కొరకు, వాటి అవగాహన కొరకు అనగా నా వాక్యములలో ఇమిడియున్న భావము కొరకు ఆసక్తి కలిగియున్నవారికి,

చెప్పదలంచుకొన్నది వ్రాయబడినది, ఒక ఎడారిప్రదేశములో ఒయాసిస్సులు ఎక్కడవున్నవో తెలియనివారి క్షేమము కొరకు,

రాత్రింబవళ్ళు లంచగొండి తనముతో నిండిన ఈ ప్రపంచంలో ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితులలో నున్నవారి క్షేమము కొరకు వ్రాయబడెను.

అట్టివారి కొరకు, నా శిష్యులు గతంలో నా నుండి తెలిసికొనినారు గనుకను,

ప్రేమగల ప్రభుడనైన నేను –

వారికి నేర్పిన ప్రార్థనను మరల చేసి, వారికి ఇప్పుడు నేర్పెదను,

"పరలోక మందున్న మా తండ్రీ

నీ నామము మహిమపరచబడును గాక

నీ రాజ్యము వచ్చును గాక

నీ చిత్తము పరలోకమందు జరుగునట్లు భూమి మీదను జరుగునుగాక.

ఈనాటి ఆహారము నేడు మాకు దయచేయుము

మేము మా ఋణస్తులను క్షమించిన ప్రకారము మా అపరాధములు క్షమించుము.

శోధనలోనికి తేక, దుష్టుని నుండి మమ్ము తప్పించుము.

ఎందుకనగా రాజ్యము, శక్తి, మహిమయు, నిరంతరము నీవైయున్నావి. ఆమెన్"

గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో వ్రాయుటకు కావలసిన సమయము పూర్తియగుట,

ఆ దినమును బద్ధకము అనునది ఆవహించుటకు కావలసిన సమయము పూర్తియగుట,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

అంత్యకాలపు కోత సమయము పూర్తియగుట,

కేవలము తప్పించబడిన కన్నులు మాత్రమే చూస్తుండగా,

బలమైన మరకలు మాత్రమే కన్పిస్తుండగా,

ఎత్తిపట్టుకొనబడిన అద్దములు తప్ప మరి ఇతరము లేకుండా,

తొందరపాటు సంభాషణతో, జ్ఞానేంద్రియముల జ్ఞానముపోగా కళ్ళు తెరచి ఆశ్చర్యంగా చూస్తుందురు.

ఇట్టి వారికి, ప్రభువైన నేను,

నన్ను హేళన చేయడానికి ఇంతకుముందు వచ్చినప్పుడు

వారు 'బరబ్బా' పేరును పలుమార్లు అందరిలో కలసిపోయి అరచినప్పుడు చీకటితో నింపబడిన నల్లనైన హృదయములు కలిగినవారి మధ్య వారు తమ ఇష్టానుసారము వచ్చి, స్థిరముగా నుండినప్పుడు, నేను కలిసికొంటిని.

ఇట్టివారు, నల్లబరచుట అను పదమునకు అర్థమును తెలిసికొందరు.

వెలుగుకు అనువుగా సమీపముగా లేనిస్థితిని గురించిన అర్థమును, ఒకే విధంగా వున్న హృదయములతో తగిన సహచర్యమునకు అర్థము తెలియుటను ఎరుగుదురు.

ఇట్టివారు, అగ్ని సమక్షములో నల్లదనము ఇంకా మిగిలియుండగా,

గొలుసుల సమక్షంలో నల్లదనము ఇంకా వున్నది,

అరుపులతో కూడిన నగదుల నుండి చీకటి నిగ్రహించుట,

గంధకము యొక్క వాసన నుండి నల్లని స్థితిని ప్రకటించుట,

మనిషి యొక్క భయమువలన కలిగిన నల్లని స్థితియుండును,

పరిసరములలో బంధింపబడిన ఆత్మ వలన కలిగిన చీకటి ఇంకను నిలచి యుండును,

నన్ను వెదకువారికి, ప్రేమాస్వరూపి యయిన దేవునితో సంబంధము కలిగియుండు వారికి,

నా ఆత్మ యొక్క నడిపింపునుబట్టి దేవునితో సంబంధము సంపాదించువారికి,
కృపచేత నా క్షమాపణను పొందు వారికి,
మారుమనస్సు వలన రక్షణను పొందువారికి,
సిలువ వలన రక్షణ పొందువారికి, అందరికి
ప్రభువైన నేను మేలు కలుగజేతును.

ఎందుకనగా కల్వరిలో, సిలువ అనునది మనుష్య కుమారుని భూసంబంధమైన సమాధికి పంపినది.

కల్వరిలో సిలువ వలన తండ్రియైన దేవుడు తన కుమారుని తన పునరుత్థానము ద్వారా రాజ్యమునకు చేర్చుకొన్నాడు.

కల్వరిలోనే, దైవకుమారుడు తన శ్రమ ద్వారా, ప్రత్యేకమైన స్థానమునకు మనుష్యుని పైకి లేపాడు.

కల్వరిలోనే ప్రథమంగా తెరచిన సమాధి యొక్క వాగ్దానమును చూశాడు.

కల్వరిలోనే దేవునికి మనుష్యునికి మధ్య పునస్సమాగమము జరిగినది.

సిలువలో పరము మరియు భూమి ఏకమైనవి గనుక దేవుడు మనుష్యుడు ఏకమైనారు.

# మనిషి కన్నీళ్ళు

మనిషి కన్నీళ్ళు ప్రభువు ఎంతో విలువగా చూస్తున్నాడు.

అవి హృదయముయొక్క స్థితిని చూపును,

అవి ఆతని స్వంతమైయున్నవి, అవి ఆతడు ఒలికించునవి,

ఆతని ముఖము మీద నుండి క్రిందికి జాలువారుతున్న వాటిని తుడుచు కొనగలుగునట్టివి, స్వంతమైనవియునై యున్నవి.

మనిషి కన్నీళ్ళు, నిరాశతో కూడుకొనినవి,

అంతకుముందు జరిగిన కష్టమును చూపును,

అవి కొన్నిసార్లు ఎంతో సంతోషముతో కూడుకొనినవి,

విడచిపెట్టి వెళ్ళు కాలములో జరిగిన నష్టముతో కూడుకొనినవియునై యున్నవి.

పెద్దవయసులో, గుర్తు వచ్చినప్పుడు, జ్ఞాపకాలతో కలసియున్నవి ఈ కన్నీళ్ళు.

చిన్నబిడ్డ తనను ఓదార్చువారు లేరు అనుకొనిన సమయములో వచ్చును,

మనస్సులో కలుగు శాంతికి కలుగు బాధతో కూడియుండును.

ఇబ్బందిలోనున్న వారిని ఓదార్చుటకు తగిన శక్తిలేనప్పుడు కన్నీళ్ళు వచ్చును.

గుండె చెదరిన వారిని బాగుచేయు శక్తి లేనప్పుడు,

ఒక ఆత్మను వాడు చేయునట్టి మాటలు ఇంతకు పూర్వము చెప్పి యుండుటచేత వానిని మార్చేశక్తి లేనప్పుడు కన్నీళ్ళు వచ్చును.

కన్నీళ్ళు ఓదార్పు సంబంధమైన ఆయుధములు కోరును,

కాపాడు మనసు కలిగి ఒక్కసారి సానుభూతిగా చూచుటకంటె ఎక్కువ అభిమానమును కోరును.

ఒక్కసారి భుజము తట్టుటకంటే ఎక్కువైన స్థితికొరకు ఆశించును.

ఆరోగ్య పరిస్థితిని గురించి ఒక్కసారి కంటె ఎక్కువ కోరును.

మనిషి కన్నీళ్ళు, నిర్లక్ష్యము చేయబడిన సహభాగినిని గూర్చి మాట్లాడును,

ఎన్నడూ ఒక్కపువ్వును కూడా కలిగియుండని పూలకుండీని చూచినప్పుడు కన్నీళ్ళను గురించి మాట్లాడును.

ఒక జీవితములో చూపవలసిన సానుభూతిని గురించి మాట్లాడవచ్చును.

ఒక సూది దారములకు కావలసిన సంబంధమును గురించి కన్నీళ్ళు మాట్లాడవచ్చును.

ఎల్లప్పుడు వేచియుండునట్లు ఏకాంతముగా విడచిపెట్టబడిన అంతరంగ మును గూర్చి,

ఎన్నడూ గ్రహించబడని ప్రయత్నమును గురించి,

ఖాయపర్చబడు మాటలులేని ప్రేమను గురించి,

ఖాయమయిన పనులు లేనటువంటి వాటిని గురించి,

ఆత్మకు ఓదార్పును తేగల జాగ్రత్త లేనటువంటి ప్రేమను గురించి మాట్లాడవచ్చును.

మనిషి కన్నీళ్ళు అనునవి, జీవితములో అవధులు దాటి ప్రవహించు గొప్ప ఆలోచనలకు ఒక సూచనయయి ఉన్నది.

నీటిని ఒకచోట భద్రపరచగల ఆనకట్ట,

సూర్యకాంతిలో మెరుస్తూ కనిపించే నీటిమార్గము కల దానిని ఆపుటకు ఒక ఆనకట్టగా ఉండును.

అంతరంగములో నుండి బయటికి ప్రవహించుటకు వీలైన మార్గములో ప్రవహిస్తున్న కన్నీళ్ళు,

ఆయన ఆత్మయొక్క జలప్రవాహము భూమిని తడుపుచూ అక్కడ నిలచి యుండుటను బట్టియు,

ఆవిధంగా అక్కడ దేవదూతలు హాజరయియున్నారు.

మనిషి కన్నీళ్ళ చేత, భూమి నింపబడిన రికార్డును పుస్తకములో చేర్చుట అనునది జరుగును.

ఒక్క కన్నీటి బిందువు యొక్క ప్రతిఫలము ఈవిధంగా ఉంటుంది.

అంతరంగము యొక్క నీటివలె, అది పరిసరములకు ఒక క్రొత్త జీవిత మునుకొని వచ్చును.

ఆనకట్టకు వెనుక వుంచబడి, బయటి మార్గముద్వారా వస్తూ ఒక చిన్న ప్రవాహముగా పోతున్న కన్నీళ్ళు కార్చబడును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# భూమి మీది దేవతలు

భూమి మీది దేవతలు తమ ఇష్టానుసారము అటుఇటు తిరుగుతారు.

ఆకాశము క్రింద అవి వుంటాయి, తాము ఎగురుతూ కనిపిస్తాయి.

ఒంటరిగా ఎన్నడూ ఎగిరిపోవు.

భూమి మీది దేవతలు మనిషికి హాని కలిగించవు,

అవి కనిపించినప్పుడు చాలా అల్లరిగా కనిపిస్తాయి.

వాటికి వ్యక్తిత్వము అవసరము లేదు,

మరణానంతరం పొగడ్తలు అవసరము లేదు,

ఇతర విషయములు తెలిసికొనడానికి ప్రయత్నించవు.

అవి చాలా ఆడంబరంగా కనిపిస్తాయి.

మాట్లాడితే ఎంతో స్నేహపూరితంగా ఉంటాయి.

వాటికి ప్రత్యేకమైన దుస్తులు వుండి, వాటిలో ఎన్నుకొనగలవు.

అవి సాధారణంగా దీపాలు మోసుకొస్తూంటాయి.

సాధారణంగా నాట్యము చేస్తాయి,

సాధారణంగా గాలిలో నుండడానికి ఇష్టపడతాయి.

ఎంత విలువైన సహాయమైనను ఒప్పుకొనవు,

తమకు ఇష్టమైనవి మాత్రమే ఎంపిక చేస్తారు.

తమ ప్రయాణములలో లభించిన ముక్కలతో అలంకరించడానికి ఇష్టపడతాయి.

ఇతరులతో పంచుకొనడానికి అవి ఇష్టపడతాయి.

వారికి సంబంధించినవి, ఇతరులకు సంబంధించినవి కూడా పంచు కొనడానికి ఇష్టపడతాయి.

భూమి మీద దేవతలు పొరబాటుగా అక్కడ వుంచబడినవి,

ఇతరులు ఇంకను ఉపయోగించుకొనవలెనను అభిప్రాయము కలిగి వేరే స్థలములో వుంచుటకు తగినట్టి,

ఇంకను ఆకర్షణ కలిగియుండినట్టి, ఇంకను తీసివేయనట్టివి.

అది పంచుకొనబడుటకు సంపాదించబడినప్పుడు

దానిని జాగ్రత్తగా ఉంచినప్పుడు,

దేవతలకు ఇష్టముగా నుండునట్టిదిగా అది కనబడినప్పుడు అవి భిన్న స్థలములలో పెట్టబడినవి.

తమను బాగుగా ఎరిగిన వారినుండి ఎక్కువగా వెదకుటకు భూమి మీది దేవతలకు అవకాశమున్నది.

వారికి తీసికొనుట కవకాశము కల వస్తువులను తీసివేయనీయరు,

వాటిని పొందుటలో ఏవిధమైన విలువను ఉంచరు,

వాటిని ఇచ్చివేయుటకు కూడా ఏవిధమైన విలువను ఉంచరు,

ఎక్కువ శ్రద్ధ చూపునప్పుడు తాము ఎక్కడ వుంచబడ్డారో గుర్తు చేసికొనుటకు వారి శక్తి చాలదు,

వాటిని తిరిగి పొందుటయందు శ్రద్ధ చూపరు,

వారు వెదకుటకు తోడ్పడరు,

అవుసరమైనప్పుడు మార్గదర్శకత్వము చేయలేరు,

ఒక్కొక్క పర్యాయము భూమి మీది దేవతలు, చాలా సన్నగా అయి పోయిన ఆహ్వానపు చాపను కలిగి యుంటారు.

పంచుకొనుటలో అనుమానము కలిగినచో, వాటిని పరీక్షించుటకు అంగీకారము కలిగియుందురు.

వర్షము తరువాత ప్రశాంతంగా కనబడు ప్రియమైన నవ్వులు వారు కలిగి యుందురు.

మెరుస్తూ ప్రవహిస్తున్న సెలయేరువంటి నవ్వును వారు కలిగి యుందురు.

విలువైన వస్త్రమువలె అందంగా వున్న స్థితి ముందుకు రాగా భూమి మీది దేవతలు ఆనందము నొందురు.

భూమి మీది దేవతలు, అధికంగా బరువు కొరకు తేబడినవికావు,

గేలి చేయబడుటకు కారణమైనవి కావు,

వెనుకకు పంపుటకు కావలసిన వస్తువులు కావు,

పని చేయుటకు ఆటంకమైనవిగా చూడబడవు,

భూమి మీది దేవతలు ఎంతో ప్రేమకు ఆస్పదములై యున్నవి.

వచ్చినప్పుడు ఎంతో గౌరవంగా ఆహ్వానించబడును.

మంచిగా, కృపాసహితముగా ఎల్లప్పుడు కనిపించునట్లు వాటియొక్క చలనములలో, మంచి ఆభరణములవలె మెరయుచున్న సాలెగూడు వలె, ఉదయ కాలములో, ఆసక్తి మరియు శ్రద్ధ కలిగించుచున్నవి.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# సిలువ యొక్క నింపుదల

ప్రభువైన నేను,

ఈనాడు మనుష్యునితో మాటలాడుదును,

ఆతడు నిలబడునది జాగ్రత్తగా నుండునట్లు,

తన నమ్మకమునందు నిబ్బరమైన నిరీక్షణ కలిగియుండునట్లు,

తాను కనుగొన్న దానినంతటిని తన హృదయములో తెలిసికొనునట్లు నేను మాట్లాడెదను.

ప్రభువైన నేను,

ఈనాడు మనుష్యునితో చెబుతాను,

ఖాళీగా తిరుగుతున్న వారి నిరీక్షణ, పితరుల నిరీక్షణ వలెనున్నదనియు,

ఈనాడు వెదకుచున్న వాని నిరీక్షణ అనగా జీవము కొరకైన బీజము కలిగియుండుట, అనునది నిత్యజీవమును గొప్పగా చేయునట్టి విశ్వాసము వలె నున్నది.

ప్రభువైన నేను,

మనుష్యుడు ఈనాడు తెలిసికొనగోరుచున్నాను,

అడిగిన కొలది జ్ఞానము పెరుగునట్లు, ఆ జ్ఞానము ఇవ్వబడినది.

పొందిన వారికి పంచుటకొరకైన కృపను కోరుదురు,

సత్యము సంపాదించుకొని, విశ్వాసము మార్పు లేకుండా నిలచునట్లు వారికి పంచి యివ్వబడునట్లును,

సత్యము నిలచిన కొలది అది ఈ భూమిని శాంతి సమాధానములో చుట్టివచ్చునట్లు జ్ఞానము కలుగజేయబడినది.

ప్రభువైన నేను ఈనాడు,

మనిషికి ఉపదేశము నిచ్చుచున్నాను,

క్షమాపణ కలిగిన కొలది, అప్పులు తగ్గించబడును,

అప్పులిచ్చిన వారు తగ్గినకొలది, వారికున్న బంధములు తెగి స్వేచ్ఛ కలుగును.

బంధకములు వదలి స్వేచ్ఛ కలిగినప్పుడు, గమ్యములు మారును,

గమ్యములు మారగా, ధరించే వస్త్రములు ఆభరణయుతంగా కనబడును,

ఆవిధంగా కిరీటములు విలువైనవిగా నగును.

కిరీటములు విలువైనవిగా అయినప్పుడు, ఆ రాజ్య నివాసులును, రాజ్యము చేర్చుకొనును.

తన పౌరుల చేత ఒక రాజ్యము ఘనమైనదిగా నయినప్పుడు,
అదేవిధముగా ఒక రాజ్యము, సిలువ వాగ్దానము వలన నింపుదల నొందును.
సిలువ యాగమును పూరించుట యనునది మనుష్యునికి దేవుని నుండి వచ్చునట్టి ఒక విలువైన బహుమతి,
దేవుని శాశ్వత ప్రేమ మనుష్యునిపట్ల కలదనునది సిలువ యొక్క నింపుదల ద్వారా తెలియబడుచున్నది.
సిలువ యందుగల పరిపూర్ణత తిరిగి లేచుటలో,
మూడు దినములలో, మనుష్యుని శరీరమే ఆలయముగా చెప్పబడినది.
స్వస్థత నొందించి, మనుష్యునికి గల వైరుధ్యమును తీసివేసినది.
క్రీస్తు యొక్క సిలువ మనుష్యుని శరీరములో దిగగొట్టబడిన మేకులను కలిగియున్నది.
మనిషి యొక్క బాధలను భరించునట్లు, ఆయన తలమీద ముళ్ళకిరీటము ఉంచబడినది.
ఏమాత్రము అంతములేని జీవజలములు, ప్రక్కనుండి వేగంగా బయటికి వచ్చిన రక్తమువలె నుండెను.
క్రీస్తు యొక్క సిలువ ముందుగానే చెప్పబడినది,
ఆత్మను క్రుమ్మరించుటకు ముందు వచ్చినదిగాను,
తెర తొలగించబడుటచేత ఒక క్రొత్త సంబంధన బాంధవ్యము పుట్టిన స్థలముగాను,
మనిషికి దేవుడిచ్చునట్టి ఈవులన్నింటిని పొందుటకు ఘనమైన విజయముగా తలంచ వచ్చును.
దేవుని కుమారుని హృదయ స్పందనను విన్నది,
ఒక ట్రానిమీద ఆయన ప్రాణమునకు సంబంధించిన శబ్దము,
ఒక సిలువ మీది శబ్దము,
ఈ స్పందనయే మనిషి యొక్క నమ్మకములను మార్చినది,
గౌరవప్రదంగా ఒక గమ్యమును చేరుటకు మార్గము చూపినది,
ఆయన మనస్పూర్తిగా తన చిత్తమును ఉపయోగించుటకు అవుసరమైన తెలివిని అనుగ్రహించినది.
క్రీస్తు సిలువ అనునది, ఎగసిపడుతున్న ఇసుకచేతనైన తుఫానులో ఒక కాంతిరేఖయై యున్నది.
ఒక జీవితములో గౌరవించవలసినది ఏమిటి అని చూచినపుడు సిలువ అనునది ఒక ముఖ్యమైన పాత్రగలది.
అప్పటి అదృష్టమును గురించి ఆలోచిస్తే, స్వయపరీక్షలో ముందుకు వచ్చే అనేక వ్యర్థ విషయముల మధ్య ప్రత్యేకత గలదిగా నుండును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ప్రభువైన నేను,
ఈనాడు మనుష్యునికి సాక్ష్యముగా,
నేనే మార్గము, సత్యము మరియు జీవమునై యున్నాను.
నా ద్వారానే తప్ప తండ్రి యొద్దకు ఎవ్వరును చేరరు” (యోహాను 14:6)

# మనిషి ప్రయత్నముల యొక్క ఫలములు

మనిషి ప్రయత్నముల ఫలములు భూమిమీద గుర్తుగా నుండిపోవును.
మనిషి ప్రయత్నముల ఫలములు అతని మనుగడను శాసించును.
అతడు చూచినది, అతడు చేసినది, అతడు సాక్ష్యమిచ్చినది,
కాలగమనంలో అతడు గుర్తుంచుకొనడానికి అతడు చూచినది, కట్టుకొనినది అతనిని శాసించును,
మనిషియొక్క ప్రయత్న ఫలితములు,
చెడిపోతున్న స్థితివచ్చేసరికి తేలిపోవును, బంధుత్వములు సృజింపబడినప్పుడు అవి గొప్పగా కనబడును.
మనిషియొక్క ప్రయత్న ఫలితములు, పురుగులు పనిచేయుటను చూపును,
రాజులకు తగిన ఏర్పాట్ల కొరకు ఆ ఫలితములు మార్చబడుచున్నవి.
ఒక పనికిరాని భూమిలో కనిపించు పనికిరాని వస్తువుల ప్రోగుగా కనబడును.
తెలివి నిలచియుండుచోట్ల ముత్యములవలె కనబడును.
పొగ ఎగిరిపోవునట్లు అవి పనికిరాకుండా పోవచ్చును.
సమాధి తరువాత కన్పించవచ్చును.
సమాధి వరకు పనికిరాని వాటిని అది మార్చవచ్చును.
చీకటినుండి వెలుగులోనికి తమ గమ్యమును మార్చుకొనునట్లు చేయగలవు.
మనిషి ప్రయత్నముల యొక్క ఫలములు, ఒక ఎత్తైన ప్రోగుగా నగును,
ఒక గౌనుమీద కుట్టిన ఆభరణములవలె ప్రోగగును.
పరిశుద్ధాత్మ ఇచ్చు ఆరువిధములైన సలహాలను మనిషియొక్క ఆత్మకు ఆతని అంతరంగమునకు కలిపి ఇవ్వబడుచున్నది.
పరిశుద్ధాత్మను, మనిషి ఆత్మతో జాగ్రత్తగా మాట్లాడనిమ్ము,
పరిశుద్ధ ఆత్మ చెప్పునది మనుష్యుని ఆత్మ జాగ్రత్తగా వినునుగాక.
ప్రేమబంధములు, ఆత్మను, అంతరంగమును పూర్తిగా నింపునుగాక,
పరిశుద్ధాత్మయొక్క అధికారమును, శరీరమునకు సేవ చేయుటకు అనగా శరీరము పాడయిపోకుండగను,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

తెలివికి సంబంధించిన అంశములు మిగిలియుండని పరిస్థితి లేకుండను, పరిశుద్ధాత్మ నేర్పు అంశములకు పెడచెవినిపెట్టకుండా వుండునుగాక. పరిశుద్ధాత్మయొక్క ఫలములు నేడు ఒక క్రొత్త గృహమును కనుగొనునుగాక.

ఆ గృహమును ఒక ఆలయముగా చేయుటకు తగిన నడిపింపును,

ఇంటికి ప్రయాణము ప్రారంభించునప్పుడు, ఆ ప్రయాణము తగినదిగా గ్రహించబడునుగాక.

# మనిషి యొక్క లేఖనములు

దేవుని సహవాసము లేకుండా వున్నచో, దేవునితో సంబంధ బాంధవ్యములేనిచో, దేవుని యుపదేశము లేనిచో మనిషి యొక్క అధికారము వ్యర్థము.

మనిషి తన స్వీయ ఆలోచనలను బలపరచుటకు,

దేవుని సహవాసము తీసికొనకపోయినచో ఆతని అధికారము పనికిరాదు.

అతడు తన ఆలోచనలను శుద్ధిచేసికొనినియెడల మనిషియొక్క మెప్పు ఏమాత్రము పనికిరాదు.

న్యాయపీఠము ముందు జరిగిన పరీక్షలో, ఒక విషయము తెరువబడినప్పుడు,

పరిశుద్ధాత్మ గ్రంథములను తెరచినప్పుడు

మనిషియొక్క మెప్పు ఏమాత్రం విలువలేనిదిగా నుండును.

చనిపోయిన తరువాత మనిషియొక్క మెప్పు ఎందుకు పనికిరాదు.

నిత్యజీవమునకు నడిపించు గ్రంథములో పేరులేని యెడల, ఎందుకు పనికిరాదు.

ఆత్మలేనిచో, అది ఆహ్వానము కలిగియుండనిచో,

మూసియుంచబడిన తలుపును ఎదుర్కొనవలసియుంటుంది కానీ,

మనిషి యొక్క మెప్పు ఒకరికి బదులు మరియొకరికి మార్చడం సాధ్యంకాదు.

మనిషి యొక్క మెప్పు అనునది, అతని యొక్క పాదముల చెంతకు త్రోయబడిన గర్వము అనబడు బంతివంటిదిగా నుండును.

కావలివాడు వుండవలసిన స్థలములో నుండక, బ్యాట్ అతని భుజము మీదనుండి పోయినప్పుడు, ఒక బంతిని వేసినట్లును ఆతని మెప్పు కనబడును.

మనిషి మెప్పు అనునది – మనిషి యొక్క స్టంప్సుకు పంపబడి,

భూతములను పడగొట్టజాలినదిగా, రెక్కలను విరుగగొట్టగలిగినదిగా,

ఆ ఆట యొక్క మైమరుపును ఎరుగనివారిని పడగొట్టినట్లుండును,

ఎందుకనగా జీవితపు ఆట యొక్క మైమరపు సరియైన స్థానములో నుండవలయును,

స్టంప్సుకు తగులక మునుపు, ఒక కుప్పగా కూలక మునుపు,

అంపైర్ పిలువక మునుపు, భూమియంతయు ఒకేచోట నిలచియున్న స్థలమునకు నడువక మునుపు అది ఉండాలి.

అక్కడ అనగా,

భూమి ఒక కుప్పగానున్న స్థలములో,

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

తమ తలలు ఊపుటకు మెప్పుగల జనసముదాయములు నిలబడి యుండగా,
అనగా ఏమి జరిగినది లేక ఏమి జరుగుచున్నది వారు వినునప్పుడు నిబ్బరముగా తలలు వూపుతుంటారు.
అప్పుడు తెరదించబడు శబ్దము వినబడును,
ఆవిధంగా తెరపడునుగాక,
ఆవిధంగా ఆ తెర మరల వెలుగును కలిగియుండుటకు పైకిలేవక యుండును.
జీవితపు స్థితి, అడిగినను తిరిగివచ్చే ప్రయోజనములుండవు,
దానికి సంబంధించిన రిహార్సల్స్ ఉండవు,
ఏనాడూ చదవనివాటిని వెనుకనుండి చదివి వినిపించుటకు మనిషి యుండరు,
జీవితపు స్థితి, దర్శకులతో నింపబడియున్నది,
బాగుగా ఏకీకృతము చేయబడిన వెలుగు కలిగియున్నవి,
రెక్కలు కలిగి, వెనుకనుండి మాటలు అందించేవారు నిలచియుందురు.
జీవితము నిర్మింపబడి, చిత్రీకరించబడిన రీతిగా,
స్వంత ఆలోచనల కనుగుణంగా,
మొదటినుండి, జరుగబోవునది పూర్తిగా ఎరిగియున్నవాడు చూపిన విధముగా,
జీవితపు స్థితి నిండియుండును.
జీవితపు స్థితిని ప్రవేశపెట్టువాడు,
ఇప్పటికే జరిగిపోయిన మొదటి అంకమును,
ఇంకను జరుగబోవు మూడవ అంకమును ఎరుగును.
జీవితపు స్థితిని ప్రవేశపెట్టువాడు, అంతిమంగా సంతోషము జరిగించుటను ఇష్టపడును.
జీవితపు స్థితిని వ్రాయువాడు చీకటిలోనికి, వెలుగులోనికి చూడగలడు.
అతనికి మూడవ అంకము వెలిగింపబడుతుందో లేదో తెలియును.
లేక వెలుగు లేకుండా చీకటిమయంగా జరుగుతుందో తెలియును.
మొదటి అంకమునకు ముందే ముందటి వ్రాతలను వ్రాసి ఇవ్వాలని అనుకొంటున్నాడు.
రెండవ అంకముగుండా పోతున్న వ్రాతలను కూడా ఎరుగును.
జీవితపు స్థితిని వ్రాయువానికి, ఇంతకు పూర్వము నిర్ణయింపబడినది మార్చబడి యుండి ఇవ్వబడును.
క్రొత్త లేఖనమును, తగినది పనికి వచ్చునదియునైన లేఖనమును చూచి తేడా తెలిసికొనుటకు వానికి సమయముండదు,
ఆ పనిలోనున్న ప్రాధాన్యత కలిగియున్న మనిషి, వ్యతిరేకించబడిన ఆ లేఖనమును వెంబడించలేదు.

# ఒక సింహాసనముపై నధిరోహించుట

సింహాసనము నధిష్ఠించుట అనునది గద్దె దిగవలసిన పరిస్థితులలో జరుగదు.
ఇంతకు పూర్వము పోయిన దానికి బదులుగా జరుగదు.
ఒక వ్యక్తి యొక్క అధికారమును బట్టి అది జరుగదు.
సింహాసనముపై కూర్చుండుట ఒక జన్మహక్కుగా వస్తున్నది.
ఎంతోకాలంగా వంశానుక్రమణంలో వచ్చునట్లుండును.
ముందు రోజులలో చనిపోయిన వానియొక్క అధికారమును పంచుకొను నట్లుండును.
జ్ఞానము కలిగిన దినములలో అది జరుగును,
తెలివి కలిగిన దినములలో జరుగును,
పరిశుద్ధాత్మ యొక్క పునర్జన్మనుబట్టి,
ఆత్మ యొక్క పట్టా వలన,
మనుష్యుని యొక్క మార్పు వలన జరుగును,
అది ఒక ఘనతకు సంబంధించినదై యుండును,
ఒక ఒప్పుదలకు సంబంధించినదియై,
నీతిమత్వముతో నింపబడిన కప్పుతో ఇవ్వబడుతున్న,
జన్మహక్కుకు సంబంధించిన వాగ్దానము గలదియైయుండును.
సలహాల నిచ్చు స్థాయికి ఒక కిరీటము కలుగును,
ఒక రాజ్యము యొక్క విషయాలకు సమీపముగా కిరీటమును రాబట్టును,
రాజు కుటుంబమునకు, వారసత్వమునకు, వుండవలసిన స్థితిని కలిగియుండును.
సింహాసనముపై నెక్కుట అనునది, గౌరవ సూచకమైయున్నది,
ఒక ఆత్మను ఆహ్వానించునదియై యున్నది, ఒక వాగ్దానమును నెరవేర్చుటయు నైయున్నది.
సమానత్వము కలిగినవారి మధ్య తేడా తీసికొని వచ్చును,
పరిసరములలో మార్పువచ్చును, ఆ కిరీటము వున్నవాని యొక్క శక్తి యుక్తులను మార్చును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

సింహాసనము నెక్కుటను చూచి జనములు ఆనందింతురు,
తిరిగి పట్టాభిషేకము సందర్భముగా విందు ఏర్పాటగును,
క్రొత్తదైన మనుష్యుని ముఖంలో దేవత యొక్క సముఖము కన్పించును.
అది తండ్రి యొక్క సలహాను వినునట్లు చేయును,
కుమారుని యొక్క హక్కును గూర్చి వినిపించును,
పరిశుద్ధాత్మ యొక్క అజమాయిషీని గురించి వినును,
సింహాసనము నెక్కుట అనునది, కాలమునకు మించినదియై యున్నది.
మానవుని శక్తికి మించినది, రెండవ మరణమును గుర్తుచేయు సమాధికి మించినది.
మానవజాతిని అది వెంబడించును,
జయించినవానికి కిరీటమును ప్రదానము చేయుటతో కలసియుండును,
దేవుని కుటుంబులోనికి ప్రవేశింపచేయుటకు తగినదిగా నుండును.

# దేవుని జ్ఞానము (2)

దేవుని జ్ఞానము - సముద్రములో నురుగును చేసినది,
ఆకాశమునకు రంగునిచ్చునది,
భూమిమీద మనుష్యుణ్ణి నిలిపింది.
దేవుని జ్ఞానము - పక్షులను ఒకచోటికి ప్రోగుచేయు,
పశువులను ఒకచోటినుండి మరియొక్క చోటికి పంపును,
ఆతడెక్కడి నుండి వచ్చాడో ఆ స్థలమునకు తిరిగివచ్చునట్లు చేయును.
ఒక పక్షి తన గ్రుడ్లను పొదుగునట్లు చేయును,
ఒక దర్శనము అందుబాటులో నుండునట్లు,
ఒక మాటతో పెద్ద తుఫాను ఆపునట్లు చేయును.

తెలివితక్కువవారు దేవునికి జ్ఞానము ఎరుగక దానిని తప్పుగా ఎంచుదురు,
తెలివైనవారు ఎన్నడూ తప్పుగా ఎంచరు,
బుద్ధిహీనునికి దేవుని జ్ఞానము తెలియదు.

జ్ఞానము కలవారికి అది ఆశ్చర్యము కలిగించును, విద్యావంతులకు అబ్బురము కలిగించును,
దైవభయము కలవారికి కృతజ్ఞత కలిగియుండునట్లు నేర్పును,
నిష్కర్షగా నుండువారికి పవిత్రత నిచ్చును.

దేవుని జ్ఞానము అందరు పొందవచ్చును, చాలా తక్కువ మంది మాత్రమే ప్రయత్నిస్తారు.

అది నీతిగల వారికి ప్రత్యేకము, కుటుంబములో అందరు దానిని పొందగలుగుతారు.
సృష్టి యొక్క హృదయ స్పందనను అది కలిగి యుండును,
శాశ్వత రాజ్యము యొక్క జ్ఞానము కలిగియుండును, నడిపింపుకు కావలసిన మనస్సు కలిగించును.
దుమ్ము, ధూళి కలిగియుండు పరిస్థితిలో దేవుని జ్ఞానము కనబడదు.
అధికారముగల కన్నులనుండి జాగ్రత్తగా చూచినను కనబడదు.
మనిషియొక్క గ్రంథములలో కనబడదు.
మనిషి యొక్క జ్ఞానము అనునది, విషయ స్పందనలో ప్రత్యేకత కలది,
ప్రకటించుటకు కావలసిన అంశముతో నిండియుండని ఒక భాషయై యున్నది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

మనిషి యొక్క మెదడు నుండి బయటికి వచ్చునట్టిది కాదు.
దేవుని జ్ఞానము కావలసినప్పుడు గ్రహించవచ్చును.
ఆత్మచేత పరీక్షింపబడవచ్చును.
మనిషి యొక్క అనుభవములో ఉపయోగించవచ్చును,
సందర్భమును బట్టి తీసికొనవచ్చును,
మనస్పర్థలను సరిచేయగలదు.
దేవుని జ్ఞానము ఎల్లప్పుడు సత్యముమీద నాధారపడియుండును,
నిక్కచ్చిగానుండు, పవిత్రమైన నీతిమత్వమునకు ఒక కొలబద్ద వంటిది.
మనిషి దీనిని కోరుకొనవలసియున్నది, మనిషి తెలివితేటలకు గమ్యముగా నుండాలి.

పరిపాలనకు అవుసరమైనదిగా నుండి, సరియైన పరిపాలన తానుగా చేయగలుగునట్లు మనిషికి పనికి వచ్చును.

ఎందుకనగా దైవజ్ఞానముతోనే ఒక రాజ్యము పుట్టును,
ఒక రాజ్యము నిలబడును,
ఒక రాజ్యము మనుగడ కలిగియుండును,
దాని ద్వారానే ఒక రాజ్యము శాశ్వత కాలము నిలచును.

# మనిషి యొక్క విస్మయము

మనిషి విస్మయము కలిగియుండుట దేవుని వలన కాదు.
అది దేవుని నుండి వచ్చినది కాదు.
ఒక అపనమ్మిక వలన ఈ విస్మయము కలుగును,
అవగాహన లేకుండుటచేత వచ్చును,
సత్యమును దాచియుంచుటచేత వచ్చును.
అది అతనిని దానిలో కలుగజేసికొనునట్లు,
ఒక అబద్ధమును వెదకునట్లు, సాతానుయొక్క ఒక ఆయుధమును ఉపయోగించుటకు,
మనిషి భయమును మాటల ద్వారా చెప్పుటను కలిగించును.
అది ఒక నీడ మీద కోపగించి, కేకలు వేయునట్లుండును,
చీకటిలో ముఖములను చూచును,
మనిషి శరీరమును ఎగిరిపోగలుగునట్లు చేయును,
ఒక పగటి కలలో భయమును కలిగించును,
ఎందుకు, ఏమిటి అను ప్రశ్నలకు, దయ్యము జవాబిచ్చునట్లు అడుగును.
ఊహలలో ఎంతో పనికిమాలిన ఫలితములను కలిగియుండును.
అది దేవునికి సంబంధించియున్నది,
మనిషి అబద్ధపు ఫలితములకు ప్రయత్నించుటచేత ఈ విస్మయము పరమునకు సంబంధించినది.
ఈ అబద్ధపు, పనికిరాని ప్రయత్నములు, కాలము వృధాయగుటకు తీసికొనబడుచున్నవి.
నిరుత్సాహపడుటకు దారితీయును, ఒక లోతైన స్థలములోనికిపోయి బయటికి మార్గము తెలిసికొనలేని పరిస్థితికి నడపును.
మనిషి తప్పించుకొనుటకు ఈ మార్గములు సహకరించును,
ఎల్లప్పుడు వెలుతురువైపుకు తప్పించబడుటకు ఉపయోగించును.
ఎదుర్కొనిన వాటిని జయించుటకుపకరించును,
ఇబ్బందిలో ఇరుక్కొన్న మనిషి యొక్క ఆర్తనాదము వినును.
అబద్ధపు ప్రయత్నములు, తప్పుడు గమ్యమును ఖాయపరచనీయ కూడదు,
దానిని ముంచివేయుటకు, దానిని ఇరుకులో పెట్టుటకు,
ఆత్మ యొక్క శబ్దమును బయటికి రాకుండా చేయనీయరాదు,
ఆత్మయొక్క పిలుపును వినకముందు మనిషిని నిశ్శబ్దముగా చేయరాదు.
ఎందుకనగా ఆత్మ యొక్క పిలుపు మనిషి యొక్క ఆత్మను తెప్పరిల్ల జేయును.

మూడింటిని చురుకుగా చేయును, ఈ మూడును జాగ్రత్తవహించునట్లు,

ఇప్పుడు ఎంపిక చేసికొనుటకు కావలసిన అభిప్రాయము కలిగి యుండునట్లు ఈ మూడింటిని సిద్ధపరచును.

ఆత్మ యొక్క పిలుపు శరీరమును సిద్ధపరచును, ఆత్మను లోబడజేయును.

ఆత్మ యొక్క పిలుపు అన్నివైపులకు పోవును, అందుబాటులోని చోటులకు పోవును,

ఆకాశములకు చేరును,

నిద్రించుచున్న ఆత్మలను మేల్కొలుపును,

ప్రత్యేకమైన యజమానిని కొలుచుటకు ఇబ్బంది పడునప్పుడు సహాయము నిచ్చును.

ఉన్నవి ఉన్నట్టుగా వెలుగులోనికి నడిపించబడునట్లు అది కాపరిగా నుండును.

ఆత్మను కాపరిగా, కాపుకాయుట అనునది,

దేవుని ఉచ్ఛతమైన ఏర్పాటు యొక్క రక్షణ,

మనిషియొక్క ఇష్టానుసారము నడచును.

విశ్వాస బీజములను బట్టియుండును,

మనిషి యొక్క ప్రవర్తనా సరళి ఏర్పడిన తీరుకు లోబడియుండును,

మనిషి యొక్క ఇష్టానుసారము నడచుటకు లోబడియుండను.

అది ఆతని ఎంపికను బట్టి వచ్చు గమ్యమును లేక అతని నడవడికలో లోపమును బట్టి వచ్చు గమ్యమును చేరును.

మనిషికి ఇవ్వబడిన గమ్యము, ఆతని భవిష్యత్తులో జరుగు కార్య క్రమమునకు ప్రతీకగా నుండును.

జాగ్రత్తగా మనిషి ఎంపిక చేసికొన్న గమ్యములేక అశ్రద్ధగా వుండుటచేత వచ్చిన గమ్యము సంభవించును.

మనిషి యొక్క గమ్యము అనగా ఆతని మరణము తరువాత అతడు చేరుకొను గమ్యము, మనిషి యొక్క నిజస్థితికి లోబడి యుండును.

అది అలా వచ్చుటచేత, అది ఆవిధముగా తెలియపరచబడుటచేత,

ఆతని జ్ఞానేంద్రియములకు తెలుపబడుటచేత, ఆతడు వుండవలసిన స్థితిని అది చూపును.

# కుమారుని జన్మదినము

కుమారుని జన్మదినము, ఆకాశములను తెరచినది.
ప్రవచనమును నెరవేర్పుకు తెచ్చినది, పునస్సమాగమమును ముందుకు తెచ్చినది, ఆకాశము, భూమి, అందుండు సమస్తమును,
దానిమీదనుండు శరీరులందరిని తిరిగి ఏకీకరించును.
ఈ సృష్టియంతయు మానవునితో కరచాలనము చేయుటను,
సింహాసనము నధిష్టించుటను భూమిమీది తీసికొనివచ్చెను.
మనిషి యొక్క మార్గములను వాటి పవిత్రతను చూపుటకు వచ్చినది.
దేవదూతలు భూమిని చుట్టివచ్చునట్లు, బూరలను ఊదునట్లు,
మనుష్యమాత్రుడుగా దైవకుమారుని పంపుట ఆ దినమున జరిగినది.
భూమి కృప కొరకు వేడుకొనగా ఈ చర్య జరిగినది,
ప్రవక్తల ప్రవచనములను బట్టి జరిగినది,
ఒక రాజ్యమునకు సంబంధించినదిగా జరిగినది.
అంగీకారమును బట్టి ఈ జన్మదినము వచ్చినది,
ఒక బహుమానమునకు నాందిగా వచ్చినది,
మనిషియొక్క పాపస్థితిని బట్టి వచ్చినది,
అది దేవుని సమక్షములో మనిషి స్థితిని మార్చినది,
ధర్మశాస్త్రముతో మనిషికిగల సంబంధమును మార్చినది,
దేవునితో భవిష్యత్తులో జరుగబోవు సంబంధములు మార్చబడినవి.
మనిషి యొక్క స్వేచ్ఛా స్థితిమీద అది ప్రభావము కలిగియుండును,
దానిని ఉన్నత స్థాయికి లేపును,
స్వేచ్ఛగా చేసిన పనులకు తగిన బాధ్యతను ఏర్పరచును.
మనిషి స్వేచ్ఛగా చేసిన పనులకు లెక్క అప్పగించవలసినది తెలుపును,
మనిషి విషయములలో దేవుని అంశభాగము పంచుకొనుటకు తగిన పరిస్థితి కలిగించినది.

# దేవుని అలలు

దేవుని అలలు భూమిమీద వచ్చును, ఎదురుపడిన ఆత్మలనన్నింటిని ముంచి వేయును.

ప్రతి అల యొక్క చలనమునకు అనువుగా ఆ యాత్మలను ఉంచును.
ప్రతి అల కదలికను బట్టి ఆత్మలను స్థిరముగా నుంచును.
ఎదురయిన పాపమును అర్థము చేసికొనును,
అక్కడ మార్పు ఉండకూడదని బలవంతము చేయువారిని లెక్కించవు.
సహాయము కొరకు చాపబడిన హస్తమును వ్యతిరేకించినప్పుడు ప్రక్కగా ముందుకు సాగిపోవును.
అవి మనిషి యొక్క పరిసరములను మార్చును,
ఆతనిని ప్రయాణపు దిశమీద ప్రభావము చూపును,
మరొక తీరము చేరువరకు నడిపించును,
జీవితపు ప్రత్యేకతలను ముందుకు తీసికొనివచ్చును,
పారిపోవడానికి ప్రయత్నించే వారిని పరీక్షించును,
బురదగుంటలో ఆడుచున్నవారిని గమనించుచుండును.
దేవుని పరిశుద్ధతను నింపి నిండారులుగా వరదవలె పారునట్లు చేయును,
దేవుని సమక్షమును నింపి, పారునట్లు చేయును,
ఎక్కువకాలము గుర్తుంచుకొనబడే వరదలు,
అనగా తమ ఆత్మలను, అంతరంగములను మరియు శరీరములను నూతనముగా చేసికొని, తమ జీవితములకు క్రొత్త లక్ష్యములను ఏర్పరచుకొనిన వరదలు గలవారు గుర్తుంచుకొనునట్లు చేయును.

ప్రభువు యొక్క వరదల అల అనునది ఒక పొంగువలెను మరియు అడుగు భాగమును చేరునదిగాను వచ్చును,
ఎత్తైన అలలుగాను, పడిపోతున్న నీటిప్రవాహముగాను వుండును,
అది ఎంతో లోతుగాను, చాలా వెడల్పైనదిగాను వుండును,
ప్రభువుయొక్క వరద నీరు, మనిషికి శ్రద్ధ కలిగించు కాలములో, అవుసరమైన వేగమును, చలనమును ఎరుగును,
మనిషి స్వేచ్ఛగా ఆలోచించగలకాలము, అతడు పూర్ణహృదయముతో బయటపడుకాలము నెరుగును.
అలాగే మారుమనస్సు నిక్కచ్చిగా లేనప్పుడు కలిగే ప్రభావమును ఎరుగును,

బలమైన ఆటంకము వెనుకదాగియున్న పాపము యొక్క ప్రభావము మనిషి మీద కలిగించునట్టి స్థితిని ఎరుగును,

చావు వరకు పాపమును విడచిపెట్టనిచో మనిషి మీద కలుగు ప్రభావము నెరుగును.

ప్రభువు యొక్క వరద, మనిషిమీద ప్రభావమును అనగా,

దేవుని వెలుగులో అతడు చూడబడగా,

దేవుడు తన దీపముతో మనిషిని వెదకుటకు ఆ వెలుగును మనిషి చుట్టూర ప్రసరింపచేస్తుండగా,

తన దేవుని సన్నిధికి చేరడానికి అతని మార్గమును వెలుగుతో నింపు సమయములో మనిషి మీద ప్రభావము నెరుగును.

అట్టి పరిస్థితులలో, భూమి యొక్క మురికి ప్రదేశములలో మనిషి దొర్లాడడు,

అధికారము ఏకీకృతమైన స్థానములలో, ఏమాత్రము పంటపండని ఎడారి ప్రదేశములో మనిషి యుండడు.

అట్టి ప్రదేశములలో అతని పేరు పిలువబడదు,

జాగ్రత్త వహించేవారు కొద్దిమంది మాత్రం ఉంటుండగా,

అనేక జనముల మధ్యలో ఒంటరితనము ఇంకను నివసించుచుండగా,

ఆనాటికి, ఎక్కువ సంఖ్య, అవుసరములేదు అని చెప్పబడినచోట మనిషి ఇకమీదట కదలాడడు,

అప్పుడు మనుష్యుడు తన హృదయములో శాంతిని కలిగియుంటారు,

ఆతని ఆత్మలో సంతోషమును కలిగియుందురు,

అంతరంగములో ముఖ్య సంతోషము,

దేవుని యొక్క జ్ఞానము మరియు దేవుని యొక్క చిత్తముచేత మనిషి యొక్క జ్ఞానము పెంపుచేయబడుటచేత వారికి ఆ తృప్తి కలుగుచున్నది.

అప్పుడు మనిషి దేవునికి స్నేహితుడుగా నుండగలడు,

దేవుని మందలోనికి అతనిని ఆహ్వానించబడును,

ఒక పవిత్ర వస్త్రమును మరియు కిరీటమును మనిషి పొందగలడు.

అప్పుడు మనుష్యుడు దేవునిచేత ఇవ్వబడిన వాగ్దానములు పొందును,

ఆతనిని జతగాడు, నీతివలనను, విశ్వాసముచేత తన నమ్మకముచేత అది సాధింపవచ్చును.

# మనిషి యొక్క పదఘట్టనలు

మనిషి యొక్క పదఘట్టనలు జాగ్రత్తగా వేయబడునవికావు.
భూమి మీద పడుతుండగా ముందుగానే పరీక్షించి వేయబడినవికావు,
ఉపయోగపడుతున్న జ్ఞానమువలన వచ్చినవికావు,
అవి సాధన చేయబడుతున్న జ్ఞానమునకు గురుతుగా నుండునవికావు.
మనిషి యొక్క పదఘట్టనలు, శరీరముయొక్క ప్రతిరూపముగా నుండును.
అంతరంగమునకు సాక్ష్యముగాను, ఆత్మకు అనుభవముగాను వుండును.
భూమి మీద మనిషి జీవించుకాలములో మనిషికి వుండునట్టి రికార్డుగాను,
అది మనిషి వెంటవచ్చునది మరియు సత్యమైనది,
తప్పించుకొనడానికి మనిషికి వీలుకానిది.
ఆతని పూర్వపు కోరికలను రహస్యముగా చూస్తుండగా వెలుగులేనిదిగా నుండును.
మనిషి పాదఘట్టనలు చీకటిగుండా వచ్చునట్లు చేయును,
అతనిని బురదలోనుండి దూరముగానగుటకుగాను తీసికొని రాబడును,
వారు చేస్తున్న ప్రయత్నమునకు వెలుగురేఖలు,
వారియొద్దనున్న పటములో కావలసినవి లేనట్లు తెలియును.
మనిషి యొక్క పదఘట్టనలు,
సహాయము ఇవ్వచూపుచున్న అంతరంగమును,
ఖచ్చితమైన మార్గమును చూపునట్టి అంతరంగము,
తప్పక చేరవలసిన గమ్యమును బట్టి అడుగులు వేసే స్థలమును,
ఆటంకమును చూపుచున్న పాదమును, చూపినచో, శబ్దము తన పనిని చేయును,
మనిషి యొక్క పాదఘట్టనలు ఎక్కువగాను, భిన్నముగాను ఉండును.
శరీర సంబంధమైన జ్ఞానమును కలిగించును, ఆత్మ యొక్క పరిస్థితి నుండి జ్ఞానము మార్చబడుచున్నది.
మనిషి పరిసరములకు లోబడి, అంతరంగము యొక్క పరిస్థితిని కొలుచును,
మనిషి యొక్క పదఘట్టనలు, ఆ పగలు ప్రయాణిస్తూ మనిషి వదలి వేసిన వాటితో, ఇవి తయారగును, ఆ రాత్రికాగానే అతని పనులు ఆపగానే అవి సిద్ధమగును.

అతడు బయటికి పోవలెనని తలంచినప్పుడు ఇవి కనబడును,

అతడు నిలబడడానికి ప్రయత్నించినప్పుడు చూచును,

అతడు తన ఎత్తు పెంచుకొనునప్పుడు, అతడు తల్లిగర్భమున నున్నట్లు ఊహించు కొనినప్పుడు మనిషి యొక్క పాదముద్రలు కలిగించును.

మనిషి తన ప్రవర్తనను బట్టి నడచుకొనుచుండగా అతని పదఘట్టనలు కనబడును.

రాత్రియందు తన ప్రవర్తనలోని రహస్యాలను దాచుకొనడానికి ప్రయత్ని స్తున్నప్పుడు అవి కన్పించును.

మనిషి యొక్క పాదముద్రలు అతని వాసనను తెలుపును.

అతడు ఆ వైపుగా వెళ్ళిన విషయము, ఏ ప్రాంతములో అతడు తిరుగుటకు ఇష్టపడుతున్నాడో తెలుపును.

మనిషి యొక్క పాదముద్రలు –

ఆతని జ్ఞానేంద్రియములకు కలిగిన జ్ఞానముపట్ల అతనికి వచ్చిన మార్పును తెలుపును.

చెడగొట్టునట్టి రూపమును లేక ఆవిష్కరించబడిన రూపమును తెలుపును.

తనను తాను దానిలో కలుగజేసికొనే విషయమును, స్వీయతప్పును ప్రకటించునట్లును,

స్వీయ పరిశీలనను, ఒక ఖాళీ పాత్రలో జరుగునట్లు జరుగును.

మనిషి యొక్క పాదముద్రలు, అవి ఎలా సృష్టింపబడినది అర్థము చేసికొనకుండా వుండునట్లు చేయును.

వారి రికార్డు ఏమీ మార్పులేకుండా ఎలా వున్నది,

ఒక అలవాటును వారు ఎప్పుడు విడచిపెట్టారు లేక కలుగజేసికొన్నారు అనునది చేరవలసిన గమ్యమును చేరుటకు ముందుగానే నడిపింపు వచ్చే విషయమును,

ఆతని ఇప్పటి స్థితిని గురించి సాగిపోతున్న ప్రయత్నమును, దాని సూచనను అది చూపును.

ఈనాటి మానవుని పరిస్థితి, ఆతని స్వేచ్ఛాయుత ఆలోచనలను ప్రకటించును.

జీవిత విషయములు ఎదుర్కొనుచుండగా, చూపబడుతున్న స్థంభము లను నిర్లక్ష్యపరచుచూ,

రానున్న విషయములను గురించిన ఆలోచన, తన జీవితశైలి వలన వ్యర్థమైన ఫలితము వచ్చునను సంగతిని ప్రతిబింబించును.

ఈనాటి మనిషియొక్క స్థితి,

ప్రేమగల దేవుని జ్ఞానమును మధనము చేయుటను చూపును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఈనాటి మనిషియొక్క స్థితి,
వెనుకకు తగ్గునట్టి పరిస్థితిని,
వ్యతిరేకించునట్టి పరిస్థితిని,
ప్రేమగల దేవునితో పరస్పర అవగాహనగల సంబంధమును ప్రతిబింబించును.

అది ఈనాడు ప్రేమగల దేవునిచేత, కృపాయుగములో ఇవ్వబడిన సమయమును వ్యతిరేకించుట లేక మాయము చేయుటను చూపును.

ఎందుకనగా పాదముద్రలు చేయువారిమీద శాశ్వతమైన కృపజాలువారును.
ఆ కృపా సింహాసనము నుండి,
సిలువ ద్వారా స్థాపించబడిన నూతన నిబంధనయను వస్త్రము క్రింద రక్షణ పొందవలసియున్నది.
ఒక హృదయము అణకువతో నిండినప్పుడు,
పూర్తిగా క్షమాపణ నొందినప్పుడు,
వెదకుచుండినప్పుడు,
దానికి తగినట్లుగా జవాబు ఇచ్చుచుండగా, పరలోకములో ఆ శబ్దము ప్రతిధ్వనించును.

# ప్రభువు యొక్క వెబ్‌సైటు (సాధ్యపరచును)

ఈనాడు ప్రభువు యొక్క వెబ్‌సైటు వచ్చియున్నది.
యుద్ధమార్గములోనికి తీసికొని రాబడినది.
సాతాను శక్తులనెదిరించుటకు తీసికొని రాబడినది,
మనిషి యొక్క ఆత్మకు, అంతరంగమునకు స్వేచ్ఛను కలిగించుటకు కొనిరాబడినది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ ఈనాడు,
మనిషికి పరిచయము చేయబడినది.
వాక్యప్రకారము పుట్టినది, అనుకొనిన రీతిగానే వచ్చినది,
జ్ఞానయుక్తమైన దినములలో తెలివితో సంధించబడినది,
మోసపూరితమైన కాలములో, సత్యముతో నింపబడినది,
రానున్న దుర్దినములలో నుండుటకు జీవజలము మరియు జీవాహారమును పొందియున్నది.

ఈనాడు ప్రభువు యొక్క వెబ్‌సైటు,
పవిత్రతతో నింపబడి ఇవ్వబడినది,
సాక్ష్యమిచ్చుటకు ఇవ్వబడినది,
సత్యమును వెల్లడిపరచునట్టిదిగా ఇవ్వబడినది.
వెలుగు కనబడకుండా చేయునట్టి అద్దములేకుండా ఇవ్వబడినది,
ఈనాటి మనిషియొక్క నడవడిక కొరకు ఇవ్వబడినది,
భవిష్యత్తులో మనిషికి అవుసరమైన శక్తినిచ్చునదిగా ఇవ్వబడినది,

ఒక రాజ్యముయొక్క తాళపు చెవిని త్రిప్పగల ప్రభువుయొక్క వెబ్‌సైట్ కన్పిస్తున్నది.
ప్రకటించబడిన కాలము, మనుష్యుని జీవితములో కనబడునట్లు తాళము తీయగానే కనబడును,
తాళము తీయగానే, మనిషియొక్క బ్రతుకంతటిలో కావలసిన స్వేచ్ఛను కలిగియుండును,
తాళము తీయగా, మనిషి వెదకి, కనుగొని, స్థిరత్వము కొరకు కావలసిన జ్ఞానమును పొందును.

ఈనాడు,
దాని మూల్యము చెల్లింపబడగా అది బల్లయొద్ద ఆగును.
పరము నుండి తేబడిన ప్రత్యేకతల చేత అలంకరించబడి, నిలచియుండును.
ఆత్మను, అంతరంగమును సంతోషపరచునట్లు వచ్చిన అతిథులను సేవించుటకు నిలబడియుండును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆ బల్ల యొద్ద,

సలహా నిచ్చుటకు, ముందుగా హెచ్చరించుటకు,

పరిశీలించుటకు, సమాచారము అందించునట్టివి,

నిర్మించబడుచున్న గదులలో సహకరించుటకు,

వానిని నిర్వహించుటకు, ఎదిరించబడినప్పుడు ఇంటిని, హాళ్ళను బల పరచుటకు, పెంపుచేయుటకు, లోపలనుండు దానంతటితో ఒక ఆలయమును విలువగా నెంచుటకు, నిలచియుండును.

ఈనాడు ప్రభువు యొక్క వెబ్‌సైట్, భూమ్యంతముల నుండి, దూర సముద్రముల లోని దీవుల నుండి, దేవుని వాక్యముతో, దేవుని పతాకముతో, దేవుని కృపతో, గట్టిగా ఈలవేయును.

అది ఇప్పుడు ప్రకటన రోజులను ప్రచురించును, అబద్ధ ప్రవక్తల రోజులను, తండ్రి చిత్తమును బట్టి నా అంతరంగమును గురించి నా ప్రవక్తల యొక్క రోజులను ప్రకటించును.

ఆనాడు నా శిష్యుడైన యోహాను యొక్క ప్రకటన దృశ్యము ముందుకు వచ్చును,

ఎదురుచూస్తున్న వధువు సంఘమును గురించి అర్థము చేసికొనుటకు, ముద్రలు తీయబడగా వధువు తన అందమైన వస్త్రమును పరీక్షించుకొనును.

# సృష్టికి నామకరణము

మనిషికి ఈ లోకములో పేరుపెట్టుటకు కూడా అధికారముండును.

అతనికి ఎదురైన ప్రతిదానికి,

హస్తకృతములైన వాటన్నింటికి, శరీరము సృష్టించిన దానంతటినిని పేరుపెట్టగల అధికారముండును.

ఒక పేరు ప్రకటించిన తరువాత, దానిని ఖాయపరచిన తరువాత,

అవుసరమునకు అది ఉపయోగించబడును, ఆ శబ్దములు ఫలానావారు అని సూచించును, జీవముగలవారు దానికి ప్రతిగా జవాబిస్తారు.

పేరు ఒకరికి ఇవ్వబడితే అది పద్ధతిగాను, క్రమముగాను ఉండును.

మనిషికి వచ్చిన భాషకు సంబంధించి యుండును,

మనిషి అంతరంగమునకు అనుకూలముగా,

మనిషి ఆత్మనుండి ఎక్కువగా పలుకబడినప్పుడు, దేవుని కోపమునకు పాత్రమగును.

దేవుని శాశ్వతమైన రాజ్యములో, పేరునుబట్టి కూడా స్థానముండును.

ఉన్నవాటన్నింటిని పేరున పిలువవలెననియు,

ఆనాడు, దినములోనున్న ప్రతియాత్మకు పేరుండునట్లును,

రాత్రియందుండు ప్రతియాత్మకు పేరుండునట్లును,

దేవుని ముఖమును చూచు ప్రతియాత్మకు పేరుండునట్లు,

ఉన్నది, లేనిది అన్నింటికి పేరుండునట్లు చూడబడును.

గనుక దేవుడు నిత్యము బ్రతికియుండు జీవులకు పేరుపెట్టును.

ఆయన చిత్తప్రకారము ఆయా స్థానములలో నుంచబడిన వాటన్నింటికి పేరు పెట్టును.

అందుచేత దేవుడు ఆపేరుల విషయములో వివాదము కలిగియుండడు,

పేరు మరచిపోడు, పేర్లను పాడుచేయడు,

ఎందుకనగా పేర్లు తమ అస్థిత్వమును కలిగియుంటాయి.

కనుక వారి వివరములు జాగ్రత్తగా వ్రాయబడియుండును,

అన్నిపేర్లు ఒక పద్ధతిలో అమరిక కలిగియుండును,

దేవుని ఇంటిలో ఒక దానికొకటి అడ్డముగా వ్రాయబడినవియు నుండును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

కనుక జీవితము యొక్క పూర్తి వివరములు,
చాలా తేలికగా సిద్ధపరచవచ్చును,
దేవుని చిత్తముచేత సిద్ధపరచబడవచ్చును,
న్యాయ విచారణ కొరకు వానిని తేవలసియుంటే,
అంగీకరించకపోవుటకు తగిన బాధ్యతను నిర్ణయించుటకు,
తెలియకుండా ఏర్పడిన సంబంధములను ఖాయపరచుటకు,
మనిషి యొక్క ప్రయోజనమునకు సిద్ధపరచబడవచ్చును.
తెల్లని రాతిమీద వ్రాయబడిన క్రొత్తపేరు,
దేవుని నుండి అనుగ్రహించబడిన రహస్య బహుమతియై యున్నది.
మనిషి తన జీవితములో దానిని ఎరుగడు,
ప్రతి అంతరంగమును సిద్ధపరచి దేవుడనుగ్రహించిన పేరు అది.
ప్రతి వానిని దేవుడు ఎరుగును,
ప్రతి వానిని దేవుడు ప్రేమించును,
ప్రతి వానిని తనయొద్దకు రమ్మని ఆహ్వానించుటకు దేవుడు ఇష్టపడు చున్నాడు.

అచ్చట, వారు నివసించిన ఈ లోకజీవితమును గురించి ఒకరితోనొకరు పంచుకొనునట్లు ఏర్పరచబడినది.

# దేవుని పిలుపు

ఈనాడు,

ప్రభువైన యేసుక్రీస్తు అను నేను,

నా లేఖకుని ద్వారా మీకు వ్రాస్తున్నాను,

దేవుని స్నేహితులుగా అగుటకు ఉద్దేశింపబడ్డారు గనుక మీరు దేవుని స్నేహితులు కావచ్చును.

ఈనాడు మీరు తెలిసికొనే అభిప్రాయంతో కలవాలని ఆశిస్తున్నాను.

మనుష్యుడు ఊహించలేనంత ప్రేమతో నేను మిమ్మును ప్రేమిస్తున్నాను.

నా ప్రేమ మీలో ఎన్నడు తప్పుంపట్టుకొనదు.

ఎన్నడూ తగ్గిపోదు, ఎన్నడూ ఫేలవముకాదు.

ఎన్నడూ కాదని వదలిపోదు, ఎన్నడూ ఖండించదు,

కుమారుని నుండి నీడను ఏనాడు తీసికొనిరాదు,

నేను మరల వచ్చుటను గురించి మాట్లాడుచున్న నా పుస్తకము నేను తెచ్చాను,

కృపాయుగము యొక్క ఆగమనమునకు ముందున్న కాలములో, కట్టుబాటు కలిగియుండవలెనని తెలుపు నా వెబ్‌సైట్‌ను తీసికొని వచ్చాను.

ఈనాడు నేను తెలియపరచుచున్నాను –

నా రాజ్యముయొక్క పతాకమును, నా స్థానముయొక్క స్థాయిని,

నా నాట్యముయొక్క పతాకమును, నా అంతరంగపు గురుతును తెలుపుచున్నాను.

నా ప్రకటన గ్రంథములో యోహాను దర్శనము యొక్క భావమును, ఈనాడు నేను తెలియపరచుదును.

ఈ కాలమునకు తగిన ప్రవచనసారమును పూర్తిగా అర్థము చేసికొనగలుగునట్లు పూర్తిగా లోబడినవారికి తెలుపుచున్నాను.

ఎందుకనగా ఇది సిద్ధపడుటకు సమయము.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

మీరు ఆహ్వానించబడుటకు సిద్ధపాటు కలిగియుండుటకు ఒక అవకాశము మరణానంతరము దేవుని సమక్షములో నుండుటకు తగిన ఏర్పాటు కొరకు అవకాశము.

శరీరముతో జీవించుచున్న ఈ కాలములో, మరణానంతరము జీవించుటకొరకు సిద్ధపడుటకు ఆహ్వానము.

ఇంటికి నీవు వెళ్తున్న నీ తిరుగు ప్రయాణములో, ఈనాడు నేను ఆహ్వానిస్తున్నాను, దేవుని కుటుంబములోనికి ఆహ్వానిస్తున్నాను. ద్వారము మూయబడి తెరదించబడి, నీవు మరణించే కాలమునకు ముందే ఆహ్వానిస్తున్నాను.

నిన్ను ఆనందమయ జీవితములోనికి, ఆనందము కలిగియండుటకు

ఒక శాశ్వత రాజ్యమును సంపాదించుకొనుటకు ఆహ్వానించబడు చున్నారు.

ఈనాడు మరియొకసారి దేవుని సత్యమును మనిషి జ్ఞానముముందు తీసికొని వస్తున్నాను.

మనిషియొక్క ఆత్మను మించి ఆతని తెలివి వ్యవహరించకుండా వుండునుగాక,

మనిషి ఇవ్వబడు ఘనమైన అవకాశముయొక్క ఘనతను ఆతని జ్ఞానము ఆపివేయకుండునుగాక,

దానిని దుమ్ములో పడి పనికిరాకుండా చేయకుండునుగాక,

దేవుని ఊహలు, ఉద్దేశములు వ్యర్థము చేయబడకుండునుగాక,

అతడు తన ధ్యేయమును ఎంపిక చేసికొనునట్లు, అనగా మనిషియొక్క స్వేచ్ఛను అంగీకరిస్తూ దేవుడు యొక్క అభిప్రాయములను వ్యర్థము చేయకుందురుగాక.

మనిషి తెలివి బద్ధకమునుకు దారితీయునదిగా ఉండరాదు.

ఒక భయంకరమైన ఆలస్యమునకు, అనంతరము గమ్యము చేరుటకు ఆలస్యమగుట అనునది జరుగకుండునుగాక.

కనుక నేను, అనగా ప్రభుడైన నేను, ఈనాడు మనిషికి పిలుపు ఇస్తున్నాను.

ప్రభువుయొక్కవెబ్‌సైటును చూడవలసినదిగాను,

నేనే, మనుష్యుడు స్వేచ్ఛగా సిద్ధపడునట్లును, ఏర్పాటు చేశాను.

వెదకుడి మీకు దొరుకును,

చదవండి మీరు నా అంతరంగపు అభిప్రాయములను విందురు,

అడుగుడి మీరు దేవుని యొక్క వాగ్దానములను, పరిశుద్ధాత్మ యొక్క దీవెనలను పొందుదురుగాక.

# నూతన జీవితము

జీవితంలో మంచి వసంతకాలము మనిషి ప్రయోజనము కొరకైయున్నది.
దర్శనములు పూర్తిచేయబడతాయి, యుద్ధాయుధములు మోసికొని పోబడతాయి.
చనిపోతున్నవారినుండి స్వంతము వరకు వెదకును,
జీవితములోని వసంతము భవిష్యత్తును మార్చును,
వైద్యుని ఇబ్బంది పెట్టదు, తల్లిగర్భమునుండి అది సంభవించును,
జీవితముయొక్క అవుసరతను తెలుపును.
జీవితపు మంచి వసంతము, ప్రత్యక్షముగానుండుటకు ఎదుగును,
దాని తీక్షణత తగ్గువరకు పెరుగుచుండును,
చిన్నతనపు గొలుసులను కాపాడును, మంచిగానున్న గదులను ఇచ్చును,
సమయములో మంచి వసంతము యొక్క లక్షణములుండును,
ప్రతిమార్పును ఎరిగియుండును, ఖాళీలోమారుమ్రోగదు,
నూతన జీవితముగల జనమును మరల మరల కలుగచేయును,
క్రొత్త జీవితము అనునది, తలిదండ్రుల యొక్క ఆశీర్వాదము,
ప్రయత్నమునకు విలువను జోడించును,
ఆ కాలమునకు ఒక కారణము కలుగుజేయును,
ప్రేమను ప్రేరేపించునదిగా ఎదుగుదలను కోరును,
క్రొత్త జీవితము ఊయలలోని ఒక ఆటవస్తువువంటిది కాదు,
పిడికిళ్ళకు, బలముగా కొట్టుటకు పనికివచ్చునట్టి వస్తువు కాదు,
ఒత్తిడిగల చేతులను తట్టుటకు కావలసిన నేల కాదు,
అది మనిషికి శత్రువు కాదు,
అది సృష్టిలో ఒక చిత్రమైన అద్భుతము,
ఆకాశంలో ఒక అద్భుతము,
కుటుంబమునకు రక్షకుని వంటిది,
కలిసియుండుటను పూర్తిచేయునట్టిది.
వ్యాపారపు స్థలములో ఉపయోగించునది కాదు,
ఒక సంచిలో కుక్కుటకుపయోగించునది కాదు.
అయిష్టంగా చూసే కన్నుల కొరకు కాదు.

వ్యభిచారమునకు సంబంధించినది కాదు.

క్రొత్త జీవితము హృదయమునకు సహకారముగానుండును,

పట్టుకొనుటకు సిద్ధంగానున్న ముంజేతులలో, రక్షణను పొందగలదు,

దాని అవుసరతను, చూపును, తిరిగి ఎక్కువమొత్తమును ఇవ్వజూపును,

క్రొత్త జీవితము రాత్రి మరియు పగలు పనిచేయును,

శ్రమ కలిగిన తరువాత విశ్రాంతినొందును,

ఒక నవ్వును ఇష్టపడును, ఇష్టమునకు ఇష్టము ప్రతిగానిచ్చును.

క్రొత్త జీవితము ఒక పొడిగింపు వంటిది.

సజీవుడైన ప్రభునియొక్క బహుమానము,

ఎంతో జాగ్రత్త చుట్టియుంచిన ఒక బహుమతి, పోగొట్టుకొనబడని క్రొత్తగా పొందిన నూతన విషయము.

ఒక వరుసలో చూసి కావలసినది కోరుకొనునట్టిదికాదు,

పరీక్షించుటకు లేక వ్యతిరేకించుటకు అది పనికిరాదు,

శక్తికి తగినట్లుగా, తగిన మోతాదులో నుండును,

అది ఎల్లప్పుడు బట్టలు కలిగి, ఆహారము కలిగియుండును.

క్రొత్త జీవితము, సంతోషము యొక్క మూలములో నుండును,

ఒక కలను పూర్తిచేయునది, ఒక రిబ్బను అంటించినది,

ఒక రూపమును భద్రపరచునట్టిది.

ఒక వివాహమును అది పవిత్ర పరచును,

ప్రతి స్పందించుటకు తగినది,

ప్రతికూలత మీద విజయమిచ్చునది,

సంపూర్తిగా నుండుదానియొక్క ఉన్నతస్థానము.

అది రసీదు ద్వారా కట్టబడునదికాదు,

అది బానిసత్వమునకు లోబడునదికాదు, అది సంతలో అమ్మునది లేక కొనునది కాదు.

ఇతరుల చేతిలో కుదువపెట్టతగినది కాదు.

క్రొత్త జీవితము, బ్రతికియుండుటకు హక్కు కలిగియున్న, అది ప్రత్యక్షముగా నుండుటకు తగినది,

నేలమీదపడి పూలగ్లాసువలె ముక్కలగునది కాదు,

పనికిరానిదిగా అనుకొని నిర్లక్ష్యంగా ఖర్చుచేయునది కాదు.

క్రొత్త జీవితము ఒక మంచి అన్యోన్యతను చూపును,
స్థాయిని నిలబెట్టును, జీవితమునకు ఒక పద్ధతిని వెదకును,
ప్రేమగలవారి యొక్క పుట్టిన స్థలమును గౌరవింపజూచును.
ఒక దారమునకు కట్టునట్టిది కాదు,
అదృష్టమును బట్టి కదలునట్టి కలయిక వస్తువుకాదు,
ఒక గ్లాసులో జరుగునట్టి విషయముకాదు,
ఒక గృహము కొరకు ఎదురుచూస్తున్నది కాదు,
చిన్నచిన్న వస్తువులను సమీకరించి యుంచుటకాదు,
విడదీసి ఒక ఎంపికలో పెట్టుటకాదు, ఒక లోటుకొరకు వేరుచేయుట కాదు.
అవకాశములను వరుసలో నమోదు చేయుటకాదు.

క్రొత్త జీవితము నడిపింపబడుచున్నది మరియు దారి చూపబడుచున్నది.
దానిని పరిశీలించి, తర్ఫీదునిచ్చుటకు పనికివచ్చును,
నేర్పి, సరిచేయబడును, దానిని పొగడవచ్చును మరియు సందర్భోచితముగా దూషించవచ్చును.
మనిషి యొక్క పరిశోధనాలయములలో దాని వస్తువులు కనబడవు,
ఒక మనిషి తనయొక్క అంతరంగమును సృష్టించగలడా,
ఒక ఆత్మను సృష్టించగలడానికి ఒక ప్రవర్తనా విధానమును ఈ లోకంలో సిద్ధపరచగలడా ?
ఒక ముఖముమీద కన్నీటిని సృష్టించగలడా,
ఒక నవ్వులో ఒక సందేశమునుంచగలడా,
సృష్టింపబడిన దానిలో జీవమునుంచగలడా,
సంతోషముగానుండు శరీరమును సిద్ధపరచగలడా ?
మనిషి తన చేతులతో అంటుకొనును,
మనిషి తన జేబులలో వస్తువులుంచుకొనగలడు,
సాలి కలిగి ఎక్కువ శ్వాసను పీల్చగలడు,
గొప్ప గౌరవమును సాధించి గర్వముగా నుండగలడు,
మనిషి తన గొప్పతనమును బట్టి, దేవుని యొక్క విచిత్రమైన సృష్టిని గూర్చి ఆనందించగలడు.

# భూమి మీద స్నేహములు

భూమి మీద కలిగియున్న స్నేహములను తేలికగా తీసికొనరాదు.

అవి పర్వతముల పైభాగములలోనున్నవి.

అవి శాశ్వతంగా ఉన్నవి, ప్రేమపూర్ణుడైన దేవుని సందేశముచేత ఖాయపరచబడినవి.

దేవునిచేత ఖాయపర్చబడిన సంబంధమునకు మూలముగా తీసికొన బడినవి.

అవి ఆత్మ యొక్క జ్ఞాపకాలను తెలుపుచున్నవి,

అంతరంగము యొక్క జ్ఞాపకాలను, శరీరముయొక్క ప్రయాణమును తెలుపుచున్నవి.

భూమి మీది స్నేహములు, ఒంటరిగానున్న ఆత్మతో మాటలాడును.

బయటి మాట్లాడలేని అంతరంగముతో మాటలాడును,

చాలా ఉన్నతంగా వుండాలని తలంచే ఒక బలహీనతను శారీరికంగా కలిగియున్న దానితో మాట్లాడును.

అందుచేత స్నేహములు అనునవి భూమిమీద ఏర్పడుచున్నవి,

అవి ప్రోత్సహించును, అవి సిద్ధపాటు కాలమును అధిగమించియుండును.

అవి మనుష్యునికి ఒక ప్రత్యేకతను చూపును,

సహాయము కొరకు కలిగే అవకాశములను తెలుపును,

ఒక అవుసరతను సరిచేసికొనుటకు తగిన అవకాశములు తెలుపును,

రోదన చేస్తున్న ఒక ఆత్మను తెలుపును,

బాధపడుచున్న ఆత్మను తెలుపును,

పోయిన దానికొరకు విచారిస్తున్న విషయమును తెలుపును,

ముందు జరిగిపోయిన దానిని తెలిసికొనగలుగు సంతోషమును ప్రకటించును.

భూమి మీది స్నేహములు వేరువేరుగా నుండును,

ఒక వివాహము ద్వారా జరుగును,

ఒక పుట్టుక ద్వారా నిర్ణయము నొందును.

ఒక అనారోగ్యము చేత స్నేహము బలపడును,

అవి వేరగును,

ఒక సాక్ష్యములో ఒక మరణము ద్వారా అది సంభవించును.

ఎదుగుదలకల సమయములలో భూమిమీది స్నేహములు ఎరుగ బడును,
ఓడిపోవడమే కన్పిస్తున్న ఆరోజులలో స్నేహములు వ్యతిరేకించబడును.
భూమి మీది స్నేహములు, మాటిమాటికి పుష్పించు తోటలవలెనుండును.
దానిని పంచుకొనునట్టి నమ్మకము పుష్పించును,
ప్రేమను పంచుటకు వచ్చునట్టి వ్యక్తులు ఎక్కువగా కనబడుదురు,
ఎక్కువగా విడదీయబడునట్టి దానిని అవి కలుగజేయును,
దానిని బలపరచునట్టి స్థితిగతులను వికసింపజేయును,
వారసత్వపు ఫలములను పెంపుచేయును.
భూమి మీది స్నేహములు, ప్రకృతిలో లభించునట్టి సామాన్య విషయములు కావు,
మనము పొందే ప్రయోజనముల వరుసలో వచ్చునవి కావు,
మనిషి యొక్క సహజమైన చెడ్డగుణమును బట్టి సంభవించునవికావు.
శాంతి సమయములలో అవి ప్రారంభమగును,
శ్రమపడు దినములలో ప్రారంభమగును,
ఒత్తిడిగల దినములలో ప్రారంభమగును,
ఒత్తిడిలేని సామాన్య దినములలోను ప్రారంభమగును.
భూమి మీది ఈ సంబంధములు, ఒక ఉపోద్ఘాతముతో ప్రారంభమగును.
హృదయము నుండి వచ్చునట్టి మాటలతో,
తెలిసికొనదగిన పేర్ల వరుసలో నుండి,
ఒక సమూహములో జరుగు విందుకు ఆహ్వానము కలిగి,
ఒక గది లోనికి చక్కని ఆహ్వానముతో ఏర్పడిన అందమైన దృశ్యముతో,
ఇద్దరు సంతోషముగల వ్యక్తుల సంభాషణను ప్రారంభించుటతో,
ఒక ప్రార్థనకు తగిన జవాబును పొందునదిగాను ప్రారంభమగును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# కోతకాలపు అగ్ని

భూమి మీద దావానలము వ్యాపించును,
భూమి మీద దావానలపు రోజులు కనబడును,
భూమి మీద సంతతము దావానలము వ్యాపించును.

నా ప్రవక్తల కాలమైయున్న ఈ దినములలో, నా ఆత్మయొక్క అగ్ని ప్రవక్తయొక్క పిలుపును బట్టి జరుగను.

నా ప్రవక్తల ప్రవచనతుఫానులో, పరలోకపు అగ్ని, భూమిమీద అగ్ని తుఫానుగా స్థిరపడును,

అరణ్యములో అగ్ని రాజుకొను ఈ దినములలో నా ఆత్మదీపము పరలోక అగ్నిని భూమి మీదికి తెచ్చును,

ఎందుకనగా ఈరోజులలో, పరలోకము నుండి పరిశుద్ధాత్మ దీపము వెలుగుచూ వచ్చును,

ఆకాశమునుండి అగ్నిదీపము భూమిమీద అగ్నితుఫానుగా కనబడును.
ప్రజా సమూహములలో ఈ అగ్ని దావానలముగా మారును,
అట్లే జాతులలో, భూమి మీది భాషలలో, అగ్ని భూమివి నాద వెలిగించును.

తమ నోటినుండి వెలువడు, ఆత్మ ప్రవాహపు అగ్నిని ప్రకటించు మనుష్యుల భాషలు కలవారు,

ఆశీర్వదించబడినవారు, దానిని ఎరిగినవారు,
దానిని మాట్లాడగలవారు,
దానిని గ్రహించగలవారు,
దానిని నిత్యము సాధన చేయగలవారు ధన్యులు.

అందుచేత పరలోకపు పరిశుద్ధాత్మ అగ్నితుఫాను, ప్రతివారిని ఆశ్చర్యములో ముంచెత్తును.

వారు విగ్రహములవలె అవాక్కులగుదురు,
కాళ్ళు కదలలేని స్థితిలో అలాగే నిలబడిపోదురు,
వారు అనుకొనిన విధముగా కదలలేరు,
వారు కదల గలిగినట్లుగా కదలలేరు,
ఒక వ్యక్తినుండి మరియొక వ్యక్తికి ఈ అగ్ని వ్యాపించుటను చూతురు,
వెనుకకు కదలుదురు, తమ చేతులను కదపుచుందురు.
వారు దేవుని అగ్నిని చూతురు,

దేవుని చేత ఏర్పడిన అగ్ని,
అనగా మనిషి యొక్క విశ్వాసమును పరీక్షించు అగ్నిని,
మనిషి యొక్క బాధ్యతను పరీక్షించునట్టి అగ్నిని, చూచెదరు.
ఎందుకనగా దేవుని అగ్ని, కొందరిని భయముతో నింపును,
భూమి మీద ఒకచోట నుండి మరియొక చోటికి నడిపించును,
ఇతరులు ఆ సంతోష ఆనందములలో ఎగిరి గంతులువేసి నాట్యమాడుదురు, వారు తమ చేతులను పైకెత్తి నాట్యము చేయుదురు.
అందుచేత దేవుని అగ్ని ఉపయోగపడు దానినుండి చెత్తను విడదీయును.
అది వేరుచేయును లేక ప్రోగుచేయును,
అది తిరస్కరించును మరియు ఖాయపరచును,
అది మనిషి యొక్క హృదయమును తీసివేయును లేక వరుసలో చేర్చి కాపాడును,
ఎందుకనగా దేవుని అగ్ని మనిషికి కనబడును,
దానిని అవగాహన చేసికొనిన హృదయమును భయముతో నింపును,
లేక ఆతడి విజయము సంపూర్తియయిన విషయమును చూపును.
తన చేతిలో ఒక పూలదండ కలిగియుండి,
అతని కొరకు ఒక కిరీటము భద్రపరచబడి యుండుటను, ఎరిగి యుండును.

దేవుని అగ్ని ఆయన ఘనతకు ముందుగా,
ఆయన శక్తికి ముందుగా నడచును.
ప్రభువు యొక్క దూత, పరిశుద్ధాత్మయొక్క అస్థిత్వము,
మంచి పదునుగల తన కొడవలిని కదపును, అది ఆయనపైకి ఎత్తిపట్టుకొనుటను, లేక దానిని క్రిందికి పడగొట్టుటకు శక్తి కలిగియుండును.
అనగా తిరస్కరింపబడినవారిని, అంగీకరించబడినవారిని, ప్రభువుయొక్క బల్లయొద్దకు చేర్చును.

అందుచేత మనిషి యొక్క నీతిమత్వము, ఆతని స్వంత ఆలోచనలచేత ప్రత్యేకపరచబడి,
ఆతని నడవడికను మార్చును.
అది ఆత్మను చీకటిలోనికి నెట్టవచ్చును లేక
పరిశుద్ధాత్మను, మనిషి ఆత్మతో సహా, తండ్రి యొక్క వెలుగులోనున్న కుమారుని వెలుగులోనికి పంపును.

# ప్రభుత్వముల రహస్యములు

ప్రభుత్వ రహస్యము ఎల్లప్పుడు,
లంచములను, చెడిపోయిన స్థితిని,
పని చేసినందుకు ఎవ్వరికి ఏమీ ఇవ్వవలసిన అవుసరములేని సమయములో డబ్బు చెల్లించు స్థితికి మనిషిని నడపును.
ఏదైనా మనకు ఇవ్వబడినప్పుడు తిరిగి డబ్బును ఆశించును,
అవకాశములలో ముందుగా తనకు కావలెనను అభిప్రాయమును,
ఒక కాంట్రాక్టుకు అధికముగా డబ్బిచ్చుట,
సిద్ధపాటు చేయువారి బల్లలమీద, స్వార్ధప్రయోజనములను ఆశించుట,
విలువ పెరుగుటను ముందుగానే ప్రకటించుట,
విలువ తరుగును అను విషయమును ముందుగా ప్రకటించుట,
మనుష్యుల వ్యాపార లావాదేవీల అంశమును ముందుగానే గ్రహించి ప్రకటించుట.
అనునవి ప్రభుత్వ రహస్యములలో నున్నవి.
అవి ఒక శవముపై గుడ్డను పరచును,
అబద్ధపు సాక్ష్యములను ప్రకటించును,
వెనుకనే వస్తున్న నీడనుచూచి భూతమని తలంచుస్థితిని,
ఇతరులతో కుమ్మక్కై నిజాయితీ లేనితనమును దాచుపెట్టుట,
కొలది లాభము కలుగునను విషయమును ప్రకటించుట,
అవుసర ప్రసంగములలో పాలివారగుట,
ఒక చెడ్డ ప్రకటను మంచి ప్రకటనగా ఓటర్ల ముందుంచుట అనునవి ప్రభుత్వ రహస్యములలో దాగి యుండును.
పనికిరానివారిని, ఆవిధంగా చేయుట, ప్రకటించని విషయమును పొందుటకు అంగీకరించుట,
రాత్రియందు సత్రములలో నుండుట, ఒకనిని బాగుచేయుటకు మరియొకని ప్రవర్తనకు మచ్చ కలిగించుట,
ఒకరిని పెంచుటకు మరియొకరిని వంచించుట, స్వంత ప్రయోజనములతో చీకటిలో మసలుట,
ఎంతో మంచి జరుగునను ప్రకటనలలో నమ్మిక కలిగియుండుట ఈ ప్రభుత్వ రహస్యములలో కనిపించును.
తమ యొక్క పొగరుబోతుతనమును తేలిక విషయములలో దాచుకొనుట,
నోటి మాటలో వచ్చు ఆటంకమైన విషయములను అభ్యంతరపరచుట,
భిన్నమార్గములకు మనస్సును మార్చుకొనుట,

తిరిగి ఏదో ఒకటి చెల్లించునట్టి వాటినే అంగీకరించును,
కష్టమైన ప్రశ్నలకు జవాబివ్వడానికి ప్రయత్నించవు,
ఆ ప్రశ్నలు తేలికైన మనస్సునుండి వచ్చినవి అని తెలిస్తేనే జవాబిస్తాయి,
ఆర్థిక ప్రయోజనము వుంటేనే ముందుకు వెళ్ళడానికి అవకాశము ఉంది.
మనుష్యుల ప్రభుత్వములయొక్క రహస్యము ఎల్లప్పుడు వ్యతిరేకంగా ఉంటుంది.
చేతిలో డబ్బు కలిగి పట్టుబడగా, పశుప్రవర్తన కలిగి పట్టబడినప్పుడు,
అధికమైన ప్రవర్తనా సరళిలో పట్టుబడగా,
ఒక అబద్ధములో పట్టబడగా,
ఆ విషయము తానెన్నడూ చెప్పలేదనియు, అది కేవలం అనుకొనని రీతిగా జరిగినదనియూ, అది కేవలము తప్పుగా ఊహించబడినదనియూ,
అది కేవలం సందర్భము లేకుండా చెప్పబడినదనియూ,
చివరికి ఒక బుద్ధిహీనుడుగా తీర్చబడి వెళ్ళిపోవు పరిస్థితియుండినప్పుడు,
అది కేవలము చెడ్డదని తీర్మానించబడును.
మనుష్యుల ప్రభుత్వముల రహస్యము అనునది,
ఈటె తయారుచేయుటకు చేయబడు చెడ్డమంట వంటిది,
తనను తానే ధ్వంసము చేసికొను పాపమువంటిది,
చెడ్డపనుల నిమిత్తము వాటిని సరిపెట్టుకొనడానికి సిగ్గులేకుండా ఇచ్చే జవాబు వంటిది.
తాము తగినవిధంగా బాధ్యతను చూపగలమని చెప్పి, అట్లు చేయలేని వారివలె, అది మోసమునకు మూలముగా నుండి, పూర్తిగా అంగీకరించబడినదిగాను,
మురిగిపోయిన కళేబరము మీద ముసురునట్టి బలమైన ఈగల పుట్టుకా స్థానముగాను,
దేవునిచేత కోరబడుతున్న నీతి క్రియలులేకుండా మనిషి తన ప్రవర్తన ద్వారా దానిని కాపాడుకొనుచుండుటకు ప్రయత్నించినట్లుండును.
అవి వెలుగును ఏమాత్రము కనబడనీయని చీకటి మేఘములవంటివి.
ముఖము మీద వ్యాపించిన చీకటిమీద మిణుకు మిణుకుమంటున్న దీపకాంతి వంటిది,
అది పాడైపోయిన జీవితమును గురించి మెల్లగాచెప్పు మాట వంటివి,
నక్క నివసించు స్థలము నెరిగిన నక్క వేటగాని వంటిది.
వెలుగును కలిగియుండనట్టి, వెలిగించబడని క్రొవ్వొత్తివలెనున్నవి.
మనిషివున్న ప్రదేశములోనికి వెలుగునీయగల తలుపును తెరవక ఎంత ప్రార్థించి నను ఆతని ప్రార్థనలను వినిపించుకొననివియై యున్నవి.

# మనిషి యొక్క కదలికలు

ఆరంభముకంటె అంతము గొప్పది, అది ప్రయాణముకంటె గొప్పది,
అది సమాధికంటె గొప్పది.
మనిషి అంతము, మనిషి ఊహలను అధిగమించి యుండును.
మనిషికి ఎరుకపరచిన దానికి మించి యుండును,
మనిషికిగల జ్ఞానమునకు మించి యుండును.

అంతము అనునది కేవలము మానవుడు అర్థంచేసికొనాలి అను భావన కొరకై యున్నది.

మనిషి యొక్క వాస్తవ పరిస్థితికి ఒక నూతన ఆరంభము వంటిది,
ఒక శాశ్వతమైన ప్రాణికి అనగా మనుష్యునికి అది ప్రారంభమైయున్నది.
సకాలములో, మనిషియొక్క జీవితమునకు అంతము అనునది,

అంతమైన కాలమును చేరుటకు మార్గము చూపునట్టి తెరువబడిన ద్వారము వంటిది.

అచ్చట ప్రత్యక్షత వున్నది, అక్కడ మనిషి ఉండే పరిస్థితి ఉండును,
మారుటకు అవుసరమైన వెలుగును కలిగిన పరిస్థితి, అచ్చట ఉండును.

మనిషియొక్క ఆటస్థలములో చిన్న పిల్లలాడుకొను 'సీ–సా' అను ఆట పూర్తయి, ఆగిపోయినట్లుండును.

సకాలములో జీవితము అంతమగుట అనునది,
డ్రమ్ము మ్రోగించువాని డ్రమ్ము శబ్దము వంటిది,
పని నిర్వహించువాని శబ్దము వంటిది,
సంగీత ఉపాధ్యాయుని డ్రమ్ము శబ్దము వంటిది,
అది జీవితము పూర్తి కాగా వినబడును,

మనిషి శారీరికంగా ఉండవలసిన సమయము కొలది, ఆతని జీవితము నడుపబడును.

అది అంతిమమునకు చేరును,
వ్రాయబడిన ప్రకారము జరుగును గాని వేరుకాదు.
అందుచేత మనిషియొక్క రెండవ కదలలిక అప్పుడు ప్రారంభమగును.

మనిషికి ఏర్పరచబడిన మూడవ కదలిక ప్రారంభమగుటకు, బూరశబ్దము చేయబడును.

అది మూడవది ఏమాత్రము రెండవసారి దానిని చేయరు.

సృష్టిని మించి జరుగదు,

గుర్తింపుకు తగిన మార్పులు లేవు, అది నియోగించబడునట్లు, శాశ్వతమైన పాత్రలు మోసికొనిపోబడును.

మూడవ కదలిక చాలా విషయముల గురించి మాట్లాడును,

చాలా విషయములను ప్రదర్శించును చాలా సంగతులను తెరచును చాలా విషయములను వెదకును, చూచును, భాగస్వామ్యము నొందును, ప్రోత్స హించును, పనికూడా జరిగించును.

శాశ్వతమైన వారికి, ఈ మూడవ చలనము, చాలా ముఖ్యమైనది.

మనిషినుండి తిరిగి బ్రతికి, తమ స్వంత ఆలోచనల ప్రకారము నడుస్తున్న వారికి,

గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములోనికి ప్రవేశము కలిగియుండుటకు,

ఖచ్చితమైన మరియు నిజమైన జ్ఞానమును తెచ్చిపెట్టునట్టి జ్ఞానము నిచ్చును,

వారు నివసించవలసిన స్థానమునకు తెచ్చినట్టిదియు,

వెలుగులోనికి ప్రవేశింపజేసి, వెలుగులో నిలబెట్టినది ఈ మూడవ చలనము.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# ధన వాంఛ

డబ్బు మనిషిచేత సృష్టింపబడినది.

అది మార్పిడి కొరకైయున్నది, అది విలువలను ఊహించుట కొరకై యున్నది.

నమ్మకమున్నంత వరకు దానికి విలువ యుండును.

నమ్మకము కలిగియున్నంతవరకు దానిని కలిగి యుండవచ్చును.

అది మార్పిడికి పనికివచ్చునంతవరకు అది ఉపయోగించవచ్చును.

బంగారముతో నుండినప్పుడు డబ్బుకు విలువయున్నది,

పన్నులు అధికంగా, విధించనంతవరకు డబ్బు దాచుకొనువారికి అది విలువకలది,

ధరలు సమానంగా ఉన్నంతవరకు దానికి విలువ యున్నది.

నాణెములకు తగిన విలువ యున్నంతవరకు,

పౌరులు నిజాయితీ కలిగి యున్నంతవరకు, ధనమునకు ఒక నిశ్చలమైన సంపదగా విలువ కలిగియున్నది, గత కాలపు వస్తువులను కొనుటకు నాటి నాణెములు పనికి వచ్చినట్లయితే దానికి విలువయున్నది.

తెలివిగా మోసము చేసి డబ్బును లాగుకొనే స్థితియుంటే ధనమునకు విలువ యుండదు.

ప్రింటింగుప్రెస్సులో నుండగానే మోసము ద్వారా డబ్బును ప్రభుత్వమే సిద్ధపరిస్తే,

ధన చలామణిలో లోపమువలన, ఒకప్పటి రేట్లు మారి ఎక్కువ ధరలు పలుకు చున్నప్పుడు,

వయస్సుగల ముదుసలివారు, బలహీనులకు పెన్షనులనిచ్చునప్పుడు,

జీతములు పెరుగుతున్నప్పుడు డబ్బుకు విలువ తగ్గుతుంది.

కను ప్రపంచములో డబ్బు చాలా ఎక్కువ ప్రభావము కలిగి యుండును.

బుద్ధిహీనపు వాగ్దానముల వైపుకుపోతుంది, ఎప్పుడూ డబ్బు కావలయును అనే ఆలోచనకు దోహదము చేయును.

కావున ధనము ఏమాత్రము ఇబ్బంది పడదు,

లాభములకు క్షేమకరమైన మార్గము కలిగియుండును,

నష్టముల నుండి ప్రజలను కాపాడుచుండును.

అందుచేత ప్రపంచములోని డబ్బు, రహస్య స్థలములలో అనేకచోట్ల ప్రోగు కాబడుతున్నది.

నిజాయితీలేని వారికి వారి చీకటి వ్యాపారములలో ప్రోగును వారు లెక్కింప లేనంత ఎక్కువగా ధనవంతులయొద్ద చేరును,

సరిపోల్చులేని విలువలో, కాగితములమీద కన్పించును,

అది మడతలు మడతలుగా చుట్టబడి దాచబడునట్లు,

శరీరములో ఎముకలమీద కండరములేని వారికి ఎంతో ఆశగలవారికి,

తమయొక్క దాచుకొనే స్థానములేని చోటులలో,

బాధపడుతున్న బీదలమీద అనేక అబద్ధపు వాగ్దానములు క్రుమ్మరించు నట్టి వారియొద్దను అది పెద్దమొత్తములో చేరును.

అందుచేత ధనవంతులు, ఇంకను ధనవంతులుగాను,

బీదలు ఇంకను బీదవారుగాను, అగుచున్నారు.

తెలివిలేనివారు తెలివైన వారగుదురు.

గ్రుడ్డివారు చూడగలుగుచున్నారు.

నోరులేనివారు ప్రశ్నలు వేయగలుగుచున్నారు.

అయ్యో ! ఈ శతాబ్దపు ప్రజలు, అన్యాయంగా సంపాదించిన ధనంతో ఇండ్లలో తలుపులు మూసికొని నివసిస్తున్నారు.

ఇట్టివారు, అనగా ఎట్టి సందేహములు లేకుండా, తమ ఆత్మలలో మార్పులు పొందనియెడల, పాతాళపు తాళపు చెవులు కలిగి ఉన్నతమైన ధవళ సింహాసనము మీద కూర్చుండి తీర్పుతీర్చు ఆయన ముందు అనగా దేవుని ముందు నిలబడవలసి యుండును.

# పునరుద్ధరణ దినము

పునరుద్ధరణ దినము మనిషికి ప్రత్యేకతగల దినము,
ఆశ్చర్యమును కొనివచ్చిన దినము,
భూమిని శుద్ధి పరచునది,
జీవితాంతము విశ్వాసములో నుండిన పరిశుద్ధులకు ప్రయోజనకరమైనది,
పునరుద్ధరణ దినము భూమిమీది ఒకేరోజు ఉండును,
తగిన హెచ్చరిక వారికి ఇవ్వబడిన తరువాత వచ్చును,
ఆదాము పోగొట్టుకొనినది మరల పొందుకొనిన తరువాత వచ్చును.
కుమారుడు భూమియందంతట కనిపించిన పిమ్మట యుండును,
అది మనుష్యుని రోజుకాదు, అది ప్రభువు దినము.
అది భూమిమీద ఒక అంచనా మరియు పరిశోధనను తెచ్చును,
సత్యమును వెలువరించును, అబద్ధములను రూపుమాపును.
పునరుద్ధరణ దినము ఒక గొలుసును కలిగి, వ్యతిరేకతను లేకుండా ఆపివేయును.
పునరుద్ధరణ దినము, మచ్చలుగల భూమిని చూపును,
సాతాను తన బలమైన స్థావరములు కలిగిన స్థానములను,
అదే సమయంలో సాతాను బలహీనంగా వున్న స్థానములను చూపును,
ఒకరినొకరు బలపరచుకొనే పరిపాలకులు పడిపోవుటను,
ఒకరితో మరియొకరు తిరిగే పరిస్థితిని,
వారు పడిపోవలసిన సమయములో నిలద్రొక్కుకొనుటకు ప్రయత్నించుటను చూపును.
ఆ దినము నేరారోపణ చేయుటకు తగినది,
అభివృద్ధి చెందుటకు తగిన పద్ధతి,
ఒక రాజ్యములోనున్న ప్రభుత్వములను మార్చుటకు అవకాశము కలిగిన సమయము.
వెలుగుచేత బోధింపబడే సమయము కొరకు వేచియుండు దినము,
ఎలక్ట్రానులు వ్యాపించి యుండునది, నియంతలకు అందకుండా భూములను కలిపేవాడుగల దినము.

ఆ దినము నియంతలు పడిపోవునట్టి దినము.

ఆ దినపు ప్రతిబింబమును అది ప్రతిగా తీసికొనును,

మనుష్యుని ఆత్మమీద, మనిషియొక్క అంతరంగముమీద, మనిషి ముంజేతి తొడుగుల మీదను ప్రతిబింబము కలిగియుండును.

ఆ దినముయొక్క ప్రతిమ, స్వాతంత్ర్యమును విడుదల చేయునట్టి స్వేచ్ఛను వ్యాపింపజేయునది, స్వేచ్ఛ అభివృద్ధి చెందించునది.

చేతులకున్న స్వేచ్ఛను, ఆత్మయొక్కయు, అంతరంగము యొక్కయు స్వేచ్ఛా ప్రతిమను కలిగియుండును.

ఆనాటి ప్రతిమ, హెచ్చుగాగల దినము వంటిదికాదు,

దోచుకొనే వాని ప్రతిమవంటిదికాదు, తన్నుచుండేవాడుగానీ,

కొట్టేవాడియొక్కగానీ ప్రతిమవంటిదికాదు.

నాట్యమాడుతున్న పాదములు కలిగి, చేతులతో స్వేచ్ఛగా నాట్యభంగిమలు చూపుచున్న వాని ప్రతిమవంటిది.

మనిషి బ్రతికియుండు కాలములో ఏడవదినము అనగా విశ్రాంతి దినమును పునరుద్ధరించును.

దేవునియొక్క హస్తము కలిగియుండునట్లును,

ఇంతకుముందున్నట్లుగా సబ్బాతు దినమును మరల పునరుద్ధరించును,

భూమిమీద దేవుని ప్రత్యక్షతను కలిగించును,

జీవవృక్షపు ఛాయలలో మనిషి నిలువగలుగునట్లు చేయును.

ఆ పునరుద్ధరణ దినము, రాజులయొక్క పవిత్ర భూములను గమనించును.

ఆ ఘనమైన దృశ్యములో పునరుద్ధరణ దినము ప్రాముఖ్యమైన సంఘటన.

మనిషి కొరకు ఏర్పరచబడిన బల్లమీద దేవుని వాగ్దానముల వాస్తవికతను కలిగిన దినమే ఆ పునరుద్ధరణ దినము.

# ప్రేమగల ఆ దేవుడు

ప్రేమగల దేవుడు నీతిమంతుల మార్గమును స్థిరపరచును.

జీవితము యొక్క పవిత్రతను, అనగా శరీరముతో, ఆత్మతో, అంతరంగముతో కలసియుండు దానిని స్థిరపరచును.

మనిషి ప్రకటించబడిన దేవుని వాస్తవిక స్వభావమును స్థిరపరచును.

ప్రేమగల దేవుని యొక్క నీడలో మనిషి యున్నాడని ప్రకటించును.

ఆకాశములు తెరచుకొనవలసిన రీతిలో తెరచుకొనుచున్నవియని ప్రకటించును.

ఉండవలసిన స్థానములో మనిషివుంటే అది అతనికి మంచిదనియూ,

ఆయన కృపతో కప్పబడని వారిపట్ల ఆయన ఎంతో బాధ్యతను తెలుపుచున్నాడు.

మనిషి యొక్క మారుమనస్సు ప్రోత్సహించుటకు పూర్తిగా సహకరిస్తున్న దేవుడు ఆ విషయమును ప్రకటిస్తున్నాడు.

ఒక కుండతో ప్రేమగల దేవునికి సంబంధము లేదు.

మనిషియొక్క ఆధునికయుగములో రాలేదు,

రాతితో రాలేదు, ఒక దైవపీఠము నుండి రాలేదు, మనిషి అజమాయిషీలో నుండి వచ్చినట్లు కూడా లేదు.

మనిషి సంక్షేమముతో నిండిన హృదయము కలిగినవాడు ప్రేమగల దేవుడు పునస్సమాగమముగల హృదయము, ఒకప్పుడు నిలబడి హృదయము, మనుష్యుని కొరకు వెళ్ళే హృదయము, పగతీర్చుకొనే భావములేనివాడు, సిలువ నిబంధనను మోసికొనిపోవునట్టి తండ్రి యొక్క హృదయస్పందన కలిగినవాడు ఈ ప్రేమగల దేవుడు.

దానికొరకు ఎదురుచూస్తున్న వారికిచ్చునట్టి స్వాస్థ్యము నెరిగినవాడు,

తనలో నుండుటకు రానున్న మనుష్యుల కొరకు ఎదురుచూస్తున్న నగరము నెరిగినవాడు,

ప్రయాణికుల కొరకు సిద్ధంగానున్న తోటల నెరిగినవాడు.

**దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు**

రక్షణనొంది సంధించిన వారికొరకు ఎదురుచూస్తున్న శాశ్వత రాజ్యము నెరిగినవాడు,

సందర్శకులకొరకు ఎదురుచూస్తున్న ఆకాశ మహాకాశములెరిగినవాడు,

మనిషి సంతోషముకొరకు సిద్ధపరచబడినవన్నియు ఎరిగినవాడు.

ప్రేమగల దేవుడు మానవుని పాపములనంగీకరింపడు, మానవుని పాపముల ప్రత్యక్షతను అంగీకరించడు, పాపులచేత ఘనపరచబడడు, న్యాయవిచారణ ద్వారా పలుకరించబడడు.

ప్రేమగల దేవుడు అందరికి సమీపస్తుడు, ఎట్టి భేదములేదు, స్థానము కొరకు ప్రాకులాడడు, కృపను సంపూర్తిగా చూపును, పూర్తిగా క్షమాపణ కలిగియుండువాడు, క్రీస్తు సిలువ నిబంధన చేతగాక మరి దేనిద్వారాను పరలోక గవినిలో ప్రవేశమునీయడు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# సిలువ నిబంధన

సిలువ నిబంధన అనునది,

రక్షణలేని వారికి ఒక ఒప్పందము కాదు,

అందమైన అచ్చులో ఇవ్వబడినది కాదు, పరీక్షించునప్పుడు అవుసరమైన ఒప్పందము కాదు.

మార్పిడికి అనుకూలమైన ఒప్పందముకాదు, ఒక భద్రమైన స్థలములో నుంచబడినది కాదు,

అంతిమ తారీఖు కలిగినదికాదు.

సిలువ యొక్క నిబంధన,

ప్రతి హృదయము మీద రక్తముతో లిఖించబడినది.

ప్రతి హృదయములోను రక్తముతో లిఖించబడినది,

గొర్రెపిల్ల జీవగ్రంథములో వ్రాయబడినది, పరలోక ప్రవేశపు డైరీలో కలదు,

గొర్రెపిల్ల డైరీలో వ్రాయబడినది, మనిషి పశ్చాత్తాపముతో కన్నీళ్ళు కార్చుటవలన, ఆత్మరక్షణను నమోదుచేసిన డైరీలో వ్రాయబడినది.

సిలువ యొక్క నిబంధన,

ఎంతో విలువైనది అయినను దాని విలువ వ్రాయబడలేదు.

ప్రతివారు ఎదురుచూసేది అయినా ఎవరూ దానిని ప్రత్యేకించలేదు.

దేనితోనూ పోల్చదగనిది అయినా దానిని పోల్చుతుంటారు,

అంగీకరించబడుటకు కావలసినది ఇచ్చును అయినా అంటుకొనిన మురికి ఖరీదులేకుండా శుద్ధిపరచును.

ఆ ఘనమైన త్యాగమునకు ప్రాణమునిచ్చెనుగానీ ఆ విలువను లెక్కింపదు.

సిలువ యొక్క నిబంధన,

బ్రతికియున్న వారిమీద ఎవరిమీద ఆధారపడనిది,

చనిపోయిన వారిమీద లేచినవారిమీద,

పాపులమీద ఆధారపడనిది సిలువ నిబంధన.

తండ్రి వాగ్దానముల మీద, కుమారుని ప్రత్యేక్షతవలన సిలువ నిబంధన కట్టబడినది.

సిలువ నిబంధన, సంపూర్ణత నుండి వచ్చును,
సంపూర్తి చేయును, మనిషి స్వేచ్ఛనుబట్టి వచ్చును.
సిలువ నిబంధన, ప్రభువు యొక్క ప్రియబహుమట,
మెట్లమీదికి వెళ్ళేటప్పుడు మొదటి మెట్టువద్దనున్న ఆటంకము తొలగించుటయయి యున్నది.
ప్రతివాడు నిత్యజీవమునకు మోసికొనిపోవలసిన పాస్‌పోర్టు వంటిది.
పూర్తిగా అంగీకారమును తెలుపుచూ ముద్రకలిగి ఒక వ్యక్తిని పంపుటకు ఇవ్వబడిన ఖాళీపత్రము వంటిది.
ఏవిధంగా కట్టబడినదీ, ఏవిధంగా విడిపించబడినదీ నమోదు చేసినట్టిది,
అన్ని నామముల కంటె పైనామమును బట్టి పాపక్షమాపణ టిక్కెటు ఇవ్వబడినట్టిది.
సిలువ నిబంధన,
బాధలేని స్థాపన, దేవునికి తెలిసిన ఒప్పుదలను చేరవేయునది,
మనుష్యునికి తెలిసిన ఒప్పుదల, విషయము చేరవేయునది,
సమాచారమును, చూడని విషయములను, వున్నవాటిని,
ఆ కాలమును బట్టి మార్పుచేయబడి మోసికొనిపోబడుతున్నది ఈ నిబంధన.
దేవుని వాగ్దానములను ఒక పొట్లములో నుంచి, పరలోకపు చట్టముల చేత కత్తిరించబడియుండిన నిబంధన ఇది.
అది నా ప్రజలకు ఇస్తాననిన వాటి సంపూర్ణత,
మందలలోనున్న వారందరి రక్షణ అది,
ఒకే గొఱ్ఱెల కాపరికొరకు ఎదురుచూస్తున్నవారి రక్షణ,
ఆయన గొఱ్ఱెపిల్లగా గ్రహించినవారు,
ఆయన యూదాగోత్రపు సింహముగా ఎరిగినవారు,
అన్ని నామములకు పైనామమును, ఉన్నది ఉన్నట్లుగా ఎరిగినవారు,
ఆయనను దేవుని కుమారుడుగా ఎరిగినవారు, ఆ సిలువ నిబంధన చేత సంపూర్ణత నొందుచున్నారు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# మార్పు కలిగిన రోజులు

కృపా దినములు అసంఖ్యాకములు, అవి పూర్తి యగుచున్నవి,
కృపా దినములు మార్పు కలిగిన రోజుల నాహ్వానిస్తున్నాయి.

మార్పు కలిగిన రోజులు, మనిషి యొక్క చర్యల ద్వారమును చేరుచున్నవి.

అవి కృపా దినములకు వీడ్కోలు పలుకుచున్నవి,

అవి మనుష్యుని జీవితములో కేవలం కొద్ది సమయము వరకే యుండును.

మార్పు కలిగిన రోజులు కృపాయుగము యొక్క ఆరంభముతో మరియు మనిషి యొక్క మార్పుకు ఆరంభముగాను వచ్చును.

మార్పు కలిగిన రోజులు మురికి మైలనిండియున్న రోజులు.

మార్పు కలిగిన రోజులు మనిషికి కష్టతరమైనవి, ఒక సమావేశమును గురించి ఎరుగునట్టివారు,

జరుగుచున్నది ఎరుగునివాడు, ఒక రాజ్యము యొక్క ప్రారంభపు విషపుకోరల సంగతిని ఎరుగనివారునైన వారికి కష్టము.

నేనిచ్చిన వాక్యము సంపూర్ణమయిన దానికి గురుతుగా వచ్చును.

సిద్ధపడుతున్న సాయం సమయములో, రోజు జరిగిపోయి చీకటి కమ్ముతుండగా,

మసక వెలుతురు వెళ్ళిపోతూవుండగా, చీకటి వ్యాపిస్తుండగా,

నూతన రోజు వికాసమునకు ముందున్న స్థితిని బట్టి అది వచ్చును,

క్రొత్తరోజు యొక్క ప్రారంభము, చరిత్రలో ఒక బలమైన సంఘటన క్రొత్త జీవితమును చేయుచున్నది, క్రొత్త జీవితమునకు రూపు ఇచ్చుచున్నది.

నిప్పులో వేడి చేయబడిదాగలికి, సుత్తికి మధ్యనుంచబడినట్లున్న జీవితము అది.

మనుష్యుని ఎదుట దేవుని కార్యములను చూడండి.

మార్పు చేయబడుచుండగా వానిముందున్న దేవుని కార్యములను చూడండి.

మనిషి రూపాంతరము చెందుచుండగా చూస్తున్న దేవుని కార్యములను చూడండి.

# భూమిమీది భూతములు

భూతం నిద్రిస్తున్నది అంటే అది మేలుకొనదు అని అర్థముకాదు.

ఎల్లప్పుడు నిద్రిస్తుంది అని అర్థముకాదు, అదిలేచే సమయం చాలా దూరంగా వుందని అని అర్థంకాదు.

ఒక భూతం మేల్కొనడం,

మనిషికి ఇబ్బందికరము, ఒక వ్యక్తియొక్క శక్తిని నిశ్శబ్దంగా అణచుట వంటిదికాదు,

అతడు నివసించడానికి పంపబడే ఒక ఇంటివంటిదికాదు.

అతడు కదలుచున్న ప్రాంతములలో ఒక ప్రభావము కనిపించును,

అతడు శబ్దము చేయగా ఎక్కువ కఠినంగా ఉండును,

అతని కొరకు సమయము వెచ్చించుటకు, పోషించుటకు మునివ్రేళ్ళపై నడవవలెను.

ఆ భూతములేచుటకు ఎంతో స్థలము కావాలి,

వాని కండరములు విదిలించుటకు చుట్టూరవున్న హద్దులు పెరుగుచుండును,

అతడు ప్రవేశించుటకు ప్రయత్నించినప్పుడు అడ్డుగానున్న వస్తువులను తన్నివేయును.

అతడు వేరొక స్థలములోనికి వెళ్ళినట్లు అనుకొంటే, అతని గదిని ఎదుర్కొంటారు.

ఆ భూతము మేల్కొనుట అనునది ఎల్లప్పుడు బయట మాత్రమే జరుగును,

ఒకానొక ఋతువులోనే జరుగును, మనిషి సహాయములేకుండా జరుగును,

ఒక భూతము లేచుట అనునది మనిషిచేత ఆపబడదు,

మనిషిచేత నెమ్మదిపరచబడదు, మనిషిచేత అది మెలివేయబడదు.

ఒక భూతమును లోబరచుకొనుట అనునది మనిషి సాధ్యముకాదు.

అతడు ఒక పెంపుడు జీవివలె ఉండడు, స్నేహితునిగా నుండడు,

అతడు మనిషిని గురించి పట్టించుకొనడు,

ఒక భూతము తనకుతానే ప్రాధాన్యత కలిగియుండు,

మనిషి ఇబ్బందిని గురించి పట్టించుకొనదు,

దానికి తిరుగు అడ్రసులేదు, మనిషి సముఖములో అరచినప్పుడు ఆనాటి దుస్తులు మార్చుకొనును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఒక భూతము యొక్క ఉనికి,

తానున్న స్థలము ప్రత్యేకమైనదిగానుండ చూచుకొనును,

శబ్దము చేస్తూ ముందుకుపోతున్నట్టి, కళ్ళకు కనబడనంత వేగంగా పోతున్న ఎక్స్‌ప్రెస్ రైలువలె ఉండును.

మనిషికి కనబడకుండా వెళ్ళిపోవు లోపలనే కోపముతో నిండియుండును.

మనిషి కొరకు ఎదురుచూస్తూ పండుకొనియున్న భూతములను గురించి జాగ్రత్త.

ఒక భూతము యొక్క కాలిముద్ర మీద మనిషి కాలిముద్ర కనబడదని ఎరుగ వలెను.

ఒక భూతము నిద్రించుచున్న స్థలములో మనిషి యొక్క కాలిముద్ర కనబడదు గనుక జాగ్రత్త.

తాము దాగియుండు స్థలములను ఎంపికచేసికొనే అధికారము కలిగిన భూతములను గమనించండి,

అవి ఉమియుచుండగా జాగ్రత్త,

ఏమాత్రము ఆలోచించకుండా మనిషిని నాశనము చేయగల భూమి మీది భూతములను గమనించండి,

నీటి కదలికలలో, నూతన స్థలములలోనికి అవి పంపబడుతున్నప్పుడు,

గాలిని మెలిపెట్టి వీచునట్లు చేయునప్పుడు, తమ పడకలమీద సుడులు తిరుగుచుండగా జాగ్రత్త.

ఏమాత్రము విశ్రాంతిలేకుండా, అందరిని ఎల్లప్పుడు కదలించే భూతమును గమనించండి.

ఎందుకనగా భూతములతో కలసి నివసించుటకు మానవుని తెలివి ఉపయోగించబడాలి.

అప్పటికే వున్న పెద్దదైన భూతముయొక్క పాదముద్రపై తన పాద ముద్రను వేయుటకు,

గీతగీయబడిన స్థలమునకు చేరుటకు చేసిన ప్రయత్నము విఫలమైనప్పుడు,

అతని వ్రేళ్ళు అచట నాటలేకుండునట్టి స్థితిలో,

ఒక భూతముయొక్క రాజ్యములో అతడు తన కుటుంబముతో ప్రవేశించుటకు సాధ్యముకాని పరిస్థితిలో మనుష్యుని ఆలోచన పనిచేయాలి.

మనిషియొక్క ఉనికికి సంబంధించిన ప్రత్యక్షత,

అతడు నాశనము చేయగలిగినంత నాశనం చేయాలి,

అతడు వెనుకకువెళ్ళి లేనిప్రదేశమునుండి తిరిగి వెళ్ళుటకు,

ఆ భేదమును, తన తెలివితో, ఎరుగునట్లుగా మనిషి మనుగడ ఉండాలి.

# మనిషి యొక్క బలహీనత

మనిషి బలహీనత అనునది, అతని చివరి దశలో నాశనమును కలిగించును,
మనిషి బలహీనత దేవునిచేత నిర్మితమైనదికాదు,
దేవునిచేత ఆహ్వానించబడినదికాదు, మనిసి ఉనికిలోనుండు తప్పుకాదు.
మనిషి బలహీనత,
అతని అత్యధిక దుబారావలన వచ్చినదికాదు,
ఆతని కన్నులకు ఇంపుగానుండునట్లు ప్రత్యేకముగా చేయబడుటచేత వచ్చినది కాదు.
ఉన్నది అని ఎరుగని దానికొరకు కన్నులు ఆశగా చూస్తున్నప్పుడు,
తరువాతికాలములో, మన స్ఫూర్తిగా, తాను చేయవలసిన కృతజ్ఞ తార్పణ, ధారాళముగా ఇవ్వబడే విషయము నుండి కాదు.
అదేవిధంగా, దయ్యము యొక్క మూసియుంచబడిన ద్వారమును తెరచి,
ఆ తలుపును మూసి దానిచుట్టూర నాట్యము చేస్తున్న దయ్యమును,
అప్పుల వారున్న చెరసాలను కాపాడుచున్న ద్వారమును,
అచ్చట జరుగుచున్న దానిని చాలా తక్కువమంది మాత్రమే గ్రహించుచుండగా,
తాను ఇంతకు ముందు విలువైనదని తలంచిన త్యాగముతో మాత్రమే తెరువబడే, ఆ ద్వారము,
మనిషి స్వేచ్ఛను హరించే ఆ ద్వారమును,
మనిషి బానిసగా మార్చగల స్థితిలోనున్న ఆ ద్వారము తెరువబడాలి.
మనిషి రాచరికపు జీవితమును, ఆ ద్వారము తీసివేయును,
ఆతని ఊహలను తగ్గించును, ఆతని ఆశలను లేకుండా చేయును,
కుటుంబమునకు ఇవ్వబడిన సహజ వనరులను కుదించును,
భార్యభర్తల మధ్య వ్యతిరేక స్వభావమును పుట్టించును,
బంధుత్వములను త్రెంచివేయును,
రాచరికపు జీవితమునకు గల కట్టుబాటును తగ్గించును.
కనుక దయ్యము తాను యుద్ధము జయించుటచేత వచ్చిన ఆనందములో నాట్యము చేయుచు గేలి చేయును.
తరువాతి కాలంలో వచ్చే భయంకరమైన పరిస్థితులను గమనించి డబ్బు విచ్చలవిడిగా ఖర్చు పెట్టును.
మనిషితాను అజమాయిషీకొరకు ఎదురుచూడవలసిన అవుసరములేని బంగారు సంవత్సరములను గడిపివేయును.

అందుచేత అతడు చేయునదంతటిని గడియారము ఏలుచుండును,

అతనికి కలిగినది, ఆతని ఆశలన్నింటిని, ఆతని కలలన్నింటిని, ఆతని బంధుత్వములన్నింటిని, గడియారము ఏలుచుండును. ఆతని బానిసత్వము, ఆ ద్వారమునొద్ద తనకు కలుగుదానిని అంగీకరించుటకు తగిన మనసుతో సరిచేసి కొందురు.

ఓహో !

విజయముతో కూడి జీవితమునొందుటకు తగినట్లు,

కోరికలను చంపుకొను స్థితికి మనిషి రావాలి,

ఆత్మయొక్క స్వాతంత్ర్యమును, అంతరంగముయొక్క స్వాతంత్ర్యమును,

స్వీయ అభిప్రాయమునకు స్వాతంత్ర్యము,

ప్రేమగల దేవుడు తన జ్ఞానమునుండి, మనిషికి కావలసిన జ్ఞానమును సంపాదించ గలిగే స్థితిని కలిగించగలగాలి.

ఓహో !

మనిషి తనకు అవుసరములేని సంపదకొరకు ఆశించి ఆ సంకెళ్ళలో బంధించబడియుండగా, ఆతడు వానినుండి విడిపించబడాలి.

ఓహో ! ప్రేమగల దేవుడిచ్చు సమృద్ధిని గ్రహించి, పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును పొందినచో ఎంతమంచిది.

స్వేచ్ఛాప్రవృత్తిలోనున్న, రక్షణకు సంబంధించిన, అందమైనట్టి, సమగ్రతను మనిషి ఇష్టపడితే ఎంతోమేలు,

అతని స్వేచ్ఛా జీవితము కోపంతోనిండి పాడయిపోవుటకు అవకాశము కలిగియున్నానని, అట్టి జీవితము జీవించువాడు బుద్ధిహీనుడు.

తన చేతులను, రానున్న పరిస్థితులను గురించి, ఆలోచించకుండా, అమ్మివేయు మనిషిని గమనించుము.

దానిని ఉపయోగించవలయునని ఆలోచనలేకుండా, తన మనస్సు అమ్మివేయు మనిషిని గుర్తించుము.

శాశ్వత రాజ్యముకలదు అను విషయమును ఆలోచించక తన ఆత్మను అమ్మివేయు వానిని గమనించుము.

దానికివున్న విలువను గ్రహించక తనకున్న సమస్త విలువను నిర్లక్ష్యము చేసి అమ్మివేయు వానిని గురించి గమనించుము.

కొనేవాణ్ణి, వ్యాపారము చేసేవాణ్ణి, ఏమీ డబ్బులేకుండా

మనిషి యొక్క అవుసరతలను గురించి ఆలోచించే వ్యక్తిని గమనించుము.

ప్రభుడనైన నేను, మనిషి అంగీకరించునట్లుగా,
మదింపు చేయునట్లుగా, అవగాహన చేసికొనునట్లుగా చెప్పుచున్నాను.

మనిషి లోటు అనునది జీవితములో వుండే ఒక సత్యము కాదు.
మన మెన్నుకొన్న దానినిబట్టి వచ్చినది, ఈరోజు పూర్తికాకముందు రేపటి గురించి పెనగులాడుట వలన వచ్చును.

ఎందుకనగా, జ్ఞానము, మనుష్యుని ఆభరణములను పెంపొందించును.
హృదయపు అందమును, సాతాను సింహాసనముగల దానిరాజ్యములో అది లేచును,

ఎందుకనగా, అనంతరకాలములో త్రుప్పుపట్టి, పురుగులు తినివేయునప్పుడు దాని విలువ ఎంతహీనమో తెలియును,
మనిషి చనిపోయిన సమయములో, ఆతడు సంపాదించి మిగిల్చిన ఆభరణములకు దాసుడైనవాడు, తప్పనిసరిగా వాటిని విడచిపెట్టవలయును.

ఎందుకనగా జ్ఞానము దేవుని ఆభరణముల నిచ్చును,
జీవిత వస్త్రముతోపాటు శరీరము నలంకరించినప్పుడు అవి బరువుగా నుండక మోయబడును.
పరలోక రాజ్యపు జ్ఞానమును శరీరముతోనున్నప్పుడు తెలిసికొనును,
దహించు అగ్నిద్వారా తేలికగా ముందుకుపోవును.
భూమిమీద వచ్చు దండయాత్రలనుండి రక్షించబడును,
ముందుకు సాగిపోతున్న పునర్జన్మలో అవి గొప్పవిలువ కలవిగానున్నవి.
సమాధి నుండి తప్పించుకొని శాశ్వత జీవితములోనికి పోవువారికి అవి గొప్ప ఘనత కలిగినవిగా నుండును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# మనిషి యొక్క భూప్రకంపనలు

మనిషి యొక్క భూప్రకంపనలు, మనిషియొక్క స్థిరత్వమును పోగొట్టును.

అతని గృహమును పోగొట్టును, ఆతని క్షేమములో హెచ్చుతగ్గులను కలిగించును.

అవి ఆతని సమతౌల్యమును మార్చును, ఆతనికి రక్షణ కలదను అభిప్రాయము సడలును,

ఆతని అవుసరత కొరకు సహాయమును కోరును.

అవి, పునరాలోచనకు సూచనగానుండును, గతమును గుర్తుచేయును,

ఒక క్రొత్తమార్పును సూచించును.

అవి మనిషి యొక్క పరిసరములను కదలించును,

అతడు నివసిస్తున్న ప్రదేశమును, ఆతడుంటున్న గృహములను,

ఆతని జీవితముతో సంబంధముకల వస్తువులన్నింటిని కదలించును.

భూమి ప్రకంపనలు స్థావరమును మార్చును,

మరియొక స్థానములోనికి మార్చును,

జీవితములో మార్పుతెచ్చును, దేవునితో సంబంధము తెచ్చును.

అవి ఉన్నతస్థానము నుండి వచ్చిన ఈవులు, అవి సాధించుకొనిన ఈవులు, తిరిగి విలువకట్టుట వలన వచ్చినవి, విలువ కలిగిన జీవితము యొక్క ఈవులు.

మనిషికిగల భూప్రకంపనలు, ఆధారిత పరిస్థితులలో ఇమిడియుండును.

ఎంతో ఒత్తిడిని కలిగియుండును, అది దాటిపోగానే కొంత స్వేచ్ఛను పొందును.

అవుసరతను తీర్చును, భూమి మీద వారు క్షేమమును వెదకుచుండగా అది వెనుకముందుగా నుండును.

ఒత్తిడి నుండి విడుదల యనునది పక్షులకు తెలియును.

అది జంతువులకు తెలియును, సముద్ర చరములకు తెలియును.

మనిషికి లభించుచున్నవి, తెలిసికొనుటకు మరియు తగినట్లు సంచరించుటకు తెలియును.

మనిషి యొక్క అంతరంగము,

అతని బ్రతికియుండు కాలమును తెలిసికొనే జ్ఞానమునిచ్చును,

పనిచేయుటకు కావలసిన ముందస్తు హెచ్చరికను ఖచ్చితంగా తెలుపును,

ఆనాటి అవుసరతనుబట్టి అతనిలో గల అలసత్వమును వలదని చెప్పును.

మనిషియొక్క అంతరంగమును ఉపయోగించుకొనాలి.

దానిని బయటికి చూపాలి, ముందుకు తీసికొని రావాలి,

కడబూర మ్రోగగానే దారి సుగమమగునట్టి అవుసరము కలిగియుండాలి.

కడబూరశబ్దము పరిశుద్ధాత్మచేత మనుష్యుని ఆత్మకు తెలుపబడును.

ఆత్మ, ఒక ద్వారము మీద మ్రోగించు శబ్దమును వినునట్లు,

ఆయన నామమును పిలచుటను, ఆత్మ రాత్రి సమయములో ఒక దర్శనము చూచునట్లుగా బూరశబ్దము వినబడును.

గనుక ప్రేమగల దేవుడు, మనిషిని ఆకర్షించునట్టి అనేక మార్గములు కలవు.

పరిశుద్ధాత్మునియొక్క సందేశము అనునది ప్రేమగల దేవుని ఎరుగువారందరికి లభించును.

పరిశుద్ధాత్ముని సందేశము, ఆత్మయొక్క బహుమతుల ద్వారా, నాయాత్మ మనుష్యునికి వచ్చుటద్వారా చేరును.

పరిశుద్ధాత్మ వచ్చునప్పుడు, మనుష్యునికి భాషావరము వచ్చును.

మనుష్యుని ఆత్మకును, పరిశుద్ధాత్మునికిని మధ్య రెండు విధముల సంభాషణ వచ్చును.

భాషలు మాట్లాడు వరము, మనుష్యుని హెచ్చుచేసి, దేవుని జ్ఞానము, వివేకములతో నింపును.

భాషావరము అనునది నా సంఘముల తలుపులయొద్ద తట్టును.

అది దేశములయొక్కయు, ప్రజలయొక్కయు, భూమిమీది భాషల యొక్కయు,

తలుపులు తట్టును. ఎందుకనగా అది ఐక్యతాదూతను,

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

బయటికి కన్పించునట్టి ఐక్యతను, విశ్వాసములో ఐక్యతను కలిగించు దూతలను ప్రవేశపెట్టును.

నా ఆత్మ మాట్లాడుచుండగా ఐక్యత, వధువు సంఘము యొక్క వివాహకాల ఐక్యతను చూపును.

కనుక మనుష్యుని భాషలు ఐక్యంగా, నా యాత్మ యొక్క భాషల ఐక్యతను గురించి పలుకును.

ఆనాటి భాష యొక్క ఐక్యతను మనుష్యుని భాషలు ఐక్యంగా పలుకును.

పౌలు సేవలోని మర్మము భాషల వరము అనునదియే, ఆయన ప్రకటనలలోని మర్మము ఇది.

ఆయన నీతికి మూలము, ఆయన అవగాహనకు మూలము, ఆతని పిలుపు వెనుకనున్న కార్యములకు, దేవునితో అతడు పవిత్రమైన నడక కలిగియుండుటకు, పడిపోకుండా తప్పించుకొనుటకు కారణము, మనుష్యులకు కలుగు పాపములచేత పట్టబడకుండా వుండుటకును ఇదే మర్మమైయున్నది.

సాతాను యొక్క మార్గములను బట్టి యుండనివారు,

తమ చెవులను, తమ ప్రేమగల దేవునిచేత చేయబడు అద్భుతములను వినుటకును,

తమ కన్నులను ఆయన అద్భుతములను చూచుటకును, ఆయన అద్భుతములను తమ ప్రార్థనల ద్వారా ప్రకటించగలుగునట్లును చేయుదురుగాక.

ఎందుకనగా నా ఆత్మయొక్క భాష అనునది చూచుటకు అద్భుతము,

అది దేవుని సూచనగా ఒక అద్భుతము, దేవుని సింహాసనముందు గదికి చేరుటకు కావలసిన విజయ సాధనమునైయున్నది.

పరిశుద్ధాత్ముని భాష అనునది మనిషి జీవితమును ప్రభావితము చేయును. త్రాగుడుకు బానిసకాకుండా చేయును. ఆధారపడియుండుటను తీసివేయును.

మనిషి ఆత్మను హెచ్చించును, ప్రేమగల దేవుని సాక్షాత్కారమును ఖాయపరచును.

అతని ప్రాణమును కలతపరచు భూతముల నుండి మనిషికి విడుదల నిచ్చును.

ఎందుకనగా ఆత్మయొక్క భాషావరము ఒక జీవితములో చురుకుగా పనిచేయును.

ఆహ్వానములో సంతోషించును, శరీరమును కాపాడువాటిని బలపరచును.

మాంసాహారము తినగలిగే సమయమునకు ముందు పాలతో పోషించును.
మనిషి ఆత్మ యొక్క పెంపుదల, వికాసమును పరిశీలించును,
దేవుని సాక్ష్యమును మనుష్యుని పెదవులకందించును,
పరలోకపు భాషల యొక్క శక్తియుక్తులను సంపాదించుకొనుటకు ప్రోత్సహించును.

నిజంగా,
ఇది దేవునిచేత ప్రకటించబడిన సత్యము.

నిజంగా, మనిషి క్షేమము కొరకు చూపబడిన సత్యము.

మనిషి ఆత్మలో దీపము వెలిగించి, పరిశుద్ధాత్మని వెలుగును ఆత్మలో నింపుట అనునది నిజమైన సత్యము.

నమ్మిన వారి శరీరమునకు కావలసిన భాషల వరములు వ్యతిరేకించు వాని స్థితి ఘోరము.

దారి తొలగువారితోపాటు మార్పు కోరుచూ ఆ భాషల వరములను త్రోసివేయువారి స్థితి ఘోరము.

జీవితమంతా పనికివచ్చు దేవుని వాక్యమును త్రోసివేయువాని స్థితి,
జీవితములో మరియు జీవితాంతము పనికివచ్చు దానిని త్రోసివేయు వాని స్థితి భయంకరము.

దేవుని గుంపుతో సంబంధమును అవుసరములేదను వాని స్థితి బాధాకరము.

దేవుని గుంపును త్రోవతప్పించువారితో కలసియుండు వారి స్థితియు బాధాకరము.

అట్టి వారిని మేకలలో చేర్చాలి, అట్టివారు తమ స్వంత పెదవుల ద్వారా ఇష్టము వచ్చినట్లు ప్రకటించుచూ అప్పటి పరిస్థితులను బట్టి నడతురు.

అప్పుడు కనిపించుచున్న దానినిబట్టి, అప్పటి కలుపుమొక్కను చూచియు నడతురు.

మనిషి సంపాదన అనునది, ఏమి ఉన్నది అని చెప్పుతీర్పు ప్రకారము,
జరుగబోవునది ఏమి అను తీర్పునుబట్టి, ఇంతకుముందు ఏమి జరిగినది అనుదానిని మదింపుచేసిన దానినిబట్టి యుండును.

మనిషి సంపాదన,
దాని ఇష్టప్రకారము వెడలిపోదు,
అది తెలివిగా నుండునప్పుడు విడువదు,

అతని ముందేయున్న సాక్ష్యమును కూడా గణింపక, సలహాను విడువదు, అని గ్రహించవచ్చును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

మనిషి యొక్క స్వాధీనపరచుకొనుట అనునది, గట్టిపట్టు కలిగి యుండుట వలన జరుగదు.

అది బాహాటముగా బహూకరించబడదు,

ఆలస్యమైపోవు వరకు ఎట్టి హెచ్చరికలు చేయదు,

తెరదించబడువరకు ఉంటుంది,

లైట్లు తీసివేయబడినప్పుడు అది ఖాళీగా కన్పించునట్లు చేయును.

ప్రభువైన నేను,

మనుష్యులతో ఈనాడు మాట్లాడుచున్నాను.

భయపడువారు, భయోత్పాతములో నున్నవారు,

తమ జీవితంలో భూప్రకంపనలకు సిద్ధంగా లేనివారు,

వెదకువారు, పొందుతారు మరియు సంతోషంతో పలుకుతారు.

నా పరిశుద్ధాత్మ యొక్క ఉచిత వరమును పొందుతారు.

ఈ కృపాకాలంలో ఆయన మనుష్యులకు ఇవ్వాలనుకొన్న సమస్తమును పొందుటకు వెదకుదురు.

తమ ప్రేమగల దేవునిచేత ఖాయముగా దానిని పొందగలరు.

నా యాత్మ యొక్క భాషావరము ఎరుగనివారు వెంటనే పొందగలుగు నట్లును,

దేవుని ఆశీర్వాదములు నిండుగా పొంది సమృద్ధి కలిగియుండునట్లును,

ఆవిధంగా తమ ప్రేమగల దేవునినుండి నిర్ధారించబడి పొందునట్లుగా కలుగును.

నా ఆత్మ యొక్క భాషావరము తెలిసికొనినవారు,

దానిని సంపూర్తిగా పొందుటకు ఆకలిగొని యున్నవారు,

అడుగుట కొరకు, అంగీకరించుట కొరకు, సాధన చేయుట కొరకు,

అద్భుతములు చూచుటకు సిద్ధంగా నుండి,

ప్రతి ఆత్మకు కావలసిన జ్ఞానముతో కూడిన తెలివిని, పరలోకపు భాషలు పొందిన వరములు కలుగజేయుచుండగా.

నా సింహాసనము ముందు, ఒక ఆత్మ అభిషేకించబడి, నిలబడి యుండును గాక !

# రాజు యొక్క పై వస్త్రము

ఒక రాజు యొక్క ఆత్మ ఆతని నిర్ణయములను తెలుపును,
ఆతని స్థాయినిబట్టి కావలసిన జ్ఞానమును,
సింహాసనము పైనున్న జీవితమునకు సహకరించండి.
రాజు యొక్క జ్ఞానము, తన ప్రజల ముందు ఆతని ఘనతను పెంచును,
ఒక రాజ్యముగుండా అది విస్తరించును,
చట్టబద్ధంగా తన పరిపాలనను చేయించును.

ఒక రాజు యొక్క పరిపాలనా కాలము ఆతని ప్రవర్తన మీద నాధారపడి యుండును.

ఆతడు కనబడుట చేతను, మోసము లేకపోవుట చేతను అతని పరిపాలనా కాలము బలపడును.

రాజు యొక్క పరిపాలనా కాలము యొక్క పొడిగింపు నీతిచేత జరుగును.
న్యాయమును బట్టి ఎక్కువకాలము జరుగును,
తన యొక్క వస్త్రమును బట్టి పరిపాలనా కాలము పెరుగును.
రాజు యొక్క వస్త్రము, ఆనాటి వస్త్రధారణకు సిద్ధపరచే వస్త్రములలో నుండదు.
అది యూనిఫారముకు సంబంధించినది కాదు.
ఒక మెడమీద చుట్టబడు కండువా కాదు.
గుంపునొద్ద ధరించు మెరుస్తున్న వస్త్రము కాదు.
ఒక సందర్భంలో అవుసరమైన యుద్ధ దుస్తులవంటిది కాదు.
అది మనసులో కలత కలిగినప్పుడు ఉండునట్టిది కాదు.
శబ్దము పెంచునట్టిది కాదు.

అతడు సింహాసనము మీదనుండునట్టి స్థితికి గౌరవము పెంచునట్టిది ఈ వస్త్రము,

జనము మధ్య నిలబడే స్థితికి గౌరవమును పెంచును,
జనము మధ్య వుండే స్థితికి గౌరవము పెంచును.
అది అధికారమునకు ఒక గురుతు,
నాయకత్వమునకు ఒక బలమైన గురుతు,
రాచరికపు ఠీవికి పుట్టుకతో వచ్చిన అధికారము,
రాజు యొక్క వస్త్రమునకు,
తిరిగి బలపరచుకొనవలసిన అవుసరము లేదు,
భుజముల మీదనుండుటకు తగినదా యను పరీక్ష అవుసరముండును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆరోజు యొక్క నడకను బట్టి దాని స్థితి యుండును.

రాజు యొక్క వస్త్రము, శరీరసంబంధమైన మరకలతో చెడిపోవును,

లోకరీతిగా అది పాడగును, అది పాడయిన తరువాత తేలికగా తిరిగి అతుకబడదు.

రాజు యొక్క వస్త్రము, బాధ్యతను పెంచును, భవిష్యత్తును గమనించునట్లు చేయును.

గతాన్ని గుర్తుచేసికొనడాన్ని చూపును.

ప్రభుత్వానికి జవాబుదారీని కోరును, రాజుకు తన స్వంతము అనేది ఉండదు.

దైవదూషణ లేకపోవుటచేత పవిత్రుల యొక్క ప్రత్యక్షతను కలిగించును.

అది ఒక పవిత్రమైన సంస్థతగాను,

నిబ్బరంగా వుండే సమయమును తీసికొనివచ్చును,

ఆయన పేరుకు తగిన పరిపాలనను ప్రకటించును.

బాధ అనబడు తొలుచు పురుగును తలంచుకొనగలదు.

న్యాయము కొరకు ఎదురుచూచు వారితో మాట్లాడుటకు నడుపును.

రాజ్యము యొక్క స్థాయిని ఎత్తిపట్టుకొనును.

రాజు యొక్క పైవస్త్రము,

అభివృద్ధిని కలిగించును, అడుక్కొనేవారు లేకుండా అగునట్లునూ,

జీవితము యొక్క పవిత్రతను నెలకొల్పును,

కొద్దిమంది కొరకు ఎవ్వరూ ఏమీలేనివారుగా చేయబడకుండునట్లు నడపును.

అది స్వార్థమును విడనాడును, పేరాశను నిలుపును,

తనను తాను హెచ్చించుకొను స్థితిని విడచిపెట్టును.

రాజు యొక్క పైవస్త్రము అనునది సేవకత్వముయొక్క మూలమైయున్నది.

గౌరవము కలిగించు బహుమతివంటిది, దేవునియొక్క దీవెన వంటిది.

# మనిషి యొక్క కదలికలు

మనిషి మార్గములు అనేకములు,
మనిషి మార్గములు విభిన్నములు,
మనిషి మార్గములు తెలిసినవే,
అవి కోరదగినవి,
అవి మరల మరల జరుగవచ్చును,
జ్ఞాపకము చేసికొనడానికి ముందుంటాయి.
దాగుకొనడానికి ఒక స్థానము కొరకు చూచుచుండవచ్చును.
మనిషి మార్గములు ఒక గమ్యమునకు నడచు దారిని వర్ణించును.
హృదయములోనుండు మార్గమును,
మనిషి అంతమువరకు నడిపే మార్గమును వర్ణించును.

మనిషి మార్గములు, అవి జరుగవలసినప్పుడు, మరియు జరుగకుండనప్పుడు కూడా జరుగును.

వెలుగుతోను, చీకటితోను సాగును,
తెలివితోను, తెలివితక్కువ తనముతోను పోవును.

అవి జ్ఞానముతోను, అజ్ఞానముతోను, ఒక పద్ధతిగా పన్నుగడ కలిగినప్పుడు అది లేనప్పుడు వచ్చును.

చక్కని మార్గములోని కూడళ్ళలోను, అడవి మార్గములోను నడపును.
మనిషి అడుగులు వేయుటను ఆపడం కష్టము,
దానిని ఒప్పుదల చేయుట కష్టము,
దానిని సిఫారసు చేయుట,
దానిని పరిశీలించుట,
దానిని ఓర్చుకొనుట,
తన పొరుగువానికి గల పరిధిలో దానిని బలపరచుట కష్టమైయున్నది.
ఆత్మయొక్క సలహాతో అది వివాదము కలిగియుండును.

అతని ఆత్మతో భేదము కలిగియుండును, తన శరీరమునకు వ్యతిరేకంగా ఉండును.

సాధారణంగా అతనిని చెడ్డ అభిప్రాయములో పడవేయును,
ఆతనిని చిక్కులలోనికి నెట్టును,
కాళ్ళక్రిందికి భూమి చలనము వచ్చునట్లు ఇబ్బందికి నెట్టును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

అది మనిషి బ్రతికియుండుటను గురించి పలుకును,
క్రొత్త పుంతలను చూచువాటిని గూర్చి మాట్లాడును,
మనిషి ప్రయత్నముల గురించి,
మనిషి దానిని మనస్సు నిబ్బరంగా వుంచుకొనేట్లు,
పటములేనిది, భూమిని గురించిన వివరాన్ని బలపరచని దానిని,
మేఘావృతంగా వున్నది దినమునకు పనికి వచ్చుటకును కొరగానిదిగా అది యుండును,
మనిషి కలుగజేసికొనుట,
నాశనముకు దారితీయరాదు,
అతనికి శ్వాస అందనట్టి పరిస్థితి బంధించరాదు,
నాలుక దాహంతో ఇబ్బందిపడే ఏకాంతమునకు అతనిని నడుపరాదు.
మనిషి కలుగజేసికొనుట,
చాలా బలంగా వుండాలి, అది సత్యంగాను,
వెల్లడానికి తగిన మార్గములేనప్పుడు సహకారమునకు వీలుగాను,
ప్రొద్దుగ్రుంకేటప్పటికి పిల్లలు ఆహ్వానించే శబ్దాలు చేసేట్లుగాను,
ద్వారమునొద్ద పడిపోవుస్థితిని వినే చెవులు కలిగినవిగాను,
తను ప్రీతిపాత్రము అనుకొను ప్రతిది ఎన్నడూ ఇబ్బందిలో నెట్టబడకుండాలి.
అది తన దేవునికి అంగీకారంగా ఉండాలి.
అది ముళ్ళులేని గులాబివలె కన్పించాలి.
దారి పూర్తి ఎరిగింపబడిన స్థానములకు ప్రయాణము వలె ఆ కదలికలు ఉండాలి.

# మనిషి యొక్క వ్యర్థ ఖర్చులు

మనిషి యొక్క వ్యర్థ ఖర్చులు జరిగిపోయిన తరువాత కనబడును.
నష్టపోయిన తరువాత అవి కన్పించును,
ఖాళీ సంచిలో దానిని తేటగా చూడవచ్చును.
మనిషి వ్యర్థ ఖర్చులు అతని చెడ్డ పనులను సూచించును.
నిర్ణయములలో చూపిన బుద్ధిహీనతను చూపును,
నమ్మకము విషయములో నిర్లక్ష్యమును సూచించును.
మనిషి యొక్క వ్యర్థతలు తెలివిని సూచించునవి కావు.
అనుభవమును త్రోసివేయునవి కావు.
తెలివైన వారి సలహాల ద్వారా అవి కనిపించవు.
మనిషి యొక్క వ్యర్థతలు పగలు, రాత్రి కూడా జరుగును.
జరుగబోయే పరిణామములతో వాటికి సంబంధం లేదు.
దాని విలువను గమనించకుండా జరిగిపోవును,
మనుష్యుని వ్యర్థతలు చాలా ఎక్కువ నష్టకరమైనవి,
అతనికి ఇవ్వబడిన సహజ వనరులకు నష్టము కలిగించునవి,
అవి తిరిగి కోలుకోలేని విధమైన నష్టములు,
మనిషి యొక్క వ్యర్థతలు అతని ఆత్మకు బాధ కలిగించును,
అతని శరీరమును బాధించును,
ఆతని అంతరంగము కుంచించుకొని పోవునట్లు చేయును,
మనిషి యొక్క వ్యర్థతలు జీవితావసరములు లభించకుండా అవి చేయును,
దేవుని సాన్నిహిత్యమును పోగొట్టుకొనునట్లు చేయును,
ఆత్మ మీద ఆధారపడి ఎదురుచూచునప్పుడు ఏమీ లేకుండును,
మనిషి తన ఇష్టానుసారము ఖర్చు చేసి,
దానిని విలువలేనిదిగా తలంచి, ఖర్చు పెట్టినది,
దేవుడు తిరిగి ఇవ్వడు,
మనిషి ముందుకు సాగిపోవుటకు అవకాశము కలిగినప్పుడు,
తగినవిధంగా సమయమును వుపయోగించుకొనినప్పుడు,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఒక కాలములో సంపాదించిన సంపద కొరకు,
అవి తిరిగి సరిచేయుటకు అవకాశముగా లేకుండుటచేత,
అవి మార్పుచేయుటకు తగినవిగా లేక ఎక్కువ మొత్తము ఉండుటచేత, పోయిన తరువాత తిరిగి సమకూర్చుకొనుటకు కాదు,
మనిషి యొక్క వ్యర్థ ఖర్చులు అనునవి ప్రభువుకు బాధకరమైనవి.
బుద్ధిహీనతను తమ చర్యలలో చూపుటయై యున్నది.
ఒక దర్శనమును చంపునదియూ,
ఒక గొప్ప కార్యక్రమము జవాబు ఇవ్వబడునది లేక పూర్తి చేయబడునది అని గ్రహించబడును.
మనిషి యొక్క వ్యర్థ ఖర్చులు, చూడడానికి దయనీయంగా వుండును,
అవి విచారముతో కూడుకొనినవి,
జీవితంలో బాధను నింపుకొనునట్టి స్థితికి నడపునట్టి విషయములతో నిండిన ఒక కన్నీరువంటిదై యున్నది.
జీవితంలో విచారించుటయనునది, బాగుచేయడానికి తగినది కాదు, వున్న రికార్డును బట్టి నిలబడుతుంది,
ఆత్మ నిద్రపోతుండగా సాతాను ప్రేరేపణ వలన ఇది జరుగుచున్నది.
మనిషి యొక్క వ్యర్థతలు,
నిజమైన బహుమతి పొందకుండా, అతనికి వున్న వనరులను ఖర్చు పెట్టుటను చూపును,
ఒక బుద్ధిహీనునితో కలిసి యుండునట్టి పరిసరములను చూపును,
అవకాశము వ్యర్థమయినట్లు చూడగలము,
ప్రయత్నము వ్యర్థమగునట్లు చూడగలము,
సజీవుడైన దేవుని నడిపింపులేనివాడుగా మనిషి యొక్క నడక కనిపించును.

# మనిషి యొక్క ఆత్మ

ఒకానొక సమయములో పవిత్రమైన వనములో వున్నట్టి అమాయకమైన ఆత్మ వంటిది కాదు, ఈనాటి ఆత్మ,

మనిషి యొక్క ఆత్మ, ఆ వనమునకు వెలుపల మోసముతో నిండియున్న ఆత్మయై యున్నది.

వనమునకు వెలుపల పాపమును పెంపు చేసికొన్నట్టి ఆత్మయై యున్నది.

సాతాను సమక్షంలో పూర్తిగా పెరిగిన దోషము కలిగిన ఆత్మయై యున్నది.

మారిన వాతావరణముకు తగినట్టుగా మార్పు చెందిన ఆత్మయై ఉన్నది,

మనిషి యొక్క ఆత్మ పాప ప్రక్షాళన కావలసినదియై యున్నది.

బయటికి రావలసిన స్థితి కలిగి యున్నది మరియు ఒక క్రొత్త ఆరంభము కలిగియున్నది,

అది దేవునితో సన్నిహిత సంబంధము యొక్క అవసరతను కలిగియున్నది,

అంటుకొనిన మకిలిని తొలగించవలసిన అవసరము కలిగియున్నది,

పరిశుభ్రంగా ఉతకబడవలసిన అవుసరము కలది,

మురికిని తొలగించుటకు నీటిలో ముంచబడవలసి యున్నది,

పరిశుభ్రత కలిగియుండునట్లు దానిని సూర్యరశ్మిలో ఎండబెట్టబడ వలయును,

అది జాగ్రత్తగా సరిచేయ బడవలయును,

పూర్తిగా వెనుకటి స్థితికి వచ్చుటకు

పూర్తిగా కోలుకొను స్థితికి, కుంటుతున్న స్థితి నుండి నిలబడగలిగే స్థితికి నడుపబడవలసి యున్నది,

అందుచేత తెల్లగానున్నది నల్లబడెను కనుక నల్లనిది తిరిగి తెలుపు కావచ్చును,

దేవుని చేత మనిషి యొక్క ఆత్మ అందము సంతరించుకొనిన విధంగా మనుష్యుడు ఆత్మను చక్కగా చిత్రీకరించును.

మనిషి చేత ఆత్మ చిత్రీకరించబడిన విధముగా, దేవుని చేత మనిషి యొక్క ఆత్మ తిరిగి శక్తిని పొందును.

నరుని ఆత్మ దేవునిచేత తిరిగి శక్తి పొందిన రీతిగా మనిషిచేత అది మెరిసేట్లుగా చేయబడును.

ఒక మెరిసే అందమైన ఆత్మగలవాడు ధన్యుడు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# మార్పు పవనాలు

మార్పు పవనాలు అనేక దిశల నుండి వీచును,
దేవునిచేత ఆజ్ఞాపించబడి, మనుష్యునిచే ఆజ్ఞాపించబడి వీచును.
దేవుని చేత అనుగ్రహించబడిన మార్పు పవనాలు మనిషికి ఉపయోగ పడును.
అవి ప్రత్యేకంగా ఎంపిక చేయబడినవి కావు, అవి అందరికీ లభ్య మగును,
మనిషి యొక్క స్వేచ్ఛాపూరిత కోరిక ననుసరించియుండి,
మనుష్యుని ఆత్మమీద బలవంతంగా రుద్దబడేవి కావు.
దేవుని యొక్క మార్పు పవనాలు,
మనిషి అంతరంగము యొక్క శక్తియుక్తులను పెంచును,
దేవునితో సాన్నిహిత్యము కలిగి యుండునట్టి సామర్థ్యమును,
పరలోకపు మార్గములను అవగాహన చేసికొనుటలో తగిన శక్తిని పెంపొందించును.
దేవుని మార్పు పవనాలు,
మనిషి అంతరంగమునకు వివిధ భాషలు కలుగచేయును,
ఆ పరిశుద్ధాత్మ యొక్క ఆశీర్వాదముల పెంపొరచేయును,
మనిషి అనుభవములను పెంపొందింపజేయును,
సిలువ ద్వారా ఇవ్వబడిన నిబంధనను గురిగా పెట్టుకొనిన వారి ముందుకు వారిని తీసికొని వచ్చును,
దేవుని మార్పు పవనాలు,
తప్పిపోయిన వారికి మంచి దర్శనములు ఇచ్చును,
ఒకానొక నాటకీయమైన కలను ఆతడు పడకమీద నుండగానే ఇచ్చును,
విశ్వాసముతో కూడిన స్థితిలో దేవుని యొక్క నిజస్వరూపము మనిషి యొక్క మనస్సుకు కన్పించునట్లు చేయును,
దేవుని మార్పు పవనాలు,
నడిపింపు మీద నాధారపడిన ప్రయత్నములు విభిన్నంగా వుండునట్లును,
వాక్యము మీద నాధారపడి, ప్రార్థనలమీద నాధారపడి మార్పు చెందును,
దేవుని మార్పు పవనాలు, పరలోకము నుండి వీచును,
అవి దేవదూతల చేత మోసికొని రాబడును,
ఒక ప్రేమపూర్వకమైన ముద్దుతో నీయబడును,

దేవుని యొక్క ముద్దు అనునది,
మనుష్యుని పట్ల ఆయనకుగల ప్రేమకు,
మనుష్యుని పట్ల ఆయనకు గల శ్రద్ధను గురించినట్టియు,
మనుష్యునిపట్ల ఆయనకుగల రాకడ కాంక్షకు సంబంధించినదియై యున్నది.

దేవుని మార్పు పవనములు మనిషి యొక్క జీవితములో మార్పు తేగలవు.
మనుష్యుని మార్పు పవనములు అతనిని తమకిష్టము వచ్చినట్లు త్రోలగలవు.
ముందు పరుగెత్తునట్లును, అతనికి పిలుపు లేనిచో అతనిని దాటి పోగలవు.

మనుష్యుని మార్పు పనములు అతని అడుగుజాడలను అనుసరించును.
అవి అతని ఇష్టప్రకారము నడచును, బహుమతి ననుసరించి నడచును.
అవి అతని నివాసములను,
ఒక జాతిని, ఈ ప్రపంచము యొక్క వ్యాపార లావాదేవీలను ఎంపిక చేసికొనును.
అవి అతనిని లోబడునట్లు చేయును.
అది కలదు అను చిహ్నములు చూపువరకు ఒక సందేశమును మరల మరల చెప్పును.
ఒక మంచి బంగారు సంపదను పొందుటకు తగిన స్థాయి వచ్చువరకు మనిషి యొక్క సంక్షేమమును గురించి ఆలోచించదు.

మనిషి యొక్క మార్పు పవనములు,
అతని ఆధిక్యతను వెదకును, ఒక జాతినుండి అలకనయైన శ్రమను,
మనిషియొక్క అజమాయిషీకల స్థానము నొందుటకు క్రొత్తదనమును వెదకును.

మనిషి యొక్క మార్పు పవనములు, చాలా తెలివి తక్కువగా నుండును.
వనరులను అలకనగా తలంచును,
ఎత్తిపట్టుకొనడానికి పనికివచ్చు వాగ్దానములను ఎక్కువగా చేయును.

మనిషి యొక్క మార్పు పవనాలు, నిజాయితీతో చేయబడినవి కావు.
భూమిమీద దొంగల యొక్క స్వార్థము చేత నడుపబడునవి.
నీతిలేని నాయకుల చేత ప్రక్కకు త్రోసివేయబడినవి.
దేవుని చేత ఎంపిక చేయబడిన రాజ్యము లేకపోయినను,
తాము రాజులవలె నటించునట్టి దొంగలకు సంబంధించినవి.
సహజవనరుల ఆటుపోటులను బట్టి మనిషి యొక్క మార్పు పవనాలు కదలును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఇంకను వాటి మీద అజమాయిషీ యుండగా అవి మరణకరమై పోతుండగా

బలమైన వాటిచేత అవి ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా మ్రింగి వేయబడతాయి.

బలవంతులచేత త్రోసివేయబడతాయి.

భూమి మీద ఏమీలేని క్రమమునుకల స్థితికి బలవంతులు పంపుతారు.

మనిషి యొక్క మార్పు పవనాలు,

బలమైన వారిని బలహీనులుగాను పనికిరానివిగాను చేయును.

బలమైనవారు బలహీనులను చలనములోనికి తెచ్చి,

భూమి మీద అసంతృప్తిని కలిగించునట్లు,

వారు విచారములో మునిగియుండగా, బలహీనుల బల్లలను లాగివేసి కొనగా,

తమకు కలిగియున్న కొద్దియైనను కలిగియుండునట్లు చేయగలవు.

బలమైనవారు కూడా, వారియొక్క పేరాశనుబట్టి వ్యతిరేకించబడగా,

వారికి సానుభూతి లేకపోవుటచేత,

వారి యొక్క బలమైన రక్షణ కొరకు,

బలమైన వారిపట్ల ఏహ్యాభావము తెచ్చుట చేత,

బలహీనమైన వారివలె కన్పించునట్టి అందరికి,

తమ యొక్క శక్తి చేత అందరిని త్రోసివేయునట్టి వాటినుండి అవి వేరుపరచును.

# మనిషి యొక్క నడత

మనిషి ఒంటరిగా నడచుట సంతోషకరమైన దృశ్యము కాదు.
జీవితపు నిర్లక్ష్య స్థితితో నిండియుండును.
మార్గములో గుంటలు మొదలైన వాటితో నిండుకొనియుండును.
ఎరుగని ప్రదేశములలో దారిని సూచించు స్తంభములు లేనిదై యుండును.
మనిషి ఒంటరి ప్రయాణము,
సాధారణంగా పచ్చని బయళ్లవైపుకు నడిపించును.
చివరివరకు, అనగా దారి తెలియని మరచిపోయిన స్థితికి, నడిపించును.
దారి, మోసముతో కూడిన స్థలములకు వారిని మళ్లించును,
నీరులేని ఎడారులకు త్రోవతీయును.
నిరాశ కలిగించు స్థానమునకు నడపును.
మనిషికి మాట వినబడని ప్రత్యేక ప్రదేశమును నడపును.
మనిషి ఒంటరి ప్రయాణము గొప్ప సంపదను దాటిపోవును.
ఒక నీటి చెలమ యొద్ద జేబులలో దానిని పెట్టుకొనగలడు.
అవసరతలు తీర్చుకొనుటకు చెడుకు లోబడిపోగలడు.
అపరాధిగా కాగలడు. ఒక ఋషిని గుహలోనుంచగలడు.
అవకాశము కలిగించు వాటన్నింటినుండి బాధ కలిగియుండును.
అది అతని స్థాయిని పోగొట్టగలదు.
స్నేహపూర్వకమైన ఒక స్థానమును ఆహ్వానించగలదు.
అతనిని అనారోగ్యముపాలు చేయు బలమైన ప్రతిస్పందన కలిగి యుండును.
ఒక వలను పన్ని సిద్ధంగా వుంచగలదు.
గొప్పతనము పొందవలెనను అభిప్రాయముండగలదు.
అతని ప్రయాణములలో ఉన్నతమైన వాటికి ఎగబ్రాకును.
మనిషి యొక్క ఏకాంతపు ప్రయాణము,
ఆత్మ యొక్క దీనస్థితికి నడుపును,
అంతరంగము యొక్క ఆకలికి దారితీయును,
శరీరము వంచుటకు పనికివచ్చును.
మనిషి యొక్క ఏకాంతపు ప్రయాణము,
అనునది హృదయమును పరిశోధించుటకు కారణమై యున్నది.
తన జీవితము అసంపూర్తిని తెలుపునట్టిది,
అతడు బయలుదేరినప్పుడు అనుకొనినది అంతయు సాధించలేని స్థితియై యున్నది.
మనిషియొక్క ఒంటరి ప్రయాణము,
దూరప్రాంతములో ముగింపబడవచ్చును.

కోరికను గుర్తు చేసికొనినట్లుగా నుండును.
తిరిగి ఇంటికి వచ్చుటకు నడపునట్టిదిగా నుండును.
అసంతృప్తిని కలిగించును.
జీవిత విధానము ఆకర్షణీయతను కోల్పోయినప్పుడు,
వాగ్దానమును కోల్పోయినప్పుడు,
అంతరంగమునకు లేక ఆత్మకు సంతృప్తిని కలిగించని స్థితి దాపురించినప్పుడు, అసంతృప్తి కలిగించును.
దేవునితో కలసి నడచునప్పుడు,
ఆయన మహిమలో మనిషికి కలిగినప్పుడు,
అతని యొక్క ఘనతను కలిగియున్నప్పుడు
శాశ్వత జీవము యొక్క ఆనందముతో నిండియుండును.
దేవునితో కలసినడచుట అనునది,
శాశ్వతత్వముతో మనిషి నింపుదల కలిగియుండును.
వాగ్దానము చేసిన లక్ష్యము మీద చూపు కలిగి యుండును.
ఆయనతో సన్నిహితుడుగా నుండగలడు,
దేవునితో నడచుట అనునది,
ఆశ్చర్యముతో నింపబడి యుండునట్టి స్థితి మనిషికి కలుగును.
జ్ఞానము కలిగిన మనస్సు స్థాపింపబడును,
ఉపయోగించుకొనుటకు, ఇతరులకు పంచుటకు కావలసిన దీవెనలు అతడు పొందును.
దేవునితో నడచుట అనుననది,
పూర్తిగా విషయమును ప్రకటించుటకు,
ఆత్మీయ విద్యాలయమునకు హాజరగుటవంటిది.
ఆతనికి అవమానము కలుగు వాటన్నింటిని పారద్రోలును,
దేవునితో సాగుట అనునది,
నక్షత్రకాంతులకు నడిపించుట వంటిది.
గతంలో వుండిన, ఇప్పుడున్న, ఇకమీదట కూడా వుండునట్టి తోటలలో చేతులు జోడించి నిలబడునట్లును,
వెలుగులో సంపూర్ణమైన వికాసము పొందిన మనుష్యునిగా నుండును.
దేవునితో నడచుట, శిష్యరికమువంటిది.
నేర్చుకొనునట్టిది, సిద్ధపడుతున్న స్థితిలో, అతని మర్త్య శరీరములో నిలుపబడినది.
అది, మనిషి తన ఆస్థిని పొందుటవలె, పరలోకపు భాగ్యమువంటిది. తన జీవముగల దేవుని సముఖములో నివసించుటవంటిది.
యుగాలుగా తెలుపబడుతున్న విశ్వాసమునకు చేరుకొనుట వంటిది ఈ దేవునితో నడచుట, అనునది, అని తెలిసికొనవలమును.

# మనిషి కొరకు బలంగా వ్రాయబడినది

దేవుని మార్గములు మనిషి కొరకు బలంగా వ్రాయబడినవి.
దేవుని వాక్యములు మనిషి కొరకు బలంగా వ్రాయబడినవి.
దేవుని ఆశ్చర్యకార్యము మనిషి కొరకు బలంగా వ్రాయబడినది.
దేవుని తాళపు చెవులు మనిషి కొరకు బలంగా వ్రాయబడినవి.
దేవుడు బయలుపరచిన ఉద్దేశములు మనిషి కొరకు బలంగా వ్రాయబడినవి.
దేవుని చేరుటకు మార్గము అనునది మనిషి కొరకు బలంగా వ్రాయబడినది.
దేవునిచేత పాపవిమోచన అనునది మనిషి కొరకు బలంగా వ్రాయబడినది.

# మనిషి కొరకైన ప్రేమగల దేవుడు

ప్రభువు మార్గములు ఘనమైనవి.
ప్రభువు కార్యములు ఎంతో అందమైనవి.
ప్రభువు యొక్క దీవెనలు ఆశ్చర్యకరములు.
ప్రభువు యొక్క అస్థిత్వము ఎంతో అద్భుతమైనది.
ప్రభువు కృప ఎంతో దయగలది.
ప్రభువు ప్రేమ శాశ్వతమైనది.
ప్రభువు యొక్క క్రొత్త నిబంధన ఎంతో ఘనంగా వుండునది.
దేవుని వాగ్దానములు వారసత్వముగా వచ్చినవి..
దేవుని నిర్ద్వందంగా విశ్వాసము కలిగియుండుట ఘనమైనది.
దేవునితో నడచుట అనునది ఆయన శిష్యరికపు పని.
దేవునికి పరిచయమగుట వెదకదగినది.
ఈ జీవితము దేవుడిచ్చిన స్వాస్థ్యము.
దేవుడు అంగీకరించుట అనుననది ఆయన కృప.
ప్రార్థన దేవునితో సంబంధము కలిగియుండుటయే,
పరిశుద్ధాత్మ ద్వారా మంచి సలహా వచ్చును.
పరిశుద్ధాత్మ వలన గొప్ప దీవెనలు వచ్చును.
పరిశుద్ధాత్మద్వారా మనకు నీతి నేర్పబడును.
పరిశుద్ధాత్మ ఎక్కువగా పనిచేయుట అనునది కట్టుబాటు అయియున్నది.
పరిశుద్ధాత్మ అనుగ్రహించబడడం అనునది స్వాతంత్రము కలిగియుండుట.
పరిశుద్ధాత్మ ముందు మారుమనస్సుండును.
తండ్రి త్యాగము ఎంతో గొప్పది.
కుమారుని ద్వారా కల్గు రక్షణ గొప్పది.
పరిశుద్ధాత్మ యొక్క అస్థిత్వము గొప్పది.

మనిషి జీవితమును సరిచేయునప్పుడు, దేవుని యొక్క ఘనత మరియు నిండుతనము ఎంతో ఘనము మరియు ఠీవి కలవి.

# మనసు యొక్క గరాటాలు

మనస్సు యొక్క గరాటాలు, ఆత్మకు, విషయమునందించును.
విడగొట్టబడడానికి పూర్వమే డేటాను విడదీయును,
మనస్సులో డేటాను పూర్తిగా ఇమిడ్చియుంచవలెను.
అవి జ్ఞానేంద్రియముల నుండి కావలసిన సంగతులు పొందును.
తాత్కాలికమైన వాటికొరకు ఒక ఏర్పాటును కలిగియుండును.
అనాదిగా వస్తున్న శక్తియుక్తులు కలిగియుండును.
మనసు యొక్క గరాటులు వేరుపరచగలవు మరియు ఏకత్రితము చేయగలవు.
అవి బలపరచగలవు, లేకుండా తీసివేయగలవు.
వాటిని పరిశీలించగలవు మరియు వాటిని ప్రతిపాదించగలవు.
కలపగలవు మరియు వేరుచేయగలవు.
వాటిని మాయము చేయగలవు మరియు ఒకదానికొకటి చేర్చగలవు.
వాటిని కేంద్రీకృతము చేయగలవు మరియు పెద్దవిగా చేయగలవు.
ప్రత్యేకంగా చూపగలవు మరియు కన్పించకుండా చేయగలవు.
మనసు యొక్క గరాటులు- మనిషి యొక్క జ్ఞాపకశక్తిని స్థిరపరచును.
ఒక విషయమును తారుమారు చేయగలవు.
ఒక రికార్డును మార్చగలవు.
అడిగినప్పుడు దానిని స్థాయి తగ్గించగలవు.
అవి ఏకాగ్రతతో నుండుటకు సిద్ధపరచబడినవి.
చెప్పే విషయములు సరియైనవిగా నుండునట్లు సిద్ధపరచబడినవి.
అవి కాలానుగుణంగా తప్పించుకొనుటకు వీలుగా చేయబడినవి.
చిన్నవిగా మారగల వడపోత వస్తువులను కలిగియున్నవి.

తీసివేయగలవి, నిలచియుండ గలవియైన వడపోత వస్తువులు కలిగి యున్నవి.

అవి జ్ఞానేంద్రియములను బట్టి వెడలిపోవును.

కండరములకును, నీటి సదుపాయమును కలిగియుండుటకును తోడ్పడును.

వాటియొక్క మొత్తము లోగొనువాటిని బట్టియుండును.

మనుష్యుని హృదయములో నుండి పుట్టు అబద్ధమును త్రోసివేయుటకు అవసరమైన సత్యమును గ్రహించునట్టి తెలివినిచ్చును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

తరువాత దానిని గురించి పరిశీలించుటకు తగిన వివరణ కలిగి యుండును,

అవి అంతరంగము చేత పరిశీలించబడును,
ఆత్మకు రక్షణగాను, ముందుగా ఆత్మకు హెచ్చరికగాను,
అంతరంగమునకు ఇబ్బంది కలుగనప్పుడు హెచ్చరికగానుండును.
అవి మనిషి యొక్క మనస్సు సేవించును.
మనిషి యొక్క మానసిక ఆరోగ్యమును,
మనిషి యొక్క లక్ష్యమునకును సేవ చేయును.

# కాలము యొక్క మార్పిడి

కాలము యొక్క మార్పిడి సాధ్యమయ్యేది మరియు ఆచరణ సాధ్యమైనది.
అది ఇహలోక సంబంధమైనది మరియు పవిత్రమైనది.
ఎప్పటికప్పుడు జరుగునది లేక స్థలములు మారునది.
ఈ విశ్వముయొక్క స్థితిననుసరించి యుండును.
అది మనుష్యుని వశములోనున్న జ్ఞానమునకు లోబడియుండదు.
అది అక్కడ నుండి బయలుదేరుటకు సహకరించును.
మరియు చేరుటకు కూడా సహకరించును.
ప్రతి మజిలీలో నుండు స్థితిగతుల యొక్క జ్ఞానమును ఎరుగుట జరుగును.
అందరు ఆధారపడునట్లు, అందరు తిరిగి కలసికొనునట్లు,
అడిగినప్పుడు వెనుకకు తిరుగునట్లు జ్ఞానము కలిగించును.
బ్రతికియుండుటే పరమావధిగా చేయు ప్రయత్నాలకు సహకరించదు.
సకాలములో పని చేయనివారికి సహకారముగా నుండదు.
అది ఖచ్చితంగా ప్రత్యేకత గలది.
మార్గమును గురించిన జ్ఞానమును కోరును.
జీవితము సురక్షితంగా నుండుటకు ఏర్పాట్లను కోరును.
ఖాళీ భర్తీచేయుటకు పూర్వమే పూర్తిగా అవగాహనను కోరును.
రెండుగా విడిపోవు దారివంటిది ఈ కాలము యొక్క మార్పిడి.
దాని ప్రయోజనమునకు సంబంధించి జాగ్రత్తగా అవగాహన కలిగి యుండాలి.
దానిని ఎవరు ఉపయోగిస్తారు అనువానికి సంబంధించిన అవగాహన కలిగి యుండాలి.
ఇది, ఒక గొప్ప బాధ్యతకు సంబంధించినదై యున్నది.
అది ఆహ్వానించబడని అతిథులకు కారణమైయుండును.
ఇష్టములేని అతిథులకు కారణముగా నుండును.
అంగీకారమునకు సంబంధించిన పనులను కోరును.
ఇష్టము లేనిచోట బలవంతంగా రుద్దబడదు.
ఇబ్బంది కలిగించే స్థితిలో పని చేయదు.

కాలము యొక్క మార్పిడి అనునది, మనిషి యొక్క భవిష్యత్తుకు లోబడి యుండును.

బండిని, గుబ్బమును వెనుక వదిలివేసినప్పుడు,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

భూమి మీద ఆటంకములు లేకుండా ఎగురుటను నేర్చుకొనినప్పుడు,
ఆకర్షణ శక్తిని తనకు సేవకునిగా ఎరిగినప్పుడు,
ముందుకు అడుగువేయుట అపివేయవలసిన సమయములో,
ఈ విశ్వాంతరాళాన్ని చూసే స్థితి ఇంతకుముందు లేకుండినప్పుడు ఇది పని చేయును.

కాలము యొక్క మార్పిడి అనునది, భూత, భవిష్యత్, వర్తమానములను ఒకటిగా చేయును.

దానిని ఒక ప్రత్యేక విషయముగా ఎంచవలయును,
దానిని ఒక్కటిగా గ్రహించవలయును. అది ముందుకుపోతున్నట్లు గ్రహించుటకు,
దాని స్థావరము నుండి వస్తున్న గ్రద్దవలె,
ఎగురుచున్న గ్రద్దవలె,
ఎగురుచూ వచ్చి ఆగిన గ్రద్దవలె,
దేవుని అధికారమును బట్టి దానికి లోబడి దానిని చూడగలడు,

# ప్రభువైన నేను లేచిన ఆరోజు

ప్రభువైన నేను లేచిన ఆరోజు ఒక నిర్దిష్టమైన రోజు.

వారసత్వపు సింహాసనములు గల సింహాసనపు గదిలోని దేవుని రప్పించిన దినము,

దేవుణ్ణి తన ప్రజల మధ్యకు తీసికొని వచ్చిన రోజు.

కృపాసహితమైన ప్రేమతో కూడిన క్రొత్త నిబంధనను తెచ్చిన రోజు.

మనిషి యొక్క పాప క్షమాపణ కొరకు ఒక క్రొత్తయుగమును స్థాపించగల దేవుణ్ణి తన ప్రజల మధ్యకు తెచ్చినరోజు.

విశ్వాసము ద్వారా దేవునికి మనుష్యునికి మధ్య వ్యక్తిగత సంబంధమును సృష్టించిన రోజు.

కల్వరిలో అవమానకరమైన కృతజ్ఞతలేని ఒక ప్రత్యేక అంశమును జరిగించిన రోజు అయియున్నది.

ఆనాడు, సాక్ష్యమునకు ఒక అర్థము వచ్చినది.

సాక్ష్యమునకు ఒక ఒప్పుదల కలిగినది.

సాక్ష్యములకు సత్యము ఆపాదించబడినది.

ఆనాడు పూర్తిగా విషయమును తోడుకొని వచ్చెను.

నిత్య జీవమును ఖాయపరచెను.

మనుష్యుని ఆత్మకు ఎక్కుటకు తగిన స్థానమును, అంతరంగము వెదకుచున్న స్థానమును ఇచ్చినరోజు.

మనుష్యుని చరిత్రలో మరే దినమునకు సంబంధించని దినము.

దేవునితో నుండుటకు నియుక్తమైనదినము.

దేవునికి, మనుష్యునికి మధ్యవర్తి కనిపించిన రోజు.

మనిషి దేవునితో సయోధ్యను పొందిన రోజు.

మనుష్యునితో సమముగా దేవుడు తనను తాను తగ్గించుకొన్న రోజు,

ఆరోజు నా అంతరంగము దేవుని పిలుపు కొరకు ఎదురు చూస్తున్నది.

ఆయన ఆశీర్వాదములతో నా అంతరంగము నిండియున్నది.

మనుష్యునికి దేవుని సూచనల సాక్ష్యము కనిపించు రోజు.

మనుష్యుని భాషలన్నింటిలో దేవుని, తండ్రియను శబ్దమునుండి 'అబ్బ' అను శబ్దముతో పిలుచుట ప్రారంభమైనది.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ప్రతి శరీరమును, ఒక ఆలయముగా మార్చి,
నా అంతరంగమును ఆహ్వానించునదిగా చేసిన దినము,
అందుచేత ప్రభువైన నేను లేచిన రోజు, గొప్ప బహుమతులు మనుష్యునికి తెచ్చిన రోజు,
ఆతని అవగాహనా జ్ఞానమును పెంపుచేసి,
ఆతడు తన ఇంటికి చేయు ప్రయాణమును వాస్తవము చేసిన రోజు,
అవి ప్రారంభింపబడి ఇంకను నిలచియున్నవి,
అన్ని వాగ్దానములు అలాగే నిలిచి యున్నవి,
మనిషి యొక్క స్వేచ్ఛను గౌరవించుట ఇంకను జరుగుచున్నది,
కృపా యుగములో నిత్యజీవమునకు మార్గమును కలుగజేయుచునే యున్నది.

# నా ప్రజల యుద్ధము

నా ప్రజలు యుద్ధము చేయుట అనునది నాది కాదు.

పరలోకమంతటిని మేల్కొలుపును.

దేవుని ఆలోచనలకు లోబడిన ఒక ఎంపికయై యున్నది.

అది వారి యొక్క స్వేచ్ఛను బట్టి జరుగును.

అది సాతానుకు ఆనందము కలిగించును.

గమ్యము కొరకు ఆలస్యము చేయకుండా ఒక అవకాశము కూడా లేకుండా నుండునట్లు ఆత్మలను సిద్ధపరచును.

అది సాతాను యొక్క పంట వంటిది.

సాతాను కోత కాలము వంటిది.

విశ్వాసమునకు ముందు, సాతానుకు లోబడిన ఆత్మల యొక్క స్థితియై యున్నది.

మనుష్యుల యుద్ధము, అనేకమందికి విశ్వాసము నిచ్చును.

ఆయుధము యుద్ధములో నుండగా,

ఒక్క క్షణములో హృదయములో మార్పు కలుగుచుండగా,

నా కొరకు పిలుపు ఇంకను నోటిలోనే యుండగా,

తప్పించుకొనుట అనునది నిప్పుల మంటలవలే నుండగా యుద్ధము జరుగును.

ప్రజల యొక్క యుద్ధము, మానవుల యొక్క ప్రభుత్వముల గర్వమునకు ఆస్పదముగా నుండజేయును,

ఓడిపోయి తెల్లమొగము వేసికొని చూచుటకు ఇష్టపడునట్లు దురాశకు లోబడునట్లు,

యుద్ధమునకు నడిపించు పనులు, హెచ్చరికలు చేయునట్లు వుండును,

ప్రజల యొక్క యుద్ధము అనునది సాధారణంగా, ముందులైనులో వుండడానికి ఇష్టపడని వారి ద్వారా జరుగును,

వెనుక వుండి సలహాలిచ్చువారు,

దూరమున వుండి ప్రోత్సహించువారు,

తమ పన్నుగడల ద్వారా లేక స్కీముల ద్వారా పరిపాలించువారికిని,

జరుగుతున్న గందరగోళమును వినడానికి ఇష్టపడనివారు,

ఆకాశంలో నక్షత్రముల పతనము వలన కలుగు శబ్దమును,

గాయపడి బాధతో పెద్దపెద్ద అరుపులు చేస్తున్న వారి శబ్దమును,

ఒక అవయవము తొలగించునప్పుడు చేయు శబ్దమును, వినుటకు ఇష్టపడనివారునై యుందురు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

నా జనుల యుద్ధకాండ, గాయములు కట్టడానికి ఇష్టపడని మనుష్యుల వలన జరుగును. చనిపోయిన వారిని మోసికొనిపోవుటకు ఇష్టపడనివారు,

నిర్లక్ష్యంగా ఉండువారికి పనిని అప్పగింతురు.

నష్టపడిన కుటుంబములవారు జీవించుటకు ఇబ్బంది పడుచుండగా వారిని అధికారముతో అదలించువారును అయియుందురు.

నా ప్రజల యుద్ధము, మనుష్యుని యొక్క అస్థిత్వమును కోరరాదు.

వ్యతిరేకంగా వున్నవారిని వ్యతిరేకించువారు వచ్చువరకు ఎదురు చూడాలి.

దూరప్రాంతములో నున్నవారి కొరకు, మారణహోమము చేయరాదు.

ఆహ్వానించబడి యుద్ధము చేయరాదు.

శత్రువులను అణచుటకు లేక జయించుటకు ఇతరుల ప్రోద్బలముతో పూనుకొనరాదు.

నా ప్రజల యుద్ధము నిస్సత్తువగల హృదయముగల వారికొరకు చేయబడునది కాదు.

ఒక ఇంటిని దండయాత్ర నుండి రక్షించును,

ఒక నగరమును దండయాత్ర నుండి రక్షించును,

ఒక నగరము ఎదుర్కొనబడినప్పుడు రక్షించును.

గెలవబోవునట్టి వ్యక్తికి ఓడిపోయి బానిస కాబోతున్న వ్యక్తిని, ఆ రాజ్యములను రక్షించును.

యుద్ధము నా ప్రజల మధ్య కాదు.

ఒకవైపుకు ఒరిగియున్న దేవుని కొరకు కాదు.

తప్పులు, ఒప్పులు విమర్శించునట్టి అవకాశము కొరకు కాదు.

గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో లిఖింపబడిన దేవుని బిడ్డలను గూర్చి నా ప్రజల యుద్ధము తెలుపును.

మనుష్యుని యుద్ధభూములలో యూదా గోత్రపు సింహము గర్జించదు.

దేవుని యుద్ధభూములలో యూదాగోత్రపు సింహము ఒక్కటిగా గర్జించును.

దేవుని యుద్ధభూములలో కనిపించిన వానికి యూదాగోత్రపు సింహము తన సలహా నిచ్చును.

# ప్రభువు యొక్క అనుగ్రహము (2)

ప్రభువు యొక్క అనుగ్రహము నిజమైనది మరియు స్వకీయమైనది.

తెలిసికొనుట ద్వారా గ్రహింపదగినది.

విశ్వాసముతో సాగిపోవుటను ఖాయపరచుటయై యున్నది.

ప్రభువు అనుగ్రహము,

పరిశుద్ధులమీద అశీర్వాదముల రూపమున వచ్చును.

ఆనాటికానాడు క్రుమ్మరించబడే ఆశీర్వాదములుగా వచ్చును.

నాయాత్మ యున్నట్లు ఖాయపరచుటకుగాను,

తనతో కలసి ప్రభువు నడుస్తున్నట్లు ఋజువుగానుండును.

అది వెంటనే కనబడదు,

పెంపొందుతున్న అనుబంధాన్నిబట్టి అట్లు కనబడును.

జరుగుతున్న సంభాషణలమీద నాధారపడియుండును.

నాయాత్మ వలన వచ్చిన భాషలద్వారా, ఆత్మమీద ప్రభావితము అగును.

ప్రభువు యొక్క అనుగ్రహము దేవుని కుటుంబము మీద చక్కగా కనబడును.

ఆయన గృహములో నున్నవారికి,

రోజురోజుకు మారనివారిపట్ల,

కృతజ్ఞత కలిగిన హృదయము గలవారిపట్ల,

దేవుని భయము కలిగినవారిపట్ల,

తమకున్న సమస్తమును అర్పించినవారిపట్ల,

పవిత్రమైన సంస్థ ద్వారా ఒక సేవకుడుగా కలిగి యుండువారిపట్ల ఆయన అనుగ్రహముండును.

ప్రభువు యొక్క అనుగ్రహము గ్రహించబడును, అర్థమగును.

అది ఎరిగియుండి దానిని ఇష్టపడునట్లు అగును.

అది ఎల్లప్పుడు దేవునికి ఆపాదించబడును.

దేవుని కుటుంబము లోనివారి జీవితములలో ప్రభువు అనుగ్రహము సాక్ష్యములను కట్టును.

విషయమును సాక్ష్యముగా మార్చును.

ప్రోత్సాహకమును, జీవితము యొక్క గౌరవమును, దేవునియందుండు విశ్వాసము నిశ్చయముగాను కట్టబడును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆనందిస్తున్న దేవుడు ఈ అనుగ్రహమును వర్షింపజేయును.

తన బిడ్డను వాగ్దానముతో అభిషేకించును.

తన ఆత్మ కన్నీళ్లు కార్చుచున్న కాలము కొరకు అతనిని హత్తుకొనును.

చలించిపోతున్న పాదమును ఎత్తి పట్టుకొనును.

పడిపోతున్న శరీరమును లేపును.

నోటినుండి వచ్చు మాటను వెంటనే సరిచేయుటకే కోరును.

ప్రభువు యొక్క అనుగ్రహము, ఒకని జీవితము నందుండి, మనిషి యొక్క స్వేచ్ఛా వాదమును తీసికొనును.

# మనిషి యొక్క వైఖరి

మనిషి ప్రవర్తనా సరళి దేవుని ప్రవర్తనా సరళి నుండి పుట్టునది.
మనుష్యుని వైఖరి దేవుని చేత అనుగ్రహింపబడినదై యుంటుంది.
తప్పుల నుండి నేర్చుకొనబడినదిగా తలంచుదురు.
అది అనుకొనని రీతిగా వచ్చినట్లు తలంచుదురు.
అదృష్టవశాత్తు జరిగినట్లు తలంచబడును.
ఆ వచ్చిన మార్పులు, మనిషి యొక్క అభివృద్ధికి ముఖ్యము.
ఆతని అవగాహనకు, పరీక్షకు గురిచేయబడు ప్రయోగములకు,
ఒక పరిశోధనను నిర్వచించునట్టి ప్రయోగములకు,
విలువకట్టబడిన ప్రయోగములకు,
ఒక పద్ధతికి చావు గంట మోగినట్లుండు ప్రయోగములకు ముఖ్యమైనవి,
ఈ పరిశోధనలు, కారణములు ఋజువుపరచుటకు ముఖ్యమైనవి,
నూతన విషయములు కనుగొనుటకు ఉపయోగపడుటకు,
పరిశోధన యొక్క రికార్డులను పొందగలుగునట్లు ముఖ్యమైనవిగా నుండును.

అవి మనిషియొక్క పోషణకు,
మనిషి యొక్క వస్త్రములకు,
మనిషి యెక్క గ్రహములకు,
అతని పరిసరముల కొరకు చాలా ముఖ్యమైనవిగా నుండును,

మనిషి యొక్క వైఖరి దేవునిచేత కట్టబడిన కట్టడముల మీద నాధారపడి యుండును.

దేవునిచేత ఐక్యపరచబడిన స్థాయిలో, దేవుని చేత ఘనపరచబడిన,
దేవునిచేత ఒకదానికొకటి కలిపి యుంచబడిన, దేవుని స్థాయిని చూపునట్టి,
దేవునిచేత కట్టబడిన స్థాయి, దేవునిచేత నిల్వ యుంచబడినవి, దేవుని చేత నడుపబడునట్టి,
దేవుని చేత సంఖ్య పెంచబడునట్టి, అట్టి పద్ధతిలోనుండు, బలమైన కట్టడములను బట్టి,
ప్రత్యేకమైన బ్లాకులను బట్టి మనిషి యొక్క వైఖరి ఆధారపడి యుండును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

మనిషి యొక్క వైఖరి అనునది,

దేవుని యొక్క జ్ఞానమును బట్టి,

దేవుని యొక్క అజమాయిషీ కలిగి, ఆయన మాత్రమే ఆరంభించగల,

ఆయన మాత్రమే విడుదల చేయగల, ఆయన మాత్రమే పట్టుకొనగల,

ఆయన మాత్రమే వడపోత పోయగలిగిన, ఆయన మాత్రమే నింపగల,

ఆయనే కొలవగల, ఆయన మాత్రమే చూపగల,

ఆయన మాత్రమే రక్షించగల, పెంచగల, తగ్గించగల, సక్రమంగా నుండి,

ఆయన మాత్రమే నేయగల, ఆయనే రంగులు వేసినట్టి ఆయనే ఇవ్వ గలుగునట్టి,

ఆయనే స్వయంగా పంచుకొనగలుగునట్టి, ఆయనే మార్చగలుగునట్టి స్థాయి మీద నాధారపడి యుండును,

దేవుని స్థావరములు మనిషి గ్రహించగలుగునట్టివే,

తెలివి తక్కువ వాడు తప్ప.

దేవుని ఆశ్చర్యకార్యములను గ్రహించలేని, నిరాశలోనున్న వాడు తప్ప,

తన నాశనమునకు తగినట్లు తన కార్యకలాపములు కలిగినవాడు తప్ప,

తన నాశనమునకు తగిన విత్తనములు చేతిలో కలిగియున్నవాడు తప్ప,

అందని ఎత్తులో మంచితనము కలిగినవాడు తప్ప,

ఆతని అవగాహనలో లేనివాడు,

ఒకప్పుడు మంచిగానుండి ఇప్పుడు పాడైపోయిన స్థితి గలవాడు తప్ప, ఎవరైనను ఆయన స్థావరములు గ్రహించగలరు.

అది మనిషికి అందని స్థితిలోనుంచబడెను. ఆతనికి గొప్ప నిరాశ యుండును,

స్నేహితుల నుండి ఎట్టి గౌరవమును తెచ్చిపెట్టదు, ఆత్మమీద దేవుని యుగ్రత తెచ్చి పెట్టును,

తాను ప్రియంగా చూచువారిని, ఏది తాను ప్రేమగా చూచునో దానిమీద,

ఎవరితో తాను ఆలోచనలు పంచుకొనునో, పైకిపోవడానికి అనుకూలమైన మెట్టుమీదనున్న వారి మీద ఆయన కోపము వచ్చును.

జీవమును తెచ్చిపెట్టు దేవుని స్థాయి అనునది, తప్పు దిద్దుకొనుటకు అనువైనదిగా చూడరాదు.

అందుచేత అది వేరైపోదు.

అది కదలిపోదు, పైభాగమును పోగొట్టుకొనదు, అది ముక్కలు చేయ బడదు.

అది పరిచయము చేయబడదు, అది లోనికి చొచ్చుకొనిపోయి బాధించదు.

అది సంఖ్యలో లేకుండా పోదు.

దేవుని యుగ్రగతచేత అతడు మరియు వారు దూషింపబడతారు.

వారి సంక్లిష్టమైన మనస్సుల చేత,

ఏమి జరుగుతుందో, చివరికి కలిగే ఫలితమేమిటో తెలియని అజ్ఞానము చేత వారు శపితులవుతారు.

# దేవుని శబ్దము

జీవితము సమృద్ధిగానుండు ప్రదేశములలో,
మనిషి ఏకాంతముగా, సంఘమునకు దూరంగా వుండినచోట,
ఇతరులతో సంబంధము కలిగియుండుట కష్టముగా నుండుచోట,
ఆ ఆటవిక జనము వుంటారు.
అక్కడే అడవి గృహాలుంటాయి.
సువార్త కొరకు చెవులు ఎదురు చూస్తూ వుంటాయి.
రక్షణను వెదకేవారుంటారు.
ప్రేమగల దేవుని ఎరుగనివారుంటారు.
సత్యము నెరుగనివారు, తేలిపోతున్న ఆత్మలు కలవారు,
దేవుని యొక్క ఘనమైనవారు, నిద్రిస్తూ వుండేవారు,
ప్రభువు సేవకులు పిలువబడకుండా, అక్కడే వుంటారు.

లేవండి...
భూమిమీది అడవులారా మేల్కొనండి.
మీ ఆకులను కదిలించండి.
వృక్షములను వంగనీయండి, అడవులు ఫలించనీయండి.
మనిషి యొక్క నడత దేవుని చేతనీయబడినదిగా నుంచండి.
ఆయా అడవులలోని బూరలను మ్రోగిస్తున్నవారిని పిలవండి,.
సువార్తను ప్రకటించువారి భాషను పరిపూర్ణము కానివ్వండి.
శరీరమునకు, ఆత్మకు, మనిషి అంతరంగమునకు నేర్పండి.
అబ్రహాము దేవునికి అనువైన ఆలయములుగా తయారగునట్లు మనుష్యులకు నేర్పండి.

లేవండి...
వెళ్ళండి,
వెదకండి – మీరు కనుగొందురు.

సిద్ధపడియుండి,
దేవుని వాక్యము కొరకు ఎదురు చూస్తున్నవారు, అనగా సిద్ధపడియున్న వారు – దేవుని శబ్దమును మోసికొని వస్తున్న వారికొరకు ఎదురుచూస్తున్న వారిని గమనించండి.

# మనిషి అనుభవము

తన ప్రయత్నములలో, తన ప్రయోజనములన్నింటిలో, తన సృష్టియంతటిటో, ఆతని మనసు యొక్క పనిని చూపును.

తెలివిని ఉపయోగించిన విధానము కనబడును.

మంచి ఆలోచనతో తెలివిని ఉపయోగించినది తెలుపును.

అయినప్పటికి ఆతని జ్ఞానేంద్రియములకు అందుబాటులోనున్న పరిసరములను బట్టి,

ఆతడు చూచుదానిని, తేలికగా తీసికొనును.

అతనికి అందుబాటులో లేని ఇతరుల పనులను తేలిక చేయును.

మాట్లాడుతున్న దానిని కించపరచును.

పరిసరములను, తనతో సహా, అవకాశము జారవిడుచుకొన్నప్పుడు, అతడు కించపరచును.

అయినప్పటికి మనిషి యొక్క ప్రవర్తన అనునది దానికి ఋజువుగా నుండును.

అతడు కన్పించు దానినిబట్టి మాట్లాడేశక్తి కలిగియున్నాడు.

ఆజ్ఞలను ఒక వరుసలో పెట్టునట్లు కంప్యూటరును సరిచేసికొన్నాడు.

తన శబ్దమును వినునట్లుగా దాని అమరికను చేసికొన్నాడు.

ఆతని నోటిమాటను అనుసరించునట్లు,

ఆతని ఉద్దేశ ప్రకారము సృష్టించునట్లు,

తన చేతులతో చేయుదానికంటే వేగముగా చేయునట్లు,

ముందు ఇచ్చిన ఆజ్ఞలను తరువాత మార్చుకొన గలుగునట్లు చేసికొన్నాడు.

మనిషియొక్క అహంభావము, మూర్ఖులను నమ్మునట్లు చేయును.

దానివలన అతని జ్ఞానము చెడును చేయుటకు వుపయోగించబడును.

మనిషి తన అజ్ఞానములో,

పరిసరములలో వున్న ప్రత్యేకతను అగౌరవపరచుచున్నాడు.

జీవితంలో సంతోషం కలిగించువాటికి తనకు అప్పగించుకొంటున్నాడు.

మంచి తెలివిమీద నాధారపడుటలేదు.

దీనివలన అతడు ఈ భూమిని కేవలం తన చుట్టూ తాను తిరుగుచున్న ఒక పదార్థముగానే చూస్తున్నాడు.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆతని మనస్సులో మెదలని ఆలోచనలచేత, జరుగుచున్న, వింతలను కేవలం నిత్యము జరిగే సంఘటనలుగానే చూస్తున్నాడు.

కాలానుగుణంగా అన్నీ జరుగుతున్నాయని, ఖాయమైన ఆలోచనతో నున్నాడు.

ఇవి యన్నియు ఇలా జరగాలి గనుక జరిగినవి యని తరువాత ఊహిస్తాడు.

కనుక జీవితము కేవలము వైవిధ్య భరితము అని మాత్రమే తలంచ గలడు.

అందుచేత రాళ్లు ఒక పద్ధతి అమర్చబడినవి.

అందుచేతనే ఈ సృష్టి భిన్నమైన అస్థిత్వము కలిగియున్నది.

మనిషి మనసును సందర్భోచితంగా వ్యవహరించునట్లు చేయును.

తన సిద్ధాంతము పట్ల అసంతృప్తిని కలిగించును.

తన పరిసరాలలో మనిషి ఎదుర్కొనే అన్నింటిని తగినవిధంగా గ్రహింపక, జ్ఞానరహితంగా ఆలోచిస్తాడు.

అది మారాలి, అది వంచబడాలి, మనిషి తన అశక్తితను తెలిసి కొనునట్లు, ఆ సంగతి మలచబడాలి.

# ఒక బిడ్డ యొక్క స్థితి

ఒక బిడ్డ యొక్క స్థితి అతడు చేసికొనినది కాదు.

ఆతడు వెదకినదికాదు, ఆతనికి తగినదియూ కాదు.

ఒక బిడ్డ యొక్క దీనస్థితి, ఆతనిని ఒదార్చుటకు ధర్మము నాశించును.

ఆతనిని రక్షించుటకు ఆయుధములను కోరును.

ఒక ప్రేమగల హృదయము కొరకు ఎదురుచూచును.

ఒక బిడ్డ యొక్క దీనస్థితి ఒక జీవితమును నిర్దేశించును.

ఒక జీవితమును లేకుండా చేయును, ఒక కార్యక్రమమును చేయించును,

ఆతని గౌరవమును నిలబెట్టుటకు, బిడ్డయొక్క దీనస్థితి ఉపయోగపడును.

ఆతనిని గౌరవప్రదమైన స్థానమునకు ప్రవేశము లభింపజేయును.

కారణమును వెదకకుండా చేయును.

ఒక బిడ్డ యొక్క దైన్యస్థితి దేవుని యొక్క కృపా సింహాసనము నొద్ద కూర్చుండ జేయును.

ఆయన సన్నిధిలో నుండునట్లు అలవాటు కలిగించును.

బహు సమీపముగా నుంచును.

అది చాలా త్వరగా చేయవలసినది.

రక్షణకు త్వరపడవలసినది.

ఒక ఖాళీ పాత్రను ఉంచుటకు త్వరపడవలసినది.

ప్రేమకు సంబంధించిన మూల విషయాలను కనిపెట్టుట యవసరము.

అది హింస నుండి రక్షించుటను కోరును.

వాతావరణమునకు అనుకూలంగా వస్త్రధారణను కోరును.

భోజనపు బల్ల యొద్ద పర్యవేక్షణను కోరును.

ఆ బిడ్డ యొక్క స్థితిని బాగుచేయువారు ధన్యులు.

దానిని ఆపగల వారును, దానిని గ్రహించగలవారును, ధన్యులు.

ఆ బిడ్డయొక్క స్థితిని చూచి పట్టించుకొననివారికి శ్రమ.

విడచిపెట్టువారికి, చెడ్డగా ప్రవర్తించువారికి,

జాగ్రత్త చేయనివారికి, స్వార్థము గల హృదయము గలవారికి,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆ బిడ్డకు అట్టి స్థితి కలిగించువారికి,
సమృద్ధిగా కలిగి, వారికి ఇవ్వనివారికి,
వారిపట్ల జాలి చూపనివారికి,
జీవితము యొక్క పవిత్రతను గ్రహించనివారికి శ్రమ.

నా అడుగుజాడలలో నడచుచూ, ఆ బిడ్డల స్థితికి ప్రతిస్పందించని వారికి శ్రమ.

దేవునినే గమ్యంగా పెట్టుకొనియున్న బిడ్డకు సహాయము చేయనివారికి, శ్రమ మీద శ్రమ కలుగును,

అట్టివారు, వారు కోరుకునే గమ్యమును గాక, వేరొక గమ్యమును ఆశిస్తున్నారు,

ఆ బిడ్డకు ఏమి కావలెనో, దానిని, తానుకూడా బాధ్యతగా పంచుకొనాలి,
వారు తాము చెప్పునది, వారు చేయరు.

# మనిషి వలన కలిగే కష్టాలు

నా ప్రజల స్థానభ్రంశము అనునది మనుష్యుని చేత కలిగించబడే కష్టము.

నా ప్రజల స్థానభ్రంశము, కదలుచున్న పాదముల శబ్దమునకు ముందు జరుగును.

నా ప్రజల స్థానభ్రంశము, ఆయుధములు చూపి బెదిరించుటవలన జరుగును.

ద్రమ్ములు ప్రయోగించుట వలన, అవతలివారిని అయిష్టంగా చూచుట వలన జరుగును.

నా ప్రజల స్థానభ్రంశము, రక్షణ స్థానమును వెదకునట్లు చేయును.

రానున్న తుపానును సూచించును. ఆయుధములు ఉపయోగించక పూర్వమే పారిపోవునట్లు చేయును,

తమ స్వస్థానములో వారి యొక్క మూతులు పాడుచేయును.

దానివలన ప్రేమ మరియు ఏహ్యాభావము కలసి వచ్చును.

క్రమము మరియు అక్రమము కలసియుండును.

జీవిత అవుసరతలకు మించి మరియు అవసరముల కొరకు వచ్చును.

సిద్ధపడిన వారికి అది అనుకూలముగా నుండును.

జ్ఞానము కలవారిని అంగీకరించును.

తుఫాను రాకపూర్వమే సిద్ధపడే వారిని ఇష్టపడును.

సమయము కొరకు ఎదురు చూడకుండా పూర్తి చేసికొనిన వారిని ఇష్టపడును.

సంపాదించుటకు అవకాశము గలవారిని ఇష్టపడును.

కేవలము కూర్చుండి ఎదురు చూడకుండా వారిని ఇష్టపడును.

భిన్నత్వముతోనున్న వారిని పట్టుకొనును.

బుద్ధిలేని వారిని, జ్ఞానహీనులను పట్టుకొనును.

అక్కడనే తిరుగుచున్నవారిని, పారిపోలేనివారిని,

పారిపోకుండా వుండువారిని ఆనాటి ప్రయత్నములను మించి పరుగెత్తలేని వారిని పట్టుకొనును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

మనుష్యుని జరిగింపబడే కష్టములు, దురాశ వలన కలుగు గందరగోళమును సృష్టించును.

స్వాతంత్ర్యమును బట్టి, అధికారమును బట్టియు మనిషికి కష్టములు వచ్చును.

మనిషి వలన కలిగే కష్టములు, ఇండ్లలో భేదములు ఏర్పడును.

వీధులలో గొడవలు, దేశముల మధ్య కలహములు ఏర్పడును.

మనుష్యుని చేత కలుగు కష్టములు, ప్రాకుతూ ముందుకు పోతూ ఇబ్బంది కల్గించును.

సహజ వనరులను పట్టుకొనుట ద్వారా, కోరుకొనదగినవి లాగివేయుట ద్వారా,

భూభాగములను ఆక్రమించుట ద్వారా ఇబ్బంది కలిగించును.

విజయమును సాధించుటకు దానికి సమయము అవసరము లేదు.

అపజయమును అంగీకరించదు, అంతా పోయిన తరువాత ప్రయత్నించును,

ఆతని విద్యను గురించి అది చెడుగా మాట్లాడను,

నీతిని గురించి, నీతిమత్వమును గురించి, మనుష్యుల దేవుళ్లను గూర్చి చెడుగా చెప్పును.

మనుష్యుని చేత కలిగే కష్టములు, మనిషి స్వేచ్ఛగా ముందుకు పోవుట గురించి,

అదుపులేని ఆత్మల గురించి మాట్లాడును.

తమ కడుపులకంటే పెద్దవిగానున్న కళ్ళను గురించి మాట్లాడును.

మనుష్యునిచేత కలుగు కష్టములు, యుద్ధరంగములలో యుద్ధసామగ్రి పంచబడే వరకు,

ఆ రోజు అవి అన్నియు అయిపోయేవరకు,

మనిషి దుమ్ములో ధూళిలో కలిసిపోయే వరకు,

స్థానిక బలిపీఠముల మీద మనిషి బలి ఇవ్వబడే వరకు,

ఇకమీదట భూమి ఏడువదు అనుమాట వచ్చే వరకు,

మనుష్యుని చేత కలిగే కష్టములు జరుగుచునే యుండును.

# మనిషి యొక్క అనాగరిక చర్చలు

మనిషి అనాగరిక చర్యలు, ఆతనికి సాతానుకుగల సంబంధమును చూపును.

పట్టబడిన ఆత్మను, అతలాకుతలమైన అంతరంగమును,

దేవుని ఎరుగని స్థితిని, తన దేవుణ్ణి విడచిపెట్టిన స్థితిని,

చెడును చేసే మనస్సును కలిగియుండుటను సూచించును.

మనిషి అనాగరిక చర్యలు, ఇతరుల చేతిలో కీలుబొమ్మగా చేయును.

విచ్చలవిడి మృగమువలె చేయును, తన స్వంత ఆలోచన లేని కారణంగా అతడు బాధపడును.

అసంతృప్తితో నిండియుండును. మెడచుట్టూ తాడు వుంచిన విధంగా కన్పించును.

ఆతడు మానవత్వము నుండి జారిపోయినట్లు చేయును.

దేవుడు లేని స్థితికి మనిషిని నడిపించును.

కారాగారములోనే యుండునట్లు చేయును.

దయ్యమునకు స్నేహితుడుగా మనిషిని మార్చివేయును.

తాను తీసికొనిన సమస్తమును అతనిని నేరస్థునిగా చేయును.

తాను చేసిన సమస్తమునకు, నేరస్థుడుగా అగును,

ఏమీ వెనుకాడక తాను చేసిన సమస్తమును అంగీకరించని స్థితిని పొందును.

అది సామాన్యముగా జరిగేది కానీ ఊహించేది కాదు.

ఒక సంఘములో విచ్చలవిడిగా తిరిగినట్టినదియై యుండును.

శక్తికి సంబంధించిన పద్ధతిలో అతడు ఎక్కువగా కన్పించును.

మనిషి యొక్క అనాగరిక చర్యలు, ఇష్టమును ఇష్టముతో కలుపును.

రాత్రి చీకటిలో కనిపించుట కొరకు పగలు, తన బిగ్గావుతో ఎక్కువగా ఆశపడును,

అమాయకులను ఆహారముగా అనుగ్రహించబడును.

ఏమీ వ్యతిరేకము లేకుండా అంగీకరించును,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

మనిషి యొక్క అనాగరికత,

ఒక ఒంటరి తోడేలు వలె అతడు చాలా తక్కువసార్లు ధైర్యం కలిగి యుంటే,

అతడు తన యొద్ద నుండవలసిన వాటిని జాగ్రత్తగా నుంచును.

అతడు విధింపబడిన వాటిని మించియుండుట చూసెను.

తన డ్రస్సును గురించి జాగ్రత్త లేనివాడుగా నుండును.

తన పెదవుల మీద విస్తారమైన హెచ్చింపును కలిగియుండదు.

ఒక ప్రాణమునకు సంబంధించిన విషయమునకు విలువ కలదానిని తనకు ఆపాదించబడును.

విలువైన దానిని, దాని అవసరత లెన్నియున్నను, వాడు ఏమీ లేనివా డైనను ధైర్యముగా సాతాను రాజ్యంలో నిలిచియుంటాడు.

మనుష్యుని అనాగరిక చర్యలు, అన్యాయపు సంపదను కోరును.

అన్యోన్య సంబంధము వెదకును.

ఒక నిరంకుశుని యొక్క వంగిపోవడానికి చూస్తాడు.

భయముతో వణుకుచు, అన్యాయస్తుని పరిస్థితిని వెదకును.

అడవులలోని ప్రదేశములలో అతడు శబ్దము చేయుచుండును.

# మర్త్యుడైన మనిషి మృతి

మనిషి చావు అనునది అతనికి నిత్యత్వములో ఒక పాత్రను సూచించును.

నిత్యత్వములోనికి నడుపబడుటను సూచించును.

నిత్యత్వము కొరకు నడుపబడుటను చూపును.

మనిషి యొక్క మరణము, శరీరములో హృదయస్పందన లేకుండుటను చూపును.

మనిషి బ్రతికియుండు లక్షణములను పోగొట్టుటను చూపును.

సమాధి నుండి క్షేమంగా జరుగవలసినవన్నియు జరుగుటను చూపును.

బాగుపడినవన్నియు సక్రమంగా వెళ్తున్నవాటిని చూపును.

అది వివేషమైన పని, ఆతని వివరణలు కదలునట్టి స్థితి.

ఆతని కోరికలు ఆగిపోయే స్థితి.

తెరల మధ్యనుండుటను, అవగాహన కలిగియుండుటను,

ఇప్పుడు సత్యముగా పేర్కొనబడిన అభిప్రాయము, ఒకప్పటి అనంగీకారమునకు పాత్రమైనది, లభించు సమయము.

మనిషి యొక్క స్థితిని గమనించండి, మనిషి యొక్క కంగారును తీసివేయండి,

మనిషి యొక్క కంగారును వ్యతిరేకించండి, మనిషి ఇబ్బందిపడే ప్రతిదాని నుండి వ్యతిరేకించండి.

కృపాయుగంలో ఇవ్వబడే స్వాస్థ్యమును అంగీకరించని స్థితి నుండి దూరపరచండి.

మనిషి మరణము, ఆతని స్థానము మార్చును, పరిస్థితులను మార్చును.

వాస్తవమును గ్రహించుటను మార్పుచేయును, ఆత్మీయత, శారీరకంగా కనబడే స్థితిని మార్పు చేస్తుంది.

పాపమునకు కలుగు పరిణామములను ముందుకు తెచ్చును.

నీతికి సంబంధించిన బహుమతులను ముందుకు కొనివచ్చును.

విశ్వాసము యొక్క తాళపు చెవిని అది తెలియపరుచును.

ఆత్మలో సిలువ యొక్క బలమునకు తగినట్లుగా విశ్వాసపు తాళపు చెవి కనిపించును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# మనిషికి తీర్పు

దేవుని ఘనమైన ధవళ సింహాసనము ఎదుట, మనిషి, మసకబారిన ఆత్మ కలిగినవాడై దేవుని యెదుట భయపడుచున్నాడు.

ఆ ధవళ సింహాసనము యెదుట జాగ్రత్త కలిగి అతడు నెమ్మదిగా నిలువలేక పోతున్నాడు. దీనికి కారణము ఆ యిరువురికి తెలుసు.

దేవుని సింహాసనము ఎదుట, దేవదూతలు మనుష్యునికి సేవకులుగా నుంటున్నారు.

కావలివారు ఎంతో జాగ్రత్తగా పరీక్షిస్తుంటారు,

మరే యితర స్థలములో నున్నప్పుడు చెప్పగలిగిన సందేశమును మనిషి అక్కడ చెప్పును.

ఆయన సింహాసనము ఎదుట పెద్దలుంటారు.

సంతోషంగా గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములోనికి ప్రవేశమును ఆహ్వానిస్తారు.

ఆ సింహాసనము ముందు ఆ గ్రంథము కొరకు శ్రమను వెదుకుతూ వుంటారు కానీ ప్రయోజనముండదు.

ఆ జీవగ్రంథములో, మానవుని జీవితము యొక్క వివరణ కొరకు శ్రమపడి వెదకుచూ ఉంటారు.

ఆ సింహాసనము ముందు, తత్సంబంధమైన విషయములన్నింటిని వెదకుటకు తగినట్లు పుస్తకము తెరచియుంచుదురు.

వారు బాగుపడుటకు కావలసిన విషయముల కొరకు ప్రయత్నిస్తారు.

తిరిగి జరిగించుటకు, లేక న్యాయమును కోరుటకు,

ఆ ధవళ సింహాసనము ముందు వినుటకు,

వాక్యములో లిఖించబడినట్లుగా వుండును.

ఆ ఘనమైన ధవళ సింహాసనము ముందు,

సాక్ష్య సంబంధమైన సత్యము స్థిరపరచబడును.

పిలువబడినప్పుడు ఒక్కొక్క పాపమును వివరించుట కొరకై యున్నది,

మనిషి యొక్క విజ్ఞాపన పూర్తిగా వినుటకును,

తృప్తి కలిగి అన్ని విషయములు పూర్తిగావించబడుటకును,

ఆ ధవళ సింహాసనము నుండి సూచింపబడిన విధంగా మనిషి వివరము లన్నియు పూర్తిగా చూపబడును.

## దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు

ఆ ధవళ సింహాసనము ఎదుట మనుష్యుడు తీర్పు నొందును,
ఇంతకు ముందు జరిగిన విషయముల రికార్డు ననుసరించి,
మనిషి యొక్క సత్య సాక్ష్యము ననుసరించి,
దేవుని వాగ్దానములను బట్టి, శాశ్వత కాలము వుండునట్లు మనిషికి యిచ్చిన వాగ్దానములను బట్టి తీర్పు తీర్చబడును

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# నరక ప్రవేశము

నరక ప్రవేశము, కోరదగినదికాదు, ఉండడానికి అనువైనదికాదు.

అది ఆకర్షణీయమైనది కాదు.

తీవ్ర ఆవేదనలోనున్నవారికి, తిరుగుబాటు చేసినవారికి దూతలు శిక్ష విధించుటకు కాదు.

మనిషి యొక్క అతిశయపు మాటలు వినుటకు కాదు.

అచ్చట అగ్ని కారాగార శిక్ష కలదు.

కోపముతో కూడిన అగ్నితో చేయబడిన గుమ్మములు,

మనిషి యొక్క ఆత్మలో మండుతున్న అగ్నిజ్వాల యుండుటచేత తప్పించుకొనుట అసాధ్యము.

శాశ్వతంగా నరకములో బంధింపబడి యుండుటచేత, నరకము యొక్క అగ్ని వాసనతో అది నిండియుండును.

ఆత్మ యొక్క ఆగ్రహము, ఆగ్రహము యొక్క వేడిమిని పెంచి,

ఆత్మలో అయిష్టతను రేపి దానికదే పెచ్చు పెరిగిపోవును.

ఆగ్రహమునకు గల వాసన గంధకపు వాసన,

రేకులులేని గంధకపు పూలు,

నీలం రంగులో గల మంటను కలిగి, నీటిలో మార్పు తెచ్చేదిగాను,

జీవితమునకు వ్యతిరేకిగా, అంతరంగమునకు వ్యతిరేకిగా,

మర్త్య జీవితమునకు మూలమైనట్టిది,

పాపపు వలలో, సాతాను యొక్క అదుపులో నుండగా,

భూమిమీద పాపమును పెంచుటకు భాగస్వామిగా అయినప్పుడు అందుకు ఇష్టపడినప్పుడు మారాలి.

ఆత్మయొక్క క్రోధము,

ఆత్మలో శరీరములో,

నరకము యొక్క కొలిమిలో మంట, అందరికి అలముకొనగా,

గ్రంధకపు సరస్సులో, మంట మరియు గంధకము గల సరస్సులో, మనిషి తప్పించుకొనలేని పరిస్థితులలో,

ఇంకను ఆతని ఆలోచనలలో,

అతని జ్ఞానమునకు లోబడి,

ఆత్మ తప్పించుకొనుటకు అవకాశములేని నరకము యొక్క వివాదాస్పద స్థితిలో,

వేడిమిని అధికము చేస్తున్న మంటలు వస్తూ వుండగా,

నరకము యొక్క ద్వారము నుండి అగ్ని సెగలు బయటికి వచ్చును.

ఆత్మయొక్క వేడిమికి, నరకములో, విశ్రాంతి లేదు,

నరకములో విరుగుడు లేదు

మరి ఏ విధమైన వానితో సంబంధము లేదు.

ఏ రకమైన బహుమానమునకు తావు లేదు.

దానిని పెంచుకునే వారు లేరు.

ఏదైనా ఒక ఆశను కల్పించే పరిస్థితి కూడా లేదు.

ఆత్మకు కలిగే వేడిమి, ఏమీ అడ్డు అదుపు లేకుండా వుంటూనే వుంటుంది.

నిత్యత్వపు స్థావరములలో కూడా వుంటుంది.

అంతులేని అగాధములోనికి అది ఆత్మతోనే పయనించును.

అక్కడ, ఆ యాత్మ, సాతానుతోపాటు, సాతాను అనుచరుడుగా,

విడదీయబడి, అబద్ధపు ప్రవక్తలతో కలసిపోవలసి యుండును.

తమ బుద్ధిహీనత చేత నరకమును ప్రత్యామ్నాయముగా నమ్మువారు తెలివితక్కువ వారు.

అది ఒక ఆకర్షణీయమైన గమ్యముగా, భయము లేకుండా వుందురు.

శిక్ష లేకుండా తప్పించుకొనవచ్చునని,అక్కడ సంతోషం కూడా దొరుకుతుందని, అనుకొనినా, ఒక్కటి కూడా లభించదు.

సాతాను యొక్క అబద్ధములలో పడిపోవువారు బుద్ధిహీనులు.

సాతాను అబద్ధములు, మనిషి యొక్క పెదవులనుండి వెలువడును.

సాతానుచేత పోషింపబడిన చెడ్డ మతముల నుండి వచ్చును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

పడిపోయిన దూతల నుండి వచ్చును,

అబద్ధ ప్రవక్తల నుండి, సాతాను యొక్క అనుచరులుగా నుండిన రచయితల నుండి,

మోసకారులైన రచయితలనుండి వెలువడును.

వారి యొక్క జ్ఞానమును పరీక్షింపబడినప్పుడు బహు వస్త్రహీనునిగా కనబడును,

అట్టి బుద్ధిహీనుల తెలివి కలిగి యుందురు,

వారు నేర్చుకొనునప్పుడు దేవుని ఎరుగనివారు అని పూర్తిగా నిర్ధారించ బడిన వాడు

మానవ జ్ఞానముతో ఈ స్థానములో గొప్పవారుగా పొగడబడుదురు.

వారు వ్యతిరేకించినప్పుడు, తగిన విధంగా, తెలియజేయునట్లు,

వారు చదివినది, దేవుని పనులు ఏమిటి,

వారి మనసులో, ఏమి ఆలోచన వస్తున్నవి,

కృపను ముగించి మరణమును అప్పగించినట్లుండును,

మంచి వర్తమానము ఇచ్చి దాని అవగాహన లేనివారు,

దానిని వెదకువారు, వెంబడించువారు, అంగీకరించువారు, బుద్ధి హీనులు.

జ్ఞాన యుక్తియైన మాటలు వెదకువారు ధన్యులు.

దేవుని విషయములను గురించి ప్రతి అంతరంగమునకు నేరుగా చెప్పువారు ధన్యులు.

ఎందుకనగా వారు, దేవుని విషయములను, జీవజలములను పొంది అతనికి దాహము లేకుండా చేయును.

# మనిషి యొక్క చంచలత్వము

మనిషి యొక్క చంచల మనస్సు, ఇష్టానుసారము కన్పించును,

ఊహించని దానిని గూర్చి, విశదీకరించలేని దానిని గూర్చి తెలియ జేయును.

అది మనిషి యొక్క ఆలోచనను వక్రంగా చేయును.

మనస్సును, అవగాహనను వక్రంగా చేయును.

మనిషి యొక్క చంచలత్వము, మనిషి స్వేచ్ఛ యొక్క వైవిధ్యమును చూపును.

ఆత్మ యొక్క స్థితి అనగా దాని యొక్క క్షీణతను చూపును.

అంతరంగము యొక్క వెలుగును చూపును.

శరీరమునకు ఆసక్తి కలిగించునట్టి విషయములను చూపును.

అవి మనిషి జీవితంలో రుచిని కలిగించు ద్రవ్యముల వలె కనబడును.

ఒక్క క్షణము అంతరంగమును స్వేచ్ఛ వైపుకు నడుపును.

చేయకూడని దానిని చేయునట్లు,

పై భాగమున తేలియాడు బుడగవలే సంతోషమును కలిగించునట్లు,

దానికి కలిగిన దానివలన సంతృప్తి భరితమైన ఆనందమును వెలువ రించును.

ఆ క్షణంలో జరిగే విషయముల వైపుకు అది వెళ్లుచుండును.

మనిషికి చంచలత్వము అనునది జ్ఞానము కలిగించును.

అంతరంగపు సహకారమును బట్టి ఉపయోగపడును.

ఉపదేశమునుబట్టి కలుగు జాగ్రత్త చేత ఉపయోగపడుచున్నవి.

చంచల మనస్తత్వము మనిషిని, నక్షత్ర కాంతివైపుకు త్రిప్పగలదు.

అదే విధంగా చీకటి గదులలోనికి నడుపగలదు.

అవి ఒక భావనగా వచ్చినప్పుడు ఎంతో భారంగా కనిపిస్తాయి.

నాశనమును కలిగించేటప్పుడు అవి భారంగా ఉంటాయి.

పట్టబడిన ఆత్మ నుండి వచ్చునప్పుడు కూడా భారంగా ఉంటాయి.

నీతిని ఎరుగని కోపమును గూర్చి ఎరుక కలిగియుండాలి.

భయంకరంగా మారకముందే హింసను గూర్చి గ్రహించండి,

పెదవులను బానిసలుగా చేయునట్టి అతిశయపు మాటలను గూర్చి జాగ్రత్తగా నుండండి,

నాలుకలను, మనిషి యొక్క నోటిని అదుపులో వుంచుకొనండి.
మనిషి చంచల మనస్సు, బాధ్యతను కూడా కోరును.
దానికి తగిన బాధ్యతను తెచ్చును. ఆశతో కూడిన బహుమతులు,
పాపమునకు తగిన శిక్షను తీసికొనివచ్చును.
నూతన విషయములను కనుగొనుటకు పనికివచ్చినట్లుండును.
అవి మిక్కిలి ఎత్తైన కొండల వంటివి.
తిరిగి నేర్చుకొనుటకు ప్రారంభించుటకు ముందు వచ్చునవి.
జరుగక యుండునట్టి విషయములకు, ముందుగా వచ్చునవి.
అవి విచిత్రముగా కనిభపించునవిగా నుండవచ్చును.
పునాది లేకుండా ఊహించిన పనులై యుండవచ్చును.
ఏ మాత్రము ప్రభావము చూపని ఒక గాలివలె నుండును.

# ఈ యుగపు నా ప్రవక్తలు

ఈ యుగంలో ప్రవక్తలు, గొప్ప పరీక్షకు పాత్రులుగా నున్నారు,

మనిషి యొక్క కాలనిర్ణయ పట్టికకు వ్యతిరేకంగా చేయబడు తీర్మానములల ఒత్తిడికి లోబడుచున్నారు.

మనిషి యొక్క నిబ్బర లేమికి లోబడి యుందును.

మనిషి యొక్క అజమాయిషీలోని అన్ని విషయములకు సంబంధించి యుందురు.

జనములకు గౌరవము కలిగించుటకు చేయు ప్రయత్నముల వెనుకనున్న తెలివైన వారికి లోబడియుందురు.

దేవుని ఆజ్ఞలకు లోబడియుందురు.

నా ప్రవక్తలు, తమకు చెప్పబడిన విధంగా మాట్లాడుదురు.

ఒక మైక్రోఫోన్‌లో మాట్లాడినట్లు, గణగణ లాడుతూ మాట్లాడగలరు.

సందేశము కొరకు సక్రమంగా నుండునట్లు వాక్యమును మాట్లాడుదురు.

ప్రజలందరి మధ్య అనగా అందరు గ్రహించునట్లు మాట్లాడుదురు.

మనుష్యులు నిర్లక్ష్యము చేసినప్పుడు ప్రశాంతతలోకూడా మాట్లాడుదురు.

పుస్తకశాలలో నుంచుటకు, మనుష్యులు ఎంపిక చేసికొని చదువుకొనునట్లు పుస్తకములలో మాట్లాడుదురు.

ఈ ప్రపంచము ఆవరించి యున్నంతమట్టుకు ప్రసారములలో మాట్లాడుదురు.

ప్రతి హృదయములోను చొచ్చునట్లుగా,<br>
ఒంటరిగాను, పని ఒత్తిడిలోనున్నను,<br>
నల్లనివారికి, తెల్లనివారికి,<br>
కోపిష్టులకు మరియు అణకువగలవారికి,<br>
ధనవంతులకు, బీదవారికి,<br>
సమృద్ధిగలవారికి

యుద్ధములోనున్న వారికి మరియు శాంతి కలిగియున్నవారికి విన్పించుదురు.

అందరి హృదయములకు, వారి ఆనందమయ ఘనతలో వారి యొక్క అవమానకర స్థితిలోను విన్పించుదురు.

నా ప్రవక్తలకు, విషయము తెలుపుటకు ఒక సమయము వుంది,

నేర్పుటకు, పరిస్థితులకు, దేవుని పిలుపునకు, తగిన సమయము కలదు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఈనాటి నా ప్రవక్తలు,

ఒక సందేశమును సృష్టించరు.

ఒక సందేశమునకు కావలసిన విషయమును కలిగియుందురు.

తమ ఇష్టము వచ్చినట్లు సందేశమును సిద్ధపరచరు.

మంచిగా అంగీకరించబడని సందేశమును తీసివేయరు

నా ప్రవక్తలను మనుష్యులు ఆపజాలరు.

మనుష్యుల చేత వ్యతిరేకించబడరు.

మనుష్యుల చేత తీసివేయబడరు.

మనుష్యుల చేత కారాగారమునకు పంపబడరు.

మనుష్యుల చేత కనబడకుండా త్రోలివేయబడరు.

ఎందుకనగా మనుష్యులకు వచ్చు బహుమానములు, ప్రవక్తలను గౌరవించు దానిని బట్టి యుండును.

వారిని మాట్లాడకుండా గానీ, లేక గౌరవంగా వుండేట్లు చేయడంగానీ, వారికి సహాయము చేయుట లేక సహాయ నిరాకరణము అనువానిలోనైనను విజయము మనిషికి కలుగును.

ప్రవక్తలను మనిషి ఏ విధంగా గౌరవిస్తే ఆవిధంగా గౌరవించబడతాడు.

ఆతడు వారిని చూచిన విధంగానే చూడబడతారు.

వారిని అవమానపరిస్తే వారు కూడా అవమానపరచబడతారు.

ఆతడు ఆందోళన కలిగిస్తే, అతనికి కూడా అలాగే ఆందోళన కలుగుతుంది.

వారిని అంగీకరిస్తే అతడు అంగీకరించబడతాడు.

వారిని ఏవిధంగా పలకరిస్తామో అదేవిధంగా అతడు కూడా పలుకరించ బడతాడు.

# దేవుని సింహాసనములు

మనుష్యుని సింహాసనము ముందు గౌరవమునకు సంబంధించిన నియమము లుంటాయి.

మనిషి తన గౌరవమును పొందుగకు యత్నించును.

మనిషి తన స్థాయి గ్రహింపబడుటకు యత్నించును.

అతడు తన బహుమతి కొరకు చూస్తాడు.

మనిషి సింహాసనము ముందు హాజరు కావలసినదిగా మనిషికి పిలుపు లుంటాయి.

ఆనాటి న్యాయముతో సరిపెట్టుకుంటాడు.

మనిషి యొక్క సాక్ష్యమునుబట్టి పట్టబడతాడు లేక విడుదల అవుతాడు.

మనిషి సింహాసనము ముందు, వినువారిని నిలబెడతారు.

సంరక్షకుడు చురుకుగా నుండునట్లుంచును.

బయటికి పంపివేయవలసిన వారిని వెంటనే పంపుతారు.

అదే రీతిలో దేవుని సింహాసనము ఎదుట నిత్యత్వమునకు,

ప్రేమతో ఆహ్వానము ఇవ్వబడును.

వానికి న్యాయము ఇవ్వబడును.

మనుష్యుని ఎదుట విన్నపములు చేయబడును.

విన్నపములు వినిపించును.

విన్నపములు తమముందుకు తీసికొనిరాబడును

కానీ దేవుని సముఖములో అట్లుకాకుండా, హృదయమునకు న్యాయము అనునది పూర్తిగా తెలియును.

దేవుని సింహాసనములు, విషయమునకు ప్రాధాన్యత కలదు,

స్తుతికి, ఆరాధనకు, గొప్పగా చేసికొనుటకు, దానిని వంశపారంపర్యంగా పొందుటకు,

అధికారముగాను, తీర్పుగాను, అత్యధికమైన కోపముతో నుండును,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

కానీ మనుష్యుని, సింహాసనములు అట్లుకాదు.
దేవుని సింహాసనములు స్థానమునకు ప్రాధాన్యతనిచ్చును.
ఉండుటకు, దానిని స్వాస్థ్యముగా పొందుటకు అవకాశము కలదు.
గానీ మానవుల సింహాసనములట్లు కాదు.
దేవుని సింహాసనములు జ్ఞానమునకు ప్రాధాన్యత నిచ్చును.
తెలివికి, సత్యమునకు, పరిజ్ఞానమునకు, ఉనికికి,
మరియు నిశ్చయతకు, అధికారమునకు ప్రాధాన్యత కలిగి యుండును.
గానీ మానవ సింహాసనములు అట్లుకాదు.

# దానియేలు గ్రంథము - ఆధ్యాత్మిక వివరణ ఉద్దేశము

నా దానియేలు గ్రంథమును దానిలోని వాక్యములు, అధ్యాయముతోపాటు, దానియందలి సంస్కృతి, నేటి సంస్కృతిని సిద్ధపరచుటకుగాను, నేను నిన్ను అడుగు చున్నాను.

ఈనాటి భాషలో, నా శిష్యుల ద్వారా దానిని తెలియచేయవలెనని, కోరుచున్నాను,

అందుచేత నా భావన మనిషి యొక్క అందుబాటులోనికి అనగా తన యొడిలోనికి తెచ్చుకొనగలుగునట్లు, తన కుటుంబము మరియు ఇంటిలోనికి తీసికొనిపోవుటను కోరుచున్నాను.

ఎందుకనగా దేవుని వాక్యము బీరువాలలో నిండుటకు కాదుగానీ అది వారి జీవితములను నింపుట కొరకై యున్నది.

హామిల్టన్, న్యూజిలాండ్,

సోమవారం సాయంత్రం 2.38-2.56, 28 ఫిబ్రవరి, 2011

# ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు అధ్యాయము-1

రచయిత నుండి : ఈ అధ్యాయములో ఆధ్యాత్మ విశ్లేషణలు లేవు. (ఈ వాక్యము లను గురించినవి) ఈ అధ్యాయము చివరలో వున్న సూచికను చూడండి.

దాని 1:1 యూదారాజగు యెహోయాకీము ఏలుబడిలో మూడవ సంవత్సరమున బబులోను రాజగు నెబుకద్నెజరు యెరూషలేము మీదికి వచ్చి దాని ముట్టటి చేయగా

దాని 1:2 ప్రభువు యూదా రాజగు యెహోయాకీము దేవుని మందిరములోని శేషించిన ఉపకరణములను ఆ రాజు చేతి కప్పగించెను. గనుక అతడు ఆ వస్తువులను షీనారు దేశములోని తన దేవతాలయమునకు తీసికొనిపోయి తన దేవతాలయపు బొక్కసములో ఉంచెను.

దాని 1:3 రాజు, అష్పెనజు అను తన నపుంసకుల యధిపతిని పిలిపించి అతని కీలాగు ఆజ్ఞాపించెను.

దాని 1:4 ఇశ్రాయేలీయుల రాజవంశములో ముఖ్యులై, లోపములేని సౌందర్యమును, సకల విద్యా ప్రవీణతయు జ్ఞానమును కలిగి, తత్వజ్ఞానము తెలిసిన వారై, రాజనగరు నందు నిలువదగిన కొందరు బాలురను రప్పించి, కల్దీయుల విద్యను, భాషను వారికి నేర్పుము.

దాని 1:5 మరియు రాజు తాను భుజించు ఆహారములో నుండి యుతానుపానము చేయు ద్రాక్షారసముంలో నుండియు, అనుదిన భాగము వారికి నియమించి, మూడు సంవత్సరములు వారిని పోషించి, పిమ్మట వారిని తన యెదుట నిలువబెట్టునట్లు ఆజ్ఞ ఇచ్చెను.

దాని 1:6 యూదులలో నుండి దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యా అను వారు వీరిలో నుండిరి.

దాని 1:7 నపుంసకుల యధిపతి దానియేలునకు, బెల్తెషాజరు అనియు, హసన్యాకు షద్రకనియు, మిషాయేలునకు మేషాకనియు, అజర్యాకు అబెద్నెగో అనియు పేళ్ళు పెట్టెను.

దాని 1:8 రాజు భుజించు భోజనమును, పానము చేయు ద్రాక్షారసమును పుచ్చుకొని తన్ను అపవిత్ర పరచుకొనకూడదని దానియేలు ఉద్దేశించి తాను అపవిత్రుడు కాకుండునట్లు వాటిని పుచ్చుకొనకుండ సెలవిమ్మని నపుంసకుల యధిపతిని వేడుకొనగా,

దాని 1:9 దేవుడు నపుంసకుల యధిపతి దృష్టికి దానియేలునకు కృపా కటాక్షమునొంద ననుగ్రహించెను. గనుక నపుంసకుల యధిపతి దానియేలుతో ఇట్లనెను.

దాని 1:10 మీకు అన్నపానములను నియమించిన రాజగు నా యజమానునికి, నేను భయపడుచున్నాను. మీ యీడు బాలుర ముఖముల కంటె మీ ముఖములు కృశించి నట్లు ఆయనకు కనబడనేల, అట్లయితే మీరు రాజు చేత నాకు ప్రాణాపాయము కలుగజేతురు.

దాని 1.11 నపుంసకుల అధిపతి, దానియేలు, హనన్యామిషాయేలు, అజర్యా అనువారి మీద నియమించిన నియామకునితో దానియేలు ఇట్లనెను.

దాని 1:12 భోజనమునకు శాక ధ్యానాదులను పానమునకు నీళ్ళను, నీ దాసులమగు మా కిప్పించి, దయచేసి పది దినముల వరకు మమ్మును పరీక్షించుము.

దాని 1:13 పిమ్మట మా ముఖములను, రాజు నియమించిన భోజనము భుజించు, బాలుర ముఖములను చూచి నీకు తోచినట్లుగా, నీ దాసులమైన మా యెడల జరిగించుము.

దాని 1:14 అందుకతడు ఈ విషయములో వారి మాటకు సమ్మతించి, పది దినముల వరకు వారిని పరీక్షించెను.

దాని 1:15 పది దినములైన పిమ్మట వారి ముఖములు రాజు భోజనము భుజించు బాలురందరి ముఖముల కంటె సౌందర్యముగాను, కళగాను కనబడగా

దాని 1:16 రాజు వారికి నియమించిన భోజనమును, పానకము కొరకైన ద్రాక్షారసమును ఆ నియామకుడు తీసివేసి వారి శాక ధాన్యాదుల నిచ్చెను.

దాని 1:17 ఆ నలుగురు బాలుర సంగతి ఏమనగా, దేవుడు వారికి జ్ఞానమును, సకలశాస్త్ర ప్రవీణతయు, వివేచనయు అనుగ్రహించెను మరియు దానియేలు సకల విధములకు దర్శనములను, స్వప్నభావములను గ్రహించు తెలివిగలవాడై యుండెను.

దాని 1:18 నెబుకద్నెజరు తన సముఖమునకు వారిని తేవలెనని ఆజ్ఞ ఇచ్చి నియమించిన దినములు కాగానే నపుంసకుల యధిపతి రాజు సముఖమున వారిని నిలువబెట్టెను.

దాని 1:19 రాజువారితో మాటలాడగా వారందరిలో దానియేలు, హనన్యా, మిషాయేలు, అజర్యావంటి వారెవరును కనబడలేదు. గనుక వారే రాజు సముఖమున నిలిచిరి.

దాని 1:20 రాజు వీరి యొద్ద విచారణ చేయగా జ్ఞాన వివేకముల సంబంధమైన ప్రతి విషయములో వీరు తన రాజ్యమందంతట నుండు శకునగాండ్ర కంటెను, గారడీ విద్యగలవారందరి కంటెను, పదియంతలు శ్రేష్ఠులని తెలియబడెను.

దాని 1:21 ఈ దానియేలు కోరెషు ఏలుబడిలో, మొదటి సంవత్సరము వరకు జీవించెను.

**రచయిత షరా :** 'God Speeks of His Return - Introduces His Banner' లో 2 నుండి 8వ పేజీ వరకు.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

దాని 7:13 రాత్రి కలిగిన దర్శనములను, నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘారూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధుడగు వాని సన్నిధిని ప్రవేశించి ఆయన సముఖమునకు తేబడెను.

దాని 8:17 అప్పుడతడు నేను నిలుచున్న చోటునకు వచ్చెను. అతడు రాగానే నేను మహాభయమొంది సాష్టాంగపడితిని. అతడు నరపుత్రుడా, యీ దర్శనము అంత్యకాలమును గూర్చినదని తెలిసికొనుమనెను.

దాని 11:33-35 జనములో బుద్ధిమంతులు అనేకులకు బోధించుదురు గాని వారు బహుదినములు ఖడ్గము వలనను, అగ్ని వలనను కృంగి, చెరపట్టబడి, హింసింపబడి, దోచబడుదురు. వారు క్రుంగిపోవు సమయమందు వారికి స్వల్ప సహాయము దొరుకును. అయితే అనేకులు ఇచ్చకపు మాటలు చెప్పి వారిని హత్తుకొందురు గాని, నిర్ణయకాలము ఇంక రాలేదు. గనుక అంత్యకాలము వరకు జనులను పరిశీలించుటకు, పవిత్ర పరచుటకును బుద్ధిమంతులలో కొందరు కూలుదురు.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు ఆధ్యాయము - 02

దాని 2:1. నెబుకద్నెజరు తన యేలుబడియందు రెండవ సంవత్సరమున కలలు కనెను. అందును గురించి ఆయన మనస్సు కలతపడగా ఆయనకు నిద్ర పట్టకుండెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ప్రభువైన నేను, ఆతనిని ఆకర్షించుటకు రాజుతో మరల మరల మాట్లాడాను. ఆయన మార్గములు ఘనమైనవి. ఆయన యునికి ఘనమైనది.

ప్రభువైన నేను, ఆతని అంతరంగమును నిద్రలో కలవరపరచితిని.

అతడు త్వరగా లేచునట్టు చేసితిని

ఆతడు ఖాళీ సమయములో దేనిని గురించి ఆలలోచించకుండా వుండవలెనని, పగటి కాలములో అట్లుండవలెనని తలంచితిని.

దాని 2:2. కాగా రాజు తాను కనిన కలలను తనకు తెలియజెప్పుటకై శకునగాండ్రను, విద్యకలవారిని, మాంత్రికులను, కల్దీయులను పిలువనంపుమని ఆజ్ఞ ఇయ్యగా వారు వచ్చి రాజు సముఖమున నిలబడిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అప్పుడు రాజు తెలివైనవారి నందరిని అందుకు తగినట్లు నిలచినవారిని పిలచెను.

అనగా జ్ఞానము కలవారిని, నేర్చినవారిని,

తమకు భవిష్యత్తులో ఏమి జరుగునో ఎరిగినవారిని

రాజునొద్దకు, కలలు తెలుపుటకు,

రాజు సముఖమునకు వచ్చిరి.

దాని 2:3, రాజు, వారితో - నేనొక కల గంటిని. ఆ కల భావము తెలిసికొనవలెనని, నేను మనోవ్యాకుల మొందియున్నా ననగా

దాని 2:4. కల్దీయులు సిరియా భాషతో ఇట్లనిరి - రాజు చిరకాలం జీవించును గాక. తమ దాసులకు కల సెలవియ్యుడి. మేము దాని భావమును తెలియ జేసెదము.

దాని 2:5. రాజు నేను దానినని మరిచిపోతిని గాని, కలను దాని భావమును మీరు తెలియజేయని యెడల, మీరు తత్తునియులుగా చేయబడుదురు. మీ ఇండ్లు పెంటకుప్పగా చేయబడును.

దాని 2:6. కలను దాని భావమును తెలియజేసిన యెడల దానములును, బహుమానములను, మహా ఘనతయు, నా సముఖములో నొందుదురు. గనుక కలను, దాని భావమును తెలియజేయు డనగా - వారు

తాని 2:7. రాజు ఆ కలను తమరి దాసులమైన మాకు చెప్పిన యెడల, మేము దాని భావమును తెలియజేసెదమని మరల ప్రత్యుత్తరమిచ్చిరి. అందుకు రాజు ఉత్తరమిచ్చి చెప్పినది ఏమనగా

దాని 2:8. నేను మరిచి యుండుట మీరు చూచి కాలహరణము చేయవలెనని మీరు కనిపెట్టుచున్నట్లు నేను బాగుగా గ్రహించుచున్నాను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

తన ముందున్న జ్ఞానులకు ఇది యొక క్రొత్త అనుభవము అని గ్రహించి, ఇంతకు ఎన్నడూ లేని పరీక్షయని,

ఏవిధంగా దానిని ఎదుర్కొనాలో తెలియని పరీక్షయని

తమ ప్రాణముల మీదికి వచ్చిన ఒక పరీక్షయని ఒప్పుకొనిరి.

వారు ఇంకను సమయము కొరకు ఎదురుచూస్తున్నట్లు రాజు తెలిసికొనెను. అంతేగాక రాజు తన నిర్ణయమును మార్చుకొననట్లున్నాడని వారికి తెలిసినట్లు రాజు గ్రహించెను.

ఎందుకనగా అది, తమ అబద్ధములతో కలిపి ముందుగానే వారు తమ లాలూచీ విషయమును బయటపెట్టుటకు సమయముగా గ్రహించిరి.

ఆవిధంగా సత్యమును ఖాయపరచుటకు,

పూర్తిగా దానిమీద ఆధారపడుటకు,

ఆయన కలలకు నిక్కచ్చిగా భావము చెప్పగల వాడగుటకు కదలెను.

దాని 2:9. కాలము ఉపాయముగా గడుపవలెనని అబద్ధమును, మోసపు మాటలను నా యెదుట పలుక నుద్దేశించి యున్నారు. మీరు కలను చెప్పలేక పోయినయెడల నేను చెప్పిన మాట ఖండితము గనుక కలను నాకు చెప్పుడి. అప్పుడు దాని భావమును తెలియజేయుటకు మీకు సామర్థ్యము కలదని నేను తెలిసికొందును.

దాని 2:10. అందుకు కల్దీయులు ఈలాగు ప్రత్యుత్తరమిచ్చిరి. భూమిమీద ఏ మనుష్యుడును రాజు అడిగిన సంగతి చెప్పజాలడు. చక్రవర్తియు అధికారియు శకునిగాని యొద్దను, గారడీ విద్య గలవాని యొద్దను, హల్దీయుని యొద్దను ఇట్టి సంగతి విచారింపలేదు.

దాని 2:11. రాజు విచారించిన సంగతి బహు అసాధారణమైనది. దేవతలు కాక మరె వ్వరును ఈ సంగతి తెలియజెప్పజాలరు. దేవతల నివాసములు శరీరుల మధ్య ఉండవు గదా !

ఆధ్యాత్మిక విశ్లేషణ :

చివరికి ఆ జ్ఞానులు, నిరాశతో, తాము దానిని చేయలేమని అర్థము చేసుకొని, అట్టి ప్రశ్నను ఈ భూమిమీద ఎవ్వరు చెప్పలేరనియు, ఆ కల యొక్క సంగతి వారికి ముందుగా తెలియదని

కల భావము చెప్పెడువారి ముందు, ఇట్టి ప్రశ్న ఇంతకు ముందెన్నడూ అడుగబడలేదనియు,

అది దేవతల చేతనే చెప్పబడదగినదిగాను, అట్టివారు భూమి మీద ఇట్టి ప్రశ్నకు చెప్పిన భావము వెనుక, నిజమును చూపవలెనని అడుగుచున్నాడు.

దాని 2:12. అందుకు రాజు కోపము తెచ్చుకొని, అత్యాగ్రహము కలవాడై బబులోనులోని జ్ఞానుల నందరిని సంహరింపవలెనని యాజ్ఞ ఇచ్చెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

తనయొక్క ఆజ్ఞ ఆ రాజ్యమందంతట ప్రచురింపబడునట్టును, జ్ఞానులు తమ బుద్ధిహీనతను మరల చూపుచు తమ కర్మకు తాము లోబడినట్లును ఉండిరి. కనుక వారితోపాటు దానియేలు, మరియు ఆతని అనుచరులు, ఆ చావుకు తగినట్లుగా నుండెను.

దాని 2:13 ఇట్టి శాసనము బయలుదేరుట వలన జ్ఞానులు చంపబడవలసియుండగా, వారు దానియేలును అతని స్నేహితులను చంపజూచిరి.

ఆధ్యాత్మిక వివరణ : కనుక రాజ్యమందంతటా ఆయన శాసనము వ్యాపించియున్నదని రాజు నిశ్చయించుకొనెను. కనుక జ్ఞానులైనవారు తమ బుద్ధిహీనత చేత, తమ నాశనమును పొందుటకు ప్రారంభించిరి. దానియేలు మరియు అతని స్నేహితులను కూడా చంపజూచిరి.

దాని 2:14. అప్పుడు దానియేలు, బబులోని జ్ఞానులను చంపుటకై బయలుదేరిన రాజదేశ రక్షకుల యధిపతియగు, అర్యోకు, దగ్గరకు పోయి జ్ఞానయుక్తముగా మనవి చేసెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అప్పుడు దేవుని వెలుగులో, దానియేలు, అరీయోకు అనువాని ముందు నిలచెను.

అరీయోకు అను రాజు సైన్యాధిపతి యొక్క నాయకుని ముందు నిలబడెను.
అరీయోకు అను రాజు పైన్యాధిపతి యొక్క నాయకుని ముందు నిలబడెను.
ఆతడు బబులోనులో జ్ఞానులను చంపుటకై నియోగించబడెను.

దాని 2:15. రాజునొద్ద నుండి, ఈ యాజ్ఞ ఇంత త్వరితముగా వచ్చుట ఏమని దానియేలు రాజు యొక్క అధిపతి యైన అర్యోకు నడుగగా, ఆర్యోకు ఆ సంగతి దానియేలుకు తెలియజేసెను.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అతడు జవాబు కొరకు నిలువగా, అర్యోకును గురించియు, రాజు యొక్క సైన్యాధిపతి యొక్కయు, అంత త్వరితముగా ఎందుకు వెలువడినదియు గ్రహించిరి. దానియేలు ఆ భావము చెప్పపగలడని, అర్యోకు నిశ్చయించెను.

దాని 2:16. అప్పుడు దానియేలు రాజ సన్నిధికి పోయి, స్వప్నభావమును తెలియ జెప్పుటకై తనకు సమయము దయచేయుమని రాజును బ్రతిమాలెను.

దాని 2:17. అప్పుడు దానియేలు తన ఇంటికి పోయి, తన స్నేహితులైన హనన్యాకును, మిషాయేలునకును, అజర్యాకును సంగతి తెలియజేసెను.

దాని 2:18. తానును, తన స్నేహితులును బబులోనులో తక్కిన జ్ఞానులతో కూడ నశింపకుండునట్టు ఆ కల యొక్క మర్మ విషయంలో పరలోకమందున్న దేవుని కటాక్షము పొందు నిమిత్తమై ఆయనను వేడుకొనుడని వారిని హెచ్చరించెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక దానియేలు తన సహచరులతో కలిసి, పరలోక దేవుని సమక్షములో రాజు యొక్క కలల భావమును, రహస్యమును గ్రహించుటకు దీనంగా, ఆగి యుండెను.

బాబిలోను జ్ఞానులతో పాటుగా తాము కూడా లెక్కించబడకుండా నుండునట్లు, దానియేలు తన సహచరులతో కూడ నుండెను.

దాని 2:19. అంతట రాత్రియందు దర్శనము చేత ఆ మర్మము దానియేలునకు బయలుపరచబడెను. గనుక దానియేలు పరలోకమందున్న దేవుని స్తుతించెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

రాత్రి కాలపు దర్శనములో దానియేలుకు రాజు యొక్క కల భావము, రహస్యము తెలియపరచబడగా,

పరలోకపు దేవునికి దానియేలు వందనములు తెలిపెను.

విషయము తెలియగానే బాధ్యత కలుగును.

విషయము తెలియగానే దాని మూలమును గురించిన జ్ఞానము వచ్చును.

గతంలో జరిగినది, ఇప్పుడు జరుగుచున్నది, ఇంకను ముందు జరుగబోవునది తెలియును.

మనిషి హృదయము ప్రకటించబడగా

హృదయమునకు తెలియునట్లు ప్రకటించబడగా,

అది దేవుని హృదయము చేత,
దేవుని చిత్తమును బట్టి
దేవుని జ్ఞానమును బట్టి ప్రకటించబడును.

మనిషి యొక్క ప్రయోజనము కొరకు దేవుని సింహాసనము నుండి ప్రకటించబడును. అది రాజుల వంశపారంపర్యముగాలేక బానిసల పారంపర్యముగా ప్రకటించబడును.

దాని 2:20. దానియేలు ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను. ఎట్లనగా దేవుడు జ్ఞాన బలములు కలవాడు. యుగము లన్నిటను దేవుని నామం స్తుతి నొందును గాక.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అప్పుడు దానియేలు, దేవుని స్తుతిలోను, ఆయనను ఆరాధించుటలోను, కృతజ్ఞతా హృదయముతోను వచ్చెను.

దాని 2:21. ఆయన కాలములను సమయములను మార్చువాడై యుండి రాజులను త్రోసివేయుచు, నియమించుచు ఉన్నవాడును, వివేకులకు వివేకమును, జ్ఞానులకు జ్ఞానమును అనుగ్రహించువాడునై యున్నాడు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

దానియేలు తన జ్ఞానముతో ప్రకటించుచున్నాడు.

ఆయన అవగాహనతో ఒప్పుకొనుచున్నాడు. అనగా పరలోకపు దేవుని యొక్క అధికారము మరియు శక్తిని బట్టియు ఒప్పుకొనుచున్నాడు.

దాని 2:22. ఆయన మరుగు మాటలను, మర్మములను బయలుపరచును.

అంధకారములోని సంగతులు ఆయనకు తెలియును. వెలుగు యొక్క నివాస స్థలము ఆయన యొద్ద నున్నది.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అందరికి దేవుడు ఇచ్చు జవాబునుబట్టి దానియేలు కృతజ్ఞత సమర్పిస్తున్నాడు.

భూమి కంటె ఉన్నతముగా, భూమిమీద నున్న వాటన్నిటి కంటె, భూమి మీద నున్నదానిని బట్టి, భూమి క్రింది స్థలములలోను ఉన్నదానిని బట్టి, జవాబు గ్రహించుచున్నాడు.

దాని 2:23. మా పితరుల దేవా ! నీవు వివేకమును జ్ఞానులకు జ్ఞానమును అనుగ్రహించి యున్నావు. మేమడిగిన ఈ సంగతి నీవే మాకు తెలియజేసితివని దానియేలు మరల చెప్పెను.

దాని 2:24. ఇట్లుండగా దానియేలు బబులోనులోని జ్ఞానులను నశింపజేయుటకు రాజు నియమించిన అర్యోను నొద్దకు వెళ్ళి, బబులోనులోని జ్ఞానులను నశింపజేయవద్దు, నన్ను రాజు సముఖమునకు తోడుకొని పొమ్ము. నేను ఆ కల భావమును రాజునకు తెలియజేసెదననెను.

దాని 2:25. కావున అర్యోకు రాజునకు భావము తెలియజెప్పగల యొక మనుష్యుని చెరబట్టబడిన యూదులలో నేను కనుగొంటినని రాజు సముఖమున మనవి చేసి దానియేలును త్వరగా రాజు సన్నిధికి తోడుకొని పోయెను.

దాని 2:26. రాజు - నేను చూచిన కలయు, దాని భావమును తెలియజెప్పుట నీకు శక్యమా ? అని బెల్తెషాజరును అడిగెను.

దాని 2:27. దానియేలు, రాజు సముఖములో ఈలాగు ప్రత్యుత్తర మిచ్చెను. రాజడిగిన ఈ మర్మము జ్ఞానులైనను, గారడీవిద్య గలవారైనను, శకునగాండ్రును, జ్యోతిష్యులైనను తెలియజెప్పజాలరు.

దాని 2.28. కానీ మర్మములను బయలుపరచగల దేవుడొకడు పరలోకమందున్నాడు. అంత్య దినములయందు కలుగబోవుదానిని ఆయన రాజగు నెబుకద్నెజరునకు తెలియజేసెను. తాము పడక మీద పరుండగా, తమరి మనస్సులో కలిగిన స్వప్న దర్శనములు ఏవనగా !

ఆధ్యాత్మిక విశ్లేషణ :

రాజు సముఖంలో దానియేలు జవాబిస్తున్నాడు. అద్భుతములను ఆవిష్క రించువాడు పరమందుండు దేవుడే. ఈ సిద్ధపాటుకాలంలో ఏమి జరగాలో, రాజైన నెబుకద్నెజరుకు ఆయన తెలియజేశాడు.

ముఖ్యంగా,

రాజు యొక్క కల, మరియు ఆయన పడక మీద నుండగా ఆయన మదిలో కలిగిన దర్శనములను గూర్చి తెలిపాడు.

దాని 2:29. రాజూ, ప్రస్తుత కాలము గడిచిన పిమ్మట ఏమి జరుగునో అనుకుని తాము పడక మీద పరుండి మనోచింతగలవారై యుండగా, మర్మములను బయలుపరచువాడు కలుగబోవు దానిని తమరికి తెలియజేసెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అతడు విశ్రాంతి తీసుకొనుచుండగా ఆయన ఆలోచనలలో, జరుగనున్న విషయమును - అద్భుతములను తెలుపగల ఆయన జరుగబోవు దానిని ప్రకటించాడు.

దాని 2:30. ఇతర మనుష్యులందరి కంటే నాకు విశేష జ్ఞానముండుట వలన ఈ మర్మము నాకు బయలుపరచబడలేదు. రాజునకు దాని భావమును తెలియజేయు నిమిత్తమును, తమరిమనస్సు యొక్క ఆలోచనలు తాము తెలిసికొను నిమిత్తమును, అది బయలుపరచబడెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక దానియేలు అంటున్నాడు. ఈ మర్మము తాను జ్ఞానులలో గొప్పవాడనని తెలుపలేదు. రాజు యొక్క కల భావమును చెప్పవలెనని ఆజ్ఞాపించినవారి నిమిత్తమును, ఆ కలల భావము రాజు గ్రహించగలుగునట్లును అది నాకు తెలుపబడినది.

దాని 2:31. రాజా ! తాము చూచుచుండగా బ్రహ్మాండమగు ఒక ప్రతిమ కనబడెను గదా ! ఈ గొప్ప ప్రతిమ మహా ప్రకాశమును, భయంకరమునైన రూపమును గలదై తమరి యెదుట నిలిచెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక దానియేలు రాజుకు ఆ కల భావము చెప్ప నారంభించెను. ఆ రాజు ఒక బ్రహ్మాండమైన లక్షణములు గల ఒక గొప్ప ప్రతిమను చూచెననియు, అది ఆతని ముందు నిలబడియున్నదనియు, దాని రూపము, చాలా ఆశ్చర్యకరముగా నుండెననెను.

తాని 2:32. ఆ ప్రతిమ యొక్క శిరస్సు మేలిమి బంగారుమయమైనదనియు, దాని రొమ్మును, భుజములును వెండివియు, దాని ఉదరమును, తొడలును ఇత్తడివియు,

ఆధ్యాత్మిక విశ్లేషణ :

రాజునకు వలయు విధంగా దానియేలు ఆ ప్రతిమ యొక్క వివరములను వివరించెను.

దాని 2:33. దాని మోకాళ్ళు ఇనుపవియు, దాని పాదములలో ఒక భాగము ఇనుపదియు, ఒక భాగము మట్టిదియునై యుండెను.

కనుక ఆ ప్రతిమ యొక్క వర్ణన రాజు ముందు కొనసాగినది.

దాని 2:34. మరియు చేతి సహాయము లేక తీయబడిన ఒక రాయి ఇనుమును, మట్టియు కలిసిన ఆ ప్రతిమ యొక్క పాదముల మీద పడి దాని పాదములను తుత్తునియలుగా విరుగగొట్టినట్లు తమకు కనబడెను.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆధ్యాత్మిక విశ్లేషణ :

రాజు గమనించుచుండగా, దానియేలు ఆతనికి పరలోకపు దేవుడు తన కిచ్చిన జ్ఞానమును బట్టి చెప్పెను.

దాని 2:35. అంతట ఇనుమును, మట్టియు, ఇత్తడియు, వెండియు, బంగారమును ఏకముగా దంచబడి, కళ్ళములోని చెత్తవలెకాగా,వాటికి స్థలము ఎచ్చటను దొరకకుండ గాలి వాటిని కొట్టుకొనిపోయెను. ప్రతిమను విరుగగొట్టిన ఆ రాయి సర్వ భూతలమంత మహా పర్వతమాయెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

రాజునందు ఏకాగ్రత కలిగియుండి దానియేలు కలను గూర్చిన తన వివరణను పూర్తి చేసెను.

దాని 2:36. తాము కనిన కల ఇదే. దాని భావము రాజు సముఖమున మేము తెలియజెప్పెదము.

దాని 2:37. రాజా ! పరలోకమందున్న దేవుడు రాజ్యమును, అధికారమును,బలమును, ఘనతయు తమరికి అనుగ్రహించి యున్నాడు. తమరు రాజులకు రాజై ఉన్నారు.

దాని 2:38. ఆయన మనుష్యులు నివసించు ప్రతి స్థలమందును, మనుష్యులనేమి, భూ జంతువులనేమి, ఆకాశ పక్షులనేమి, అన్నిటిని ఆయన తమరి చేతికప్పగించి యున్నాడు. తామే ఆ బంగారపు శిరస్సు

దాని 2:39. తాము చనిపోయిన తరువాత తమరి రాజ్యము కంటె తక్కువైన రాజ్య మొకటి లేచును. అటు తరువాత లోకమంత యేలునట్టి మూడవ రాజ్యమొకటి లేచును. అది ఇత్తడి వంటిదగును. పిమ్మట నాలుగవ రాజ్యమొకటి లేచును.

దాని 2:40. అది ఇనుమువలె బలముగా నుండును. ఇనుము సమస్తమైనవాటిని దంచి, విరుగగొట్టునది గదా ! ఇనుము పగులగొట్టునట్లు అది రాజ్యము లన్నింటిని నగలుగొట్టి పొడి చేయును.

దాని 2:41. పాదములును, వ్రేళ్ళును, కొంతమట్టుకు కుమ్మరి మట్టిదిగాను, కొంతమట్టునకు ఇనుపదిగా నున్నట్టు తమరికి కనబడెను గనుక ఆ రాజ్యములో భేదములుండును. అయితే ఇనుము బురదతో కలిసియున్నట్లు కనబడెను. గనుక ఆ రాజ్యములో ఆలాగున నుండును. ఆ రాజ్యము ఇనుమువంటి బలముగలదై యుండును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ప్రభువైన నేను చెప్పునది ఏమనగా –

నా రాజ్యము రాగా, నా సంఘము ఐక్యత నొందగా,

పెండ్లికుమార్తె సిద్ధము చేయబడగా,

బుద్ధి హీనులు కానిదానిని చూస్తుండగా, తెలివైనవారు కన్పింతురు.

సత్యము ఇనుమువలె వంచబడనిది మరియు అబద్ధము మట్టివలె కావలసిన రీతిలో వంచబడును.

దానిని ఉపయోగించినప్పుడు అది కదిలిపోవును.

దాని మీదికి వేయబడిన సమస్తమును ఇనుము జయించును.

ఎత్తి పట్టుకొనును, బలపరచును.

విడగొట్టబడిన దానిని బలపరచును.

అది బలహీనపడక, స్థిరముగా నుండును.

దానిమీద మట్టిపూత కలిగి యుండగా అది నెమ్మదిగా పగిలిపోవును.

కనుక కొన్ని హృదయములు ముందుకు పోవుటకు బలముగా నుండును.

కానీ కొన్ని బలహీనముగా నుండును.

బలమైనవాటి వెనుక దాగుకొనుటకు అవిప్రయత్నించును.

ఆనాటి శక్తిని ఉపయోగించవు.

అవి వినకయే కూలిపోవును.

ఏమాత్రము గుర్తింపు లేకుండా దాగుకొనుటకును,

బోధకుని మాటలను వినక,

ఆత్మలో పరిశుద్ధతను కలిగి యుండవు.

దాని 2:42. పాదముల వ్రేళ్ళు కొంతమట్టునకు ఇనుపవిగాను, కొంతమట్టుకును మట్టివిగాను ఉన్నట్టు ఆ రాజ్యము ఒక విషయములో బలముగాను, ఒక విషయములో నీరసముగాను ఉండును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ప్రభుడనైన నేను,

నా చిత్త ప్రకారము మాట్లాడుదును.

నాకు తెలిసినది తెలిపెదను.

మనుష్యునికి కలుగబోవునది తెలిపెదను.

ప్రభుడనైన నేను.

జాగ్రత్తగల వారిని భద్రపరతును.

దీనులైనవారిని,
నా కృపను వెదకువారిని, భద్రపరతును.
ప్రభుడనైన నేను,
నా కివ్వబడినది కొలుతును.
నా ముందుంచబడినది,
నాకు వాగ్దానము చేయబడినది గణింతును.
ప్రభుడనైన నేను,
విడిచిపెట్టబడిన వారిని విసర్జింతును.
అబద్ధికులను, అప్పులకు పూటపడువారిని విసర్జింతును.
ప్రభుడనైన నేను,
నా గొఱ్ఱెలను భద్రము చేయుదును.
నా ప్రజలను, ప్రభువు యొక్క పరిశుద్ధులను కాచెదను.
ప్రభుడనైన నేను, నా ప్రజలతో ఈనాడు చెబుతున్నాను.
అంతరంగము యొక్క పిలుపు నెరిగినవారిని,
విసర్జించు వారితో కలిసిపోకుండునట్లు
అబద్ధికులతో కలిసిపోకుండునట్టు
అప్పులకు పూటబడిన వారితో కలిసి పోకుండునట్లు
సాతానును తమకు యజమానిగా కలిగిన వారందరిని విసర్జింతును.
ఈలాటివారు
త్రొక్కబడిన మట్టివంటివారిని,
దేవుని పరిశుద్ధులతో కలపడానికి, ప్రయత్నించడానికి మట్టి వలె నుందురు.
బలమును కలిగించి మంచి ఆహారము నెరుగనివారు మట్టివలె నుందురు.
అగ్ని చేత శోధింపబడనివారు,
చేయదగిన పనికి తగిన శక్తిలేని అల్పులు,
పరీక్ష సమయంలో చలించిపోవువారు,
పనికిరాని వాటిలో పడవేయబడటానికి తగినవారు మట్టివలె నుందురు.

దాని 2:43. ఇనుమును, బురదయు మిళితమై యుండుట తమరికి కనబడెను. అటువలె మనుష్యజాతులుమిళితములై ఇనుము మట్టితో అతకనట్లు వారు ఒకరితో ఒకరు పొసగక యుందురు.

ఆత్మీయ విశ్లేషణ :

మట్టి, ఇనుప చువ్వలు కలిసి యుండునట్లుగాను,
ఆవిధంగా జనులు ఒకరితో నొకరు బహుకాలము కలిసి యుందురు.
మనుష్యుని కాలములో ఆలాగుందురు.
ఆవిధంగా కుమ్మరి మట్టిని మారుస్తాడు.
ఆవిధంగా మనుష్యుల వివాదముల సముదాయము ఇనుమువలె నుండును.
విభేదముల మూలములు ఇనుమువలె నుండును.
నిర్ణయములలో మట్టి విడిపోవును.
ఒకదానిని మరియొక ఇష్టముతో కలిపి,
అవి విడిపోగా, అవి తిరిగి రూపము పొందగా,
భూమి మీద పరిశుద్ధులు కూడుకొనగా, మనుష్యుని ప్రవర్తన మారును.

దాని 2:44. ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యమును స్థాపించును. దిని కెన్నటికిని నాశనము కలుగదు. ఆ రాజ్యము దానిని పొందిన వారికి గాక మరెవ్వరికి చెందదు. అది ముందు చెప్పిన రాజ్యము లన్నింటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగముల వరకు నిలుచును.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని సాక్ష్యము అనగా కలలో చూచినది ఇప్పుడు కనుల ముందు చూపబడినది.

అది మనుష్యుని అంతరంగములో ఉండి యుండలేదు గాని
ఇప్పుడు మనిష్యుని అంతరంగములో ప్రతిష్ఠింపబడినది.
కనుక నా రాజ్యము స్థాపించబడినది.
నా రాజ్యము ఎన్నడును లాగివేయబడదు.
ఎన్నడును తీసికొనబడదు.
ఒక నూతన అధికారములోనికి పోదు.
రక్షించువాని కొరకు ఎదురు చూచు ఒక పరాధీన గృహములో నుండదు.

సంపూర్ణ నిత్యత్వము కొరకు రూపాంతరము చెందని జీవితము గల మనుష్యుని కలిగి యుండి ఎన్నడు తప్పిపోదు.

దాని 2:45. చేతి సహాయములేక పర్వతము నుండి తీయబడిన ఆ రాయి ఇనుమును, ఇత్తడిని, మట్టిని, వెండిని, బంగారమును పగులగొట్టగా తమరు చూచితిరే ! ఇందువలన మహాదేవుడు ముందు జరుగబోవు సంగతి రాజునకు తెలియజేసి

యున్నాడు. కల నిశ్చయము. దాని భావము నమ్మదగినది అని దానియేలు రాజుతో చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక దేవుని కార్యము మనుష్యునికి తెలియపరచబడినది.
దేవుని ఉద్దేశము మనుష్యునికి తెలుపబడినది.
దేవుని చిత్తము మనుష్యుడు చూశాడు.
అది రాజుముందు పరిశీలించబడినది.
కల యొక్క భావము నిశ్చయముగా తెలుపబడగా,
దాని భావము యొక్క సత్యమును సాక్ష్య మిచ్చుట చేత,
కనుక రాజు గౌరవము పొందాడు.

దాని 2:46. అంతటరాజగు నెబుకద్నెజరు దానియేలునకు సాష్టాంగ నమస్కారము చేసి, అతనిని పూజించి, నైవేద్య ధూపములు అతనికి సమర్పింప నాజ్ఞాపించెను.

దాని 2:47. మరియు రాజు ఈ మర్మమును బయలుపరచుటకు నీవు సమర్థుడవే. నీ దేవుడు దేవతలకు దేవుడును, రాజులకు ప్రభువును, మర్మమును బయలుపరచువాడునై యున్నాడని దానియేలునకు ప్రత్యుత్తర మిచ్చెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక దానియేలు, దేవతలకు దేవుడును

రాజులకు ప్రభువును అయినవాని ముందు నిలచుటకు సమర్థుడని గౌరవింపబడెను. పరలోక దేవుని ఆశ్చర్య కార్యములను ప్రకటించగల సమర్థునిగా పొగడెను.

దాని 2:48. అప్పుడు రాజు దానియేలునుబహుగా హెచ్చించి, అనేక గొప్ప దానము లిచ్చి, అతనిని బబులోను సంస్థానమంతటి మీద అధిపతిగాను, బబులోను జ్ఞానులందరిలో ప్రధానునిగా నియమించెను.

దాని 2:49. అంతట దానియేలు రాజునొద్ద మనవి చేసికొనగా రాజు షద్రకు, మేషాకు, అబేద్నగోయను వారిని బబులోను సంస్థానము మీద విచారణకర్తలనుగా నియమించెను. అయితే దానియేలు రాజు సన్నిధిని యుండెను.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు అధ్యాయము 03

దాని 3:1. రాజగు నెబుకద్నెజరు బంగారు ప్రతిమ యొకటి చేయించి, బబులోను దేశములోని దూరాయను మైదానములో దానిని నిలువ బెట్టించెను. అది అరువది మూరల ఎత్తును, ఆరు మూరల వెడల్పునై యుండెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఈవిధముగా రాజు తన రాజ్యములో విగ్రహారాధన తెచ్చెను.

తన రాజ్యమందలి మనుష్యుల హృదయములలో నాటునట్లు చేసెను.

తన రాజ్యము యొక్క ఆశీర్వాదములకు దూరముగా పోవుటకు ప్రారంభించెను.

దాని 3:2. రాజగు నెబుకద్నెజరు అధిపతులను, సేనాధిపతులను, సంస్థానాధిపతులను, మంత్రులను, ఖజానాదారులను, ధర్మశాస్త్రవిధాయకులను, న్యాయాధిపతులను, సంస్థానములో ఆధిక్యము వహించిన వారినందరిని సమకూర్చుటకును, రాజగు నెబుకద్నెజరు నిలువ బెట్టించిన ప్రతిమ యొక్క ప్రతిష్ఠకు రప్పించుటకు దూతలను పంపగా

దాని 3:3. ఆ యధిపతులును, మంత్రులును, ఖజానాదారులును, ధర్మశాస్త్ర విధాయకులులను, న్యాయాధిపతులును, సంస్థానములో ఆధిక్యము వహించిన వారందరును రాజగు నెబుకద్నెజరు నిలబెట్టిన ప్రతిమ యొక్క ప్రతిష్ఠకు కూడివచ్చి, రాజగు నెబుకద్నెజరు నిలబెట్టించిన ప్రతిమ ఎదుట నిలుచుండిరి.

దాని 3:4. ఇట్లుండగా ఒక దూత చాటించినది ఏమనగా - జనులారా, దేశస్థులారా, ఆయా భాషలు మాట్లాడువారులారా, మీ కాజ్ఞ ఇచ్చుచున్నాను.

ఆధ్మాత్మిక వివరణ :

కనుక ఆ దూత, రాజు యొక్క ఆజ్ఞ ననుసరించి, భూమి మీద నున్న ప్రజలందరికి తన యొక్క ప్రకటనను ఇచ్చుచున్నాడు.

దిని 3:5. ఏమనగా, బాకా, పిల్లగ్రోవి, పెద్దవీణె, సుఫోనియవీణె, విపంచిక, సకల విధములగు వాద్య ధ్వనులు మీకు వినబడునప్పుడు రాజగు నెబుకద్నెజరు, నిలబెట్టించిన బంగారు ప్రతిమ యెదుట సాగిలపడి నమస్కరించుడి.

ఆధ్మాత్మిక వివరణ :

అందువలన ప్రకటన సాగించబడుచున్నది.

అది గుర్తులతో ఒక స్థాయిని నిలబెట్టును.

అది ఆరాధన కొరకు ఒక స్థానమును ఏర్పరచును.

ఒక బంగారు విగ్రహమును ఏర్పరచును.

దాని 3:6. సాగిలపడి నమస్కరించని వాడెవడో వాడు మండుచున్న అగ్నిగుండములో తక్షణమే వేయబడును.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక అది లోబడుటకు సంబంధించిన ఒక వేదికను పరచెను.

అంగీకరించని వారికి కలుగునట్టి విషయమును ఆ వేదికపై నిలిపెను.

దాని 3:7. సకల జనులకు బాకా, పిల్లనగ్రోవి, పెద్దవీణె, సుంఫోనియ విపంచిక, సకల విధములగు వాద్య ధ్వనులు వినబడుచుండగా ఆ జనులును, దేశస్థులును, ఆయా భాషలు మాట్లాడువారును సాగిలపడి, రాజగు నెబుకద్నెజరు నిలువ బెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కారము చేసిరి.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ గురుతులు తెలియగానే, ఆ ప్రజలు రాజు ఇచ్చిన ఆజ్ఞ ప్రకారము ఆరాధించవలెనని, రాజు ప్రతిష్ఠించిన ఆ బంగారు ప్రతిమకు ప్రతివారు పూజించుచు నుండిరి.

దాని 3:8. ఆసమయమందు కల్దీయులలో కొందరు ముఖ్యులు వచ్చి, యూదులపైని కొండెములు చెప్పి,

ఆధ్యాత్మిక వివరణ :

ఆనాడు కొందరు కల్దీయులు –

తమను గురించి మంచి జరుపుకొనుటకును,

ఆ ఆజ్ఞపట్ల రాజుకు గల ప్రేమను ఎరిగి,

ఆయన ప్రతి చర్యను ఎరిగి,

ఆ కల విషయములో వారికి గల ఓటమిని ఎరిగి,

ఆయన యొక్క మంచితనమును సంపాదించుకొనజూచి,

యూదులను దూషించుటకు రాజు ముందు విషయము నుంచిరి.

దాని 3:9. రాజగు నెబుకద్నెజరు నొద్ద ఈలాగు మనవి చేసిరి. “రాజు చిరకాలము జీవించు గాక !”

దాని 3:10. రాజా, తాము ఒక కట్టడ నియమించిరి. ఏదనగా బాకాను, పిల్లనగ్రోవిని, పెద్దవీణెను, సంఫోనియను, సకల విధములగు వాద్యధ్వనులను విను ప్రతివాడు సాగిలపడి ఆ బంగారు ప్రతిమకు నమస్కారము చేయవలెను.

ఆధ్మాత్మిక విశ్లేషణ :

వారు తమ మనవిని చెప్పిరి.

రాజునొద్ద తమ స్వరమును వినిపించిరి.

దాని 3:11. సాగిలపడి నమస్కరింపని వాడెవడో వాడు మండుచున్న అగ్నిగుండములో వేయబడును.

ఆధ్యాత్మిక వివరణ :

వారు మరల మరల చెప్పుట పూర్తియైనది.

రాజుకు ఆ శిక్షను గూర్చి జ్ఞాపకము చేసిరి.

దాని 3:12. రాజా తాముషద్రకు, మేషాకు, బేద్నగో అను ముగ్గురు యూదులను బబులోను దేశములోని రాచకార్యము విచారించుటకు నియమించితిరి. ఆ మనుష్యులు తమరి ఆజ్ఞను లక్ష్యపెట్టలేదు. తమరి దేవతలను పూజించుటలేదు. తమరు నిలువబెట్టించిన ప్రతిమకు నమస్కరించుట లేదు అనిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

దానియేలును విడిచిపెట్టి మిగతా ముగ్గురిమీద చెప్పిరి.

దాని 3:13. అందుకు నెబుకద్నెజరు అత్యాగ్రహమును, రౌద్రమును గలవాడై షద్రకును, మేషాకును, అబేద్నగోను పట్టుకుని రండని ఆజ్ఞ ఇయ్యగా ఆ మనుష్యులను పట్టుకొని రాజసన్నిధికి తీసుకువచ్చిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక నెబుకద్నెజరు ఎంతో క్రోధముతో, రౌద్రముతో నిండుకొనెను. తన ఆజ్ఞకు జరిగిన అవమానమును గ్రహించెను.

షద్రకు, మేషాకు, అబేద్నగో అను వారిని రాజ సముఖమునకు తెచ్చిరి.

దాని 3:14. అంతట నెబుకద్నెజరు వారితో ఇట్లనెను. షద్రకూ, మేషాకూ, అబేద్నగో, మీరు నా దేవతను పూజించుట లేదనియు, నేను నిలబెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరించుట లేదనియు నాకు వినబడినది. ఇది నిజమేనా ?

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కల్దీయుల చేసిన అభియోగములు నిజమౌనో, కాదో అని షద్రకు, మేషాకు, అబేద్నగోలను అడిగి తెలిసికొనెను. వారు దానికి వ్యతిరేకముగా నిశ్శబ్దముగా నుండిరి.

రాజు నెదుట వారు నిశ్శబ్దముగా నుండుట వారి అభిప్రాయమును తెలుపుచుండెను.

దాని 3:15. బూకాను, పిల్లనగ్రోవిని, పెద్దవీణెను,వీణెను, సుంఫోనియను, విపంచికను, సకల విధములగు వాద్యధ్వనులను మీరు విను సమయములో సాగిలపడి, నేను చేయించిన ప్రతిమకు నమస్కరించుటకు సిద్ధముగా నుండిన యెడల, సరే, మీరు నమస్కరింపని యెడల, తక్షణమే మండుచున్న వేడిమిగల అగ్నిగుండములో మీరు వేయబడుదురు. నా చేతిలో నుండి మిమ్ము విడిపించగల దేవుడెక్కడున్నాడు ?

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆరాధించుటకు వారు అంగీకరించవలెనని రాజు ప్రయత్నించెను. షద్రకు, మేషాకు, అబేద్నగో అను వారి నుండి నిర్థారణ కొరకు అడిగెను.

చెప్పినవారు అబద్ధము చెప్పలేదని నిర్థారణ కొరకు అడిగెను. తమ దేవుని గొప్పజేసి, వారికి ఏవిధమైన శిక్ష ఇవ్వబడునో చెప్పినాడు.

దాని 3:16. షద్రకును, మేషాకు, అబేద్నగోయు, రాజుతో ఈలాగు చెప్పిరి. నెబుద్నజరూ, ఇందును గురించి నీకు ప్రత్యుత్తర మియ్యవలెనన్న చింత మాకు లేదు.

ఆధ్యాత్మిక వివరణ :

షద్రకు, మేషాకు, అబేద్నగో అనువారు, తాము నిలువగోరు పరీక్షను గురించి ముందుగానే యూహించి, తన దేవత గురించి గొప్పగా చెబుతున్న నెబుకద్నెజరు రాజుకు జవాబిచ్చుటకు అంగీకరించకపోయిరి.

దాని 3:17. మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల యీ అగ్ని గుండములో నుండి మమ్ము తప్పించి రక్షించుటకు సమర్థుడు. మరియు నీ వశమున పడకుండ ఆయన మమ్మును రక్షించును.

ఆధ్యాత్మిక వివరణ :

ఆవిధంగా ఆ ముగ్గురు యూదులు అనగా రాజు యొక్క సేవలో నున్న ఆ ముగ్గురు, తమ దేవుని యందుగల విశ్వాసమును, రాజు ముందు నిలబడి, ప్రకటించిరి.

దాని 3:18. ఒకవేళ ఆయన రక్షింపకపోయినను, రాజా, నీ దేవతను మేము పూజించమనియు, నీవు నిలబెట్టించిన బంగారు ప్రతిమకు నమస్కరించమనియు తెలిసికొనుము.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక మనుష్యులు సత్యమును, రాజు నొద్ద ఎత్తిపట్టుకొనిరి. చనిపోయినను వారికి లక్ష్యము లేదు. కనుక దేవుని సేవను మనుష్యుల సేవ నుండి వేరుపరచిరి. వారు దేవుని చేత నిరూపించబడ్డారు. దేవుని గూర్చి సాక్ష్యమిచ్చుట వలన ఆయనను ఘనపరచిరి. దేవుడు కూడా వారిని హెచ్చించును.

దాని 3:19. అందుకు నెబుద్నెకజరు అత్యాగ్రహము నొందినందున షద్రకు, మేషాకు, అబేద్నగోయను వారి విషయములో ఆయన ముఖము వికారమాయెను గనుకగుండము ఇప్పటికన్న ఏడిందతలు వేడిమిగా చేయమని ఆజ్ఞాపించెను.

ఆధ్యాత్మిక వివరణ :

అందుచేత రాజు యొక్క అధికారము, జనము ముందు ప్రశ్నించబడెను. రాజు యొక్క అభిప్రాయము, నిర్ణయము కఠినమాయెను. రాజు తన యాజ్ఞను అమలు చేయుటకు నిశ్చయత కలిగి యుండెను. ఆతని కోపమునకు తగినట్లుగా అగ్నిగండము వేడి చేయబడెను.

దాని 3:20. మరియు తన సైన్యములో నుండు బలిష్ఠులలో కొందరిని పిలువనంపించి – షద్రకును, మేషాకును, అబేద్నగోను బంధించి వేడిమి గలిగి మండుచున్న ఆ గుండములో వేయుడని ఆజ్ఞ ఇయ్యగా –

ఆధ్యాత్మిక వివరణ :

తన సైన్యములో నుండు బలిష్ఠులు, సాహసము కలవారిని, షద్రకు, మేషాకు, అబేద్నగోలను, వారు నిలిచి యుండగా పట్టుకొని మండుచున్న అగ్నిగుండములో పడవేయుటకు ఆజ్ఞాపించెను.

దాని 3:21. వారి, వారి అంగీలను, నిలువుటంగీలను, పైవస్త్రములను, తక్కిన వస్త్రములను తియ్యకయే, యున్నపాటున, ముగ్గురిని వేడిమికలిగి మండుచున్న ఆ అగ్నిగుండమున పడవేసిరి.

దాని 3:22. రాజాజ్ఞ తీవ్రమైనను, గుండము మిక్కిలి వేడిమిగలదైనను, షద్రకు మేషాకు, అబేద్నగోలను విసిరివేసిన ఆ మనుష్యులు అగ్నిజ్వాలలచేత కాల్చబడి చనిపోయిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అందుచేత రాజు వేగిరపడి ఆలస్యము లేకుండా అగ్నిగుండమును ఏడింతలు వేడి చేయుటకును, షద్రకు, మేషాకు, అబేద్నగో యనువారిని అగ్నిగుండములో వేయుటకు నియోగించిన వారిని కాల్చివేయుటకు తగినదియై యుండెను.

దాని 3:23. షద్రకు, మేషాకు, అబేద్నగోయను ఆ ముగ్గరు మనుష్యులు బంధింపబడినవారై వేడిమి కలిగి మండుచున్న ఆ గుండములో పడగా –

## ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వ్రాయబడిన ప్రకారము, షద్రకు, మేషాకు, అబేద్నగో యను ముగ్గురు, మండుచున్న అగ్నిగుండము మధ్యకు, కట్టివేయబడి దానిలో పడిపోయిరి.

దాని 3:24. రాజగు నెబుకద్నెజరు ఆశ్చర్యపడి, తీవ్రముగ లేచి మేము ముగ్గురు మనుష్యులను బంధించి ఈ అగ్నిలో వేసితిమి గదా యని తన మంత్రుల నడిగెను. వారు – రాజా, సత్యమే అని రాజుతో ప్రత్యుత్తర మిచ్చిరి.

ఆధ్యాత్మిక వివరణ :

రాజు మరియు ఆయన మంత్రుల సమక్షంలో, ఈ సంగతులు జరిగినవి. ఆ మంట, బలమైన, బలమైన సాహసముగల మనుష్యులు అగ్నిలో పడుట, మొదలైన వానిపట్ల రాజుకు ఆశ్చర్యము వెలిబుచ్చెను. దగ్గరగా పరిశీలించుటకు లేచి, ఇతరులు చూచినది, తన మంత్రుల నడిగి దానిని ధృవపరచుకొనెను.

దాని 3:25. అందుకు రాజు – నేను నలుగురు మనుష్యులు బంధకములు లేక అగ్నిలో సంచరించుట చూచుచున్నాను. వారికి హాని యేమియూ కలుగలేదు. నాల్గవ వాని రూపము, దేవతల రూపమును బోలినదని వారికి ప్రత్యుత్తర మిచ్చెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

నలుగురు వ్యక్తులు కట్టబడి యుండుట చూచి ఆశ్చర్యపడెను. ఏమీ ఆటంకములు లేకుండా అగ్ని మధ్యను నడచుచు, ఎట్టి హాని లేకుండ నుండుట చూచెను.

దేవుని అద్భుత కార్యము ఆవిష్కరింపబడగా ఇంకను ఆశ్యర్యంతో నుండి, నాల్గవవాని రూపము దేవుని కుమారుని రూపమువలె నున్నదని ఆశ్చర్యపడెను.

దాని 3:26. అంతటనెబుకద్నెజరు, వేడిమి కలిగి మండుచున్న ఆ గుండము వాకిలి దగ్గరకు వచ్చి – షద్రకు, మేషాకు, అబేద్నగోయను వారలారా, మహోన్నతుడగు దేవుని సేవకులారా, బయటకు వచ్చి, నా యొద్దకు రండని పిలువగా, షద్రకు, మేషాకు, అబేద్నగో ఆ అగ్నిలో నుండి బయటకు వచ్చిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అప్పుడు నెబుకద్నెజరు, ఆ అగ్నిగుండపు వాకిలి యొద్దకు వచ్చి షద్రకు, మేషాకు, అబేద్నగోలను, ఘనుడైన దేవుని సేవకులారా యని సంబోధించి, బయటకు రమ్మని, తన ముందు నిలబడుడని చెప్పెను.

దాని 3:27. అధిపతులును, సేనాధిపతులును, సంస్థానాధిపతులును, రాజు యొక్క ప్రధాన మంత్రులును కూడివచ్చి ఆ మనుష్యులను పరీక్షించి, వారి శరీరములకు అగ్ని ఏ హాని చేయకుండుటయు, వారి తల వెంట్రుకలలో ఒకటైనను కాలకుండుటయు, వారి వస్త్రములు చెడిపోకుండుటయు, అగ్ని వాసనయైనను వారి దేహములకు తగులకుండుటయు చూచిరి.

ఆధ్యాత్మిక వివరణ :

అందరూ ఆశ్చర్యముతో అక్కడ కూడుకొని యూచిన వారందరు, ఈ మనుష్యుల మీద,

అనగా అగ్నికి అధికారములేని శరీరములు కలిగినవారు,

అగ్ని వారి వెంట్రకలను లేక వస్త్రములను కాల్చకయుండుటయు,

వారిమీద ఏవిధమైన అగ్ని వాసన లేకుండుయు చూచిరి.

దాని 3:28. నెబుకద్నెజరు – షద్రకు, మేషాకు, అబేద్నగోయను వీరి దేవుడు పూజార్హుడు. ఆయన తన దూత నంపి తన్నాశ్రయించిన దాసులను రక్షించెను. వారు తమ దేవునికి గాక మరి ఏ దేవునికి నమస్కరింపకయు, ఏ దేవుని సేవింపకయు ఉందుమని తమ దేహములను అప్పగించి రాజు యొక్క ఆజ్ఞను వ్యర్థపరచిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అప్పుడు నెబుకద్నెజరు ఆ విషయమును చేసుకొనెను.

ఏమి జరిగినది, ఏమి చూచినది. రాజు ఆజ్ఞ వలన కలిగిన ఫలితమును సరియైన రీతిలో గ్రహించబడెను. రాజైన నెబుకద్నెజరు, షద్రకు, మేషాకు, అబేద్నగో అనువారి దేవుని బహిరంగంగా కొనియాడెను.

ఆ స్మశానంలో గల శవమును చూచుటకు వచ్చిన వారందరి ముందు రాజు పొగడెను.

దాని 3:29. కాగా నేనొక శాసనము నియమించుచున్నాను. ఏదనగా, ఇవ్విధముగ రక్షించుటకు సమర్థుడగు దేవుడు గాక మరి ఏ దేవుడును లేడు. కాగా ఏ జనులలో గాని, రాష్ట్రములో గాని, ఏ భాష మాట్లాడువారిలో గాని షద్రకు, మేషాకు, అబేద్నగో యని వారి దేవుని ఎవడు దూషించునో వాడు తుత్తునియలుగా చేయబడును వాని ఇల్లు ఎప్పుడును పెంటకుప్పగా నుండుననెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక మనుష్యుల సాక్ష్యము, దేవుని సాక్ష్యమును కోరుకొనెను.
ఆత్మ యొక్క దర్శనము దేవుడు రావించెను.
ఆత్మ యొక్క గురుతులు, రాజు యొక్క హృదయము మీదికి ప్రాకెను.
రాజు యొక్క హృదయము అనునది క్రొత్త సాక్ష్యముగా మాటలాడెను.
ఒక క్రొత్త సాక్ష్యము అనునది నూతన డిక్రీని కలిగి యుండెను.
కనుక నూతన ఆజ్ఞ అనునది గౌరవమును చూపెను.
రాజు యొక్క కళ్ళ ముందు, అప్పటికి జరిగిన విషయములను బట్టి షద్రకు, మేషాకు, అబెద్నగో అనువారి యొక్క దేవుని భయముతో నుండెను.

దాని 3:30. అంతటినుండి రాజు, షద్రకు, మేషాకు అబేద్నగోయను వారిని బట్టి బబులోను సంస్థానములో హెచ్చించెను.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు అధ్యాయము 04

దాని 4:1. రాజగు నెబుకద్నెజరు, లోకమంతట నివశించు సకల జనులకును, ఆయా భాషలు మాటలాడువారికిని ఈలాగు సెలవిచ్చుచున్నాడు. మీకు క్షేమాభివృద్ధి కలుగును గాక.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక రాజైన నెబుకద్నెజరు తనకు సమీపముగా నున్న వారికందరికి తన యొక్క ప్రకటనను అందించెను.

దాని 4:2. మహోన్నతుడగు దేవుడు నా ఎదుట చేసిన అద్భుతములను, సూచక క్రియలను, మీకు తెలియజేయటకు, నాకు మనస్సు కలిగెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఘనుడైన దేవుని నుండి తాను పొందిన సూచకక్రియలను, అద్భుతములను, నెబుకద్నెజరు తెలియపరచెను.

దాని 4:3. ఆయన సూచకక్రియలు ఎంతో బ్రంహ్మాండమైనవి. ఆయన అద్భుతములు ఎంతో ఘనమైనవి. ఆయన రాజ్యము శాశ్వత రాజ్యము, ఆయన ఆధిపత్యము తరతరములు నిలుచుచున్నది.

దాని 4:4. నెబుకద్నెజరు అను నేను, నా ఇంట విశ్రాంతియు, నా నగరమందు క్షేమమును గలవాడనై యుండి ఒక కల కంటిని.

దాని 4:5. అది నాకు భయము కలుగజేసెను. నేను నా పడక మీద పరుండి యుండగా, నా మనస్సు పుట్టిన తలంపులు నన్ను కలత పెట్టెను.

దాని 4:6. కావున ఆ స్వప్న భావము నాకు తెలియజేయుటకై బబులోను జ్ఞానులందరిని నా ఎదుటికి పిలవనంప వలెనని ఆజ్ఞ నేనిచ్చితిని.

దాని 4:7. శకునగాండ్రును, గారడీవిద్య గలవారును, కల్దీయులును, జ్యోతిష్యులును నా సనిధికి రాగా నేను కలనిన కలను వారితో చెప్పితిని గాని వారు దాని భావమును నాకు తెలుపలేకపోయిరి.

ఆధ్మాత్మిక వివరణ : కనుక రాజు తన కష్టములను గుర్తు చేసుకొంటున్నాడు. తాను ఏవిధముగా అందరిని పిలిచినది, వారు చెప్పిన భావము జయప్రదంగా లేకపోవుటను గూర్చియు మాట్లాడెను.

దాని 4:8. కడపటి బెల్తెషాజరి అను నా దేవత పేరునుబట్టి బిరుదు నొందిన దానియేలనువాడు, నా యెదుటి వచ్చెను. కావున నేనతనికి నా కలను చెప్పితిని.

ఆధ్యాత్మిక వివరణ : రాజు తన ముందుకు దానియేలే వచ్చిన సంగతిని గుర్తు చేసికొంటున్నాడు. ఆయన యందున్నది పరిశుద్ధాత్మయని గ్రహించెను

దాని 4.9. ఎట్లనగా – శకునగాండ్రకు అధిపతియగు బెల్తెషాజరూ, పరిశుద్ధ దేవతల యాత్మ నీయం దున్నదనియు, ఏమర్మము నిన్ను కలత పెట్టదనియు, నేనెరుగుదును. గనుక నేను కనిన కలయు, దాని భావమును నాకు తెలియజెప్పుము.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక తన కలను, దాని భావమును విశదీకరించునట్లు రాజు పిలుచుచున్నాడు.

దాని 4:10 నేను పడక మీద పరుండియుండగా నాకు ఈ దర్శనములు కలిగెను. నేను మిగుల చూడగా భూమి మధ్యను మిగుల ఎత్తుగా యొక చెట్టు కనబడెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

తన మదిలోనికి వచ్చిన విషములను, వివరంగా, ఏకరువు పెట్టెను.

దాని 4:11. ఆ చెట్టు వృద్ధినొంది, బ్రహ్మాండమైనదాయెను. దాని పైకొమ్మలు ఆకాశమున కంటుతున్నంద ఎత్తుగాను, దాని ఆకారము భూతలమంత విశాలముగాను ఉండెను.

ఆధ్యాత్మిక వివరణ :

రాజు తన కలను గురించి చెప్పుచుండెను.

దాని 4:12. దాని ఆకులు సొగసుగాను, దాని పండ్లు విస్తారముగానుకనబడెను. అందులో సమస్త జీవకోట్లకు చాలునంత ఆహారముండెను. దాని నీడను అడవి జంతువులు పండుకొనెను. దాని కొమ్మలలో ఆకాశ పక్షులు కూర్చుండెను. సకల మనుష్యులకు సరిపడునంత ఆహారము దానియందుండెను.

దాని 4:13. మరియు నేను నా పడక మీద పండుకొనియుండి నా మనస్సునకు కలిగిన దర్శనములను చూచుచుండగా జాగరూకుడగు ఒక పరిశుద్ధుడు ఆకాశము నుండి దిగివచ్చి ఈలాగు బిగ్గరగా ప్రకటించెను.

దాని 4:14. అతడు ఈలాగు బిగ్గరగా ప్రకటించెను. ఈ చెట్టును నరికి, దాని కొమ్మలను కొట్టి దాని ఆకులను తీసివేసి, దాని పండ్లను పారవేయుడి, పశువులను దాని నీడ నుండి తోలివేయుడి. పక్షులను దాని కొమ్మల నుండి ఎగురగొట్టుడి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

రాజు వివరములను తెలిపెను. దానియేలు, రాజు యొక్క కలలను సంపూర్తిగా అర్థము చేసికొనగలడనెను.

దాని 4:15. అయితే అది మంచునకు తడిసి, పశువులవలె పచ్చికలో నివసించునట్లు, దాని మొద్దును ఇనుము, ఇత్తడి కలిసిన కట్టుతో కట్టింది. పొలములోని గడ్డిపాలగునట్లు, దానిని భూమిలో విడువుడి.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు రాజు పరుండటకు పరుపు మీదికి వెళ్ళువరకు, ఆతని తలలో కలిగిన కలలను పూర్తి చేసెను.

దాని 4:16. ఏడుకాలములు గడచువరకు దానికున్న మానవ మనస్సునకు బదులుగా పశువు మనస్సు వానికి కలుగును.

దాని 4:17. ఈ ఆజ్ఞ జాగరూకులగు దేవదూతల ప్రకటన ననుసరించి జరుగును. నిర్ణయమైన పరిశుద్ధుల ప్రకటన ననుసరించి సంభవించును. మహోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైని అధికారియై యుండి తానెవరికి అనుగ్రహింప నిచ్ఛయించునో వారికి అనుగ్రహించుననియు, అయా రాజ్యములవైన అత్యల్ప మనుష్యులను ఆయన నియమించుచున్నాడనియు, మనుష్యులందరు తెలిసికొనునట్లు ఈలాగు జరుగును.

ఆధ్యాత్మిక వివరణ :

రాజు చూసి కలయంతటిని, దానియేలు పూర్తిగా ఎరుకపరచ బడెను.

దాని 4:18. బెల్తెషాజరూ, నెబుకద్నెజరు అను నాకు కలిగిన దర్శనము ఇదే. నీవుతప్ప నా రాజ్యములో మరి ఏ జ్ఞానియు దాని భావము నాకు చెప్పనేరడు. నీయందు పరిశుద్ధదేవతల ఆత్మ యున్నది గనుక నీవే దానిని చెప్ప సమర్థుడవంటిని.

ఆధ్యాత్మక విశ్లేషణ :

దానియేలు యొక్క శక్తిని గూర్చి రాజు మరల స్థిరపరచెను. రాజ్యములో నున్న జ్ఞానులందరిని మించి రాజు యొక్క కల భావమును తెల్పుటకు దేవుని ఆత్మ కలిగిన వాడవని రాజు తన నమ్మికను తెలిపెను.

దాని 4:19. అందుకు బెల్తెషాజరును దానియేలు ఒక గంటసేపు అతి విస్మయము నొంది, మనస్సునందు కలవరపడగా, రాజు – బెల్తెషాజరూ, ఈ దర్శనము వలన గాని, దాని ప్రభావము వలన గాని నీవు కలవర పడకుము అనెను. అంతట బెల్తెషాజరు – నా యేలినవాడా, ఈ దర్శన ఫలము తమరిని ద్వేషించు వారికి కలుగును గాక. దాని భావము తమరి శత్రువులకు చెందును గాక.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు దానియేలు మాట్లాడుటకు సంకోచించుచున్నాడని, ఆలోచన లతో సతమత మగుచున్నాడని రాజు గమనించెను. అందుచేత తన భావము చెప్పవలసినదిగా దానియేలుతో ననెను. ఆ కల అనునది, రాజుకు హానిచేయ తలచినవారికి జరుగవలెనని, దానియేలు సూచించెను. అందుచేత దానియేలు, ఆ భావము అనునది రాజుయొక్క విరోధులకు సంబంధించవలెనని, చెప్పెను.

దాని 4:20. తాము చూచిన చెట్టు వృద్ధినొంది బ్రహ్మాండమాయెను. దాని పైకొమ్మలు ఆకాశము నంటుకున్నంత ఎత్తుగాను, దాని ఆకారము భూతలమంత విశాలముగాను ఉండెను.

దాని 4:21. దాని ఆకులు సొగసుగాను, దాని పండ్లు విస్తారములు గాను కనబడెను. అందులో సమస్త జీవకోట్లకు చాలినంత ఆహార ముండెను. దాని నీడను అడవి జంతువులు పండుకొనెను. దాని కొమ్మలలో ఆకాశపక్షులు కూర్చుండెను గదా.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక దానియేలే కల యొక్క మొదటి భాగమును తిరిగి చెప్పెను.

దాని 4:22. రాజా. ఆ చెట్టు నిన్ను సూచించుచున్నది. నీవు వృద్ధిపొంది మహాబలము గలవాడవైతివి. నా ప్రభావము వృద్ధినొంది ఆకాశమంత ఎత్తాయెను. నీ ప్రభుత్వము లోకమంతట వ్యాపించి యున్నది.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక దానియేలు ఆ చెట్టు అనగా రాజేనని చెప్పెను.

దాని 4:23. చెట్టును నరుకుము. దానిని నాశనము చేయుము గాని దాని మొద్దును భూమిలో ఉండనిమ్ము. ఇనుము, ఇత్తడి కలిసిన కట్టుతో ఏడుకాలములు గడచు వరకు, పొలములోని పచ్చికలో దానిని కట్టించి, ఆకాశపు మంచుకు తడవనిచ్చి, పశువులతో పాలు పొందనిమ్మని జాగరూకుడగు ఒక పరిశుద్ధుడు పరలోకము నుండి దిగివచ్చా ప్రకటించుట నీవు వింటివి గదా.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ వర్ణనను ఒకటి తరువాత మరొకటిగా, దానియేలు వివరంగా చెప్పుచుండెను.

దాని 4:24. రాజా ఈ దర్శన భావ మేదనగా సర్వోన్నతుడగు దేవుడు రాజగు నా యేలినవాని గూర్చి చేసిన తీర్మాన మేమనగా,

దాని 4:25. తమయొద్ద నుండకుండా మనుష్యులు నిన్ను తరుముదురు. నీవు అడవి జంతువుల మధ్య నివాసము చేయుచు, పశువులవలె గడ్డి తినెదవు. ఆకాశపు మంచు నీమీద పడి నిన్ను తడుపును. సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యము పైన అధికారియై యున్నాడనియు, తానెవనికి దాని ననుగ్రహింప నిచ్ఛయించునో వానికి అనుగ్రహించుననియు, నీవు తెలిసికొను వరకు, ఏడు కాలములు నీకీలాగు జరుగును.

ఆధ్మాత్మిక వివరణ :

దాని వివరణ వరుసలోకి ఒకటి తరువాత ఒకటి వివరముగా భావమును చెప్పుచూనుండెను. రాజుయొక్క అంగీకారము అనగా సర్తోన్నతుడైన దేవుని శక్తిని గురించి  రాజు తగిన కాలములో అంగీకరించునట్లు, దానియేలు దానిని రాజు ముందుకు తీసికొనివచ్చెను. అనగా ఆయన తన కిష్టమైనవారికి అధికారమును ఇవ్వగలడని చెప్పెను.

దాని 4:26. చెట్టు యొక్క మొద్దునుండనియ్యుడని వారు చెప్పితిరి గదా. దానివలన సర్వోన్నతుడు అధికారియని నీవు తెలిసికొనిన మీదట నీ రాజ్యము నీకు మరల ఖాయముగ వచ్చునని తెలిసికొమ్ము.

దాని 4:27. రాజా, నా యోచన నీ దృష్టికి, అంగీకారమగును గాక. ఒకవేళ నీవు నీ పాపముల మాని నీతి న్యాయముల ననుసరించి, నీవు బాధ పెట్టినవారియందు కరుణ చూపిన ఎడల నీకున్న క్షేమము నీకికమీదట నుండునని దానియేలు ప్రత్యుత్తర మిచ్చెను.

దాని 4:28. పైన చెప్పినదంతయు రాజగు నెబుకద్నెజరునకు సంభవించెను.

దాని 4:29. పండ్రెండు నెలలు గడిచిన పిమ్మట అతడు తన రాజధాని యగు బబులోనులోని నగరు నందు సంచరించుచుండగా

దాని 4:30. రాజు – బబులోనును ఈ మహావిశాల పట్టణము నా బలాధికారమును, నా ప్రభావ ఘనతను కనపరచుటకై నా రాజధాని నగరముగా నేను కాంచినది కాదా అని తనలో తాననుకొనెను.

దాని 4:31. రాజు నోట ఈ మాట యుండగా ఆకాశము నుండి యొక శబ్దము వచ్చెను. ఏదనగా – రాజగు నెబుకద్నెజరూ, ఇదే నీకు ప్రకటన – నీ రాజ్యము నీయొద్ద నుండి తొలగిపోయెను.

ఆధ్యాత్మిక వివరణ :

రాజు అంగీకారముతో దానియేలు, కల భావమును పూర్తి చేసెను. కొంతకాలం జరిగింది. రాజు మనసులో నుండి ఆ విషయములు నెమ్మదిగా మరుగున పడజొచ్చెను.

రాజు తన యొక్క పతనము గురించి చెప్పుట వినిపించుకొనెను. కనుక రాజు, గర్వముతో, బాబిలోను దాని గొఎప్పతనమునకు, తన వలననే ఎదిగినదని, తన ప్రయత్నము వలననే జరిగినదనియు చెప్పెను. తన చుట్టూర ఉన్న పరిసరములను తన ఘనమైన శక్తివలన కట్టగలిగానని, అతని ఘనత కొరకే అవి చేయబడినవనియు అంటుండగా – ఆకాశము నుండి ఒక శబ్దము, ఆతని రాజ్యము అతని నుండి తొలగిపోయినదని ప్రకటించెను.

దాని 4:32. తమయొద్ద నుండి మనుష్యులు నిన్ను తరిమెదరు. నీవు అడవి జంతువుల మధ్య నివాసము చేయుచు పశువుల వలె గడ్డి మేసెదవు. సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యము పైన అధికారియై యుండి,

తానెవరికి దాని ననుగ్రహింప నిశ్చయించునో దానికి అనుగ్రహించునని నీవు తెలిసికొనువరకు ఏడుకాలములు నీకీలాగు జరుగునని చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆకాశము నుండి వచ్చుచున్న శబ్దము పొడిగింపబడినది.

దానియేలుకు రాజు వివరించిన కలను గూర్చి శబ్దము వచ్చినది.

దాని 4:33. ఆ గడియలోనే నెబుకద్నెజరుకు ఆలాగు సంభవించెను. మానవులలో నుండి అతనిని తరిమిరి. అతడు పశువుల వలె గడ్డి మేసెను.ఆకాశపు మంచు అతని దేహమును తడుపగా, అతని తల వెంట్రుకలు పక్షిరాజు రెక్కల ఈకల వంటివియు, అతని గోళ్ళు పక్షుల గోళ్ళవంటివియు నాయెను.

ఆధ్యాత్మిక వివరణ :

నెబుకద్నెజరు తన దినములు జంతువుల మధ్య గడుపవలెనని ప్రకటించిన దినము ఆలస్యము లేకుండా, వాక్య ప్రకారము త్వరగా జరిగెను. అక్కడ – అతడు తన రక్షణ కొరకు ఎదురు చూచుచూ పచ్చగడ్డి తినెను. ఉండుటకు తగిన స్థలము లేకుండెను. అతని స్థితి మిగుల దయనీయమయ్యెను.

దాని 4:34. ఆ కాలము గడిచిన పిమ్మట నెబుకద్నెజరను, నేను మరల మానవబుద్ధి కలవాడనై నా కండ్లు ఆకాశము తట్టు ఎత్తి, చిరంజీవియు, సర్వోత్తముడగు దేవుని స్తోత్రము చేసి, ఘనపరచి స్తుతించితని. ఆయన ఆధిపత్యము చిరకాలము వరకు ఆయన రాజ్యము తరతరములకున్నవి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక నెబుకద్నెజరుగ్రహింపునకు వచ్చెను. ఘనుడైన దేవుని అర్థము చేసికొనెను. నిత్యుడైన దేవుని పొగడుచు గౌరవించుటకు ప్రారంభించెను. ఆయన యొక్క శాశ్వతరాజ్యము, ఆయన నిత్యరాజ్యమును గూర్చి గ్రహించెను.

దాని 4:35. భూ నివాసులందరు ఆయన దృష్టికి ఎన్నికకు రానివారు, ఆయన పరలోక సేన యెడలను భూ నివాసుల యెడలనుతన చిత్తము చొప్పున జరిగించువాడు. ఆయన చేయి పట్టుకొని నీవేమి చేయుచున్నావని ఆయనతో చెప్పుటకు ఎవడును సమర్థుడు కాడు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక నెబుద్నెజరు దేవుని ఆధిక్యతను,
ఆయన చిత్తము యొక్క ఆధిక్యతను,
ఆయన బలము యొక్క ఆధిక్యతను
ఆయన అధికారము యొక్క ఆధిక్యతను అంగీకరించెను.

దాని 4:36. ఆ సమయమందు నా బుద్ధి మరల నాకు వచ్చెను. రాజ్య సంబంధమగు ప్రభావమును, నా ఘనతయు, నా తేజస్సును నాకు కలిగెను. నా మంత్రులను, నా క్రింది యధిపతులును, నావద్ద ఆలోచన చేయ వచ్చిరి. నా రాజ్యము నాకు స్థిరపడగా నేను మరి యెక్కువ ఘనత నొందితిని.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అప్పుడు అంతయు తిరిగి వచ్చెను.

నెబుకద్నెజరుకు అతని ఘనతయు ఇంతకు ముందున్నట్లు ఇంకను ఎక్కువగాను మరల కలిగెను.

దాని 4:37. ఈలాగు నెబుకద్నెజరకు నేను, పరలోకపు రాజు యొక్క కార్యము లన్నియు, సత్యములును, ఆయన మార్గములు న్యాయములునై యున్నవనియు, గర్వతముతో నటించువారిని ఆయన అణప శక్తుడనియు, ఆయనను స్తుతించుచు, కొనియాడుచు ఘనపరచుచున్నాను.

ఆధ్యాత్మిక వివరణ :

నెబుకద్నెజరు అను రాజు తన సింహాసనముపై ఘనముగా కూర్చుండి, తన జ్ఞానముచేత, తన పొగడికల ద్వారా, తాను గౌరవించుట ద్వారా తెలివిని ప్రదర్శించాడు.

పరలోకపు రాజును,
ఆయన సత్యమును బట్టి,
ఆయనమార్గముల న్యాయబద్ధతను బట్టి,
గర్విష్ఠులను తన పాదముల యొద్ద మోకరిల్ల జేయుటనుబట్టి స్తుతించెను.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు ఐదవ అధ్యాయము

దాని 5:1. రాజగు బెల్షెస్సరు తన యధిపతులు వెయ్యిమందికి గొప్ప విందు చేయించి, ఆ వెయ్యిమందితో కలిసి ద్రాక్షారసము త్రాగుచుండెను.

దాని 5:2. బెల్షెస్సరు ద్రాక్షారసము త్రాగుచండగా తానును తన యధిపతులును, తన రాణులును, తన ఉపపత్నులును, వాటిలో ద్రాక్షారసము పోసి త్రాగునట్లు తన తండ్రియగు నెబుకద్నెజరు యెరూషలేములోని యాలయములో నుండి తెచ్చిన వెండి బంగారు పాత్రలను తెమ్మని ఆజ్ఞ యిచ్చెను.

దాని 5:3. అందుకు వారు యెరూషలేములోని దేవుని నివాసమగు ఆలయములో నుండి తీసుకొన్న సువర్ణోపకరణాలను తెచ్చియుంచగా రాజును, అతని యధిపతులును, అతని రాణులు, అతని ఉపపత్నులును వాటిలో ద్రాక్షారసంపోసి త్రాగిరి.

దాని 5:4. వారు బంగారు, వెండి, ఇత్తడి, ఇనుము, కఱ్ఱ, రాయి అను వాటితో చేసిన దేవతలను స్తుతించుచు ద్రాక్షారసము త్రాగుచుండగా

దాని 5:5. ఆ గడియలోనే మానవ హస్తపు వ్రేళ్ళు కనబడి, దీపము దగ్గర రాజు యొక్క నగరు గోడపూత మీద ఏదో యొక వ్రాత వ్రాయుచున్నట్లుండెను. రాజు ఆ హస్తము వ్రాయుట చూడగా

దాని 5:6.అతని ముఖం వికారమాయెను. అతడు మనస్సునందు కలవరపడగా అతని నడుము కీళ్ళు వదలి, ఆతని మోకాళ్ళు గడగడ వణుకుచు కొట్టుకొనుచుండెను.

దాని 5:7. రాజు గారడీవిద్యగలవారిని, కల్దీయులను, జ్యోతిష్యులనుపిలువనంపుడని ఆతురముగా ఆజ్ఞ యిచ్చి బబులోనులోని జ్ఞానులు రాగానే ఆట్లనెను - ఈ వ్రాతను చదివి దీని భావమును నాకు తెలియజెప్పువాడెవడో వాడు ఊదారంగు వస్త్రము కట్టుకొని మెడను సువర్ణమైన కంఠభూషణము ధరింపబడినవాడై రాజ్యములో మూడవ యధిపతిగా ఏలును.

దాని 5:8. రాజు నియమించిన జ్ఞానులందరు అతని సముఖమునకు వచ్చిరి గాని ఆ వ్రాత చదువుటయైనా, దానిభావం తెలియజెప్పుటయైనా వారివల్ల కాకపోయెను.

దాని 5:9. అందుకు రాజగు బెల్షెస్సరు మిగుల భయక్రాంతుడై తన యధిపతులు, విస్మయమొందునట్లుగా ముఖ వికారము గలవాడాయెను.

దాని 5:10. రాజునకును, అతని యధితులకును జరిగిన సంగతి రాణి తెలిసికొని విందు గృహమునకు వచ్చి ఇట్లనెను-రాజు చిరకాలం జీవించునుగాక. నీ తలంపులు నిన్ను కలవరపరచనీయకుము. నీ మనస్సు నిబ్బరంగా ఉండనిమ్ము.

దాని 5:11. నీ రాజ్యములో ఒక మనుష్యు డున్నాడు. అతడు పరిశుద్ధ దేవతల ఆత్మ గలవాడు. నీ తండ్రి కాలములో అతడు దైవజ్ఞానము వంటి జ్ఞానమును,

బుద్ధియు, తెలివియు గలవాడై యుండుట నీ తండ్రి కనుగొనెను. గనుక నీ తండ్రియైన రాజగు నెబుకద్నెజరు, శకునగాండ్రకును, గారడీవిద్యగలవారికిని, కల్దీయులకును, జ్యోతిష్యులకును పై అధిపతిగా నియమించెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఈవిధంగా రాణి రాజుకు సలహా నిచ్చెను.

జ్ఞానముగల ఒక మనుష్యుని చరిత్రను రాణి గుర్తు యేసికొనెను.

పరిశుద్ధ దేవుని ఆత్మగలవానిని రాజు యొక్క తండ్రి సేవించిన ఒక మనుష్యుని గుర్తు చేసికొనెను.

దాని 5:12. ఈ దానియేలు శ్రేష్ఠమైన బుద్ధి గలవాడై కలలు తెలియజేయుటకును, మర్మములు బయలు పరచుటకును, కఠినమైన ప్రశ్నల కుత్తరమిచ్చుటకును, జ్ఞానమును తెలియగలవాడుగా కనబడెను. గనుక ఆ రాజు అతనికి బెల్తెషాజరు అను పేరు పెట్టెను. ఈ దానియేలును పిలువనంపుము. అతడు నీకు దీని భావము జెప్పును.

ఆధ్యాత్మిక వివరణ :

రాజుకు తండ్రియైన నెబుకద్నెజరుకు ఈ దానియేలుఎట్లు సేవ చేసెనో, ఆతని శక్తి ఏమిటో రాణి చెప్పుచున్నది.

కనుక దానియేలు పిలువబడవలెనని, ఆ వ్రాతకు భావమును అతడు చెప్పగలడనియు, ఆతనికి అంత బాధ కలిగించిన గోడమీద వ్రాతను చదివి భావము చెప్పగలడనెను.

దాని 5:13. అప్పుడు వారు దానియేలును పిలువనంపించిరి. అతడు రాగా రాజు ఇట్లనెను – రాజగు నా తండ్రి యూదయలో నుండి ఇక్కడికి తీసుకొనివచ్చిన చెర సంబంధమగు యూదులలో నుండు దానియేలువు నీవే గదా ?

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అప్పుడు దానియేలు రాజు ముందుకు తీసుకొనిరాబడెను. బంధింపబడిన యూదులలో నీవు ఒకడవు గదా అని రాజు అడిగెను.

దాని 5:14. దేవతల ఆత్మయు, వివేకమును, బుద్ధియు, విశేష జ్ఞానమును నీయందున్నవని నిన్ను గూర్చి వింటిని.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడురాజు దానియేలును గురించి విన్నది చెప్పెను. అతడు దేవుని ఆత్మ గలవాడు, ఆ వెలుగు కలవాడు, ఆ యవగాహన కలవాడు, ఆ గొప్పదైన వివేకము అతనిలో కలదని పలికెను.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

దాని 5:15. ఈ వ్రాత చదివి దాని భావము తెలియజెప్పవలెనని జ్ఞానులను, గారడీవిద్య గలవారిని పిలిపించితిని గాని వారు ఈ సంగతి యొక్క భావమును తెలుపలేక పోయిరి.

ఆధ్యాత్మి వివరణ :

రాజు తన ముందు జ్ఞానులు, జ్యోతిష్యులు గారడీవిద్యలు కలవారు, రాజ్య సలహాదారులు,

గోడమీది వ్రాతను చూచుటకు, చదువుటకు, భావము తెలుపుటకు నుంచబడిరి.

కానీ గోడమీది వ్రాతను, అర్థము చేసికొనుటలో, గ్రహించుట విషయములో, వారికి శక్తి చాలకపోయెను.

దాని 5:16. అంతర్భావములను బయలుపరచుటకును, కఠినమైన ప్రశ్నలకు ఉత్తమిచ్చుటకును, నీవు సమర్థుడవని నిన్ను గూర్చి వినియున్నాను. గనుక ఈ వ్రాతను చదువుటకును, దాని భావమును తెలియజెప్పుటకును నీకు శక్యమైనయెడల, నీవు ఊదారంగు వస్త్రము కట్టుకొని, మెడను సువర్ణ కంఠభూషణము ధరించుకొని రాజ్యములో మూడవ యధిపతివిగా ఏలుదువు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

రాజు దానియేలును గురించి, ఆతడు భావము చెప్పగలడని, మర్మములను బయలుపరచగలడని, అర్థముకాని విషయములకు అర్థము చెప్పగలడని, విశదీకరించెను. అంతేగాక రాజు ఇంకను ఇట్లు చెప్పెను. అతడు ఊదా రంగుగల విలువైన వస్త్రమును ధరించుకొని, బంగారు కంఠభూషణము మెడ చుట్టూ ధరించి, రాజ్యములో మూడవ అధిపతిగా చేయబడునని, ఆతనికి ఇచ్చు బహుమానమును ప్రకటించెను.

దాని 5:17. అందుకు దానియేలు ఇట్లనెను – నీ దానములు నీ యొద్ద నుంచుకొనుము. నీ బహుమానములు మరి యెవరికైన నిమ్ము. అయితే నేను ఈ వ్రాతను చదివి భావమును రాజునకు తెలియజెప్పెదను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అప్పుడు రాజుతో ఈలాగు సమాధాన మిచ్చెను.

రాజు తన బహుమతులను తనతో నుంచుకొనవలెనని, మరి యొకరికి నీ దానములు ఇచ్చుకొమ్మని, తాను మాత్రము ఆ వ్రాతను చదివి, రాజునకు దాని భావమును చెప్పెదనని అనెను.

దాని 5:18. రాజా, చిత్తగించుము. మహోన్నతుడగు దేవుడు మహర్దశను, రాజ్యమును, ప్రభావమును, ఘనతను నీ తండ్రియగు నెబుకద్నెజరు కిచ్చెను.

దాని 5:19. దేవుడు అతనికిట్టి మహర్దశ నిచ్చినందున తా నెవరెవరిని చంపగోరెనో వారిని చంపెను.ఎవరిని రక్షింపగోరెనో వారిని రక్షించెను. ఎవరిని హెచ్చింపగోరెనో వారిని హెచ్చించెను. ఎవరిని పడవేయగోరెనో వారిని పడవేసెను. కాబట్టి సకల రాష్ట్రములును, జనులును, ఆయా భాషలు మాట్లాడు వారునూ, అతనికి భయపడుచూ అతని ఎదుట వణుకుచు నుండిరి.

దాని 5:20. అయితే అతడు మనస్సున అతిశయించి బలాత్కారము చేయుటకు అతని హృదయమును కఠినము చేసికొనగా, దేవుడు అతని ప్రభుత్వము నతనియొద్ద నుండి తీసివేసి, యతని ఘనతను పోగొట్టెను.

దాని 5:21. అప్పుడతడు మానవుల యొద్దనుండి తరుమబడి పశువులవంటి మనస్సుగలవాడాయెను. మహోన్నతుడు దేవుడు మానవుల రాజ్యములలో ఏలుచు, ఎరిని స్థాపింపగోరునో వారిని స్థాపించునని తెలిసికొను వరకు అతడు అడవి గాడిదల మధ్య నివసించుచు, పశువుల వలె గడ్డి మేయుచు, ఆకాశపు మంచు చేత తడిసిన శరీరము గలవాడాయెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

దానియేలు తనకు ముందుగానే తెలిసిన దానిని రాజుకు తెలుపుట ప్రారంభించెను. మహోన్నతుడగు దేవుడు, అతనికి ఒక ఘనమైన రాజ్యమును, ఘనతను, గౌరవమును ఇచ్చెను. అతడు గొప్ప యధికారముతో పరిపాలించెను.

కానీ అతని హృదయములో గర్వము నింపబడగా, అతనికి ఇవ్వబడిన వన్నియు ఇకమీదట తీసివేయబడెను. ఇంతకుముందు దానియేలు నెబుకద్నెజరు అను రాజు ఏవిధంగా రాజ్యం కోల్పోతాడో, ఏవిధంగా జంతువుల మధ్యను పొలములలో నుండునో, తాను తన తప్పును తెలిపికొని, ఘనుడైన దేవుని యొక్క ఘనతను, ఆయన ఎవరిని రాజుగా నియమించ తలచెనో వారినే చేయగలడని తెలిసికొనిన సంగతి దానియేలు ఇంతకు ముందే చెప్పెను.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

దాని 5:22. బెల్షెస్సరూ, అతని కుమారుడవగు నీవు ఈ సంగతి యంతయు ఎరిగి యుండియు,
దాని :23. నీ మనస్సును అణచుకొనక పరలోకమందున్న ప్రభువు మీద నిన్ను నీవే హెచ్చించుకొంటివి. ఎట్లనగా నీవును, నీ యధిపతులును, నీ రాణులును, నీ ఉపపత్నులును దేవుని ఆలయసంబంధమగు ఉపకరణములలో ద్రాక్షారసము పోసి త్రాగవలెనని వాటిని తెచ్చియుంచుకొని వాటితో త్రాగుచు, చూడనైనను, విననైనను, గ్రహింపనైనను చేతకాని వెండి, బంగారు, ఇత్తడి, ఇనుము, కఱ్ఱ, రాయి అనువాటితో చేయబడిన దేవతలను స్తుతించితిరి గాని, నీ ప్రాణమును, నీ సకల మార్గములును, ఏ దేవుని వశమున ఉన్నవో ఆయనను నీవు ఘనపరచ లేదు.
దాని 5:24. కావున ఆయన యెదుట నుండి, ఈ యరచేయి వచ్చి ఈ వ్రాతను వ్రాసెను.
దాని 5:25. వ్రాసిన శాసన మేమనగా "మెనే, మెనే, టెకేల్, ఉపార్సీన్"
దాని 5:26. ఈ వాక్య భావ మేమనగా – మెనే అనగా దేవుడు నీ ప్రభుత్వ విషయములో లెక్క చూచి దానిని ముగించెను. టెకేల్ అనగా –
దాని 5:27. ఆయన నిన్ను త్రాసులో తూచగా నీవు తక్కువగా కనబడితివి.
దాని 5:28. పెరేన్ అనగా నీ రాజ్యము నీయొద్ద నుండి విభాగింపబడి, మాదీయులకును, పారసీకులకును ఇయ్యబడును.
దాని 5:29. బెల్షెస్సరు ఆజ్ఞ ఇవ్వగా వారు దానియేలునకు ఊదారంగు వస్త్రము తొడిగించి, యదని మెడను బంగారపు హారము వేసి ప్రభుత్వము చేయుటలో నతడు మూడవ అధికారియని చాటించిరి.
దాని 5:30. ఆ రాత్రియందే కల్దీయుల రాజగు బెల్షెస్సరు హతుడాయెను.
దాని 5:31. మాదీయుడగు దర్యావేషు, అరువది రెండు సంవత్సరముల వాడై సింహాసనము నెక్కెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక బెల్షెస్సరు యొక్క లెక్క ముగించెను. అతడు తన తండ్రివలె గర్విష్ఠుడై యుండుట చేత, అతడు, అతని సంస్థానములోనివారు, అదని అధిపతులు, భార్యలు, ఉపపత్నులు అందరును దేవుని గృహములోని పాత్రలను అవమాన పరచి, విగ్రహములకు పూజ సలిపి, ఏమియు ఎరగని, చూడలేని, ఎరుగలేని దేవతలను స్తుతించెను. సజీవుడైన పరలోకపు దేవుని ఘనపరచక తప్పిపోయిన వారైరి.

మనుష్యుల యొక్క ఊపిరిని, ప్రాణమును తన చేతులలో నుంచు కొనిన దేవుని మహిమపరచరైరి.

దానియేలు ఆ వ్రాతను వివరంగా, చదివి భావము చెప్పెను.

కనుక రాజు దానియేలు మాటలను అంగీకరించెను.

రాజు తన హృదయములో మార్పు నొందలేదు. రాజు, దానియేలుకు గౌరవ మర్యాదలు జరిపించెను.

కల్దీయుడైన రాజగు బెల్షస్సరు ఆ రాత్రియందే హతుడయ్యెను.

# ఆధ్యాత్మిక విశ్లేషణ : ఆరవ అధ్యాయము

దాని 6:1 తన రాజ్యమందంతటిపైన అధిపతులుగాగుండుటకైనూటిరువది మంది యధిపతులను నియమించుదియ దర్యావేషునకు ఇష్టమాయెను.

ఆధ్యాత్మిక వివరణ :

రాజు తనరాజ్యములోనాయకత్వమును ఏర్పరచెను.

దాని 6:2 వారిపైన ముగ్గురిని ప్రధానులుగా నియమించెను. ఆ ముగ్గురిలో దానియేలు ముఖ్యుడు. రాజునకు నష్టముకలుగకుండునట్లు ఆయధిపతులు తప్పకుండ వీరికి లెక్కలు ఒప్పజెప్పవలెనని ఆజ్ఞ ఇచ్చెను.

దాని 6:3 ఈ దానియేలు అతి శ్రేష్ఠమైన బుద్ధి గలవాడై ప్రధానులలోను, అధిపతులలోను ప్రఖ్యాతి నొందియుండెనా గనుక రాజ్యమంతటి మీద అతని నియమింపవలెనని రాజుద్దేశించెను.

దాని 6:4 అందుకాప్రధానులును అధిపతులును, రాజ్యపాలన విషయములో దానియేలు మీద ఏదైన ఒక నింద మోపవలెనని యుండి, తగిన హేతువు కనిపెట్టు చుండిరిగాని దానియేలు నమ్మకస్థుడై ఏ నేరమైనను, ఏ తప్పయినను, చేయువాడు కాడు గనుక, దానియేలులో తప్పయినను, లోపమయినను కనుగొనలేక పోయిరి.

ఆధ్యాత్మిక వివరణ : అందుకు ఆ ప్రధానులును, అధిపతులును దానియేలును యొక్క ప్రవర్తన సంపూర్ణము. అందుచేత అతని శత్రువుల ముందు అది అతనిని కవచము వలె కాపాడెను.

దాని 6:5 అందుకామనుష్యులు అతని దేవుని పద్ధతి విషయమందేగాని, మరి ఏ విషయమందును, అతనిలో లోపము కనుగొనుకొనిరి,

దాని 6:6 కాబట్టి ఆ ప్రధానులును, అధిపతులును రాజునొద్దకు సందడిగా కూడి వచ్చి ఇట్లనిరి – 'రాజగు దర్యావేషూ, చిరంజీవి యైయుండువుగాక !

ఆధ్యాత్మిక వివరణ : కనుక ఆతని శత్రువులు అతని మీద నేరము మోపుటకు రాజు నొద్దకు వెళ్లిరి.

దాని 6:7 రాజ్యపు ప్రధానులును, సేనాధిపతులు, అధిపతులు, మంత్రులు సంస్థానాధిపతులు అందరును కూడి, రాజొక ఖండితమైన చట్టము స్థిరపరచి దానిని శాసనముగా చాటింపజేయునట్లు యోచనచేసిరి. ఎట్లనగా ముప్పది దినముల వరకు నీ యొద్దతప్ప మరి ఏ దేవుని యొద్దనైనను మానవుని యొద్ద నైనను, ఎవడును, ఏమనవియు చేయకూడదు. ఎవడైనను చేసిన యెడల వాడు సింహముల గుహలో పడద్రోయబడును. రాజా, యీ ప్రకారముగా రాజు శాసనము ఒకటి పుట్టించి,

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు వారు ఒక పన్నుగడ పన్ని, రాజుపడిపోవునట్లు గర్వము కలుగజేసిరి.

దాని 6:8 మాదీయుల యొక్కయు, పారశీకుల యొక్కయు పద్ధతిననుసరించి స్థిరమగు శాసనముగా ఉండునట్లు దానిమీద సంతకము చేయుమని మనవి చేసిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ : ఏ మాత్రము మార్పు చేయుటకు వీలులేని విధంగా, ఒక శాసనమునకు అంగీకరించునట్లు రాజునొద్దవారు మనవి చేసి ఒప్పించుటకు ప్రయత్నించిరి.

దాని 6:9 అందుచేత రాజగు దర్యావేషు శాసనము వ్రాయించి సంతకము చేసెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక వెంటనే ఆ రాజ్యమంతయు ఆ శాసనము అధికారములోకి వచ్చెను.

దాని 6:10 ఇట్టి శాసనము సంతకము చేయబడెనని దానియేలు తెలిసికొనినను అతడు తన ఇంటికివెళ్లి యథాప్రకారముగా అనుదినము ముమ్మారు మోకాళ్లూని, తనయింటి పైగదికిటికీలు యేరూషలేము తట్టునకు తెరువబడి యుండగా తన దేవునికి ప్రార్థన చేయుచు ఆయనను స్తుతించుచు వచ్చెను.

ఆధ్యాత్మిక వివరణ :

వ్రాయబడిన విధముగా, దానియేలు తనదేవునితో గల అనుబంధమును మామూలుగానే నడపుకొనుచుండెను. తన దేవుని ముందు కృతజ్ఞతచెల్లించుచూ, ఎట్టి ఆటంకములేకుండా దేవుని సముఖములో సమయము గడపుచుండెను.

దాని 6:11 ఆ మనుష్యులు గుంపుకూడివచ్చి, దానియేలు తన దేవునికి ప్రార్థన చేయుటయు ఆయనను బతిమాలు కొనుటయు చూచి –

ఆధ్యాత్మిక విశ్లేషణ : అప్పుడు ఆ వ్యక్తులు, తాము కోరుకొనిన విధముగా నిర్ణయము కలిగి, తమకు సంతృప్తికలుగునట్లు నిర్ణయించుకొని, రాజుశాసనములు ఉల్లంఘించినట్లు గ్రహించుకొని, తాము సంతకము చేయించిన శాసనము, రాజు యొక్క అజమాయిషీలోనున్న శాసనము నుల్లంఘించినట్లు తలంచిరి.

దాని 6:12 రాజు సముఖమునకు వచ్చి, శాసన విషయమునుబట్టి – రాజా ముప్పది దినములవరకు నీకు తప్పమరి ఏదేవునికైనను, మానవునికైనను ఎవడును ప్రార్థన చేయకూడదు. ఎవడైన చేసినయెడల, వాడు సింహముల గుహలో పడద్రోయ బడునని నీవు ఆజ్ఞ ఇయ్యలేదా ! అని మనవి చేయగా రాజు – మాదీయుల యొక్కయు, పారశీయుల యొక్కయు పద్ధతి ప్రకారము, ఆ సంగతి స్థిరము; ఎవరును దాని రద్దుపరచజాలరనెను.

ఆధ్యాత్మిక వివరణ :

వారు రాజుయొక్క భావనను తెలివిగా గ్రహించిరి. రాజుయొక్క నిశ్చయతను ముందుగానే గుర్తుచేసిరి. గనుకవారు చట్టమును, దాని ఫలము త్వరలో వచ్చుననియు గ్రహించిరి.

దాని 6:13 అందుకు వారు చెరపట్టబడిన యూదులలో నున్న ఆ దానియేలు, నిన్నేగాని నీవు పుట్టించిన శాసనమునేగాని, లక్ష్యపెట్టక, అనుదినము, ముమ్మారు ప్రార్థనచేయుచు, వచ్చుచున్నాడనిరి.

ఆధ్యాత్మిక వివరణ :

ఒక మనుష్యుని పట్టుకొనుటకు వారు పన్నిన పన్నుగడ ఫలించినది.

ఆ పన్నుగడ రాజును పట్టుకొనినది.

ఆ పన్నుగడ పరిశుద్ధుడైన దేవుని ఆకర్షించినది.

దాని 6:14. రాజు ఈ మాట విని బహుగా వ్యాకులపడి దానియేలును రక్షించవలెనని తన మనస్సు దృఢము చేసికొని, సూర్యుడస్తమించువరకు అతని విడిపించుటకు ప్రయత్నము చేసెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ విద్రోహులు, సిగ్గులేని స్థితిలో నుండిరి.

రాజు ముందుకు వెళ్లి,

రాజును తమ పన్నుగడలో పట్టుకొనుటకున్న విషయమును ప్రకటించి, తాము ఊహించిన ఫలితమును పొందుటకై

రాజు, వానికి వ్యతిరేకముగా నుండగలడని, అందుకు వారు దోహదము చేయగలవారని చూపుటకును ప్రయత్నించిరి.

దాని 6:15 ఆ మనుష్యులు దీని చూచి రాజ సన్నిధికి సందడిగా కూడివచ్చి, రాజా ! రాజు స్థిరపరచిన యే శాసనముగాని, తీర్మానము గాని యెవడును రద్దుపరచ జాలడు. ఇది మాదీయులకును, పారసీకులకును, విధియని తమరు తెలిసికొనవలెననిరి.

ఆధ్యాత్మిక వివరణ : కనుక వారితో కూడనున్న కుట్రదారులు రాజుముందుకు వెళ్ళడానికి ధైర్యము తెచ్చుకొని. రాజును తమవైపుకు త్రిప్పుకొనవలెనని, మరియు వారూహించిన స్థితిని ఖాయపరచుటకు, రాజు కలిగియున్న వ్యతిరేకతను వారెరిగియున్నారు గనుక దానిని వెల్లడించుటకు ధైర్యము తెచ్చుకొన్నారు.

దాని 6:16 అంతట రాజు ఆజ్ఞ ఇయ్యగా, బంట్రౌతులు దానియేలును పట్టుకొని పోయి సింహములగుహలో పడద్రోసిరి. పడద్రోయగా రాజు – నీవు అనుదినము తప్పక సేవించుచున్న నీ దేవుడే నిన్ను రక్షించునని దానియేలుతో చెప్పెను.

దాని 6:17. వారు ఒక రాయి తీసికొని వచ్చి ఆ గుహద్వారమున వేసి దానిని మూసిరి మరియు దానియేలును గూర్చి రాజు యొక్క తీర్మానము మారునేమో అని రాజు ముద్రను అతని అధికారులముద్రను వేసి దాని ముద్రించిరి.

ఆ గుహ ద్వారము ఒక రాయితో మూయబడి ముద్రింపబడినది.

రాజు యొక్క, ఆ విద్రోహకుల యొక్కయు శాసనము మార్పు చేయబడు నేమోయని జాగ్రత్తపడిరి.

దాని 6:18. అంతట రాజు తన నగరునకు వెళ్లి, ఆ రాత్రియంత ఉపవాసముండి, నాట్య వాయిద్యములను జరుగనియ్యలేదు. అతనికి నిద్ర పట్టకపోయెను.

ఆధ్యాత్మిక వివరణ :

అంతట ఆ రాత్రి రాజు ఆహారము తీసుకొనక, నిద్ర పోకుండ, ఏవిధమైన వినోదములేక యుండెను.

దాని 6:19 తెల్లవారుజామున రాజు వేగిరమేలేచి, సింహముల దగ్గరకు త్వరపడి పోయెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

మరుసటిరోజు, రాజు ఆతురుపడి, ఉదయముననే పెందలకడ లేచి, సింహముల గుహ దగ్గరకు ఆలస్యము చేయక వెళ్ళెను.

దాని 6:20. అతడు గుహ దగ్గరకురాగానే దుఃఖ స్వరముతో దానియేలును పిలిచి – జీవముగల దేవుని సేవకుడవైన దానియేలూ ! నిత్యము, నీవు సేవించుచున్న నీ దేవుడు నిన్ను రక్షింపగలిగెనా ? అని అతనిని అడిగెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ రాజు ఆగుహ యొద్దకు రాగానే అతడు ఆతురతతో దానిని నిర్ణయించుటకు దానియేలును పిలిచెను.

సింహముల చేత అతడు గాయపడలేదా అనియు,

రాత్రి యంతయు, సజీవుడైన దేవుడు అతనిని రక్షించెనా అనియు,

దానియేలు యొక్క దేవుడు ఆ సింహముల ముందు నిలచి యుండెనా అనియు తెలిసికొనుటకు ఆతురపడెను.

దాని 6:21 అందుకు దానియేలు "రాజు చిరకాలము జీవించును గాక"

దాని 6:22 నేను దేవుని దృష్టికి నిర్దోషినిగా కనబడితిని గనుక ఆయన తన దూత నంపించి, సింహములు నాకు ఏ హానియు చేయకుండ వాటి నోళ్లు మూయించెను. రాజా, నీ దృష్టికి నేను నేరము చేసినవాడను కాను గదా అనెను.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు దానియేలు జరిగిన దంతయు రాజుకు చెప్పెను. సింహముల నోళ్లు మూయించుటకు దేవుడు తన దూతను పంపెననియు, అవి దానియేలుకు ఏ హానియు చేయలేదనియు చెప్పెను. ఎందుకనగా అతడు దేవుని దృష్టిలో ఏమీ నేరము చేయని అమాయకుడనియు, రాజుపట్ల అతడు ఏ తప్పును చేయలేదనియు, చెప్పెను.

దాని 6:23. రాజు ఇందును గూర్చి అతిసంతోషభరితుడై దానియేలును గుహలో నుండి పైకి తీయుడని ఆజ్ఞ ఇయ్యగా బంట్రౌతులు దానియేలును బయటికి తీసిరి. అతడు తన దేవుని యందు భక్తి గలవాడైనందున అతనికి ఏ హానియు కలుగలేదు.

ఆధ్యాత్మిక వివరణ :

దానియేలుకు కలిగిన విడుదలను బట్టి రాజుకు ఎంతో ఆనందము కలిగెను. గుహలో నుండి వెంటనే విడుదల చేయమని ఆజ్ఞాపించెను. అందుచేత దానియేలు వెంటనే గుహ నుండి వెలుపలికి తీయబడెను. ఏ మాత్రము గాయము లేకుండ, దానియేలు తన దేవునిపట్ల వుంచిన నమ్మిక మరియు విశ్వాసము వలన అతనికి అట్లు జరిగెను.

దాని 6:24. రాజు ఆజ్ఞ ఇయ్యగా దానియేలు మీద నింద మోపిన ఆ మనుష్యులను, వారు తోడుకొని వచ్చి, సింహముల గుహలో పడద్రోసిరి. వారిని, వారి కుమారులను, వారి భార్యలను పడద్రోసిరి. వారా గుహ అడుగునకు రాకమునుపే సింహముల పాలైరి, సింహములు వారి ఎముకలను సహితము, పగుల గొరికి పొడిచేసెను.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు రాజు, ఆ నింద మోపినవారిని ప్రోగుచేయించి ఆ సింహముల గుహలో పడద్రోసిరి. వారి కుటుంబములను పడద్రోసిరి. వారు సింహముల చేత కొరికి చంపబడుటకు, ముక్కలుగా వారిని చేయుటను, వారు పూర్తి గుహలోనికి పడకముందే ఎముకలు కొరికి పొడి చేయునట్లు ఆజ్ఞాపించెను.

దాని 6:25 అప్పుడు రాజగు దర్యావేషు, లోకమంతట నివసించు, సకల జనులకును, రాష్ట్రములకును, ఆయా భాషలు మాటలాడువారికిని ఈలాగు వ్రాయించెను – మీకు క్షేమాభివృద్ధి కలుగును గాక.

దాని 6:26 నా సముఖమున నియమించిన దేమనగా – నా రాజ్యములోని సకల ప్రభుత్వముల యందుండు నివాసులు దానియేలు యొక్క దేవునికి భయపడుచు

ఆయన సముఖమున వణుకుచుండవలెను. ఆయనే జీవముగల దేవుడు, ఆయనే యుగయుగములుండువాడు, ఆయన రాజ్యము నాశనము కానేరదు, ఆయన ఆధిపత్యము, తుదముట్టకుండును.

దాని 6:27 ఆయన విడిపించువాడును, రక్షించవాడునై యుండి పరమందును, భూమి మీదను, సూచక క్రియలను, ఆశ్చర్యకార్యములను చేయువాడు. ఆయనే సింహముల నోట నుండి ఈ దానియేలును రక్షించెను అని వ్రాయించెను.

దాని 6:28 ఈ దానియేలు దర్యావేషు ప్రభుత్వకాలమందును, పారసీకుడగు కోరెషు ప్రభుత్వకాలమందును వర్ధిల్లెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఈ విధముగా జరిగినట్లు వ్రాయబడినది.

# ఆధ్యాత్మిక విశ్లేషణ : దానియేలు 7వ అధ్యాయము

దాని 7:1 బబులోను రాజగు బెల్షస్సరు యొక్క పరిపాలనలో మొదటి సంవత్సరము, దానియేలునకు దర్శనములు కలిగెను. అతడు తన పడకమీద పరుండి యొక కలకని ఆ కల సంగతిని సంక్షేమముగా వివరించి చెప్పినదేమనగా –

ఆధ్యాత్మిక విశ్లేషణ :

నా ప్రవక్తయగు దానియేలు యొక్క కల మరియు దర్శనముల యొక్క పూర్తి వివరణయై యున్నది.

దాని 7:2 దానియేలు ఇట్లు చెప్పెను ! రాత్రియందు దర్శనము కనబడినప్పుడు నేను తేరిచూచుచుండగా, ఆకాశపు నలుదిక్కుల సముద్రము మీద గాలి విసరుట నాకు కనబడెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

పరలోకములో నుండి దూతలు నీటిని లోతుగా కదిపిరి.

దాని 7:3 అప్పుడు నాలుగు గొప్ప గొప్ప జంతువులు, మహాసముద్రములో నుండి పైకెక్కెను. ఆ జంతువులు ఒక దానితో మరియొకటి భిన్నముగా నుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ జంతువులు నిద్ర మేల్కొని భూమి మీద నలుగురు రాజులవలె, ఎవరి లక్షణములు వారు కలిగియుండిరి.

దాని 7:4 మొదటిది సింహమును పోలినదిగాని, దానికి పక్షిరాజు రెక్కల వంటి రెక్క లుండెను. నేను చూచుచుండగా రెక్కలు తీయబడినవి గనుక మనుష్యులవలె అది పాదములు పెట్టుకొని నేలపైన నిలువబడెను. మరియు మానవ మనస్సు వంటి మనస్సు దానికియ్యబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

దానిని వేగముగా కదపుటకు, మొదటి రాజుకు సైనికబలము కలిగి యుండెను. కానీ దానిని ఎదిరించిన వారిచేత ఆ వేగము తగ్గిపోయెను.

ఆ దారిన నడచుటకు వారు ఎంతో అలసటకల వారైనందున ఆ రాజును, అతని సైన్యమును అచ్చుట పాదములపై నిలుచుండిరి.

దాని 7:5 రెండవ జంతువు ఎలుగుబంటిని పోలినది. అది యొక పార్శ్యము మీద పండుకొని తన నోట పండ్ల మధ్య మూడు ప్రక్కటెముకలను పట్టుకొనినది. కొందరు, లెమ్ము, విస్తారముగా మాంసము భక్షించుము అని దానితో చెప్పిరి.

ఆధ్యాత్మిక వివరణ : అప్పుడు మొదటి వానికంటె బలవంతుడైన ఒక రెండవ రాజు, త్వరగా లేచెను. కాలు కుంటుచు అతడు నడచుచుండెను. ఆనాటి కార్యక్రమము ప్రకారము, చంపుట అనునది వుండుటచేత, ఆతని రక్తదాహము అనేక ప్రాణుల జీవితముల చేత అనగా తనకు సమీపములో గలవారికి జరిగెను.

దాని 7:6 అటుతరువాత చిరుతపులిని పోలిన మరియొక జంతువును చూచితిని. దాని వీపున, పక్షిరెక్కల వంటి నాలుగు రెక్కలుండెను. దానికి నాలుగు తల లుండెను. దానికి ఆధిపత్యమీయబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

మరియు అప్పుడు దానియేలు, సాత్త్వికంగా ఉండి, నిండుగా పోషించ బడిన మరియొక రాజును చూచును, వారు తమ అజమాయిషీలోని నాలుగు సంస్థానములను సరిదిద్దగలిగెను. వారిలో నలుగురు రాజకుమారులు వారికి కప్పము కట్టిరి.

దాని 7:7 పిమ్మట రాత్రియందు నాకు దర్శనములు కలిగినప్పుడు నేను చూచుండగా, ఘోరమును, భయంకరమునగు నాలుగవ జంతువొకటి కనబడెను. అది తనకు ముందుగా నుండిన ఇతర జంతువులకు భిన్నమైనది. అది మహాబల మహాత్మ్య ములు గలది. దానికి పెద్ద ఇనుప దంతములును, పది కొమ్ములు ఉండెను. అది సమస్తమును భక్షించుచు తుత్తునియలుగా చేయుచు మిగిలిన దానిని కాళ్ల క్రింద అణగద్రొక్కుచుండెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక ఆదర్శనములు కొనసాగించబడెను. దానియేలు, యుద్ధము మీద నాధారపడి, ఎట్టి కనికరము చూపనిరాజు, తానెదించిన ప్రతివాని జయించి పరిపాలించుచుండెను.

అతనికి తరగని ఆకలి యుండెను. తన ముందుంచబడినవి తిని వేయుచు, అతడు వారిని విడగొట్టుచు, జయించుచూ, తన పాదముల క్రింద త్రొక్కి వేయుచుండెను.

తన రాజ్యమంతటిలో పది అధికార స్థావరములు స్థాపించి, మిగతా ముగ్గరితో విభేదించినవాడై రాజు తన అధికారము చూపెను.

దాని 7:8 నేను ఈ కొమ్ములను కనిపెట్టగా ఒక చిన్న కొమ్ము వాటి మధ్యను లేచెను. దానికి స్థలమిచ్చుటకై ఆ కొమ్ములలో మూడు పెరికి వేయబడినవి. ఈ కొమ్మునకు మానవుల కన్నువంటి కన్నులును, గర్వముగా మాటలాడు నోరును ఉండెను.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఆధ్యాత్మిక వివరణ :

అది పదింటిలో ఒక అధికార స్థావరము ఏర్పడి, పెరుగుచు, అభివృద్ధి చెందుచు వాటి కండరములను సడలించెను. ఆ మూడు అధికార స్థావరములు, తరువాత దాని మార్గములో నిలువగా అవి పెకలించబడెను, విడువబడెను. ఆ తక్కువ శక్తిగల స్థావరము అనేక ఆశయములతో నిండియుండెను. ఆ రాజు తనను తాను గర్వముగా చూపుచూ, గొప్ప గొప్ప మాటలు పలికెను. అందుచేత అతని భవంతి ఏకాంతముగా నున్నను హెచ్చించబడెను, ఆతని సభలో పని చేయువారు ఆటంకములు చూపగలుగునట్లును, ఆతని దేశవాసులు ఈకలవలెను తేలికగా చూడబడిరి. కనుక ఒక నూతన ప్రారంభమునకు మూలమైనవిగా ఆ స్థావరములు ఎనిమిదికి తగ్గించబడినవి.

దాని 7:9. ఇంక సింహాసనములను వేయుట చూచితిని. మహా వృద్ధుడొకడు కూర్చుండెను. ఆయన వస్త్రము హిమమువలె ధవళముగాను, ఆయన తల వెంట్రుకలు శుద్ధమైన గొఱ్ఱెబొచ్చువలె తెల్లగాను ఉండెను. ఆయన సింహాసనము అగ్నిజ్వాలలవలె మండుచుండెను. దాని చక్రములు అగ్నివలె ఉండెను.

ఆధ్యాత్మిక వివరణ :

సింహాసనముల సిద్ధపాటును,
దేవుడు తన సింహాసనము మీద నుండుటయు,
ఆయన వెలుగును, ఆయన అగ్ని సింహాసనమును దానియేలు చూసెను.

దాని 7:10. అగ్నివంటి ప్రవాహము ఆయన యొద్ద నుండి ప్రవహించు చుండెను. వేవేల కొలది ఆయనకు పరిచారకులుండిరి. కోట్లకొలది మనుష్యులు ఆయన యెదుట నిలచిరి. తీర్పు తీర్చుటకై గ్రంథములు తెరువబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

శుద్ధి చేయునట్టి అగ్ని తీర్పు ఆయన యొద్దనుండి బయలుదేరెను.
ఒక గొప్ప సమూహము ఆయన ఎదుటనుండెను.
వేలకొలది ఆయన ముందుండెను.
ఆయన సింహాసనాసీనుడయ్యెను,
గ్రంథాలు విప్పబడెను.

దాని 7:11. అప్పుడు నేను చూచుచుండగా ఆ కొమ్ము పలుకుచున్న మహాగర్వపు మాటల నిమిత్తము వారు ఆ జంతువును పంపినట్లు కనబడెను. తరువాత దాని కళేబరము మండుచున్న అగ్నిలో వేయబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఒక అధికారమును సూచించుచూ గర్వముగా మాటలాడుచున్న మాటలను వినుటకు దానియేలు ప్రయత్నించెను.

ఆ నాల్గవ రాజును, అతనితో కూడ మిగతా అధికార స్థావరములు నాశనమగుట చూసెను,

దానిని ఆక్రమించుకొనినవాడు, వారు న్యాయపు తీర్పు తీర్చగల అగ్ని ముందుకు తీసికొని రాబడిరి.

దాని 7:12 మిగిలిన ఆ జంతువుల ప్రభుత్వము తొలగిపోయెను. సమయము వచ్చు వరకు అవి సజీవుల మధ్యను ఉండవలెనని యొక సమయము, ఒక కాలము వాటికి ఏర్పాటాయెను.

ఆధ్యాత్మిక వివరణ :

రాజులు వచ్చిరి, వారు జయించారు, రాజులు వారి స్వస్థానములను విడచిపెట్టిరి.

వారు తమ రాజ్యములను కలిగియుండగా, వారికి గుర్తింపు లేకుండా పోయెను.

దాని 7:13. రాత్రి కలిగిన దర్శనములను నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘారూఢుడై మనుష్య కుమారుని పోలిన యొకడు వచ్చి, ఆ మహావృద్ధుడగు వాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

పరలోకపు వాసులతో ప్రభువు వచ్చుచుండుటను దానియేలు చూచుట కిష్టపడెను.

తండ్రి తన సింహాసనమున నుండగా ఆయన సన్నిధిలోనికి, అప్పుడు పరలోక వాసులైనవారు ఆయనను దేవుని సన్నిధికి తీసికొని వచ్చిరి.

దాని : 7:14. సకలజనులను, రాష్ట్రములును, ఆయా భాషలు మాటలాడువారును, ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును, మహిమయు, ఆధిపత్యమును ఆయన కీయబడెను, ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది. అదెన్నటికి తొలగిపోదు. ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు.

దాని 7:15 నాకు కలిగిన దర్శనములునన్ను కలవరపరచుచున్నందున దానియేలను నేను, నా దేహములో మనోదుఃఖము గలవాడనైతిని.

దాని 7:16 నేను దగ్గర నిలిచియున్నవారిలో ఒకని యొద్దకుపోయి – ఇందును గూర్చిన నిజమంతయు నాకు చెప్పుమని అడుగగా అతడు నాతో మాటలాడి ఆ సంగతుల భావమును నాకు తెలియజేసెను.

దాని : 7:17. ఎట్లనగా, ఆమహాజంతువులు నాలుగైయుండి లోకమందు ప్రభుత్వము చేయబోవు నలుగురు రాజులను సూచించుచున్నవి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

దానియేలు దాని భావము కొరకు గమనించెను.

ప్రభువు దూత దానియేలుకు సమీపముగానుండెడి, దేవుని చిత్తప్రకారము, దేవుని అద్భుతములను తెలిపెను.

దాని 7:18. అయితే మహోన్నతుని పరిశుద్ధులే రాజ్యాధికారము నొందుదురు. వారు యుగయుగములు, యుగాంతము వరకు రాజ్యమేలుదురు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కానీ ప్రభువు దూత నొక్కి చెబుతున్నది –

దేవుని ఆత్మలు, ఆయన ప్రత్యక్షతను కాంక్షించునట్టి ఆత్మలు, ఆయన సింహాసనము ముందున్న ఆత్మలు, ప్రభువుకు ఇవ్వబడిన రాజ్యమును పొందుదురు. వారికి ఆ రాజ్యము స్వాస్థ్యముగా నుండును. వారికి పూర్తి విడుదల అనుగ్రహించబడును.

దాని 7:19. ఇనుప దంతములును, ఇత్తడి గోళ్లును గల ఆ నాలుగువ జంతువు సంగతి ఏమైనదని నేను తెలిసికొనగోరితిని. అది ఎప్పటికి భిన్నమును మిగుల భయంకరమునై, సమస్తమును పగులగొట్టుచు, మ్రింగుచు మిగిలిన దానిని కాళ్ళ క్రింద అణగద్రొక్కుచుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక దానియేలుకు కలిగిన దర్శనములన్నియు తెలుపబడినవి.

అవి వర్ణింపబడినవి, అవి ఎరుకపరచబడినవి.

దాని 7:20. మరియు దాని తలపై నున్న పదికొమ్ముల సంగతియు, వాటి మధ్య నుండి పెరిగి మూడు కొమ్ములను కొట్టివేసి, కన్నులును, గర్వముగా మాటలాడు నోరును గల ఆ వేరగుకొమ్ము సంగతియు అనగా దాని కడమ కొమ్ములకంటె బలము కలిగిన ఆ కొమ్ము సంగతియు విచారించితిని.

ఆధ్యాత్మిక వివరణ :

ఈ అధికార స్థావరమును పొందినవాడు,
ఆ ఎనిమిదింటిలో ఆధిక్యత నొందినవాడు,
తేలికగా జయింపబడని శక్తిగా ఎదిగిన అతడు,
ఈ పరిధిలో నున్నదాని ఒక సవాలుగా తయారుయినవాడు,
తన యొక్క పరిధులను దాటి చూస్తున్నాడు.

దాని 7:21. ఆ కొమ్ము పరిశుద్ధులతో యుద్ధము చేయుచు వారిని గెలుచునదాయెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఈ అధికారమును పొందినవాడు దేవుని ఆత్మలకు వ్యతిరేకముగా పని చేయుచు, వారిని జయించుచుండెను.

దాని 7:22. ఆ మహావృద్ధుడు వచ్చి మహోన్నతుని పరిశుద్ధుల విషయములో, తీర్పు తీర్చువరకు మీకు అలాగు జరుగునుగాని సమయము వచ్చినప్పుడు ఆ పరిశుద్ధులు రాజ్యము చేయుదురను సంగతి నేను గ్రహించితిని.

ఆధ్యాత్మిక వివరణ :

మనుష్యులకు, ఆత్మలకు అనుకూలముగా తండ్రి తీర్పు తీర్చుటకు వచ్చు వరకు,

మహోన్నతుడైన వాని ఆత్మలుగా మారినవారు,

ప్రభువు యొక్క శిష్యులుగా అయిన వారు,

పెండ్లి వధువుగా మారుతున్నవారు,

పెండ్లికుమారుని ఆగమనము కొరకు ఎదురు చూస్తున్నవారు,

తమ దేవుని రాజ్యమును పొందినవారు, వేచి చూచెదరు.

దాని 7:23. నేనడిగిన దానికి ఆ పరిచారకుడు ఈలాగు చెప్పెను – ఆ నాలుగవ జంతువు లోకములో తక్కిన ఆ మూడు రాజ్యములకు భిన్నమగు నాలుగవ రాజ్యమును సూచించుచున్నది. అది సమస్తమును అణగద్రొక్కుచు పగుల గొట్టుచు, లోకమంతయు భక్షించును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక దానిని వర్ణించడమైనది,

అది తెలియజేయబడినది,

అది ఇంక మనుష్యల కన్నులముందు నిలువదు.

దాని 7:24. ఆ పది కొమ్ములు ఆ రాజ్యము నుండి పుట్టబోవు పదిమంది రాజులను సూచించుచున్నవి. కడపట ముందుగా ఉన్న రాజులకు భిన్నమగు మరియొక రాజు పుట్టి ఆ ముగ్గురు రాజులను పడద్రోయును.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక పది అధికార స్థావరములు స్థాపింపబడినవి,

కనుక ఒక బలమైన శక్తిని చూపగల రాజ్యము, మిగతా మూడింటిని పడద్రోయుటకు తగినది వచ్చెను,

కనుక భూమి మీద ఎనిమిది అధికార స్థావరముకు తగించబడినది.

దాని 7:25. ఆ రాజు మహోన్నతునికి అవరోధముగా మాటలాడుచును మహోన్నతుని భక్తులను నలుగగొట్టును. అతడు పండుగ కాలములని, న్యాయ పద్ధతులను విచారణచేయ బూనుకొనువారు ఒక కాలము, కాలములు, అర్ధకాలము అతని వశమున నుంచబడుదురు.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ మూడు అధికార కేంద్రములను మహోన్నతుడైన దేవునికి వ్యతిరేకముగా గర్వంగా మాటలాడినవాడు, మహోన్నతుడైన దేవుని పరిశుద్ధులను హింసించినవారు,

ఆనాటి చట్టములను, పరిస్థితులను మార్చ నాలోచించినవారు, కొంత కాలము ఆతని వశములో నుండుటకు అప్పగించబడిన పరిశుద్ధులను బాధ పెట్టెను.

దాని 7:26. అతడి యధికారము నశింపజేయుటకును, నిర్మూలము చేయుటకును తీర్పు విధింపబడెను. గనుక అది కొట్టివేయబడును.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ తీర్పు సింహాసనము నెదుట అతడు తన రాజ్యమును కోల్పోవును, కనుక అతని అధికార స్థావరము, శాశ్వతంగా నాశనం చేయబడినది.

దాని 7:27. ఆకాశమంతటి క్రిందనున్న రాజ్యమును, అధికారమును, రాజ్య మహాత్మ్య మును మహోన్నతుని పరిశుద్ధులకు చెందును. ఆయన రాజ్యము నిత్యము నిలుచును. అధికారులందరు దానికి దాసులై విధేయులగుదురు. ఇంతలో సంగతి సమాప్తమాయెను అని చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఇప్పుడు ఆతని యొక్క హద్దులు, ఆకాశము క్రిందనుండు రాజ్యము యొక్క ఘనతతో కూడ, దేవుని పరిశుద్ధులకివ్వబడినది. ఆయన రాజ్యము శాశ్వతమైనది. మరియు అన్ని సంస్థానములు, ఆయన ముందు వంగి విధేయతతో సేవించును.

దాని 7:28. దానియేలను నేను, విని మనస్సునందు అధికమైన కలతగల వాడనైతిని, “అందుచేత నా ముఖము వికారమాయెను. అయితే ఆ సంగతి నా మనస్సులో నుంచుకొంటిని.”

# ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు 8వ అధ్యాయము

దాని 8:1. రాజగు బెల్షస్సరు ప్రభుత్వపు మూడవ సంవత్సరమందు దానియేలను నాకు మొదట కలిగిన దర్శనము గాక మరియొక దర్శనము కలిగెను.

దాని 8:2. నేను దర్శనము చూచుచుంటిని, చూచుచున్నప్పుడు నేను ఏలామను ప్రదేశ సంబంధమగు షూషనను పట్టణపు నగరులో ఉండగా దర్శనము నాకు కలిగెను. నేను ఊలయి యను నది ప్రక్కను ఉన్నట్లు నాకు దర్శనము కలిగెను. నేను కన్నులెత్తి చూడగా

దాని 8:3. ఒక పొట్టేలు ఆ నది ప్రక్కను నిలిచి యుండెను. దానికి రెండు కొమ్ములు, ఆ కొమ్ములు ఎత్తైనవి గాని, యొకటి రెండవ దానికంటె ఎత్తుగా ఉండెను. ఎత్తుగలది దాని తరువాత మొలిచినది.

ఆధ్యాత్మిక వివరణ :

దానియేలు యొక్క దర్శనములు, అంత్యకాలములకు ఒక పాఠము.

మహోన్నతుడైన దేవుని ముందు పరిశుద్ధతకు సంబంధించిన పాఠము.

అది అణుకువకు సంబంధించిన పాఠము,

తమ పాత్ర్యములకు అనుకూలంగా నిలబడిన, దేవుని పరిశుద్ధులు ఆశించిన యొక పాఠము.

దాని 8:4. ఆ పొట్టేలు కొమ్ముతో పశ్చిమముగాను, ఉత్తరముగాను, దక్షిణముగాను పొడుచుచుండుట చూచితిని. ఇట్లు జరుగగా దానిని ఎదిరించుటకైనను, అదిపట్టకుండా తప్పించుకొనుటకైనను, ఏ జంతువునకును శక్తి లేకపోయెను. అది తన కిష్టమైనట్లుగా జరిగించుచు బలము చూపుచు వచ్చెను.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని పరిశుద్ధులు -

వారి సాక్ష్యములను బట్టి ధృవపరచబడవలయును,

వారు ఉన్నత స్థానములకు చేరవలయును,

బుద్ధివిశాలత లేని వారిని విడువవలెను.

తమ సహచరులను బలపరచవలెను,

వారు తన స్థాయిలో నున్న సాక్ష్యములన్నిటిని ఉన్నతముగా భావించి ఆ మెట్టుకు ఎక్కవలయును.

దేవుని పరిశుద్ధులు చూచి అర్ధము చేసికొనవలయును,

తమ స్థావరములకు లోబడి, తమరాజ్యమునకు లోబడి,

దేవుడు తమ ముందుంచిన స్థాయి వరకు,

దేవుని పరిశుద్ధుల యొక్క స్థాయి తమ సాక్ష్యములను బట్టి పరిమితి కలిగి యుండును.

అద్భుతములతో కూడిన స్థానములకు ఎక్కునట్లు వారు ఎంపిక చేసికొన వలెను,

వారి హస్తములు ఆశ్చర్యకార్యములయందు నిలచి యుండును,

గురుతులుగల స్థలములలో వారి పాదములు మోపబడియుండును,

ప్రతిదీ దాని ప్రత్యేకతను కలిగియుండును.

దేవుని పరిశుద్ధులైన బిడ్డలు, పరమునకు పోవునట్టి అవకాశము కలిగి,

దానిని సాధన చేసి, దానికొరకు తమను తాము నింపుకొని,

దానిలో ఎక్కువ ప్రవేశము కలిగి, నమ్మికతో మాట్లాడుచూ,

బిడియపడకయు, కనుగొనిన సంతోషముతో నింపబడి,

సాధించిన దానిని బట్టి మహానందము కలిగినవారై,

అవగాహన కొరకు వెదకుచు, పరలోకపు భాషలతో మానవభాషలను మిళితముచేసి మాట్లాడుటకు శక్తిగలవారుగా నుండి, యుండవలెను.

మనుష్యుని భాషలో, దేవుని వాక్యమును బోధించగల శక్తిగలవారై దేవుని పరిశుద్ధ లుండవలెను.

పరలోక భాషలు మాట్లాడుటకు దేవుని పరిశుద్ధులు పూర్తిగా శక్తి గలవారై యుందురు.

అయినను ఆ యాశీర్వాదము అంగీకరించబడకుండా నుండును.

ఇంకను, చెడ్డగా అది హృదయములో దాగియుండును. కొంతమాత్రమే వెలిబుచ్చబడును.

పరిశుద్ధులకు అది అవుసరమైయున్నది,

దేవుని చిత్తమునుబట్టి, తప్పిపోయినవారికి అది ఒక అద్భుతమైన గురుతు గాను, తిరిగి పొందదగినదిగాను సంపూర్ణము కాదగినదిగాను.

దాని 8:5. నేను ఆ సంగతి ఆలోచించుచుండగా ఒక మేకపోతు పడమట నుండి వచ్చి, కాళ్లు నేల మోపకుండ భూమి యందంతట పరుగులెత్తెను. దాని రెండు కన్నుల మధ్య నొక ప్రసిద్ధమైన కొమ్ముండెను.

ఆధ్యాత్మిక వివరణ : పరలోకపు భాషలు అనునవి,

మనుష్యుని మరణానంతరము వుండు వానికి గురుతులు,

పొత్తిగుడ్డలతో నుండు చిన్న బిడ్డవలె మాటలాడలేని స్థితిలో నుండకుండ నగుటకు సిద్ధపాటు వంటిది.

ప్రపంచమునకు తెలియని మనుష్యుని యొక్క శక్తియుక్తుల విందు అంత్య కాలములో నుండుటను సూచించెను.

పరిశుద్ధాత్ముడు తన ఘనతతో నుండి ఉచితముగా నిచ్చు ఆశీర్వాదముల యొక్క సమాహారము.

నా సేవకులు వారితో ప్రత్యక్షంగా మాటలాడుటకు వీలయిన శక్తి నిచ్చునట్టి అంత్యకాలము కొరకు,

మనుష్యునికి ప్రభువు మహిమను చూపగల సాక్ష్యముగాను,

భూమిమీద నడిచిన సజీవుడైన దేవుడు,

చనిపోయి, తిరిగి లేచి సజీవుడైన దేవుడు,

ఆకాశ నక్షత్రముల భాషను నేర్చుకొనగలవారు తన పరిశుద్ధులను చేయగల సజీవుడైన దేవుడు,

పరలోకపు భాషలు, సృష్టికి సంబంధించిన భాషలు నేర్చుకొనుటక శక్తి కలిగించు సజీవుడైన దేవుడు సాక్షిగా నుండును.

దేవుని పరిశుద్ధులు అర్థం చేసుకొనవలయును.

హృదయ వాంఛా ప్రకారము పొందాలి.

తమ ఆత్మల యొక్క అంగీకారమును వెదకాలి.

అనగా నా పరిశుద్ధాత్మ యొక్క ఉపదేశమును పొందునట్లు,

ఆ విధంగా వారి ఆత్మలు దానిని విని ప్రయోజనము పొందునట్లు,

దేవుని వాక్యము, ఈ అంత్యకాలములో ప్రకటింపబడుచున్నది.

పరిశుద్ధులు పరలోక భాషను తెలిసికొనాలి.

పరిశుద్ధాత్ముడు సూచించినవిధంగా,

దేవుని పరిశుద్ధుల ఆత్మలు దేవుని చేత రక్షక కవచము కలిగియుండి ఆ శక్తిని పొందాలి.

దాని 8:6. ఆ మేకపోతు నేను నది ప్రక్కను నిలుచుట చూచిన రెండు కొమ్ములు గల పొట్టేలు సమీపమునకు వచ్చి, భయంకరమైన కోపముతోను, బలముతోను దాని మీదికి ఢీకొని వచ్చెను.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని పరిశుద్ధులు వారి భాషాభివృద్ధిని గూర్చి వింటారు.

తమ భాషకు కావలసిన ఉచ్చారణ నేర్చుకుంటారు.

వారు తమ మాటలను ఒక భాషగా చేయదానికి నేర్చుకొంటారు.

నొక్కి పలికే ఒక మాటల సముదాయాన్ని గ్రహించడం నేర్చుకొంటారు.

నోటితో చెప్పగలిగే భిన్నమైన భాషలను వారు పొందుతారు.

శబ్దము యొక్క హెచ్చుతగ్గుల్ని గమనించి నోటిమాటను మార్చుకొనగలడు.

కనుక దేవుని పరిశుద్ధులు పాడగల భాషకు వృద్ధిచెందుదురు.
బాధపడే ప్రకటనకు తగిన భాషను,
తర్జుమా చేయుటకు కావలసిన భాషను,
వేరొక భాషలోనికి మార్చుటకు కావలసిన భాషను,
సమగ్రతగల భాషకు, నా వాక్యమును ప్రకటించగల భాషకు మార్పు చెందగలరు.
కనుక పరిశుద్ధులు దేవుని స్తుతించుటకును,
ఆరాధించుటకును, రక్షణను గురించి మాట్లాడగలరు.
స్వస్థపరచుటకు, పడిపోయినవారిని లేవనెత్తుటకు తగిన భాష మాటలాడగలరు.
అద్భుతములు, ఆశ్చర్యకార్యములను ప్రకటించగలరు.
దేవుని యొక్క అధికారము, దేవుని యొక్క శక్తిని, సాతాను రాజ్యములో విడువబడిన వారిని విడిపించుటకు శక్తిని ఉపయోగించగలరు.
కనుక దేవుని పరిశుద్ధులు తమ యొక్క ప్రాతినిధ్యమును పెంచుకొనుటకు, పరిశుద్ధాత్మ శక్తికి లోబడి అభివృద్ధి చెందుటకు కోరిక కలిగి యుందురు.
వారు తమ ప్రతినిధిని, బలంగా ఉండునట్లు, ఎల్లప్పుడు ప్రదర్శించునట్లు, ఎన్నడూ పూర్తి యయినట్లుగా ముగించుటకు ఆలోచన కలిగియుండరు.
కనుక వారు తమ ప్రాతినిధ్యమును, గోధుమల పొలములో గురుగులుగా నుండునట్లు, పచ్చికలో కలుపుమొక్కలుగా, బీడుభూమిలో ముళ్ళకంప వలెను, కోతకాలమున, వాటివాటి విలువను గమనించి కోసి పారవేయునట్లుగా వారు చేయుదురు.

దాని 8:7. నేను చూడగా ఆ మేకపోతు పొట్టేలును కలిసికొని, మిక్కిలి రౌద్రముగలదై దానిమీదికి వచ్చి, ఆ పొట్టేలును గెలిచి దాని రెండు కొమ్ములను పగులగొట్టెను. ఆ పొట్టేలు దాని నెదిరింపలేక పోయినందున, ఆ మేకపోతు దానిని నేలను పడవేసి త్రొక్కుచుండెను. దాని బలమును అణచి ఆ పొట్టేలును తప్పించుట ఎవరిచేతను కాకపోయెను.

ఆధ్యాత్మిక వివరణ :

వారి, వారి హృదయముల మీద ఏ మాత్రము ప్రభావములేని మాటలు మాటలాడువారు
వారి హృదయపు మార్పు లేనివారు,
వారి వాగ్దానపు మాటలు ఏమాత్రము ఎత్తిపట్టుకొనబడలేదు. అవి కనబడకుండా పోయినవిగా నున్నవి.

దేవుని సింహాసనము ముందు ఒక అబద్ధము పెట్టబడినట్లున్నది.

దాని 8:8. ఆ మేకపోతు అత్యధికముగా బలము చూపుచూ వచ్చెను. అది బహుగా పుష్టి నొందగా దాని పెద్దకొమ్ము విరిగెను. విరిగినదానికి బదులుగా నాలుగు ప్రసిద్ధములైన కొమ్ములు ఆకాశపు నలుదిక్కులకు నాలుగు పెరిగెను.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని సింహాసనము ఒక పరిశుద్ధ స్థలము.

ఆయన సింహాసనపుగది పరిశుద్ధ స్థలములకు పరిశుద్ధమైనది.

దానిలో పాపముండదు.

సాతాను దేవుని సంహాసనము ముందుంచబడినట్లుగా, అతడు ఇప్పుడు దేవునికి దూరముగా త్రోసివేయబడ్డాడు.

మనిషి, సాతానును అనుకరించునట్లుగా, అతడు ఆనందమయు గమ్యమును పోగొట్టుకొనును.

దాని 8:9. ఆ కొమ్ములలో ఒకదానిలో నుండి యొక చిన్న కొమ్ము మొలిచెను. అది దక్షిణముగాను, తూర్పుగాను, ఆనందదేశపు దిక్కుగాను అత్యధికముగా బలిసెను.

ఆధ్యాత్మిక వివరణ :

మనిషి యొక్క ఆనందమయ గమ్యము అనునది,

ఉండవలసిన ప్రదేశము.

కలలు నిజమయ్యే ప్రదేశము.

ఊహించిన ఊహలు తమ రాజ్యములో పండించే ప్రదేశము.

నక్షత్రముల సమూహములు ఉండునట్టి ప్రదేశము.

నూతనమైనట్టివి పుట్టునట్టి ఒక స్థలము.

ప్రాణములు భద్రంగా ఉండగల, సురక్షిత ప్రాంతము.

మనిషి యొక్క ఆనందమయ గమ్యము అనునది,

దేవునిచేత చేయబడినది.

ఆయన వచ్చునపుడు మనిషికి తన సంపదగా నివ్వబడే ఒక ప్రదేశమై యున్నది.

దాని 8:10. ఆకాశ సైన్యము నంటునంతగా పెరిగి నక్షత్రములలో కొన్నింటిని పడవేసి కాళ్ళ క్రింద అణగద్రొక్కుచుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

మరణము పిలిచినప్పుడు మనిషి ఏమీ ప్రశ్నించకుండా దానిని అంగీకరించాలి.

పరలోకపు పిలుపు దేవుని యొక్క ఇచ్ఛగా ప్రగహించనగును.

దేవుని కృపను త్రోసిపుచ్చువారికి శ్రమ,

ఇతరుల మీదికి పంపుటకు ప్రయత్నించువారికి శ్రమ,

తమ మీదికి తెచ్చుకొనువారికి శ్రమ,

తమ సంచులను నింపుకొనవలెనని తలంచువారికి శ్రమ.

దాని 8:11. ఆ సైన్యము యొక్క అధిపతికి విరోధిగా తన్ను హెచ్చించుకొని అనుదిన బల్యర్పణమును నిలిపివేసి ఆయన ఆలయమును పడద్రోసెను.

ఆధ్యాత్మిక వివరణ :

మనిషి యొక్క సంపద అనగా – మనిషి కష్టపడి పనిచేయగల స్థితి.

ఆతడు తన సమయమును ఎట్లు గడుపునో అనునది,

ఆతడు తన రోజులను ఎట్లు గడుపునో అనునది,

అతడు తనను ఎరిగినవారి మధ్య ఎట్లుండునది అనుదానిని సంపద అనవచ్చు.

మనిషి సంపద అనగా – అతని విజ్ఞానముతో కూడిన తెలివి.

అతడు కోరుచున్నది, అతని కోరికలకు అతడు ఇచ్చు జవాబుగా ప్రతిబింబించును.

ఆతడు ఖాయపరచునట్టి బాధ్యతలు,

ఆతడు ఇస్తానని చెప్పునట్టివి అన్నియు,

తాను చేసిన బాసలను అతడు గౌరవించే పద్ధతిని సంపద అనవచ్చును.

కాలానుగుణంగా తగ్గిపోయే విలువనుబట్టి వచ్చే ఆదాయమును సంపదగా చెప్పవచ్చును.

తనది కానిదానితో తన డబ్బు సంచిని నింపుకొనదలచినవాడు బుద్ధి హీనుడు.

దాని 8:12. అతిక్రమము జరిగినందున అనుదిన బలిని నిలుపుచేయుటకై యొక సేన అతని కియ్యబడెను. అతడు సత్యమును వ్యర్థపరచి ఇష్టానుసారముగా జరిగించుచూ అభివృద్ధి నొందెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఒక వ్యక్తి యొక్క ధనాగారము – తన దేవునితో అతడు వ్యవవహరించు తీరును ప్రతిఫలించును.

తన తండ్రియొక్క పనిపట్ల అతడు వ్యవహరించుటనుబట్టి యుండును.

ఒక వ్యక్తి యొక్క ధనాగారము – ఈ లోక దేవతలతో అతని ప్రవర్తననుబట్టి ప్రతిఫలించును.

ఒక వ్యక్తి యొక్క పరలోక సంబంధమైన ఆభరణములను బట్టి యుండును.

మనిషి యొక్క ధనాగారము – పరలోక ఆభరణములను, భూమి మీది ఆభరణములను సంపాదించుకొనుటను బట్టి యుండును.

మనిషి యొక్క ధనాగారము – ఆత్మ యొక్క ఆశనుబట్టి యుండును.

తన ఇష్టము ప్రకారము కోరుకొన్న విధంగా ఆఖరు రోజుల కొరకు జమ చేసికొన్న సంపాదనను బట్టి యుండును.

నా పరిశుద్ధుల ధనాగారము వలె నింపుకొనబడిన ధనాగారము గొప్పది.

అది వాడబారనిది, దానిని పొందడానికి ప్రయత్నించేవారికి సాధ్యముకానిది.

తెల్లని రాతిమీద వ్రాయబడిన ఒక క్రొత్త పేరును గూర్చిన జ్ఞానముగల వారితో వాదించుటకు సాధ్యముకానిది.

దాని 8:13. అప్పుడు పరిశుద్ధులలో ఒకడు మాటలాడగా వింటిని. అంతలో మాటలాడు చున్న ఆ పరిశుద్ధునితో మరియొక పరిశుద్ధుడు మాటలాడుచుండెను. ఏమనగా అనుదిన బలిని గూర్చియు, అతిక్రమము జరిపినందున సంభవించు నాశనకర మైన హేయ వస్తువును గూర్చియు, కలిగిన ఈ దర్శనము నెరవేరుటకు ఎన్నాళ్ళు పట్టుననియు, ఈ ఆలయస్థానమును, జనసమూహమును కాళ్ళక్రింద త్రొక్క బడుట ఎన్నాళ్ళు జరుగునో యనియు మాటలాడుకొనిరి.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక జ్ఞానులు, తమ పేరు ఆ తెల్లని రాతిమీద నుండునట్టు జాగ్రత్త పడుదురు.

ఎందుకనగా తిరగదోడుటకు వారికి తగిన కారణముండదు.

తుడిచివేయుటకు కారణము చూపరు.

వారు తమ స్థితిని పోగొట్టుకొనరు.

ఒక వాగ్దానమును, అబద్ధముగా మార్చుకొనరు.

దాని 8:14. అందుకతడు – రెండువే మూడువందల దినములమట్టుకే యని నాతో చెప్పెను. అప్పుడు ఆలయ పవిత్రతను గూర్చిన తీర్పు తీర్చబడును.

ఆధ్యాత్మిక వివరణ :

వారు మాట్లాడు దానినిబట్టి వారి మాటలు పరిశీలించబడును.

వారి మాటలు వెలువడును, వారి మాటలు మాసిపోవు

వారు చేసిన వాగ్దానముల కనుగుణంగా వారి భవిష్యత్తు ఉండును.

వారి కష్టమునకు తగినట్లుగా వారి బాధ్యత ఉండును.

వారి వాగ్దానమునకు తగినట్లు, దాని వెలకు తగిన విలువను కలిగి యుండును.

గౌరవించుటకు కావలసిన నియమ నిబంధనలను పాటించును.

జీవితపు కట్టుబాటను అనుసరించి నెరవేర్చుటకు కావలసిన జాగ్రత్తను వెంబడించును.

ఎందుకనగా జ్ఞానులు ప్రభువు యొక్క జీవ గ్రంథమును గ్రహింతురు.

మనిషి ఆవిధంగా చేసిన రికార్డులతో వారు గ్రహింతురు.

దాని 8:15. దానియేలను నేను, ఈ దర్శనమును చూసితిని. దానిని తెలిసికొనదగిన వివేకము పొందవలెనని యుండగా, మనుష్యుని రూపముగల యొకడు నా యెదుట నిలిచెను.

ఆధ్యాత్మిక వివరణ :

చీకటి అడవిలో, వెంబడింపదగిన మార్గములు లేవు.

ఆవైపు వచ్చిన ప్రతివారిని ముసురుకొను ముళ్ళున్నవి.

చేరినప్పుడు అడ్డంగానుండు ఒక హద్దును కలిగియున్నది.

దానియందు నిలిచియుండుటకు నిశ్చయత కలిగినవారికి సహాయపడునట్టి భద్రత కలిగియున్నది.

ఆ చీకటి అడవి ఉండటానికి తగిన మంచి స్థలము కాదు.

అవుసరమైనప్పుడు తిరుగాడుటకు తగిన స్థలము కాదు.

మనుష్యులు ఎరిగియున్న జంతువుల స్థావరము కాదు.

ఆ చీకటి అడవి ఎన్నడు వెలుగును చూడదు.

పట్టుకొనగలిగిన వ్రాతలు కలిగియున్నది.

లోపల ఉన్నప్పుడు ఇతరులకు తెలియని రక్షక కవచము కలదు.

తాను చెడుతో నిండియుండుటకు తగిన కారణము కలిగియున్నది.

మనుష్యుని భాషల్లో దానికి భిన్నమైన పేర్లు కలవు.

దాని 8:16. అంతట ఊలయి నదీతీరముల మధ్య నిలిచి పలుకుచున్న యొక మనుష్యుని స్వరము వింటిని. అది గబ్రీయేలూ, ఈ దర్శన భావమును ఈ మనుష్యునకు తెలియజేయమని చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

మనుష్యులు భాషలు దేవునితో సంబంధమును పెంచుకొనుటకు సహాయపడవలెను.

మనిషి యొక్క బలహీనతలను తగ్గించునవిగా ఉండవలెను

అవి అవగాహన కలిగించును. అది ఆత్మ యొక్క అంతరంగములో,

వినగలిగిన చెవులు కలవారికి,

చూడగలిగిన కన్నులు గలవారికి,

స్పర్శజ్ఞానము గల వారందరికి, అంతరంగంలో ప్రత్యేక అవగాహన కలిగినవారికి ఉపకరించును.

దాని 8:17. అప్పుడతడు నేను నిలుచున్న చోటునకు వచ్చెను. అతడు రాగానే నేను మహా భయమొంది సాష్టాంగపడితిని. అతడు – నరపుత్రుడా, ఈ దర్శనము అంత్యకాలమును గూర్చినదని తెలిసికొనుమనెను.

ఆధ్యాత్మిక వివరణ :

మనుష్యుని అంతరంగములోని జ్ఞానము ఎక్కువ విశాలత కలిగినది కాదు.

అది కేవలము ఈ లోకమునకు పరిమితమైనది.

దానికి అటు ఇటు పెరుగుటకు శక్తి చాలదు.

ఇతరులు చెప్పునది తేలికగా వినునది కాదు.

ఆతనిని మేలుకొలుపుటకు కానియెడల, మనుష్యుడు దానిని గ్రహించాలి.

మనిషి యొక్క అంతరంగపు ఆలోచన అనునది,
ఆతని మనసులో నుండి, ఆలోచనను విస్తృత పరచగలదు.
మనసులో ప్రవేశించుటకు హక్కు కలిగిన ఆలోచనను పొందగలదు.
మనిషి యొక్క అంతరంగపు ఆలోచన అనునది
ఆతనికి వెంటనే స్ఫురణకు వచ్చు టెలిఫోను వంటిది.
దూరమైన కొలది ఫేలవమగునది కాదు.
దానితో సంబంధము ఏర్పడగా ఆలస్యము చేయునది కాదు.
మనిషి యొక్క అంతరంగపు స్ఫురణ అనునది
రెండు వైపుల నడుచునట్టి సందేశము వంటిది.
నా అంతరంగములో గల భాషల వలన చురుకుదనము పొందునది,
దేవుని పరిశుద్ధులపట్ల నాకుగల ఆశ్చర్యకర పరిణామమును తెలుపునది.
ఈ బహుమానమును పూర్తిగా ఉపయోగించువారు దేవుని శబ్దమును విందురు.

దాని 8:18. అతడు నాతో మాటలాడుచుండగా నేను గాఢనిద్ర పొందినవాడనై నేలను సాష్టాంగపడితిని. గనుక అతడు నన్ను పట్టుకొని లేవనెత్తి నిలువబెట్టెను.

ఆధ్యాత్మిక వివరణ :

వినదలచిన వారికి, జ్ఞానముతో బోధనలు అర్థము చేసుకొనదలచినవారికి,
దేవునితో సన్నిహిత సంబంధమును కోరువారికిని, పూర్తిగా తెలియ పరచుటకు,
దేవుని స్వరము వినిపించబడుటకు సిద్ధముగా నున్నది.
ప్రతివాని పేరును దేవుని స్వరము ఎరుగును.
దేవునివైపుకు త్రిప్పబడిన హృదయముగలవారిని ఎరుగును.
దేవుని వాక్యమును అనుగ్రహించబడవలసిన అవుసరతనుబట్టి ఎరుగును.
దేవుని స్వరము,
మనము కోరకుండా కలుగజేసుకొనదు.
అన్ని నామములకును పైనున్న నామమును బట్టి ఇహలోకమును విడువనివారి వైపుకు ఆ స్వరము కలుగజేసుకొనదు.
తనను ఆహ్వానించలేదని ఎరిగి యుండుటచేత, కలుగజేసుకొనదు.
అందుచేత హృదయపు గదిలో ఆయన స్వరము వినబడుచున్నది.

ఇతరులకు ఎరుకపరచుటకు తగిన వాక్యము లేకుండా కలుగజేసుకొనదు.
మార్పును కోరుచున్న పద్ధతి లేనియెడల ఆ శబ్దము కలుగజేసికొనదు.
మనుష్యుని మాటలతో పూర్తిగా నింపబడిన చెవులు గలవానితో కలుగ జేసికొనదు.
వారి కన్నులు దర్శనములతో నింపబడినచో,
దేవుని చిత్తమునకు అంగీకారమైన నిశ్చయత అతనిలో లేనియెడల ఆ స్వరము కలుగజేసికొనదు.

దాని 8:19. మరియు అతడు - ఉగ్రత సమాప్తమైన కాలమందు, కలుగబోవునట్టి సంగతులు నీకు తెలియజేయుచున్నాను. ఏలయనగా అది నిర్ణయించిన అంత్యకాలమును గూర్చినది.

ఆధ్యాత్మిక వివరణ :

దేవునికి గల బాధ్యత మానవునికి తేలికగా నుండరాదు.
ఆయనకు గల బాధ్యత ఆయన బిడ్డల ప్రవర్తనను ఆవరించి యుండును.
ఆయన గొర్రెపిల్లల చుట్టూ ఆవరించి యుండును.
ఆయన గొర్రెల చుట్టూ ఆవరించి యుండును.
ఆయన యొక్క మంద చుట్టును ఆవరించి యుండును.
మనుష్యుడు వేయు తప్పటడుగుల మీదను,
జీవితపు మలుపులో తీసికొను తప్పు ఎంపికపట్లను,
సాతాను వలన కలుగు ఆటంకముతో పడిపోవు స్థితిమీదను ఆవరించి యుండును.
దేవుని యొక్క బాధ్యత ఆయన ప్రేమనుబట్టి, సంరక్షణనుబట్టి యుండును.
బాధ్యత కలిగియుండువారికి ఆయన తన మందను అప్పగించెను.
విచ్చలవిడిగా తిరుగుచున్న వారిలో కొందరిని ఆయన ప్రోగు చేయును.
కొంతమంది అటుల సమకూర్చబడుటకు ఇష్టపడనివారు విడిచిపెట్ట బడిరి.
కొంతమంది ఇతరుల గుంపులో దాగుకొని, ఇవ్వబడిన పిలుపుకు జవాబిచ్చుటలేదు.

దాని 8:20. నీవు చూచిన రెండు కొమ్ములు గల ఆ పొట్టేలున్నదే, అది మాదీయుల యొక్కయు, పారశీకుల యొక్కయు రాజులను సూచించుచున్నది.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

దానియేలు దర్శనములో కనబడిన పొట్టేలు ఈరోజులలో వేరొక విధముగా కనబడుచున్నది.

ఎందుకనగా క్రిందటిది పోయినది.

చరిత్రలో ఈనాడు కనబడుచున్నది అట్టోమన్ రాజ్యము,

ఇప్పుడు అది క్షీణదశలో నున్నది, పశ్చిమమునకు, ఉత్తరమునకు, దక్షిణమునకు త్రోయబడినది. ఏ రాజ్యము ఎదిరించి నిలబడలేదు.

ఆక్రమించకుండా ఎవ్వరును ఆపలేదు.

అతడు అధికారముయొక్క శిఖరమును చేరగా ఎవరును ఎదిరించలేక పోయిరి.

దిని 8:21. బొచ్చుగల ఆ మేకపోతు గ్రేకులరాజు. దాని రెండు కన్నుల మధ్యనున్న ఆ పెద్దకొమ్ము వారి మొదటి రాజును సూచించుచున్నది.

ఆధ్యాత్మిక వివరణ :

చరిత్రలో ఈనాడు ఆ మేకపోతు సంయుక్త రాజ్యము.

పశ్చిమము నుండి ముందుకు వస్తున్నది, దాని పాదములు భూమికి పైగా నున్నవి.

బ్రిటీషు సామ్రాజ్యములోనున్న అధికారపు స్థానమును కలిగియున్నది.

అందుచేత అతడు అట్టామన్‌ల రాజ్యము నెదిరించెను.

దానియొక్క రెండు అధికార పీఠములతో, కాన్‌స్టాంట్ నోపుల్ యొక్కయు, డమాస్కస్ యొక్కయు, దానితో ఎంతో గొప్ప బలములో, దాని మార్గములో నిలచి,

శక్తి వానిమీదికి కదలెను. దానియొక్క అధికారస్థావరమును పగులగొట్టెను.

అందుచేత అట్టామన్‌లు రక్షణ లేనివారైరి. వారి పాదముల క్రిందికి త్రోయబడి, త్రొక్కబడిరి.

ఒక్కరాత్రి కూడా కాపాడుటకు తగిన అవకాశము కనపడలేదు.

దాని 8:22. అది పెరిగిన పిమ్మట దానికి బదులుగా నాలుగు కొమ్ములు పుట్టినవి గదా. నలుగురు రాజులు ఆ జనములో నుండి పుట్టుదురు. గాని వారు అతనికున్న బలముగల వారుగా ఉండరు.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ బ్రిటీషు రాజ్యము, సూర్యుని క్రింద హెచ్చుగా పెరిగెను.

రెండు గొప్ప పోరాటముల వలన దాని యధికారము పోయెను.

కనుక ఆస్ట్రేలియా, ఇండియా, దక్షిణ ఆఫ్రికా, సిరియా అనునవి, ఆ బానిసత్వము నుండి స్వాతంత్ర్యము నొందినవి. అవి నాలుగు దిక్కుల నుండి అట్టి ప్రయోజనము పొందినవి.

కనుక అట్టామన్‌ల రాజ్యభాగమైన సిరియా, ఆనాడు ముక్కలుగా చేయబడినది.

దానినుండి ఒక చిన్న కొమ్ము మొలిచినది.

అది తన సామర్థ్యమును బట్టి, దక్షిణమునకు, తూర్పుకు, మరియు పరిశుద్ధ భాగముల వైపుకు పెరిగెను.

దాని 8:23. వారి ప్రభుత్వము యొక్క అంతములో వారి యతిక్రమములు సంపూర్తి యగుచుండగా, క్రూరముఖముగల వాడును, యుక్తిగలవాడునై యుండి ఉపాయము తెలిసికొను ఒక రాజు పుట్టును.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడతడు, ఒక రోజులో సృజింపబడిన దానిని సిరియా ఎదిరించెను.
పరిశుద్ధ భూమిని, మోసపు ఆత్మగలవాడై
నాశనముచేత ఉద్భవించిన ఆత్మతో,
ఒక ఆత్మ యొక్క వివాదము గల అంతరంగముతో పోరాడెను.

దాని 8:24. అతడు గెలుచునుగాని తన స్వబలము వలన గెలువడు; ఆశ్చర్యముగా శత్రువుల నాశనము చేయుట యందు అభివృద్ధి పొందుచూ, ఇష్టమైనట్టుగా జరిగించుచు, బలవంతులను అనగా పరిశుద్ధ జనమును నశింపజేయును.

ఆధ్యాత్మిక వివరణ :

గనుక అతడు తన సైన్యముతో పడగొట్టెను.
కొందరిని అనగా దేవుని కిష్టులైనవారిని,
దేవుని వాగ్దానము కలిగినవారిని,
వాగ్దాన భూమిమీద వారిని త్రొక్కివేయుట కుపక్రమించెను.
గాని దేవుని ఆలయములు వారి దృష్టికి కనిపించకుండా దాచబడెను.

దాని 8:25. మరియు అతడు ఉపాయము కలిగినవాడై మోసము చేసి తనకు లాభము తెచ్చుకొనెను. అతడు అతిశయపడి తన్నుతాను హెచ్చించుకొనును. క్షేమముగా నున్న కాలమందు అనేకులను సంహరించును. అతడు రాజాధిరాజుతో యుద్ధము చేయునుగాని కడపట అతని బలము దైవాధీనమువలన కొట్టివేయబడును.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు సిరియా అధిపతి ప్రజల ముందు తనను తాను హెచ్చించుకొనెను.

ఎందుకనగా అతడు అబద్ధపు ప్రవక్తను తప్పుడు ప్రార్థన నేర్పిన వానిని వెంబడించెను.

మహాఘనుడైన దేవుని యొక్క గుడారములను పడగొట్టెను.

అతడు సత్యమును విడిచిపెట్టెను.

అబద్ధములకు లోబడిపోయెను. అయినను తన మార్గములో అతడు వర్థిల్లెను.

దాని 8:26. ఆ దినములను గూర్చిన దర్శనమును వివరించియున్నాను. అది వాస్తవము. అది అనేక దినములు జరిగిన పిమ్మట నెరవేరును. నీవైతే ఈ దర్శనము వెల్లడి చేయకుమనెను.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు దానియేలు ఒక పరిశుద్ధుడు మాట్లాడుటయు మరియు యొకడు ఆ మాటలాడుతున్న వానితో అంటున్నాడు. "నిత్యము చేయుచున్న అర్పణలు మరియు అతడు పాదముల క్రింద త్రొక్కబడుటయు, అతనికి పవిత్రస్థానము ఇవ్వబడుటయు ఎప్పుడు జరుగును ?" అప్పుడు ఆతడు నాతో ఈలాగు చెప్పెను. "రెండువేల మూడువందల రోజలు వరకు నుండును మరియు ఆ స్థానము శుద్ధి చేయబడును."

యుద్ధ దినముల నుండి, తిరిగి స్థాపించు దినము వచ్చెను.

నా జనము యొక్క పునర్జననపు దానము, వాగ్దాన దేశములో నుండెను.

కనుక ఆస్థావరము శుద్ధి చేయబడినది.

నా ప్రజలైన ఇశ్రాయేలీయులు అచ్చట ప్రోగగుట చూశాము.

కనుక మానవ యుగములలో దేవుని చిత్తము పరిపూర్ణమాయెను.

దాని 8:27. నేను మూర్ఛిల్లి కొన్నాళ్ళు వ్యాధిగ్రస్థుడనై యుంటిని. పిమ్మట నేను కుదురైన, రాజు కొరకు చేయవలసిన పని చేయుచు వచ్చితిని. ఈ దర్శనమును గూర్చి విస్మయము గలవాడనైతిని గాని దాని సంగతి తెలుపగల వాడెవ్వడును లేకపోయెను.

ఆత్మీయ విశ్లేషణ :

కనుక దానియేలు దర్శనము అనగా ఈ చివరి దినములను గూర్చిన దర్శనము, ఈనాటి సత్యముతో నా ప్రజల ముందుకు వచ్చినది.

దానియేలు దర్శనము బయలుపరచబడినది.

భవిష్యత్తుకు సంబంధించినదిగాను,

తమ ముందుకు తేబడునది గాను, ప్రజలందరికి,

దేశములకు, భూమి మీద నుండు భాషలు మాట్లాడు వారందరి ముందుకు తీసుకొని రాబడినది.

కనుక దానియేలుకు కలిగిన దర్శనము, దేవుడు గతకాలము నుండి ఇప్పటి వరకు ప్రేమ కలిగి మాట్లాడుచున్న దాని యొక్క ముద్రిత సమాచారమునై యున్నది.

కాగా ప్రేమామయుడైన దేవుడు,
ఆయన యొక్క ఆలోచన
ఆయన తన పనులను పూర్తిచేయగల శక్తి యొక్క వాస్తవ శక్తిని
ఆయన యొక్క నిజమైన అస్థిత్వమును
ఆయన శక్తిని,
ఆయన యున్నాడను సత్యమును,
మనిషి యొక్క గమ్యము యొక్క వాస్తవికతను,
మనిషికి తెలియజేయుచున్నాడు.

నా పరిశుద్ధాత్మ నుండి కలుగు భాషలను మాట్లాడగల దీవెనను పొంద గలవాడు తెలివైనవాడు.

తన జీవితమును ఒక పరిణతి నిరూపించుకొన్నవాడు,
క్రింది స్థితితో సరిపెట్టుకొనని వాడును తెలివైనవాడు.

# ఆధ్యాత్మిక విశ్లేషణ : దానియేలు 9వ అధ్యాయము

దాని 9:1. మాదీయుడగు అహష్వేరోషు యొక్క కుమారుడైన దర్యావేషు కల్దీయులపైన రాజాయెను. ఆతని ఏలుబడిలో మొదటి సంవత్సరమందు –

ఆధ్యాత్మిక వివరణ :

ఘనుడైన దేవుని సన్నిధిలో, దానియేలు తన ప్రార్థనలు ప్రారంభించెను.

దాని 9:2. అతని యేలుబడిలో మొదటి సంవత్సరమందు దానియేలను నేను యెహోవా తన ప్రవక్తయగు యిర్మీయాకు సెలవిచ్చి తెలియజేసినట్టు యెరూషలేము పాడుగా ఉండవలసిన డెబ్బది సంవత్సరములు సంపూర్తి యౌచున్నవని గ్రంథముల వలన ఎరిగెను.

దాని 9:3. అంతట నేను గోనెపట్ట కట్టుకొని ధూళి తలపైన వేసికొని ఉపవాసముండి, ప్రార్థన విజ్ఞాపనలు చేయుటకై ప్రభువగు దేవుని యెదుట నా మనస్సును నిబ్బరము చేసుకొంటిని.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

దానియేలు తన జనుల యొక్క ఆచారమును జరిగించెను. అతడు ప్రభువు సన్నిధిలో తనను తాను తగ్గించుకొనుటకు సిద్ధపడెను.

దాని 9:4. నేను నా దేవుడైన యెహోవా యెదుట ప్రార్థన చేసి యొప్పుకొన్నదేమనగా – ప్రభువా, మాహాత్మ్యము గలిగిన భీకరుడగు దేవా, నీ ఆజ్ఞలను అనుసరించి నడుచువారి యెడల నీ నిబంధనను నీ కృపను జ్ఞాపకము చేయువాడా

ఆధ్యాత్మిక వివరరణ :

దేవుని ధర్మశాస్త్రానుసారము దానియేలు తన విజ్ఞాపన ప్రారంభించెను.

దాని 9:5. మేమైతే నీ దాసులగు ప్రవక్తలు నీ నామమునుబట్టి మా రాజులకును, మా యధిపతులకును, మా పితరులకును, యూదయ దేశ జనులందరికిని చెప్పిన మాటలను ఆలకింపక

ఆధ్యాత్మిక విశ్లేషణ :

దానియేలు దేవుని యెదుట, తన జనుల యొక్క పాపపు స్థితిని గూర్చిన జ్ఞానముతో ఒప్పుకొనెను.

దాని 9:6. నీ ఆజ్ఞలను, నీ విధులను అనుసరించుట మాని, పాపులమును, దుష్టులమునై చెడునడతనయందు ప్రవర్తించుచు తిరుగబాటు చేసినవారము.

దాని 9:7. ప్రభువా, నీవే నీతిమంతుడవు. మేమైతే సిగ్గుచేత ముఖ వికారమైన వారము. మేము నీమీద తిరుగబాటు చేసితిమి. దానినిబట్టి నీవు సకల దేశములకు మమ్మును తరిమితివి. యెరూషలేములోను, యూదయ దేశములోను నివసించుచు, స్వదేశవాసులుగా ఉన్నట్టియు, పరదేశ వాసులుగా ఉన్నట్టియు ఇశ్రాయేలీయు లందరికిని, మాకును ఈ దినమున సిగ్గే తగియున్నది.

దాని 9:8. ప్రభువా, నీకు విరోధముగా పాపము చేసినందున మాకును, మా రాజులకును, మా యధిపతులకును, మా పితరులకును ముఖము చిన్నబోవునట్లుగా సిగ్గే తగియున్నది.

దాని 9:9. మేము మా దేవుడైన యెహోవాకు విరోధముగా తిరుగుబాటు చేసితిమి. అయితే ఆయన కృపాక్షమాపణలుగల దేవుడై యున్నాడు.

ఆధ్యాత్మిక వివరణ :

దానియేలు ప్రార్థిస్తున్నాడు.

ధర్మశాస్త్రము నుండి తన ప్రజలకు కనికరము కోరుచున్నాడు.

తన ప్రజలను క్షమించవలెనని దేవునికి మొర పెడుతున్నాడు.

ఈనాటి పరిశుద్ధ పట్టణమైన యెరూషలేము యొక్క ప్రస్తుత స్థితిని బట్టి దేవునికి మొర పెట్టుతున్నాడు.

దాని 9:10. ఆయన తన దాసులగు ప్రవక్తల ద్వారా మాకు ఆజ్ఞలు ఇచ్చి వాటిని అనుసరించి నడచుకొనవలెనని సెలవిచ్చెను. గాని మేము మా దేవుడైన యెహోవా మాట వినకపోతిమి.

దాని 9:11. ఇశ్రాయేలీయు లందరు నీ ధర్మశాస్త్రము నతిక్రమించి నీ మాట వినక తిరుగబాటు చేసిరి. మేము పాపము చేసితిమి గనుక – నేను శపించెదనని నీవు నీ దాసుడగు మోషే ధర్మశాస్త్రమందు ప్రమాణము చేసియున్నట్లు ఆ శాపమును మా మీద కుమ్మరించితివి.

దాని 9:12. యెరూషలేములో జరిగిన కీడు మరి ఏ దేశములోను జరుగలేదు. ఆయన మా మీదికిని, మాకు ఏలికలుగా ఉండు మా న్యాయాధిపతుల మీదికిని, ఇంత గొప్ప కీడు రప్పించి తాను చెప్పిన మాటలు నెరవేర్చెను.

దాని 9:13. మోషే ధర్మశాస్త్రమందు వ్రాసిన కీడంతయు మాకు సంభవించినను, మేము మా చెడు నడవడి మానకపోతిమి. సత్యమును అనుసరించి బుద్ధి తెచ్చుకొనునట్లు మా దేవుడైన యెహోవాను సమాధాన పరచుకొనకపోతిమి.

దాని 9:14. మేము మా దేవుడైన యెహోవా మాట వినలేదు. గనుక ఆయన తన సమస్త కార్యముల విషయమై న్యాయస్థుడైయుండి సమయము కనిపెట్టి ఈ కీడు మా మీదికి రాజేసెను.

దాని 9:15. ప్రభువా, మా దేవా, నీవు నీ బాహుబలము వలన నీ జనమును ఐగుప్తులో నుండి రప్పించుట వలన, ఇప్పటి వరకు నీ నామమునకు ఘనత తెచ్చుకొంటివి. మేమైతే పాపము చేసి చెడు నడతలు నడిచినవారము.

దాని 9:16. మా పాపములను బట్టియునూ, పితరుల దోషములను బట్టియు, యెరూషలేము, నీ జనుల చుట్టునున్న, సకల ప్రజల యెదుట నిందాస్పద మైనది. యెరూషలేము నీకు ప్రతిష్ఠితమైన పర్వతము. ఆ పట్టణము మీదికి వచ్చిన నీ కోపమును, నీ రౌద్రమును, తొలగనిమ్మని నీ నీతి కార్యములన్నిటిని బట్టి విజ్ఞాపనము చేసికొనుచున్నాను.

దాని 9:17. ఇప్పుడైతే, మా దేవా, దీనినిబట్టి సదా నీ దాసుడు చేయు ప్రార్థనలను, విజ్ఞాపనలను ఆలకించి ప్రభువు చిత్తానుసారముగా శిథిలమైపోయిన నీ పరిశుద్ధ స్థలము మీదికి నీ ముఖ ప్రకాశము రానిమ్ము.

దాని 9:18. నీ గొప్ప కనికరములను బట్టియే మేము నిన్ను ప్రార్థించుచున్నాము. గాని మా స్వనీతి కార్యములను బట్టి నీ సన్నిధిని నిలువబడి ప్రార్థించుట లేదు. మా దేవా, చెవి యొగ్గి ఆలకింపుము. నీ కన్నులు తెరచి నీ పేరు పెట్టబడిన యీ పట్టణము మీదికి వచ్చిన నాశనమును, నీ పేరు పెట్టబడిన యీ పట్టణమును దృష్టించి చూడుము.

దాని 9:19. ప్రభువా ఆలకింపుము. ప్రభువా క్షమింపుము. ప్రభువా ఆలస్యము చేయక చెవియొగ్గి నా మనవి చిత్తగింపుము. నా దేవా, ఈ పట్టణమును, ఈ జనమును నీ పేరు పెట్టబడినవే. నీ ఘనతనుబట్టియే నా ప్రార్థన వినమని వేడుకొంటిని.

దాని 9:20. నేను ఇంక పలుకుచు ప్రార్థన చేయు, పవిత్ర పర్వతము కొరకు నా దేవుడైన యెహోవా యెదుట నా పాపమును, నా జనము యొక్క పాపమును ఒప్పుకొనుచు, నా దేవుని విజ్ఞాపన చేయుచుంటిని.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు దానియేలు తన దేవుని సన్నిధిలో ఏవిధంగా ప్రార్థించాడో, ఏవిధంగా ఒప్పుకోలు చేశాడో వర్ణిస్తున్నాడు.

దాని 9:21. నేను ఈ లాగున మాటలాడుచూ ప్రార్థన చేయుచుండగా, మొదట నేను దర్శనమందు చూచిన అతి ప్రకాశమానుడైన గాబ్రియేలు అను ఆ మనుష్యుడు సాయంత్రపు బలి అర్పించు సమయమున నాకు కనబడి నన్ను ముట్టెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ దినాంతమున గాబ్రియేలు అను మనుష్యుడు అనగా దానియేలు ఇంతపూర్వము దర్శనములో చూచిన ఆ మనుష్యుడు బలంగా ఎగురుచూ అతనిని చేరెను.

దాని 9:22. అతడు నాతో మాటలాడి ఆ సంగతి నాకు తెలియజేసి ఇట్లనెను – దానియేలూ, నీవు గ్రహింప శక్తి ఇచ్చుటకు నేను వచ్చితినని చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

తాను దర్శనములో కన్పించుటకు కారణము తెలిపెను. అతనికి గ్రహించగల నేర్పు నిచ్చుటకు వచ్చితినని చెప్పెను.

దాని 9:23. నీవు బహు ప్రియుడవు గనుక నీవు విజ్ఞాపన చేయ నారంభించినపుడు

ఈ సంగతిని నీకు చెప్పుటకు వెళ్ళవలెనని ఆజ్ఞ బయలుదేరెను. కావున ఈ సంగతి తెలిసికొని నీకు కలిగిన దర్శన భావమును గ్రహించుము.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

దాపరికము లేకుండా నుండు దేవుని గూర్చి

దావీదు యొక్క విజ్ఞాపనలకు వెంటనే జవాబిచ్చునట్టి స్థితిని గూర్చి గాబ్రియేలు ఖాయంగా తెలియపరచెను. ఎందుకనగా ఆయన ఎంతో ప్రేమగలవాడు.

ఆ దర్శనమును అర్థము చేసికొనుటకు,

ఆ విషయము లోతుగా తెలిసికొనుటకు దానియేలుకు చెప్పుటకు గాబ్రియేలు వచ్చెను.

దాని 9:24. తిరుగుబాటును మాన్పుటకు, పాపమును నివారణ చేయుటకును, దోషము నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకుని, యుగాంతము వరకుండునట్టి నీతిని బయలుపరచుటకును, దర్శనమును, ప్రవచనమును ముద్రించుటకును అతి పరిశుద్ధ స్థలమును అభిషేకించుటకు, నీ జనమునకును, నీ పరిశుద్ధ పట్టణమున కును డెబ్బది వారములు విధింపబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

యేసు ప్రభువగు నేను, ఈ కాలములో మాటలాడుచున్నాను.

మనుష్యుని క్షేమము కొరకు, నా పరిశుద్ధుల క్షేమము కొరకు,
ముందుకు సాగిపోవుచున్నవారి క్షేమము కొరకు,
ఖచ్చితంగా వెంబడిస్తున్నవారి కొరకును,
నా వాక్యము గ్రహించినవారి క్షేమము కొరకును,
మనుష్యుని యొక్క అవగాహన కలిగియున్నట్టి, లేక లేనట్టివారి కొరకును మాట్లాడుచున్నాను.

ఎందుకనగా గాబ్రియేలు దానియేలుకు చెప్పబడినట్లు మాట్లాడెను.
విషయము లిఖింపబడినట్లుగా,
ఆ కాలమునకు చెప్పబడిన విధంగా,
ఇంకను జరుగవలసిన భవిష్యత్ కాలమునకు తగినట్టుగా మాట్లాడెను.
తత్సంబంధమైన రోజులకు,
ఈనాడు అని చెప్పబడిన దానికి అనుగుణంగా,
మనుష్యునికి అర్థంకాని స్థితిలోకాక,
ఎందుకనగా, మనుష్యుని సందిగ్ధత నన్ను గూర్చి కాదు గనుక.
మనుష్యుని సందిగ్ధత బలంగా లేచుచున్నది.
మనుష్యుని విరోధియైన వానిద్వారా అది తెలియజేయబడినది.
కనుక మనుష్యుని యొక్క అభిప్రాయముల ఉపన్యాసములు,
కాగితము మీద పెట్టబడినవి తప్ప మిగిలినవి ఎందుకు పనికిరావు.

దాని 9:25. యెరూషలేమును మరల కట్టించవచ్చునని ఆజ్ఞ బయలుదేరిన సమయము మొదలుకొని అభిషిక్తుడగు అధిపతి వచ్చువరకు ఏడువారములు పట్టునని స్పష్టముగా గ్రహించుము. అరువది రెండు వారములు తొందరగల సమయము లందు పట్టణపు రాచవీధులును కందకములును మరల కట్టబడును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక సంబంధిత కాలము మరొక వైపున పూర్తియైనది. మనుష్యుల రాకపోకలకు సంబంధించి యుండక, వారిమీద ప్రభావము చూపక, వారిని అజమాయిషీ చేయకనే సాగిపోయెను.

కనుక సంబంధిత రోజులు, ఆ కాలము సీపించుటను చూపుచున్నది. మరోవైపున చరిత్ర పుటలలో కాలము జరుగుచుండెను.

దాని 9:26. ఆ అరువది రెండు వారములు జరిగిన పిమ్మట ఏమియు లేకుండ అభిషిక్తుడు నిర్మూలము చేయబడును. వచ్చునట్టి రాజు యొక్క ప్రజలు పవిత్ర పట్టణమును పరిశుద్ధ ఆలయమును నశింపజేయుదురు. కాని అంతము హఠాత్తుగా వచ్చును. మరియు యుద్ధ కాలాంతమునకు నాశనము జరుగనని నిర్ణయింపబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

మనిషికి వయసు మీరిన కొలది, అతడు దేవునితో సంబంధములు పెంపొందించుకొను కొలది, మనిషి కండ్ల ముందు ఆయన సిలువను భరించుటతో ఇది కూడా జరిగిపోయినది.

దాని 9:27. అతడు ఒక వారము వరకు అనేకులకు నిబంధనను స్థిరపరచును. అర్ధ వారమునకు బలిని నైవేద్యమును నిలిపివేయును. హేయమైనది నిలుచువరకు నాశనము చేయువాడు వచ్చును. నాశనము చేయువానికి రావలెనని నిర్ణయించిన నాశనము ముగించు వరకు ఈలాగున జరుగును.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఇది ఇంకను జరగవలసి యున్నది.<br>
ఆ నల్లని రాజకుమారుడు ఇంకను ప్రవేశించవలయును<br>
తన కొరకు ప్రత్యేకించబడిన స్థానమునకు ప్రవేశించాలి.

ఇది వ్యతిరేకించబడలేదు, అది ఆలస్యము కాదు, ముందు చెప్పబడిన విధముగా వచ్చును. భూమి మీద అగ్ని వర్షము కరిపింపబడక ముందుగానే చేరును.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - దానియేలు 10వ అధ్యాయము

దాని 10:1. పారశీక రాజగు కోరెషు పరిపాలన కాలంలో, మూడవ సంవత్సరమున బెల్లెషాజరు అను దానియేలుకు ఒక సంగతి బయలుపరచబడెను; గొప్ప యుద్ధము జరుగునన్న ఆ సంగతి నిజమే; దానియేలు దాని గ్రహించెను. అది దర్శనము వలన ఆతనికి తెలిసినదాయెను.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు దానియేలుకు ఒక సందేశము అందినది. సత్యమునకు సంబంధించి, ఎంతో కాలమునకు సంబంధించిన, అతని అర్థమైనట్టి, ఒక దర్శనభావము కలిగినట్టి ఒక సందేశము వచ్చెను.

దాని 10:2. ఆ దినముల యందు దానియేలను నేను మూడు వారములు దుఃఖప్రాప్తుడ నైతిని.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ సమయమున యెరూషలేము పట్టణము యొక్క పరిస్థితినిబట్టి మూడువారములు అనగా 21 దినములు ఏడ్చుచుండెను.

దాని 10:3. మూడు వారములు గడచువరకు నేను సంతోషముగా భోజనము చేయలేక యుంటిని. మాంసముగాని, ద్రాక్షారసముగాని నోటిలోనికి రాలేదు. స్నానాభిషేకములు చేసికొనలేదు.

ఆధ్యాత్మిక వివరణ :

అతనికి ఇష్టమైన ఆహారమునుగానీ, మాంసముగాని, ద్రాక్షారసముగానీ, సువాసనగల కమ్మని నూనెనైనను తీసికొనక 21 దినములు గడచువరకు అట్లే యుండెను.

దాని 10:4. మొదటి నెల ఇరువది నాలుగవ తేదీ నేను హిద్దెకలను గొప్ప నది తీరమున ఉంటిని.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక దానియేలు సిద్ధపరచబడి, సక్రమంగా ఉంచబడి ఘనుడైన ప్రభువు ముందు నిలబడెను.

దాని 10:5. నేను కన్నులెత్తి చూడగా నారబట్టలు ధరించిన యొకడు కనబడెను. అతడు నడుమున మేలిమి బంగారు నడికట్టు కట్టుకొని యుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

దానియేలు తలయెత్తి చూడగా తెల్లని వస్త్రముల ధరించియున్న ఒక వ్యక్తి, తన నడుముకు మేలిమి బంగారు దట్టీ కట్టుకొనిన వ్యక్తి కనబడెను.

దాని 10:6. అతని శరీరము రక్తవర్ణపు రాతివంటిది. అతని ముఖము మెరుపువలె నుండెను. అతని కన్నులు జ్వాలామయమైన దీపములను, అతని భుజములును పాదములును తళతళలాడు ఇత్తడిని పోలియుండెను. ఆతని మాటల ధ్వని నరసమూహపు కంఠధ్వనివలె ఉండెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆతని శరీరము నూతనముగా ప్రారంభించబడిన సాక్ష్యములకు తగిన **రంగు గలది, ఆతని ముఖము ఊహించలేనంత ప్రకాశవంతము, ఆత్మీయ అగ్ని నుండి వచ్చు మంటవలె ఆతని కన్నుల వెలుగున్నది.

బలంగా ఉండి నిలుదగిన శక్తిని చూపగల ఇత్తడిరంగులో ఆతని చేతులు పాదములు నున్నవి.

ఆతని మాటలు - నీతిమంతుల అంగీకార పటిష్ఠతను,
అనేకమంది యొక్క శక్తిని,
జయించువాని శక్తివంటి శక్తిని కలిగి యున్నవి.

దాని 10:7. దానియేలను నాకు ఈ దర్శనము కలుగగా నాతో కూడ నున్న మనుష్యులు దానిని చూడలేదు గాని మిగుల భయభ్రాంతులై దగుకొనవలెనని పారిపోయిరి.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ దర్శనము నొద్ద దానియేలు ఒక్కడు మాత్రమే యుండెను. ఆయన సహచరులు ఎంతో భయపడిరి. అందుచేత వారు దాగుకొనుటకు పోయిరి. దేవుడు కలుగజేసుకొనిన ఆ విషయమునకు తాము సాక్ష్యులుగా నుండదలచ లేదు.

దాని 10:8. నేను ఒంటినై ఈ గొప్ప దర్శనమును చూచితిని. చూచినందున నాలో బలమేమియు లేకపోయెను. నా సొగసు వికారమాయెను, బలము నాయందు నిలువలేదు.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ ఘనమైన దర్శనములో -
దానియేలు ఒంటరిగా నుండినందున, ఆతని శక్తి విడిచిపోయెను.
ఆతని బలము నిర్జీవమాయెను.
ఆతడు నిలువగల శక్తిని నిలుపుకొనలేదు.

దాని 10:9. నేను అతని మాటలు వింటిని. అతని మాటలు విని నేను నేలను సాష్టాంగపడి గాఢ నిద్ర నొందినవాడనైతిని.

ఆధ్యాత్మిక వివరణ :

దానియేలు పరిశుద్ధాత్మ సన్నిధిలో అభిషేకము నొంది, నేలకు తలను దించినవాడై ఆ మాటలను వినెను.

దాని 10:10. అప్పు డొకడు చేతితో నన్ను ముట్టి నా మోకాళ్ళను, అరచేతులను నేలమోపి నన్ను నిలబెట్టి,

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు దానియేలును ఒక చేయి అంటుకొనెను.

ఆ చేయి అతని మోకాళ్ళను కదిలించెను.

అంతేకాక ఆతని చేతులను కూడా కదిలింంచెను.

దాని 10:11. దానియేలూ, నీవు బహు ప్రియుడవు గనుక నేను నీయొద్దకు పంపబడితిని. నీవు లేచి నిలబడి నేను నీతో చెప్పు మాటలు తెలిసికొనుమనెను. అతడీలాగు మాటలు నాతో చెప్పగానే నేను వణుకుచు నిలువబడితిని.

ఆధ్యాత్మిక వివరణ :

ఆతడు ఎంతో ప్రేమింపబడినవాడని ఆతనిని హెచ్చించుచూ మాటలాడు చుండగా దానియేలు వణుకుచుండెను. ఆతనికి చెప్పబడిన మాటలను దానియేలు అర్థము చేసుకొనాలి. ఆయన యొద్దకు పంపబడిన వానిముందు సరిగా నిలబడాలి.

దాని 10:12. అప్పుడతడు దారియేలూ, భయపడకుము. నీవు తెలిసికొనవలెనని నీ మనస్సును అప్పగించి, దేవుని యెదుట నిన్ను తగ్గించుకొనిన ఆ మొదటి దినము మొదలుకొని నీవు చెప్పిన మాటలు వినబడినవి కనుక నీ మాటలనుబట్టి నేను వచ్చితిని.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక దర్శనములో నున్నవాడు దానియేలును భయపడవద్దని చెప్పి,

తాను తన దేవుని ముందు ఆతని అణుకువను, విధేయతను తా నర్థం చేసికొన్నాని,

కావున ఆతని మాటలు వినబడినవని, అందుచేతనే తాను వారి యొద్దకు వచ్చితినని చెప్పెను.

దాని 10:13. పారశీకుల రాజ్యాధిపతి ఇరువదియొక్క దినములు నన్ను ఎదిరించెను. ఇంక పారశీక రాజుల సముఖమున నేను నిలుచుండగా ప్రధానాధిపతులలో మిఖాయేలను ఒకడు నాకు సహాయము చేయ వచ్చెను.

ఆధ్యాత్మిక వివరణ :

కానీ చీకటి రాజొకడు ఈ దూతను, అనగా పరిశుద్ధాత్మ పూర్ణుడైన ప్రభువు దూతను ఆలస్యమగునట్లు చేసెను.

అనగా మూడు వారములు అనగా 21 దినములు ఆలస్యమాయెను.

మరియు ప్రధాన దూతయగు మిఖాయేలు సహాయపడుటకు వచ్చెను.
ఆ ప్రధాన దూత ప్రార్థనల చేత ఆవరింపబడక,
చీకటి శక్తుల చేత చుట్టబడి, నిస్సహాయస్థితిలో నుండెను.

దాని 10:14. ఈ దర్శనపు సంగతి ఇంక అనేక దినవుల వరకు జరుగదు. అయితే దినముల అంతమందు, నీ జనమునకు సంభవింపబోవు ఈ సంగతిని నీకు తెలియజేయ వచ్చితినని అతడు నాతో చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆతని అవగాహనను స్థిరపరచుటకు తాను వచ్చితినని, తనప్రజల మీది ఈ చివరి కాలంలో పడనున్న దానిని గూర్చి వివరించుటకు దానియేలు సమయము నుండి చాలా రాజుల తరువాత వచ్చెడి వషయములను ఇప్పుడు చూపుచున్న దర్శనములోని వషయములను గూర్చియు, ఈనాటికాలంలో దేవుని పరిశుద్ధులను చుట్టుకొనుచున్న వన్నింటిని గూర్చి చెప్పుటకు వచ్చితినని ఆ ప్రభువు దూత తెలిపెను.

దాని 10:15. అతడీ మాటలు నాతో చెప్పగానే నా ముఖము నేలను వంచుకొని మౌని నైతిని.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ మాటలు వినిన దానియేలు తన ముఖము క్రిందికి దించుకొని మాటలాడలేని వాడాయెను.

దాని 10:16.అప్పుడు నరస్వరూపియగు నింకొకడు నా పెదవులను ముట్టగా నేను నోరు తెరిచి నా యెదుట నిలిచియున్న వానితో ఇట్లంటిని – నా యేలినవాడా, ఈదర్శనము వలన నాకు వేదన కలిగినందున నా బలము తొలగిపోయెను.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు వేగిరంగా పరిశుద్ధాత్మ వంటి రూపముగల ఒకడు దానియేలు పెదవులను ముట్టెను. అప్పుడతడుతిరిగిమాట్లాడగల శక్తి నొందెను. అందుచేత తన యెదుట నిలిచియున్న ప్రభువు నొద్ద ఒప్పుకొని, అది కేవలము దర్శనము వలన కలిగినదని, ఆతని విచారము అతనిని బలంగా ఆవహించుకొనగా, అతడు తిరిగి శక్తి నొందలేదు.

దాని 10:17. నా ప్రభువు యొక్క దాసుడైన ఇతడు ఏలాగు మాట్లాడును ? నా బలము తొలగిపోయెను. ఊపిరి విడువలేక యున్నానని చెప్పగా –

దాని 10:18. ఆతడు మరల నన్ను ముట్టి నన్ను బలపరచి – నీవు బహుప్రియుడవు.

దాని 10:19. భయపడకుము. నీకు శుభమగును గాక. ధైర్యమును తెచ్చుకొమ్ము, ధైర్యము తెచ్చుకొమ్మని నాతో చెప్పెను. అతడు నాతో ఇట్లనగా నేను ధైర్యము

తెచ్చుకొని – నీవు నన్ను ధైర్యపరచితివి గనుక నా యేలినవాడవైన నీవు ఆజ్ఞ ఇమ్మని చెప్పితిని.

దాని 10:20. అతడు నేనెందుకు నీయొద్దకు వచ్చితినో అది నీకు తెలిసినది గదా! నేను పారశీకుడగు అధిపతితో యుద్ధము చేయుటకు మరల పోయెదను. నేను బయలుదేరుచుండగానే గ్రేకీయుల దేశము యొక్క అధిపతి వచ్చును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

దానియేలు శక్తిపరుడైన పిమ్మట, ఆ దర్శనములోని వాస్తవ పరిస్థితి కారణము తెలియునా అని అడిగెను. అప్పుడు ఆస్థితిలో నున్న ఆ వ్యక్తి, చీకటికి అధికారియైన వానితో తిరిగి యుద్ధము ప్రారంభింప నెంచెను.

అతడు వెళిన తరువాత, ఆ వివాదములో పాల్గొనుటకు మరియొక చీకటి శక్తి వచ్చునట్లుగుపడెను.

దాని 10:21. అయితే సత్యగ్రంథమందు వ్రాసినది నీతో చెప్పెదను. మీ యధిపతియగు మిఖాయేలు గాక ఈ సంగతులను గూర్చి నా పక్షముగా నిలువ తెగించిన వాడొకడును లేడు.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ సముఖమును గూర్చి దానియేలుకుసూచింపబడినది. ఆయన విడివిడిగా చెప్పినది, వాక్యములో పొందుపరచబడినది ఆతడు తెలియపరచును. చీకటికి అధిపతి మీద ఎవరును ఆయనను ఎత్తి పట్టుకొనరు. అతని చీకటి స్థలములతో కూడిన వానిని, మిఖాయేలు తప్ప మరి ఎవరును నిలువరించలేరు. ఈ మిఖాయేలు దానియేలుకు యుద్ధములో ప్రముఖుడుగా ఎరుక కలిగి యున్నాడు.

రచయిత వివరణ :

**దానియేలు 10:6 యొక్క విశ్లేషణ – ప్రకటన గ్రంథం 21:20 కు గల ఆత్మీయ విశ్లేషణకు సంబంధించినది.

# ఆధ్యాత్మిక వివరణ : దానియేలు 11వ అధ్యాయము

దాని 11:1. మాదీయుడగు దర్యావేషు మొదటి సంవత్సరమందు మిఖాయేలును స్థిరపరచుటకును, బలపరచుటకును నేను అతని యొద్ద నిలువబడితిని.

ఆధ్యాత్మిక వివరణ :

చీకటి రాజు తనబలమైన సేనలతో వచ్చి యుండగా మిఖాయేలు మరియు దేవుని దూతయు వారితో యుద్ధము చేయుచుండగా, దానియేలు నిలుచుండి ప్రార్థించుటకు నిర్ణయించుకొనెను.

దాని 11:2. ఇప్పుడు సత్యమును నీకు తెలియజేయుచున్నాను. ఏమనగా ఇంక ముగ్గురు రాజులు పారశీకము మీద రాజ్యము చేసిన పిమ్మట, అందరి కంటె అధికైశ్వర్యము కలిగిన నాలుగవ వాడొకడు వచ్చును. అతడు తనకున్న సంపత్తు చేత బలవంతుడై అందరిని గ్రేకేయుల రాజ్యమునకు విరోధముగా లేపును.

దాని 11:3. అంతలో శూరుడగు ఒక రాజు పుట్టి మహావిశాలమైన రాజ్యము నేలి ఇష్టానుసారముగా జరిగించును.

దాని 11:4. అతడు రాజైన తరువాత అతని రాజ్యము శిథిలమై ఆకాశపు నలుదిక్కుల విభాగింపబడును. అది అతని వంశపువారికి గాని, అతడు, ప్రభుత్వము చేసిన ప్రకారము ప్రభుత్వము చేయువారికి గాని విభాగింపబడదు. అతని ప్రభుత్వము వేరుతో పెరికివేయ బడును. ఆతని వంశపువారు దానిని పొందరు గాని అన్యులు పొందుదురు.

దాని 11:5 అయితే దక్షిణ దేశపు రాజును, అతని అధిపతులలో ఒకడును బలము పొందెదరు. అతడు, అతని కంటె గొప్పవాడై యేలును. అతనిప్రభుత్వము గొప్ప ప్రభుత్వమగును.

దాని 11:6. కొన్ని సంవత్సరములైన పిమ్మట వారు ఉభయులు కూడుకొనెదరు. మరియు వారు ఉభయులు సమాధాన పడవలెనని కోరగా, దక్షిణ దేశపు రాజకుమార్తె ఉత్తరదేశపు రాజునొద్దకు వచ్చును. అయినను ఆమె భుజబలము నిలుపుకొనలేదు. అతడైనను అతని భుజబలమైనను నిలువదు. వారు ఆమెను, ఆమెను తీసుకొని వచ్చినవారిని, ఆమెను కొనినవారిని, ఈకాలమందు ఆమెను బలపరచినవారిని అప్పగించెదరు.

దాని 11:7. అతనికి బదులుగా ఆమె వంశములో ఒకడు సేనకు అధిపతియై ఉత్తరదేశపు రాజు కోటలో జొరబడి ఇష్టానుసారముగా జరిగించుచు వారిని గెలుచును.

దాని 11:8. మరియు అతడు వారి దేవతలను, సొమ్ములను, విలువగల వారి వెండి, బంగారు వస్తువులను సహా చెరపట్టి ఐగుప్తునకు తీసుకొనిపోవును. అతడైతే కొన్ని సంవత్సరములు ఉత్తరదేశపు రాజు ప్రభుత్వము కంటె ఎక్కువ ప్రభుత్వము చేయును.

దాని 11:9. అంతట దక్షిణదేశపు రాజు దేశములో జొరబడి మరలి తన రాజ్యమునకు వచ్చును.

దాని 11:10. అతని కుమారులు యుద్ధము చేయబూని, మహా సైన్యముల సమూహమును సమకూర్చుకొందురు. అతడు వచ్చి యేరువలె ప్రవహించి ఉప్పొంగును. యుద్ధము చేయబూని కోట దనుక వచ్చును.

దాని 11:11. అంతలో దక్షిణదేశపు రాజు, అత్యుగ్రుడై బయలుదేరి ఉత్తరదేశపు రాజుతో యుద్ధముజరిగించును. ఉత్తరదేశపు రాజు గొప్ప సైన్యమును సమకూర్చుకొనినను అతడు ఓడిపోవును.

దాని 11:12. ఆ గొప్ప సైన్యము ఓడిపోయినందున దక్షిణదేశపు రాజు మనసున అతిశయ పడును. వేలకొలది సైనికులను హతము చేసినను అతనికి జయము కానేరదు.

దాని 11:13. ఏలయనగా ఉత్తరదేశపు రాజు, మొదటి సైన్యము కంటె ఇంకా గొప్ప సైన్యమును కూర్చుకొని మరల వచ్చును. ఆ కాలాంతమున, అనగా కొన్ని సంవత్సరములైన పిమ్మట అతడు గొప్ప సైన్యమును, విశేషమైన సామగ్రిని సమకూర్చుకొని నిశ్చయముగా వచ్చును.

దాని 11:14. ఆ కాలముల యందు, అనేకులు దక్షిణదేశపు రాజుతో యుద్ధము చేయుటకు కూడివచ్చెదరు. నీ జనములోని బందిపోటు దొంగలు, దర్శనము ఋజువు పరచునట్లు కూడుదురు గాని, నిలువలేక కూలుదురు.

దాని 11:15. అంతలో ఉత్తరదేశపు రాజు వచ్చి ముట్టడి దిబ్బ వేయును. దక్షిణదేశపు రాజు యొక్క బలము నిలువలేక పోయినందునను, అతడు ఏర్పరచుకొనిని జనము దృఢ శౌర్యము పొందలేక పోయినందునను, ఉత్తరదేశపు రాజు ప్రాకారములు గల పట్టణమును పట్టుకొనెను.

దాని 11:16. వచ్చిన వానికి ఎదురుగా ఎవరునూ నిలువలేక పోయినందున తమ కిష్టము వచ్చినట్లు అతడు జరిగించును. గనుక ఆనందముగల దేశములో అతడుండగా అది అతని బలము వలన పాడైపోవును.

దాని 11:17. అతడు తన రాజ్యము యొక్క సమస్త బలమును కూడుకొని రావలెనని ఉద్దేశింపగా అతనితో సంధి చేయబడును. ఏమనగా నశింపజేయ వచ్చునని యొక కుమార్తెను అతనికిచ్చెదరు. అయితే ఆమె సమ్మతింపక అతనిని కలిసికొనదు.

దాని 11:18. అతడు ద్వీపముల జనముల తట్టు తన మనస్సును త్రిప్పుకొని యనేకులను పట్టుకొనును. అయితే అతని వలన కలిగిన అవమానమును ఒక అధికారి నివారణ చేయును. మరియు ఆయన యవమానము అతని మీదికి మరల వచ్చునట్లు చేయును. అది అతనికి రాక తప్పదు.

దాని 11:19. అప్పుడతడు తన ముఖమును తన దేశములోని కోటల తట్టు త్రిప్పుకొనును. గాని ఆటంకపడి కూలి అగుపడక పోవును.

దాని 11:20. అతనికి మారుగా, మరియొకడు లేచి ఘనమైన రాజ్యము ద్వారా పన్ను పుచ్చుకొను వానిని లేపును. కొన్ని దినములైన పిమ్మట అతడు నాశన మగును గానియీ నాశనము ఆగ్రహము వలననైను, యుద్ధముల వలననైను కలుగదు. అతనికి బదులుగా నీచుడగు ఒకడు వచ్చును.

ఆధ్యాత్మిక వివరణ :

మనుష్యుని యొక్క ఈ కార్యకలాపములు చరిత్ర పుటలలో ఉండును.

గతము నుండి వచ్చును., ఇప్పుడున్నవి, రాబోవు కాలములో నుండును.

మనుష్యుల యొక్క ఈ కార్యములు, నా ప్రజల మధ్యనే తప్ప ఎవ్వరి మీదను వంశానుక్రమణ ప్రభావము చూపలేదు.

నా ప్రజల చరిత్ర ద్వారా, వారి ఆశీర్వాదకరమైన దినములలో, వారి కష్ట కాలములో అది గర్తింపబడినది.

దాని 11:21. అతనికి బదులుగా నీచుడగు ఒకడు వచ్చును. అతనికి రాజ్య ఘనత నియ్యరు గాని నెమ్మది కాలమందు అతడు వచ్చి ఇచ్చకపు మాటలచేత రాజ్యమును అపహరించును.

ఆధ్యాత్మిక వివరణ :

మనిషి ఇచ్చకపు మాటల చేత ప్రయత్నించుట వలన ఆ రాజ్యము యొక్క సింహాసనము పేరాశకు స్థావరముగాను,

బలవంతంగా లాగుకొనబడిన అధికారముగాను

అధికారపు ఔన్నత్యమునకు సంబంధించిన గర్వమునకు స్థావరముగాను అయినది.

దాని 11:22. ప్రవాహము వంటి బలము అతని ఎదుట నుండి వారిని పట్టుకొని పోవుట వలన వారు, నాశనమగుదురు. సంధి చేసిన అధిపతి సహా నాశన మగును.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ విధంగా ఆయనకు వ్యతిరేకులు

సలహాదారులు, జ్ఞానము సంపాదించినవారు,

ఆనాటి న్యాయవేత్తలు తమ ఉన్నత స్థానముల నుండి పడద్రోయబడిరి.

వారు తమ స్థానముల నుండి తప్పింపబడగా,

తమ అధికారముల నుండి, అనుకూల దినముల నుండి మార్పు చేయబడగా

వారి పవిత్ర స్థానములోని ప్రధాన యాజకుడు కూడా మార్చబడెను.

దాని 11:23. అతడు సంధి చేసినను మోసపుచ్చును. అతడు స్వల్ప జనము గలవాడైనను ఎదురాడి బలము పొందును.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ చీకటి శక్తులు తమ అధీనములో నున్న వారిని ప్రోగుచేసి,

తమ రాజ్యములోని వారిని సమావేశపరచి, అట్లే

తమ అధీనములో నున్నవారిని ప్రోగు చేయును.

ఎందుకనగా చీకటి శక్తుల బలము, అట్టి లక్షణములు గల ఆత్మలను మాత్రమే,

వారు ధనము కొరకు ఎదురు చూస్తున్న స్థానములకు,

వారు అధికారము పొందడానికి ఎదురు చూస్తున్న స్థావరములకు

ఒక ఆత్మను ఇచ్చి అది మూల్యముగా కొనగలిగిన అంతస్థులను,

నా పరిశుద్ధాత్మ లేనివరుసలో, తమ అప్పులు తీర్చలేని స్థితిలో ఖాళీగా నున్నవారిని ప్రోగుచేయును.

దాని 11:24. అతడు సమాధాన క్షేమముగల దేశమునకు వచ్చి, తన పితరులు కాని తన పితరుల పితరులుగాని, చేయని దానిని చేయును. ఏదనగా అచట ఆస్థిని దోపుడు సొమ్మును, ధనమును, విభజించి తనవారికి పంచిపెట్టును. అంతట కొంతకాలము ప్రాకారములను పట్టుకొనుటకు కుట్ర చేయును.

దాని 11:25. అతడు గొప్ప సైన్యమును సమకూర్చుకొని దక్షిణదేశపు రాజుతో యుద్ధము చేయుటకు తన బలమును సిద్ధపరచి తనమనస్సును లేపుకొనెను. గనుక దక్షిణదేశపు రాజు, గొప్ప సైన్యమును సమకూర్చుకొని మహా బలము కలవాడై యుద్ధమునకు సిద్ధపడును. అతడు దక్షిణదేశపు రాజునకు విరోధములైన ఉపాయముల చేయ నుద్దేశించినందున ఆ రాజు నిలువలేక పోవును.

దాని 11:26. ఏమనగా అతని భోజనమును భుజించువారు అతనిని పాడుచేయుదురు. అతని సైన్యము ఓడిపోవును. గనుక అనేకులు హతులగుదురు.

దాని 11:27. కీడు చేయుటకై ఆ ఇద్దరు రాజులు, తమ మనస్సులు స్థిరపరచుకొని, ఏక భోజన పంక్తిలో కూర్చుండినను, కపట వాక్యము లాడెదరు. నిర్ణయ కాలమందు సంగతి జరుగును. గనుక వారి ఆలోచన సఫలము కానేరదు.

దాని 11:28. అతడు మిగుల ద్రవ్యము గలవాడై తన దేశమునకు మరలును. మరియు పరిశుద్ధ నిబంధనకు విరోధియై ఇష్టానుసారము జరిగించి తన దేశమునకు తిరిగి వచ్చును.

దాని 11:29. నిర్ణయకాలమందు మరలి దక్షిణ దిక్కునకు వచ్చును. గాని మొదట నున్నట్లుగా కడపట నుండలేదు.

దాని 11:30. అంత కిత్తీయుల ఓడలు,అతని మీదికి వచ్చుట వలన అతడు వ్యాకులపడి మరలి పరిశుద్ధ నిబంధన విషయములో అత్యాగ్రహము గలవాడై తన ఇష్టానుసారము జరిగించును. అతడు మరల పరిశుద్ధ నిబంధనను నిషేధించిన వారెవరని విచారించును.

దాని 11:31. అతని పక్షమున శూరులు లేచి, పరిశుద్ధ స్థలపు కోటను అపవిత్రపరచి, అనుదిన బలిని నిలిపివేసి, నాశనమును కలుగజేయు హేయమైన వస్తువును నిలువబెట్టుదురు.

దాని 11:32. అందుకతడు ఇచ్చకపు మాటలు చెప్పి, నిబంధన నతిక్రమించు వారిని వశపరచుకొనును.

దాని 11:33. జనములో బుద్ధిమంతులు అనేకులకు బోధించుదురు గాని వారు బహు దినములు ఖడ్గము వలనను, అగ్ని వలనను క్రుంగి చెరబట్టబడి, హింసించబడి దోచబడుదురు.

దాని 11:34. వారు క్రుంగిపోవు సమయమందు వారికి స్వల్ప సహాయము దొరకును. అయితే అనేకులు, ఇచ్చకపు మాటలు చెప్పి వారిని హత్తుకొందురు.

దాని 11:35. గాని నిర్ణయ కాలము ఇంక రాలేదు గనుక అంత్యకాలము వరకు జనులను పరిశీలించుటకు, పవిత్రపరచుటకును, బుద్ధిమంతులలో కొందరు కూలుదురు.

దాని 11:36. ఆ రాజు ఇష్టానుసారముగా జరిగించి, తన్ను తనే హెచ్చించికొనుచు, అతిశయపడుచు, ప్రతి దేవత మీదను, దేవాది దేవుని మీదను గర్వముగా మాటలాడుచు, ఉగ్రత సమాప్తి యగువరకు వృద్ధి పొందును. అంతట నిర్ణయించినది జరుగును.

దాని 11:37. అతడు అందరి కంటె ఎక్కువగా తన్ను తాను హెచ్చించుకొనును. గనుక తన పితరుల దేవతలను లక్ష్యపెట్టడు. మరియు స్త్రీల కాంక్షితా దేవతను గాని, ఏ దేవతను గాని లక్ష్యపెట్టడు.

దాని 11:38. అతడు తన పితరు లెరుగని దేవతను, అనగా ప్రాకారముల దేవతను వారి దేవతకు మారుగా ఘనపరచును. బంగారును, వెండిని, విలువగల రాళ్ళను, మనోహరమైన వస్తువులను అర్పించి ఆ దేవతను ఘనపరచును.

దాని 11:39. మరియు ఈ క్రొత్త దేవతను ఆధారము చేసుకొని, కోటలకు ప్రాకారములు కట్టించి, నూతన విధముగా తనవారికి మహా ఘనతలు కలుగజేయును. దేశమును క్రయమునకు విభజించి యిచ్చి అనేకుల మీద తనవారికి ప్రభుత్వ మిచ్చును.

దాని 11:40. అంత్యకాలమందు దక్షిణదేశపు రాజు అతనితో యుద్ధము చేయును. మరియు ఉత్తరదేశపు రాజు రథములను, గుఱ్ఱపు రౌతులను, అనేకమైన ఓడలను సమకూర్చుకొని తుఫానువలె అతని మీదపడి, దేశముల మీదుగా ప్రవాహము వలె వెళ్ళును.

దాని 11:41. అతడు ఆనంద దేశమున ప్రవేశించుట వలన అనేకులు కూలుదురు గాని ఎదోమీయులను, మోయాబీయులును, అమ్మోనీయులలో ముఖ్యులును అతని చేతిలో నుండి తప్పించుకొనెదరు.

దాని 11:42. అతడు ఇతర దేశముల మీదికి తన సేన నంపించును.ఐగుప్తు సహా తప్పించుకొననేరదు.

దాని 11:43. అతడు విలువగల సమస్త బంగారు వెండి వస్తువులను, ఐగుప్తు యొక్క విలువగల వస్తువు లన్నింటిని వశపరచుకొని, లుబీయులని, కూషీయులను తనకు పాదసేవకులుగా చేయును.

దాని 11:44. అంతట తూర్పు నుండియు, ఉత్తరము నుండియు వర్తమానములు వచ్చి యతనిని కలత పరచును. గనుక అత్యాగ్రహము కలిగి అనేకులను పాడుచేయుటకును, నశింపజేయుటకును అతడు బయలుదేరును.

దాని 11:45. కాబట్టి తన నగరి డేరాను సముద్రములకును, పరిశుద్ధానందములు గల పర్వతములకునుమధ్య వేయును. అయితే అతనికి నాశనము రాకుండుటకై సహాయము చేయువాడెవడును లేకపోవును.

# ఆధ్యాత్మిక విశ్లేషణ : దానియేలు 12వ అధ్యాయము

దాని 12:1. ఆ కాలమందు నీ జనులపక్షమున నిలుచున్నట్టి మహా అధిపతియగు మిఖాయేలు వచ్చును. అప్పుడు నీ జనులు రాజ్యముగా కూడిన కాలము మొదలుకొని ఈ కాలము వరకు ఎన్నటికిని కలుగునంత ఆపద కలుగును. అయితే నీ జనులలో గ్రంథమునందు దాఖలైన వారెవరో వారు తప్పించు కొందురు.

ఆధ్యాత్మిక వివరణ : ఆ గ్రంథములో వ్రాయబడినట్లుగా, ప్రభువైన నేను దానిలోని పేరును బట్టి, వారిని గూర్చిన పూర్తి అంశములను బట్టి వారి విశ్వాసమును బట్టి, వారి యొక్క ఆనందమును బట్టి చేయుదును.

దాని 12:2. మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు. కొందరు నిత్య జీవనము ననుభవించుటకును, కొందరు నిందల పాలగుటకును, నిత్యముగా హేయులగుటకు మేలుకొందురు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక అనేకులు లేతురు. భూమి మీద వారు నిద్రించిన కాలము నుండి, దేవుని వాగ్దానములను ఎదుర్కొనుటకు కొందరు ఆయన సముఖమున నుండుటకును, కొందరు ఆయన సముఖమునకు రాకుండుటకును లేతురు.

దాని 12:3. బుద్ధిమంతులైతే ఆకాశ మండలములోని జ్యోతులను పోలినవారై ప్రకాశించెదరు. నీతిమార్గము ననుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రములవలె నిరంతరమును ప్రకాశించెదరు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వారు తగిన విధముగా బహుమానము పొందెదరు.

తమ దేవుని సన్నిధిలో వారు చేసిన సేవకు తగినట్లుగా, బహుమానము పొందెదరు.

దాని 12:4. దానియేలూ, నీవు ఈ మాటలను మరుగు చేసి అంత్యకాలము వరకు ఈ గ్రంథమును ముద్రింపుము. చాలామంది నలుదిశల సంచరించినందున తెలివి అధికమగును అని నాతో మాటలాడు గాబ్రియేలను నతడు చెప్పెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక ఇక మాటలు లేవు.

ఆ గ్రంథము, కడవరి కాలము వరకు, ముందుంచబడినది.

అనేకులు భూమి మీద అటునిటు పరుగెత్తుచుండుటయు,
ఆకాశములోని రథముల మీద, నేల మీది రథములలోను,
సముద్రములోని రథములలోను పరుగెత్తుదురు.

జ్ఞానము పెరిగినయట్టి కాలములో, ఆ గ్రంథము యొక్క ముద్ర విప్పబడును.

జరుగబోవునది అందరును తెలిసికొనునట్లు,
ఇప్పటికే ప్రారంభమైన విషయమును తెలిసికొనునట్లు,
ఏవిధంగా పూర్తియగునో యనునదియు తెలిసికొనుట యనునది
దేవుని చిత్తమై యున్నది కనుక ఆ గ్రంథమునందు చూచెదరు.

ఎందుకనగా అంత్యకాలములందు మానవ లోకంలో వ్యక్తికి అహంభావము పెరిగిపోయినది.

మనిషి దేవుని కట్టడలను ఎదిరించును.

మనిషి యొక్క జన్మను ఎదిరించకుండా ఉండుటను బట్టి,

మనిషికి నీతిని బోధించు వారిని,

మనుష్యునికి దేవునికి మధ్య సత్సంబంధమును పొందుటకు మార్గము చూపువారిని,

దేవుని కృపలో, గొఱ్ఱె పిల్ల వివాహపు నిబంధనను అంగీకరించువారిని,

మనిషి హృదయములో పశ్చాత్తాపము కలిగియుండువారిని,

మనుష్యుని ఇష్టానుసారము ప్రవర్తించుటకు, దేవుని గౌరవించుటకును ఉన్న భేదము నెరిగిన వారిని దేవుడు చేర్చుకొనును.

దేవుడు, మనుష్యుని తన ఇష్టానుసారము పోవునట్టి మానవునికి శ్రమ.

వారు తమ నాశనమునకు తామే కారకులుగా నుందురు.

వారు మనుష్యులకు కలుగు జాడ్యముల పాలగుదురు.

ఎందుకనగా భూమిమీద దేవుని ఉగ్రతా పాత్రనుండి ఉగ్రత పోయబడు చున్నది. చూడండి.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

దేవుని దూతలు ఆ పాత్రలను, ఆ సింహాసనమున్న గది నుండి పోయుదురు.

దేవుడు, స్వేచ్ఛాపరుని, ఆదరించును.

వాటిలో పాల్గొనువారిని,

వాటిని ప్రోత్సహించు వారిని, వాటితో ఏకీభవించువారిని,

వాటిని బోధించువారిని, వాటిని గౌరవించువారిని,

వాటిని అనుసరించువారిని, వాటిని ఆదరించువారిని,

వాటితో కలసి భోజనము చేయువారిని, అది న్యాయమని చెప్పువారిని,

వాటి వైపుకు పని చేయుచూ పోవువారిని, వాటిని పెంపొందించువారిని,

లెక్కను సక్రమంగా చూడనివారిని, దొంగ సాక్ష్యము తెచ్చువారిని,

గౌరవహీనమైన ప్రయోజనము పొందువారిని, బాధలోనున్న వారికి సహాయము చేయనివారిని,

బాధపడువారిని ద్వారము నొద్దనే నిలిపివేయువారిని, చెడుతో నిండిన హృదయములు కలవారిని,

తమ స్వీయ ఆలోచనలను అనుసరించువారిని,

స్వీయప్రేమ, గర్వము, అశ్లీల చిత్రములు, లైంగిక అశ్లీలత,

దురాశ, అన్ని దశలలో ఏకమగుట, నీతిని విడచిన కుటుంబములుగా మారుట,

పేరాశ పెరిగిపోవుట, గర్భము కొరకు చెడ్డ కోరిక కలిగియుండుట,

జీవితము పట్ల గౌరవము లేకుండుట, హత్యలు పెంపొందుట,

పిల్లలకు హాని చేయుట అనునది పెరుగుట, బలహీనులను చెడగొట్టుట,

పెద్దవారిని అలక్ష్యము చేయుట, తల్లులను, తండ్రులను ఆయా జాతుల వారిని నిర్లక్ష్యము చేయుట.

ఆర్థిక స్థితిని, కుటుంబములను నిర్లక్ష్యపరచుట.

జ్ఞానము గలవారిని అవహేళన చేయుట అనునవి పెరుగును.

చూడగలరుగాని చదువలేనివారు,

చదవగలరు గాని వ్రాయలేరు, వ్రాయగలరు గాని ఉచ్చరించలేరు,

ఆలోచించగలరు గాని వివరించలేరు,

తెలిసియుంటుంది గాని అర్థం చేసికొనలేరు.

లెక్కలు వచ్చు కాని లెక్క కట్టలేరు అనువారు హెచ్చుగా నుందురు. బద్ధకస్థులైన వారికి,

సోమరితనము అభివృద్ధిని నిలిపివేయును.

కష్టపడి పని చేసేవారిని దరిద్రులుగా చేయును.

కుటుంబమును ఎల్లప్పుడు అవుసరతలో నుంచును.

కుటుంబమంతటి ప్రయాసకు తగిన ఫలితము రాకుండ చేయును.

చీకటి ప్రణాళికలు, చెడును ప్రోత్సహించునట్లు, ఏర్పాటు చేయబడును.

దేవుని అధికారమును ధిక్కరించి మనుష్యుని శక్తికి ఉపయోగపడు చట్టములు వచ్చును.

దేవుని నీతిపట్ల ప్రేమ తగ్గిపోవును.

మానవ నీతికి ప్రాధాన్యత పెరుగును.

మనిషితో మనిషికి ఉండవలసి సత్సంబంధము లేని స్థితి పెరుగును,

ఇష్టానుసారము నడిచే బిడ్డల సంఖ్య పెరుగును,

చనిపోయిన వారిని వెదకేవారు ఎక్కువగుదురు.

బంధుత్వములను నాశనము చేయువారు హెచ్చగుదురు.

వివాహ పానుపును ప్రక్కదారి పట్టించే వారెక్కువ యగుదురు.

పానుపును అపవిత్ర పరచువారు, వివాహ పానుపును ఆయుధముగా మార్చేవారు పెరుగుదురు.

అబద్ధీకులు పెరుగుట, మోసగాండ్రు, దొంగలు, వ్యభిచారమును ప్రోత్స హించువారు,

పన్నుగడలు చేసేవారు, నిజాయితీ లేనివారు, మనిషి యొక్క జీవితముపై ప్రభావము చూపుదురు.

సమాజములో అబద్ధ ప్రవక్తలు హెచ్చగుదురు.

దేవుని సంఘములో మోసములు చేయువారు పెరుగుదురు.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఈ కాలంలో,

ఈనాటి స్వర్గము రేపటి అగ్నిగుండముగా మారును.

ఆకలితో అలమటించువారి ముందు శాంతి దినములు మాయమగును,

మందులను మించిపోవు అనారోగ్యతలు కలుగును.

తల్లుల అవుసరతలకు తుపాకి జవాబిచ్చును.

ఏడ్చుచున్న బిడ్డకు ఓదార్పు కరవగును,

వెదకుచూ పారిపోవువారికి తమ చావు ఎదురు వచ్చును.

ఆనాడు,

భూమి అగ్నిముందు వణకును,

గాలికి భయపడి పోవును,

నీటిలో మునిగిపోవును,

మనిషి యొక్క కట్టుబాట్ల నుండి స్వేచ్ఛను కోరును.

మనిషి యొక్క బాధలను వ్యతిరేకించును,

మనిషి యొక్క వాంఛలను వ్యతిరేకించును.

ఈ కాలంలో

భూమిమీద నున్న ప్రజలలో దేవుడు లేనివారిని లేకుండ చేయును,

ఈ కాలంలో

బుద్ధిహీనులు మనుష్యుల సిద్ధాంతముల యందు నమ్మిక యుంచెదరు.

బుద్ధిమంతులు, దేవుని చిత్తము మీద నమ్మిక కలిగియుందురు.

ఈనాడు

బుద్ధిహీనులు ఇంకను జాగు చేయుదురు.

బుద్ధిమంతులు, తమ జీవితము చక్కబెట్టుకొందురు.

ఈనాడు

బుద్ధిహీనులు చివరిగా తమ యొక్క స్వంత ప్రార్థనలు చేసికొందురు.

బుద్ధిమంతులకైతే ఏమి కావాలో, ఏమి కోరాలో ఎరుగుదురు.

ఈ దినములలో బుద్ధిహీనుని సందేశము అనగా సాతాను గూర్చిన సందేశము, ఒక బుద్ధిహీనునికి మాత్రమే పనికి వచ్చును.

తెలివైనవారి యొక్క దైవిక తెలివి కోరబడుచున్నది.

మారు మనస్సు పొందిన హృదయముతో గల సంబంధమును స్థిర పరచును.

దాని 12:5 దానియేలను నేను చూచుచుండగా మరి యిద్దరు మనుష్యులు ఏటి అవతలి యొడ్డున ఒకడును, ఏటి ఇవతలి యొడ్డున ఒకడును నిలిచిరి.

ఆధ్యాత్మిక వివరణ : గనుక ఈ కాలంలో, ప్రభువు యొక్క దూతలు, పరిశుద్ధాత్మ ఛాయలు ఆ భూమి మీద నుండెను.

దాని 12:6 ఆ యిద్దరిలో ఒకడు నారబట్టలు వేసికొన్నవాడై యేటి నీళ్లపైన ఆడుచుండు వానిచూచి – ఈ యాశ్చర్యము ఎప్పుడు సమాప్తమగునని అడుగగా

ఆధ్యాత్మిక వివరణ : భూమి మీద నుండక, జీవజలములు కలిగియున్న వానిని గురించి ఈ ప్రశ్న అడుగబడెను.

దాని 12:7 నారబట్టలు వేసికొని, యేటిపైన ఆడుచున్న ఆ మనుష్యుని మాటను నేను వింటిని. ఏమనగా అతడు తన కుడిచేతిని ఎడమచేతిని ఆకాశము వైపు కెత్తి నిత్యజీవి యగు వాని నామమున ఒట్టు పెట్టుకొని ఒక కాలము, కాలములు, అర్ధకాలము, పరిశుద్ధజనము యొక్క బలమును కొట్టివేయుట ముగింపబడగా సకల సంగతులు సమాప్తములగు ననెను.

ఆధ్యాత్మిక వివరణ : "ఆ నారబట్ట ధరించిన వాడు రెండు చేతులు పైకి ఎత్తి సత్యమును గూర్చి నమ్మికతో ఇట్లనెను.

దానియేలు దినములలో ఒక వెయ్యి రెండు వందల అరువది దినములు, మరియు అంత్య దినములలో లెక్కించినప్పుడు అవి ఒక వెయ్యి రెండు వందల డెబ్బది ఎనిమిది దినములుగా నా ప్రజలైన ఇశ్రాయేలీయుల అధికారము నాశన మయినప్పుడు, ఈ సంగతులన్ని ముగింపబడెను.

దాని 12:8 నేను వింటిని గాని గ్రహింపలేకపోతిని. నా యేలినవాడా వీటికి అంతమేమని నే నడుగగా –

ఆధ్యాత్మిక వివరణ : దానియేలు యొక్క బలహీనత అతడు వివరమగుటలో తెలియుచున్నది.

దాని 12:9 అతడు – ఈ సంగతులు అంత్యకాలము వరకు మరుగుగా ఉండునట్లు ముద్రింపబడినవి గనుక దానియేలూ, నీవు ఊరకుండుమని చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ : అవి మూయబడినవి, ముద్రింపబడి అను మాటలను విని దానియేలు తన దారిన పోవుటకు సన్నద్ధమయ్యెను.

దాని 12:10 అనేకులు తమ్ములు శుద్ధిపరచుకొని ప్రకాశమానులును, నిర్మలులును అగుదురు. దుష్టులు దుష్టకార్యములు చేయుదురు. గనుక ఏ దుష్టుడు ఈ సంగతులను గ్రహింపలేకపోవును గాని బుద్ధిమంతులు గ్రహించెదరు.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక అంత్య దినములలో, గ్రంథములో కనిపించు ప్రతివారిని శుద్ధి పరచుదురు, మరియు తెల్లగా చేయబడుదురు. వారి నిర్మలులుగా నగుదురు. కానీ చెడ్డవారు తమ చెడ్డ కార్యములలోనే యుందురు. మరియు బుద్ధిహీనులు తమ బుద్ధిమాంద్యమును కలిగియుందురు. బుద్ధిమంతులైతే పూర్తిగా గ్రహింపు కలిగి యుందురు.

దాని 12:11 అను దిన బలి నిలుపు చేయబడిన కాలము మొదలుకొని నాశనము కలుగజేయు హేయమైన దానిని నిలువబెట్టు వరకు, వెయ్యిన్ని రెండు వందల తొంబది దినములగును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక దినములు లెక్కింప బడినవి.

దానియేలు కాలములో దినములు లెక్కింపబడెను.

కనుక జ్ఞానులచేత అవి 308 దినములుగా లెక్కింపబడెను.

దాని 12:12 వెయ్యిన్ని మూడువందల ముప్పదియైదు దినములు తాళుకొని కనిపెట్టుకొను వాడు ధన్యుడు.

ఆధ్యాత్మిక వివరణ :

దానియేలు దినములు మరల లెక్కించువాని మీదికి దీవెన వచ్చును. అంతము వరకు అనగా 1354 దినములు నివసించును. ఇది ఈ క్రొత్త నిబంధనతో జరుగును.

దాని 12:13 నీవు అంత్యము వరకు నిలకడగా నుండిన యెడల విశ్రాంతి నొంది కాలాంతమందు నీ వంతులో నిలిచెదవు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కాలాంతము వరకు దానియేలును నిలచి యుండుమని చెప్పిన

పిమ్మట, అనగా అతడు భూమి మీద విశ్రాంతి తీసికొనవలసి యున్నది గనుక అట్లు పలికెను.

కనుక ఆతనిని తెలివిని, జ్ఞానమును ఒక దాని వెనుక ఒకటి వెదుకనిమ్ము.

కనుక దానియేలు కొరకున్నది అతని కొరకు కూడా ఉన్నది.

# ప్రకటన గ్రంథము - దైవిక విశ్లేషణ

"నీవు, ప్రకటన గ్రంథమును, ఒక్కొక్క అధ్యాయములోని వచనములను సిద్ధపరచి, పూర్తి వివరముతో వాని అర్థమును నీచేత పొందుపరచ జేయునట్లు, నేను కోరుచున్నాను.

అది ఆనాటి నా శిష్యులతో నుండగా, ఉపమానముల భావమును నన్ను వారడిగినట్లు, ఈనాటి శిష్యులకు, పద్మసుదీవిలో నున్న యోహాను తన దర్శనమును ఏ విధంగా అర్థం చేసికొన్నాడో, నేను తెలిపెదను."

హ్యామిల్ టన్, న్యూజిలాండ్

ఉద.9.26-9.35 శుక్రవారం 10, డిశంబరు 2010

**రచయిత సూచన :**

దీని సంపూర్తి కొరకు, దీని విశిష్టత కొరకు చాలా విశేషములు ఇంతకు ముందు పుస్తకములలో అనగా మొదటి పుస్తకము - "దేవుడు తన పునరాగమనం గురించి మాట్లాడుతున్నాడు" అను పుస్తకములో ఇవ్వబడినవి. ప్రకటన 12:1, 12:3, 13:13, 13:14, 15:1, 16:14, 19:20 మొదలైనవి.

# ఆధ్యాత్మిక విశ్లేషణ : ప్రకటన 1వ అధ్యాయము

ప్రక 1:1 యేసుక్రీస్తు తన దాసులకు కనుపరచుటకు దేవుడాయనకు అనుగ్రహించిన ప్రత్యక్షత. ఈ సంగతులు త్వరలో సంభవింపనై యున్నవి. ఆయన తన దూత ద్వారా వర్తమానము పంపి తన దాసుడైన యోహానుకు వాటిని సూచించెను.

ప్రక 1:2 అతడు దేవుని వాక్యమును గూర్చియు, యేసుక్రీస్తు సాక్ష్యమును గూర్చియు తాను చూచినంత మట్టుకు సాక్ష్యమిచ్చెను.

ప్రక 1:3 సమయము సమీపించినది గనుక, ఈ ప్రకటన వాక్యములు చదువువాడును, వాటిని విని యిందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు.

ఆధ్యాత్మిక విశ్లేషణ : ఇట్టివారు దేవుని రాజ్యములోనికి చేరగల వారసత్వమును పోగొట్టుకొనరు.

ఆపద్దినములలో విడచిపెట్టబడరు.

వారు వస్త్రములు లేనివారుగా కనబడరు,

ప్రభువు దినమందు, ఆయన కృప నుండి వేరుపరచబడరు.

వారు పరుగు పందెములో ముందు వరుసలో,

తమ దండమును భద్రముగా పట్టుకొని

ప్రభువు మార్గములో నున్న అన్ని వాక్యములను మననము చేసికొనుచు పోవును.

ప్రక 1:4 యోహాను ఆసియాలో నున్న యేడు సంఘములకు శుభమని చెప్పి వ్రాయునది. వర్తమాన, భూత, భవిష్యత్కాలములలో ఉన్నవాని నుండియు, ఆయన సింహాసనము ఎదుటనున్న యేడు ఆత్మల నుండియు,

ఆధ్యాత్మిక వివరణ : కుమారునితో కలసి, తండ్రికి గల యుద్దేశము కుమారుని ద్వారా పరిశుద్ధాత్మ తెలుపబడెను.

భూత, భవిష్యత్, వర్తమానములందుండు దేవుని ఎదుట నుండు ఏడు ఆత్మల యొద్ద, తండ్రి యొక్క చిత్తమును నిలిపెను.

న్యాయపు ఆత్మ,

ఐక్యతా ఆత్మ, పవిత్రాత్మ, శాంతి కలిగించు ఆత్మ,

జ్ఞానాత్మ, కృపాత్మ అను వాటిని వుంచెను.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ప్రక 1:5 నమ్మకమైన సాక్షియు, మృతులలో నుండి ఆది సంభూతుడుగా లేచిన వాడును, భూపతులకు అధిపతియునైన యేసుక్రీస్తు నుండి, కృపా సమాధానములు మీకు కలుగును గాక.

ప్రక 1:6 మనలను ప్రేమించుచు, తన రక్తము వలన మన పాపముల నుండి మనలను విడిపించిన వానికి మహిమయు, ప్రభావమును యుగయుగములు కలుగును గాక ! ఆమెన్. ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను, యాజకులనుగాను చేసెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆయన ఘనత పారుచున్నది,

అది సంధించబడినది, సంధించిన కొలది,

మనుష్యుని అంతరంగమును, ఆత్మను కలిగించును.

ఎందుకనగా వారు పాపముల నుండి కృపకు మార్పు నొందారు.

తండ్రి దయ వలన సిలువ విజయము ద్వారా పొందిన స్వాస్థ్యపు ఘనత అదియే నా కొరకు సాక్షులుగా నున్న వారికి స్వాస్థ్యముగా నగును,

తండ్రికి ఎరుకైన వారికి, ఎడారిలో పూసిన విశ్వాస పుష్పము వలె వికసించును.

వారు తమ స్థితిని పొందిన దానికి సాక్ష్యము నిచ్చుచూ వారు ఎట్లు విశ్వాసము యొక్క ఫలమును అనుభవించుచున్నారో,

ఒక్కొక్కరికి ఇవ్వబడిన ఫలములు తమ వంశములకు తగినట్లుగా ఇవ్వబడుచున్నవి.

ప్రక 1:7 ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు, ప్రతి నేత్రము ఆయనను చూచును. ఆయనను పొడిచిన వారును చూచెదరు. భూ జనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు; అవును ఆమెన్.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వ్రాయబడిన విధముగా అది జరుగును.

ఆ విధంగా సాక్ష్య మియ్యబడును.

అది ఆ కృపాకాలమును ముగించును.

కృపాకాలము ముగియగానే, విశ్వాసము యొక్క అవుసరముండదు.

పరిశుద్ధాత్మను కోరుకొనే విధానము మారును.

తన దేవుని సన్నిధిలోనికి మనుష్యుని మార్చును.

ప్రక 1:8 అల్ఫాయు, ఓమెగయు నేనే, వర్తమాన భూత భవిష్యత్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధికారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ప్రభువైన నేను, మనుష్యుని అంత్యకాలమును, చేరుకొనుచున్నాను.

ప్రభువైన నేను తండ్రి నుండి విడుదలను పొందుచున్నాను.

ప్రభువైన నేను,

గతంలో చెప్పిన ప్రవచనములను స్థిరపరచుచున్నాను.

ప్రస్తుత కాలపు ప్రవచనములను,

రానున్న కాలములో మనుష్యుని ఎదుట ఉండబోవు ప్రవచనములను స్థిరపరచుచున్నాను.

ప్రభువైన నేను,

నేనెరిగిన నా ప్రవక్తల ప్రవచనములను బలపరచుచున్నాను.

ప్రక 1:9 మీ సహోదరుడను, యేసును బట్టి కలుగు శ్రమలోను, రాజ్యములోను సహనములోను పాలివాడను నైన యోహానను నేను, దేవుని వాక్యము నిమిత్తమును యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును పత్మాసు ద్వీపమున పరవాసినైతిని.

ఆధ్యాత్మిక వివరణ :

ఆకాశము క్రింద తాను చూచినది యోహాను మాట్లాడాడు.

జరుగనైయున్న వాటినంతటిని చెప్పెను.

కనుక యోహాను,

నా ప్రియమైన వాడు, ఆయన చూసిన దర్శనము నంతటిని వ్రాసెను.

మనుష్యుని మంచి కొరకు ఆకాశములు తెరచుకొనబడినప్పుడు ఆ దర్శనము కనిపించెను.

కనుక ప్రియుడైన యోహాను ఒక నమ్మకస్థుడుగా జరుగబోవు దానినంతటిని వ్రాసెను.

ప్రక 1:10 ప్రభువు దినమందు ఆత్మవశుడనై యుండగా బూరధ్వని వంటి గొప్ప స్వరము వింటిని.

ప్రక 1:11 నీవు చూచుచున్నది పుస్తకములో వ్రాసి, ఎఫెసు, స్ముర్న, పెర్గము, మయతైర, సార్దిస్, ఫిలదెల్ఫియా, లవొదికయ అను ఏడు సంఘములకు పంపుమని చెప్పుట నా వెనుక వింటిని. ఇది వినగా నాతో మాటలాడుచున్న స్వరమేమిటో అని చూడ తిరిగితిని.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఆధ్యాత్మిక వివరణ :

ప్రభువైన నేను,

నేను ప్రేమించు నా బిడ్డలను గద్దించుచున్నాను.

నా సత్యమునకు సమీపస్తులుగా చేయగలిగిన నా పిల్లలను,

విచ్చలవిడిగా విడిచిపెట్టలేని నా బిడ్డలను,

నేను గుర్తింపగల నా బిడ్డలను,

వారు పాలు విడచునప్పటికి,

వారు పెద్దవారై బలమైన ఆహారము తిను వరకు, వారిని గద్దించుదును,

తమ ముందుంచబడిన స్థానములను బట్టి, నా సువార్తకులైన బిడ్డలు సాతాను చేత త్రిప్పబడకూడదు.

కోడి, తన పిల్లలను, కావలి కాయునట్టి స్థితి కొరకు నా బిడ్డలను పిలచితిని.

కోడి విడచినప్పుడు ఆ పిల్లలను పోషించునట్లు, పిలువబడిరి,

కోడి తన పిల్లలను, తన రెక్కల క్రింద కాపాడుచు విడిచిన వానిని నేను కాపాడుదును.

ప్రక 1:12 ఇది వినగా నాతో మాటలాడుచున్న స్వరమేమిటో అని చూడ తిరిగితిని.

ప్రక 1:13 తిరుగగా ఏడు సువర్ణ దీప స్తంభములను, ఆ దీప స్తంభముల మధ్యను మనుష్య కుమారుని పోలిన యొకనిని చూచితిని. ఆయన తన పాదముల మట్టునకు దిగుచున్న వస్త్రము ధరించుకొని రొమ్మునకు బంగారు దట్టి కట్టుకొని యుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ బంగారు దట్టి పూర్తిగా సంపూర్తి యయిన విషయము సూచించును.

ప్రక 1:14 ఆయన తలయు, తలవెంట్రుకలును తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళముగా ఉండెను. ఆయన నేత్రములు అగ్నిజ్వాలల వలె ఉండెను.

ఆధ్యాత్మిక వివరణ :

పరిశుద్ధాత్ముడు దర్శనమిచ్చినప్పుడు ఆయన సమక్షము బయటికి, అగ్నిజ్వాల వలె కనిపించును అని అర్థము వచ్చుచున్నది.

ప్రక 1:15 ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరుజితో సమానమై యుండెను. ఆయన కంఠస్వరము విస్తార జల ప్రవాహముల ధ్వని వలె ఉండెను.

ఆధ్యాత్మిక వివరణ :

పుటము వేయబడి మెరయుచున్న అపరంజి అనునది. ఆ స్థితి మరియు వస్తువు యొక్క శాశ్వత కాలమన్నికను సూచించుచున్నది. అనేక ప్రవాహముల కలయిక చేత వచ్చుచున్న శబ్దము, చక్కని శబ్దముగా వినబడుచూ, దానియొక్క విశేష అధికారమును సూచించుచున్నది.

ప్రక 1:16 ఆయన తన కుడిచేత ఏడు నక్షత్రములు పట్టుకొని యుండెను. ఆయన నోటి నుండి రెండంచులుగల వాడియైన ఖడ్గమొకటి బయలువెడలుచుండెను. ఆయన ముఖము మహాతేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యునివలె నుండెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆసియా ఖండములోని ఏడు సంఘములను ఆయన కాపాడుచున్న విషయమును ఆ ఏడు నక్షత్రములు ఆయన కుడిచేతిలో నుండుట అనునది చూపుచున్నది. ఆ వాడియైన రెండంచుల ఖడ్గము దేవుని వాక్యమై యున్నది.

ప్రక 1:17 నేనాయనను చూడగానే, చచ్చిన వానివలె ఆయన పాదముల యొద్ద పడితిని. ఆయన తన కుడిచేతిని నామీద ఉంచి నాతో ఇట్లనెను. - భయ పడకుము. నేను మొదటివాడను, కడపటి వాడను, జీవించువాడను.

ప్రక 1:18 నేను మొదటివాడను, కడపడివాడను, మృతుడనైతినిగానీ ఇదిగో యుగయుగములును సజీవుడనై యున్నాను. మరియు మరణము యొక్క పాతాళ లోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనములో నున్నవి.

ఆధ్యాత్మిక వివరణ :

తాళపు చెవులు అనునవి, పాతాళము మీద మరియు మరణము మీద పూర్తి అజమాయిషీ కలదని తెలుపుచున్నది.

ప్రక 1:19 కాగా నీవు చూచిన వాటిని, ఉన్న వాటిని, వీటివెంట కలుగబోవు వాటిని అనగా కుడి చేతిలో నీవు చూచిన యేడు నక్షత్రములను గూర్చిన మర్మమును, ఆ యేడు సువర్ణ దీపముల సంగతియు వ్రాయుము.

ప్రక 1:20 ఆ యేడు నక్షత్రములను గూర్చిన మర్మమును, ఆ యేడు సువర్ణ దీప స్తంభముల సంగతియు వ్రాయుము. ఆ యేడు నక్షత్రములు ఏడు సంఘములకు దూతలు. ఆ ఏడు దీప స్తంభములు ఏడు సంఘములు.

# ఆధ్యాత్మిక వివరణ - ప్రకటన 2 అధ్యాయము

ప్రక 2:1 ఎఫెసులో వున్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము -
ఏడు నక్షత్రములు తన కుడిచేత పట్టుకొని యేడు దీప స్థంభముల మధ్య సంచరించువాడు చెప్పు సంగతులేవనగా -

ప్రక 2:2 నీ క్రియలను, నీ కష్టమును, నీ సహనమును నేనెరుగుదును. నీవు దుష్టులను సహింపలేవనియు, అపొస్తలులు కాకయే తాము అపొస్తలులమని చెప్పుకొను వారిని పరీక్షించి వారు అబద్ధికులని నీవు కనుగొంటివి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

"అనేక తరాలుగా మనుష్యుడు అబద్ధమాడుట నేర్చుకొంటున్నాడు.
బాధ్యతను విస్మరించుట ప్రారంభించెను.
తన తప్పును తప్పించుకొనుటకు చూస్తున్నాడు.
అబద్ధికులు వారి గమ్యమును గురించి హెచ్చరించబడినారు.
దుష్టులు వారు వెంటనే మారవలసిన దానిని గురించి హెచ్చరించబడిరి.
ఈనాడు, ఈ సమయంలో, ఈ కనికరము చూపు ఈ కాలములో"

ప్రక 2:3 నీవు సహనము కలిగి, నా నామము నిమిత్తము భారము భరించి అలయ లేదనియు నేనెరుగుదును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

జ్ఞానము, వివేకము, గతకాలము గురించి మాట్లాడకపోవచ్చు.

సంఘము కట్టుటను గురించిన గత కాలములను గుర్తు చేసికొనక పోవచ్చును.

ఘనతకు సంబంధించిన రోజులను పునఃప్రతిష్ఠించక పోవచ్చును.

నా సంఘము అభివృద్ధి చెందుటకు, యవ్వనకాలపు ఆసక్తి తోడై యుండ వచ్చును.

ప్రక 2:4 అయినను మొదట నీకుండిన ప్రేమను నీవు వదలితివని నేను నీమీద తప్పు ఒకటి మోపవలసి యున్నది.

ప్రక 2:5 నీవు ఏ స్థితిలో నుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని, మారుమనస్సు పొంది, ఆ మొదటి క్రియలను చేయుము. అట్లు చేసి నీవు మారుమనస్సు పొందితేనే సరి. లేనియెడల నేను నీ యొద్దకు వచ్చి నీ దీప స్తంభమును దాని చోట నుండి తీసివేతును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

మనము జాగ్రత్త వహించిన కొలది మార్పు గ్రహించగలము.
జీవితంలో దిగజారి పోవుట అనునది చాలా విచారకరము.

ఆ విధంగా దిగజారిపోవువారు ఎరుగరు లేక జాగ్రత్త వహించరు.
పడిపోవు స్థితి ఎచ్చట జరిగిందో వారికి తెలియదు.
భూమిలోనికి అణగారిపోతున్న స్థితి నుండి ఉన్నత స్థాయికి
చేరుట నెరుగని వారికి ఎంతో దుర్ఘటన.

ప్రక 2:6 అయితే ఈ యొకటి నీలో ఉన్నది. నికొలాయితుల క్రియలు నీవు ద్వేషించుచున్నావు. నేను కూడ వీటిని ద్వేషించుచున్నాను.

ప్రక 2:7 చెవి గలవాడు ఆత్మ సంఘములతో చెప్పుచున్న మాట వినును గాక, జయించువానికి దేవుని పరదైసులో ఉన్న జీవవృక్ష ఫలములు భుజింపనిత్తును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

చూడుము. దేవుని బలమైన అలలు,
మనిషి యొక్క కళ్లు, శుభ్రము చేయగలిగి,
బోధింపగలిగి, ముందుకు తీసికొని పోగలిగి,
ఆత్మ యొక్క పునాదిమీద, పరలోకములో దాయగలిగి యుండును.

ప్రక 2:8 స్ముర్నలో వున్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము –
మొదటివాడును, కడపటి వాడునై, మృతుడై మరల బ్రతికినవాడు

ప్రక 2:9 నీ శ్రమను, నీ దరిద్రతను నేనెరుగదును. అయినను నీవు ధనవంతుడవే.
తాము యూదులమని చెప్పుకొనుచు యూదులు కాక సాతాను సమాజపు వారి వలన నీకు కలుగు దూషణ నేనెరుగుదును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ప్రభువైన నేను –
బయటికి వచ్చుటను, లోనికి వెళ్ళుటను, అనగా నా ద్రాక్ష తోటలో పని చేయుచు,
పగటి కాలములో దాని బహుమతిని పొందుచు,
రాత్రి వెలుగు నొందుచు, రేపటి గురించి భయపడును,
మనిషి యొక్క జ్ఞానము అతడు జీవితములో ఎదిగిన కొలది పెరుగును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ప్రక 2:10 ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయించ బోవుచున్నాడు. పది దినములు శ్రమ కలుగును. మరణము వరకు నమ్మకముగా ఉండుము. నేను నీకు జీవకిరీట మిచ్చెదను.

ప్రక 2:11 సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవి గలవారు విందురు గాక, జయించువాడు రెండవ మరణము వలన ఏ హానియు చెందడు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

రెండవ మరణము మనుష్యుని మరణానంతరము

ఆంతర్యములో చనిపోయి ఆత్మకు నెమ్మది యొక్క అవసరత లేనప్పుడు,

శాశ్వత రాజ్యములో వసించుటకు కావలసిన ఓదార్పు కలిగి యుండును.

ప్రక 2:12 పెర్గములో వున్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము. వాడియైన రెండంచులు గల ఖడ్గము గలవాడు చెప్పు సంగతులేవనగా –

ప్రక 2:13 సాతాను సింహాసనమున్న స్థలములో నీవు కాపురమున్నావని నేనెరుగుదును. మరియు సాతాను కాపురమున్న ఆ స్థలములో నాయందు విశ్వాసియై యుండి, నన్ను గూర్చి సాక్షియైన అంతిప యనువాడు మీమధ్యను చంపబడిన దినములలో నీవు నా నామము గట్టిగా చేపట్టి నాయందలి విశ్వాసమును విసర్జింపలేదని నే నెరుగుదును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

విశ్వాసము అంతరించగా :

నా నామము పేరట పనులు కూడా మృతమే.

కానీ సజీవమైన విశ్వాసము, నా నామమును గౌరవించుట చేత చురుకుగా పని చేయును.

సజీవమైన విశ్వాసము, మనిషి జీవితంలో నా యాత్మ యొక్క శక్తిని కన్పించ జేయును.

అందువలన నా ఆత్మయొక్క సూచనలు మనిషి యొక్క అంతరంగములో కన్పించును.

నా అంతరంగము యొక్క సలహాను పాటించును.

మనిషి యొక్క ఆత్మను మార్చును, మనిషి గమ్యమును మార్చును,

మనిషి యొక్క సాక్ష్యమును మార్చును.

ప్రక 2:14 అయినను నేను నీమీద కొన్ని తప్పిదములు మోపవలసి యున్నది. అవే ననగా విగ్రహములకు బలి ఇచ్చిన వాటిని తినునట్లును, జారత్వము చేయు నట్లును, ఇశ్రాయేలీయులకు ఉరియొడ్డుమని బాలాకునకు నేర్పిన బిలాము బోధను అనుసరించువారు నీలో వున్నారు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఈనాటి తప్పు సిద్ధాంతములను అనుసరించి నడచునవి,
ఒక సర్పము వలె బాధ పెడుతూ,
గతంలో పలకమీద వ్రాయబడిన వాటిని ప్రోగుచేయును.

విగ్రహములను అనుసరించుట, వాటిని పూజించడానికి, పూజారులు, కుటుంబ ములు విడచి, మట్టిలో దాగియున్న వానిని తిరిగి వుపయోగిస్తూ ప్రక్కను పడవేయబడిన పనికిరాని దానిని తినడానికి, అవమానమును కలిగించు పాపములో భాగము పంచుకొనడానికి వ్యతిరేకించును.

ప్రక 2:15 అటువలెనే నీ కొలాయితుల బోధ ననుసరించు వారును నీలో ఉన్నారు.

ప్రక 2:16 కావున మారుమనస్సు పొందుము. లేని యెడల నేను నీ యొద్దకు త్వరగా వచ్చి నా నోట నుండి వచ్చు ఖడ్గము చేత వీరితో యుద్ధము చేసెదను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆనాటి కార్యకలాపములో పాల్గొనలేనివారు, తరువాతి రోజు యొక్క తుఫానులో పట్టబడతారు.

ప్రక 2:17 సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవారు వినును గాక, జయించు వానికి మరుగైయున్న మన్నాను భుజింపనిత్తును. మరియు అతనికి తెల్లరాతి నిత్తును. ఆ రాతిమీద చెక్కబడిన యొక క్రొత్త పేరుండును. పొందిన వానికి తప్ప అది యెవనికి తెలియదు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

నిత్యత్వమునకు అడ్డుగా నున్న తెరను తొలగించుట చేత దాచబడిన మన్నా వెలుగులోనికి వచ్చినది.

సజీవుడైన దేవుని ప్రవక్తలు ఆ యుగమును గూర్చి ప్రకటించినప్పుడు,
అనగా మనిషి కండ్లకు కనిపించి, చెవులకు వినిపించి,
బలపడునట్లుగా, తెలియజేయునట్లుగా
మనిషి యొక్క అంతరంగము ఆత్మను లోగొనును.
ప్రకటనలోని రాయి అనునది ఆ తెల్లని రాయియై యున్నది.
జయించిన వానికి మాత్రమే క్రొత్త పేరు ఇవ్వబడినది.

జీవ కిరీటము కలిగి, అంతము వరకు విశ్వాసముతో నున్నవారికి క్రొత్తపేరు ఇవ్వబడును.

ప్రక 2:18 తుయతైరలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము –

అగ్నిజ్వాల వంటి కన్నులును, అపరంజిని పోలిన పాదములు గల దేవుని కుమారుడు చెప్పు సంగతులేవనగా –

ప్రక 2:19 నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాసమును, నీ పరిచర్యను, నీ సహనమును నే నెరుగుదును. నీ మొదటి క్రియలకన్న నీ కడపటి క్రియలు మరియెక్కువైనవని యెరుగుదును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కొద్దిమంది మాత్రము మంచిగావుంటే అది అందరూ పవిత్రులైనట్లుకాదు.

తప్పనిసరిగా చేయవలసిన వాటిని గురించి ప్రశ్నించడం ఒక చెడుకు బానిసయై నట్లుండును.

బల్లయొద్ద కూర్చుండే స్వేచ్ఛ కొరకు, చట్టములను వదలివేయుట అవుసరము

జ్ఞానము అధికమైనప్పుడు బుద్ధిని వుపయోగించడం అవుసరము.

ప్రక 2:20 అయినను నీమీద తప్పు ఒకటి నేను మోపవలసి యున్నది. ఏమనగా తాను ప్రవక్త్రినని చెప్పుకొనుచున్న యెజెబెలను స్త్రీని నీవు వుండనిచ్చుచున్నావు. జారత్వము చేయుటకును, విగ్రహములకు బలి యిచ్చిన వాటిని తినుటకును అది నాదాసులకు బోధించుచు వారిని మోసపుచ్చుచున్నది.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

యెజెబెలు అనునది దేవునికి విరోధముగా తిరుగుబాటుకు రూపముగా ఉండి, ఆత్మలో వాంఛకు అనగా జారత్వమును చూపునదిగాను, సత్యమును గ్రహించునట్టి స్థితిని విడచి పెట్టుటకును – దేవుడెరుగని భాషలో ఆమె ప్రకటించుచున్నది.

ప్రక 2:21 మారుమనస్సు పొందుటకు నేను దానికి సమయమిచ్చితిని గాని, అది తన జారత్వము విడిచిపెట్టి మారుమనస్సు పొందనొల్లదు.

ప్రక 2:22 ఇదిగో నేను దానిని మంచము పట్టించి దానితో కూడ వ్యభిచరించిన వారు దాని విషయమై మారుమనస్సు పొందితేనే గాని వారిని బహుశ్రమలపాలు చేసెదను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వాక్యములో పొందుపరచినట్లు, ఉద్దేశము చూపబడినది. కనుక వారు తమ పనులలోని తప్పును గ్రహించలేదని ఎవరును చెప్పలేరు. ఆ విషయములు పొందుపరచినచోట వారికి సంబంధములేని, వారెరుగని విషయములను వారి ఆత్మలకు ఆపాదించబడినది అని ఎవరూ అనలేరు.

ప్రక 2:23 దాని పిల్లలను నిశ్చయముగా చంపెదను. అందువలన అంతరింద్రియ ములను, హృదయములను పరీక్షించువాడను నేనే అని సంఘములన్నియు తెలిసికొనును. మరియు మీలో ప్రతివానికి వాని క్రియల చొప్పున ప్రతిఫలము ఇచ్చెదను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అట్టి హృదయములు ఒక స్పందనను కోల్పోవును.

ప్రతి వాగ్దానము యొక్క నెరవేర్పు జరిగినది గనుక అట్టి మనస్సు వణకును.

మరియు తలదించుకొనవలయును.

అందుచేత అందరు ప్రభువు యొక్క ప్రతీకారమును గ్రహించవలెను.

దేవుని గ్రంథాలయములో అందరి మనస్సులు, అందరి హృదయములు తెరచిన పుస్తకమువలె నుండును.

దేవుని భాండాగారములో, మనుష్యుని పనులు, వారి ఉద్దేశములు ఒక బల్లమీద నుంచబడి ప్రదర్శించబడినట్లుండును.

అక్కడ, ఒక్కొక్కరు ఏమి పొందాలి అనే విషయము పూర్తిగా గ్రహింపులో నుండును.

పనులమీద నాధారపడి సాక్ష్యముండును.

సంతోషములోను, బాధలోను, ఒక మనుష్యుడు మరొకతో ప్రతిస్పందించు నట్లు,

పలకమీద వ్రాయబడినట్లుగా ఆత్మ వ్రాయును.

ప్రక 2:24 అయితే తుయతైరలో కడమవారైన మీతో, అనగా ఈ బోధను అంగీకరింపక, సాతాను యొక్క గూఢమైన సంగతులను ఎరుగమని చెప్పుకొను వారందరితో నేను చెప్పుచున్నదేమనగా – మీపైని ఏ భారమును పెట్టను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక మనుష్యుడు కృపాకాలము గడచిపోవు వరకు బ్రతికి యుండును.

కృపాసింహాసనమునకు అనుకూలముగాను,

దేవుని సన్నిధిలో నిలచుటకు తగిన సిద్ధపాటును ఏర్పరచుకొనుచు ఈ అమర్త్యమైన జీవితములో నుండి యుందురు.

ప్రక 2:25 నేను వచ్చు వరకు మీకు కలిగియున్న దానిని గట్టిగా పట్టుకొనుడి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

నీ దండమును ఎత్తి పట్టుకొనుము,

బంగారు వచనమును మోసికొని, పర్వతములు లోబడుచుండగా,

ఆ జనాంగములో, పూదండను పొందగలిగి, ఆ దినము గౌరవము పొందునట్లు, భద్రపరచుము.

ప్రక 2:26 నేను నా తండ్రి వలన అధికారము పొందినట్లు జయించుచు, అంతము వరకు నా క్రియలు జాగ్రత్తగా చేయువానికి జనులమీద అధికారము ఇచ్చెదను.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆధ్యాత్మిక విశ్లేషణ :

మనిషి యొక్క లక్షణము అనగా

భద్రతను చూపునట్లుండు మనిషి జీవితము,

విశ్వాసపు పునాది రాయిని చూపునట్టిది,

నిజాయితీలో సత్యమును చూపునట్టిది,

ఆయన పిలుపును గూర్చి చూపునది,

ప్రభువు యొక్క పనిని చూపునట్టి జీవితము,

దేవుని యందలి నమ్మకమును బట్టి అంగీకరించబడి దృఢపరచబడినది.

ప్రక 2:27 అతడు ఇనుప దండముతో వారిని ఏలును, వారు కుమ్మరివాని పాత్రలవలె పగులగొట్టబడెదరు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆయా జాతులమీద బలమైన ప్రభుత్వము అనగా ఒక ఇనుప దండముగా సూచింపబడుచున్నది. నా పనులను చివరి వరకు చేపట్ట గలవారికి అప్పగించ బడును.

ప్రక 2:28 మరియు అతనికి వేకువచుక్కను ఇచ్చెదను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వేకువచుక్క అనునది, భూమిమీద పరిశీలనగా ఒక దూతయై యున్నది. నడిపించు ఆ దూత, దారి తొలగిన ప్రతివారికి, హెచ్చరికలు ఇచ్చుచూ, ఇనుప దండము ధరించి పరిపాలన చేయుటవంటి సలహా నీయగలదు.

ఆ ప్రకాశవంతమైన వేకువచుక్క అనగా దేవుని కుమారునికి సాదృశ్యము. అనగా మొదటివాడు మరియు కడపటివాడు అయిన దేవుని కుమారుని సూచించును.

దేవుని గొఱ్ఱెపిల్లకు ఇది సూచన కాదు.

ప్రక 2:29 సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినను గాక.

ఆధ్యాత్మిక వివరణ :

కేవలము విషయమును వివరిస్తే, అది జ్ఞానముగా మారువరకు దానికి విలువ లేదు.

దానిని ఆచరణలో పెట్టనంతవరకు జ్ఞానమునకు విలువ లేదు.

విజ్ఞానముతో దానిని నింపనంత వరకు జ్ఞానమునకు బహుమతి లేదు.

విజ్ఞానము అనునది దేవుని యొద్ద నుండి వచ్చినప్పుడు దానికి ఘనత కలుగును.

# ఆధ్యాత్మిక విశ్లేషణ : ప్రకటన గ్రంథము 3వ అధ్యాయము

ప్రక 3:1 సార్దిస్‌లో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము –

ఏడు నక్షత్రములును, దేవుని ఏడాత్మలును గలవాడు చెప్పు సంగతు లేవనగా –

నీ క్రియలను నేనెరుగుదును. ఏమనగా, జీవించుచున్నావన్న పేరు మాత్ర మున్నది గాని నీవు మృతుడవే.

ఆధ్యాత్మిక వివరణ :

నన్ను ఎరుగుదుమని చెప్పు అనేకులు,
నా సహోదరులని చెప్పుకొనువారు,
దేవుని కుమారుడనని చెప్పుకొనువారు,
పనులకు మాత్రము వుంటారు గాని
దేవుని మహిమ కొరకు వారు పనికిరారు.

నా దృష్టిలో చనిపోయిన వారితో సమానమైన వారితో విజ్జోడుగా నుండి,
వారు చెప్పుచున్నది చేయక తమ హృదయములో తప్పిపోవుచున్నారు.
మందలోని ఓ మేకలారా,
గోధుమలలోని గురుగులారా,
ప్రభువు సన్నిధిలో మీ పొరబాట్లను గమనించుకొనని అవిధేయులారా,
కాలములను ఎరుగని ఒక అహంకారులైన వారలారా జాగ్రత్తపడండి.

ప్రక 3:2 నీ క్రియలు నా దేవుని యెదుట సంపూర్ణమైనవిగా నాకు కనబడలేదు. గనుక జాగరూకుడవై, చావనైయున్న మిగిలిన వాటిని బలపరచుము.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని యెదుట అనుభవము లేనివారై యుండి, అనుభవము లేనివారమని యొప్పుకొనని యువకులు వలన ప్రయోజనము లేదు.

వారు నీరు లేక ఎండిన భూమివలె నుందురు.

నేర్చుకొనని కారణము చేత,
సత్యము పూర్తిగా ఎరుగని కారణము చేత,
సాక్ష్యము లేకుండుట చేత,
దేవుని గూర్చి అధిక ప్రసంగము చేయుచు నోటిమాటను పాడు చేసుకొనుట చేత,
అజ్ఞానము నడిపించుట చేత, గ్రహింపు లేకుండుట వలన ఎండిన భూమి వలె నుందురు.
కుక్కలు మచ్చలు కలిగియుండుట చేత పైన కోటు కప్పిన రీతిగా
జీవితకాలం గడచిన కొలది మచ్చలు పెరుగుచుండగా,
వారు కాలి క్రిందనుండు రాతివలె, వారు
అణచబడి యుందురు.
కృపయను ఒంటె, పాపము నుండి బలము నీయదు,
దానిమీద స్వారి చేస్తున్న వాని తెలిసినప్పుడు,
ఆ ఒంటె వంగిపోవలసిందే,
అప్పుడు ఆ స్వారి చేయు వ్యక్తి దాని నుండి దిగవలసినదే,
దాని ప్రక్కనే అతడు మోకరించాలి,
ఆ జనాంగముతో ముందుకుసాగుట ఆ స్వారిచేయువ్యక్తి కడుగబడవలెను.
అనగా తాను ఆ జనాంగములో ప్రత్యేకించబడిన వాడయినప్పుడు అతడు కడుగబడవలెను.

ప్రక 3:3 నీవేలాగు ఉపదేశము పొందితివో, యేలాగువింటివో జ్ఞాపకము చేసికొని, దానిని గైకొనుచు మారు మనస్సు పొందుము. నీవు జాగరూకుడవై యుండని యెడల నేను దొంగవలె వచ్చెదను. ఏ గడియను నీమీదికి వచ్చెదనో నీకు తెలియనే తెలియదు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

యోహాను తన దర్శనము నందలి ఉపదేశము జ్ఞాపకము చేసికొనగా, అది ఈనాడు ఇట్లుండెను. కాలానుగుణంగా ఉండెను.

జ్ఞానము కలవారు విందురు, బుద్ధిహీనులు విడచిపెట్టుదురు.

ప్రక 3:4 అయితే తమ వస్త్రములను అపవిత్రపరచుకొనని కొందరు సార్దీస్‌లో నీ యొద్ద ఉన్నారు. వారు అర్హులు గనుక తెల్లని వస్త్రములు ధరించుకొని నాతో కూడ సంచరించెదరు.

ఆధ్యాత్మిక వివరణ :

ప్రభువు యొక్క సమాజములన్నింటిలో, ఈనాడు, ఈ కాలములో, నా గురించి యోహాను పలికిన విషయము, సత్యము నుండి గంట కొట్టబడినట్లుగా వచ్చుచున్నవి.

ప్రక 3:5 జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును. జీవగ్రంథములో నుండి అతని పేరెంత మాత్రమును తుడుపు పెట్టక, నా తండ్రి యెదుటను, ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును.

ఆధ్యాత్మిక వివరణ :

జీవగ్రంథములో శరీరము యొక్క వివరములుండును.

ఆత్మయొక్క వివరములు,

అంతరంగము యొక్క వివరములు,

మనిషి యొక్క వివరములు ఉండును.

అతడు ఇష్టప్రకారము వ్యవహరించాడని, అనగా తన ఆత్మీయ ప్రయాణములో విచ్చలవిడిగా నడిచాడని తెలుస్తుంది.

ప్రక 3:6 సంఘములతో ఆత్మగలవాడు చెప్పుచున్న మాట చెవిగలవాడు వినునుగాక.

ప్రక 3:7 ఫిలదెల్ఫియాలో నున్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము –

దావీదు తాళపు చెవి కలిగి, యెవడును వేయలేకుండ తీయువాడును, ఎవడును తీయలేకుండ వేయువాడును అయిన సత్యస్వరూపియగు పరిశుద్ధుడు చెప్పు సంగతులేవనగా–

ఆధ్యాత్మిక వివరణ :

దావీదు తాళపు చెవి, మనుష్యుని మీద పరమునకు గల అధికారమును తెలుపును.

కనుక ఆ తాళపు చెవి త్రిప్పగానే,

ఒక తాళము తెరువబడును, ఒక తాళము మూయును.

అది ప్రభువు చిత్త ప్రకారము జరుగును.

దావీదు తాళమును విప్పుటకు లేక మూయుటకు చేయు ప్రయత్నములు నా వాక్యము చేత అంగీకరించబడలేదు.

తాళము బంధించి యుండుట దేవుని శక్తిని, ఆయన అద్భుత శక్తిని చూపవలయును,

అది కేవలము తలుపు మూసి యుంచుటకే గానీ, దాని తాళపు చెవి తెరచుటకు మరియు మూయుటకు తగియున్నది.

ప్రక 3:8 నీ క్రియలను నేనెరుగుదును. నీకున్న శక్తి కొంచెమై యుండినను, నీవు నా వాక్యమును గైకొని, నా నామము ఎరుగననలేదు. ఇదిగో తలుపు నీ యెదుట తీసి యుంచియున్నాను. దానిని ఎవడును వేయనేరడు.

ప్రక 3:9 యూదులు కాకయే, తాము యూదులమని అబద్ధమాడు సాతాను సమాజపు వారిని రప్పించెదను. వారు వచ్చి నీ పాదముల యెదుట పడి నమస్కారము చేసి, ఇదిగో నేను నిన్ను ప్రేమించితినని తెలిసికొనునట్లు చేసెదను.

ఆధ్యాత్మిక వివరణ :

భూమిమీద అబద్ధికులు, తమకు ఇష్టము కాని ఒకానొక స్థలము కలిగియున్నారు.

అబద్ధికులు విశ్వాసపు పునాదులను పాడుచేయుదురు.

సత్యము మీద నాధారపడి కట్టబడిన సంబంధముల పునాదులను పాడి చేయుదురు.

భూమిమీద అబద్ధికులు, తమ అబద్ధమును ఒప్పుకొనవలయును,

తమ యొక్క సాతాను సంబంధమైన నాలుకతో చేసిన నష్టమును తీసివేయ వలయును.

పశ్చాత్తాపము సంపూర్తి యగు వరకు,

దానిమీద నున్న దాగులు పూర్తిగా పోవునట్లు పలకను శుద్ధిచేయు వరకు,

కృపను కుమ్మరించు వరకు, ప్రయత్నించవలెను.

ఒక అబద్ధము, సీలింగు మీద నుండు తేలికయైన కాగితము వలె,

ఒక వాలు తలముపై మంచుగడ్డవలె,

మంచులో నుండి సాలెగూడు వలె నుండును.

ఒక అబద్ధము ఒక ఊహలోని నిజమును నాశనము చేయును.

ఎరుగని వారి సత్యమును,

ఒక ప్రశ్నకు ఇవ్వబడు జవాబు యొక్క నిజస్వరూపమును నాశనము చేయును.

మోసముతో మునిగిన హృదయము కలిగిన వానిలోనికి పాపపు స్థితిని అబద్ధికులు మోసికొని పోగలరు,

అట్టిచోట్ల సాతాను, పూజకు నియోగింపబడిన పెదవుల నుండి,

స్తుతింపదగిన నాలుక నుండి,

చెడిపోయిన నోటి నుండి అబద్ధములను వెళ్ళగ్రక్కును.

ప్రక 3:10 నీవు నీ ఓర్పు విషయమైన వాక్యమును గైకొంటివి గనుక భూనివాసులను శోధించుటకు లోకమంతటి మీదికి రాబోవు శోధన కాలములో నేనును నిన్ను కాపాడెదను.

ప్రక 3:11 నేను త్వరగా వచ్చుచున్నాను, ఎవడును నీ కిరీటము నపహరింపబడ కుండునట్లు, నీకు కలిగిన దానిని గట్టిగా పట్టుకొనుము.

ఆధ్యాత్మిక వివరణ :

ఇట్టి వాటిని జయించు వాని కొరకు కిరీటముంచబడి యున్నది.

చివరి వరకు నా పనులను అనుసరించు వానికి,

తన జీవితపు వస్త్రమును ప్రశస్తముగా నుంచుకొనిన వానికి,

సాక్ష్యములు పొందిన వానికి, తాను నిలిపి యుంచిన వారిని గూర్చిన సాక్ష్యములు,

పందెములో విజయము నొందిన, నా శిష్యుని కొరకు సిద్ధపరచబడి యట్టి వారిమీద

పూర్ణంగా వాక్యమునందు నిలచియున్నట్లు పరీక్షించి ఆతనిని అంగీకరించుటకు నా దండమును సిద్ధంగా నుంచితిని.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ప్రక 3:12 జయించు వానిని నా దేవుని ఆలయములో ఒక స్థంభముగా చేసెదను. అందులో నుండి వాడు ఇకమీదట ఎన్నటికి వెలుపలికిపోడు. మరియు నా దేవుని పేరును, నా క్రొత్త పేరును వానిమీద వ్రాసెను.

ఆధ్యాత్మిక వివరణ :

ప్రకటన శిలమీద ఆ పేరులు తెలుపబడినవి.
ఆ తెల్లని రాతి మీద ఆ పేరులు వ్రాయబడినవి.
పరిశుద్ధ స్తంభము మీద వ్రాయబడినవి.
ద్వారము తెరువబడినప్పుడు చెప్పబడుటకు,
నివసించుటకు యోగ్యముగా సాక్ష్యమిచ్చుటకు,
వెనుక నుండువారికి తగిన అవకాశము కలిగించుటకు

నూతన పరిసరములలో ఒక పౌర గృహమును ఆ రాజ్యములో ఆహ్వానించుటకు ఇవి గుర్తుగా సిద్ధపరచి యుంచబడినవి.

ప్రక 3:13 సంఘీయులతో ఆత్మ చెప్పుచున్న మాట చెవిగలవాడు వినును గాక.

ప్రక 3:14 లవొదికయలో ఉన్న సంఘపుదూతకు ఈలాగు వ్రాయుము – ఆమెన్ అనువాడును, నమ్మకమైన సత్యసాక్షియు దేవుని దృష్టికి ఆదియైనవాడు చెప్పుసంగతుల లేవనగా

ప్రక 3:15 నీ క్రియలను నే నెరుగుదును., నీవు చల్లగానైనను, వెచ్చగానైనను ఉండిన మేలు.

ఆధ్యాత్మిక వివరణ :

ఇక్కడ వ్రాయబడిన విధంగా,
నా వాక్యము ముందుగానే హెచ్చరించుచున్నది.
నేను మనుష్యుల యొక్క చేష్టలను ఎరుగుదును.
అందుకనుగుణంగా పరిణామములుండును.

ప్రక 3:16 నీవు వెచ్చగానైనను, చల్లగానైనను ఉండక, నులివెచ్చగా నిన్నావు గనుక నేను నిన్ను నా నోట నుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను.

ప్రక 3:17 నీవు దౌర్భాగ్యుడవును, దిక్కుమాలినవాడవును, దరిద్రవుడవును, గ్రుడ్డివాడవును, దిగంబరుడవునై యున్నావని యెరుగక – నేను ధనవంతుడను, ధనవృద్ధి చేసియున్నాను, నా కేమియు కొదవలేదని చెప్పుకొనుచున్నావు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక లేమిలో నున్నవారికి కావలసినది గ్రహింపుకు వచ్చును. ఆత్మీయతలో గ్రుడ్డి యైనవారు, మనిషి యొక్క బీదరికమును సూచించును. చెత్త, గడ్డి, పరిగె అనువానిని కాల్చగా వచ్చు మంటలను చూడలేరు.

ప్రక 3:18 నీవు ధనవృద్ధి చేసుకొనునట్లు అగ్నిలో పుటము వేయబడిన బంగారమును, నీ దిసమొల సిగ్గు కనబడకుండునట్లు ధరించుకొనుటకు తెల్లని వస్త్రములను, నీకు దృష్టి కలుగునట్లు నీ కన్నులకు కాటుకను నాయొద్ద కొనుమను నీకు బుద్ధి చెప్పుచున్నాను.

ఆధ్యాత్మిక వివరణ :

మనిషి తన బలహీనతలను విడువక ముందు,
మనిషి కాదని వదలకముందు,
ప్రోగుచేయక పూర్వము, చూడక పూర్వము,
ఆతడు ధరించు వస్త్రమునకు కావలసిన అనువైన వాటిని పొంది యున్నాడు.

వ్రాయబడిన చొప్పున నేను ఉపదేశమిచ్చుచున్నాను.
ఆలస్యము లేకుండా ఈనాడే మనిషి తనయొక్క బలహీనతను గ్రహించాలి.
ఇకమీద అతడు పనికి రానివాడుగా గాని,
దయనీయ పరిస్థితిలో గాని, బీదవాడుగా గాని,
గ్రుడ్డివాడుగా గాని, దిగంబరిగా గాని లేకుండునట్లు,
అతడు వుమ్మి వేయబడిన స్థములలో విడిచి పెట్టబడకుండా,
చూడలేని కన్నులు, దిగంబరత్వము కప్పుటకు వస్త్రమును లేకుండా విడిచిపెట్టబడకూడదు.

ప్రక 3:19 నేను ప్రేమించు వారినందరిని గద్దించి శిక్షించుచున్నాను. గనుక నీవు ఆసక్తి కలిగి మారుమనస్సు పొందుము.

ఆధ్యాత్మిక వివరణ :

ప్రభువు హెచ్చరికలు తేలికగా కొట్టి వేయరాదు.
హృదయమంతటితో వానిని పరీక్షించుకొనాలి,

ఏ విధంగా విషయములు కన్పించరాదో తెలిసికొని
ఆత్మను సరిచేసికొనాలి.

ఎందుకనగా ఒప్పుదల కలిగిన ఆత్మ,
అంతరంగమును గూర్చి, ప్రవర్తనను గూర్చి,
భవిష్యత్తులో మనిషి ఎదుగుదలను గూర్చి,
శాశ్వత జీవితమునకు, బంగారు ద్వారము గుండా ప్రవేశించు వారిని గూర్చి మంచిగా మాట్లాడును.

ప్రక 3:20 ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతని యొద్దకు వచ్చి, అతనితో నేనును, నాతో కూడ అతడును భోజనము చేతుము.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

విశ్వాస గృహములో అతడు గుర్తింపబడును.
అప్పుడతడు దేవుని స్నేహితుడుగా అంగీకరించబడును.
అప్పుడు నేను అతని పాత్ర నిండి పొర్లునట్లు చేయుదును.
అప్పుడు అతడు సంపాదించుకొన్న ధనము అతనికిత్తును.

ప్రక 3:21 నేను జయించి, నా తండ్రితో కూడ, ఆయన సింహాసనము నందు కూర్చుండి యున్న ప్రకారము జయించు వానిని నాతో కూడ నా సింహాసనమునందు కూర్చుండ నిచ్చెదను.

ఆధ్యాత్మిక వివరణ :

జయించినవారు అనగా కిరీటము నొందినవారు మాత్రమే నా సింహాసనము మీద నాతో కూడ నుందురు.

ప్రక 3:22 సంఘములతో ఆత్మ చెప్పుచున్న మాట చెవి గలవాడు వినును గాక.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటన 4వ అధ్యాయము

ప్రక 4:1 ఈ సంగతులు జరిగిన తరువాత నేను చూడగా, అదిగో పరలోకమందు ఒక తలుపు తెరువబడి యుండెను. మరి నేను మొదట వినిన స్వరము బూరధ్వని వలె నాతో మాటలాడగా వింటిని. ఆ మాటలాడిన వాడు - ఇక్కడికి ఎక్కి రమ్ము, ఇకమీదట జరుగవలసిన వాటిని నీకు కనుపరచెదననెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

పరలోకంలో తెరచి యుంచబడిన ద్వారము
బాధను తొలగించు మహాద్వారము.
మూడవ రాజ్యమును వేరు చేయు ద్వారము,
దేవుని భయమునకు నాందియైన ద్వారము
కృపాగమ్యమునకు చేర్చు మార్గమును చూపునట్టి ద్వారము,
లేక ప్రత్యేకించబడిన గమ్యమునకు ద్వారమునై యున్నది.
తెరచుట కొరకు తట్టు సమయమునకు ఆవలిది,
వెదకుటకు మించిన సమయమునకు సంబంధించినది,
కృప కొరకు వేడుకొనుటకు మించిన సమయమునై యున్నది.
ఆ తెరచిన ద్వారము, అందరు దానిద్వారా వెళ్ళుట కొరకు,
సమాధులు తమలో నున్న చనిపోయిన వారిని విడచినప్పుడు,
అవి నమ్మకముతో నడచుచుండగా,
వారు పెద్ద శబ్దముతో నడచుచుండగా, వారి కొరకై యున్నది.

పరలోకములో తెరచి యుంచిన ద్వారము, హృదయములోని ప్రశ్నలకు తగిన జవాబు నిచ్చు సందేశము గలది.

అది, ప్రకటనకు సంబంధించిన విషయమును, ప్రకటించుటకునూ,
బహిర్గతము చేయుటకును,
ప్రకటించుటకును, ప్రవేశ పెట్టుటకును
ప్రథమ శబ్దమును కలిగియుండును.

ప్రక 4:2 వెంటనే నేను ఆత్మవశుడనైతిని. ఇదిగో పరలోకమందు ఒక సింహాసనము వేయబడి యుండెను. సింహాసనమునందు ఒకడు ఆసీనుడై యుండెను.

ప్రక 4:3 ఆసీనుడైనవాడు దృష్టికి సూర్యకాంత పద్మరాగములను పోలినవాడు, మరకతము వలె ప్రకాశించు ఇంద్రధనుస్సు సింహాసనమును ఆవరించి యుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

దానిమీద కూర్చున్న వ్యక్తి ప్రకాశవంతముగా నుండి, సిలువ వలన మచ్చనొందెను.

ఆ సింహాసనము చుట్టు వెలుగు నిండి యుండెను.

మరకతము వలె నుండి, ఏడు రంగులుగా విభజింపబడినట్లుగా నుండెను.

ప్రక 4:4 సింహాసనము చుట్టు ఇరువది నాలుగు సింహాసనములుండెను. ఈ సింహాసనములందు ఇరువది నలుగురు పెద్దలు తెల్లని వస్త్రములు ధరించుకొని, తమ తలలమీద సువర్ణ కిరీటములు పెట్టుకొన్నవారై కూర్చుండిరి.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ 24 సింహాసనములు, నూతనంగా ప్రారంభింపబడునట్టి, మూడు పేటల స్థితిని, తెలుపును.

రాజుయొక్క మెట్టును బట్టి, ఆ పెద్దలు తమ విధి నిర్వహణకు పిలువబడిరి.

విడుదల చేయబడు వరకు,

దావీదు వంశమును బట్టి, వరుసలో నియోగించబడిరి.

ప్రక 4:5 ఆ సింహాసనములో నుండి మెరుపులను, ధ్వనులను, ఉరుములును బయలు దేరుచున్నవి. మరియు ఆ సింహాసనము యెదుట ఏడు దీపములు ప్రజ్వలించు చున్నవి. అవి దేవుని ఏడు ఆత్మలు.

ఆధ్యాత్మిక వివరణ :

అధికారమంతటికి,

శక్తికంతటికిని,

దేవుని సింహాసనము యొక్క వర్ణన, మూలమై యున్నది.

శబ్దములు వినబడుచున్నవి, ఒకచోటు నుండి మరొక చోటుకు పంపబడు చున్నవి.

సింహాసనము ముందు వెలుగుచున్న ఏడు దీపముల వలె,

అవి ఆత్మకు సంబంధించిన భాషలై యున్నవి.

ప్రక 4:6 మరియు ఆ సింహాసనము యెదుట స్ఫటికము పోలిన గాజువంటి సముద్ర మున్నట్టుండెను. ఆ సింహాసనమునకు మధ్యను, సింహాసనమందుచుట్టును, ముందు వెనుక కన్నులతో నిండిన నాలుగు జీవులుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ సింహాసనమునకు సమీపమున,

జ్ఞానము అవుసరమై యున్నది,

ఎంపిక చేయుటకు కావలసిన జ్ఞానము,

కన్నుల ముందు కన్పిస్తున్న దానిని పొందుటకు కావలసిన జ్ఞానము,

చెవులకు ఇంపుగా వున్న దానిని వినుటకు కావలసిన జ్ఞానము,

చూచుటకు కావలసిన జ్ఞానము,

గతంలో జరిగినట్టి, ఇప్పుడు జరుగుచున్నట్టి మరియు భవిష్యత్తులో జరుగబోవు వాటిని గ్రహించగల జ్ఞానము కలిగియుండాలి.

సింహాసమున్న గది యొక్క దర్శనమును చూడండి, అది మనిషి యొక్క భయములను చూపును.

అది దేవుని భయమునకు లోబడును,
అది మనిషి యొక్క సమయమునకు అనుగుణంగా నుండును.

ప్రక 4:7 మొదటి జీవి సింహము వంటిది. రెండవ జీవి దూడవంటిది. మూడవ జీవి మనుష్యుని ముఖమువంటి ముఖము గలది. నాలుగవ జీవి ఎగురుచున్న పక్షి రాజు వంటిది.

ఆధ్యాత్మిక వివరణ :

ఈ వివరణలు వాటికి గల సంబంధములకు సంబంధించినవి.
ఈ నిర్ణయములు ప్రక్కత్రోవ పట్టనివి.
అవి వేరు స్థలములో నుంచబడినివి,
అవి పొరబాటు పడనివి,
అవి తప్పుగా చూపబడనివి,
అవి పొరబాటుగా చూపబడనివి,
అవి పొరబాటుగా వర్ణించబడనివి,
అవి పూర్తి ఎంపిక చేయబడినవి కావు,
వారి నడకను బట్టి, వాటి పనిని బట్టి,
అవి యుండే ఆకృతిని బట్టి, భాషను బట్టి,
జయించుట విషయములో, పూజించుటలో,
స్తుతించుటలో, పెంపు చేయుటలో,
లోబడి యుండుటలో అవి సాటిలేనివి.
అది చూడడానికి అన్నీ కలిసి యున్నవి కావు,
ఉనికిలో, శక్తి గలిగి యుండుటలో భిన్నత్వము గలవి.

ప్రక 4:8 ఆ నాలుగు జీవులలో ప్రతిజీవికి ఆరేసి రెక్కలుండెను. అవి చుట్టును రెక్కల లోపలను, కన్నులతో నిండి యున్నవి, అవి భూత, వర్తమాన, భవిష్యత్కాలము లలో ఉండు సర్వాధికారియు, దేవుడునగు ప్రభువు పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు అని మానక రాత్రింబవళ్లు చెప్పుచుండును.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని వివరణలు తమ యొక్క తాత్పర్యమును మార్చుచున్నవి.

ఎందుకనగా కుమారుడు భూమిమీద పుట్టి, తన రాజ్యమును ఏర్పరచుటకు వచ్చెను.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ప్రక 4:9 ఆ సింహాసనము నందు ఆసీనుడై యుండి యుగయుగములు జీవించుచున్న వానికి మహిమయు, ఘనతయు, కృతజ్ఞతాస్తుతులును కలుగును గాకని జీవులు కీర్తించుచుండగా -

ప్రక 4:10 ఆ యిరువది నలుగురు పెద్దలు, సింహాసనమునందు ఆసీనుడై యుండు వాని యెదుట సాగిలపడి యుగయుగములు జీవించుచున్న వానికి, నమస్కారము చేయుచు, ప్రభువా, మా దేవా, నీవు సమస్తమును సృష్టించితివి.

ప్రక 4:11 నీ చిత్తమును బట్టి అవి యుండెను. దానిని బట్టియే సృష్టింపబడెను. గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొందనర్హుడవని చెప్పుచు, తమ కిరీటములను ఆ సింహాసనము యెదుట వేసిరి.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని నియమములకు రాజ్యాధికార గౌరవమును చూపునట్టి ఘనత కలదు.

పూర్తిగా గౌరవించునట్టి స్థితి,

దేవుని సింహాసనమునకు ఇవ్వవలసిన గౌరవము,

దావీదు సింహాసనమునకు చూపవలసిన గౌరవ మర్యాదలు,

సిలువ ధ్వజమును, దండమును శాశ్వతంగా పట్టుకొని,

గొఱ్ఱెపిల్ల వధువు సంఘమును పట్టుకొనియున్న దేవునికి మహిమ కలుగును.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటన 5వ అధ్యాయము

ప్రక 5:1 మరియు లోపటను వెలుపటను వ్రాత కలిగి, యేడు ముద్రలు గట్టిగా వేసియున్న యొక గ్రంథము సింహాసనమునందు ఆసీనుడై యుండువాని కుడిచేత చూచితిని.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వ్రాయబడిన దాని ప్రకారము అది అంగీకరించబడెను.

సహాయము చేయుటకు అధికారము పొందుటకు కావలసిన మూల్యమును చెల్లించువానిచేత అంగీకరించబడెను.

ఆ వ్రాత మనుష్యుల పాపములు ఉన్నవి ఉన్నట్లుగా
ఉండినవి ఉండినట్లుగా
ఉండబోవునవి ఉండబోవునట్లుగా రికార్డు చేయబడినవి.

దేవుని ఏడాత్మల చేత ఆ వ్రాత ముద్రింపబడెను.

ప్రక 5:2 మరియు దాని ముద్రలు తీసి ఆ గ్రంథము విప్పుటకు యోగ్యుడైన వాడెవడని బలిష్ఠుడైన యొక దేవదూత బిగ్గరగా ప్రకటింపగా చూచితిని.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ మాటలు ప్రకటింపగా తగిన జవాబు కొరకు ఎదురు చూడబడినది.

ప్రక 5:3 అయితే పరలోకమందు గాని భూమి క్రింద గాని, ఆ గ్రంథము విప్పుటకైనను చూచుటకైనను ఎవనికిని శక్తి లేకపోయెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ కూడిన సమాజములో నుండి ఆ దేవదూతకు జవాబివ్వబడెను.

ప్రక 5:4 ఆ గ్రంథము విప్పుటకైనను, చూచుటకైనను, యోగ్యుడెవడును కనబడనందున నేను బహుగా ఏడ్చుచుండగా,

ఆధ్యాత్మిక వివరణ :

అతని పాపముల ముందు మనుష్యుని కన్నీళ్లు చిందించబడెను.

ఆ దేవదూతల ఎదుట, తమ దేవుని యెదుట కన్నీళ్లు చిందించ బడెను.

దావీదు తాళపు చెవులు కలిగియున్న వానికి తప్ప
ఆ లోపల వెలుపల ముద్రించబడిన ఆ వ్రాతను
ఎవరును చదువకుండా అప్పుడు కన్నీళ్లు
రాల్చబడుచుండెను.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ప్రక 5:5 ఆ పెద్దలలో ఒకడు ఏడువకము. ఇదిగో దావీదుకు చిగురైన యూదా గోత్రపు సింహము ఏడు ముద్రలను తీసి ఆ గ్రంథమును విప్పుటకై జయము పొందెనని నాతో చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక కన్నీళ్ల నడుమ మనుష్యుని వ్రాత విప్పబడెను.

ముద్రలు విప్పబడెను.

దానిలోని విలువైన అంశముల కొరకు విప్పబడెను,

అది తండ్రి సింహాసనము ముందు విప్పబడెను.

ప్రక 5:6 మరియు సింహాసనమునకును ఆ నాలుగు జీవులకును, పెద్దలకును మధ్యను, వధింపబడినట్లుండిన గొఱ్ఱెపిల్ల నిలిచి యుండుట చూచితిని. ఆ గొఱ్ఱెపిల్లకు ఏడు కొమ్ములు, ఏడు కన్నులును వుండెను. ఆ కన్నులు భూమి యందంతటికి పంపబడిన దేవుని యేడు ఆత్మలు.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు యోహాను, దేవుని గొఱ్ఱెపిల్ల నిలచి యున్న ప్రదేశమును కలియజూచెను.

సిలువ మీద నుండి ప్రవహించుచున్న రక్తముతో,

అర్పణకు సూచనగాను,

దేవుని యొక్క బహుమతిగాను,

మనుష్యుని కొరకు నేను పంపిన పరిశుద్ధాత్మ యొక్క ప్రత్యక్షతతోను గుర్తించెను.

ప్రక 5:7 ఆయన వచ్చి సింహాసనమునందు ఆసీనుడై యుండువాని కుడిచేతిలో నుండి ఆ గ్రంథమును తీసికొనెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ విధంగా ఆ వ్రాత మార్చబడెను, దానిలో ఉండిన వివరము లన్నింటితో అంగీకరించబడెను.

ప్రక 5:8 ఆయన దానిని తీసికొనినప్పుడు ఆ నాలుగు జీవులును, వీణెలను, ధూప ద్రవ్యములతో నిండిన సువర్ణ పాత్రలను పట్టుకొనియున్న ఆ ఇరువది నలుగురు పెద్దలును, ఆ గొఱ్ఱెపిల్ల యెదుట సాగిలపడిరి. ఈ పాత్రలు పరిశుద్ధుల ప్రార్థనలు.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ వ్రాతను అంగీకరించుట అనునది,

మనుష్యుని నుండి పునరేకీకరణ ఖాయపరచబడినది.

దేవునితో పునరేకీకరణ ఖాయపరచబడినది,
అది ఆనందపు అలను తెచ్చును, ప్రార్ధన అలను,
స్తుతి అలను, ఆరాధన అలను,
మహిమ అలను, భూమిమీద కృప అలను తెచ్చును.

ప్రక 5:9 ఆ పెద్దలు నీవు ఆ గ్రంథమును తీసికొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు. నీవు వధింపబడిన వాడవై నీ రక్తమిచ్చి ప్రతి వంశములోను ఆయా భాషలు మాటలాడువారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవుని కొరకు మనుష్యులను కొని, మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను, యాజకులనుగాను చేసితివి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ విధంగా స్తుతి పాడబడినది.
ఆ విధంగా సంబంధ బాంధవ్యం ప్రారంభమయినది,
ఆ విధంగా గృహమునకు మార్గము తెలుపబడినది.

ప్రక 5:10 మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను, యాజకులను గాను, చేసితిని గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్త పాట పాడుదురు.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ విధంగా స్థితిలో మార్పు సిద్ధపరచబడినది,
మనుష్యుని ఘనత ప్రకటించబడినది,
భూరాజులకు, ఆ రాజు చేసిన వాగ్దానము ఎత్తి పట్టబడినది.

ప్రక 5:11 మరియు నేను చూడగా సింహాసనమును, జీవులను, పెద్దలను ఆవరించి యున్న అనేక దూతల స్వరము వినబడెను. వారి లెక్క కోట్లకొలదిగా నుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక పరలోక సమూహము ఏకకంఠముతో నింపబడిరి.
ఐక్యతా స్వరముతో నింపబడిరి.
రాజు యొక్క కీర్తనతోను, గొఱ్ఱెపిల్ల యొక్క సంకీర్తనతో నింపడిరి.

ప్రక 5:12 వారు – వధింపబడిన గొఱ్ఱెపిల్ల, శక్తియు, ఐశ్వర్యమును, జ్ఞానమును, బలమును, ఘనతయు, మహిమయు, స్తోత్రమును పొంద నర్హుడని గొప్ప స్వరముతో చెప్పుచుండిరి.

ఒక కీర్తన రాగా, అది పరలోకమును నింపెను.
అది భూమి మీదికి దిగి వచ్చెను.

ప్రక 5:13 అంతట పరలోకమందును, భూలోకమందును, భూమి క్రిందను, సముద్రము లోను ఉన్న ప్రతి సృష్టము, అనగా వాటిలో నున్న సర్వమును, సింహాసనాశీనుడై యున్న వానికిని గొఱ్ఱెపిల్లకును, స్తోత్రమును, ఘనతయు, మహిమయు ప్రభావ మును యుగయుగములు కలుగునుగాకని చెప్పుట వింటిని.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక పరలోకపు గానము భూలోకము నందలి ప్రతి మోకాలును రాజులకు రాజు ముందు వంగునట్లు జరుగును.

ప్రక 5:14 ఆ నాలుగు జీవులు – ఆమెన్ అని చెప్పగా ఆ పెద్దలు సాగిలపడి నమస్కారము చేసిరి.

ఆధ్యాత్మిక వివరణ :

యోహాను వివరించిన విధముగా అది జరుగును.

యోహాను వ్రాసినట్లుగా, మనుష్యుని యెదుట, ఆ కాలము కన్పించును.

యోహాను సూచించిన విధంగా, భూమి చెడుతో నిండి యుండును.

ముద్రలు పగులగొట్టబడగా,

దేవుని నిర్ణయములు, మనుష్యులతో చెప్పబడినట్లుగా

మనుష్యుల సమక్షములోనికి సిద్ధపరచబడినట్లుగా దేవుని నిర్ణయములు కొనిరాబడినవి.

# ఆధ్యాత్మిక వివరణ : ప్రకటన 6వ అధ్యాయము

ప్రకటన 6:1 ఆ గొఱ్ఱెపిల్ల ఆ యేడు ముద్రలలో మొదటి దానిని విప్పినప్పుడు నేను చూడగా ఆ నాలుగు జీవులలో ఒకటి. 'రమ్ము అని' ఉరుము వంటి స్వరముతో చెప్పుట వింటిని.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని సేవకులు, ఆహ్వానములు ఇవ్వలేదు,
దేవుని సేవకులు, అధికారపు బలమును కలిగి యుంటారు,
ఆ దేవుని సేవకులను అంగీకరించని వారు బుద్ధిహీనులు.

ప్రక 6:2 నేను చూడగా ఇదిగో ఒక తెల్లని గుఱ్ఱము కనబడెను. దానిమీద ఒకడు విల్లు పట్టుకొని కూర్చుండి యుండెను. అతనికి ఒక కిరీటమియ్యబడెను. అతడు జయించును, జయించుటకు బయలువెళ్ళెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఒక్కొక్క గుఱ్ఱము ఒక మనిషిని చూపు రంగు,
స్వారి చేయువాడు పవిత్రమైన ఆలోచనతోను,
చేతిలో ఒక బాణములు గల ఒక విల్లుతో నుండి,
తన ప్రయాణములో ఒక వార్తాహరునిగాను,
అవుసరమైన మేరకు ఇవ్వబడి,
ఏ మాత్రము తక్కువ కాకుండా ఆయుధములు కలిగి యుండిరి.

చీకటిని జయించుటకు పర్యవేక్షకుడుగా పోవువానికి నెత్తిపై నొక కిరీట ముండెను.

మనిషి హృదయములోనికి ఆ బాణములు సారించునట్లును,
అగ్ని అంచులు కలిగిన బాణపు చివరలు తాకి వారి హృదయములను ప్రజ్వరిల్ల జేయుచు
అవి కాంతి పెరిగి మెరిసిపోవునట్లును,
ఆత్మను, అంతరంగమును ఛేదించునట్లు ఏర్పరచబడి యుండినవి అచ్చట కనిపించెను.

ప్రక 6:3 ఆయన రెండవ ముద్రను విప్పినప్పుడు – రమ్ము, అని రెండవ జీవి చెప్పుట వింటిని. (అప్పుడు ఎఱ్ఱనిదైన వేరొక గుఱ్ఱము బయలు వెళ్లెను. మనుష్యులు ఒకని నొకడు చంపుకొనునట్లు భూలోకములో సమాధానము లేకుండా చేయుటకు, ఆ గుఱ్ఱము మీద కూర్చున్న వానికి అధికారమియ్యబడెను. మరియు అతనికి పెద్ద ఖడ్గ మియ్యబడెను.)

ఆత్మీయ వివరణ :

ఆ ముద్ర విప్పబడగా, అప్పుడు ఆజ్ఞ ఇయ్యబడెను.
ప్రతి అంశము పూర్తి అయినది,
వ్రాయబడిన ప్రతి అంశము అక్కడ వుండెను,
ఆ దర్శనము యొక్క సత్యమును ప్రతి అంశము చిత్రించెను.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ప్రక 6:4 అప్పుడు ఎఱ్ఱనిదైన వేరొక గుఱ్ఱము బయలువెళ్ళెను. మనుష్యులు ఒకని ఒకరు చంపుకొనునట్లు, భూలోకములో సమాధానము లేకుండా చేయుటకు, ఆ గుఱ్ఱముమీద కూర్చున్న వానికి అధికార మియ్యబడెను మరియు అతనికి పెద్ద ఖడ్గమియ్యబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆయా దేశములలోని యుద్ధముపట్ల ఇష్టముగలవారు యుద్ధ గుఱ్ఱముల నెక్కుదురు. తినుటకు ఆహారము అవుసరము లేని గుఱ్ఱము, రక్త భూములలో గృహములో నుండునది, నష్టము కలుగకుండా, ఎక్కడ అడుగు వేయవలెనో తెలిసి యున్నట్టి,

చిమ్ముచున్న వానిని తప్పించగల తెలివి గలట్టిది,
ముందుకు దూకకుండా ఎక్కడ ఆగవలెనో తెలిసి యున్నట్టిది,
రౌతుకు ఇబ్బంది కలిగినప్పుడు రక్షణ స్థానమునకు పోవు మార్గము నెరిగి నట్టిదియునై నుండెను.
ఆ యుద్ధ గుఱ్ఱము నిప్పుల నార్పుట ఎరుగదు,
గాని దానిని పెంచుటను బాగుగా ఎరుగును.
ఆ ఎఱ్ఱనిగుఱ్ఱము యొక్క రౌతు, అనేకమందిచేత బలపరచబడుచున్నాడు,
ఒకే ఆశయము గల అనేక దేశముల జనాంగము యొక్క బలము కలదు,
నాశనము చేయగల ఆయుధము అనగా వేగముగా సంహరించ గలుగు నట్టిది,
కాళ్లు చేతులను నరికి వేయగల పదును గలది,
ఆ యుద్ధ భూమిలో నుంచు వెడల్పైన ఖడ్గమునయి యున్నది.
అది శరీరము మీద గాయము కన్పించకుండా కోయగలది.
బహు అరుదుగా నుండు ఆ భయంకరమైన గొప్ప ఖడ్గము
గుఱ్ఱము మీద నుండునప్పుడు వుపయోగించుట వీలుకానిది,
అక్కడ నున్న వ్యక్తి మాత్రమే ఉపయోగించగల్గునట్టిది,
ఒక కిటికిలో నుండి చూచుటకు అవకాశము గలది,
దానితో కోయునప్పుడు శాంతి నష్టపరచబడును.
మనిషిని మనిషి గొంతు కోయు స్థితిలో నుంచును,
భూమి మీద నుండి శాంతిని నష్టపరచగలుగునట్టి అధికారము ఆ గుఱ్ఱము మీద నుండువానికి ఇవ్వబడినది.
తాను పైకి ఎత్తలేనట్టి పెద్ద ఖడ్గము ఆయన కియ్యబడెను.
ఆ విధంగా ఇవ్వబడిన వారికి శ్రమ,
ఆ కరవాలమును వాడుటకు
దానితో ముందుకు పోవుటకు,
దానితో ఇతరులమీదికి పోయి అణచుటకు,
అవయవములు విరుగగొట్టుటకు

ఆ విచారగ్రస్థులు
ఆ నిస్సహాయులు,
ఆ గుఱ్ఱము మీద నుండువాడు క్షేమంగా దూరము నుండి చూచుచుండగా,
ఆ అరాచక స్థితి ఆతని ముందు ద్వారము నొద్ద నుండును.

ప్రక 6:5 ఆయన మూడవ ముద్రను విప్పినప్పుడు - రమ్ము, అని మూడవ జీవి చెప్పుట వింటిని - నేను చూడగా, ఇది ఒక నల్లని గుఱ్ఱము కనబడెను. దానిమీద ఒకడు త్రాసు చేత పట్టుకొని కూర్చుండి యుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ ముద్ర విప్పబడినప్పుడు యోహాను చూడుమని పలికెను.
నల్లగుఱ్ఱమును దానిమీద ఆసీనుడైన వానిని,
వస్తువులకు కొరత యేర్పడినప్పుడు, వస్తువులమ్ము వ్యాపారి కనబడెను,
తన యొద్ద కొలతల పరికరములను కలిగి,
ఆనాటి తెలుపు వ్యాపారములో నుండుటకు సిద్ధపడెను.
మరియు ఆ నల్ల వ్యాపారమును అనగా ఆ రాత్రియందు జరుగు దాని కొరకును,
రాగా ఆ నల్లగుఱ్ఱము చీకటిలో కనబడకుండెను.

ప్రక 6:6 మరియు దేనారమునకు ఒక సేరు గోధుమలనియు, దేనారమునకు మూడు సేర్ల యవలనియు, నూనెను, ద్రాక్షారసమును పాడు చేయవద్దనియు ఆ నాలుగు జీవుల మధ్య ఒక స్వరము పలికినట్లు నాకు వినబడెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ వ్యాపారి యొక్క తన సరకులను గురించిన కేక వినబడెను.
నూనెను, ద్రాక్షా రసమును సిద్ధపరచునట్టి వారి కేక కూడా వినబడెను,
దానిని కల్తీ చేయకుండా, పలుచన చేయకుండా,
దేవుని సేవకులు అతనిని తమ స్థానములోనికి తీసికొనిపోయిరి.

ప్రక 6:7 ఆయన నాలుగవ ముద్రను విప్పినప్పుడు - రమ్ము అని నాలుగవ జీవి చెప్పుట వింటిని.

ఆధ్యాత్మిక వివరణ :

ఈ ముద్రలు విప్పబడగా ప్రతి దూతయు మాట్లాడుచున్నది,
శ్రద్ధ చూపుచున్న ముద్ర మీద,
నియోగించబడిన ముద్ర మీద,
గొఱ్ఱెపిల్ల తెరచినట్టి ఆ ముద్ర మీద వారు మాట్లాడిరి.

ప్రక 6:8 అప్పుడు నేను చూడగా ఇదిగో పాండుర వర్ణము గల ఒక గుఱ్ఱము కనబడెను. దానిమీద కూర్చున్న వానిపేరు మృత్యువు. పాతాళలోకము వానిని వెంబడించెను.

ఖడ్గము వలనను, కరవు వలనను, మరణము వలనను భూమిలో నుండు క్రూరమృగముల వలనను, భూనివాసులను చంపుటకు భూమియొక్క నాలుగవ భాగము పైన అధికారము వారికియ్యబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ పాండుర వర్ణము గల గుఱ్ఱమును బట్టి దాని మీద కూర్చున వానిని బట్టియు జాగ్రత్త.

నా సేవకుడైన యోహానుకు దర్శనమున తెలియపరచిన విధంగా,

భూమిమీద నాలుగవ వంతును మరణము మరియు నరకము పాలన చేయును.

ఆయా స్థానములలో అనగా మరణ స్థావరముల నుండి ప్రోగు చేయబడిన చనిపోయిన వారి ఆత్మలకు నిలయముగా నరకముండును.

మనుష్యుల కత్తి చేత హతులైన వారును,

కరువులో చనిపోయిన వారిని,

కావలసిన ఔషధము సకాలములో దొరకక చనిపోయిన వారిని,

కాపులేని కారణమున అరణ్య జంతులకు ఆహారముగా చనిపోయిన వారిని ప్రోగుచేయును.

ఇట్టి వారు తమ గమ్యమును పూర్తి చేయలేకపోయారు,

ఎందుకనగా వారు తక్కువ కాలమే బ్రతికారు,

వెలుగు మార్గములోనికి చేయు ప్రయాణమునకు అంగీకరించబడక ముందే తమకు తెలియకుండా వారు తమ ఆత్మలను వదలివేశారు.

ప్రక 6:9 ఆయన ఐదవ ముద్రను విప్పినప్పుడు, దేవుని వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్తమును, విధింపబడిన వారి ఆత్మలను బలిపీఠము క్రింద చూచితిని.

ఆధ్యాత్మిక వివరణ :

నేను ఐదవ ముద్రను విప్పగా, నా ప్రియుడైన యోహానును ఆత్మలున్న బలిపీఠముకల గదిలో, ఆనాటి పరిస్థితులలో హతసాక్షులైనవారు,

సిలువకు హతసాక్షులుగా నయినవారు కనబడిరి.

అక్కడ, వారి యొక్క, అనగా చంపబడిన వారి సాక్ష్యమును, ఆ వాక్యమును

నా హృదయమునకు సమీపముగా ప్రేమతో నుంచుకొనిన విషయము యోహాను చూసెను.

ప్రక 6:10 వారు నాథా, సత్యస్వరూపీ, పరిశుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూనివాసులకు ప్రతి దండన చేయకయు ఉందునని బిగ్గరగా కేకలు వేసిరి.

ఆధ్యాత్మిక వివరణ :

"నేను చాలా ఆలస్యమయినందుకు, న్యాయము కోరుచున్నారని, అడుగుటను వింటిని మరియు వారికి జవాబివ్వబడును.

ప్రక 6:11 తెల్లని వస్త్రము వారిలో ప్రతివాని కియ్యబడెను. మరియు వారి వలెనే చంపబడబోవు వారి సహ దాసుల యొక్కయు, సహోదరుల యొక్కయు లెక్క పూర్తియగు వరకు, ఇంక కొంచెము కాలము విశ్రమింపవలెనని వారితో చెప్పబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ తెల్లని వస్త్రము మచ్చలు లేనిది
మంచు అంత తెల్లనిది, పరిశుభ్రమైనది
జనము లేవక ముందు వేకువ వలె శుభ్రమైనది.
అది ఒక ప్రత్యేకమైన వస్త్రము,
అది హత సాక్షుల కొరకై ప్రత్యేకించబడినది,
అది హత సాక్షుల వస్త్రము అని పిలువబడును,
దానిని వేరెవరు ధరించరాదు
మరి ఏ వస్త్రముతోను అది పోల్చదగినది కాదు,
అది సిలువ వరకు నిశ్చయత కలిగిన వారిని సూచించును.
కనుక ఆ హత సాక్షుల వధ అనునది
ఈనాటికి జరుగుచున్నది,
సాతానుకు తగిన ప్రతిఫలము ఇవ్వబడు వరకు అది సాగుతూనే వుంటుంది.
సాతాను తన మార్గము కలిగి, సాతాను వారిని పొడిచి,
సజీవుడైన దేవుని సేవకులను పాడు చేయుటకు ప్రయత్నించు వరకు వుండును.

ప్రక 6:12 ఆయన ఆరవ ముద్రను విప్పినప్పుడు నేను చూడగా పెద్ద భూకంపము కలిగెను. సూర్యుడు కంబలి వలె నలుపాయెను, చంద్రబింబ మంతయు రక్తవర్ణ మాయెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

యోహాను 6వ ముద్రను విప్పుట చూడగా
ఒక పెద్ద భూకంపము ప్రత్యక్షమాయెను,
సూర్యుడు నలుపెక్కుచుండగా,
చంద్రుడు ఎరుపెక్కుచుండగా కనిపించెను.
ఆ సమయమునకు జ్ఞానము గలవారు, భూమి యొక్క స్థితిని గమనించాలి,
భూమిమీది పొగతో ఆకాశము నింపబడుచుండగా చూచుటకు సిద్ధపడవలెను.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ప్రక 6:13 పెద్ద గాలిచేత ఊగులాడు అంజూరపు చెట్టునుండి అకాలపు కాయలు రాలినట్లు ఆకాశ నక్షత్రములు భూమిమీద రాలెను.

ఆధ్యాత్మిక వివరణ :

జ్ఞానము గలవారు భూమిని ఒక క్షణంలో చూడవలెనని తలంచుకొనాలి, భూమిని ఒక చిన్నగది క్రింద చూడవలెనని తలంచాలి.

భూమి ఒక చిన్న గదిలోనికి అమరిక కలిగియుండుట

అనునది ఒక ఘనమైన సంఘటన. అందుచేత అది మనుష్యుడు శాశ్వత కాలము గుర్తుంచుకొనవలెను.

ప్రక 6:14 మరియు ఆకాశ మండలము చుట్టబడిన గ్రంథమువలెనై తొలగిపోయెను. ప్రతి కొండయు, ప్రతి ద్వీపమును వాటి స్థానములు తప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆకాశము తరిగిపోవుచుండగా
ఆ స్థితి కల్పించబడెను,
మేఘములు విడచిపెట్టబడినవి,
మనుష్యుని దృష్టిలో, శాశ్వతమైన తెర తొలగింపబడెను,
మానవ సమూహము, తిరిగి ఏర్పరచబడినది,
అవుసరమైన చోట్ల వర్షము కురిపించుటకును,
భూమిమీద క్రొత్త నదులు రప్పించుటకు,
సముద్రములలో నూతన కెరటములు సృష్టించుటకును,
నిద్రించుచున్న స్థలములకు పునర్జన్మ కల్పించుటకు,
ప్రభువు దినము వచ్చుటకు ఈ పై విషయములన్నియు జరుగును.

ప్రక 6:15 భూరాజులును, ఘనులును, సహస్రాధిపతులును, ధనికులును, బలిష్ఠులును, ప్రతి దాసుడును, ప్రతి స్వతంత్రుడును, కొండ గుహలలోను, బండల సందులోను దాగుకొని, సింహాసనాసీనుడై యున్నవాని యొక్కయు, గొఱ్ఱెపిల్ల యొక్కయు, ఉగ్రత దినము వచ్చెను.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని ఎరుగని వారు, వారు రక్షణ కోరుదురు,

సమీపములో నుండగా, భూమి మీద దేవుని గురుతులు తమకు కనిపించి నప్పుడు, ఇది సంభవించును.

ప్రక 6:16 దానికి తాళజాలిన వాడెవడని మీరు మా మీదపడి ఆయన సన్నిధిని గొఱ్ఱెపిల్ల ఉగ్రతకును మమ్మును మరుగు చేయుడి.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని భయముచేత వారి యొక్క నిరాశ తాళుకొనబడినది,
భయము లేకుండా, దేవునియందు గౌరవముతో,

వారి నోటి నుండి ప్రకటించబడగా,
మాటలు నిరాశతో పలుకబడగా,
మారుమనస్సు అనునది పెదవుల నుండి రాకుండుట చేత
పర్వతములు పడిపోవుట చేతను, కొండలు మనుష్యుని మాటలను అంగీకరించుటచేత, జరుగును.

ప్రక 6:17 ఆయన ఉగ్రత దినము వచ్చి పడుచున్నది. దానిని తాళుకొనగలవాడెవడు?
ఆధ్యాత్మిక వివరణ :

కేవలము నా సేవకులు మాత్రమే అని ప్రభువు పలుకుచున్నాడు.

# ఆధ్యాత్మిక వివరణ - ప్రకటన 7వ అధ్యాయము

ప్రక 7:1 అటు తరువాత భూమి యొక్క నాలుగు దిక్కులలో నలుగురు దేవదూతలు నిలిచియుండి, భూమి మీదనైనను, సముద్రము మీదనైనను, ఏ చెట్టు మీదనైను గాలి వీచకుండునట్లు, భూమి యొక్క నాలుగు దిక్కుల వాయువులను పట్టుకొని యుండగా చూచితిని,

ఆధ్యాత్మిక వివరణ :

ఈ దూతలు సాతాను యొక్క అనుచరులు,
భూమిమీద బాధలను తీసికొని వచ్చుచున్నవి,
భూమిమీద నుండు గాలికి అంతరాయములు కలుగజేయుచున్నవి,
అవి ఏనాడో మనిషి యొక్క క్షేమము కొరకు స్థిరపరచబడినవి.

ప్రక 7:2 మరియు సజీవుడగు దేవుని ముద్ర గల వేరొక దూత సూర్యోదయ దిశనుండి పైకి వచ్చుట చూచితిని. భూమికిని సముద్రమునకును, హాని కలుగజేయుటకై అధికారము పొందిన నలుగురు దూతలతో

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు యోహాను ప్రభువు యొక్క దూతను చూశాడు. సజీవుడైన దేవుని ముద్ర కలిగియున్న, చీకటిలోని నాలుగు దూతల జాగ్రత్తను కోరుచున్నవి.

ప్రక 7:3 ఈ దూత - మేము మా దేవుని దాసులను వారి నొసళ్ల యందు ముద్రించు వరకు భూమికైనను, సముద్రమునకైనను, చెట్లకైన హాని చేయవద్దని బిగ్గరగా చెప్పెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

చీకటి దూతకు ప్రభువు దూత ఆజ్ఞాపించుచున్నది. వారు చేయుచున్నది ఆపునట్లును, నాలుగు దిక్కుల గాలిమీద తమ బలమును సడలించునట్లును ఆజ్ఞాపించును.

దేవుని ఆలోచన ప్రారంభింపబడు వరకు దేనిని ప్రారంభింప బడకుండు నట్లును, తన సేవకులను ముద్రించుటయు, దూతలచేత పూర్తి చేయబడు వరకు తిరిగి ప్రారంభించకుండునట్లు ఆజ్ఞాపించెను.

ప్రక 7:4 మరియు ముద్రింపబడిన వారి లెక్క చెప్పగా వింటిని. ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలో ముద్రింపబడిన వారు లక్ష నలువది నాలుగువేల మంది,

ప్రక 7:5 యూదా గోత్రములో ముద్రింపబడిన వారు పండ్రెండు వేలమంది, రూబేను

గోత్రములో పండ్రెండు వేలమంది, గాదు గోత్రములో పండ్రెండు వేలమంది.

ప్రక 7:6 ఆషేరు గోత్రములో 12 వేలమంది, నప్తావి గోత్రములో పండ్రెండు వేల మంది, మనష్షే గోత్రములో పండ్రెండు వేలమంది.

ప్రక 7:7 షిమ్యోను గోత్రములో పండ్రెండు వేలమంది, లేవి గోత్రములో పండ్రెండు వేలమంది, ఇశ్శాఖారు గోత్రములో పండ్రెండు వేలమంది.

ప్రక 7:8 జెబూలూను గోత్రములో పండ్రెండు వేలమంది, యోసేపు గోత్రములో పండ్రెండు వేలమంది, బెన్యామీను గోత్రములో పండ్రెండు వేలమంది ముద్రింప బడిరి.

ప్రక 7:9 అటు తరువాత నేను చూడగా ఇదిగో ప్రతి జనములో నుండి, ప్రతి వంశములో నుండియు, ప్రజలలో నుండియు, ఆయా భాషలు మాటలాడు వారిలో నుండియు వచ్చి, యెవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్రములు ధరించుకొన్న వారై, ఖర్జూర మట్టలును చేత పట్టుకొని సింహాసనము ఎదుటను, గొఱ్ఱెపిల్ల యెదుటను నిలువబడి

ఆధ్యాత్మిక వివరణ :

లెక్కలేనంత మంది కనబడిరి.

ఘనత కలిగిన అనేకమంది,

సింహాసనము ముందు నిలువబడి యుండి, గొఱ్ఱెపిల్ల ముందు గౌరవము చూపుచూ నిలబడెను.

మొదటగా వచ్చిన ఆలయము యొక్క ఘనత,

దేవుని గొఱ్ఱెపిల్లయైన వధువు సంఘముతో,

మంచి కాపరి యొక్క ఆలయము కనిపించెను.

మనుష్యుల సంఖ్యను మించిన సమూరములను గూర్చి వినిపించెను,

'గొఱ్ఱెపిల్లకు హోసన్నా' వినిపించబడెను,

ప్రభువును స్తుతించుచుండగా, ఆ స్వరముల సమూహము, అలలు అలలుగా వినిపింపజేసెను.

ప్రక 7:10 సింహాసనాసీనుడైన మా దేవునికిని, గొఱ్ఱెపిల్లకును, మా రక్షణకై స్తోత్రమని మహాశబ్దముతో ఎలుగెత్తి చెప్పిరి.

ఆధ్యాత్మిక వివరణ :

సజీవుడైన దేవునికి ఘనతను చెల్లిస్తూ,

తమ పెదవులతో ఒప్పుకొని, తమ మాటలతో, తమ రక్షణకు పాత్రమైన వానికి స్తుతి చెల్లించుచుండిరి.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ప్రక 7:11 దేవదూతలందరును, సింహాసనము చుట్టునూ, పెద్దలచుట్టును, ఆ నాలుగు జీవుల చుట్టును, నిలవబడి యుండిరి.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ పెద్దలు, ఆ దేవదూతలు, ఆ సేవకులును మోకరిల్లి దేవునికి పూజ చేయుటకు ప్రారంభించిరి.

ప్రక 7:12 వారు సింహాసనము యెదుట సాష్టాంగపడి – ఆమెన్; యుగయుగముల వరకు, మా దేవునికి స్తోత్రమును, మహిమయు, ఘనతయు, శక్తియు, బలమును, కలుగునుగాకయని చెప్పుచూ దేవునికి నమస్కారము చేసిరి. ఆమెన్.

ఆధ్యాత్మిక వివరణ :

ఇవ్వబడుతున్న ఆ గౌరవము ఆ విధంగా గుర్తింపబడినది,

ఆ విధంగా గౌరవము చూపబడింది,

ఆ విధంగా గౌరవము అందరూ అంగీకరించేవారు.

ప్రక 7:13 పెద్దలలో ఒకడు – తెల్లని వస్త్రములు ధరించుకొనియున్న వీరెవరు ? ఎక్కడ నుండి వచ్చిరని నన్ను అడిగెను,

ఆధ్యాత్మిక వివరణ :

అవగాహన కొరకు ఆ ప్రశ్నలు అడుగబడినవి

జ్ఞాన తృష్ణతో ప్రశ్నలు అడుగబడినవి.

ప్రక 7:14 అందుకు నేను – అయ్యా నీకే తెలియుననగా అతడు ఈలాగు నాతో చెప్పెను. వీరు మహా శ్రమల నుండి వచ్చినవారు. గొఱ్ఱెపిల్ల రక్తములో తమ వస్త్రముల ఉదుకుకొని, వాటిని తెలుపు చేసికొనిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వీరు విశ్వాసములో పెరిగిన వారు,

తాము పర్వతములు ఎక్కినవారు, తాము ఎదిరించిన వాటిని జయించిన వారు,

అనగా దేవుని వాక్యముతోను, తమ సాక్ష్యము యొక్క బలముతోను,

శుద్ధి చేయు అగ్ని శుద్ధి చేయకుండా ఉండునట్టి, అంటుకొనకుండా వుండునట్టి,

గాలిలో ఎగురునట్లు మంటలను రేపుచున్నట్టి స్థితి,

ఆ ఇంధనము నుండి ఎగసిపడుతున్న మంటలు కనబడకుండా పోవునట్టి స్థితిలో,

ఆ స్థితి మనిషికి అతిసమీపముగా నుండగా,

మనిషి కొరకు, మనిషిచేత చేయబడు మంటను కలిగి యున్నది.

ప్రక 7:15 అందువలన వారు దేవుని సింహాసనము ఎదుట ఉండి, రాత్రింబవళ్లు ఆయన ఆలయములో ఆయనను సేవించుచున్నారు. సింహాసనాసీనుడైనవాడు తానే తన గుడారము వారిమీద కప్పును.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని సింహాసనము ముందు వారి వివరములు గౌరవముగా నిలబెట్టబడెను.

వారు సాధించినవి ఎంతో సంతోషంగా దేవునిచేత నమోదు చేయబడినవి.

వారికి పూలమాలలు ఖాయపర్చబడినవి.

కనుక వారి శిరములకు కిరీటముండెను.

ప్రక 7:16 వారికి ఇక మీదట ఆకలియైనను, దాహమైనను ఉండదు.

సూర్యుని ఎండయైనను, ఏ వడగాలియైనను వారికి తగులదు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

తమ ప్రియమైన దేవుని గృహములో వారు వాగ్దానపు బిడ్డలుగా వున్నారు.

తండ్రి నివాసములో ఉంచబడునట్టి దేవుని బిడ్డలై యున్నారు.

ప్రక 7:17 ఏలయనగా సింహాసన మధ్యమందుండు గొఱ్ఱెపిల్ల వారికి కాపరియై, జీవజలముల బుగ్గల యొద్దకు వారిని నడిపించును. దేవుడే వారి కన్నుల నుండి ప్రతి బాష్పబిందువును తుడిచివేయును.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ కాపరి యొక్క మందలో వారు నిలచి యుందురు,
పచ్చికబయలు నిత్యము నిలచి యుండును,
జీవజలముల ఊటలు ఎల్లప్పుడు ప్రవహించును,
ప్రతి కన్నును కాపాడుటకు కావలసిన వస్త్రము వారికున్నది.

# ఆధ్యాత్మిక వివరణ - ప్రకటన 8వ అధ్యాయము

ప్రక 8:1 ఆయన ఏడవ ముద్రను విప్పినప్పుడు పరలోకమందు ఇంచుమించు అరగంట సేపు నిశ్శబ్దముగా ఉండెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఏడవ ముద్ర విప్పినప్పుడు
దేవుని పవిత్రత పరలోకమంతయు వ్యాపించెను.
అందరు మోకరించునట్లు చేసెను,
ఆ స్థలమంతయు నిశ్శబ్దమావహించెను,
ఆయన సింహాసనము ముందునకు, చేయబడుచున్న విన్నపములకు చెవి యొగ్గెను.

ప్రక 8:2 అంతట నేను దేవుని యెదుట నిలుచు ఏడుగురు దూతలను చూచితిని. వారికి ఏడు బూరలియ్యబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

భూమియందంతట వినిపింపబడుటకు ఒక్కొక దూతకు ఒక బూర ఇవ్వబడెను.

బూర నుండి శబ్దము వలె, దేవుని చిత్తము కూడా జరుగును. భూమి మీదను పరలోక మందును సూచనలతో నిండి జరుగును.

దేవుని కుటుంబములో స్థాపింపబడని వారికి జరుగు ఇబ్బందులతో,
నాశన పాత్రుడైన దేవదూత దాటిపోకుండా వున్న వారితో,
ఆత్మను పొందని మరియు దానిని మోసికొని రానివారితో,
కాలానుగుణంగా జ్ఞానము పొందనివారు,
రారాజు రాకడకు సిద్ధపడని వారికి,
రక్షణ కొరకు అటు, ఇటు పరుగెత్తు వారితో,
గుహలు గల ఆ స్థానమునకు బహు వేగముగా పోవుటకు,
తాము ఉండదగిన ప్రదేశము కొరకు ఉన్నత స్థలముకు వెళ్ళు వారితో ఇబ్బందులు వెళ్ళును.

ప్రక 8:3 మరియు సువర్ణ ధూపార్తిచేత పట్టుకొనియున్న వేరొక దూతవచ్చి, బలిపీఠము ఎదుట నిలువగా సింహాసనము ఎదుట నున్న సువర్ణ బలిపీఠము పైన పరిశుద్ధులందరి ప్రార్థనలతో కలుపుటకై అతనికి ధూపద్రవ్యములు ఇయ్యబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

బంగారపు పాత్ర పట్టుకొనిన ఆ దూత,
దైవ పీఠము ముందు నిలబడెను.
సువాసనను అందుకొని ప్రార్థన జరుపుటకు,

నిప్పు సహాయముతో పీఠము మీద ధూపము వేయనెంచెను.
ఆ పీఠము మీదనున్న పరిశుద్ధుల ప్రార్థనలు చూశాడు.
ఉన్నత స్థలమునకు పోవుటకు అంతా సిద్ధంగా ఉన్నట్లు గ్రహించాడు.

ప్రక 8:4 అప్పుడా ధూపద్రవ్యముల పొగ పరిశుద్ధుల ప్రార్థనలతో కలిసి దూత చేతిలో నుండి పైకి లేచి దేవుని సన్నిధిని చేరెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ ధూప ద్రవ్యము యొక్క కమ్మని సువాసన,
ఆ ధూప ద్రవ్యముతో కలసి, గొఱ్ఱెపిల్ల యొక్క పీఠము నుండి వచ్చుచున్న ప్రార్థనలతో కలసిపోయెను.
కనుక ఆ ప్రార్థనలు సజీవుడైన దేవుని సన్నిధికి కొని రాబడెను.

ప్రక 8:5 ఆ దూత ధూపార్తిని తీసికొని బలిపీఠముపై నున్న నిప్పుతో దానిని నింపి, భూమిమీద పడవేయగా, ఉరుములు, ధ్వనులు, మెరుపులు, భూకంపమును కలిగెను.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని చిత్తమును దేవదూత తెలుపగనే,
గొఱ్ఱెపిల్ల పీఠము నుండి సమీకరించబడిన, పరలోకపు అగ్నిని
ఇప్పటికిని భూలోకవాసులు అంగీకరించుట లేదు.
ఆ విధంగా దేవుని ఉగ్రత రేపబడినది.
దేవుని ఉగ్రతభూమి మీదికి దిగబోతున్నది.
పాపము చేయుచున్న వారిని వెదకి వారిమీదికి అగ్ని దిగుచున్నది.
అనగా సృష్టిని వ్యతిరేకించువారు, త్యాగమును అంగీకరించని వారు,
చెప్పిన మాటను నిలబెట్టుకొనని వారు, ప్రజలకు దాసులైనవారు,
మనిషి యొక్క విచారమునకు కారణమైన వారిమీది దిగును.
కనుక దేవుని నుండి వచ్చుచున్న ధ్వనులు, ఆయన ఉగ్రత యొక్క రాకడను గూర్చి,
ఆయన తన కృపాకాలము పూర్తి చేసినట్లు గ్రహించునట్లు,
దేవునికి తమ సమయము నీయని ప్రజలను బాగు చేయునట్లు,
దేవుడు ముందుగానే హెచ్చరించి ఆ ప్రజలకును,
ఏ మాత్రము సమయమును విడచిపెట్టుట లేదు,

ప్రక 8:6 అంతట ఏడు బూరలు పట్టుకొని యున్న ఆ యేడుగురు దూతలు ఊదుటకు సిద్ధపడిరి.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ ఏడు బూరలు భూమిమీద వినిపించబడుచున్నది.
పరలోకము నుండి ఒక్కొక్క బూర శబ్దము వినబడగా,
భూమి మీద భయోత్పాతము కలుగును,
భూమి మారుమ్రోగును,
భూమిమీద నాశనము కలుగును,
కనుక జీవితము ముగించబడుట దేవుని కార్యముగా ప్రారంభమగును,
జీవితము బాగుపడుటకు అవకాశము లేని స్థితికి, మనుష్యుని గమ్యమునకు పాపము విడచిపెట్టబడును,
అందుచేత దేవుని సన్నిధానము నుండి మనిషి పారద్రోలబడును,
ఈ విషయము నాతడు గ్రహించ నుద్దేశము కలిగియుండడు,
మనిషికి అందకుండా యుండు ప్రదేశములోను తాళపుచెవుల గుత్తిలో,
పరలోకపు తాళపుచెవులు ఉంచబడును.

ప్రక 8:7 మొదటి దూత బూర ఊదినప్పుడు రక్తముతో మిళితమైన వడగండ్లను అగ్నియు పుట్టి భూమిపైన పడవేయబడెను. అందువలన భూమిలో మూడవ భాగము కాలిపోయెను. చెట్లలో మూడవ భాగమును కాలిపోయెను, పచ్చగడ్డి యంతయు కాలిపోయెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక మొదటి దూత యొక్క బూర శబ్దమును, భూమిమీది వారు విందురు.
వారు సంఖ్యలో తగ్గిపోవుచుండగా పోరాడుచుందురు,
కనుక సృష్టికి సంబంధించిన రక్తము భూమియందంతట చల్లబడెను,
అచ్చటికి పంపడానికి కావలసిన గొఱ్ఱెములు లేనేలేవు.

ప్రక 8:8 రెండవ దూత బూర ఊదినప్పుడు అగ్నిచేత మండుచున్న పెద్ద కొండ వంటిది ఒక్కటి సముద్రములో పడవేయబడెను. అందువలన సముద్రములో మూడవ భాగము రక్తమాయెను.

ఆధ్యాత్మిక వివరణ :

రెండవ దూత బూర శబ్దము వినబడగా,
మనిషి యొక్క ఘనమైన కట్టడము, క్రిందికి పడిపోవుచుండెను,
ఆనాటి భయోత్పాతములో ఆ కట్టడము పడిపోవుచుండెను.
సముద్రములో గల రేవు ద్వారా అది ఆపబడెను.
ఆ రక్తమును సముద్రపు నీరు కనబడకుండా చేయ యత్నించెను.

ప్రక 8:9 సముద్రములోని ప్రాణము గల జంతువులలో మూడవ భాగము చచ్చెను. ఓడలలో మూడవ భాగము నాశనమాయెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ మహాకట్టడము యొక్క రక్తము విడిపోగా,
ఆవిధము కెరటముల చేత కొనిపోబడెను,
ప్రాణమున్న జంతువులు చనిపోయెను,
మనుష్యుని కళ్ళముందర ఆ ఓడలన్నియు నాశనమాయెను.

ప్రక 8:10 మూడవ దూత బూర ఊదినప్పుడు దివిటీ వలె మండుచున్న పెద్ద నక్షత్రము ఆకాశము నుండి రాలి నదుల మూడవ భాగము మీదను, నీటిబుగ్గల మీదను పడెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ మూడవ దూత బూర శబ్దము ప్రతిధ్వనించగా, ఆ నక్షత్రము, గొప్ప సంఘము యొక్క దూతయయి యున్నది.

అది పడిపోవునప్పుడు ఆకాశము నుండి అగ్నిని పొంది కాలుచు పడెను,
మంచినీటి నదులలో మూడవ వంతును, మంచినీటిలోను పడెను.

మంచినీటి నదుల విభజన యనగా క్రొత్తగా ఏర్పడిన పరిశుద్ధుల సంఖ్యను తెలుపును,

తన విశ్వాసము సడలి పడిపోయినవారు,
నదుల యొక్క లోతును బట్టి భయము నొందినవారు,
ఆనాటి వేగము వలన, ఆ రాత్రి మార్పుల వలన,

ఆ నదుల ఒడ్డుల యొక్క రక్షణను బట్టి ఆపి యుంచబడిన వారు దానివలన మార్పు నొందుదురు.

దేవుని గొఱ్ఱెపిల్ల లన్నింటిని, ఆ మంచినీటి ప్రవాహము చుట్టుముట్టును,
ఆ పడిన పాటును బట్టి ఇబ్బంది కలిగినవారు, తమకు తామే లేచినవారు,
తమ ప్రవర్తనలో నూతనత్వమును, జీవమును పొందినవారు,

కుమారుని కాంతి వలన పొందిన వెలుగులో కనబడు పచ్చికబయళ్ళను ప్రేమింతురు.

ప్రక 8:11 ఆ నక్షత్రమునకు మాచిపత్రి యని పేరు. అందువలన నీళ్లలో మూడవ భాగము, మాచిపత్రి యాయెను. నీళ్ళు చేదై పోయినందున వాటివలన మనుష్యులలో అనేకులు చచ్చిరి.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ మహా సంఘము యొక్క దూతకు ఆ పేరు పెట్టబడెను. ఆయన బట్టలచేత కప్పబడి, చేదుగా నుండెను,

గనుక ఆ పేరు పెట్టబడెను.
ఆ నీరు చెడిపోయి చేదై పోయినవి గనుక
ఆ క్రొత్తగా వచ్చిన నది నీటిని కూడా చేదు చేసెను.

ఆ కమ్మని ఊటలలోని నీటిని చేదుగా చేయుట వలన దాని కాపేరు ఇవ్వబడెను.

ఏ విధంగా నీరు చెడిపోయి చేదుగా మారినవో, అట్లే మనుష్యులలో విశ్వాసము సడలి, ఆత్మలలో పడిపోయిన వారయి అనేకమంది చనిపోవుదురు.

ప్రక 8:12 నాలుగవ దూత బూర ఊదినప్పుడు సూర్యచంద్ర నక్షత్రములలో మూడవ భాగము చీకటి కమ్మునట్లును, పగటిలో మూడవ భాగమున, సూర్యుడు ప్రకాశింపకుండునట్లును, రాత్రిలో మూడవ భాగమున చంద్ర నక్షత్రములు ప్రకాశింపకుండునట్లును వాటిలో మూడవ భాగము కొట్టబడెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

మనుష్య కన్నుల ముందు, మూడవ భాగము అనునది ఒక కొలతయై యున్నది.

మూడవ భాగము అనగా తేలికయైన వాటిని వదలి పెట్టినట్లును,

ఎక్కువ భాగము దానిలో లేదనియు, సూచించుచున్నది.

నాలుగవ దూత బూర శబ్దము చీకటి కమ్మునట్లు చేయుచున్నది,

మనిషి భావనలను చీకటిలోనికి నెట్టునట్లును,

సూర్యుణ్ణి, చంద్రుణ్ణి, నక్షత్రమును, పగటిని, రాత్రిని చీకటి చేయుటను, తెలుపుచున్నది.

మనుష్యుని పొగను గమనించుము,

దేవుని యొక్క పొగను గమనించుము, మనుష్యుని దృష్టియందు చీకటిని కరిగించుటను గమనించుము.

ప్రక 8:13 మరియు నేను చూడగా ఆకాశ మధ్యమున ఒక పక్షిరాజు ఎగురుచు బూరలు ఊదబోవుచున్న ముగ్గురు దూతల బూరల శబ్దములను బట్టి భూనివాసులకు అయ్యో, అయ్యో, అయ్యో అని గొప్ప స్వరముతో చెప్పుట వింటిని.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ దూత ఎగురుచూ, తన మాటలను తేలికగా తీసికొనవద్దని,

అవి చాల అలకన మాటలని ఆ విధంగా చదువవద్దని

విశాలదృష్టిలో చూడకుండా విడిచిపెట్ట వద్దనియు చెప్పెను.

ఎందుకనగా ఆ మాటలు పరలోక రాజ్యము ప్రకటింపబడదగుటకు తగి యున్నవని యోహాను వినిన చూచిన దర్శనము యొక్క పవిత్రతకు తగినవనియూ తెలిపెను.

కనుక యోహాను చూచినది,

వృధా ప్రయాసయని గాని,

తన పత్రమంతయు వృధాయని గాని,

చదువు వారికి గానీ, వినువారికి గానీ, కేవలము వృధాయని గానీ అనుకొనుటకు వీలులేనిది.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటన 9వ అధ్యాయము

ప్రక 9:1 అయిదవ దూత బూర ఊదినప్పుడు ఆకాశము నుండి భూమి మీద రాలిన యొక నక్షత్రమును చూచితిని. అగాధము యొక్క తాళపుచెవి అతనికి ఇయ్యబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

"ఐదవ దూత బూర ఊదుట యనునది ఆ నక్షత్రము యొక్క ప్రయాణ మును సూచించును. ఆకాశము నుండి భూమిమీదికి ఒక కార్యక్రమము కొరకు ఆ దూత వచ్చును.

కనుక అధికారము ఒక కార్యము నిమిత్తము ఇవ్వబడెను.

నీతికి సంబంధించిన సూచనలు ఎత్తి పట్టుకొనబడెను.

తిరుగుబాటును అణచగల స్థితికి ఆ తాళపు చెవి త్రిప్పబడెను."

ప్రక 9:2 అతడు అగాధము తెరవగా పెద్ద కొలిమిలో నుండి లేచు పొగ వంటి పొగ ఆ అగాధములో నుండి లేచెను. ఆ అగాధములోని పొగచేత సూర్యునిని, వాయు మండలమున చీకటి క్రమ్మెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక అగాధము తెరవబడెను.

ఆ అగాధము నుండి బయటికి పోవునట్టి వేరే దారియు లేదు.

శాశ్వత రాజ్యంలో, అగాధము అను అభిప్రాయమును అది సూచించు చున్నది.

దానిని గురించిన అంతుతెలియని స్థితిలో కలదు,

కనుక అనేక యుగాలనుండి యున్న పొగ, ఆజ్ఞ ననుసరించి, విస్తరించెను,

ఆ విధంగా నరకము యొక్క వాసన దానిలో ఇమిడి యున్నను, పగటి వెలుగు చూసెను.

తిరుగుబాటుకు సంబంధించిన పాపపు సంచుల నల్లని ఆవిరులు,

సూర్యుని ఎదుర్కొనెను, మనిషి యొక్క వాయువులును,

మనుష్యుని కళ్లముందే, చీకటి వ్యాపించుటయును కనబడెను,

ప్రక 9:3 ఆ పొగలో నుండి మిడతలు భూమిమీదికి వచ్చెను. భూమిలో ఉండు తేళ్ళకు బలమున్నట్టు వాటికి బలము ఇయ్యబడెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

మోసము ఉద్భవించగా, అది బయటికి పంపబడెను.

మోసము బయటికి విడువగా, మార్పు అనునది కనబడెను.

ఆ మార్చునట్టి శక్తులు, బలము చూడగా, అవి తాము కోరుకొనుచున్నవి పొందుచున్నవి.

ఆ వనరులు సాధింపబడగా, వాటి కార్యకలాపములు ప్రారంభమయ్యెను.
ఆ కార్యము ప్రారంభము కాగా, బాధ అనుకొనిన రీతిగా కలిగెను,

ప్రక 9:4 మరియు నొసళ్ళయందు దేవుని ముద్రలేని మనుష్యులకే తప్ప భూమిపై నున్న గడ్డికైనను, ఏ మొక్కలకైనను, మరి ఏ వృక్షమునకైనను, హాని కలుగ జేయకూడదని వాటికి ఆజ్ఞ ఇయ్యబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ పనులు చేయువారు, నిర్ణీతమైన శక్తులు కలిగియున్నారు.
వారు ఒక నిర్ణీత కార్యక్రమముతో నుండిరి.
వారు తమ గమ్యస్థానమును మార్చుకొనుచుండిరి.

ప్రక 9:5 మరియు వారిని చంపుటకు అధికారము ఇయ్యబడలేదు గాని అయిదు నెలల వరకు బాధించుటకు వాటికి అధికారము ఇయ్యబడెను. వాటివలన కలుగు బాధ తేలు మనుష్యుని కుట్టినప్పుడుండు బాధవలె నుండును.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ విధంగా ఆ కీడు ఉద్దేశింపబడెను.
ఆ విధంగా మరణములు లేకుండ చేయబడెను.
కనుక ఆ విధంగా బాధ ఒక కాలమంతయు కలిగింపబడెను.
హాని వలన వచ్చు బాధల కాలము – మనుష్యునికి ప్రారంభమగు బాధలను మించి కలుగును.

ప్రక 9:6 ఆ దినములలో మనుష్యులు మరణము వెదకుదురు గాని అది వారికి దొరకనే దొరకదు. చావవలెనని ఆశ పడుదురు గాని మరణము వారి యొద్ద నుండి పారిపోవును.

ఆధ్యాత్మిక వివరణ :

ఐదవ దూత యొక్క కాలము ప్రత్యేకమైనది.
మనుష్యుడు చనిపోవుటకు ఆశ కలిగియుండగా,
దానికి భిన్నముగా బ్రతికియుండుటను చూతుము.
మనుష్యుల రోజులు మరణమును కోరుచుండగా, మరణము వారి బారి నుండి తప్పించుకొనును.
దేవుని ముద్రలేని వారికి కలుగు బాధ అంత విస్తారముగా నుండును.

ప్రక 9:7 ఆ మిడతల రూపములు యుద్ధమునకు సిద్ధపరచబడిన గుఱ్ఱములను పోలి యున్నవి. బంగారమువలె మెరయుచున్న కిరీటముల వంటివి వాటి తలల మీద నుండెను. వాటి ముఖములు మనుష్యుల ముఖముల వంటివి.

ఆధ్యాత్మిక వివరణ :

మార్పుకు తగినవారు, తాము ఉండవలసినట్లుండరు.
అధికారములేని తప్పు కిరీటములను వెదకుదురు.

తమకు అర్హత లేనిదాని కొరకు వెదకుదురు.

వారు తమ తలలమీద నుంచుకొనిన వానినిబట్టి ఇతరులను ప్రభావితము చేయచూతురు.

వారికి లేని రూపమును నటించి ప్రదర్శించజూతురు.

ప్రక 9:8 స్త్రీల తలవెంట్రుకల వంటి వెండ్రుకలు వాటి కుండెను. వాటి పండ్లు సింహపు కోరలవలె ఉండెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ మార్పుకు సంబంధించినవి భూమి మీది జాలువారుచున్నట్టి వెంట్రుకలు, తలమీద కలిగియుండెను.

వారి పండ్లు సింహపు కోరవలెను, మ్రింగి వేయుటకు సిద్ధంగా నున్నట్లుండెను.

ప్రక 9:9 ఇనుప మైమరుపుల వంటి మైమరువులు వాటికుండెను. వాటి రెక్కల ధ్వని యుద్ధమునకు పరుగెత్తునట్టి విస్తారమైన గుఱ్ఱపు రథముల ధ్వనివలె నుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

అవి గట్టి మైమరులను, ఒక వరుసలో కలిగియుండెను.

వాటి రెక్కల మోత మనుష్యుని చెవులకు భయము కలిగించును.

భయంకరమైన అనేక గాలుల వేగము కలిగియుండెను.

అనేక రథముల వేగము వంటిదిగాను,

వేగంగా పరుగెత్తుచున్న గుఱ్ఱముల వేగమువలెను,

ఆకాశము నుండి వెలువడుచున్న, మేఘముల గర్జన వలెను ఉండెను.

ప్రక 9:10 తేళ్ళ తోకలవంటి తోకలును, కొండ్లును వాటికుండెను. అయిదు నెలల వరకు వాటి తోకలచేత మనుష్యులకు హాని చేయుటకు వాటికి అధికార ముండెను.

ఆధ్యాత్మిక వివరణ :

అవి తేళ్ల యొక్క శక్తులు కలిగియుండెను.

వాటి తోకలు పనిచేయు చున్నవి.

ఆ కాలములో బాధ కలుగజేయబడినది.

ప్రక 9:11 పాతాళపు దూత వాటి పైన రాజుగా ఉన్నాడు. హెబ్రీ భాషలో వానికి అబద్దోనని పేరు గ్రీసుదేశపు భాషలో వాని పేరు అపొల్లుయోను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ అగాధము యొక్క దూత
ఆ అగాధములోని చీకటి ప్రదేశములలో,
మనిషికి ఎక్కువ హాని చేయువారిని ఏలును - వారు చనిపోవు వరకు అసూయ కలుగగా, మనిషి తన ఘనమును చేరకుండా ఆపుటకు, కోపముతో తమయొక్క పరిపాలనలో, ఆ చీకటి అగాధము నుండి మనుష్యుని ఆత్మకును, అంతరంగమునకును కీడు తలపెట్టును.

ప్రక 9:12 మొదటి శ్రమ గతించెను, ఇదిగో మరి రెండు శ్రమలు ఇటు తరువాత వచ్చును.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక మనుష్యుని ఆత్మ హెచ్చరించబడినది.
మనుష్యుని ఆత్మ ముందుగానే బలపరచబడినది.
జరుగబోవు దానిని జయించుటకు మనిషి ఆత్మ సిద్ధముగా నుండాలి.
కన్పించినప్పుడు కంగారుతో భయపడిపోకుండా,
అతని ఆత్మను, అంతరంగపు మరణముతో, వేరు చేయునప్పుడు బాధ పడుట కొరకు ఏర్పరచబడినది.

ప్రక 9:13 ఆరవ దూత బూర ఊదినప్పుడు దేవుని యెదుట నున్న సువర్ణ బలిపీఠము యొక్క కొమ్ముల నుండి యొక స్వరము

ఆధ్యాత్మిక విశ్లేషణ :

"అప్పుడు ఆరవ దూత తన బూరతో లేచి నిలబడి మ్రోగించెను. సజీవుడైన దేవుని సమక్షంలో సువర్ణ బలిపీఠము నొద్ద సేవ చేయుచున్నట్టి వారినుండి, అనగా జ్ఞానము, శబ్దముల పవిత్రత కలిగి ఎంపిక చేయబడిన నలుగురి నుండి ఏకపట్టున వచ్చుచున్న శబ్దమును వినెను."

ప్రక 9:14 యూఫ్రటీసు అను మహానది యొద్ద బంధింపబడియున్న నలుగును దూతలను వదలిపెట్టుమని బూర పట్టుకొని యున్న ఆ ఆరవదూతతో చెప్పుట వింటిని.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

బూర పట్టుకొనియున్న ఆరవదూత, ఏకగ్రీవంగా వస్తున్న ఆ శబ్దము అనగా యోహాను విని గుర్తుంచుకొనిన ఆ శబ్దము, ఆరవ దూతతో అంటున్నది- ఆ నాలుగు దూతలు తమ స్థానములో నుండగా, ఆ మహానదియైన యూఫ్రటీసు, రంగు మార్పు కొరకు ఎదురు చూస్తున్నది.

ప్రక 9:15 మనుష్యులలో మూడవ భాగమును సంహరింపవలెనని అదే సంవత్సరమున అదే నెలలో అదే దినమున, అదే గంటకు సిద్ధపరచబడి యుండిన ఆ నలుగురు దూతలు విడిచి పెట్టబడిరి.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆధ్యాత్మిక వివరణ :

మనుష్యుని సమయమును బట్టి, జరుగబోవు దానిని పర్యవేక్షించుటకు, అనగా మనుష్యులలో ఒక భాగమును చంపుటను, చూచునట్లు ఆ నాలుగు దూతలను సిద్ధపరచెను.

ప్రక 9:16 గుఱ్ఱపు రౌతుల సైన్యముల లెక్క ఇరువది కోట్లు. వారి లెక్క ఇంతయని నేను వింటిని.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ సేన యొక్క బలము తెలుపబడినది.

ఆ సేన కదలుటకు సిద్ధముగా నున్నది,

వారు నడచుచున్న ఘనత దానికి ఒక ఘనమైన కదలికగా వున్నది.

అది గుఱ్ఱపు కదలిక వలె మారి, ఆ గుఱ్ఱపు రౌతులు,

తాము ఎక్కి కూర్చున్న గుఱ్ఱపు ఠీవితో మమేకమై

మార్చబడే ఆ ప్రతినిధులు, మరియొక స్థానమునకు మనుష్యుల యొద్దకు మార్చబడిరి.

ప్రక 9:17 మరియు నాకు కలిగిన దర్శనమందు ఈలాగు చూచితిని. ఆ గుఱ్ఱములకును వాటిమీద కూర్చుండియున్న వారికిని నిప్పువలె ఎరుపు వర్ణము. నీలవర్ణము గంధక వర్ణముల మైమరువులుండెను. ఆ గుఱ్ఱముల తలలు సింహపు తలలు వంటివి. వాటి నోళ్ళలో నుండి, అగ్ని, ధూమ, గంధకములు బయలు వెడలు చుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ విధముగాను గుఱ్ఱముల ఎక్కినవారి మైమరువులు వారి శక్తిని తెలుపుచున్నవి.

కనుక పైనున్న వారు, మ్రింగుటకు శక్తి కలిగి,

జయించుటకు, లేకుండా చేయుటకు

వారి ముందుకు వచ్చి నరులందరిని, తమ నోటి మాటలతో కట్టి పడవేయుచుండెను.

ప్రక 9:18 ఈ మూడు దెబ్బలచేత అనగా వీటి నోళ్ళలో నుండి బయలు వెడలుచున్న అగ్ని ధూప గంధకముల చేత, మనుష్యులలో మూడవ భాగము చంపెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఒక గొప్ప సంఖ్యలో ఆ మనుష్యులలో ఎక్కువమంది చనిపోదురు. ఎట్టి ఆటంకము లేకుండా మనిషిని చంపును. మండుచున్న అగ్ని నుండి వచ్చు బూడిదతో

ఊపిరాడని స్థితిలో నున్న ఆ పొగలో,

ఆక్సిజన్ లేని పరిస్థితిలో జరుగు స్థితి జరుగును.

ప్రక 9:19 ఆ గుఱ్ఱముల బలము వాటి నోళ్ళయందును, వాటి తోకల యందును ఉన్నది. ఎందుకనగా వాటి తోకలు పాములవలె ఉండి తలలు కలిగిన వైనందున వాటిచేత అవి హాని చేయును.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ పర్వతము యొక్క శక్తిని దాని స్థావరము తెలిపెను,
వాటి తోకలు, పాముల వంటి శక్తిని పొందెను.
వాటి తోకలు పాములవలె తలలు కలిగియుండెను.
అవి కదలినప్పుడు, ఆ పాముల తలలు మనుష్యులకు హాని చేయ నెంచెను.

ప్రక 9:20 ఈ దెబ్బల చేత చావక మిగిలిన జనులను, దయ్యములను, చూడను, వినను నడుమను, శక్తి లేనివై, బంగారు, వెండి, కంచు, రాయి, కఱ్ఱలతో చేయబడిన తమ హస్తకృతములైన విగ్రహములను పూజింపకుండ విడచి పెట్టునట్లు మారుమనస్సు ఉండగా

ఆధ్యాత్మిక వివరణ :

మనుష్యులలో వున్న తప్పులను తక్కిన వారు చేసిన తప్పులను దేవుని సన్నిధిలో తీసికొని రాకుండుట గొప్ప పాపము.
ఎందుకనగా పడిశము లేక నొప్పులు వున్న ప్రతి ఆత్మతోను
మరియు ప్రాప్తితోను జేరును.

ప్రక 9:21 మరియు తాము చేయుచున్న నరహత్యలును,
మాయ మంత్రములను, జార చోర యత్నములును చేయకుండునట్లు వారు మారుమనస్సు పొందినవారు కారు.

ఆధ్యాత్మిక వివరణ :

మనిషి హృదయము నుండి మారుమనస్సు అనునది సాధ్యపడదు.
కనుక కరుణ అనునది, నిరుపయోగము.
పాపపు హృదయము గలవారికి, హృదయములో పాపమునకు కారణమును ఎరుగరు.
ఆ విధంగా దేవుని హృదయము మనిషి స్థితిని బట్టి బాధపడును.
దేవుని పరిశుద్ధాత్మ పరలోకమును సమీపమైన మనస్సు కలిగియుండెను,
కనుక తండ్రి తన సింహాసనము ముందున్న ప్రజలతో, మిగతా వారి పేరులను సహితము గ్రహించును.
వారు ఒకరికొకరు, మారుమనస్సుకు మార్గము మూసివేశారు,
పాపపు అంచులలో నుండి ప్రతియొక్క హృదయంలో చీకటి కలిగి యుందురు.
ఒక్కొక్కరి పరిస్థితిని బట్టి ప్రతివాడు తండ్రి ముందు అంగీకరించబడరు.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటన 10వ అధ్యాయము

ప్రక 10:1 బలిష్ఠుడైన వేరొకదూత పరలోకము నుండి దిగివచ్చుట చూచితిని. ఆయన మేఘము ధరించుకొని యుండెను. ఆయన శిరస్సు మీద ఇంద్రధనుస్సుండెను. ఆయన ముఖము సూర్యబింబము వలెను, ఆయన పాదములు అగ్నిస్తంభముల వలెను ఉండెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

జరుగబోవునట్టిదైన ఆ దర్శనము.

పరము నుండి పరిశుద్ధాత్మ దిగివచ్చుట చూసెను.

ఆ యాత్మ ఘనమైన మేఘమును ధరించుకొనెను.

దేవుని యేడు ఆత్మల యొక్క ఏడు రంగులు, అనగా దేవుని సింహాసనము ముందుండు ఏడు ఆత్మలు, ఆయన తల మీదను, తల చుట్టును ఒక మెరయుచున్న కిరీటముగా నుండెను.

ఆయన ముఖము సూర్యునివలె వెలుగుచుండెను.

పాదములు అగ్నిస్తంభముల వలె నుండి దేవుని పరివారమును కాల్చకుండా యుండెను.

ప్రక 10:2 ఆయన చేతిలో విప్పబడిన యొక పుస్తకముండెను. ఆయన తన కుడి పాదము సముద్రముమీదను, ఎడమ పాదము భూమి మీదను మోపి,

ఆధ్యాత్మిక వివరణ :

ఆయన చేతులలో తెరచి యుంచబడిన పుస్తకముండగా, యోహాను ఆ శబ్దములు వినెను.

దేవుని ముద్రకు లోబడి యుండును, ఆ వ్రాతకు వెలుపల వుండును.

దేవుని అద్భుత సృష్టిలో నుండును, దేవుని సంజ్ఞల వలన విడిపింప బడు వరకు అచ్చుట ఉండును. నా యాత్మ,

నా యాత్మ - ఆయన పాదములు మోపగా, ఆ పాదములు మోపిన దేవుడు విడుదల చేయు వరకు అచ్చుటనే యుండును.

ప్రక 10:3 సింహము గర్జించునట్లు గొప్ప శబ్దముతో ఆర్భటించెను. ఆయన ఆర్భటించి నప్పుడు

ఏడు ఉరుములు వాటి వాటి శబ్దములు పలికెను.

ఆధ్యాత్మిక వివరణ :

నాయాత్మ నా చేతిమీద ఇదియేమిటి అనియు,

లోపల ఏమి చూడవలెను అనియు ఒక శబ్దము చేసెను.

దానికి బదులుగా,

ఆ ఏడు ఉరుములు తమ శబ్దముల ద్వారా జవాబిడెను.

ఈ ఏడు ఆత్మలు దేవుని సింహాసన ముందుండినట్టియు ప్రశ్నలకు జవాబిచ్చుటకు కట్టుబడి యున్నవనియు జవాబు వచ్చెను.

ప్రక 10:4 ఆ యేడు ఉరుములు పలికినప్పుడు నేను వ్రాయబోవుచుండగా – ఏడు ఉరుములు పలికిన సంగతులకు ముద్ర వేయుము. వాటిని వ్రాయవద్దని పరలోకము నుండి యొక స్వరము పలుకుట వింటిని.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక ఆ ఉరుముల శబ్దములు మనిషికి తెలుపబడలేదు.

పరలోకము నుండి అట్టి విధంగా యోహాను నడిపించబడ్డాడు.

ప్రక 10:5 మరియు సముద్రము మీదను భూమి మీదను నిలిచియుండగా నేను చూచిన ఆ దూత తన కుడి చెయ్యి ఆకాశము తట్టు ఎత్తి,

ఆధ్యాత్మిక వివరణ :

కనుక నా యాత్మ తన ఒక పాదము సముద్రము మీద ఒక పాదము భూమి మీద, తన చెయ్యి పైకెత్తి ఆకాశమునంతటిని చుట్టుముట్టునట్లుండెను.

ప్రక 10:6 పరలోకమును అందులో ఉన్న వాటిని, భూమిని అందులో ఉన్న వాటిని, సముద్రమును అందులో ఉన్న వాటిని సృష్టించి, యుగయుగములు జీవించు చున్నవాని తోడు, ఒట్టు పెట్టుకొని – ఇక ఆలస్యముండదు గాని

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆయన యుగయుగములు జీవించువాని పేరున

యోహాను వ్రాసిన విధముగా, యోహాను వివరించిన రీతిగా,

రానున్న దినమునకు మించి యుండరాదనియు, ఏడవదూత బూరధ్వని చేయక ముందు జరుగవలెనని యనెను.

ప్రక 10:7 యేడవ దూత పలుకు దినములు అతడు బూర ఊదబోవుచుండగా దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్త మగునని చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

“నేను నా ప్రవక్తలకు తెలిపిన విధము, దేవుని అద్భుత కార్యము (మర్మము) పూర్తి కావలసి యున్నది.”

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ప్రక 10:8 అంతట పరలోకము నుండి నేను వినిన స్వరము మరల నాతో మాటలాడుచు – నీవు వెళ్లి సముద్రము మీదను, భూమి మీదను, నిలిచియున్న ఆ దూత చేతిలోని విప్పబడియున్న ఆ చిన్న పుస్తకము తీసుకొనుమని చెప్పుట వింటిని.

ఆధ్యాత్మిక వివరణ :

"యోహాను ఆజ్ఞాపింపబడినట్లు
అతడు తన పనిని సక్రమంగా చేసెను.
ఆ విధంగా వారి సంభాషణ సాగును"

ప్రక 10:9 నేను ఆ దూత యొద్దకు వెళ్లి – ఈ చిన్న పుస్తకము నాకిమ్మని అడుగగా ఆయన – దీనిని తీసికొని, తినివేయుము, అది నీ కడుపుకు చేదగును గాని నీ నోటికి తేనెవలెను మధురముగా ఉండునని నాతో చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని వాక్యములు గల ఆ చిన్న పుస్తకము యోహాను తీసికొనినప్పుడు, దానిని తినుమని చెప్పెను. అతడు ఆ విధముగా చేయగా

అది కడుపుకు చేదుగాను, నోటికి తేనెవలెను వుండును.

అతడు ముందుగా ఎత్తబడి, సంతోషించి ఆ చిన్న పుస్తకమును చదువవలెను.

అతడు దాని గురించి ఆలోచించుచుండగా
దానిలోని దానిని పూర్తిగా జీర్ణించుకొనబడగా,

తన కడుపులో అస్వస్థతను, కడుపునొప్పిని, తదనంతరము వాంతి కలుగునట్లును ఉండును.

ప్రక 10:10 అంతట నేను ఆ చిన్న పుస్తకమును దూత చేతిలో నుండి తీసికొని, దానిని తినివేసితిని. అది నా నోటికి తేనెవలె మధురముగా ఉండెను గాని నేను దానిని తిని వేసిన తరువాత నా కడుపుకు చేదాయెను.

ఆధ్యాత్మిక వివరణ :

నా ఆత్మ చెప్పిన ప్రకారము, యోహాను చేసెను.
అతడు చేయుమనిన ప్రకారము చేసెను.

తన నోటిలోని సువాసనను తెలిసికొనెను. ఆతని కడుపులోని వాసన, కనుక అతడు తిని, మ్రింగివేసెను, మరియు చదివెను.

దానిని నమిలి మ్రింగెను,
నోటిలో నమిలెను,
ఆ పుస్తకములోని విషయములను జీర్ణము చేసికొనెను,

ప్రక 10:11 అప్పుడు వారు – నీవు ప్రజలను గూర్చియు, జనములను గూర్చియు, ఆయా భాషలు మాటలాడువారిని గూర్చియు,
అనేకమంది రాజులను గూర్చియు మరల ప్రవచింప నగత్యమని నాతో చెప్పిరి.

ఆధ్యాత్మిక వివరణ :

నా ఆత్మవలె, పరిశుద్ధాత్మయు, యోహానుతో మాటలాడెను.
ఆనాటి విషయములు రికార్డు చేయబడెను.
నా ప్రియుడా, మనుష్యులకు జరుగబోవునది వ్రాయుము,
గొప్ప గాలికి ముందు ఒక పొదలోని మంట వలెను,
ఆత్మయొక్క రెక్కల మీద దేవుని అగ్ని మోయబడునట్లు వ్రాయుము.

# ఆధ్యాత్మిక విశ్లేషణ : ప్రకటన గ్రంథం 11వ అధ్యాయము

ప్రక 11:1 మరియు ఒకడు చేతికఱ్ఱ వంటి కొలకఱ్ఱ నాకిచ్చి - నీవు లేచి దేవుని ఆలయమును బలిపీఠమును కొలత వేసి ఆలయములో పూజించు వారిని లెక్క పెట్టుము.

ఆధ్యాత్మిక వివరణ :

యోహాను కొలుచుటకు దేవుని స్థాయి ముందుకు వచ్చినది.

దేవుని ఆలయము యొక్క అస్థిత్వము, పరిశుద్ధాత్మ చెబుతున్న ప్రకారము తన చేతిలోని కొలకఱ్ఱ ప్రకారము జరుగును.

ఆ ఆలయములోని పీఠము వెలుగును కలిగి అచ్చటకి పూజించుటకు వచ్చు వారికి వెలుగు నిచ్చును.

ప్రక 11:2 ఆలయమునకు వెలుపటి ఆవరణమును కొలత వేయక విడిచిపెట్టుము. అది అన్యుల కియ్యబడెను. వారు నలుబది రెండు నెలలు పరిశుద్ధ పట్టణమును కాలితో త్రొక్కుదురు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ దేవాలయము వెలుపలి భాగము, అన్యజనుల కియ్యబడెను. దానిని కొలుచుటలో కలపలేదు. ఎందుకనగా అన్యజనులు పవిత్రమైన దానిని, సామాన్య మైన దానితో, పరిశుద్ధమైన దానిని చెడ్డదానితోను, తమ ప్రయత్నములలో చెడగొట్టుదురు. ప్రభువు ఆలయములో నున్నదంతయు పాడగును.

ప్రక 11:3 నేను నా యిద్దరు సాక్షులకు అధికారము ఇచ్చెదను. వారు గోనెపట్ట ధరించుకొని వెయ్యిన్ని రెండు వందల అరువది దినములు ప్రవచింతురు.

ఆధ్యాత్మిక వివరణ :

అధికారము చెప్పిన ప్రకారము ఆజ్ఞలు వచ్చెను.

అధికారము మారుట వలన అది సాధ్యమగును.

అధికారము, పైనుండి అనుగ్రహింప ప్రకారము, అది తగిన వారిని అభిషేకించును.

ఆత్మయందు బలహీనులైననూ, అంతరంగములో శక్తి లేనివాడైనను అట్లుందురు.

ప్రభువు యొక్క ప్రవక్తలు ఎన్నుకొనబడుదురు.

వారు సిద్ధపరచుట కొరకు ప్రవచింతురు,
వారు ఆత్మయందు దీనులుగాను,
అంతరంగమునందు, హృదయములో దీనులగునట్లు దుస్తులు కలిగి యుందురు.
ఆ విధంగా యోహాను యొక్క కన్నులకు, చెవులకు, పరిశుద్ధాత్ముడు తెలియపరచాడు.

ప్రక 11:4 మీరు భూలోకమునకు ప్రభువైనవాని యెదుట నిలచుచున్న రెండు ఒలీవ చెట్లును దీపస్తంభములునై యున్నారు.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు ఆకాశము నుండి మరల ఒక శబ్దము యోహానుతో-
దేవుని యొక్క ఇద్దరు సాక్షులు తెలియపరచబడునట్లు,
ఈ ఇద్దరు ప్రవక్తలు,
గొఱ్ఱెపిల్ల యొక్క అభిషేక సేవకులు ఇరువురు,
దేవుని వాక్యము యొక్క వెలుగును మోసే ఇరువురు,
విగ్రహారాధకుల యొక్క దేవుని ఎదిరించుటకు నిలబడిన వారిని
పాపములను, మోసములను, డంబముగా నుండువారును, చెడు అలవాట్లు కలవారును
చేయకూడనివి చేయుచును పూజించిన దేవుళ్లను, ఈ భూమి మీద చేరిన దేవుళ్లను ఎదిరించు వారిని గూర్చి యోహాను గ్రహించెను.

ప్రక 11:5 ఎవడైనను వారికి హాని చేయ నుద్దేశించిన యెడల వారి నోటి నుండి అగ్ని బయలువెడలి, వారి శత్రువులను దహించి వేయును. గనుక ఎవడైనను వారికి హాని చేయ నుద్దేశించిన యెడల ఆలాగున వాడు చంపబడవలెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఎవరైనను వారికి హాని చేయతలంచిన,
అప్పుడు వారి సాక్ష్యము యొక్కయు, దేవుని వాక్యము యొక్క శక్తి
వారి నోళ్ల నుండి బయటికి వచ్చి శత్రువులను మ్రింగివేయును.
మనుష్యులలో బలమైనవారు, దేవుని యందు బలహీనులైనవారు,
మనుష్యులలో బలహీనులను, దేవునియందు బలమైనవారిని ఎదిరింతురు.
కనుక ఆపద యనునది, జయము కలుగు ఆ దినమున గెలుచును.
యుద్ధ దినములలో కరుణకు సంబంధించిన శబ్దమునకు ఓటమి కలుగును.

ప్రక 11:6 తాము ప్రవచింపు దినములు వర్షము కురువకుండ ఆకాశమును మూయుటకు వారికి అధికారము కలదు. మరియు వారి కిష్టమైనప్పుడెల్ల నీళ్లు రక్తముగా చేయుటకును, నానావిధములైన తెగుళ్లతో భూమిని బంధించుటకును వారికి అధికారము కలదు.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక దేవుడిచ్చిన అధికారము ఆకాశము గ్రహించెను.

కనుక ప్రవచన వరముగల నోటి యొక్క ఫలితములు భూమిమీద గ్రహింపబడెను.

ప్రక 11:7 వారు సాక్ష్యము చెప్పుట ముగించగానే అగాధములో నుండి వచ్చు క్రూర మృగము వారితో యుద్ధము చేసి జయించి, వారిని చంపును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఒక సాక్ష్యము పూర్తియయినప్పుడు జాగ్రత్త వహించుడి.

కనుక ఆ సాక్ష్యము ప్రపంచము దృష్టిలో విలువలేనిదిగా నగును.

సాక్ష్యము పోయినప్పుడు అంధకారమునకు అధిపతి ముందుకు వచ్చును.

కావున అంధకారమునకు అధిపతి, చీకటి లోకము నుండి, తన శత్రువు కొరకు పైకి ఎంతో రక్తపిపాసతో పైకి వచ్చును. మరియు తనకు అవకాశము కలిగించిన రోజును పట్టుకొని, తన విజయమునకు ఆనందించును.

ప్రక 11:8 వారి శవములు ఆ మహాపట్టణపు సంతవీధిలో పడియుండును. వానికి ఉపమాన రూపముగా సొదొమ అనియు ఐగుప్త అనియు పేరు. అక్కడ వారి ప్రభువు కూడా సిలువ వేయబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

"వారికి సాక్ష్యము లేనందున వారు చనిపోదురు.

వారి నోటి నుండి వచ్చు ఆరిపోయినది గనుక వారు చనిపోదురు.

ఆ మృగము ముందు రక్షణ ఏమియులేక చనిపోదురు.

అక్కడ ఆ అన్యజనుల దేశములలో వారు నివసింతురు.

వారు మృగము చేత చంపబడగా, వారి ఆత్మలు శబ్దరహితమయ్యెను.

అక్కడ, ఒకప్పుడు పవిత్రములుగా పిలువబడిన వీధులు, ఎంతో విలువ పెట్టి ఆక్రమించబడినవి,

ప్రభువు యొక్క అనేక ఆలయము లుండినట్టివి.

అన్నింటినీ చీకటికి అధిపతియైన వానికి లోబడి పోయినవి.

ప్రభువు సేవకుల యొక్క గతకాలపు త్యాగములు ఏమీ లేకుండా అయిపోయెను.

మనుష్యుని సాక్ష్యము లేకుండుట చేత, రక్షణ లేకుండా,

మన ప్రభువు దఫదఫాలుగా సిలువ వేయబడెను."

ప్రకటన 11:9 మరియు ప్రజలకును, వంశములకును, ఆయా భాషలు మాటలాడు వారిని జనములకు సంబంధించిన వారు మూడు దినములన్నర వారి శవములను చూచుచు వారి శవములను సమాధిలో పెట్టనియ్యరు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

చనిపోయిన వారి శరీరములు అనగా నిశ్శబ్దముగా నున్న వారి శవములు కొంతకాలము, భూమి మీద ప్రజలతో నుండును.

తమ యొక్క శబ్దము తిరిగి పొందుటకు సిద్ధపడుచుందురు.

ప్రజల ముందు శవములు ప్రదర్శింపబడగా, అవి, సమాధులతో పెట్టబడుటకు అనర్హమైనవిగా కనబడెను,

ప్రక 11:10 ఈ యిద్దరు ప్రవక్తలు భూ నివాసులను బాధించినందున భూ నివాసులు వారి గతి చూచి సంతోషించుచు, ఉత్సహించుచు, ఒకనికొకడు కట్నములు పంపుకొందురు.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ సాతాను శక్తులు, మనుష్యుని విలువను ఆ విధముగా తగ్గించి సంతోషించుచుండెను.

ఇద్దరిద్దరుగా వారు బయటికి పోదురు. సాతాను తమ దేవుడుగా తలంచు వారు దానిని వెలివేయబడినట్లుగా ఊహించుదురు. వారి పేర్లు పరలోకములో ఎవరికీ తెలియవు. గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో వారి పేర్లు చేరవు.

తమ హృదయముల ఉద్దేశ ప్రకారము వారి నోటి నుండి మాటలు వెలువడును.

ప్రక 11:11 అయితే ఆ మూడు దినములన్నరయైన పిమ్మట దేవుని యొద్ద నుండి జీవాత్మ వచ్చి వారిలో ప్రవేశించెను. గనుక వారు పాదములు ఊని నిలిచిరి. వారిని చూచిన వారికి మిగుల భయము కలిగెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

తమ యొక్క శబ్దములు తిరిగి పొందుట ప్రయత్నించు సమయము జరిగిన పిమ్మట, వారి మాటలలో జీవము తెచ్చును, చూచువారి ముందు వారు లేచి నిలబడుదురు. ఒకప్పుడు చనిపోయినది తిరిగి లేచి జీవించి నిలబడుటను చూచుట ఎంతో భయము కలిగించినది.

ప్రక 11:12 "వారు, ఇక్కడికి ఎక్కి రండని పరలోకము నుండి గొప్ప స్వరము తమతో చెప్పుట వారు విని, మేఘారూఢులై పరలోకమునకు ఆరోహణమైరి. వారు పోవుచుండగా వారి శత్రువులు వారిని చూచిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వారు ఆహ్వానించబడినప్పుడు వారు కదలుచుండిరి,

వారి శత్రువులు గమనించుచుండిరి. కనుక దేవుని ముందు సాక్ష్యములు ప్రారంభమైనవి.

ప్రక 11:13. ఆ గడియలోనే గొప్ప భూకంపము కలిగినందున ఆ పట్టణములో పదియవ భాగము కూలిపోయెను. ఆ భూకంపము వలన ఏడువేలమంది చచ్చిరి. మిగిలిన వారు భయాక్రాంతులై పరలోకపు దేవుని మహిమ పరచిరి.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ పురము యొక్క పునాదులు కదలెను.

వారి నమ్మికకు సంబంధించిన సిద్ధాంతములు పరీక్షకు గురియాయెను.

ఆ నగరములో పదియవ భాగము సాతానును ఆరాధించువారుగా గ్రహించబడి, భూమి మీదికి తీసికొనిరాబడి, ఆ యేడువేలమంది కూడా, తమ చెడ్డ విశ్వాసముల ద్వారా బాధ పడిరి.

మిగిలిన వారు, తమ ఆత్మలలోను, అంతరంగము నందును, దేవుని భయముతో నింపబడిరి, వారు పరలోకపు దేవునికి ఘనతను చెల్లించిరి.

వారి చర్యల ద్వారా,

వారి మాటల ద్వారా,

భూలోకములో దేవుడని చెప్పబడుచున్న వానిని విడచిపెట్టుట ద్వారా ఘనపరచిరి.

ప్రక 11:14 రెండవ శ్రమ గతించెను. ఇదిగో మూడవ శ్రమ త్వరగా వచ్చుచున్నది.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

తెలివి చూపబడగా, జ్ఞానము నేర్చుకొనబడినది.

జ్ఞానము చూపగా, జ్ఞానము వచ్చినది.

కనుక మనుష్యుల చర్యలు, అనుభవమును ప్రతిబింబించుచున్నవి.

ప్రక 11:15 ఏడవదూత బూర ఊదినప్పుడు పరలోకములో గొప్ప శబ్దములు పుట్టెను. ఆ శబ్దములు ఈ లోక రాజ్యము మన ప్రభువు రాజ్యమును ఆయన క్రీస్తు రాజ్యము నాయెను. ఆయన యుగయుగముల వరకు ఏలుననెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఏడవదూత బూర ఊదగా, పరలోకంలో బిగ్గరగా శబ్దములు ప్రకటించు చున్నవి.

చీకటికి రాజైన వాని రాజ్యము, ప్రభువు యొక్క రాజ్యమగుచున్నది.
అనగా మెస్సీయా యొక్క రాజ్యమును,
ఆయన రాజ్యము యుగాయుగములుండును.

ప్రక 11:16 అంతట దేవుని యెదుట సింహాసనాసీనులగు ఆ యిరువది నలుగురు పెద్దలు సాష్టాంగపడి దేవునికి నమస్కారము చేసి –

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని పరిశుద్ధుల సమాజము,
భూమిమీద తన సంఘములోని విశ్వాసుల సంఘము,
తాము వంగి, మన దేవుని స్తుతించుచూ ఆరాధించిరి.

ప్రక 11:17 వర్తమాన భూతకాలములలో ఉండు దేవుడవైన ప్రభువా, సర్వాధికారీ, నీవు, నీ మహాబలమును స్వీకరించి యేలుచున్నావు గనుక, మేము నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాము.

ఆధ్యాత్మిక వివరణ :

గొఱ్ఱెపిల్ల పీఠము ముందు, దేవుని పరిశుద్ధులు –
ఓ ప్రభువైన దేవా, భూత, భవిష్యత్, వర్తమాన కాలములలో నుండి త్వరలో రానున్న, నీ ఘనతతోను, శక్తితోను
రానున్న ప్రభువునకు వందనములు చెల్లించుచున్నాము.

ప్రక 11:18 జనములు కోపగించినందున నీకు కోపము వచ్చెను. మృతులు తీర్పు పొందుటకును, నీ దాసులగు ప్రవక్తలకును, పరిశుద్ధులకును, నీ నామమునకు భయపడువారికిని తగిన ఫలము నిచ్చుటకును, గొప్పవారేమి, కొద్దివారేమి భూమిని నశింపజేయు వారిని నశింపజేయుటకును సమయము వచ్చి యున్నదని చెప్పిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ పరిశుద్ధుల యొక్క ఉద్దేశములు తాను తెలిసికొనినట్లు యోహాను చెప్పుచున్నాడు. జరుగబోవునది ఆయనకు కనబడినది,
తప్పనిసరిగా జరుగబోవునట్టివి, నెరవేరునట్టి విషయములు,
దేవుని ఘనమైనట్టిదియు రాబోవునదియునైన పరిపాలన,
కాలాంతమున, దేవుని పరిపాలన ఖాయంగా వచ్చుననియూ, తిరుగులేని ఆ సార్వభౌముడైన దేవుని పాలన,
దేవుడు తన సింహాసనము మీద కూర్చుండి చేయు పనులతో కూడిన ఆ దర్శనము యోహాను గ్రహించెను.

ప్రక 11:19 మరియు పరలోకమందు, దేవుని ఆలయము తెరవబడగా దేవుని నిబంధన మందసము ఆయన ఆలయములో కనబడెను. అప్పుడు మెరుపులును,

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ధ్వనులును, ఉరుములును, భూకంపమును, గొప్ప వడగండ్లును పుట్టెను.
ఆధ్యాత్మిక వివరణ :

“కాలము ముగియగా దేవుని ఆలయములు తెరువబడినవి.
సంధికాలము తరువాత, ఆ ఘనమైన గౌరవము కలిగిన స్థలములో
పరీక్షించబడుటకు వీలుగా, మనిషి హృదయము నిండి యుండి
దేవుని నిబంధనతో క్షేమముగా ఆ నావ చేరినది.
కనుక పరలోకంలో అత్యానందము ఉండెను.
ఆ ఉత్సవ కార్యక్రమము, ఆ యానందము, విజయమును సూచించుచూ
యోహానుకు చూపబడి వర్ణింపబడినది.”

# ఆధ్యాత్మిక విశ్లేషణ : ప్రకటన గ్రంథం 12వ అధ్యాయము

ప్రక 12:1 అప్పుడు పరలోకమందు ఒక గొప్ప సూచన కనబడెను. అదేదనగా సూర్యుని ధరించుకొనిన యొక స్త్రీ ఆమె పాదముల క్రింద చంద్రుడును, శిరస్సుమీద పండ్రెండు నక్షత్రముల కిరీటమును ఉండెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఇది నా గ్రంథములో రెండవ మారు చెప్పబడిన ఒక భాగము.

దీని అలంకారములలో కన్పించు చిత్రీకరణకు పొడిగింపు అయి యున్నది.

మనుష్యుని భాషకు దేవుని భాష ఏవిధంగా సంబంధము కలిగి యుంటుందో అర్థమయ్యే విధంగా చెప్పు భాగమై యున్నది.

నా గ్రంథంలో వ్రాయబడినట్లు, ఇది ఇక్కడ ఇప్పుడు వున్నది.

దీని గురుతు ఇప్పటికీ పరలోకంలో కనిపిస్తున్నది.

సూర్యుడు, ఆ స్త్రీని, అగ్ని కీలలతో, అలంకరించగా ఆ వెలుగు, అన్ని కాలములలోను, అన్ని యుగములలోను ఆయా లోకములలో కనిపించును.

ఆ స్త్రీ తన పాదములు కదపగా, చంద్రుడు ఆమె అరచేతులలో నుండును.

ఆమె తన చేతులను మ్రోగించగా చంద్రుడు ఆమె తలను అలంకరించును.

ఆ స్త్రీ తన దారిన పోవుచుండగా, తన తలపై పండ్రెండు నక్షత్రముల దండ కలిగిన స్త్రీని చంద్రుడు సమీపించును.

పండ్రెండు నక్షత్రములు, విడిపోయి, తల నుండి తిన్నగా కాళ్ళ వరకు గొప్ప గుంపుగా నగును.

ఆ నక్షత్రముల గుంపు ఇప్పుడు సమీకరించబడును.

ఒక్కొక్క ముఖ్యతారను సమీపించి అవి కన్పించుచుండును.

ఆ స్త్రీ,

భూమి మీది తల్లి సంఘము, దైవపుత్రుని సంరక్షణలో నున్నది.

తెల్లనిదైన చందమామ, పవిత్రతను, పరిశుద్ధాత్మను సూచించును.

ఆమె పాదముల క్రింద నుంచబడిన చంద్రుడు, ఆయనను అనగా పరిశుద్ధాత్ముని సూచించును. ఆమె పాదములకు వెలుగును సిద్ధపరచుటకు ముందు వెళ్ళును.

తలమీది ఆ పండ్రెండు నక్షత్రముల మాల పండ్రెండు గోత్రముల ఆత్మలను,

ఇశ్రాయేలు గోత్రము నుండి వచ్చిన వారిని ఆ దూతలు సూచించును.

దైవపుత్రుని చేత,

ఆ స్త్రీ వెలిగింపబడినది, అగ్ని అంటించబడినది.

ఆ సన్నని తీగెలు,

మారుమనస్సు పొందినవారు, దాని నుండి పుట్టినవారు,

విశ్వాసుల శరీరము, ఆ పరిశుద్ధులు,

పరిశుద్ధాత్ముని చేత ఆత్మలు ఖాయం చేయబడి

దేవుని అగ్ని అంటించుటకు, దేవుని వాక్యము ప్రచారము చేయుటకు ఇద్దరిద్దరుగా వెళ్లుదురు.

వారిని కలిసిన వారిని ఎదిరించుట, లేక ఆటంకము కలిగించకుండా నుండును.

చంద్రరూపంలో నున్న ఆ పరిశుద్ధాత్ముడు, సంఘము యొక్క అవసరతలను తీర్చుచున్నాడు.

ఆమె దానిని ప్రేమతో అంగీకరించును.

ఆమె బయలుదేరగా, ఆమె పాదముల కదలికలో,

ఆమె మొదటి అడుగులలో, ఆమె ప్రయాణమున కుపక్రమించగా,

తన హృదయమునకు సమీపముగా పరిశుద్ధాత్మను ఉంచుకొనును.

ఆమె తన చేతులతో చప్పట్లు కొట్టును –

పరిశుద్ధాత్ముని సలహా కొరకు ఎదురు చూస్తున్నట్లుగా ఆ సూచన వున్నది.

అప్పుడు ఆమె తన తలను అలంకరించి యున్నది.

ఆ చంద్రుడు సమీపమునకు వస్తుండగా ఆమె తన దారిలో పయనిస్తున్నది.

పరిశుద్ధాత్మ యొక్క నడిపింపులో

ఆమె ఎదుగుదలకు సంబంధించిన,

ఆమె అభివృద్ధికి సంబంధించిన గురుతులు కనిపించెను.

ఆమె పూర్తిగా ఆత్మస్వాధీనంలో నున్నట్లు నా యాత్మ నమ్ముచున్నది.

కనుక ఆ పండ్రెండు నక్షత్రములు, ఒక దండవలె నుండగా, ఆ స్త్రీ యొక్క తలను అలంకరించి, గౌరవముతో, మర్యాదతో ఆమెకు మర్యాద కల్పిస్తున్నారు. ఆమె మూలమునకు గౌరవము కలిగించుచూ,

అవి హెచ్చు అగునట్లుగా, ముక్కలు ముక్కలుగా అగునట్లు,

ఆ విధంగా భూమియంతటా విస్తరించునట్లు, దానివలన అది నిబంధనా జనాంగము కలిగినదిగా నగును.

ఆ నక్షత్రముల సమూహము, అబ్రహాము యొక్క పుట్టుకతో కలిగిన అధికారము,

ప్రతిదీ ఒక జాతిగా, ఒక్క దినములో మారినది.

అవి అన్నీ కలసి యుండునట్లు,

ఆ విధంగా కలుపబడునట్లు,

ఆ విధంగా ఒకటగునట్లు,

ఆ తేజస్సు గల పెద్ద నక్షత్రము, వెలుగు కలిగిన ఉదయ నక్షత్రము,

అనగా ఆమెస్సీయ,

ఆ క్రీస్తు, దేవుని కుమారుడు ఆ సమూహములోని ప్రతి నక్షత్రము,

అనగా ప్రతి ఆత్మ అనగా దేవుడెరిగిన ప్రతి యాత్మ,

ప్రతిదానికి దాని పుట్టుకతో వచ్చిన అధికారము ఇవ్వబడి,

తద్వారా 'నేను ఉన్నాను' అని అందరూ తెలిసికొనునట్లు జరుగును.

పరలోకంలో ఒక గురుతు కన్పించినప్పుడు,

దానిని అవగాహన కొరకు అర్థమయ్యే విధంగా చెప్పవలసి యున్నది,

దాని ప్రతిమల రూపంలో, ఆ విధంగా ఆ విషయములు మనుష్యునికి సంగ్రహంగా అర్థమగును.

ఎందుకనగా భూసంబంధమైన భావనలు, భాషలు, పరలోకంలో తగినవి గాను, పూర్తిగా వర్ణించుటకు తగిన వివరణ లేనివిగా నుండి, పరలోకంలో జరుగుచున్న క్రియల యొక్క స్థాయికి అందుకొనలేనివియై యున్నవి.

అందుచేత మనిషి, ఒక అద్దముగుండా చీకటి కలిగినవిగా నుండి, సరిగా అర్థము కానివి మరియు తరువాత చూడదగినవియునైన అంశములను చూచును.

దానిని వివరంగా, ఒక గొప్ప శక్తిగల కటకము ద్వారా చూడగలుగునట్లు పెంపు చేయబడును.

ప్రక 12:2 ఆమె గర్భిణియై ప్రసవవేదన పడుచు ఆ నొప్పులకు కేకలు వేయుచుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

"బిడ్డను కలిగియున్న ఆమె,
అరచుచున్నది.
నొప్పులతోను, ప్రసవవేదనతోను, బిడ్డను కనుటకు ప్రయత్నించు చున్నది.
కనుక ప్రతి సంఘము పుట్టినది,
ఆ సంఘము ప్రార్థన చేయుచుండగా,
ఆ సంఘము ప్రసవవేదన ననుభవిస్తుండగా,
ఆ పుట్టుక కొరకు ఆ సంఘము త్యాగము చేయుటకు పిలువబడినది"

ప్రక 12:3 అంతట పరలోకమందు ఇంకొక సూచన కనబడెను. ఇదిగో యెఱ్ఱని మహాఘట సర్పము దానికి ఏడు తలలును, పది కొమ్ములును ఉండెను. దాని తల మీద ఏడు కిరీటములుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

"నా గ్రంథములో వ్రాయబడినట్లు
అది జరుగనై యున్నది.
ఆ విధముగా పెరుగుచున్నది.
ఆ ఘటసర్పము యొక్క సంచారమును గమనించవలయును.
అది ఆ సంఘముల నాయకుల తలలను మోయుచున్నది,
ఆత్మరక్షణకు సంబంధించిన ఉపాయములను,
అది సంఘముల కిరీటములను,
విశ్వాసుల శరీరములను,
ఆ పెద్దల యొక్క ఘనతకు సంబంధించిన విషయములను మోసికొని వచ్చుచున్నది.
చూడుడి,
పెద్దలు నేర్చుకొనుటకు తగిన తెలివిగలవారై యున్నారు.
ఆ ఘట సర్పము నులివెచ్చగానైనను, చల్లగానైనను లేదు,
అది చల్లబడదు,
అది ఆత్మరక్షణకై యుద్ధము చేయును,
దానియొద్ద నున్న దానికి మరికొన్ని కలుపుకొనును,
తాను సాధించినదంతయు ఆ ఘట సర్పము పరలోకములో అందరి ముందు ప్రదర్శించును.

నేను దీనిని పొడిగించుచున్నాను –
ఆ ఎఱ్ఱని మహా ఘటసర్పము, ఇవ్వబడే బహుమతులను నమ్మును,
తాను సాధించిన వాటిపట్ల అది గర్వము చూపును,
ఆ బహుమతుల సంఖ్యను పెంచుటకు తలంచును,
తన విజయము యొక్క గురుతులు పెంచుటకును,
తాను ఏ విధంగా ఉండకూడదో, ఏయే స్థలములలో నుండకూడదో ప్రదర్శించును.
కనుక వాని కదలికలు గమనించవలయును,
ఎందుకనగా అతడు మరల ఆ దారిని తిరిగి రాడు.
అతనిని భూమి మీదికి పంపుటను బట్టి పరలోకమునకు అతనికి అవకాశము లేదు.
అది అతని ఉద్దేశమును బట్టి సూచించబడిన గుర్తు గనుక
అతని ప్రయాణము పేర్కొనబడినది.
అతడు భూమియందంతట తిరుగును గనుక
అతడు తన విజయముల గుర్తులతో అలంకరించుకొనును,
ఆ విధంగా అలంకరించబడి, భూమిమీద తిరుగుతాడు గనుక
అతని కదలికలు పరలోకంలో చూస్తారు, ఆ చలనములు పరము నుండి చూచిన మీదట పరమందు అవి తెలియును.
అతడు గమనించబడగా, అతడు కట్టబడి నిలువరించబడును.
ఆ ఘటసర్పము యొక్క బహుమతులు తన స్థాయికి తగినట్లు భూమిమీద నుండగా,
ఆ ఘటసర్పము యొక్క కొమ్ములు గల వీపుకు అవి కట్టబడినవి.
మహా సమూహముల మధ్య దానిమీద స్వారి చేయడానికి ఇష్టపడతారు. గమనించండి !
ఆ ఘటసర్పము యొక్క కొమ్ముల మీద గల బహుమతియైన కప్పు వలె నుండవద్దు.
ఈ హెచ్చరికను జాగ్రత్తగా తీసికొనండి,
ఎందుకనగా వానికి భూమిమీద అధికారము కలదు.
ఆ విధంగా మనిషిని స్నేహితునిగా చేసికొని వానిని నడిపించగలడు.
అనగా ఆ మనిషి యొక్క ఆత్మను నాశనము చేసి,
ఆత్మను చెరపట్టి త్వరలో బందీని చేయగలడు.
అబద్ధ ప్రవక్తలను గమనించండి, అబద్ధికులు, మోసముతో ఒకరితో నొకరు జట్టుకట్టి, ఆ మహా ఘటసర్పమును అనుసరింతురు.

ఎందుకనగా అక్కడ వెలుగు లేకపోవుట చేత, అతడే ముఖ్యుడుగా నుంటాడు.

ప్రక 12:4 దాని తోక ఆకాశ నక్షత్రములలో మూడవ భాగము నీడ్చి వాటిని భూమిమీద పడవేసెను. కననై యున్న ఆ స్త్రీ కనగానే ఆమె శిశువును మ్రింగివేయవలెనని ఆ ఘటసర్పము స్త్రీ యెదుట నిలుచుండెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ ఎఱ్ఱని మహా ఘటసర్పము, కృప నుండి పడిపోగా,
దాని తోక ఎక్కువ సంఖ్యలో నక్షత్రములను,
పరలోక దూతలను లాగెను.

అవి వానితో వ్రేలాడుచు, అతని ప్రయాణములో అనగా బందీగా నుంచబడే ప్రదేశమునకు, తోడుగా వెళ్లుటకు అవి లాగబడెను.

అయితే దేవుడు ఆ స్థలమునకు రక్షణగా నుండెను.

ఆ స్త్రీ ప్రసవమునకు చివరి దశకు రాగా, అక్కడ ఆ ఎఱ్ఱని ఘటసర్పము సిద్ధముగా నుండెను.

ఆమె ముందు నిలబడి యుండగా, అతడు ఒక్క క్షణంలో కనిన ఆ బిడ్డను మ్రింగుటకు సిద్ధంగా నుండెను.

ప్రక 12:5 సమస్త జనములను, ఇనుప దండముతో ఏలనై యున్న యొక మగశిశువును ఆమె కనగా, ఆమె శిశువు, దేవుని యొద్దకును, ఆయన సింహాసనము నొద్దకును కొనిపోబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక సంఘము ఒక వ్యక్తిని కనెను.

న్యాయమును, బలముగాను, దేశముల నేలుటకు ఒక మగశిశువును కనెను. దేవునికిని, ఆయన సింహాసనముకును ప్రత్యక్షముగా నుండునట్లు గుర్తించెను.

ప్రక 12:6 ఆ స్త్రీ అరణ్యమునకు పారిపోయెను. అచ్చట వారు వెయ్యిన్ని రెండు వందల అరువది దినములు ఆమెను పోషించవలెనని దేవుడామెకు ఒక స్థలము సిద్ధపరచి యుంచెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక సంఘము సాతాను శక్తుల నుండి తప్పించుకొనవలసిన సమయము వచ్చెను. అయినను దేవుని హస్తముతో లేపి, తన చిత్తప్రకారము ఒక స్థలములో నుంచెను. ఆ స్థలములో సంఘము పోషించబడి, సిద్ధపాటుకు తగిన సమయము నొంది యుండెను.

ప్రక 12:7 అంతట పరలోకమందు యుద్ధము జరిగెను. మిఖాయేలును, అతని దూతలును ఆ ఘటసర్పముతో యుద్ధము చేయవలెనని యుండగా

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వ్రాయబడిన రీతిగా

యోహాను చూసిన దర్శనములో జరిగెను.

ప్రక 12:8 ఆ ఘటసర్పమును, దాని దూతలును, యుద్ధము చేసిరిగాని గెలువలేక పోయిరి. గనుక పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను.

ఆధ్యాత్మిక వివరణ :

వ్రాయబడిన విధముగా వ్రాత విధానము ప్రకటించబడెను.

ప్రక 12:9 కాగా సర్వలోకమును మోసపుచ్చుచు అపవాదియనియు సాతాననియు పేరు గల ఆది సర్పమైన ఆ మహాఘట సర్పము పడద్రోయబడెను. అది భూమి మీద పడద్రోయబడెను. దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ వాక్యములున్నట్లుగానే, దాని విశ్లేషణ కూడా ప్రకటించబడెను.

ప్రక 12:10 మరియు ఒక గొప్ప స్వరము పరలోకమందు ఈలాగు చెప్పుట వింటిని.

రాత్రింబగళ్లు మన దేవుని యెదుట, మన సహోదరుల మీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడి యున్నాడు. గనుక ఇప్పుడు రక్షణయు, శక్తియు, రాజ్యమును మన దేవుని వాయెను; ఇప్పుడు అధికారము ఆయన క్రీస్తుదాయెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ దర్శనములో వినిన పలుకులు,

ఆ ప్రకటన, పరలోకములో ప్రకటించబడెను.

అది భూమి మీద ప్రకటింపబడవలయును.

ప్రక 12:11 వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించి యున్నారు. గాని మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ విధంగా విజయము సాధింపబడగలదు.

గొఱ్ఱెపిల్లయొక్క రక్తము చేతను, అన్ని నామములకు పైనామము వలనను, ఒక్కొక్క సాక్ష్యమును బట్టియు, ప్రతి హృదయములో నున్నట్టి దానిని బట్టి, మాటలాడిన దానిని బట్టి, మరణము వరకు అట్లు జరుగును.

ప్రక 12:12 అందుచేత పరలోకమా, పరలోక నివాసులారా, ఉత్సహించుడి. భూమీ, సముద్రమా మీకు శ్రమ; అపవాది తనకు సమయము కొంచెమే అని తెలిసికొని బహు క్రోధము గలవాడై మీయొద్దకు దిగివచ్చి యున్నాడని చెప్పెను.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆధ్యాత్మిక వివరణ :

ఆ మహా ఘటసర్పమును త్రోసివేసి, భూమి మీద పడవేసిన ఆ విజయమును బట్టి పరలోకము సంతోషించును. కనుక భూమి మీద సముద్రములో నుండునట్టి అన్నింటికి బాధలు కలుగును.

కనుక దయ్యము, తన భయంకరమైన కోపము చూపుచు క్రిందికి వచ్చును. అరచుచూ వచ్చును. దానికి ఇవ్వబడిన సమయము కొద్దియేయని తెలిసి కోపంగా అరచుచూ వచ్చును.

ప్రక 12:13 ఆ ఘటసర్పము తాను భూమిమీద పడద్రోయబడి యుండుట చూచి, ఆ మగశిశువును కనిని స్త్రీని హింసించెను.

ఆధ్యాత్మిక వివరణ :

జరుగుతున్న పరిస్థితులు చూచిన ఆ ఘట సర్పము,
తన, తిరుగుబాటు, పరలోకంలో దాని ఓటమి,
పవిత్రతను పోగొట్టుకొనుట, దాని వెలివేసిన స్థితిని గ్రహించినది.

అందుచేత అది హింస ప్రారంభించును, ప్రథమంగా స్థాపించబడిన సంఘము,

మొదటిగా జన్మించిన వారిని, క్రీస్తుగాను,
మెస్సీయగాను,
సత్యమునకు ప్రతీకయైన దేవుని రూపముగాను గ్రహించును.

ప్రక 12:14 అందువలన ఆమె అరణ్యములో ఉన్న తన చోటికి ఎగురునట్లు గొప్ప పక్షిరాజు రెక్కలు రెండు ఆమెకు ఇయ్యబడెను. అచ్చట ఆ సర్ప ముఖమును చూడకుండ ఆమె ఒక కాలము కాలములు, అర్ధకాలము పోషింపబడును.

ఆధ్యాత్మిక వివరణ :

విశ్వాసుల సమాజమునకు కావలసిన ప్రయాణవసతి,
వారు ఆ అరణ్యములో తమ స్థానమునకు చేరుటకు తగిన ప్రయాణవసతి,
ఆహారము కొరకు, సాతాను కార్యకలాపముల నుండి దూరముగా పోయి,
తిరిగి శక్తి పొందుటకు వీలుగా ప్రయాణవసతి కలుగును.

ప్రక 12:15 కావున ఆ స్త్రీ, ప్రవాహమునకు కొట్టుకొని పోవలెనని, ఆ సర్పము తన నోట నుండి నీళ్లు నదీ ప్రవాహముగా ఆమె వెనుక వెళ్ళగ్రక్కెను గాని,

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ మహా ఘటసర్పమైన సాతాను,

తన నోటినుండి మిక్కుటమైన అగ్నిని, బూడిద చేయగల అగ్నిని

ఒక్కుమ్మడిగా ఆ విశ్వాసులమీదికి విడిచి, వారిని ఆ వేడిమికి నాశనము చేయదలచెను.

ప్రక 12:16 భూమి ఆ స్త్రీకి సహకారియై తన నోరు తెరచి, ఆ ఘటసర్పము, తన నోట నుండి గ్రక్కిన ప్రవాహమును మ్రింగి వేసెను.

ఆధ్యాత్మిక వివరణ :

కానీ భూమి ఆ విశ్వాసుల సమూహమునకు సహాయము చేసెను.

వారికి రక్షణ కావలసి వచ్చినప్పుడు,

వారికి కలిగిన విపత్తులో,

వారు బాధపడుతున్న అరణ్యములో

భూమి పీల్చుకొనగా, త్రాగి వేయగా, తన నోటినుండి వెడలించిన అగ్ని ప్రవాహమును మ్రింగి వేసెను.

ప్రక 12:17 అందుచేత ఆ ఘట సర్పము ఆగ్రహము తెచ్చుకొని దేవుని ఆజ్ఞలు గైకొనుచు, యేసును గూర్చి సాక్ష్యమిచ్చుచు, ఉన్నవారైన ఆమె సంతానములో శేషించిన వారితో యుద్ధము చేయుటకై బయలువెడలి సముద్ర తీరమున నిలిచెను.

ఆధ్యాత్మిక వివరణ :

సంఘము పట్ల ఆ ఘటసర్పము కోపముతో హుంకరించెను.

ఆయా సమాజములలో నున్న బిడ్డలతో ఆసక్తితో యుద్ధము చేసి, అనగా విశ్వాసులైన ఆయా సమూహములను, దేవుని ఆజ్ఞలను గైకొని, యేసు యొక్క సాక్ష్యము కలిగిన వారిమీదికి వెళ్ళును.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటన 13వ అధ్యాయము

ప్రక 13:1 మరియు పది కొమ్ములును ఏడు తలలును గల యొక క్రూరమృగము సముద్రములో నుండి పైకి వచ్చుట చూచితిని. దాని కొమ్ములమీద పది కిరీటములును దాని తలలమీద దేవదూషణకరమైన పేళ్ళును వుండెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

తాను అబ్రహాము సంతానము చేత బలపరచబడినట్లును,

తానొక భాగమనియు, ఆ సంతానము మీద నిలబడినట్లును, యోహాను చూచెను.

అప్పుడు ఒక సాతాను సంబంధమైన మృగము లేచుటయు,

అది ఒడ్డున నిలబడినట్లును, మానవ సముద్రము నుండి బయటికి వచ్చినట్లును

మనిషి తలల వంటి ఏడు తలలు ధరించినట్లును చూచెను.

ఆ మృగము యొక్క ఆ ఏడు తలలు, మనిషికి వుండు ఏడు రకముల తలల వంటివిగా

అది పోగొట్టుకొనిన సంపదను అమ్మునట్టి స్థలముగాను,

మనుష్యులకుండు వ్యాపార స్థలముగాను వుండును.

గర్వము,

ఋణగ్రస్థ స్థితి,

లంచములు,

స్వార్థము,

సోమరితనము,

తిండిపోతుతనము,

వాంఛ,

అను ఏడు తలలను, మనిషికి అవకాశము వచ్చినప్పుడు అవి ఏడును కనిపించును.

ఒకానొక వలలో పడి మనిషి చిక్కుకొనిన తరువాత,

బయటిక దారి కనపడగా అది నాశనమునకు అనగా తాను ప్రియముగా తలంచిన వన్నియు నాశనమునకు దారి తీయును.

ఎంతో మంచిగా కన్పించు ఆ మృగము యొక్క ఆకర్షణను బట్టి జాగ్రత్త పడండి.

ఆ పది కొమ్ములలో ఒక దానికి పట్టుబడినచో

అత్యాశ, అసూయ, దారి తొలగుట, అధికారము చలాయించుట
ధనము, విగ్రహారాధన, దంబము, చంపుట,
మోసము, త్రాగుబోతుతనము,

ఇవి యన్నియు మనిషికి బలమైన లక్షణములుగా నుండును.

ఆ మృగము ముందు నిలబడే స్థితిని వారు పోగొట్టుకొన్నారు. మనిషి యొక్క బలహీనతల చేత ఏర్పడిన ఆసనములను ఖాళీ చేయుటకు ఇష్టపడుట లేదు, మనిషికి కనబడునట్లుగా, మెరిసిపోతున్న తమదైన మకుటములతో నున్న స్థితిని విడచిపెట్టడానికి ఇష్టపడడం లేదు.

కనుక ఆతని తలలు, దేవుని చిత్తమునకు విరోధముగా
నుండినవి, ఇప్పుడు వున్నవి
ఎందుకనగా అవి మనుష్యునిని సంకెళ్ల వైపుకు నడుపు,

ఎంతో మంచిని వ్యతిరేకించును,
దానికి పాపమే పైస్థాయిలో నుండును.
మనిషి స్వేచ్ఛ లేకుండా బలవంతంగా అక్కడ ఉంచును.
అందుచే ఈ మృగము యొక్క తలలన్నియు క్రీస్తు విరోధులుగా పిలువబడుదురు.

ప్రక 13:2 నేను చూచిన ఆ మృగము చిరుతపులిని పోలియుండెను. దాని పాదములు ఎలుగుబంటి పాదముల వంటివి, దాని నోరు సింహపు నోరు వంటిది. దానికి ఆ ఘట సర్పము తన బలమును, తన సింహాసనమును గొప్ప అధికారమును ఇచ్చెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ మృగము అక్కడ నివసించుచున్నది. దానికి ఆ ఘట సర్పము యొక్క అహంభావము కలదు.

శక్తితోను, బలయముతోను, ఇతరులమీద దూకుటకు,
ఆకాశములో నున్న వాటిని భూమి మీదికి లాగగలిగినదియు,
ఆకలి లేకపోయినను, మనుష్యుని సంపదను మ్రింగి వేయగల శక్తి కలిగి యున్నది.

సాతాను తనకున్న శక్తిలో భాగమును, ఆ మృగమున కిచ్చును,
తన రాజ్యములో భాగమును, తనకున్న పూర్ణహక్కులో భాగమును, ఇచ్చి,
పరిపాలించుటకు,
ఇతరులను మార్చుటకు,
భూమి మీది ఆస్థి గలవారిని ఆందోళన పరచుటకును,
భూమి మీది తనఖాలను చేయుటకును,
భూమి మీద సంపదను కూడబెట్టువారిని చలింపజేయుటకు శక్తిని పొందెను.

కనుక వారు,
తామే
మొదట దోచుకొని అనంతరము ఇచ్చువారిగాను,
తనకు ఒక గుర్తింపు కలుగునట్లును,
అనగా మనిషి యొక్క స్థాయిని మించి కనబడునట్లు చేయును.

ప్రక 13:3 దాని తలలో ఒకదానికి చావుదెబ్బ తగిలినట్టుండెను. అయితే ఆ చావు దెబ్బ మానిపోయెను. గనుక భూజనులందరు మృగము వెంట వెళ్ళుచు ఆశ్చర్యపడుచుండిరి.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక అతని తలను మనిషి చూడవచ్చును.
కృతజ్ఞత చూపవలసిన తల, మనిషిని తన మోకాళ్ళ మీదికి నడిపిన తల,
అనేక జనాంగములను మోకరిల్లునట్లు చేసినది,
ఆ బలమైన కొమ్ము ముందు వంగునట్లు చేసినది,
ఆ డబ్బు సంబంధమైన కొమ్ము, ఆ విధంగా చేసినది,
ఆ విధంగా తెల్లబోయినది, అది ఒక హక్కును ప్రకటించి యున్నట్టిది,
మోసంగా మాట్లాడగలది, అనగా ఒక కిరీటము క్రింద నుండినట్టి తలవంగినది.

దానికి కృతజ్ఞత చూపవలసిన రాజ్యభాగము పురాతన కాలంలోనే వున్నది.
అప్పుడు అది ధన సంబంధమైనదిగా ఎరుగబడినది.
దాని తల చావుదెబ్బ తినినట్లయితే,
జీవితమునకు కావలసినవన్నియు వ్యాపారము ద్వారా అమ్మగా,
జీవిత వాంఛలన్నింటిని,
అవి యన్నియు ధరించడానికి తగినవిగా నుండగా

మనిషి, గాలిలో నున్న రాకుమారులను చూడగలుగునట్లు,
ఆయా ఉత్తమ పదవులలో నుండినవారు
తమ ఇష్టప్రకారము దానిని వ్రాయవలసి యుండగా,
దానిని బాగుచేయుటకు, దానికి బదులుగా చేయబడు గాయమును రేపునట్లు,
ఆయా సంస్థల యొక్క కృతజ్ఞత మీద,
ఆయా జాతుల కృతజ్ఞతను,
భూమిమీది పిసినారుల యొక్కయు
కలసి లేక వేర్వేరుగా, వారు బహిరంగంగా మాట్లాడుతుండగా
ఆ పగటి కాంతిలో, ధనపు కొమ్ముపై కృతజ్ఞత చూపును.
అందుచేత అతని గాయమునకు, వేర్వేరు జాతులవారు సేవ చేయవలసి యుండును.
ఆ విధంగా ఒక కాగితము ముద్రించబడినది,
ఆ రాజకుమారునికి అది ఏమియు ప్రభావము చూపదు.
దానిని సరిచేయుటకు కావలసిన ఔషధము లేకయే,
ఆ గాయముమీద వ్రాయబడినది.
అతడు ఆపగా ఆ గాయము రేగుచున్నది.
మనిషిని తన యొక్క బుద్ధిహీనతలో నుండగా చూచి,
ఆయా జనాంగముల యొక్క వంశపారంపర్యపు సంపదను త్యాగం చేసి,
తిరిగి దానిని నిలబెట్టుటకు, ప్రపంచము ముందు తన శక్తిని తిరిగి నింపుచూ,
తాను విజయము పొందుట అనునది, ఇంకను ఖాయము కాకుండ, తన కొమ్ముపై నుండినాడు.
కనుక ప్రపంచమంతయు ఆ జరిగిన పనికి ఎంతో సంతోషించును.
ఏ మాత్రము ఆగకుండా కృతజ్ఞతాభావమును ప్రపంచమంతా చూపుటకు
భూమి మీద కృతజ్ఞతను తెలుపుటకు అతడు పోవును.

ప్రక 13:4 ఆ మృగమునకు అధికారమిచ్చినందున ఘటసర్పమునకు నమస్కారము చేసిరి. మరియు వారు ఈ మృగముతో సాటి యెవరు ? వానితో యుద్ధము చేయగలవాడెవడు ? అని చెప్పుకొనుచు, ఆ మృగమునకు నమస్కారము చేసిరి.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆధ్యాత్మిక వివరణ :

భూమి మీద జంతువులతో, ఆ జంతువుకు, అనుకూలమైనవి లేకుండెను.

మనిషి యొక్క లక్షణములతో,

తాను ఒక మనిషిగా, మించిపోవు జ్ఞానము చూపవలెనని

హెచ్చు స్థానమునకు పోజూచుచు,

దాని లోతులు గ్రహించుటకు ప్రయత్నించుచూ,

ఆత్మ యొక్క హద్దులు మరియు వాటి హెచ్చు స్థితిని గ్రహించ వెదకును.

కనుక ఆ మృగము మనిషి యొక్క ఆత్మ ఎడారివలె యుండగా దానిని పోలియుండును.

మనిషి తన కన్నులతో అద్దములో చూచునట్లు ఆ క్రియల ప్రతిబింబము కనిపించెను.

అందుచేత

ప్రభువైన నేను,

'ఆ మృగము వలె వున్నది ఎవరు?' అని ప్రశ్న మనుష్యుని అడుగుతున్నాను. దానికి జవాబు మనుష్య డెరుగవలెను.

కనుక ప్రభువైన నేను,

మనుష్యునితో "అతనితో యుద్ధము చేయగలవారెవరు?" అను ప్రశ్న అడుగుచున్నాను.

కేవలము నా సేవకుడు మాత్రమే, ఆతని నాలుక మీద నా జ్ఞానము కలిగి, తన పెదవుల మీద నా సాక్ష్యమును కలిగి, నా కృపను కలిగి, అన్ని నామములకు పైనామమును బట్టి పని చేయునట్లు చేతును.

ప్రక 13:5 డంబపు మాటలను దేవదూషణలను పలుకు ఒక నోరు దానికి ఇయ్యబడెను. మరియు నలువది రెండు నెలలు, తన కార్యము జరుప నధికారము దానికి ఏర్పాటాయెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

మనుష్యుని ముందు, సాతాను యొక్క విచిత్ర కార్యములను గురించి మాట్లాడుటకు ఆ మృగమునకు శక్తి ఇవ్వబడెను.

పురాతన ఆచారములను, మనిషి యొక్క పద్ధతులను బట్టియు,

మనిషి క్రియలకు సంబంధించిన మాటలు,

సాతాను రహస్యముగా పలుకు మాటలు వెలిబుచ్చుటయు,
రెక్కల నుండి వచ్చు తర్ఫీదు.
జాగ్రత్తగా వినగలుగు చెవులకు,
మాట్లాడుటకు ఆసక్తి గల నోళ్ళును,
ఎంతో ఆసక్తితో వెలుపలికి మాట్లాడుదురు.
అతడు ఆ వెలుగులో తన సమయము కలిగి యున్నాడు.
దానిని పట్టుకొనుటకు, సిద్ధపడునట్టి సమయము,
ముంచివేయుటకు అవసరమైన సిద్ధపాటును,
భూమిని చుట్టి వచ్చునట్టి నాశనకరమైన అల కొరకు సిద్ధపాటు కలిగి యున్నాడు.
కనుక కోటలు కూలును, ఉన్నతమైనవి, క్రిందివి యగును,
వేగవంతమైనవి నెమ్మదిగా నగును,
బిగ్గరగా నుండునవి నిశ్శబ్దముగాను, స్వల్పమైనవి ప్రియమగును,
సామాన్యమైనవి అసామాన్యమగును,
పవిత్రమైనవి, శాపముతో కూడిన డంబములగును.

ప్రక 13:6 కనుక దేవుని దూషించుటకును, ఆయన నామమును, ఆయన గుడారమును, పరలోక నివాసులను దూషించుటకును, అది తన నోరు తెరచెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక శాప సమయము వచ్చును,
భూమి మీది ప్రజల ముందుంచబడును.
ఆలయములలో నివసించు దారికి వ్యతిరేకముగా,
పరలోకములో నివసించువారికి వ్యతిరేకముగా,
దేవుని సింహాసనముందు, అతడు డంబమును తీసికొని వచ్చెను.
అందుచేత అది సాతాను శక్తులతో సంబంధము కలిగియున్న వారి ముందు మారుమ్రోగినది.

ప్రక 13:7 మరియు పరిశుద్ధులతో యుద్ధము చేయనువారిని జయింపను దానికి అధికార మియ్యబడెను. ప్రతి వంశము మీదను ప్రతి ప్రజమీదను, ఆయా భాషలు మాటలాడువారి మీదను, ప్రతి జనము మీదను, అధికారము దాని కియ్యబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ మృగమునకు ఇది ఇవ్వబడెను,
కనుక నా సేవకుడు యుద్ధములో అంతమగును.
భూమి మీద ప్రజలందరి మీదను ఆ మృగము అధికారము పొందెను.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ప్రక 13:8 భూ నివాసులందరును, అనగా జగదుత్పత్తి మొదలుకొని వధింపబడియున్న గొఱ్ఱెపిల్ల యొక్క జీవగ్రంథముందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు ఆ మృగమునకు నమస్కారము చేయుదురు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వ్రాయబడిన విధంగా జాగ్రత్త పడవలసి యున్నది.

హృదయములో బలహీనులైన వారు ఈ మృగముతో సంబంధము కలిగి యుందురు.

గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో పేరు లేనివారందరు ఆ మృగమునను ఆరాధింతురు.

ప్రక 13:9 ఎవడైనను చెవిగలవాడైతే వినును గాక.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక దేవుని సలహా మనుష్యుని చెవులకు వినిపింపబడును.

ప్రభువు యొక్క మాటలను, పెడచెవిని పెట్టువాడు బుద్ధిహీనుడు,

పరిశుద్ధాత్మ యొక్క మాటలను విననివాడు బుద్ధిహీనుడు,

తండ్రి మాటలను పాటించనివాడు బుద్ధిహీనుడు,

సజీవుడైన దేవుని మాటలను విననివాడు బుద్ధిహీనుడు.

ప్రక 13:10 ఎవడైనను చెరపట్టవలెనని యున్న యెడల వాడు చెరలోనికి పోవును. ఎవడైనను ఖడ్గము చేత చంపిన యెడల వాడు ఖడ్గము చేత చంపబడవలెను. ఈ విషయములో పరిశుద్ధుల ఓర్పును విశ్వాసమును కనబడును.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని మాటలను వినుడి, చెర నుండి విడిపించునట్టి దేవుని వాక్కును వినుడి. తన పొరుగువానితో మనుష్యుడు వ్యవహరించు రీతిగా అతడు కూడా వ్యవహరించబడును. తన పొరుగువానిని చంపడానికి అతడు ప్రయత్నిస్తే అతడు కూడా చంపబడును.

ఇష్టానికి ఇష్టము, మారుమనస్సు లేనప్పుడు

ఇట్టి న్యాయము ప్రకటించుబడును.

పరిశుద్ధుల ఓర్పు తప్పనిసరిగా ప్రతిఫలము పొందును,

పరిశుద్ధుల విశ్వాసము, ఆ రాజ్యము అనుగ్రహింపబడగా తప్పనిసరిగా ప్రయోజనము పొందును.

ప్రక 13:11 మరియు భూమిలో నుండి మరియొక క్రూరమృగము పైకి వచ్చుట చూచితిని. గొఱ్ఱెపిల్ల కొమ్ములవంటి రెండు కొమ్ములు దానికుండెను. అది ఘట సర్పమువలె మాటలాడుచుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఇది సాతాను యొక్క మరియొక సృష్టి.

భూమిలో ఎక్కడో అడుగు భాగము నుండి, పాతాళపు అగాధము నుండి లేచుచు, ఒక క్రొత్త రూపము.

చెడుకు సంబంధించిన మరియొక రూపము,

తన లక్షణములను దాచుకొనుటకు తగిన వస్త్రమును కలిగియుండెను.

దాని కొమ్ములు గ్రుచ్చుకొనవలసిన అవుసరము లేదు.

కానీ దాని శబ్దము, దాని నుండి వచ్చు ఆ ఘటసర్పము వంటి లక్షణములు దానికి కలవు.

ప్రక 13:12 అది ఆ మొదటి క్రూరమృగమున కున్నట్టి అధికారపు చేష్టలన్నియు దాని యెదుట చేయుచున్నది. మరియు చావుదెబ్బ తగిలి బాగుపడి యున్న ఆ మొదటి మృగమునకు భూమియు దానిలో నివసించువారును నమస్కారము చేయునట్లు అది బలవంతము చేయబడుచున్నది.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆయన ప్రణాళిక బలపర్చబడింది.

ఆయన ప్రణాళిక ప్రకటించబడినది.

అది గ్రహింపబడినది.

ఆ మృగము యొక్క రూపమును బట్టి జాగ్రత్త,

ఆ మహాఘటసర్పము కేక వేసినప్పుడు, అన్నీ ఏకముగా నగును.

మనిషి వైపునకు అగ్ని ప్రయాణము చేయుచూ మీద పడును.

ప్రక 13:13 అది ఆకాశము నుండి భూమికి మనుష్యుల యెదుట అగ్ని దిగి వచ్చు చున్నట్లుగా గొప్ప సూచనలు చేయుచున్నది.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ ఘటసర్పము, దానిముందు మృగముండగా చుట్టును ఆవరించి సాతాను తన రూపములతో, తన మారురూపములతో,

భూమిమీద అరచుచూ కనిపించును.

భూమి పునాదులు కదలుటకును,

గాలులు భీకరమగునట్లును,

ఒక కోట యొక్క గోడలు పగిలి భయంకరముగా నుండుట కొరకు,

పరీక్షించుచూ నుండును.

ఒక గోడ నుండి నీళ్ళు బయటికి వెలువడునట్లును,
ఒక పర్వతములో బలహీనత కలుగునట్లును, అపజయము పొందునట్లు చరిత్ర కల్పించుటకు ప్రయత్నించును.
ఒత్తిడి బలపరచునట్లును, అడ్డదారులలో ప్రయత్నించి ప్రక్కకు పోవునట్లు తప్పనిసరిగా నాశనమగునట్లు చేయుటకు తీర్మానము కలిగియుండుట,
ఒక జీవితములో నాశనము కలుగజేయుటలో విజయము సాధించుటలో నిమగ్నమగును.
నా గ్రంథములోని ప్రకటన 13:13లో – అతడు మనుష్యుల యెదుట
ఆకాశము నుండి భూమి మీదికి అగ్నిని కలుగజేయును.
వ్రాయబడిన విధంగా సాక్ష్యము కనబడుచున్నది.
అనేకమంది జనాంగములు చూచుచుండగా ఆకాశము నుండి భూమి మీదికి అగ్ని వ్రాలును.
ప్రభువు యొక్క సూచనలను బట్టి అగ్ని వ్రాలును.
ఒక రెప్పపాటులో శత్రువులను మాయము చేయును.
శత్రువు దాటలేకుండునట్లు హద్దులు ఏర్పరచును,
ప్రభువు యొక్క హద్దును బట్టి ఆ అగ్ని ఆ భూమిని కాపాడును.
ఎవరూ పడగొట్టలేని రాజ్యమును స్థాపించును,
ఆ ప్రదేశము యొక్క హద్దులలో ప్రవేశించుటకు హక్కు సంపాదించును.
ఆత్మ యొక్క నడిపింపును బట్టి ఆ అగ్ని నడచుకొనును.
ఆ అగ్ని వెనుకాడదు,
అది శత్రువుల మీదికి వెళ్లును,
మనుష్యుల కళ్ళముందు అది యొక గొప్ప సూచనయై యున్నది.
నా గ్రంథం ప్రకటన 13:13 ప్రకారం ఆయన గొప్ప సూచనలు చేయును.
వ్రాయబడిన విధముగా, సాక్ష్యము కలదు,
వ్రాయబడిన విధముగా అందరికి హెచ్చరిక చేయబడవలెను,
వ్రాయబడిన విధముగా అనేక సూచక క్రియలు జరుగును.
నేను చెబుతున్న విధంగా,
నా నిబంధనాజనము, ఆ ఘటసర్పము యొక్క ఇబ్బంది నుండి
అవుసరమైన విధముగా రక్షింపబడుదురు.
హాని చేయతలపెట్టు దేశముల నుండి రక్షింపబడుదురు,
భూరాజులు మూర్ఖత్వము నుండి రక్షింపబడుదురు,
పగ తీర్చుకొనడానికి నిర్ణయించుకొనిన రాజుల నుండి రక్షించును,

ప్రక 13:14 కత్తి దెబ్బ తినియు బ్రతికిన యీ క్రూరమృగమునకు ప్రతిమను చేయవలెనని అది భూనివాసులతో చెప్పుచు, ఆ మృగము ఎదుట, చేయుటకు తన కియ్యబడిన సూచనల వలన భూనివాసులను మోసపుచ్చుచున్నది.

ఆధ్యాత్మిక వివరణ :

నా గ్రంథమున నుండినట్లు,

నా గ్రంథములో వ్రాయబడినట్లు, అది ప్రకటించబడును.

మోసం చేస్తున్న ఆ మృగము, వ్రాయబడిన విధంగా, తెలుపబడినది.

అబద్ధ ప్రవక్తలకు ఆ మృగము గొప్ప సహవాసి,

గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో వ్రాయబడిన, మరియు లెక్క కలిగిన ప్రతివారిని మోసము చేయు అబద్ధ ప్రవక్తలకు తోడుగా నుంటుంది.

అబద్ధ ప్రవక్తల ఈ సహకారి అనగా బోధనల ద్వారా

ప్రభువు ఆత్మచేత నొసళ్లయందున్నది చదువుచూ, గ్రహించుచూ నుండు వారిని వారి హృదయములను పట్టుకొనును.

దాని యొక్క రూపము సంపత్తు కలిగినది గాను,

ఆ సంపత్తు కలిగినవారు దేవుని సింహాసనా గదికి రావడానికి అర్హత లేనివారు,

మనిషికి ఘనంగా కనబడి, అతడు పొందడానికి వీలుగా విడుదల లేనిది,

ఆ బాబెలు గోపురంను కట్టడానికి తగినదిగానున్న సంపదను చూడగలదు.

పరలోకమునకు కోరికతో సాగుచున్నవారు,

దాని కొరకు ఆశపడుచూ, దానియందు కాంక్ష కలిగి, దానికై కోరికతో నుండువారు

ఆ విధంగా ఇతరులమీద అధికారము చెలాయించువారు.

వారు బీదలను దాసులుగా చేసికొని వారిని దోచుకొందురు,

జయించి, వారికి కలిగినది లాగుకొందురు,

పోగొట్టుకొనినవారు ఆ మృగము యొక్క అరుపులను విని,

వారిని వెంబడించు వారందరు,

ఆ మృగము నిలబడుటకు చూచుచుండగా,

గాయపర్చబడి, బ్రతికియున్న ఆ మృగము,

మోసపుచ్చుటకు కావలసిన గురుతులన్నియు ఆ మృగము ఇవ్వగా –

యుద్ధము చేసి గాయపడిన సాతాను,

అనగా పరలోకపు వాసులకు వ్యతిరేకంగా,

తనకు కనబడిన వారందరికి మోసము నేర్పుచూ

ఇష్టపడి తన మోకాళ్ళ మీద వంగిన వారికి నేర్పును,
ఈ రూపములలో యుద్ధపు ఛాయలు చిత్రీకరించబడినవి.
ఈ రూపములలో, తన రాజ్యమును తీసికొనిన కారణంగా,
దౌర్భాగ్య స్థితిలో నున్న సాతాను రాజ్యము,
దాని పౌరులు రక్షింపబడుట చేత సాతాను రాజ్యము నాశనమగును.
దాని పరిపాలకుడు సింహాసనము పోగొట్టుకొనుట చేత
అతని ప్రభుత్వము పడగొట్టబడినది
దాని భూములు,
దాని ప్రజలు
అయోమయావస్థలో పట్టబడిరి.
నేను వ్రాయుట సాగించుచుండగా,
నా మాటలు చదువుట అనునది వివరంగా ఉండగలుగుచున్నవి.
ఆలోచన చేత, అవగాహన చేత,
సాతాను యొక్క తల మరియు కొమ్ములను బట్టి
తెలుపబడిన విధంగా,
ఈ కృపాకాలంలో, నా మాటలు మనుష్యుని జీవనమునకు తగిన విలువ కలవిగా వుంటున్నవి.

ప్రక 13:15 మరియు ఆ మృగము యొక్క ప్రతిమ మాటలాడునట్లును, ఆ మృగము యొక్క ప్రతిమకు నమస్కారము చేయనివారిని హతము చేయునట్లును, ఆ మృగము యొక్క ప్రతిమకు ప్రాణమిచ్చుటకై దానికి అధికారము ఇయ్యబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ రెండు కొమ్ములు గల ఆమృగము,
శక్తి అనుగ్రహింపబడగా, ఆ మృగము యొక్క ప్రతిమలో ప్రాణము కలిగించగా, మనిషి ఆత్మలో ఆ మృగము స్థానము కలిగియుండగా,
ఆ మృగము యొక్క ప్రతిమ మోసముగా మాట్లాడగా,
ఆ మృగమును ఆరాధింపని వారిని చంపవలెనని ఏర్పరచగా,
దాని వలన వారి ఆత్మయు, వారి అంతరంగమును లోబడకుండునట్లు చేసెను.

ప్రక 13:16 కాగా కొద్దివారుగాని, గొప్పవారుగాని, ధనికులుగాని, దరిద్రులుగాని, స్వతంత్రులుగాని, దాసులుగాని, అందరును తమ కుడిచేతి మీద నైనను తమ నొసటి యందైనను, ముద్ర వేయించుకొనునట్లును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వారికి ఈ విధంగా లిఖించబడినది,
దంబము ప్రకటించు రోజులలో,

లాభము కోరు దినములలో
దానిని నిర్వర్తించు ఆ రోజులలో అవి వ్రాయబడినవి.

ప్రక 13:17 ఆ ముద్ర అనగా ఆ మృగము పేరైనను, దాని పేరిటి సంఖ్యయైనను గలవాడు తప్ప, క్రయవిక్రయములు చేయుటకు, మరియెవరికిని అధికారము లేకుండునట్లును, అది వారిని బలవంతము చేయుచున్నది.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక ఆ వ్యాపారపు రంగములో కొంత నియంత్రణ ప్రకటించబడినది.
ఆ మృగము తన అధికారమును చెలాయించునట్టి విషయములో వివరణ ఇయ్యబడెను,
కనుక నిర్ణీత పద్ధతి అందించబడినది,
అతని పేరు తెలుపబడినది, కనుక ఆ పేరు యొక్క సంఖ్య పేర్కొనబడినది.

ప్రక 13:18 బుద్ధి గలవాడు మృగము యొక్క సంఖ్యను లెక్కింపనిమ్ము. అది యొక మనుష్యుని సంఖ్యయే, ఆ సంఖ్య ఆరువందల అరువది యారు. ఇందులో జ్ఞానము కలదు.

ఆధ్యాత్మిక వివరణ :

అవగాహన కొలది జ్ఞానము కలుగును,
అవగాహన కొలది కార్యక్రమముండును.
మనుష్యుల అవగాహన కొరకు ఈనాడు ప్రకటన వచ్చినది.
ఆ మృగము యొక్క సంఖ్య అవగాహనతో లెక్కించబడినది,
అది ఒక మనుష్యుని సంఖ్య
అది 666.
నా వాక్యములో నున్నట్లు మనుష్యుడు 6వ దినమున సృష్టింపబడ్డాడు.
తాను నివసిస్తున్న పరిసరముల కనుగుణంగా ఆరు జ్ఞానేంద్రియములతో సృష్టింపబడ్డాడు.
ప్రపంచంలోని విషయముల గ్రహించడానికి ఐదు జ్ఞానేంద్రియములు
ఆరవది నిత్యరాజ్యములోనికి పోవుటకు కావలసిన జ్ఞానమును పొందుటకై యున్నది.
మనిషి మూడు విధములైన అంశములకు కొరకు సృష్టించబడ్డాడు,
పుట్టుటకు ముందు, నశ్వరమైన జీవితమునకు ప్రత్యేకించబడినప్పుడు,
సిద్ధపాటుతో ఈ అనిశ్చయ ప్రపంచంలో గడిపే సమయము,
ఆ నిత్యత్వములోనికి ప్రవేశించుటకు తీసికొను సమయము.
కనుక అతడు శరీరమును,
ఆత్మను,
అంతరంగమును,
ప్రవర్తనా సరళితో,
అంతరాత్మతో,
స్వేచ్ఛాయుత వర్తనలో గల విశ్వాసముతో
ఆతని శరీరము, రూపాంతరము చెందుటకు, ఒక పూర్వరూపము నుండి

మిగిలిన ఐదు స్థాయిలకు అస్థిత్వము లేదు.
ఇవి యారును ఒకదానితో నొకటి అంతర్భాగములుగా నున్నట్టివి,
మనిషిని ఒక సింహాసనము మీదికి నడుపవచ్చును,
లేక అతనిని అధఃపాతాళమున నుంచవచ్చును,
కనుక 666 అనునది మనిషి అనగా ఎవరు. అతడు ఎందుకున్నాడు,
ఆతని సృష్టి, ఆతని ప్రయాణము, ఆతని గమ్యము తెలుపుచున్నది.
అందుచేత మనిషి తన ప్రత్యేకమైన సంఖ్యను చూస్తున్నాడు,
తన అస్తిత్వమును గ్రహిస్తున్నాడు,
జ్ఞానము యొక్క స్థానమును చూచుచూ,
ఆతని ప్రతిబింబము యొక్క ఉనికి మీద,
ఆతని యొక్క ప్రతిమ మీద తన చూపును నిలిపి యుంచగలడు,
కనుక ప్రతి వ్యక్తి తన సంఖ్యను తెలిసికొనవలయును,
తన పుట్టుకను గురించి ఆశ్చర్యపడాలి.
అతడు కేవలం ఖర్చు చేయబడు ఒక అంశముగా నుండకుండా
అన్ని జాగ్రత్తలు తీసికొనవలయును.
అతడు పరలోకమునకు ప్రవేశించుటకు ప్రయత్నించాలి,
ఎందుకనగా అదే అతనికి అంత్యములో జరుగవలన ఘనమైన స్థితి.
ఆ మృగము ప్రతి మనిషి యొక్క ఆత్మలో నున్నది.
తప్పుగా ప్రకటింపబడుటకు,
జ్ఞానములో ఉంచబడుటకు కన్పించుచున్నది.
ఆ మృగము అతనిలో నుండగా,
అతనికి సంఖ్య ఇవ్వబడినది,
అందుచేత అతడు తనకు ఆతాలమైన అతనిలో నివసించును.
ఆ మృగము విడిపింపబడగా,
మనిషి తన లెక్క అప్పగించవలెను,
అతడు వుండవలసిన స్థితిలో లేనందుకు,
ఆతడు వ్యవహరించవలసిన రీతిలో వ్యవహరించనందుకు,
జ్ఞానము సంపాదించ లేకపోయినందుకు బాధ్యత వహించాలి,
జ్ఞానము కలవాడు అర్థము చేసికొనును గాక,
ఏ విధంగా ఖండించి, ఏ విధంగా తొలగించాలి,

ఆ మృగము తనలో నుండగా,

ఆ పనిని జరిగించుటకు ఖడ్గమును ఏ విధంగా పొందాలి అనియు,

ఆత్మకు బలము నిచ్చునదిగా ఆ ఖడ్గమును పొంది దానిని ఝుళిపించ గలుగుటను అర్థము చేసికొనాలి.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటన 14వ అధ్యాయము

ప్రక 14:1 మరియు నేను చూడగా ఇదిగో ఆ గొఱ్ఱెపిల్ల సీయోను పర్వతము మీద నిలువబడి యుండెను. ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్ళ యందు లిఖింపబడియున్న నూటనలువది నాలుగువేలమంది ఆయనతో కూడ ఉండిరి.

ఆధ్యాత్మిక వివరణ :

యోహాను, దేవుని కుమారుడు అక్కడ నిలచి యుండుటను చూస్తున్నాడు. లిఖింపబడిన విధముగా సీయోను పెద్దలు తమ తండ్రి నామమును అనగా 'ఎలోహిమ్' అను పేరును, తమ నొసళ్ళ యందు వ్రాయబడి, అది పరిశుద్ధాత్మకు గుర్తుగా నుంచుకొనిన పెద్దలుండిరి.

ప్రక 14:2 మరియు విస్తారమైన జలముల ధ్వనితోను గొప్ప ఉరుము ధ్వనితోను సమానమైన యొక శబ్దము పరలోకములో నుండి రాగా వింటిని. నేను వినిన ఆ శబ్దము వీణెలు వాయించుచున్న వైణికుల నాదమును పోలినది.

ఆధ్యాత్మిక వివరణ :

పరలోకములో ఒక గొప్ప శబ్దము యోహాను వినును. అది సీయోను పెద్దలు తమ శక్తి, బలమంతటితో చేయుచున్నట్టి, వెలుగుతో కూడిన వైణికుల శబ్దమై యుండెను.

ప్రక 14:3 వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల ఎదుటను పెద్దల ఎదుటను, ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు. భూలోకములో నుండి కొనబడిన ఆ నూటనలుబది నాలుగువేలమంది తప్ప మరియెవరును కీర్తన నేర్చుకొన జాలరు.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ సింహాసనము యెదుట సీయోను పెద్దలు ఒక క్రొత్త పాటను అనగా ఆ 24 పెద్దలు మరియు కావలి వారి యొద్దను,

తమ పాపములకు ప్రాయశ్చిత్తము నొంది, దేవుని ముద్రను పొంది యున్న పెద్దలకు ప్రత్యేకించబడిన ఆ పాటను పాడుదురు.

ప్రక 14:4 వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారు, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునై యుండి గొఱ్ఱెపిల్ల ఎక్కడికి పోవునో అక్కడికెల్ల ఆయనను వెంబడింతురు. వీరు దేవుని కొరకును గొఱ్ఱెపిల్ల కొరకును, ప్రథమ ఫలముగా నుండుటకై, మనుష్యులలో నుండి కొనబడిన వారు.

ఆధ్యాత్మిక వివరణ :

వీరు సీయోనులోని పెద్దలు

యువకులుగా మంచి మనసు కలిగియుండి,
పరలోకములో సంగీతకారులు మరియు,
పరలోక సునాదము యొక్క ఐక్యరాగము, శబ్దము కలిగిన వారు

ప్రక 14:5 వీరి నోట ఏ అబద్ధమును కనబడలేదు. వీరు అనింద్యులు.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక వారు తప్పు లేనివారుగా కనబడిరి.
వారు పాపము మోసికొని పోనట్లును,
దేవుని భయము గలవారు గాను కనబడిరి.

ప్రక 14:6 అప్పుడు మరియొక దూతను చూచితిని. అతడు భూనివాసులకు, అనగా ప్రతి జనమునకును, ప్రతి వంశమునకును, ఆయా భాషలు మాటలాడు వారికిని ప్రతి ప్రజకును ప్రకటించునట్లు నిత్యసువార్త తీసికొని ఆకాశమధ్యమున ఎగురుచుండెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

భూమిమీదికి శాశ్వతమైన సువార్తను బలపరచుచు, నుండు ఒక దూత ఆకాశ మధ్యమున కనబడెను.

ప్రతి జనము, ప్రతి జాతి,
ప్రతి భాష మరియు ప్రజలకు అది బోధింపబడుచుండెను.

ప్రక 14:7 అతడు మీరు దేవునికి భయపడి ఆయనను మహిమ పరచుడి. ఆయన తీర్పు తీర్చు గడియ వచ్చెను. గనుక ఆకాశమును, భూమియు, సముద్రమును జలధారలను కలుగజేసిన వానికే నమస్కారము చేయుడి అని గొప్ప స్వరముతో చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

వారు దేవుని పరిశుద్ధతను బిగ్గరగా ప్రకటింతురు.
దేవుని మహిమను, ఆయన న్యాయవిధిని,
మనుష్యుని సృష్టించిన సృష్టికర్తను పూజించుచూ,
మనుష్యునికి ఎరుకై, ఆతని కివ్వబడినదంతయు ఆతడు గ్రహించను.

ప్రక 14:8 వేరొక దూత అనగా రెండవదూత అతని వెంబడి వచ్చి – మహోద్రేకముతో కూడిన తన వ్యభిచార మద్యము సమస్త జనములకు త్రాగించిన యీ మహా బబులోను కూలిపోయెను, కూలిపోయెను అని చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక మరియొక దూత వచ్చి,
వ్రాయబడియున్న ప్రకారము చెప్పుచుండెను.

విగ్రహారాధన గల పట్టణములు

సుఖభోగాలకు ఆలవాలమైన పట్టణములు, కాంక్షకు నిలయమైన పట్టణములు

త్రాగుడుకు బానిసయైన నగరములు, చెడును విస్తరించుకొనిన పట్టణములు

నిబ్బరముగా నుండని పట్టణము, పాపము విస్తరించిన పట్టణములు,

ఆయా మహానగరములు, తప్పిపోయిన వారిని పట్టుకొని చెడగొట్టి,

ఆ విషపు గిన్నె నుండి ప్రజలు త్రాగుట కొరకు, ద్రాక్షా రసమును,

అంత్య ఫలితము అనగా భయంకరమైన పాపములు తమ జీవితములో కలిగి అవి వ్రాయబడి యుండగా కోపముతో నిండియుండిన పట్టణము కనబడెను.

వారు పడిపోవుదురు,

వారు క్రిందికి అణగద్రొక్కబడుదురు,

అంత్య కాలంతో పదును గలిగిన తన కొడవలిని ఝుళిపించుచు కోతను కోయుచుండగా వారు అనుభవింతురు.

ప్రక 14:9 మరియు వేరొక దూత అనగా మూడవ దూత వీరి వెంబడి వచ్చి, గొప్ప స్వరముతో ఈలాగు చెప్పెను – ఆ కౄరమృగమునకు గాని, దాని ప్రతిమకు గాని యెవడైనను నమస్కారము చేసి, తన నొసటి యందేమి చేతిమీదనేమి, ఆ ముద్ర వేయించుకొనిన యెడల

ఆధ్యాత్మిక వివరణ :

మూడవదూత వచ్చి,

బిగ్గరగా ప్రకటించుచున్నది. దానిని యోహాను తెలియపరచుచున్నాడు. సాతాను గాని దాని ప్రతిమను గాని పూజించువారికి లేక ఆ ముద్రను వేయించుకొనిన వానికి గాని శ్రమ.

ప్రక 14:10 ఏమియు కనబడకుండ దేవుని ఉగ్రతపాత్రలో పోయబడిన దేవుని కోపమను మద్యమును వాడు త్రాగును. పరిశుద్ధ దూత ఎదుటను, గొఱ్ఱెపిల్ల యెదుటను, అగ్ని గంధకముల చేత వాడు బాధింపబడును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

గనుక అతడు స్వయముగా, దేవుని ఉగ్రతను పొంది బాధపడును.

పూర్తి బలముతో, పూర్తి కొలతతో, పూర్తి వ్యతిరేకతతో

కనుక ఆ ఉగ్రత యొక్క ద్రాక్షాపాత్ర తీసికొని త్రాగబడును.

ఈ విధంగా ఫలితాలుంటాయని వ్రాయబడిన ప్రకారము,
ఈనాడున్న సాక్ష్యములు కనిపించుచున్నవి.

ప్రక 14:11 వారి బాధ సంబంధమైన పొగ యుగయుగములు లేచును. ఆ క్రూర మృగమునకు, దాని దాని ప్రతిమకు గాని నమస్కారము చేయువారును, దాని పేరుగల ముద్ర ఎవడైనను వేయించుకొనిన యెడల వాడును, రాత్రింబగళ్లు నెమ్మది లేనివారై యుందురు.

ఆధ్యాత్మిక వివరణ :

సాతాను ఆచారములకు వచ్చునట్టి ఫలితములు,
సాతానుకు పూజించుట చేత వచ్చునట్టి ఫలితములు
సాతాను యొక్క విగ్రహారాధన వలన వచ్చు ఫలితములు,
ఏ మాత్రము ఎడతెరపి లేకుండా అగ్ని బాధించుచుండును,
ఆ పొగను హెచ్చించునుండును.
మనుష్యుడు తన ప్రవర్తనను జాగ్రత్తగా చూచుకొనాలి.
దానివలన అతడు తగినవాడుగా నగును.
దానివలన అతనికి గుర్తింపు కలుగును, ఎందుకనగా అతడు ఇప్పుడు సాతాను రాజ్యంలో వున్నాడు.

ప్రక 14:12 దేవుని ఆజ్ఞలను యేసును గూర్చిన విశ్వాసమును గైకొనుచున్న పరిశుద్ధుల ఓర్పు ఇందులో కనబడును.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక దేవుని పరిశుద్ధులు, తన సలహాదారుని సలహాలను వినవలెను,
పెండ్లి కుమారుని కలసికొనుటకు సిద్ధపడవలెను,
తమ తెల్లని వస్త్రము మచ్చలు, డాగులు లేకుండా సిద్ధపరచుకొనాలి,
ఆశ్చర్యాన్ని కలిగించే సహవాసము కొరకు వారు సిద్ధపడలేదని తెలిసికొనాలి.
కనుక ఓర్పు కావాలి,
సమగ్రత కావాలి,
విశ్వాసము పూర్తిగా, అన్ని నామములకు పైనామము ద్వారా న్యాయ బద్ధము కావాలి.

ప్రక 14:13 అంతట ఇప్పటి నుండి ప్రభువు నందు మృతి నొందు మృతులు ధన్యులని వ్రాయుమని పరలోకము నుండి యొక స్వరము చెప్పగా వింటిని. నిజమే, వారు తమ ప్రయాసములు మాని విశ్రాంతి పొందుదురు. వారి క్రియలు వారి వెంట పోవునని ఆత్మ చెప్పుచున్నాడు.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక యోహానుకు కొన్ని సూచనలు వచ్చినవి,
ఆ రికార్డు ఇవ్వబడినది.

అది నమ్మాలి, వారు ధరించు ప్రతివస్త్రము మీద, "ఏమి యున్నది, ఏమి ఉండవలసి యున్నది" అని సాక్షీభూతంగా కలదు.

కనుక కఱ్ఱ, గడ్డి, కొయ్యకాలు, శుద్ధి చేయు అగ్నిలో నుండి పోవు,

జీవితానికి సంబంధించిన ఆయుధములు,

జీవితపు వస్త్రము మీద,

ఆ ప్రయాణములో అవి కాలిపోవు,

ప్రక 14:14 మరియు నేను చూడగా ఇదిగో తెల్లమేఘము కనబడెను. మనుష్య కుమారుని పోలిన యొకడు ఆ మేఘము మీద ఆసీనుడై యుండెను. ఆయన శిరస్సు మీద సువర్ణ కిరీటమును, చేతిలో వాడిగల కొడవలియు నుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

మనుష్య కుమారుని పోలిన వాడొకడు తలమీద ఒక కిరీటము కలిగి, దానిని ప్రదర్శించుచు కనిపించెను.

ప్రక 14:15 అప్పుడు మరియొక దూత దేవాలయములో నుండి వెడలి వచ్చి,

భూమి పైరు పండియున్నది కోతకాలము వచ్చినది.

నీ కొడవలి పెట్టి కోయుమని గొప్ప స్వరముతో ఆ మేఘము మీద కూర్చున్న వానికి వినబడునట్లు బిగ్గరగా అరచుచూ వచ్చెను,

కోతకాలము సమీపముగా నున్నది గనుక నీ కొడవలిని కదలించుము.

భూమి మీద కోతకు పూర్తిగా పండిన సమయము వచ్చినది.

ప్రక 14:16 మేఘము మీద ఆసీనుడై యున్నవాడు తన కొడవలి భూమి మీద వేయగా భూమి పైరు కోయబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

మేఘము మీద కూర్చుండి యుండిన వాని చెంతకు పరిశుద్ధులు చేరుకొనిరి.

కోతకాలము పూర్తి కాగా వారు ప్రత్యేకించుకొనిరి,

ఆయన కూర్చుండియున్న మేఘమునకు వారు సమీపముగా పోయిరి.

ప్రక 14:17 ఇంకొక దూత పరలోకమునందున్న ఆలయములో నుండి వెడలి వచ్చెను. ఇతని యొద్దను వాడిగల కొడవలి యుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

గొఱ్ఱెపిల్ల యొక్క పీఠమును సేవించునట్టి ఏడుగురు దూతలలో ఒకడు అనగా పరిశుద్ధాత్మ యొక్క రూపము, మిగిలిన కోతను కోయుటకు పూర్తిగా సిద్ధమైవచ్చెను.

ప్రక 14:18 మరియొక దూత పరలోకమందున్న ఆలయములో నుండి వెడలి వచ్చెను. ఇతడు అగ్నిమీద అధికారము నొందినవాడు,

ఇతడు వాడియైన కొడవలి గలవానిని, గొప్ప స్వరముతో పిలిచి, భూమి మీద ఉన్న ద్రాక్షపండ్లు పరిపక్వమైనవి. వాడియైన నీ కొడవలి పెట్టి దాని గెలలు కోయుమని చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

అగ్నిమీద అధికారము గల ఆ రెండవదూత ఆ దైవపీఠము నుండి అక్కడికి వచ్చును.

పరిశుద్ధాత్మ రూపములో నున్న అతడు,

అట్లు కోతకోయుటకు సిద్ధపడిన వానితో బిగ్గరగా అరచెను,

ఆయా స్థానములలో ప్రోగుకండి – ఆయా ప్రదేశములలో

అనగా అదే మనసు కలిగి ప్రజా సమూహాముతో,

ప్రతి జాతికి సంబంధించినట్టి, ప్రతి తెగకు సంబంధించినట్టి, ప్రతి భాష మాట్లాడు వారునూ, తమ తమ పాపములలో పూర్తిగా పరిపక్వత చెందారు.

ప్రక 14:19 కాగా ఆ దూత తన కొడవలి భూమిమీద వేసి, భూమిమీద నున్న ద్రాక్షపండ్లను కోసి, దేవుని కోపమను ద్రాక్షల పెద్దతొట్టిలో వేసెను,

ఆధ్యాత్మిక వివరణ :

ప్రభువు యొక్క దూత, ప్రభువు యొక్క పీఠము నుండి, తన కొడవలిని కదలించును,

భూమి మీద ద్రాక్షాలను కోయును,

గురుగులను కూడ కోయును,

కలుపు మొక్కలను కోయును,

సజీవుడైన దేవుని అంగీకరించని మానవాళిని కోత కోయును.

అందుచేత ఆ కోత ఈ విధంగా నడచింది,

ఆ ద్రాక్షలు ప్రోగు చేయగా,

దేవుని ఉగ్రతయను దాక్షరసము తీసే యంత్రంలో, ఆ ద్రాక్షలను, ఆ దూత పడవేయును."

ప్రక 14:20 ఆ ద్రాక్షల తొట్టి పట్టణమునకు వెలుపల త్రొక్కబడెను. నూరు క్రోసుల దూరము, గుఱ్ఱముల కళ్ళెము మట్టుకు ద్రాక్షల తొట్టిలో నుండి రక్తము ప్రవహించెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక మనుష్యుని లెక్కలు సరియైన విధముగా నివ్వలేదు.
వాటిని అర్థము చేసికొనునట్లు,
అవి జ్ఞానతటాకము వలె నయినవి,

కనుక మనుష్యుని చీకటి హృదయములో నుండి, జ్ఞాన సరోవరముతో మనుష్యుని హృదయములోని చీకట్లు కనబడును.

# ఆధ్యాత్మిక వివరణ - ప్రకటన 15వ అధ్యాయము

ప్రక 15:1 మరియు ఆశ్చర్యమైన మరియొక గొప్ప సూచన పరలోకమందు చూచితిని. అదేదనగా ఏడు తెగుళ్ళచేత పట్టుకొని యున్న యేడుగురు దూతలు. ఇవే కడవరి తెగుళ్లు. వీటితో, దేవుని కోపము సమాప్తమాయెను.

ఆధ్యాత్మిక వివరణ :

నా గ్రంథంలో,

వ్రాయబడిన విధంగా నా ప్రియమైన వారికి కనబడెను.

దూతలు అంత్యకాలపు తెగుళ్లు మోసికొనివచ్చు.

ఆ దూతలు జాగ్రత్తగా కదలుచుంటారు.

ఆ సింహాసనము చుట్టూ ఒక గుండ్రని ఆకారంలో నిలబడుదురు,

దూతలు తమ తెగుళ్లను కాపాడుతుంటాయి.

దూతలు పని చేస్తాయి, అవి పూజిస్తాయి.

దేవుని సింహాసన గదిని విడచి పెట్టడానికి సిద్ధపడి ఒక్కొక్క దూత ఒక్కొక్క తెగులతో నుంటారు.

సాక్ష్యమీయబడిన విధముగా, అది కనిపించును,

ఎందుకనగా త్వరలోనే దేవుని యుగ్రత, ప్రతిపాత్ర యందు ఏకమగు చుండును.

ప్రక 15:2 మరియు అగ్నితో కలిసియున్న స్ఫటికపు సముద్రము వంటిది ఒకటి నేను చూచితిని. ఆ కౄరమృగమునకును, దాని ప్రతిమకును, దాని పేరుగల సంఖ్యకును లోబడక వాటిని జయించిన వారు, దేవుని వీణెలు గలవారై, ఆ స్ఫటికపు సముద్రము నొద్ద నిలచియుండుట చూచితిని.

ఆధ్యాత్మిక వివరణ :

దైవత్వము యొక్క శుద్ధతను, శుద్ధి చేయు అగ్నియు కలసిపోయి, ఈ మృగముమీద జయము కొరకు ప్రయత్నించగా, సాతాను, తన యొక్క సంపద అను రూపమును మించి, తన యొక్క గుర్తును స్థాపించుటను మించుటకు, తన పేరుకున్న సంఖ్యను మించుటకును, దేవుని దైవత్వము చేత ఎత్తి పట్టబడి, తన బూరలను పట్టుకొని, దూతలకు దేవుడిచ్చిన బూరలను కలిగియుండిరి.

ప్రక 15:3 వారు ప్రభువా దేవా, సర్వాధికారీ నీ క్రియలు ఘనమైనవి, ఆశ్చర్యకరమైనవి. యుగములకు రాజా నీ మార్గములు, న్యాయములును సత్యములై యున్నవి. ప్రభువా నీవు మాత్రము పవిత్రుడవు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఆధ్యాత్మిక విశ్లేషణ :

తాము ఏ విధముగా, ఏ విషయములను జయించినది పూర్తిగా గ్రహించిన వారు ఈ జయశీలురు,

కనుక వారు గొఱ్ఱెపిల్ల పాటను పాడుటకు సంతోషింతురు,

రాజ్యము యొక్క గానము, రాజుయొక్క సంకీర్తనము వారు పాడుదురు.

ప్రక 15:4 నీకు భయపడని వాడెవడు ? నీ న్యాయవిధులు ప్రత్యక్షపరచబడినవి గనుక జనులందరు వచ్చి, నీ సన్నిధిని నమస్కారము చేసెదరని చెప్పుచు, దేవుని దాసుడగు మోషే కీర్తనయు, గొఱ్ఱెపిల్ల కీర్తనయు పాడుచున్నారు.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఈ సంకీర్తనము భూమి మీదను, ఆకాశములోను ప్రతిధ్వనిస్తున్నది.

మానవ సమాజములన్నింటిలో వినబడుచున్నది.

న్యాయస్థానములన్నింటిలో నున్నది, దేవుని సింహాసనము ముందు ప్రకటించబడుచున్నది,

సాతాను సమక్షములో ప్రకటించబడినది,

ఒకానొక శాశ్వత రాజ్యము యొక్క ఐక్యసంఘటనలో వినబడుచున్నది.

ప్రక 15:5 అటు తరువాత నేను చూడగా, సాక్ష్యపు గుడార సంబంధమైన ఆలయము పరలోకమందు తెరవబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని సింహాసనమున్న గది తెరచి యుండగా యోహాను దానిని చూశాడు.

ప్రక 15:6 ఏడు తెగుళ్ళు చేత పట్టుకొని యున్న ఆ ఏడుగురు దూతలు, నిర్మలమును, ప్రకాశమానమునైన రాతిని ధరించుకొని, రొమ్ములమీద బంగారు దట్టీలు కట్టుకొనిన వారై ఆ ఆలయములో నుండి వెలుపలికి వచ్చిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ సింహాసనపు గది నుండి, పరిశుద్ధాత్మ యొక్క ఏడు విశేషములను కలిగి, ఏడు రాతిపలకలు చేత పట్టుకొని, పవిత్రమైన తెల్లని వస్త్రములు కలవారై

వారి హృదయము బంగారు దట్టీల చేత చుట్టబడి యుండగా, అంతము లేని ఆ స్థితిని కనుపరచెను.

ప్రక 15:7 అప్పుడా నాలుగు జీవులలో ఒక జీవి, యుగయుగములు జీవించు దేవుని కోపముతో నిండియున్న యేడు బంగారు పాత్రలను ఆ యేడుగురు దూతల కిచ్చెను. అక్కడనున్న అధికారులలో ఒకడు అక్కడ వున్న ఏడుగురు దూతలకు ఒక్కొక్క బంగారు పాత్రను, భద్రపరచి

పరిశుద్ధాత్మ యొక్క రూపమునకు గాను,

కనుక దేవుని యుగ్రత ప్రతి పాత్ర నుండియు బయటికి పోయబడినది.

ప్రక 15:8 అంతట దేవుని మహిమ నుండి, ఆయన శక్తి నుండియు, వచ్చిన పొగతో ఆలయము నింపబడినందున, ఆ యేడుగురు దూతల యొద్ద వున్న యేడు తెగుళ్ళు సమాప్తి యగు వరకు ఆలయమందు ఎవరును ప్రవేశింపజాలక పోయెను.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని మహిమ నుండియు, ఆయన శక్తి నుండియు ఆ సింహాసన మున్నది పవిత్రమైన కమ్మని సువాసనతో నిండుకొనెను.

ఆ ఏడు రకముల తెగుళ్ళు పూర్తియగు వరకు పరిశుద్ధాత్మ యొక్క పరిచారకులు పూర్తి చేయువరకు ఎవ్వరూ లోనికి వెళ్ళలేకపోయిరి.

# ఆధ్యాత్మిక వివరణ – ప్రకటన 16వ అధ్యాయము

ప్రక 16:1 మరియు మీరు పోయి దేవుని కోపముతో నిండిన ఆ యేడు పాత్రలను, భూమిమీద కుమ్మరించుడని ఆలయములో నుండి గొప్ప స్వరము ఆ యేడుగురు దూతలతో చెప్పగా వింటిని.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుడు తన సింహాసనమున్న గది నుండి యోహానుతో మాట్లాడుచున్న శబ్దమును యోహాను వినెను. ఆ యేడుగురు దూతలతో అనగా పరిశుద్ధాత్మ పరిచారకులతో, దేవుడు, తన ఉగ్రత కలిగిన పాత్రల నుండి భూమిమీదికి దానిని కుమ్మరించుమని చెప్పెను.

ప్రక 16:2 అంతట మొదటిదూత వెలుపలికి వచ్చి తన పాత్రను భూమిమీద కుమ్మరించగా, ఆ క్రూర మృగము యొక్క ముద్రగల వారికిని, దాని ప్రతిమకు నమస్కారము చేయువారికిని బాధాకరమైన చెడ్డపుండు పుట్టెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆయన మొదటి కోపము భూమి మీదికి కుమ్మరింపబడెను. అది దేవునికి ఇష్టులు కానివారు, వారి ఆత్మ ఆయనకు అంగీకారమైనది కానివారి మీద, అంతేగాక తమ సంపదను పెంచుకొనుటకు ఎక్కువ వాంఛ గలవారి మీదను కుమ్మరించబడెను.

ప్రక 16:3 రెండవ దూత తన పాత్రను సముద్రములో కుమ్మరింపగా సముద్రము పీనుగు రక్తము వంటిదాయెను. అందువలన సముద్రములో ఉన్న జీవజంతువు లన్నియు చచ్చెను.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడా రెండవ దూత దేవుని ఉగ్రత సంబంధమైన పాత్రలోని దానిని కుమ్మరించగా, అది చనిపోయినవారి నల్లని రక్తమువలె నుండెను, చనిపోయిన వారి నల్లని రంగులో గల బంగారము వలె నుండెను. అది నల్లని పదార్ధముతో నిండి, తనకు అందుబాటులో నుండిన సముద్రములోని జీవరాశులన్నింటిని చంపివేయు పదార్ధముగా నాయెను.

ప్రక 16:4 మూడవదూత తన పాత్రను నదులలోను, జలధారలలోను కుమ్మరింపగా అవి రక్తమాయెను.

ఆధ్యాత్మిక వివరణ :

పరిశుద్ధాత్మ యొక్క మూడవదూత, ఆ పాత్రలోని దానిని పోయగా,
భూమి మీద నున్న మంచినీళ్ల స్థావరములు మీద ఆ ద్రవము పడగా,
భూమి మీది మలినములతో ఆ మంచినీళ్లు చెడిపోయెను,
అవి ఇప్పుడు అపరిశుభ్రంగా నున్నవి,
అవి చెడిన స్థితిలో నున్నవి.

ఆశీర్వాదము పొందినప్పటికి, మంచినీళ్లు సమృద్ధిగా లేకపోయెను,
ఆకాశమునందు గొప్పలు పలికే వారిమీదికి ఆ యుగ్రత వచ్చెను,
భూమి మీది సమస్తము తనకే కావలయు ననుకొనువాని మీదికి వచ్చెను.

ప్రక 16:5 అప్పుడు వర్తమాన భూతకాలములలో ఉండు పవిత్రుడా, పరిశుద్ధుల రక్తమును, ప్రవక్తల రక్తమును, వారు కార్చినందుకు తీర్పు తీర్చి వారికి రక్తము త్రాగ నిచ్చితివి. దీనికి వారు పాత్రులే.

ఆధ్యాత్మిక వివరణ :

యోహాను సరిగా వినెను.
ఈ పరిశుద్ధాత్ముడు, నీతిమంతుడైన దేవుని ప్రకటించుచున్నాడు.
ఆయన – వచ్చినవాడు, ఇప్పుడున్నవాడు,
భూమి మీద న్యాయాధిపతిగా త్వరలో మరల రానై యున్నాడు.

ప్రక 16:6 నీవు ఈలాగు తీర్పు తీర్చితివి. గనుక న్యాయవంతుడవని జలముల దేవదూత చెప్పగా వింటిని.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

పరిశుద్ధులు మరియు ప్రవక్తలు చంపబడిరి. గనుక, దేవుడు వారి మరణమునకు బదులు తీర్చుచున్నాడు.

రక్తపాతము జరుగవలసినప్పుడు రక్తపాతము జరిగినది.

వారు చేసిన దానికి ఫలితమును వారు అందుకొందురు.

ధర్మశాస్త్రమును బట్టి నివసించవలెననియున్న వారిపట్ల కృప ఎక్కువ వుండ లేదు.

ప్రక 16:7 అందుకు – అవును ప్రభువా, దేవా, సర్వాధికారీ, నీ తీర్పులు సత్యములును న్యాయములునై యున్నవని బలిపీఠము చెప్పుట వింటిని.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ సింహాసనమున్న గది నుండి మరియొక శబ్దము ఆ బలిపీఠము నుండి వినిపించినది.

ప్రభువు తన ప్రతీకారము చేయు ఖడ్గమును ఝళిపించగా ఆయన తీర్పులు, సత్యమును, నీతిని ముందుకు తీసికొని వచ్చినవి.

ప్రక 16:8 నాలుగవ దూత తన పాత్రను సూర్యుని మీద కుమ్మరింపగా మనుష్యులను అగ్నితో కాల్చుటకు సూర్యునికి అధికార మియ్యబడెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక నాలుగవ దూత దేవుని ఉగ్రతాపాత్రను బలిపీఠము నుండి కుమ్మరించెను. అది ఎంతో వేడివి గలది.

కనుక మనుష్యులను అగ్నితో కాల్చుటకు అతనికి అధికారులు మరియు శక్తిని ఇచ్చెను.

తాము విడుదల కలిగియున్నామని తలంచు స్త్రీలు తెలివి తక్కువవారు.

ఈ విషయము నెరిగి పనికిరాని బిడ్డలను తయారుచేయు తల్లిదండ్రులు బుద్ధిహీనులు.

మాట్లాడవలసిన సమయములో మౌనముగా నుండు నోరు బుద్ధిహీనము,
మౌనముగా నుండు సమయమును గ్రహించు నోరు తెలివి కలది.

ప్రక 16:9 కాగా మనుష్యులు తీవ్రమైన వేడిమితో కాలిపోయి యీ తెగుళ్ళ మీద అధికారము గల దేవుని నామమును దూషించిరి గాని ఆయనను మహిమ పరచునట్లు, వారు మారుమనస్సు పొందినవారు కారు.

ఆధ్యాత్మిక వివరణ :

వీరికి రావలసిన అగ్నిని వీరు పొందారు,
కనుక వారు దేవుని నామమును మహిమ పరచెదరు,
ఈ రోగముల మీద శక్తి కలిగియున్న దేవుని,
అందుచేత వారు పశ్చాత్తాపడరు, వారికి దేవుని భయము లేదు.

ప్రక 16:10 అయిదవ దూత తన పాత్రను ఆ క్రూర మృగము యొక్క సింహాసనము మీద కుమ్మరించగా, దాని రాజ్యము చీకటి క్రమ్మెను. మనుష్యులు తమకు కలిగిన వేదనను బట్టి తమ నాలుకలు కరచుకొనుచుండిరి.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు పరిశుద్ధాత్మకు సంబంధించిన అయిదవ దూతదేవుని ఉగ్రతా పాత్ర నుండి కుమ్మరించెను.

దానిని సాతాను యొక్క సింహాసనముల మీదను,
సాతాను కార్యకలాపముల స్థావరముల మీదను,
చీకటితో నిండిన నగరుల మీదను,
తమ పాపములకు బదులుగా ఏర్పడిన గందరగోళముతో నున్న మనుష్యులుండు నగరముల మీదను పోయబడెను.

అచ్చుట, నెమ్మది లేని ప్రజలు, భూమి మీద బాధను అనుభవించుచుండిరి.
వారి బాధలో, వారి పెదవులు ఎంతో మూలుగుచుండెను.

ప్రక 16:11 తమకు కలిగిన వేదనలను బట్టియు, పుండ్లను బట్టియు, పరలోకమందు దేవుని దూషించిరి గాని తమ క్రియలను మాని మారుమనస్సు పొందినవారు కారు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక ఆ ప్రజలు దేవుని నామమును హేళన చేయగా,
అది మనుష్యుని గౌరవించునదిగాను,

తమ క్రియలకు,
తమ కార్యకలాపములకు,
తమ స్వంత ఇష్టమునకు వారిని బాధ్యులుగా చేయును.
కనుక వారి బాధలు మరియు వేదనలు, పుండ్లును, దేవుని యుగ్రతను బట్టి అధికములయి వారు బాధ నొందిరి.
ఎందుకనగా వారు – మారుమనస్సు నొందరు,
తొలగినట్టి దారుల నుండి వెనుదిరగరు,
వారికి ఒక దేవాలయముండదు,
ఇంకను ఆ మృగము యొక్క రూపమునే పొగడుచుందురు.

ప్రక 16:12 ఆరవదూత తన పాత్రను యూఫ్రటీసు అను మహానది మీద కుమ్మరింపగా తూర్పు నుండి వచ్చు రాజులకు మార్గము సిద్ధపరచబడునట్లు దాని నీళ్లు ఎండిపోయెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక తూర్పుదేశపు రాజులు ఆ నదికి అడ్డముగా నడచుటకు వచ్చిరి.
ఆ నది దొంగిలింపబడగా, దాని జీవమునకు సంబంధించిన రక్తము దొంగిలింపబడెను.
దాని జీవరక్తము ఆ పనికిరాని స్థలములో విస్తరించగా ఆ నది మరణించెను,
కనుక ఆ నదికి నోటితో పనిలేదు. కనుక ఆ నది నోరు మూసుకొని యుండును. దానికి నోటితో అవుసరము లేదు.

ప్రక 16:13 మరియు ఆ ఘటసర్పము నోటి నుండియు, క్రూరమృగము నోటి నుండియు, అబద్ధ ప్రవక్త నోటినుండియు, కప్పలవంటి మూడు అపవిత్రాత్మలు బయలువెడలగా చూచితిని.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక సాతాను యొక్క సహాయకులు ఏర్పడ్డారు,
కనుక అబద్ధములు ఏర్పరచబడినవి.
తెలివి లేనివానికి సంబంధించిన జెండాముందు గర్వము నడచినది,
అవమానకరమైన ప్రాంతములలో గర్వము తిరుగాడుచుండగా అదృష్టములు తిరగబడినవి.

ప్రక 16:14 అవి సూచనలు చేయునట్టి దయ్యముల ఆత్మలే. అవి సర్వాధికారియైన దేవుని మహా దినమున జరుగు యుద్ధమునకు లోకమంతట ఉన్న రాజులను పోగు చేయవలెనని వారి యొద్దకు బయలు వెళ్ళి,

ఆధ్యాత్మిక వివరణ :

కనుక రాజులు ప్రోగు చేయబడిరి,
రాజుల సభ ఏర్పరచబడెను.

కనుక రాజులు హతులైరి.
కనుక యుద్ధము ముగిసినది.
నా గ్రంథములో –
వ్రాయబడిన విధముగా, ముందుగా చెప్పబడినది,
ఆ మహాదినము సమీపించుచున్నదని చెప్పబడినది,
రాజులు ప్రోగు చేయబడుచుండిరి.
ఇక్కడ నేను దీనిని కొనసాగిస్తుండగా –
ఆ సాతాను సైన్యముల అబద్ధములను రాజులు నమ్మిరి,
తమకున్న సైన్యములతో తమ విజయ దినమును పొందగోరుదురు.
వారు వేలకొలది హతులు చేయబడుదురు.
వారి నోటి నుండి మాటరాదు, వారి కండరములు కదలలేవు.

ప్రక 16:15 ఇదిగో నేను దొంగవలె వచ్చుచున్నాను. తాను దిగంబరుడుగా సంచరించుచున్నందున జనులు తన దిసమొలను చూతురేమో యని మెలకువగా ఉండి తన వస్త్రము కాపాడుకొనువాడు ధన్యుడు.

కనుక ముందుగా హెచ్చరింపబడిన వారు ధన్యులు,
ముందుగా ఆయుధములు కలిగిన వారు ధన్యులు,
ముందుగా సిద్ధపడిన వారు ధన్యులు.

ప్రక 16:16 హెబ్రీ భాషలో హార్ మెగిద్దోనను చోటుకు వారిని ప్రోగుచేసెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ధన్యులైన వారు దేవుని వారుగా అచ్చట ప్రోగయిరి.
సాతానుకు మోకరించునట్టి రాజులముందు,
వారికి సమాధి త్రవ్వబడలేదు,
ఆ రాబందులకు సమృద్ధిగా ఆహారము దొరికెను.

దేవుని ప్రజల ముందు నిలబడడానికి ధైర్యము వహిస్తున్న వారు శిక్షింపబడిరి.

ప్రక 16:17 ఏడవదూత తన పాత్రగు వాయుమండలము మీద కుమ్మరింపగా సమాప్తమైనదని చెప్పుచున్న యొక గొప్ప స్వరము గర్భాలయములో వున్న సింహాసనము నుండి వచ్చెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ ఏడవదూత తన పాత్రలోనిది గాలిలోనికి పడద్రోచెను.
దేవుని స్వరము తన సింహాసనమున్న గది నుండి వివరంగా వినబడెను,
“సమాప్తమైనది, పూర్తి అయినది”

ఆ పాత్రలు ఖాళీ కాగా,
నా యుగ్రత భూమి మీదికి పోయబడెను,
నా చిత్త ప్రకారము నా యుగ్రత నడచినది,
నా న్యాయతీర్పులను బట్టి,
వారికి మారుమనస్సు లేకపోవుట చేతను జరిగినది.
అందుచేత దేవుని యుగ్రత, పూర్తిగా కుమ్మరించబడినది,
ఆకాశము నుండి భయోత్పాతమును,
'ఆమెన్' అను గంభీరమైన శబ్దము చేయబడుచుండగా అది ప్రకటన చేయబడినది.

ప్రక 16:18 అప్పుడు మెరుపులును, ధ్వనులును, ఉరుములు పుట్టెను.
పెద్ద భూకంపములు కలిగెను. మనుష్యులు భూమి మీద పుట్టినది మొదలుకొని అట్టి మహా భూకంపము కలుగలేదు. అది అంత గొప్పది.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక దేవుని చేత కలుగుచున్న ఈ వ్యాధులు భూమి మీద గ్రహింపబడినవి. విశ్వాసము లేనివారు ఈ నాశనమును లక్ష్యపెట్ట నవసరము లేదు, ఎందుకంటే జ్ఞానము కలవారు ముందు జాగ్రత్త పడుదురు. కృపాసింహాసనము సిద్ధంగా ఉంటుంది. అది మనుష్యునికి దగ్గరగానే యున్నది.

ఏడవదూత యొక్క కార్యమును బట్టి వచ్చునట్టి ప్రతిఫలము, దేవుని చిత్తము ననుసరించి చివరి వరకు జరుగును.

ప్రక 16:19 ప్రసిద్ధమైన మహా పట్టణము, మూడు భాగములాయెను. అన్యజనుల పట్టణములు కూలిపోయెను. తన తీక్షణమైన ఉగ్రతయను మద్యముగల పాత్రను మహా బబులోనునకు ఇయ్యవలెనని దానిని దేవుని సముఖమందు జ్ఞాపకము చేసిరి.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక పాపులు, ఆ మహా భూకంపము వలన మూడు భాగములుగా విడిపోయిరి. ఉత్తర నగరము, పడమటి నగరము, దక్షిణపు నగరముగా మారగా, ఆ నగరములు భూకంపము వలన పడిపోయెను.

కనుక పాపులు దేవుని ముందు గుర్తు చేసికొనబడ్డారు, వారు దేవుని భయంకరమైన యుగ్రతకు పాత్రులై కష్టముల పాలైరి.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ప్రక 16:20 ప్రతి ద్వీపము పారిపోయెను. పర్వతములు కనబడకపోయెను.
ఆధ్యాత్మిక వివరణ :

ఆ పాపులను బలపరచు ప్రతి కేంద్రమును రాత్రి కనబడకుండా మాయమై పోయెను, ప్రతి స్థావరము,
ప్రతి పునాది,
ప్రతి కోటయు భూమిమీద నింక కనబడలేదు.

ప్రక 16:21 ఐదేసి మణుగుల బరువుగల పెద్ద వడగండ్లు ఆకాశము నుండి మనుష్యుల మీద పడెను. ఆ వడగండ్ల దెబ్బ మిక్కిలి గొప్పదైనందున మనుష్యులు ఆ దెబ్బను బట్టి దేవుని దూషించిరి.
ఆధ్యాత్మిక విశ్లేషణ :

దేవుని ఇచ్ఛ ప్రకారము మనుష్యుల మీద పెద్ద వడగళ్ళు పడెను.
ఒక్కొక్కటి మనిషి ఎత్తలేని బరువు కలిగినదై యుండెను.

ఆ వడగళ్లను బట్టి మనిషి దేవుని దూషించిరి. ఎందుకనగా వాటివలన కలుగు అపాయము మనిషి అంచనాకు మించి యుండెను.

దేవుని యుగ్రత భూమిమీద ఇట్లు చూపబడగా
ఆ వడగళ్ల పాతము జరిగెను."

# ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటన గ్రంథం 17వ అధ్యాయము

ప్రక 17:1 ఆ యేడు పాత్రలను పట్టుకొనియున్న యేడుగురు దేవదూతలలో ఒకడు వచ్చి నాతో మాటలాడుచు ఈలాగు చెప్పెను - నీవిక్కడికి రమ్ము. విస్తార జలము మీద కూర్చున మహావేశ్యకు చేయబడు తీర్పు నీకు కనుపరచెదను.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు ఏడు ఖాళీపాత్రలను పట్టుకొని యున్న ఏడుగురిలో ఒకరు, యోహానుతో మాట్లాడుచున్నారు.

ఆయనతో -

రమ్ము, మోసపూరితమైన పట్టణము యొక్క తీర్పును చూపెదను.

అనేకమంది జనాంగముతో, అనేక గుంపులతో, జాతులతో, భాషలతో నిండి యున్నట్టి, మూలములు కలిగియున్నట్టి మరియు నింపబడుచున్నట్టి నగరము యొక్క తీర్పును చూపెదను.

ప్రక 17:2 భూరాజులు ఆమెతో వ్యభిచరించిరి. భూనివాసులు ఆమె వ్యభిచార మద్యములో మత్తులైరి.

ఆధ్యాత్మిక వివరణ :

మానవ రాజ్యముల మీది రాజులు అందరూ,

వ్యాపారము, వాణిజ్యపు అధిపతులును, అన్ని రకముల వాటి నాయకులు, రహస్యములు, వాగ్దానములు చాటుగా నుంచగలుగుటకు, భద్రపరచబడుటకు అనువైన చీకటి స్థలములలోను, అధిక లాభములకు వ్యాపారము చేసికొన గలుగుటకు, అందరు కలసి ప్రయత్నించునట్టి స్థలము అయిన ఆ నగరమును గురించిన తీర్పు.

కనుక మనుష్యులు తమ ముందు తమ కిష్టమైన రీతిలో వుంచబడిన వానిని,

అట్టి అవకాశము దొరికినందుకు ఆనందించుచూ,

తమ కళ్ళకు కన్పించునట్టివి, వారు తమ జేబులలో పెట్టుకొను అవకాశము కలిగి,

వారు బేరసారములు చేయకుండా ఒకే ధరను స్థిరంగా వారి ముందు పెట్టబడి యున్న

నగరమును గురించి మాట్లాడుచుండెను."

ప్రక 17:3 అప్పుడతడు ఆత్మవశుడైన నన్ను అరణ్యమునకు కొనిపోగా, దేవదూషణ నామములతో నిండుకొని, యేడు తలలును, పది కొమ్ములును గల ఎఱ్ఱని మృగము మీద కూర్చుండిన యొక స్త్రీని చూచితిని.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక పరిశుద్ధాత్మ యొక్క దూత యోహానును ఎడారిలోనికి కొనిపోయెను.

అక్కడ, యోహాను, ఒక వ్యాపార నగరమును చూచెను. అచ్చట అనేకులైన మనుష్యులుండిరి.

నేను ప్రక 12-3, 13-1లో వివరించిన వర్ణనకు సంబంధించిన లక్షణములు గల ఒక మృగము ఏడు తలలు, పదికొమ్ములు, వానిపైన కిరీటములు గలిగి కనిపించెను.

ప్రక 17:4 ఆ స్త్రీ ధూమ్ర రక్తవర్ణము గల వస్త్రము ధరించుకొని బంగారముతోను, రత్నములతోను, ముత్యములతోను అలంకరింపబడినదై, ఏహ్యమైన కార్యములతోను, తాను చేయుచున్న వ్యభిచార సంబంధమైన అపవిత్ర కార్యములతోను నిండిన యొక సువర్ణపాత్రను తన చేత పట్టుకొని యుండెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ పట్టణము బహుసంపద గలదిగా యోహాను చూసెను. దాని వరుసలో అది నాయకత్వము గలది, దాని కార్యకలాపములలోను అధినాయకత్వము గలది,

గొప్ప సంపదను పట్టుకొనుటకు కావలసిన పద్ధతులన్నింటికి కలిగి యున్నది,

తన విజయమును బహిరంగముగా ప్రకటించుచూ,

తానే విధముగా సంపదను పొందానో

దానికి మూలము ఏమై యున్నదో అందరూ చూచునట్లుండెను.

ప్రక 17:5 దాని నొసట దాని పేరు ఈలాగు వ్రాయబడి యుండెను. మర్మము, వేశ్యలకును భూమిలోని ఏహ్యమైన వాటికిని తల్లియైన మహాబబులోను,

ఆధ్యాత్మిక వివరణ :

ఆ నగరము ప్రపంచములో మోసపూరిత యుద్ధములకు కూడలిగా తెలియబడెను.

ప్రపంచంలో ఒక ఉదాహరణగా నుండి గొప్పదిగా తలంచుచున్నది.

ఇతరులకు అమ్ముడుబోయే స్థలము మరియు మోసకరమైన రూపము గలది, భూమి మీద పలు ప్రాంతములలో విస్తరించి యున్నట్టిది,

మనిషి యొక్క సంపదను పూర్తిగా లాగువేయునట్టిదియునైన పట్టణము.

ప్రక 17:6 మరియు ఆ స్త్రీ పరిశుద్ధుల రక్తము చేతను, యేసు యొక్క హతసాక్షుల రక్తము చేతను మత్తిల్లియుండుట చూచితిని. నేను దాని చూచి బహుగా ఆశ్చర్యపడగా

ఆధ్యాత్మిక విశ్లేషణ :

యోహాను ఆ పట్టణమును - అమాయకులైన పరిశుద్ధుల రక్తములో స్నానమాడుచున్నట్లును, నా యనుచరుల మరియు హతసాక్షుల రక్తముతో నింపబడి యున్నది. వారు తమ జీవితాంతము వరకు మరియు నిత్యము జీవించునట్టివారును విశ్వాసమును విడువనివారునై యుండినట్లు చూచెను.

ఆ పట్టణము తన కళ్ళ ముందు కనబడినప్పుడు,

ఆత్మచేత చూపించబడినప్పుడు,

ఆ పట్టణము అంత గొప్పగా, ధనవంతముగా నుంచబడుటను చూచి ఎంతో ఆశ్చర్యములో మునిగెను.

ప్రక 17:7 ఆ దూత నాతో ఇట్లనెను - నీవేల ఆశ్చర్యపడితివి ? ఈ స్త్రీని గూర్చిన మర్మమును, ఏడు తలలును, పది కొమ్ములును గలిగి దాని మోయుచున్న క్రూరమృగమును గూర్చిన మర్మమును నేను నీకు తెలిపెదను.

ఆధ్యాత్మిక వివరణ :

పరిశుద్ధాత్ముడు బయలుపరచగా,

దేవుని మర్మములు ప్రకటించెను.

ప్రక 17:8 నీవు చూచిన ఆ మృగము ఉండెను గాని యిప్పుడు లేదు. అయితే అది అగాథ జలములో నుండి పైకి వచ్చుటకును, నాశనమునకు పోవుటకును సిద్ధముగా ఉన్నది. భూనివాసులలో జగదుత్పత్తి మొదలుకొని జీవగ్రంథమందు ఎవరి పేరు వ్రాయబడలేదో వారు, ఆ మృగముండెను గాని యిప్పుడు లేదు. అయితే ముందుకు వచ్చునన్న సంగతి తెలిసికొని ఆశ్చర్యపడుదురు.

ఆధ్యాత్మిక వివరణ :

యోహానుకు తెలుపబడెను. ఆ మృగమైన సాతాను పరలోకంలో ఉండెను కానీ ఇప్పుడు అక్కడ లేదు. పాతాళ అగాథము నుండి పైకి ఎక్కి రావలయును. అతడు నరకమునకు అనగా అతనిని గమ్యమునకు పంపాలి.

భూమి మీద నుండువారు, జీవగ్రంథమందు తమ పేర్లు వ్రాయబడని వారు అచ్చటి సంపదకు, ధనమునకు మరియు శక్తి ప్రదర్శనకు,

సరిహద్దులు దాటి వాటిని పొందడానికి, మనిషి యొక్క ఆలోచనకు భిన్నంగా పంచుకొనుటకు, కలసికొనుటకు, పాలుపొందుటకు,

ఆ నగరము యొక్క జీవనవిధానము,
ఆ మృగము యొక్క అధికారచలామణి,
ఇప్పటికి ఇంకను తన పెత్తనము చలామణి చేయగలుగుచున్న ఆ మృగమును గమనింతురు.

ప్రక 17:9 ఇందులో జ్ఞానము గల మనస్సుకనబడును. ఆయేడు తలలు ఆ స్త్రీ కూర్చున్న ఏడుకొండలు.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ ఏడు తలలు ఏడు పర్వతములుగా చూడబడెను. ఆ నగరము నిలువ బోవునట్టి మనిషి యొక్క సాధ్యాసాధ్యాలను చూచెను.

ప్రక 17:10 మరియు ఏడుగురు రాజులుకలరు. అయిదుగురు కూలిపోయిరి – ఒక దున్నాడు. కడమవాడు ఇంకను రాలేదు. వచ్చినప్పుడు అతడు కొంచెము కాల ముండవలెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఇక్కడ యోహానుకు పరిచయము చేయబడిన ఆ ఏడుగురు రాజులు, సరియైన సమయములో వత్తురు, పోదురు. వారు తమ ఘనమైనదినములను, వారు పోగొట్టుకొన్న రోజులను చూతురు. ఉదయము పెరిగి సాయంత్రమునకు తరిగిపోయినట్లు తెలిసికొందురు కనుక ప్రాముఖ్యమైన రాజులు, రాత్రియందు రాలిపోవు నక్షత్రమువలె రాలుదురు. పగలు తలుపుల వెనుక ఉంచబడిన క్రొవ్వొత్తివలె పోదురు. వారు సాతాను యొక్క చేతి పనులతో భద్రపరచ బడుతారు.

ఆతని వాగ్దానమును నమ్ముదురు.
ఒక వాగ్దానము ద్వారా ఒక రాజ్యమును వెదకుదురు.
మనిషి మీద భయంకరంగా నుండు రాజ్యమును పొందుదురు,
మనిషికి మానసిక ఆందోళన కలిగించు ఒక రాజ్యమును పట్టు కొందురు,
ఆ మృగమునకు చేయబడిన రక్తవాగ్దానము క్రింద ఆ పొలములుండును.

ఆ ఏడుగురు రాజులు మరల తమ స్థానములలో నుంచబడిరి.

ఒక వ్యక్తి యొక్క చెడుగు మీద నాధారపడి కట్టబడిన రాజ్యమును సరిచేయుటకు ప్రయత్నించును.
దాగుకొనిన మృగము యొక్క ఆజ్ఞల ప్రకారము ఆ రాజ్యమును విస్తరింప నెంచును,
గౌరవము లేకుండా ఒకరిని మరియొకరు తనలో లోగొనుటకు పోరాడుదురు.

కనుక ఆ ఏడుగురు రాజులు, ఏడు రకములైన సాతాను ఆత్మలయొక్క నడకననుసరించి, తమ యధికారమును పొందుదురు.

ఆ మృగమునకు సంబంధించిన ఏడు రకముల సాతాను దూతల ప్రకారము అధికారము పొందుదురు.

ప్రక 17:11 ఉండినది యున్నప్పుడు లేనిదియునైన యీ క్రూరమృగము ఆ యేడుగురితో పాటు ఒకడునై యుండి, తానే యెనిమిదవ రాజగుచు నాశనమునకు పోవును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆ మృగమైన సాతాను, ఇంతకు పూర్వము పరలోకములో నుండినది. కానీ ఇప్పుడు లేదు. అది ఎనిమిదవదిగా లెక్కింపబడి, కడపటిది మొదటిదగును. ఆ ఏడుగురు రాజులలో, అతనివలె నున్నది మరియు ఆ మృగము నరకమునకు నిర్ణయింపబడినది.

ప్రక 17:12 : నీవు చూచిన ఆ పది కొమ్ములు, పదిమంది రాజులు, వారిదివరకు రాజ్యమును పొందలేదు గాని యొక గడియ కౄరమృగముతో కూడ రాజులవలె అధికారము పొందుదురు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

యెహాను చెప్పబడిన రీతిగా, నా వ్యాఖ్యానము ముందు చెప్పబడి నట్లు తగిన విధంగా ఇచ్చియున్నారు.

ఆ ద్వార పాలకులు, మనుష్యుల యొక్క బలమైన స్థావరముల యొద్ద నుంచబడిరి.

ఒక్కొక్కరు తన కివ్వబడినట్టి ఆసనములో,

ఒక్కొక్కరు మెరుస్తున్న కిరీటములు కలిగియుండిరి.

కనుక చెడు అనునది ఇప్పుడు బలమైన అధికారముతో కూడినదిగాను,

రాజు తన రాజ్యము మీద అధికారము చలా యించునట్లు, పాపమునకు శక్తి ఇవ్వబడెను.

కనుక చెడు అనునది పై కప్పులమీద పెద్ద శబ్దము చేయుచు నిలువబడెను.

మనిషి జీవితమును, ఆతని గృహమును చెడు ఆవహించును.

అది తన జీవితము యొక్క మానవ సహజమైన వెలితిని చూపును.

అది కుటుంబము ముందు కనబడును.

చెడు అనునది శరీరములోనికి వెళ్లుట, ఆత్మ మరియు అంతరంగము నిండును.

అధికారము ఇవ్వబడిన దానిని గమనించుము,

అనగా పశువుతో కలిసి చేస్తున్న కార్యక్రమములును,

మనిషికి ఇవ్వబడిన సమయములో అది చూపబడును.

ప్రక 17:13 వీరు ఏకాభిప్రాయముగలవారై, తమబలము, అధికారము

ఆ మృగమునకు అప్పగింతురు.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక వారి మనస్సులు, ఏకంగా మార్పుచెందగా వారు తరువాత తమ అధికార మును, శక్తిని పెంపు చేస్తారు. వారు తమ శక్తిని పెంచారు. అధికారమును అంటే ఆ మృగము తిరుగగలిగిన ప్రదేశమును కలిగియుండెను.

ప్రక 17:14 వీరు గొఱ్ఱెపిల్లతో యుద్ధము చేతురుగాని గొఱ్ఱెపిల్ల ప్రభువులకు ప్రభువును, రాజులకు రాజై యున్నందునను, తనతో కూడ వుండినవారు, పిలువబడినవారై, యేర్పరచబడినవారై, నమ్మకమైనవారై యుండినందునను, ఆయన ఆ రాజులను జయించును.

ఆధ్యాత్మిక విశ్లేషణ : వారు, ఆ గొఱ్ఱెపిల్లతో అనగా తెల్లని గుఱ్ఱమునెక్కి అంబులపొది మరియు ధనుస్సు కలిగినవాడైన గొఱ్ఱెపిల్లతో యుద్ధము చేయుదురు. ఆయన రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువును అయియుండి, ఆయనను కలసి కొనినవారు, మరియు ఆయన బాణములుగా నున్నవారు, పిలువబడినవారు, ఎంపిక చేయబడినవారు మరియు నమ్మకమైనవారునై యున్నారు.

ప్రక 17:15 మరియు ఆ దూత నాతో ఈలాగు చెప్పెను – ఆ వేశ్య కూర్చున్న చోట నీవు చూచిన జలములు ప్రజలను, జన సమూహములను, జనములను, ఆయా భాషలు మాటలాడువారిని సూచించును.

ఆధ్యాత్మిక వివరణ : ఆ పరిశుద్ధాత్మ యోహానుతో మాటలాడుచూ వుండెను. ఆ మహానగరము, విడువబడిన నగరము అనబడు ఆ వేశ్య కూర్చుండి యుండుట అనునది, అచ్చట వున్న ప్రజలకు, జనాంగములకు, జనములకు వున్న సంబంధ మును సూచించును.

ప్రక 17:16 నీవు ఆ పది కొమ్ములు గల ఆ మృగమును చూచితివే, వారు ఆ వేశ్యను ద్వేషించి, దానిని దిక్కులేని దానినిగాను, దిగంబరిగాను చేసి, దాని మాంసము భక్షించి, అగ్నిచేత దానిని బొత్తుగా కాల్చివేతురు.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ పదిమంది రాజులు తమ రాజ్యములతో వచ్చి విడవబడిన ఆ మహానగరము మీద తమకు ఎట్టి అధికారములు లేకుండ చేయును.

అది ఎదుర్కొనబడినది,

అది అంతయు దోచుకొనబడినది,

దాని సంపద అంతయు తీసికొనబడినది,

దానిలో మిగిలిన వన్నియు దగ్ధము చేయబడినది.

ప్రక 17:17 దేవుని మాటలు నెరవేరు వరకు వారు ఏకాభిప్రాయము గలవారై తమ రాజ్యమును ఆ మృగమునకు అప్పగించుట వలన తన సంకల్పము కొనసాగించు నట్లు దేవుడు వారికి బుద్ధి పుట్టించెను.

ఆధ్యాత్మిక వివరణ : దేవుడు వారి హృదయములలోని విషయములను, సరియైన క్రమములో పెట్టి తన ఉద్దేశమును పూర్తి చేయాలనుకొన్నాడు.

ఒకే మనస్సుతో నుండుటకు,

దేవుని మాటలు నెరవేరుట కొరకు వారు తమ రాజ్యములను ఆ మృగము నకు అప్పగించునట్లు చేయును.

ప్రక 17:18 మరియు నీవు చూచిన ఆ స్త్రీ భూరాజుల నేలు ఆ మహాపట్టణమే.

ఆధ్యాత్మిక వివరణ : కనుక ఆ నగరము మారి,

సాతాను తన సింహాసనము త్రిప్పునట్లు ఆ నగరము మారును,

మనిషి సాతానుకు సహకారము ఇచ్చిన కొలది ఆ నగరము అభివృద్ధి చెందును.

ఆ విడువబడిన స్త్రీ లోకరీతిగా కలిమి కొలది అలంకరించుకొని,

సాతాను సింహాసనమును బలపరచును.

సాతానుకు మానవుడు సహకారిగా నున్నంతవరకు, రాజుల సముఖంలో తన యొక్క మెడ చుట్టూ రక్తపు ఆభరణములు కలిగియుండును.

ప్రపంచములో చెడ్డదైన పట్టణమును విడిచి పెట్టవలయును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఎందుకనగా అక్కడ సాతాను సింహాసనము నిలచియుండును
అక్కడ నుండి మోసము వికసించింది,
అక్కడ నుండియే బుద్ధిహీనత, కాంక్షలు బయలుదేరినవి.
మనిషి యొక్క చెడుతనము అక్కడ నుండియే జాతి యంతటికి ప్రాప్తించును.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటనగ్రంథం-18వ అధ్యాయం

ప్రక 18:1 అటు తరువాత మహాధికారముగల వేరొక దూత పరలోకము నుండి దిగి వచ్చుట చూచితివి. అతని మహిమ చేత భూమి ప్రకాశించెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

యోహాను యొక్క దర్శనము కొనసాగుచున్నది.
ఏమి యున్నది, పరిశుద్ధాత్మ భూమిమీదికి దిగెను,
దేవుని ప్రత్యక్షత యొక్క మహిమ, పరిశుద్ధత దిగుచుండెను.

ప్రక 18:2 అతడు గొప్ప స్వరముతో ఆర్భటించి యిట్లనెను - మహాబబులోను కూలిపోయెను. కూలిపోయెను. అది దయ్యములకు నివాస స్థలమును, ప్రతి అపవిత్రాత్మకు ఉనికి పట్టును, అపవిత్రమును, అసహ్యమునైన ప్రతిపక్షికి ఉనికిపట్టును ఆయెను.

ఆధ్యాత్మిక వివరణ :

అతడు గొప్ప శక్తితో మాట్లాడును.
అధికారమునకు సంబంధించిన ముందుచూపుతో,
ఆనాటి స్థితిని ప్రకటించునట్టిదిగాను,
పనికిరాని స్థాయిని గురించినదిగాను మాట్లాడును.

ఈ నగరములు, అవి పుట్టిన గొప్పస్థాయికి సంబంధించిన సిద్ధాంతముల నుండియు,
పెరిగిన పెరుగుదలకు సంబంధించిన దానినుండియు,
మనుష్యులు విడగొట్టబడుచుండుట నుండియు,
గౌరవము క్షీణించుచుండగా,
గౌరవమును వెనుకకు త్రోసివేయు లక్షణము కలిగియుండగా,
ఒక వ్యక్తి యొక్క నీతిమత్వమును విడిచిపెట్టుటను బట్టియు యుందును.

కనుక ఆ భిన్నజాతులవారు కలసికొను ఆ మహానగరము, బాబెలు గోపురములతో నిండియుండునట్టి నగరము, దేవుని కృప నుండి పడిపోయి, అది కట్టబడినప్పుడున్న దేవుని కృపను పోగొట్టుకొనును.

ప్రక 18:3 ఏలయనగా సమస్తమైన జనములు మహోద్రేకముతో కూడినదాని వ్యభిచార మద్యమును త్రాగి పడిపోయిరి. భూరాజులు దానితో వ్యభిచరించిరి. భూలోక మందలి వర్తకులు దాని సుఖభోగములవలన ధనవంతులైరి.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక అంత్యకాలము, మొదటి నుండి ఎట్లుండునో వివరించబడినది. ఆ రాజ్యము హాజరుగును.

కనుక రాజులు ఆమెను, డాంబికంగా మాట్లాడునదిగా గమనింతురు.

ఆమె యొక్క బల్లయొద్దకు, ఆహ్వానము లేకున్నను, ఆశపాత్రులుగా తిండిపోతులుగా ఆ వ్యాపారము కనబడుదురు.

ఇంకను అంగీకార పత్రములు వ్రాయబడుచున్నవి,

వాటి మీద ఇంకను సంతకములు చేయబడుచున్నవి, ఆ మాటలు ఇంకను బలము కలవిగా నుండును.

ప్రక 18:4 మరియు ఇంకొక స్వరము పరలోకములో నుండి ఈలాగు చెప్పగా వింటిని – నా ప్రజలారా, మీరు దాని పాపములో పాలివారు కాకుండునట్లును, దాని తెగుళ్లలో ఏదియు మీకు ప్రాప్తించకుండునట్లును దానిని విడిచి రండి.

ఆధ్యాత్మిక వివరణ :

వెంటనే చేయవలసిన దానిని గురించి ఒక అధికారిక శబ్దము ఆకాశము నుండి వినబడెను. లేనియెడల మచ్చలు వచ్చును, పూర్తిగా దానిలో పాల్గొనుట జరుగకపోవచ్చును, ఆయన ప్రజల మీద నాశనము పడవచ్చును అను శబ్దము వచ్చెను.

ప్రక 18:5 దాని పాపములు ఆకాశము నంటుచున్నవి. దాని నేరములను దేవుడు జ్ఞాపకము చేసికొని యున్నాడు.

ఆధ్యాత్మిక వివరణ :

అది తన ప్రజలకు వివరంగా తెలుపబడినది.

ప్రక 18:6 అది ఇచ్చిన ప్రకారము దానిని ఇయ్యుడి దాని క్రియల చొప్పున దానికి రెట్టింపు చేయుడి, అది కలిపిన పాత్రలో, దానికొరకు రెండింతలు కలిపిపెట్టుడి.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ సలహా ఇవ్వబడిన విధముగా, వారి స్వేచ్ఛ సరిచేయబడును.

ఆ విధంగానే వారి లెక్క రెట్టింపగును.

ప్రక 18:7 అది, నేను రాణినిగా కూర్చుండు దానను. నేను విధవరాలను కాను. దుఃఖము చూడనే చూడనని తన మనస్సులో అనుకొనెను.

గనుక అది తన్ను తాను ఎంతగొప్ప చేసికొని, సుఖ భోగములను అనుభవించెనో అంతగా వేదనను, దుఃఖమును దానికి కలుగజేయుడి.

ఆధ్యాత్మిక వివరణ :

ఆమె బ్రతికి యుండుట అనగా, తాను చేసిన తప్పులను గమనించుటకు, ఆమె హృదయము తన స్వంత మోసమును నిండుగా ఎరుకపరచును.

ప్రక 18:8 అందుచేత ఒక్క దినముననే దాని తెగుళ్లు, అనగా మరణమును

దుఃఖమును, కరవును వచ్చును, దానికి తీర్పు తీర్చుచున్న దేవుడైన ప్రభువు బలిష్ఠుడు గనుక అది అగ్నిచేత బొత్తుగా కాల్చివేయబడును.

ఆధ్యాత్మిక వివరణ :

ఆమె గమ్యము నిర్ణయించబడినది.
ఆమె స్వాస్థ్యము నిశ్చయమైనది.
ఆమె యొక్క అందంగా కోయు రంపము తన స్థానములో నుండును.

ప్రక 18:9 దానితో వ్యభిచారము చేసి సుఖభోగములను అనుభవించిన భూరాజులు దాని బాధ చూచి భయాక్రాంతులై దూరమున నిలువబడి దాని దహన ధూపమును చూచునప్పుడు,

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ జీవన విధానములు,
ఆ వ్యభిచారిణుల జీవిత పద్ధతులు,
ఆమెతో శయనించుటకు వచ్చినవారు,
ఆమెకు కలిగిన నష్టమును చూచి, ఆమె పడిపోయిన స్థితిని చూచి
ఆమెకు కలిగిన దానిని చూచి, విచారపడుదురు.

ప్రక 18:10 దాని విషయమై రొమ్ము కొట్టుకొనుచు ఏడ్చుచు, అయ్యో, అయ్యో, బబులోను మహాపట్టణమా, బలమైన పట్టణమా, ఒక్క గడియలోనే నీకు తీర్పు వచ్చెను గదా అని చెప్పుకొందురు.

ఆధ్యాత్మిక వివరణ :

క్షేమకరమైన స్థితి నుండి, అనగా వారు
అనుభవించిన అనుభవము నుండి,
ఒకే ఒక గంటలో, ఆ మహాపట్టణము మీదికి వచ్చిన తీర్పును బట్టివారు
విచారించుచు శబ్దము చేయుదురు.

ప్రక 18:11 లోకములోని వర్తకులును, ఆ పట్టణమును చూచి, యేడ్చుచు, తమ సరకులను ఎవడును కొనడు.

ఆధ్యాత్మిక వివరణ : కనుక దాని ఫలితములు గ్రహించబడినవి.
దానికి చెల్లించబడవలసినవి చెల్లించబడి,
బదులు తీర్చబడి, వారి నిర్ణయాధికారములు లెక్కింపబడి,
ఆ వ్యాపార స్థలము కనబడకుండా పోయెను.

ప్రక 18:12 "తమ సరకులను అనగా బంగారు వెండి, రత్నములు, ముత్యములు సన్నపునారబట్టలు, ఊదారంగు బట్టలు, పట్టుబట్టలు, రక్తవర్ణపు బట్టలు, మొదలైన సరకులను, ప్రతివిధమైన దబ్బ ద్రానును ప్రతి విధమైన దంతపు వస్తువులను, మిక్కిలి విలువగల కఱ్ఱ, యిత్తడి, యినుము, చలువరాళ్లు మొదలైన వాటిని –

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక మనుష్యుల వ్యాపారపు విధానము తెలివిగా నుండెను.
ఆ కాలము మీద ఆధారపడి,
వ్యాపారముమీద నాధారపడి,
వ్యాపార కూడలిలో నుండు విలువనుబట్టి,
అధికముగా సిద్ధపరచుటకు వుండు అంగీకారము మీద నాధారపడి తెలివిగా చేయుదురు.

ప్రక 18:13 దాల్చిన చెక్క, ఓమము, ధూప ద్రవ్యములు, అత్తరు, సాంబ్రాణి, ద్రాక్షారసము నూనె, మెత్తనిపిండి, గోధుమలు, పశువులు, గొఱ్ఱెలు, మొదలగు వాటిని, గుఱ్ఱములను, రథములను దాసులను, మనుష్యుల ప్రాణములను ఇక మీదట ఎవడును కొనడు.

ఆధ్యాత్మిక వివరణ :

మనుష్యుల కాలము మార్పుచెందినప్పుడు,
మనుష్యుడు ప్రత్యేక ప్రయత్నము చేయును,
కనుక శాశ్వతమైనది ఎల్లకాలము వుండును.

ప్రక 18:14 "నీ ప్రాణమునకు ఇష్టమైన ఫలములు నిన్ను విడిచిపోయెను. రమ్యమైన వన్నియు, దివ్యమైనవన్నియు నీకు దొరకకుండ నశించిపోయినవి. అవి ఇక మీదట కనబడనే కనబడవని చెప్పుకొనుచు, దాని గూర్చి దుఃఖపడుదురు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

వారు సంపాదించిన దానితో సమానంగా ఆ వ్యాపారుల నష్టములుండును,
వారి వశము నుండి లాగివేయబడును,
తరువాత అవి వారికి అందవు.

ప్రక 18:15 ఆ పట్టణముచేత ధనవంతులైన యీ సరకుల వర్తకులు ఏడ్చుచు దుఃఖ పడుచూ –

ఆధ్యాత్మిక వివరణ :

సమృద్ధిగా గల పచ్చికబయళ్లలో తినిన ఆ వర్తకులు,
తప్పించుకొనుటకు క్షేమకరమైన ప్రదేశములకు వెళ్లుదురు,
ఆమె తన కష్టములలో పట్టబడి, తన నమ్మకమును పోగొట్టుకొని,
తన బాధ్యత లన్నింటి నుండి విడుదల పొందును.

ప్రక 18:16 "అయ్యో ! అయ్యో ! సన్నపునార బట్టలను, ధూమ్ర రక్తవర్ణపు వస్త్రములను ధరించుకొని, బంగారముతోను, రత్నములతోను, ముత్యములతోను, అలంక రింపబడిన మహాపట్టణమా !

ఆధ్యాత్మిక వివరణ :

అనుకొనని విధంగా గభాలున కలిగిన అనుభవమును గుర్తించి,

దాని యొక్క పడిపోయిన స్థితి,
సంపదపోయిన స్థితి,
తన స్థానమును పోగొట్టుకొనిన స్థితిని గూర్చి ఆలోచించెను.

ప్రక 18:17 “యింత ఐశ్వర్యము ఒక్క గడియలోనే పాడైపోయెనే అని చెప్పుకొనుచు, దాని బాధను చూచి భయక్రాంతులై దూరముగా నిలుచుందురు. ప్రతి నావికుడును, ఎక్కడికైనను కబురు చేయు ప్రతివాడును, ఓడ వారును, సముద్రము మీద జీవనముచేయు వారందరును దూరముగా నిలిచి –

ఆధ్యాత్మిక వివరణ :

ఒక్క గంటలో పరిస్థితి మారిపోవును. గొప్పసంపద మాయమగును,
క్షేమకరమైన స్థలమునకు పోవుటకు తగిన అవకాశము కలిగినవారు కూడా,
అట్టి అవకాశమును కోల్పోదురు.

ప్రక 18:18, “దాని దహన ధూమమును చూచి, ఈ మహాపట్టణముతో సమానమైనదేది అని చెప్పుకొనుచు కేకలు వేసి”

ఆధ్యాత్మిక వివరణ :

క్షేమకరమైన స్థలము నుండి, కాలుచున్న ఆ ప్రదేశము నుండి వచ్చు ధూమము నుండి, ఆ మహానగరమును చూచి, అంతకు ముందు దానికున్న స్థితిని గుర్తు చేసికొనిరి.

ప్రక 18:19 తమ తలల మీద దుమ్ము పోసికొని యేడ్చుచు, దుఃఖించుచూ – అయ్యో, అయ్యో, ఆ మహాపట్టణము, అందులో సముద్రము మీద ఓడలుగల వారందరు, దానియందలి అధిక వ్యయము చేత ధనవంతులైరి. అది ఒక్క ఘడియలో పాడైపోయెనే అని చెప్పుకొనుచు కేకలు వేయుచుండిరి.

ఆధ్యాత్మిక వివరణ :

తమ సంపదకు మూలమైన నగరము ఒక్క గంటలోనే పాడగుటను చూచి వారు విచారించుచుండిరి.

ప్రక 18:20 పరలోకమా, పరిశుద్ధులారా, అపొస్తలులారా, ప్రవక్తలారా, దాని గూర్చి ఆనందించుడి, ఏలయనగా దానిచేత మీకు కలిగిన తీర్పుకు ప్రతిగా దేవుడు ఆ పట్టణమునకు తీర్పు తీర్చి యున్నాడు.

ఆధ్యాత్మిక వివరణ : కనుక దేవుడు తీర్చిన తీర్పు ఒక కారణము కలిగియున్నది.
వారు మారుమనస్సు పొందకపోవుట చేత,
తన అపొస్తలులను మరియు ప్రవక్తలకు వారు ఏవిధమైన ప్రవర్తన చూపారో, దానికి ప్రతిఫలముగా చేయబడెను.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ప్రక 18:21 తరువాత బలిష్ఠుడైన యొక దూత గొప్ప తిరుగటి రాతివంటి రాయి ఎత్తి సముద్రములో పడవేసి – ఈలాగు మహాపట్టణమైన బబులోను వేగముగా పడద్రోయబడి ఇక ఎన్నటికిని కనబడకపోవును.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు పరిశుద్ధాత్మ, మనుష్యునిచేత చేయబడిన యంత్రములు చేయగల పనిని చేయునట్టి ఒక తిరుగటి రాతిని తీసికొనెను.

దానినొక రహస్య ప్రదేశమునకు పడవేసి,

యిట్లు ప్రకటించెను – "ఆ గొప్ప పట్టణము తన హింసాత్మకస్థితి కలిగి, మరియెన్నడు ఆ మొదటి స్థితిని పొందకుండా పడవేయబడినది."

ప్రక 18:22 నీ వర్తకులు భూమి మీద గొప్ప ప్రభువులై యుండిరి. జనములన్నియు, నీ మాయమంత్రముల చేత మోసపోయిరి. కావున వైణికుల యొక్కయు, గాయకుల యొక్కయు, పిల్లనగ్రోవి ఊదువారి యొక్కయు, బూరలు ఊదువారి యొక్కయు శబ్దము ఇక ఎన్నడును నీలో వినబడదు. మరి ఏ శిల్పమైన చేయు శిల్పి యెవడును నీలో ఎంత మాత్రమును కనబడడు. తిరుగటి ధ్వని యిక ఎన్నడును నీలో వినబడదు.

ఆధ్యాత్మిక వివరణ :

మనుష్యుని కళలు ఇకను వుండవు,

మనుష్యుని యొక్క కార్యకలాపములు లేకుండాపోవును.

మనుష్యుడు చేసిన యంత్రములు నిశ్శబ్దమగును.

ప్రక 18:23 దీపపు వెలుగు నీలో ఇంకను ప్రకాశింపనే ప్రకాశించదు. పెండ్లి కుమారుని స్వరమును, పెండ్లికుమార్తె స్వరమును నీలో ఇక ఎన్నడును వినబడవు అని చెప్పెను. నీ వర్తకులు భూమి మీద గొప్ప ప్రభువులై యుండిరి. జనములన్నియు నీ మాయమంత్రములచేత మోసపోయిరి.

ఆధ్యాత్మిక వివరణ :

చీకటి జయించును.

కనుక జనములు కదలిపోవుదురు,

దాని వర్తకులు చనిపోగా, భూమి మీదికి అది మోసమును తీసుకొనిరాగా,

అనగా దానికున్న అధికారము దుర్వినియోగపరచు,

తన నాలుక నుండి వచ్చు అబద్ధముల వలన, అది మోసపోయినది.

ప్రక 18:24 మరియు ప్రవక్తల యొక్కయు, పరిశుద్ధుల యొక్కయు, భూమి మీద వధింపబడిన వారందరి యొక్కయు రక్తము ఆ పట్టణములో కనబడెననెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

ఆమె శక్తి సామర్ధములు తెలుపబడినవి.

ఆమె బాధ్యత పెరిగినది, ఆమె కలసియుండే స్థితి గణింపబడలేదు.

ఆమెను గురించి బేరీజు వేయగా
ఆమెలో ఏమైనా విలువ వున్నదేమో చూడగా
లేదని తేలినది.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటన గ్రంథం 19వ అధ్యాయము

ప్రక 19:1 అటు తరువాత బహుజనుల శబ్దము వంటి గొప్ప స్వరము పరలోక మందు ఈలాగు చెప్పగా వింటిని - ప్రభువును గుర్తించుడి, రక్షణ, మహిమ ప్రభావములు మన దేవునికే చెల్లును.

ఆధ్యాత్మిక వివరణ :

ఇంకా ఏమి జరుగుతుందో అని యోహాను వినుచుండగా, పరము నుండి యొక గొప్ప సమూహము, " ఆ పరిశుద్ధులు తమ క్రొత్త స్వరములతో, అందరూ ఒకే శబ్దముతో, ఒకే స్వరముతో ఐక్యంగా, ప్రభువును స్తుతించుడి. ఆయనకే ఘనత చెల్లించుడి అనుచుండిరి."

ప్రక 19:2 ఆయన తీర్పులు సత్యములును న్యాయములునై యున్నవి. తన వ్యభిచార ముతో భూలోకమును చెరిపిన గొప్ప వేశ్యకు, ఆయన తీర్పు తీర్చి తన దాసుల రక్తమునుబట్టి దానికి ప్రతిదండన చేసెను.

ఆధ్యాత్మిక వివరణ :

సత్యమును గూర్చి నీ ప్రకటనలతో వారు ఏకగ్రీవంగా అన్నారు.

దేవుని కార్యములకు కృతజ్ఞత చూపుతూ,

తన సేవకుల రక్తమును కార్చిన ఆ నగరమునకు ప్రతీకారముగా ఇచ్చిన శిక్షను గ్రహించి వారు స్తుతించిరి.

ప్రక 19:3 మరి రెండవసారి వారు - ప్రభువును స్తుతించుడి అనిరి. ఆ పట్టణపు పొగ యుగయుగములు పైకి లేచుచున్నది.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ స్తుతియను పొగ శాశ్వతంగా లేచుచున్నది.

అనగా అది ఆ నగరమునకు జరిగిన శిక్షావిధిని

ఎల్లకాలము సూచించుటకు జరిగెను.

ప్రక 19:4 అప్పుడు ఆ ఇరువది నలుగురు పెద్దలును, నాలుగు జీవులును సాగిలపి - ఆమెన్, ప్రభువును స్తుతించుడి అని చెప్పుచు సింహాస నాసీనుడగు దేవునికి నమస్కారము చేసిరి.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ సింహాసనము ముందున్న అందరు, ఆ నలుగురు పెద్దలు సింహాస నాసీనుడగు దేవుని పూజించిరి.

ఆలాగు జరుగును. మేము మన ప్రభువగు దేవుని స్తుతించుచున్నాము. అనిరి.

ప్రక 19:5 మరియు – మనదేవుని దాసులము, ఆయనకు భయపడువారలారా, రొద్దివారేమి గొప్పవారేమి మీరందరు ఆయనను స్తుతించుడి అని చెప్పుచున్న యొక స్వరము సింహాసనము నొద్దనుండి వచ్చెను.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

దేవుని గౌరవించువారును, ఆయన సేవకులును, 'దేవుని స్తుతించు' అని పలుకుచున్న శబ్దము, సింహాసనమున్న స్థానము నుండి వచ్చుచుండుటను యోహాను వినెను.

ప్రక 19:6 అప్పుడు గొప్ప జన సమూహపు శబ్దమును, విస్తారమైన జలముల శబ్దము, బలమైన ఉరుముల శబ్దమును పోలిన యొక స్వరము – సర్వాధికారియు, ప్రభువునగు మన దేవుడు ఏలుచున్నాడు ఆయనను స్తుతించుడి.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని ఘనముగా ఎంచునట్టివారు అందరు, దేవుని సేవకులతో కలసి, స్తుతించుడి అను శబ్దమునకు బదులుగా స్తుతించుటను యోహాను వినుచున్నాడు.

ప్రక 19:7 గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొనియున్నది. గనుక మనము సంతోషపడి ఉత్సహించి ఆయనను మహిమపరచెదమని చెప్పగావింటిని.

ఆధ్యాత్మిక వివరణ :

సంతోషంగా ఆయనను స్తుతించుడి అను పిలుపు వచ్చుచుండగా,
ఆహ్లాదముతోను, మహోన్నతునికి ఘనత నిచ్చుచూ నుండగా,
గొఱ్ఱెపిల్ల వివాహము కొరకు, వధువు సిద్ధపడి ఎదురుచూచుచుండెను.

ప్రక 19:8 మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములును, నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమె కియ్యబడెను. అవి పరిశుద్ధుల నీతిక్రియలు.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ వధువు పెండ్లివస్త్రములతో నలంకరించబడినది.
ఆనాటికి కావలసిన ప్రశస్త వస్త్రములతో ఆమె అలంకరించబడినది.
జీవముగల వస్త్రములతో ఆమె ఘనపరచబడినదది అని యోహాను వ్రాస్తున్నాడు.

ప్రక 19:9 మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను – గొఱ్ఱెపిల్ల పెండ్లి విందుకు పిలువబడినవారు ధన్యులని వ్రాయుము మరియు ఈ మాటలు దేవుని యథార్ధ మైన మాటలని నాతో చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక దీవెనలు ఆ స్థలములో లిఖితములాయెను.
సత్యము దాని సాక్ష్యమును ప్రకటించుచున్నది.

ప్రక 19:10 అందుకు నేను అతనికి నమస్కారము చేయుటకై అతని పాదముల యెందుట సాగిలపడగా, అతడు, వద్దు సుమీ, నేను నీతోను, యేసును గూర్చి నీ సాక్ష్యము చెప్పు నీ సహోదరులతోను సహదాసుడను దేవునికే నమస్కారము చేయుము. యేసును గూర్చిన సాక్ష్యము ప్రవచనసారమని నాతో చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ : యోహాను ఆలోచనలోని పొరపాటు సరిచేయబడినది,
అతడు పరిశుద్ధాత్మ రూపమును పూజింపతలంచెను.
అనగా దేవుని సింహాసనముందు స్థానము నుండి
ప్రవచనాత్మగా మాటలాడుచున్నవాడు చెప్పెను.
మనుష్యుని ఆత్మకు యేసును గూర్చిన సాక్ష్యమును తెచ్చినవాడు, మరియు దేవుని తప్ప మరెవరిని పూజింపరాదు అను సత్యము చెప్పెను.

ప్రక 19:11 మరియు పరలోకము తెరవబడియుండుట చూచితిని, అప్పుడిదిగో తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను. దానిమీద కూర్చుండి యున్నవాడు నమ్మకమైనవాడును సత్యవంతుడును అను నామము గలవాడు, అందు నీతిని బట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించుచున్నాడు.

ఆధ్యాత్మిక వివరణ :
ఆ తెల్లని గుఱ్ఱము పయనిస్తున్న న్యాయము వంటిది,
పయనిస్తున్న సత్యము వంటిది.
దానిమీద నెక్కినవాడు, యూదాగోత్రపు సింహము,
నమ్మకమైనవాడు, సత్యవంతుడు, అంతేగాక ముందుపోతున్న రథము వంటి వాడునై యున్నాడు.

ప్రక 19:12 ఆయన నేత్రములు అగ్నిజ్వాలల వంటివి. ఆయన శిరస్సు మీద అనేక కిరీటము లుండెను. వ్రాయబడిన యొక నామము ఆయనకు కలదు. అది ఆయనకే గాని మరి ఎవనికి తెలియదు.

ఆధ్యాత్మిక వివరణ :
ఆ కన్నులు సూర్యునికి కలిగిన రెండు అర్ధగోళములవలె చూచుటకు భయంకరముగానుండెను.
ఆయన తలమీద అనేక కిరీటములు, రాజులకు రాజైన ఆయన చేత అభిషేకించబడుటకు సిద్ధంగా ఉండెను.
దేవుని నిర్ణయించిన ఒకానొక ఉత్సవములో,
తండ్రియైన దేవుడు వ్రాసిన పేరు తెలియపరచబడుటకు ఎదురుచూచు చున్నది.

ప్రకటన 19:13 రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొనియుండెను. మరియు దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడి యున్నది.

ఆధ్యాత్మిక వివరణ :
కనుక ఆయన పనులు గమనించబడినవి,
ఆయన దేవుని కుమారుడై యున్నాడు.

ప్రక 19:14 పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నార బట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱములెక్కి, ఆయనను వెంబడించుచుండిరి.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక ఆపరిశుద్ధులు తమకు బహుమతిగా,
వధువు ధరించినట్లు బట్టలు ధరించి,
న్యాయము, సత్యములతో ముందు పోవుచూ,
ఒక అబద్ధము వలన బలవంతంగా లాగుకొనబడిన రాజ్యమును
తిరిగి పొందుటకు సిద్ధపడుచుండెను.

ప్రక 19:15 జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలు వెడలుచున్నది. ఆయన ఇనుపదండముతో వారిని ఏలును. "ఆయనే సర్వాధికారి యగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును."

ఆధ్యాత్మిక వివరణ :

ఆయన నోటి నుండి దైవవాక్యము వచ్చుచున్నది.
దానిని బట్టి రాజ్యములు మోకరించవలసి యున్నది.
ఆయనే వారిని ఖచ్చితముగా ఏలును, న్యాయము, సత్యములతోను,
ఏమాత్రము మార్పులేకుండా,
ఏమాత్రము వంగక, పలుచబడక, సాగిపోకుండ అనగా మనుష్యని మోసపూరిత ప్రవర్తన వలన మారకుండా నుండును.
కనుక ఆయన ఆ యుద్ధములో విజయమును ఖాయపరచుటకు,
ఆయన తనబలమును, కోపమును ప్రదర్శించి
యుద్ధరంగములో ఎక్కువగా శక్తి ప్రదర్శించి లాగివేయును.
తన విజయమును స్థిరపరచును.

ప్రకటన 19:16 రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువును అనునామము ఆయన వస్త్రము మీదను, తొడమీదను వ్రాయబడియున్నది.

ఆధ్యాత్మిక వివరణ :

ఆయన వస్త్రము, ప్రకటన చేయుటకు తగినట్లుగానున్నది.
ప్రభువు యొక్క యుద్ధనాదము ఆయన తీసికొనివచ్చుచున్నాడు.

ప్రకటన 19:17 మరియు ఒక దూత సూర్యబింబములో నిలిచియుండుట చూచితిని. అతడు గొప్ప శబ్దముతో ఆర్భటించి – రండి, రాజుల మాంసమును, గుఱ్ఱముల మాంసమును, వాటిమీద కూర్చుండు వారి మాంసమును తినుటకై దేవుని గొప్ప విందుకు కూడిరండని ఆకాశ మధ్యమందు ఎగురుచున్న సమస్త పక్షులను పిలిచెను.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని మహిమతో మెరియుచున్న పరిశుద్ధాత్మను
భూమి మీదనుండు అందరిని బలంగా పిలుచువానిని చూచెను.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ప్రక 19:18 రండి, రాజుల మాంసమును, సహస్రాధిపతుల మాంసమును, బలిష్ఠుల మాంసమును, గుఱ్ఱముల మాంసమును, స్వతంత్రులేమి, దాసులదేమి కొద్దివారి దేమి, గొప్పవారిదేమి, అందరి యొక్క మాంసమును తినుటకై రండి.

ఆధ్యాత్మిక వివరణ :

వారు తినుటకు, ఎత్తుటకు, తిని జీర్ణము చేసికొనుటకు
త్వరలో మాయమైపోవువారు,
సాతానుకలలలో నిమగ్నమైనవారు,
దయ్యము అడుగు జాడలలో నుండువారు,
పరిశుద్ధ స్థానమును రక్తములో ముంచి వేయుటకు
యుద్దము ప్రకటించునట్టి పతాకము కలవారు త్వరలో నశించుదురు.

ప్రక 19:19 మరియు ఆ గుఱ్ఱము మీద కూర్చున్నవానితోను, ఆయన సేనతోను యుద్ధము చేయుటకై ఆ క్రూరమృగమును భూరాజులును, వారి సేనలును కూడియుండగా చూచితిని.

ఆధ్యాత్మిక వివరణ :

గర్వము ప్రోగయినది,
గర్వము చంపును,
గర్వము ఒక లెక్క ప్రకారము విడిచిపోతున్నది.
రెట్టింపు గర్వము రాగా అది విడిచిపోవును.
కనుక గర్వము అనునది ముందుగా ఎదుర్కొనినది
ప్రతీకారము మోసికొనిపోవు ఆగుఱ్ఱము చలించగా గర్వముపడిపోవును
వాటికి అధికారము లేనిచోట పాదము మోపగా,
అవి పని చేయుటకు అధికారములేని చోట మోపగా
గర్వము విచారమునకు హేతువయ్యెను,
బాధను గుర్తుచేసికొనుటకు కారణమై
దానిని గురించి జాగ్రత్తపడువారి పాదముల యొద్ద అది పడిపోయెను.

ప్రక 19:20 అప్పుడా మృగమును, దాని యెదుట సూచక క్రియలు చేసి దాని ముద్రను వేయించుకొనిన వారిని, ఆ మృగపు ప్రతిమకు నమస్కరించిన వారిని మోసపరచిన ఆ అబద్ధ ప్రవక్తయు పట్టుబడి వారిద్దరు గంధకముతో మండు అగ్నిగుండములో ప్రాణముతోనే వేయబడిరి.

ఆధ్యాత్మిక వివరణ : గ్రంథములోనున్నట్లు, లిఖింపబడినట్లు అది నిశ్చయింపబడెను,

వ్రాయబడినట్లే దాని పర్యవసానముండును,

అట్లే దాని గమ్యములు నిర్ణయింపబడెను.

దాని విషయములన్నియు లభిస్తాయి గనుక మోసపోయినవారు దాని ప్రకారమే న్యాయము తీర్చబడతారు,

ఆలోచనలన్నింటిని, పనులను, గురుతులను కలిగియున్న వివరములు

సాతాను యొక్కగురుతు కలిగి,

మోసపోయిన వారందరి యొక్క విగ్రహారాధనను,

ఆ అబద్ధపు ప్రవక్తల సమూహము సాతానుతో పాటు అగ్నిగుండము లోనికి పోవును.

ఆ అగ్నిగుండము ఆరిపోదు

దానికి ఎంతో తీవ్రత కలదు,

ఆత్మయొక్కయు, అంతరంగంలోనున్న జ్ఞానము మీద ప్రభావము కలిగి యుండును.

ఆ అగ్నిగుండము అగ్ని తీవ్రతతో మనసులో ఆలోచన కలిగినివానిని, బాధపడిన వానిని బాగుచేయ వచ్చును.

ఆత్మయు, అంతరంగమును బాగుచేయగల స్థితిని ఆ అగ్నిగుండము కలిగియుండవచ్చును.

నేను వ్రాస్తున్న ప్రకారము,

ఆ ప్రకటనలుండును, ఆ దర్శనము, ప్రస్తుత పరిస్థితి యొక్క జ్ఞానము

చీకటిలో నడిచే మనుష్యునికి జరుగుబోయే పరిస్థితి యొక్క జ్ఞానము, కలిగి యుండును.

ప్రక 19:21 కడమవారు గుఱ్ఱము మీద కూర్చున్నవాని నోట నుండి వచ్చిన ఖడ్గము

చేత వధింపబడిరి. వారి మాంసమును పక్షులన్నియు కడుపార తినెను.
ఆధ్యాత్మిక వివరణ :

"ఆ తెల్లగుఱ్ఱము మీద స్వారీ చేయుచున్న వానినోటి నుండి వచ్చుచున్న మాటల చేత మిగతావారు పనికి రాకుండా పోయిరి. రక్తములో ముంచబడిన వస్త్రము మీద గల వ్రాతతోనున్న వస్త్రము గల ఆయన చేత మిగతా వారు ఆకలి తీర్చబడియుండిరి.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటన గ్రంథం 20వ అధ్యాయము

ప్రక 20:1 మరియు పెద్ద సంకెళ్లను చేతపట్టుకొని అగాధము యొక్క తాళపు చెవిగల యొక దేవదూత పరలోకము నుండి దిగివచ్చుట చూచితిని.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ ప్రభువు యొక్క దూత, దేవుని రూపమువంటి రూపముకలిగి, ఆకాశము నుండి, పాతాళపు తాళపు చెవికలిగి, చేతిలో పెద్ద గొలుసుతో భూమి మీదికి దిగెను.

ఆ చిత్రము పూర్తికాగా, ఆ సంగతి జరుగును.

ఆ చిత్రములో పనులు జరుగగా, ప్రవచనము హెచ్చించబడును.

ప్రక 20:2 అతడు ఆదిసర్పమును, అనగా అపవాదియు, సాతానును అను ఆ ఘట సర్పమును పట్టుకొని వెయ్యి సంవత్సరములు వానిని బంధించి అగాధములో పడవేసి –

ఆధ్యాత్మిక వివరణ :

ఆ ఘటసర్పమైన సాతాను పట్టుకొనబడి, గొలుసుతో కట్టబడి, వెయ్యి సంవత్సరములు చెరలో కట్టబడినది.

ప్రక 20:3 ఆ వెయ్యి సంవత్సరములు గడచు వరకు ఇక జనములను మోసపుచ్చకుండు నట్లు అగాధమును మూసి దానికి ముద్రవేసెను. అటు పిమ్మట వాడు కొంచెము కాలము విడిచిపెట్టబడవలెను.

ఆధ్యాత్మిక వివరణ :

అతడు అగాధమునకు త్రోయబడి,

అక్కడ కారాగార వాసములో నుండుటకు

అక్కడ ముద్రింపబడియుండుటకు

ఆతని శిక్ష పూర్తియగు వరకు భూమి మీద ఎట్టి మోసము లేకుండునట్లు, అనంతరము అతడు తగిన విధంగా విడుదల చేయబడును.

ప్రక 20:4 అంతట సింహాసనములను చూచితిని వాటిమీద ఆసీనులై యుండు వారికి

విమర్శ చేయుటకు అధికారమియ్యబడెను. మరియు క్రూరమృగమున కైనను నమస్కారము చేయక తమ నొసళ్లయందుగాని, చేతులయందుగాని దాని ముద్ర వేయించుకొననివారిని, యేసు విషయమై తామిచ్చిన సాక్ష్యము నిమిత్తమును దేవుని వాక్యము నిమిత్తమును శిరచ్ఛేదనము చేయబడినవారి ఆత్మలను చూచితిని. వారు బ్రతికినవారై వెయ్యి సంవత్సరములు క్రీస్తుతో కూడ రాజ్యము చేసిరి.

ఆధ్యాత్మిక వివరణ :

యోహాను సింహాసనములను చూచెను.

విమర్శ చేయుటకు అధికారము గలవారు కూర్చుండిన సింహాసనములు చూసెను.

వాక్యము కొరకు చనిపోయినవారు, వారి సాక్ష్యమునుబట్టి,
దేవుని వాక్యము కొరకు సాక్షమిచ్చినవారు.
ఆ మృగమునకు లేక దాని ప్రతిమకు పూజించుట కంగీకరించనివారు,
ఆత్మతో నిండిన ఆలయములలో దాని గురుతును ఇష్టపడనివారు,
దేవుని కిష్టమైన పీఠము మీద ఆతనికి స్థానము నీయనివారును కనబడిరి.
వారు రక్షకుడైన యేసుతో కూడి వెయ్యేండ్లు పరిపాలించుచు నివసింతురు.

ప్రభువైన నేను,

ఇది మొదటి పునరుత్థానమని, బలంగా చెబుతున్నాను.

ప్రక 20:5 ఆ వెయ్యి సంవత్సరములు గడచు వరకు కడమ మృతులు బ్రదుక లేదు. ఇదియే మొదటి పునరుత్థానము.

ఆధ్యాత్మిక వివరణ :

కడమ వారు అనగా చనిపోయిన వారు మరల అనగా వెయ్యి సంవత్సరములు పూర్తియగు వరకు బ్రతుకలేదా అని యోహాను చూచెను.

ప్రకటన 20:6 ఆ మొదటి పునరుత్థానములో పాలుగలవారు ధన్యులును, పరిశుద్ధులునై యుందురు. ఇట్టి వారిమీద రెండవ మరణమునకు అధికారము లేదు. వీరు దేవునికిని, క్రీస్తుకును యాజకులై క్రీస్తుతో కూడ వెయ్యి సంవత్సరములు రాజ్యము చేయుదురు.

ఆధ్యాత్మిక వివరణ :

మొదటి పునరుత్థానములో పాలుపొందుచున్న
వారికి వాగ్దాన ప్రకారము ఇవ్వబడు ఆశీర్వాదములు
యోహాను నమోదు చేస్తున్నాడు.

ప్రక 20:7 వెయ్యి సంవత్సరములు గడచిన తరువాత సాతాను తానున్న చెరలో నుండి విడిపింపబడును.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ పునరుత్థాన కాలము చివర,
సాతాను కొంత కాలము విడువబడెను,
సాతాను ఇంకను పగబట్టి యుండి,
ఇంకను తప్పు గ్రహింపకుండా,
మనుష్యుని ఆత్మను లోగొనుటకు ఎక్కువ ఆసక్తి కలిగి యుద్ధములో పాల్గొనుటకు విడువబడెను.

ప్రక 20:8 భూమి నలుమూలల యందుండు జనములను, లెక్కకు సముద్రపు ఇసుక వలెనున్న గోగు, మాగోగు అనువారిని మోసపరచి వారిని యుద్ధమునకు పోగుచేయుటకై వాడు బయలుదేరును.

ఆధ్యాత్మిక వివరణ :

అన్ని జాతుల మీదికి మోసమును తెచ్చుచు,
అనగా భూమి మీద నలుమూలల నుండి,
ఆ ప్రాంతపు అంచులలో నుండు వారిని సహితము,
సముద్రము యొక్క నాలుగుమూలల ప్రభావము కలిగినవారిని,
గాలిలో అన్ని వైపుల అధికారముకలవారిని,
ఆయా విశాలమైన ఖాళీ ప్రదేశముల మీద అధికారముగల వారి మీదను తెచ్చెను.
గోగు మరియు మాగోగు,
ఒకరు మరియొకరిని బలపరచుచూ,
మిగిలినవారు ఒకటిగా వచ్చి వారిని జయించుచుండగా,
ఒకరు మరియొకరిని అభివృద్ధిపరచుచూ,
మిగతావి పరిణతి చెందుచుండగా,
ఆ మహాసర్పము రాగా, వారందరు ఒకటియై,
మనుష్యుడు లెక్కింపలేని సంఖ్యలో నుండిరి.

ప్రక 20:9 వారు భూమి యందంతట వ్యాపించి, పరిశుద్ధుల శిబిరమును ప్రియమైన పట్టణమును ముట్టడి వేయగా పరలోకములో నుండి అగ్ని దిగి వచ్చి వారిని దహించెను.

ఆధ్యాత్మిక వివరణ :

వారు భూమి యంతటి నుండి లేచెదరు.
పరిశుద్ధులు నిలచియుండు ప్రదేశములలో
ఆ నగరము వెలుపల అనేక శతాబ్దముల నుండి ఆవరించియున్న వారిని

కనుక దేవుని నుండి అగ్ని దిగివచ్చి వారిని మ్రింగివేయును.

ప్రక 20:10 వారిని మోసపరచిన అపవాది అగ్ని గంధకములు గల గుండములో పడవేయబడెను. అచ్చట ఆ క్రూరమృగమును, అబద్ధప్రవక్తయు ఉన్నారు. వారు యుగయుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ దయ్యము అనగా సాతాను తన మోసములలో చివరివి కూడా భూమి మీద పడునట్లు చూచినది.

దేవుని పరిశుద్ధులను త్రోసి వేయకుండా,

దేవుని పట్టణము లేకుండా చేయక,

పరిశుద్ధులతో వివాదము లేకుండా, యుద్ధము సాగించి,

ఆ ఎదిరించుట అనునది పూర్తిగా మరణము కలిగించి, ఆతనిని లేకుండా చేసినది.

ఆ దయ్యము, తన అనేక రూపములలో

ఆ అగ్ని గంధకములు గల లోయలోనికి త్రోయబడినది.

అక్కడనున్న ఆ మృగము మరియు దాని ప్రతిమను కలసికొనుటకు తానును, ఆ అబద్ధపు ప్రవక్తయు మరియు అక్కడ పాటలు పాడుచున్న వారితో కలసి యుండుటకు త్రోయబడెను.

అనంతకాలము వరకు వారు బాధింపబడిరి,

అనంతకాలంలో ఈనాటి పరిస్థితి యథాతథంగా కొలతలతో సహా కనిపించును.

ప్రక 20:11 మరియు ధవళమైన మహా సింహాసనమును దానియందు ఆసీనుడై యున్న యొకనిని చూచితిని. భూమ్యాకాశములు ఆయన సముఖము నుండి పారిపో యెను. వాటికి నిలువచోటు కనబడకపోయెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఒకానొక వ్యక్తి కూర్చుండియున్న తెల్లని సింహాసనము యోహాను చూచెను. ఆయన సముఖము నుండి, ఆ శరీరములు ఆ యాత్మలు కన్పించకుండా ఎగిరిపోయెను. వాటికి చోటు దొరకకపోయెను.

ప్రకటన 20:12 మరియు గొప్పవారేమి, కొద్దివారేమి, మృతులైన వారందరును ఆ సింహాసనము ఎదుట నిలబడియుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను. మరియు జీవ గ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను. ఆ గ్రంథమందు వ్రాయబడియున్న వాటిని బట్టి, తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందిరి.

ఆధ్యాత్మిక వివరణ :

యోహాను, క్లుప్తంగా వ్రాశాడు. ఆ మహాధవళ సింహాసనము నొద్దకు హాజరు అయి, ఆ తీర్పుతో సత్యముతోను న్యాయంగాను హాజరుకావలసినదిగా కోరబడినది. మనిషి స్వేచ్ఛా విధానము ఆతని క్రియలకు సరిపోల్చబడగా,

మనిషి హృదయము ఆతని మాటలతో పోల్చబడి,

మనిషి చర్యలన్నియు, ఆతని సమాధి నొద్ద కలిగిన అనుభవముతో పోల్చి,

మనిషి యొక్క గమ్యస్థానము అతడు నడచుచున్న, ఆయన మానవ జీవితమునకు సరిగా పోల్చబడుచున్నది.

ప్రక 20:13 సముద్రము తనలో ఉన్న మృతులను అప్పగించెను. మరణమును, పాతాళ లోకమును వాటి వశమున నున్న మృతుల నప్పగించెను. వాటిలో ప్రతివాడు తన క్రియల చొప్పున తీర్పు పొందెను.

ఆధ్యాత్మిక వివరణ :

చనిపోయినవారు అప్పగించబడ్డారు.

వారు తీర్పు తీర్చబడుచున్నారు. వారి వారి పనులను బట్టి తీర్పు వుండెను.

మరణము తన యొద్దనున్న శరీరములను ఇచ్చెను.

హెడేస్ తన యొద్దనున్న ఆత్మలను అప్పగించెను.

ప్రక 20:14 మరణమును, మృతుల లోకమును అగ్నిగుండములో పడవేయబడెను. ఈ అగ్నిగుండము రెండవ మరణము.

ఆధ్యాత్మిక వివరణ :

మరణము మరియు హెడెస్ అనునవి తాము చేయవలసిన పనిని ముగించాయి.

ఖాళీగా యుండుట వలన వాటితో పనిలేదు. అందుచేత వాటిని అగ్ని గుండములో విసరివేసెను.

శరీరము నుండి అంతరంగమును, ఆత్మను విడదీయునట్టి రెండవ మరణము ఇది.

ప్రక 20:15 ఎవరి పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

ఆధ్యాత్మిక వివరణ : గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో పేరు లేనివాడు అగ్ని గుండములోనికి విసరివేయబడిరి.

.

# ఆధ్యాత్మిక విశ్లేషణ - ప్రకటన గ్రంథం 21 అధ్యాయము

ప్రక 21:1 అంతట నేను క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని చూచితిని మొదటి ఆకాశమును, మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇక లేదు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

నా ప్రియమైన యోహాను క్రొత్త భూమిని, క్రొత్త ఆకాశమును చూచెను. ఎందుకనగా మొదటి ఆకాశము, మొదటి భూమియు గతించిపోయెను. కనుక ఇంతకు ముందు ఆకాశము ఉండెను. ఇప్పుడు ఉన్నది, ఉండబోతున్నది.

విడదీయునట్టి సముద్రము, విడదీయుటకు కొలబద్ద వంటిదైన సముద్రము,
భయమును కలుగజేయునట్టిది,
నిరాశామయస్థితిని కలుగజేయునట్టిది
నిస్పృహను కలుగజేయునట్టి సముద్రము,
భూమితోను, ఆకాశముతోను కలసి వెడలిపోయెను.

ప్రక 21:2 మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్త కొరకు అలంకరింపబడిన పెండ్లి కుమార్తె వలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగివచ్చుట చూచితిని.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు యోహాను, దేవుని పరిశుద్ధులను చూచును,

ఆ నూత యెరూషలేము, ఆ పరివుద్ధ పట్టణము, దేవుని పరలోకమునుండి, పెండ్లి కుమారుని కొరకు అలంకరించుకొని సిద్ధపడివస్తున్న పెండ్లి కుమార్తె వలె క్రిందికి దిగివచ్చుచుండెను.

ప్రక 21:3 అప్పుడు ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ వున్నది. ఆయన వారితో కాపురముండును, వారాయన ప్రజలైయుందురు. దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును.

ఆధ్యాత్మిక వివరణ :

అది నమోదు చేయబడినది.
చెప్పబడిన విధముగా నమోదు చేయబడినది
అని చెప్పబడు ఒక బలమైన శబ్దము యోహాను వినును.

చూడుడి,
పరిశుద్ధులలో పరిశుద్ధుడైన వాడు ఇప్పుడు మనుష్యులతో నున్నాడు.
నేను వారితోను, వారు నాతోను వుందురు.

నేను వారి దేవుడను, వారు నా ప్రజలు.

ప్రక 21:4 ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందును తుడిచి వేయును మరణము ఇక ఉండదు. దుఃఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను ఇక వుండదు, మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములో నుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని.

ఆధ్యాత్మిక వివరణ :

ఆయన వాక్యములో తెలుపబడినట్లు దేవుడు ఓదార్చుచున్నాడు.

తన వాక్యములో నున్నట్లు ఆయన బాధలను లేకుండా చేయును.

ఆయన వాక్యములోనున్నట్లు దేవుడు సంగతులను ఎత్తిపట్టుకొనును.

ప్రక 21:5 అప్పుడు సింహాసనాసీనుడైనవాడు – ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని చెప్పెను. మరియు ఆ మాటలు నమ్మకమును నిజమునై యున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.

ఆధ్యాత్మిక వివరణ : ఆ సింహాసనము మీద కూర్చున్నవాడు అన్నింటినీ నూతన పరచుచున్నాడు. కనుక ఆయన ఈ విషయములను వ్రాయుమని యోహానుతో చెప్పెను. ప్రతి మనుష్యునికి జ్ఞానము, నడిపింపు కలుగునట్లు ఆయన సత్య వాక్యములునూ, విశ్వాస సహితమైన మాటలను తెలిపెను.

ప్రక 21:6 మరియు ఆయననాతో ఇట్లనెను – సమాప్తమైనవి; నేనే అల్ఫాయు, ఓమెగయు అనగా ఆదియు అంతమునై యున్నవాడను; దప్పిగొనువానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును.

ఆధ్యాత్మిక వివరణ :

దైవిక చిత్తము బయలుపరచబడినది, రక్షణ ఉచితముగా ఇవ్వజూపబడుచున్నది. రక్షణ ఉచితముగా ఇవ్వబడినది. అది ఉచితముగా పొందుటకు సాధ్యమైనది.

ప్రక 21:7 జయించువాడు వీటిని స్వతంత్రించు కొనును నేనతనికి దేవుడనై యుందును, అతడు నాకు కుమారుడై యుందును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అనంతరము వచ్చునది వాగ్దాన ఫలము,

అనంతరము స్థాపించబడునది దేవుడు కోరునట్టి అనుబంధము,

మనుష్యుని తన కుమారునిగా అంగీకరించునట్టి తండ్రియైన దేవుని ప్రేమ చూపబడును.

ప్రక 21:8 పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందురును, అగ్ని గంధకములతో మండు గుండములో పాలుపొందుదురు. అది రెండవ మరణము.

ఆధ్యాత్మిక వివరణ :

మనుష్యుని హృదయము అతని గమ్యస్థానమును నిర్ణయించును.
ఆతడు స్వేచ్ఛగా చేయు పనులను అతడు హృదయము నుండి యోచించును,
ఆతని స్వేచ్ఛాకార్యకలాపములు, గ్రంథములో లిఖితములు.
అందుచేత ఆతడు స్వేచ్ఛగా చేసిన పనులు ఆయననుగూర్చి సాక్ష్య మిచ్చును.
ఎందుకనగా దేవుడు ఆ స్వేచ్ఛా కార్యక్రమాలకు గమ్యమును స్థిరపరచాడు.
అజ్ఞానులు వెంటనే మార్చుకొనుట వారికి జ్ఞానయుక్తము,
జాగ్రత్తగా వెంటనే విడిచిపెట్టుట అవసరము,
తమ పనులను విడచిపెట్టుటకు,
దేవునికి వ్యతిరేకముగా వారు చేసిన స్వేచ్ఛాకార్యక్రమములు
అనగా విడువబడిన వారిలో జమ చేయబడినవారితో లెక్కింపబడుటకు చేసిన పనులను విడిచిపెట్టుట మంచిది.

ప్రక 21:9 అంతట ఆ కడపటి యేడు తెగుళ్లతో నిండిన యేడు పాత్రలను పట్టుకొని యున్న యేడుగురు దేవదూతలలో ఒకడు వచ్చి – ఇటు రమ్ము. పెండ్లికుమార్తెను అనగా గొఱ్ఱెపిల్ల యొక్క భార్యను నీకు చూపెదనని నాతో చెప్పి –

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు పరిశుద్ధాత్మ యొక్క ప్రతిరూపము యోహానుకు కన్పించి, గొఱ్ఱెపిల్ల యొక్క వధువును, చూడుమని ఆహ్వానించెను.

ప్రక 21:10 ఆత్మవశుడనైన నన్ను యెత్తయిన గొప్ప పర్వతము మీదికి కొనిపోయి, యెరూషలేము అను పరిశుద్ధపట్టణము దేవుని మహిమ గలదై పరలోకమందున్న దేవుని యొద్ద నుండి దిగివచ్చుట నాకు చూపెను.

ఆధ్యాత్మిక వివరణ :

అప్పుడు యోహాను చాలా ఎత్తైన ప్రదేశమునకు ఆత్మలో కొనిపోబడెను,
అచ్చటి నుండి భూమి కన్పించుచున్నది.
అక్కడ నుండి అనేకమంది పరిశుద్ధులు పరలోకము నుండి దేవుని యొద్ద నుండి దిగి వచ్చుచుండిరి.
వారు, యెరూషలేము నగరము వలె, గొప్ప నగరముగా కన్పించిరి.

ప్రక 21:11 దానియందలి వెలుగు ధగధగ మెరయు సూర్యకాంతము వంటి అమూల్య రత్నమును పోలియున్నది.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ పరిశుద్ధుల గుంపు తమతో దేవుని మహిమను కొనివచ్చిరి.
ఏమాత్రము అజ్ఞానములేని పవిత్రత ప్రకాశించుచుండగా,
ఆ ఘనమైన చిత్తమును కనిపించకుండా ఉంచునట్టి స్థితి ఏమియు కన్పించలేదు.

## ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ప్రక 21:12 ఆ పట్టణమునకు ఎత్తైన గొప్ప ప్రాకారమును, పండ్రెండు గుమ్మములును ఉండెను. ఆ గుమ్మములయొద్ద పన్నిద్దరు దేవదూతలు ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రముల నామములు ఆ గుమ్మముల మీద వ్రాయబడియున్నవి.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక ఆ పరిశుద్ధులు దేవుని కాపుదలలో నిలచియుండిరి. ఆ ప్రాకారములు ఎంతో ఎత్తుగాను, వెడల్పుగాను వుండెను. ప్రవేశద్వారముల యొద్ద పండ్రెండు గురు దేవదూతలు వుండిరి. వీరు, ఇశ్రాయేలీయుల పండ్రెండు గోత్రములలో పూర్తిగా స్వేచ్ఛను పొందినవారు.

ప్రక 21:13 తూర్పు వైపున మూడు గుమ్మములు, ఉత్తరపు వైపున మూడు గుమ్మములు, దక్షిణపు వైపున మూడు గుమ్మములు పశ్చిమవైపున మూడు గుమ్మము లున్నవి.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ ప్రవేశ ద్వారములు తేలికగా కనిపెట్టబడినవి.

ఏవిధమైన వస్తు సముదాయపు జాడ లేదు,

అవి సమముగా వ్యాపించి, ఒక పద్ధతిలో ఏర్పరచిన గుమ్మము వలె నుండి ప్రవేశించుచున్నవారు, ఆటంకము లేకుండా వెళ్లుటకు, దూతలు అంగీకరించునట్లు, వారి హృదయ స్థితి దూతలకు తెలియును.

ప్రక 21:14 ఆ పట్టణపు ప్రాకారము పండ్రెండు పునాదులు గలది. ఆ పునాదుల పైన గొఱ్ఱెపిల్ల యొక్క పన్నిద్దరు అపొస్తలుల, పండ్రెండు పేళ్లు కనబడుచున్నవి.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని పరిశుద్ధుల యొక్క రక్షణ కట్టబడెను.

దేవుని పిలుపులను బట్టి ఆ పండ్రెండుగురు అపొస్తలు రక్షణ కొరకును,

రానున్న సంగతికి సంబంధించిన చరిత్ర తిరిగి వచ్చెడు సంగతి,

సాక్ష్యముల చరిత్రయు, రెండవ రాకడకు సంబంధించిన వాగ్దానమునకు సంబంధించిన చరిత్రయు లిఖింపబడి, ఆ పరిశుద్దుల చుట్టూ కావలిని బలపరచుచున్న పరిస్థితిని యోహాను చూసెను.

ప్రక 21:15 ఆ పట్టణమును, దాని గుమ్మములను ప్రాకారమును, కొలుచుటకై, నాతో మాటలాడువాని యొద్ద బంగారు కొలకఱ్ఱ యుండెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ పరిశుద్ధాత్మకు ఒక పవిత్రమైన, నిజమైనస్థాయి యుండెను.

అది పరిశుద్ధులకు సంబంధించినది.
ద్వారముల గుండా పోవువారికి సంబంధించినది.
అక్కడ భద్రంగా వుండిన వారికి రక్షణ కలిగించునదిగా వున్నది.

ప్రక 21:16 ఆ పట్టణము చచ్చౌకమైనది. దాని పొడుగు దాని వెడల్పుతో సమానము. అతడు ఆ కొలకఱ్ఱతో పట్టణమును కొలువగా దాని కొలత యేడు వందల యేబది కోసులైనది. దాని పొడుగును, ఎత్తును, వెడల్పును సమముగా నున్నది.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అచ్చటి పరిశుద్ధులు సమానస్థాయిలో నుండిరి.
అందరు సమానముగా నుండిరి.
అందరికి ఒకే స్థాయి కలదు, ఒకరి కొకరు తగులకుండా వెళ్లుటకు అవకాశముండెను,
దేవుని హద్దులు వారికి ఆటంకముగా లేకుండెను.
వారు దేవుని ఉన్నతస్థాయి వున్న ప్రదేశములో నుండిరి.

ప్రక 21:17 మరియు అతడు ప్రాకారమును కొలువగా, అది మనుష్యుని కొలత చొప్పున నూటనలుబది నాలుగు మూరలైనది. ఆ కొలత దూత కొలతయే.

ఆధ్యాత్మిక వివరణ :

పరిశుద్ధుల రక్షణ బాధ్యతలు భద్రత కలిగి యుండెను.
విశ్వాస ప్రాకారముల మధ్య, జ్ఞాన ప్రాకారమునకు లోబడి,
దేవుని అగ్ని గోడకు లోబడి యుండెను.
అచ్చట నున్న ద్వారములు, గొఱ్ఱెపిల్ల యొద్దకు పోవుటకు అనువుగాను,
గొఱ్ఱెలకాపరిని ఎరిగి ఆయనను వెదకునట్టి గొఱ్ఱెల యొద్దకు పోవుటకు మార్గము కలిగి యుండెను.
వారు వెదకుచుండగా, వారు తట్టగా,
ఆ ద్వారము రక్షణకు మార్గముగా తెరువబడును,
మనిషి ఆత్మ యొక్క కొలతను బట్టి మనిషికి విలువ యుండును.
గనుక ఆయన రాజులకు రాజైనవాని ద్వారముల గుండా రావడానికి ఇష్టపడుతున్నవారిని ఆయన ఆహ్వానించును.

ప్రక 21:18 ఆ పట్టణపు ప్రాకారము సూర్యకాంతములతో కట్టబడెను. పట్టణము స్వచ్ఛమగు స్ఫటికముతో సమానమైన శుద్ధ సువర్ణముగా నున్నది.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

కనుక రక్షణ ప్రాకారములు ఏ తప్పును లేకుండా యుండెను.

చాలా వివరణ కలిగి కట్టబడినవి.

ఏ లోతు నుండి చూచినా స్ఫటికమువలె నుండెను.

కనుక పరిశుద్ధులు ఎంతో గౌరవింపబడిరి,

వారు ప్రవర్తనలో పవిత్రులు,

అంతరంగములోను, విశ్వాసములోను పవిత్రులు.

వారు శారీరకంగా శుద్ధులు.

ఆత్మలో మరియు అంతరంగములోను పరిశుద్ధులు.

దేవుని చిత్తము ప్రతిబింబింప చేయుట ఎట్టి బలహీనత లేకుండా శుద్ధమైన గాజువలె నుండిరి.

ప్రక 21:19 ఆ పట్టణపు ప్రాకారపు పునాదులు అమూల్యమైన నానావిధ రత్నములతో అలంకరింపబడి యుండెను. మొదటి పునాది సూర్యకాంతపురాయి, రెండవది నీలము, మూడవది యమునారాయి నాలుగవది పచ్చ.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుని పరిశుద్ధ పరికరములతో పరిశుద్ధుల రక్షణ నిర్మించబడెను,

ప్రకటింపబడిన విధముగా,

అవి తెలుపబడినవి,

వాటి సమయము కూడా జరిగినది.

మొదటిది యుగముల గూర్చిన నా వాక్యము,

రెండవది గమ్మము చేరుటను గూర్చినది,

మూడవది సిలువ రక్తము పవిత్రపరచుట,

నాల్గవది రక్షణను గూర్చిన కృప.

ప్రక 21:20 అయిదవది వైఢూర్యము, ఆరవది కెంపు, ఏడవది సువర్ణరత్నము ఎనిమిదవది గోమేదికము, తొమ్మిదవది పుష్యరాగము, పదియవది సువర్ణ లశునీయము, పదకొండవది పద్మరాగము, పండ్రెండవది సుగంధము

ఆధ్యాత్మిక వివరణ :

ఐదవది పరిశుద్ధాత్మను బహూకరించుట,

ఆరవది క్రొత్త నిబంధన నింపుదల,

ఏడవది పరిశుద్ధుల వివరముల పట్టిక,

ఎనిమిదవది ఆ యా సాక్ష్యముల వివరణలు,

తొమ్మిదవది హతసాక్షుల పరిశుద్ధత

పదియవది నా కివ్వబడిన ఆధిక్యత

పదకొండవది నాకు ఇష్టులైన నా ప్రవక్తలు,
పంద్రెండవది నా వాక్యమును గౌరవించుటయై యున్నది.
కనుక పరిశుద్ధుల రక్షణ సాధనములు ఒక్కొక్కటిగా కట్టబడెను,
వరుస తరువాత, వరుస, అన్నీ పూర్తియగు వరకు,
ఆ గోడ కనిపించినది నిలబడగలుగు వరకు,
ఆ నాటికి సరిపడునట్లు,
తీర్పు దినము వరకు
దానిని అధిగమించు సమయము వరకు,
దేవుని ఘనత కలిగి నిలచియున్న గోడ కనబడు వరకు కలిగి యుండెను.

ప్రక 21:21 దాని పంద్రెండు గుమ్మములు పంద్రెండు ముత్యములు ఒక్కొక్క గుమ్మము ఒక్కొక్క ముత్యముతో కట్టబడియున్నది. పట్టణపు రాజవీధి శుద్ధ సువర్ణమయమై స్వచ్ఛమైన స్పటికమును పోలియున్నది.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ యేడు గుమ్మములు దేవుని జ్ఞానమును గూర్చిన ఏడు స్థానములు
దేవుని వివేకమును గూర్చిన స్థానములు,
జీవితంలో విశ్వాసము నుదయించు ఆ పంద్రెండు స్థానములు,
జ్ఞానమును, వివేకమును,
సింహాసనమునకు ఒక మార్గమును తెరచుచున్నవి, ఇశ్రాయేలీయుల స్వాస్థము అవి.
ఆ వీధి, ధూళిలేని విలువైన మార్గపు గొట్టమువలె నుండెను.
అచ్చట పూర్తిగా అర్థము చేసికొనగలుగునట్లు,
నిండైన సత్యము కలిగి, జ్ఞానము కలిగి, వివేకము కలిగి,
దేవుని పరిశుద్ధుల కొరకు, పరిశుద్ధుల నుండి, పరిశుద్ధులకు అనుగ్రహించ బడినది.

ప్రక 21:22 దానిలో ఏ దేవాలయమును నాకు కనబడలేదు. సర్వాధికారియైన దేవుడగు ప్రభువును, గొఱ్ఱెపిల్లయు దానికి దేవాలయమై యున్నారు.

ఆధ్యాత్మిక వివరణ :

యోహాను చూచిన ఆ పట్టణము,
దేవుని పరిశుద్ధుల కొరకైన అభిషేకమునకు
ప్రత్యేక దేవాలయము అవుసరము లేదు,
ప్రభువును సర్వశక్తిమంతుడైన దేవుడు, గొఱ్ఱెపిల్లయు ఆ స్థలములో ఆరాధించుటకు పవిత్రమైన దేవుడుగా అనుగ్రహించబడ్డాడు.
అది వారియొక్క హృదయ పీఠములలో నిర్ణయింపబడినది.

ప్రక 21:23 ఆ పట్టణములో ప్రకాశించుటకై సూర్యుడైనను, చంద్రుడైనను దానికక్కర లేదు. దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచున్నది. గొఱ్ఱెపిల్లయే దానికి దీపము.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

దేవుని పరిశుద్ధులు జమకూడిన ఆ పట్టణమునకు
సూర్యుడుగాని చంద్రుడుగాని అక్కరలేదు.

ఎందుకనగా దాని శరీరము, ఆత్మ మరియు అంతరంగము ఒకటిగా నున్నవి.

అది దేవుని మహిమతోను, గొఱ్ఱెపిల్ల వెలుగుతోను ప్రకాశించుచున్నది.

ప్రక 21:24 జనములు దాని వెలుగునందు సంచరింతురు, భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసికొనివత్తురు.

ఆధ్యాత్మిక వివరణ :

తమ రక్షణను ఎరిగిన జనములు, ఆ పరిశుద్ధుల వెలుగులోను, వారి దీవెనలతోను నడచెదరు.

భూరాజులు, ఘనతను, మహిమను ఆ పరిశుద్ధుల దేవునికి సమ ర్పించెదరు.

ప్రక 21:25 అక్కడ రాత్రి లేనందున దాని గుమ్మములు పగటివేళ ఏమాత్రమును వేయబడవు.

ఆధ్యాత్మిక వివరణ :

ప్రతి ముత్యమును, ప్రతి స్థానమును,
ఏమీ తడబడకుండా దేవుని జ్ఞానమును
దేవుని వివేకమును, దేవుని వాక్యములోను పాలుపొందును.

ఆ మార్గమును ఎంచుకొనువారికి, రక్షణ మార్గమునకు ప్రవేశము లభించును.

ప్రక 21:26 జనములు తమ మహిమను, ఘనతను దానిలోనికి తీసికొని వచ్చెదరు.

ఆధ్యాత్మిక వివరణ :

కనుక జనముల ఘనత, మహిమలు వారిముందు గౌరవసూచనగా నుంచబడును.

ప్రక 21:27 గొఱ్ఱెపిల్ల యొక్క జీవగ్రంథములో వ్రాయబడినవారే దానిలో ప్రవేశింతురు గాని నిషిద్ధమైన దేదైనను, అసహ్యమైన దానిని, అబద్ధమైన దానిని జరిగించు వాడైనను దానిలోనికి ప్రవేశింపనే ప్రవేశింపడు.

ఆధ్యాత్మిక వివరణ :

గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో పేరు వ్రాయబడిన వారికి మాత్రమే పరిశుద్ధుల అభిషేక కార్యక్రమములో ప్రవేశము కలదు,

దానిలోనికి ప్రవేశించుటకు పూర్వమే, మాలిన్యమంతయు తొలగింపబడును.

అది అన్ని నామముల కంటే ఘనమైన నామమును బట్టి జరిగినది.

కనుక పరిశుద్ధులు అపవిత్రము కానేరరు,

ఎట్టి చెడును అనుసరించరు,

ఎట్టి అబద్ధమును ఆడరు.

లేఖకుని సూచన : (ప్రక 21:19-20, పృ511-12)ను చూడండి.

ప్రక 13:1, 18 పే 447, 458-459లో ఉన్న చాలా పదములు కేవలము అర్థము మీద ఆధారపడలేదు. తరువాత చూపబడే వానికొరకు ఇవ్వబడినవి. 532-533 పేజీలు మీరు విషయము వ్రాసికొనుటకు ఇవ్వబడినవి.

# ఆధ్యాత్మిక విశ్లేషణ : ప్రకటనగ్రంథం 22వ అధ్యాయము

ప్రక 22:1 మరియు స్ఫటికము వలె మెరయునట్టి జీవజలముల నది దేవుని యొక్కయు, గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనము నొద్ద నుండి

ఆధ్యాత్మిక విశ్లేషణ :

పరిశుద్ధాత్మ, యోహానుకు ఒక పవిత్రమైన నదిని, శాశ్వత జీవముగల నదిని చూపెను,

అది పరిశుద్ధుల చేత ఏర్పడినది,
వారు రక్షణను మోసికొని వచ్చుచున్నారు.
విజ్ఞానపు వీధిగా నున్నట్టిదియు,
అది దేవుని సింహాసనము నుండి వచ్చుచున్నదియునై యున్నది.

భూజనులకు జ్ఞానము నిచ్చుటకు కురియు వర్షమువలె అది యుండెను.

ప్రక 22:2 ఆ పట్టణపు రాజవీధి మధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను. ఆ నది యొక్క ఈవలను, ఆవలను జీవవృక్షముండెను. అది నెల నెలకు ఫలించుచు, పండ్రెండు కాపులు కాయును. ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థ పరచుటకై వినియోగించును.

ఆధ్యాత్మిక వివరణ :

యోహాను జీవవృక్ష సాక్షాత్కారమును వర్ణిస్తున్నాడు,

ఆ బంగారు రాజవీధి మధ్యలో
ఆ నదికి కుడివైపున మరియు ఎడమవైపున జీవవృక్షము వ్యాపించి యుండెను.

ఆ జీవవృక్షము, దేవుని పరిశుద్ధుల నివాసమునొద్ద నున్నది.

వారు అటు ఇటు తిరుగుచుండెడు ప్రదేశములో నున్నది.
వారికి చాలా దగ్గరలో నుండెను.
ఆ నది యొడ్డులందున్న ప్రజలకు సమీపముగా,
ఆ జీవజలము తీసికొను ప్రజలు,
ఆ నదీ ప్రవాహమును పట్టించుకొనకుండా నుండిరి.

పండ్రెండు కాపులు కలిగిన జీవవృక్షమును యోహాను చూసెను.

సంవత్సరమంతయూ నెల నెలకు కాపు కాయుచుండెను.
దానికి పండులేని కాలము లేదు, ఎదురు చూడవలసినది లేదు,
దాని యొద్దకు వెళ్ళి ఖాళీ చేతులతో రావలసిన అవుసరము లేదు,

ఆ వృక్షము యొక్క ఆకులు అనేకములు,

అవి గాయముల మీద నుంచదగినవి.
అవి బాధను పోగొట్టగల శక్తిగలవి.

భూతపీడను తొలగించగలవి,
నిరాశలో నున్నవారిని లేవనెత్త గలవి,
రోగులను లేపగలవి,
బలహీనులైనవారిని,
మనుష్యుని చేత వైద్యము అవుసరమైన వానిని బాగుచేయగలవి.
ఆ జీవవృక్షపు ఆకులు దేవుని పరిశుద్ధుల పవిత్రమైన చేతులు,
ఆయన చిత్త ప్రకారము అవి ఎత్తబడును మరియు దించబడును,
పరిశుద్ధాత్మ అగ్నితో అవి కదపబడుచున్నవి.
రెండు హృదయముల ఐక్యతతో అవి పోషించబడి బలపరచబడు చున్నవి.

ప్రక 22:3 ఇక మీదట శాపగ్రస్తమైన దేదియు దానిలో ఉండదు.
దేవుని యొక్కయు, గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనము దానిలో ఉండును.

ఆధ్యాత్మిక వివరణ :

ఆ అపవాదిని బంధింపగా, శాపము పూర్తి యగును, ఆ పరిశుద్ధుల గుంపు మధ్యలో దేవుని యొక్కయు, గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనముండును.
ఆ నూతన యెరూషలేము నుండి ఆయన సేవకులు ఆయనను సేవింతురు.

ప్రక 22:4 ఆయన దాసులు ఆయనను సేవించుచు ఆయన ముఖదర్శనము చేయు చుందురు. ఆయన నామము వారి నొసళ్ళ యందుండును.

ఆధ్యాత్మిక వివరణ :

ఆయన దాసులు ఆయన ముఖమును దర్శింతురు,
ఆయన పేరు వారి నొసళ్ళయందు కనబడును.

ప్రక 22:5 రాత్రి యిక నెన్నడు ఉండదు. దీపకాంతియైనను, సూర్యకాంతియైనను వారికక్కరలేదు. దేవుడైన ప్రభువే వారి మీద ప్రకాశించును. వారు యుగ యుగములు రాజ్యము చేయుదురు.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

అక్కడ రాత్రి లేదు, అయినను సూర్యుని యొక్క కాంతి లేక మనిషి యొక్క కృత్రిమ కాంతి అవుసరము లేదు. ఎందుకనగా దేవుడే వారికి వెలుగిచ్చును. అందుచేత దేవుని యొక్కయు, గొఱ్ఱెపిల్ల యొక్కయు సింహాసనము అనునది, దేవుని పరిశుద్ధులతో కూడి ఎల్లకాలము పాలించును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ప్రక 22:6 మరియు ఆ దూత ఈలాగు నాతో చెప్పెను –
ఈ మాటలు నమ్మకములును, సత్యములునై యున్నవి ప్రవక్తల ఆత్మలకు దేవుడగు ప్రభువు త్వరలో సంభవింపవలసిన వాటిని తన దాసులకు చూపుటకై తన దూతను పంపెను.

ఆధ్యాత్మిక వివరణ :

ఆయన సేవకులు నమోదు చేసిన ఈ మాటలు
దేవుని ఘనతతో కూడినవియై యుండెను.
ఆయన సేవకులు చూచిన ఈ విషయము,
దేవునికి సాక్ష్యముగా నుండును.

ప్రక 22:7 ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను. ఈ గ్రంథములోని ప్రవచన వాక్యములను గైకొనువాడు ధన్యుడు.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుడు తానే స్వయముగా మాట్లాడుచున్నాడు.
ఆయన రాకడ అత్యంత వేగముగా రానున్నది,
ఈ గ్రంథములోని ప్రవచన వాక్యములను తమ హృదయములో
నుంచుకొనువారి మీదికి ఆయన ఆశీర్వాదములు ప్రకటించబడును.

ప్రక 22:8 యోహానను నేను ఈ సంగతులను వినిన వాడను, చూచిన వాడను, నేను విని చూచినప్పుడు వాటిని నాకు చూపుచున్న దూత పాదముల యెదుట నమస్కారము చేయుటకు సాగిలపడగా...

ఆధ్యాత్మిక వివరణ :

తాను మాట్లాడిన ఈ సంగతులు చూచినప్పుడు, కార్యక్రమము కాగా, యోహాను తన పనులను గుర్తు చేసికొనెను.

ప్రక 22:9 అతడు వద్దు సుమీ, నేను నీతోను, ప్రవక్తయైన నీ సహోదరులతోను, ఈ గ్రంథమందున్న వాక్యములను గైకొనువారితోను, సహ దాసుడను, దేవునికే నమస్కారం చేయుమని చెప్పెను.

ఆధ్యాత్మిక వివరణ :

యోహాను నమస్కరించినందుకు అతడు సరిచేయబడ్డాడు.

ప్రక 22:10 మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను – ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములకు ముద్ర వేయవలదు, కాలము సమీపమై యున్నది.

ఆధ్యాత్మిక వివరణ :

కాలము సమీపమై యున్నది గనుక తాను విన్న మాటలకు ముద్ర వేయవద్దని యోహానుతో చెప్పెను.

ప్రక 22:11 అన్యాయము చేయువాడు ఇంకను అన్యాయమే చేయనిమ్ము అపవిత్రుడైన వాడు ఇంకను అపవిత్రుడుగానే యుండనిమ్ము. నీతిమంతుడు ఇంకను

నీతిమంతుడుగానే యుండనిమ్ము, పరిశుద్ధుడు ఇంకను పరిశుద్ధుడుగానే యుండనిమ్ము.

ఆధ్యాత్మిక వివరణ :

మనిషి జీవితము అతని స్వేచ్ఛాయుత ఆలోచనలనుబట్టి జరుగును.

ప్రక 22:12 ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వాని వాని క్రియ చొప్పున ప్రతివాని కిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్ద ఉన్నది.

ఆధ్యాత్మిక వివరణ :

దేవుడు మనుష్యునితో కలియుటకు సిద్ధంగా యున్నాడు, దేవుడు సిద్ధపరచిన సమయములో మనిషి దేవుని కలసికొనును. అతడు సిద్ధపడియున్ననూ, లేకున్ననూ, దేవుణ్ణి కలవాలి.

ప్రక 22:13 నేనే అల్ఫాయు, ఓమెగయు, మొదటివాడను, కడపటివాడను, ఆదియు నంతమునై యున్నాడు.

ఆధ్యాత్మిక వివరణ :

వరుసక్రమము ముఖ్యము గనుక
ఆయన స్థానము మారలేదు,
ఆయన స్థానము నిలబెట్టబడినది
ఆయన స్థానములో ఏ మార్పు లేదు.

ప్రక 22:14 జీవవృక్షమునకు హక్కుగలవారై, గుమ్మాలగుండ ఆ పట్టణము లోనికి ప్రవేశించునట్లు, తమ వస్త్రములను ఉదుకుకొనువారు ధన్యులు.

ఆధ్యాత్మిక వివరణ :

ఆయనను ప్రేమించువారికి దేవుని పిలుపులు,
దేవుని ప్రశ్నలు, దేవుని బోధనలు, ఆజ్ఞలుగా నుండును,
ఒక బల్లమీద నున్న ముఖ్య విషయముల వలెను,
మరచిపోలేని ముఖ్యమైన జ్ఞాపకములుగా నుండును.

ఇంకను చదువని టపాతో జాగ్రత్తగా నుండండి,
ఇంకను పట్టించుకొనని టపాను,
ఒక మంచి చేతితో వ్రాయబడినది,
అక్కడనున్న మట్టితో కూడిన డబ్బాలో
పనికి రాని వస్తువుల నుంచు డబ్బాలోనికి
అనగా అది జీవితానికి పరమావధి కాకూడదు.
కనుక ఆశీస్సులు పైనుండి కృపచేత, పడుచుండగా

మన అధికారములు నేల మీద పడిపోతున్నా,
తాళపు చెవులతో పాటు ద్వారము పడిపోయెను.
జీవవృక్షము యొక్క అధికారముల నుండి తప్పించి
మనిషి తమ తెలివితక్కువతనము ప్రదర్శించుచుండగా
అతనికి శ్రమ.

ప్రక 22:15 కుక్కలును, మాంత్రికులును, వ్యభిచారులును నరహంతకులును, విగ్రహారాధకులును, అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపట నుండును.

ఆధ్యాత్మిక వివరణ :

ఉత్తరములుండు పెట్టెను గమనించుము.
అది ఆనాటి విషయముల నంగీకరించదు.
ప్రభువు నుండి ఒక ప్రియమైన విషయమును కోరుకొనదు,
అది ప్రభువు చేతికి అందుబాటులో లేదు. మూయబడియున్నది,
తేడాలు ప్రదర్శించే ఉత్తరముల పెట్టెలు, తమ స్థావరములలో నత్తలవంటివి,
అక్కడికి దర్శకులను అంగీకరించరు,
వారిని గ్రహింపదు, వారి యొద్దనున్న జ్ఞానసంపదను గ్రహించదు,
శాశ్వతంగా శీతాకాలమును కోరుచూ తమ కవచము లోపలికి పోవును.
దానిని వెంటనే త్రొక్కివేయుదురు.

ప్రక 22:16 సంఘముల కోసము ఈ సంగతులను గూర్చి మీకు సాక్ష్యమిచ్చుటకు, యేసు అను నేను నా దూతను పంపియున్నాను, నేను దావీదు వేరు చిగురును సంతానమును, ప్రకాశమానమైన వేకువ చుక్కయునై యున్నాను.

ఆధ్యాతిక వివరణ :

యోహాను కాలములో ప్రకటింపబడుటకు యేసునైన నేను నా యాత్మను పంపుచున్నాను.

ఇంతకు ముందే వ్రాయబడిన విధముగా యేసు అను నేను అంతరంగమును నింపుచున్నానని, దీనికి తగిన వాక్యములు కలిగియుండునట్లు
నా అంతరంగము తన శక్తిని చూపుటకు వీలుగాను పంపియున్నాను.

యేసు అను నేను, నా స్వాస్థ్యమునకు తగిన వంశపు హక్కును కలిగి యున్నాను,
నా వస్త్రము యొక్క అధికారము,
నా సృష్టిశక్తికి తగిన అధికారము కలిగియున్నాను.

ప్రక 22:17 ఆత్మయు, పెండ్లికుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు. వినువాడును రమ్ము అని చెప్పవలెను. దప్పిగొనిన వానిని రానిమ్ము, ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము.

ఆధ్యాత్మిక వివరణ :

పరిశుద్ధాత్మయు, పెండ్లికుమార్తెయు పిలచుచున్నారు.
వినువాడు ఆ పిలుపును వినుచున్నాడు,
దప్పిగొనినవాడు జవాబివ్వనిమ్ము.
తీసికొనవలె ననుకొనువాడు నిరభ్యంతరముగా తీసికొననిమ్ము
జీవజలమును, పాపక్షమాపణ కొరకైన రక్షణ పొంది,
తన దాహమును తీర్చుకొనగలడు.

ప్రక 22:18 ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యములను విను ప్రతివానికి నేను సాక్ష్య మిచ్చునది ఏమనగా – ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్ళు దేవుడు వానికి కలుగుజేయును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

యోహాను తన సాక్ష్యమును ముందుకు తెస్తున్నాడు,
దేవుని నుండి వచ్చిన ఒక హెచ్చరికతో,

ఒక హెచ్చరిక అనగా దీనిలోని తెగుళ్ళు కలుగుతాయి అనే హెచ్చరిక, అది దైవభయము లేనివారికి కలుగుతుందని హెచ్చరిక చేయబడినది.

ప్రక 22:19 ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవవృక్షములోను, పరిశుద్ధ పట్టణములోను వానికి పాలులేకుండ చేయును.

ఆధ్యాత్మిక విశ్లేషణ :

తప్పుగా ఉపయోగించి చూపుట అనునది తప్పుగా
అర్థము చేసికొనడానికి జన్మనిచ్చేదిగా కనబడుతుంది. ఇవి రెండును
తీసివేయుట లేక తగ్గించుట అనుదానికి బిడ్డలవంటివి.
కనుక బిడ్డ యొక్క పని తండ్రి పనికి దారితీయును.
తండ్రి యొక్క పని, ఒక వాగ్దానమును ముందుకు తెచ్చును.
తండ్రి కొలతతో బిడ్డ కొలత సరిపోవును. అవి జీవగ్రంథము నుండి పేరు తొలగించును.
దేవుని పరిశుద్ధుల నుండి,
దేవుని గ్రంథములో వ్రాయబడిన అనేక ప్రయోజనముల నుండి పేరు తొలగించబడును.

ప్రక 22:20 ఈ సంగతులను గూర్చి సాక్ష్యమిచ్చువాడు అవును త్వరగా వచ్చుచున్నానని

చెప్పుచున్నాడు. ఆమెన్, ప్రభువైన యేసూ రమ్ము.
ఆధ్యాత్మిక వివరణ :

యేసు స్థిరపరచుచున్నాడు,
ఆయన ఎంతో త్వరగా వస్తున్నట్టు నొక్కి చెప్పుచున్నాడు.
కనుక యోహాను 'ఆమెన్' అని అంగీకారమున తెలుపుచున్నాడు.
తాను సూచించిన విధముగా, తాను చెప్పిన విధముగా
తాను వర్ణించిన విధముగా యేసు వచ్చుచున్నాడు.

ప్రక 22:21 ప్రభువైన యేసు కృప పరిశుద్ధులకు తోడైయుండును గాక, ఆమెన్...
ఆధ్యాత్మిక వివరణ :

పత్మసు దీవిలో యోహానుకు కలిగిన దర్శనము అంతములో ప్రభువు యొక్క ఆశీర్వాదము కనబడుచున్నది.

పరిశుద్ధుల రక్షణ కొరకు, హెచ్చరిక కొరకు
సిద్ధపాటు కొరకు, నిశ్చయత కొరకు ఇవ్వబడినది.

వారు భూమి మీద ఆయా జనములలో నివసించుచుండగా ఈ గ్రంథములో ఇవ్వబడిన సందేశమును వినుటకు, ఒకటియై ముందుకు వచ్చే జనాంగములకు ఆశీర్వాదము ఇవ్వబడినది.

# ఇంటర్నెట్ యొక్క నా ప్రజలు

ఇంటర్నెట్ యొక్క నా ప్రజలు రోజు రోజుకూ పెరుగుచున్నారు.
ప్రపంచమునకు సంబంధించిన జ్ఞానములో పెరుగుచున్నారు.
రకరకాల స్నేహాలతో వారు అభివృద్ధి చెందుచున్నారు.
సాంఘిక మీడియా ద్వారా అనేక ప్రదేశముతో సాన్నిహిత్యమును పెంపొందించుకొంటున్నారు.
వారు ప్రపంచము యొక్క కీ బోర్డులో గురువులై యుంటున్నారు.
వారు విశేషమైన ప్రశ్నలు కలిగియున్నారు.
వారు స్వరూపములలో చాలా గొప్పవారు.
నా ప్రజలు వారు చేయుచున్న సమస్తమును తమ ప్రవర్తనలో చూపుదురు.
వారు తిరిగి నమ్మకము కలిగించువారై యుందురు.
వారు వర్తమానమును స్థిరపరుచుదురు.
నిజము నిర్ధారించగల నాప్రజలు, ఒడంబడికలను పట్టించుకొనరు.
సిద్ధపరచుటను వెదకువారైయున్నారు.
అడుగులను పరిశీలించుకొంటూ నడచేవారు.
అధికంగాగల చారిత్రక సత్యములోని ఖాళీలను పూరింతురు.
తిరిగి జవాబిచ్చుటలో వారు భిన్నత్వము కలిగియుందురు.
ఒక పిలుపుకు సంబంధించిన సామాన్యమైన గమ్యము కలిగి యుంటారు.
సూర్యకాంతిలో కరిగిపోవునట్టి గమ్యముకలిగి యుండును,
వ్రేళ్లు కదలకుండా, ప్రతిరోజు తన పనిని చేసికొనిపోగలిగినది.
వ్రేళ్లకు విశ్రాంతి తెలియదు.
సంతోషము అనుదాని కీబోర్డును ఆ వ్రేళ్లు కదలించుచున్నవి.
అక్కడ వ్రేలిముద్ర ధరించబడాలి,
ఒక తాళపుచెవి కొరకు ఎన్నడును అడుగలేదు.
ఆహ్లాదములో నున్న ప్రజలు, తమ గమ్యముల యొక్క నావికులు.
తమ మార్గములో గుండ్రముగా తిరుగుదురు.
వారు వార్త చేరవేయుటలో గొప్పవారు.
ఉద్దేశపూర్వకముగా నుండుటలో తగ్గినవారు.
పరిసరముల విజ్ఞానము కొరకు మనిషి ఆశ్చర్యచకితుడగును,
నోటితో మాటలాడని స్థితి కానీ వ్రేలుమాట్లాడుట నేర్పును.
వాటిని చూపి ఎన్నడును నా ప్రజలు, కార్యక్రమము జరుగునట్టి పని కలిగి యుంటారు.
వర్షము పడే స్థితిలో నా ప్రజలు పట్టబడతారు.
ఒక పడమటిగాలిలో పట్టబడతారు.
వర్షపు నీరునిలువ యున్నగుంటల మధ్య పట్టబడతారు.
జ్ఞానము కలిగినవారు వేసికొనవలసిన బట్టలు లేకుండా వున్న స్థితిలో పట్టబడతారు.

నా ప్రజలు తెరవెనుక చీకటిలో కలసి కొందురు.
తెలిసిన వారితో మరియు వారిని ధృవపరచే వారిని మాత్రమే కలసి కొంటారు.
పెదవులకు, నాలుకకు మత్తుగొలిపే సువాసనలు అద్దుతాం,
ప్రపంచ జ్ఞానము కలిగినవారు గద్దించినప్పుడు నెమ్మదిగా నుందురు.
గుంపులుగా వుండు నా ప్రజలు హెచ్చుతగ్గులు ఆగి ఒకచోట కలసికొంటారు.
ఖాళీ చేస్తారు మరియు నింపుతారు.
దాటిపోతారు మరియు ఆరోగ్యాన్ని పుంజుకొంటారు.
సున్నితమైన మనసు గల నా ప్రజలు సాఫీగా మరియు సాధారణంగా ఉంటారు.
ఒక పెద్ద అవకాశము వచ్చినప్పుడు ఏమీ మాట్లాడకుండా ఉండిపోతారు.
తాము చెప్పినదానిలో లేక చేసినదానిలో నున్న విషయములు క్షుణ్ణంగా పరిశీలించగలరు.
అన్వేషణ మరియు పరిశీలన గల జనులు,
అబద్ధమాడుట మరియు మోసము చేయుట, లావుగావుండుట మరియు బలపరచే వారుగా నుండుట అనునది కలవారు జాగ్రత్తలేనివారు కాదు.
ప్రశ్నలు లేనివారు కాదు.
కష్టము కలిగించే విషయమును ఎరుగలేనివారును కాదు.
బహిరంగ దారులలో నుండు నా ప్రజలు,
గుమ్మముల యొద్ద, పైకి ఎక్కడానికి కదిలేమెట్లున్న ప్రదేశములో నున్నవారు,
పేవ్‌మెంట్లమీద, ప్లాట్‌ఫామ్‌ల మీద ఉండు నా ప్రజలు
పగటికి మరియు రాత్రికి అలవాటు పడిపోయారు.
ఈ ప్రపంచములోని నా ప్రజలు, అలవాట్లు ఇతరుల నుండి నేర్చుకొనే పరిస్థితి కలిగియున్నారు.
స్నేహితుల అజమాయిషీ గల పరిస్థితులలో
ఏమీ పనిలేకుండా ఇతరులను చూస్తూ వుండిపోయే ప్రపంచంలో వున్నారు.
తరచుగా నన్ను గురించి ఆలోచించే నా ప్రజలు, క్రొత్త ప్రదేశములలో అనగా తమకు తెలియని ప్రదేశములలో వుంటారు.
వెంటవెంటనే గ్రహిస్తారు మరియు అవుసరమునుబట్టి వెంటనే వదలి వేస్తారు.
అనుమానాస్పదముగాను, ఆకలితోను నున్నవారిని పరిశీలించి ఖాయ పరచుకొంటారు.
బ్రతికియున్న వారి గుండె చప్పుడు విని, లెక్కిస్తారు.
నా ప్రజలు తెలిసికొని అసంపూర్తిగా విడచిపెడతారు.
వెళ్లిపోతారు కానీ మరల తిరిగిరాదు,
తాము అంతకుముందెన్నడూ వెళ్లినట్టి ప్రదేశాలకు విడిపోయి వెళ్లిపోతారు.
నా ప్రజలు అవుసరములో నుండి అరచిన అరుపులు వింటారు,
వ్యతిరేకశబ్దముతో వారికి జవాబిస్తారు.

అందరు కలవంటి అనే కేక వింటారు.
అది పాత బడిపోకుండానే వారు అంగీకరిస్తారు,
అయిష్టంగా విడిచిపెట్టబడినవారు, కానీ ఫలితము కొరకు ఎదురు చూస్తున్న వారిని కలుస్తారు.
నా ప్రజలు సంఘటితంగా కలసి బ్రతుకగలరు.
అందరికి ఇష్టమైన దానిని వెదకుచూ అభివృద్ధి చెందుతారు.
తగిన మంచి వాక్కులతో ఆ సంభాషణను బలపరచగలరు.
నా ప్రజలకు అధికంగా ఉచ్ఛ్వాస నిశ్వాసలుండ నవుసరములేదు.
డంబముగా పెంపుచేసి చెప్ప నవుసరములేదు.
తమ నోళ్లు నింపుకొన నవుసరములేదు.
నా ప్రజలు, తెలివైన వారి మార్గములో పోవుచూ అబివృద్ధి చెందుటకు తగిన అవకాశము కలిగియున్నారు.
తెలివైనవారి సాంకేతిక పరిజ్ఞానము కలిగియుండుటకు నా ప్రజలకు అవకాశమున్నది.
నా ప్రజలు నడిపించుటకు అవకాశమును,
పర్యవేక్షించుటకు,
పరిపాలన చేయుటకు
అనగా సత్యము నీతిమార్గములలో నడచుటకును శక్తి కలిగియున్నారు.
రేపు అనుననది రాకముందు, ఆలోచనలను, అభిప్రాయములను జయించుటకు కావలసిన సమయము కలిగియున్నారు.
ఒక గొప్ప తుఫాను గాలిలో నిలువబడదగిన ఆలోచనల పరంపర కలిగి యున్నాము.
క్షేమకరమైన స్థలములో నివసించగలుగునట్టి,
ఆశ్చర్యకార్యములు అనగా అర్థం చేసికొనవలసి యుండిన వానిని కప్పివేసి యుంచగల ఆలోచనలు కలిగియున్నాను.
ఇంటర్నెట్ యొక్క నా జనులు నా శబ్దము విని నా పిలుపునకు జవాబిస్తారు.
వారు నా యొక్క దయను గురించి విని, ఇంకను వినదగు పగటికాలము వున్నదని, ప్రకటించగలరు.
నా ప్రజలు వారి రక్షణ కొరకు మరియు నిత్యజీవములో ప్రవేశించుటకు మార్గమును గూర్చి విందురు.
నా ప్రజలు వస్తారు.
నా ప్రజలు వింటారు.
నా ప్రజలు ఒడంబడిక చేస్తారు.
నా ప్రజలు, తమకు ఇష్టమైన గమ్యమును చేరుటకు చాలా సంతోషము కలిగి యుందురు.

**సూచన :** ప్రభువు నుండి ప్రేమతో అందుకొనబడింది. ది. 1-5-2017న సోమవారము 1.24-2.35 మధ్య తన రెండవ పుస్తకము కొరకు అందించబడినది. ఈ క్రింది ఆరు అంశములు కూడా ఇదే విధంగా మే నెలలో ఇవ్వబడినవి.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# దేవుని అంగీకారము (2)

దేవుడు తన ప్రజలతో మాటలాడుటకు అంగీకరించుట అనునది తేలికగా చూడరాదు.

ముఖములో ఆశ్చర్యము చూపరాదు,
ఆహా అని అబ్బురపడరాదు,
ఆత్మకు గాని అంతరంగమునకు గానీ అట్టి ఆశ్చర్యముండరాదు.
దేవుడు సంభాషణ మొదలుపెట్టుటకు
సంభాషణ జరుపుటకు –
మనిషి వినుటకు తగిన అంగీకారము అతనికుండాలి,
పాల్గొనుటకు, ఇతరులకు చెప్పుటకు,

దేవుని యొక్క లక్ష్యములు మరియు ఆయన కట్టుబాటు చుట్టూరా వుండు సంబంధిత విషయములు మరియు ముఖ్యవిషయములు గ్రహింపబడాలి. ఆయన కాపాడుతున్నట్టి, జాలిగొనుచు కలిగియున్న ఆయన సన్నిధి నిలచియుండాలి.

మనుష్యులతో సంబంధము కలిగియుండుటకు ఇష్టపడుట అనునది
దేవుని యొక్క ఉన్నత నడిపింపు అయియున్నది.
కారణములో, ప్రణాళికలో, పాల్గొనుటలో, ఎదుగుదలలో
అభివృద్ధిలో, సిద్ధపాటులో, హక్కును పొందుటలో, పూర్తి చేయుటలో
దేవుని నడిపింపు అయి యున్నది.
మానవుని జీవితకాలములో కన్పించునట్లు,
దేవుని శాశ్వత శక్తికి లోబడి సాక్షీభూతంగా నుండునట్లు,
ఆయన దృష్టిలో, ఆయన మనసులో, మనిషి యొక్క ప్రయోజనము కొరకు
ఆయన బాహుళ్యమైనట్టి, అన్నింటా నిలకడ కలిగినవి కన్పించును.
ఆయన జనముగా నగుటకు లోబడినవారు,
ఆ సంఘములో ఒక నిర్ణయం చేయుటకు సిద్ధంగా నున్నవారు,
తమ జ్ఞానమును అభివృద్ధి చేయుటకు,
వారు దేవునికి అందుబాటులో లేక దేవునికి దూరముగా
శాశ్వతంగా జరుగబోవు కార్యక్రమము లన్నింటినీ కలిగియుంటారు.
దేవుని అంగీకారము ఆయన ఓరిమిని చూపును,
ఆయన నిర్ణయమును పూర్తి చేయుటను చూపును,

ఆయన తన సృష్టిలోనున్న వారందరి పట్ల బహిరంగ ప్రేమను ప్రదర్శించును.

ఈ కృప మరియు విశ్వాస యుగములో మనుష్యునితో మంచిగా నుండుటకు దేవుని అంగీకారమును చూపును.

**దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు**

మనుష్యుని యొక్క సంక్షేమము కొరకు బాధ్యతను తీసికొనుటకు దేవుడు అంగీకరించుట,

ఆయన ప్రేమను, ఆయన శ్రద్ధనిచూపును,

ఆయన నీతిని, సత్యసంధత్వమును చూపును,

దేవుని శక్తికి లోబడి ఆయన అజమాయిషీలోనున్న ఆయన ప్రణాళికలను గురించి,

నిర్ణయాత్మకమైన సలహా మరియు నడిపింపును కలిగి,

ఆధ్యాత్మిక దృష్టిని సంపూర్తి చేయుట మరియు అభివృద్ధి అనునవి

భూమి మీదనున్న మానవ సమాజమంతటి మీద చూపబడుతున్నది.

దేవుని అంగీకారము, మనుష్యుని అంగీకారమును మించిపోవును.

విచ్చలవిడి ఆలోచనలతో నిండి, అవగాహనలోపముతో నున్న వాటిని దాటిపోవును.

ఒక జీవితము మీద దాని ప్రభావమును మదింపు చేయకపోవుటను,

దేవుని వరము అని, విచ్చలవిడి ఆలోచనను, అంగీకరించక పోవుటను మించి యుండును.

స్వేచ్ఛాయుత ఆలోచన తన యొక్క శక్తిని బట్టి వ్యక్తికి గౌరవము లేక మర్యాదను తెస్తుందిగనుకను,

అది దేవుని కను దృష్టిలోనున్న మనిషి యొక్క ప్రవర్తనను మించి తన విస్తృత కార్యక్రమము ద్వారా నింపుతుంది గనుక,

స్వేచ్ఛాయుత ఆలోచన కృపను గూర్చిన పిలుపు కలిగియుండి -

క్షమాపణ అనునది ప్రవర్తనను మదింపు చేసి దానికి రూపము నిచ్చును.

దేవుని అనుమతి అనునది తేలికగా మార్చదగినది కాదు.

సిద్ధంగానున్న దేవుని కృప నుండి, దేవుని కోపము సంపూర్తి గాక కన్పించు వరకు వుండును.

దేవుని అంగీకారము మనుష్యుని ఆరోగ్యమును గమనించుచుండును,

మనుష్యుని ఆనందమును, మనుష్యుని జ్ఞానమూలమును,

మనుష్యుడు తన తెలివిని ఉపయోగించు విధానమును గమనించుచూ వ్యవహరించును.

దేవుని కోపము, మనుష్యుని అపవిత్రతను గమనించుచూ ఉండును.

మనుష్యుని చెడుతలంపులను,

మనుష్యుని జీవితములో దయ్యముల ప్రభావమును,

క్రీస్తును వ్యతిరేకించువారిని

మనుష్యుడు తనకున్న వాక్‌శక్తి మరియు ఇతర శక్తియుక్తుల ద్వారా సంపాదించిన జ్ఞానము, దేవుని హేళనగా చూచునట్లు చేయుటను,

విగ్రహారాధనలో జీవించడానికి ఎంపికచేసికొన్న జనాంగములను,

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

ఒంటరితనంలో నిద్రించుటకు ఇష్టపడువారిని,
తమకు ఇష్టమైన పాపములలో వుండుటకు కోరుకొంటున్నవారిని,
విశ్వాసమునకు, నీతికి సత్యమునకు కట్టుబడి యుండకుండా నుండువారిని
క్రీస్తు యొక్క వధువు సంఘములో కలవడానికి తగినవారుగా –
క్రీస్తుసిలువ ద్వారా, కృప చేత, ఆ విధంగా చేర్చబడు వారిని గమనించును.
నీతిమత్వము వెనుక శాంతి యుండునట్లు దేవుని అంగీకారము గమనించును,

సత్యము ఉన్నతస్థానము చేరగా, మోసము అనునది చలించిపోయి, నాశనమగుటను చూచును.

ఆ సంధికాలంలో సమాధులు ఖాళీ అగుటను చూడును,
సంతోష సంభ్రమాలతో నిండియున్న పొలాలలో ఆనందమయ తోటలు వచ్చి, శాశ్వత రాజ్యము తెరువబడగా, అందరూ పాల్గొందురు.

దేవుని అంగీకారము, జీవితములో, ఉన్నతోన్నతస్థానములకు నడపును,
ధైర్యము మరియు అందము కొరకు, అనేకమైన బ్రహ్మాండమైన వాటికొరకు,
వరుసలో జరుగువాటి లోనికి లేక అప్పటి కప్పుడు అనుకొనని రీతిగా జరుగువాటి కొరకు జరుగును.

దేవుని అంగీకారము, గౌరవించడం మరియు తిరిగిపొందడం అనేవి,
అవి పెంపు చేయడం మరియు అభివృద్ధి చేయడం,
ప్రకటన చేసి, ఒకస్థానములో ఉంచడము అయియున్నది.

దేవుని అంగీకారము తన వధువు సంఘము యొక్క అంగీకారముతో కలిసిపోవును.

నిత్యత్వము యొక్క సంపూర్ణత సాధించునట్టి పూర్తి అవకాశముల సహకారముతో కలసిపోవును.

దేవుని అంగీకారము, చూడగలదు మరియు చేయగలదు, ఎరుగును మరియు కనుగొనును, సేవ ఏయును మరియు జయించును.

దేవుని అంగీకారము పోరాడి జయించును, మాటలాడును, బాగు చేయును, ఎత్తిపట్టుకొనును, అవియన్నియు మానవుని హృదయములోగల ప్రార్థనా బలమును బట్టి జరుగును.

దేవుని అంగీకారము, మనుష్యుడు తన సృష్టి కర్తను కలసికొనునట్టు చేయును.
నిత్యత్వము కొరకు సిద్ధ పడుమని తనకాబోయే వధువును అడుగును.
అందరూ వినవలనని, తెలివిగా, రాన్ను విశ్వాసము, కృపల అంతిమ కాలముల కొరకు తెలివిగా వినవలెనని సిద్ధపరచును.

# పరిశుద్ధుల ప్రశ్నలు

పరిశుద్ధులు ప్రశ్నించుట తేలికగా జరుగదు,
అది వారి తలంపులను ఏకాగ్రతలో పెట్టుటకై యున్నది.
తమ దేవుని యొక్క శ్రద్ధను బలంగా చూపుటకునై యున్నది.
పరిశుద్ధులు ప్రశ్నించుట, హృదయమును ప్రశ్నించుటయై యున్నది.
అభిప్రాయములకు పరీక్ష, ఈ కృపాకాలంలో, ఈ అంత్యకాలంలో బాధ్యతను బలపరచుటయై యున్నది.

పరిశుద్ధుల ప్రశ్నలు, నా ప్రజల ఆలోచనా ధోరణిని ఎరుగుటను పరిశీలించును.
వెదకుటలో వారికి గల నిజాయితీని, నేర్చుకొనడానికి వారికిగల ఇష్టమును,
అంతములేని ప్రయాణమునకు సిద్ధపడునట్టి రీతిని పరీక్షించును.
తీవ్రమైన కాంక్ష గల వారిని, బద్ధకస్తులను జీవింపచేయును.
నిద్రించుచున్నవారిని, అలసట చెందినవారిని,
అనవుసరంగా ఖర్చు పెట్టువారిని, అశ్రద్ధగానున్న వారి జీవింపచేయును.

పరిశుద్ధుల ప్రశ్నించుట అనునది ఉత్సాహమును రేకెత్తించును.
ఇబ్బందికరమైన అవుసరము మీద స్థిరపడును.
వినబడునట్లు శబ్దము చేయును,
కన్నుల ముందు ఒక సంతోషకరమైన దృశ్యమునుంచును,
ఊహించని రీతిలో వెకిలి నవ్వు పుట్టించును.

పరిశుద్ధుల ప్రశ్నలు, ఆటస్థలములో నున్నవారిని, క్లాసురూమ్‌లో నున్న వారిని చుట్టి వచ్చును.
ఆటలలో ప్రావీణ్యము గలవారు మరియు నేర్చుకొనిన నేర్పరులు అనువారి మధ్య సౌమ్యమును చూపును.
నేర్పదగిన వారికి మరియు డిస్మిస్ చేయదగినవారికి,
సేవకులు మరియు కార్యనిర్వాహకులు,
తెలివితక్కువవారు మరియు దేవుని మార్గములను ఎరిగిన పరిజ్ఞానము కలవారు అనునట్టి సౌమ్యముచూపగలదు.

పరిశుద్ధుల ప్రశ్నలు, విచ్చలవిడి ఆలోచనల యొక్క మదింపునకు దారితీయును.
కోరుకొననివి వ్యతిరేకించబడినవి,
కోరుకొనినవి అంగీకరించబడినవి, దేవునికి సంబంధించిన విషయములను తీసికొనిపోవుటను మదింపుచేయును.

దేవుని సూచనలు విపులంగా పరీక్షించబడాలి, ఒక జీవి జీవించిన విధానములోని వైవిధ్యమును చూపుటకు, దేవునితో కలసినడిచే దారియందు దేవుని స్తంభములు విపులంగా చూసి జాగ్రత్తగా నడచుకొనాలి.

దేవుని సూచనలు, ఎదుగుదలకు సంబంధము కలిగి కట్టబడినవి.

ప్రయత్నించుటలో లోపము చేత చెడిపోయినవి,
కుమారుని ముఖంమీద విడుదల చేయబడిన మేఘములచేత చెడగొట్టబడినది,
అర్థము చేసికొనలేక, తెలివిలేక, దేవుని యొక్క మూల్యమును లీనముచేసికొని స్వేచ్ఛావాదము చేత మాయమై పోయినవి.

వసంతఋతువులో పూల నుండి రేకులు రాలునట్లు దేవుని పలుకులు వచ్చును.
వేసవిలోని సంతోష దినములలో ఆనందము నిర్మించబడిన రీతిగా అవి జాలువారును.

చెట్లకు రంగురంగుల అందములు, ఆకురాలు కాలములో నుండు రీతిగా అవి వచ్చుచుండును.

శీతాకాలంలో నుండు తెల్లని పరిశుద్ధమైన ఆకారములతో నుండు చెట్ల అందములవలెనుండును.

దేవుని చిత్త ప్రకారము ఆయా ఋతువుల ప్రకారము దేవుని వాక్యములు చేరును.
పరిశుద్ధుల ప్రశ్నలు, మనిషి మనసులోని ఆలోచనలను బయటికి తెచ్చునవిగానున్నవి,

అంతరంగము యొక్క ఆశ్చర్యకార్యములు, ఆత్మకు వచ్చు సందేహములను గుర్తు చేసికొనుటకు అవుసరమైయున్నది. పరిశుద్ధుల ప్రశ్నలు, అనుకూలమైనట్టి మరియు అనుకూలముకాని విషయములను కోరును, దేవునికి చేయు విన్నపముతో మరియు విన్నపము లేకుండాను, కార్యక్రమ నిర్వహణకు దగ్గరగాను మరియు దూరముగాను వుండునట్లుండును, పరిశుద్ధుల ప్రశ్నలు, ఒక కార్యక్రమ నిర్వహణవైపునకు మనుష్యులను ఆకర్షించును. రానున్న నష్టమును త్రోసివేసిలేక రాకుండా చేయగలవు, ఒక ప్రయత్నములో చావుకేక రానుండగా దానినుండి తప్పించుటకు ప్రక్కకుతొలగు నట్లు చేయును. పరిశుద్ధుల ప్రశ్నలు ఒకమనిషికి జీవమునిచ్చును.

చావుతప్పని సరియనియు,
జ్ఞానము ఘనంగా పాలించగలదనియు,
ప్రయత్నము దానిని సరిచేసి కొనుట అనునది జీవితంలో కలదని
దేవుని ఘన పరచవలయునని తెలిపెడి విషయముకలదని, దేవుని గౌరవమును కోరునట్టి అంశము కలదని తెలియజేయును.

మనిషి ఎంపిక చేసికొనినట్లుగా ఆతని జీవితముండును. జీవించు విధానమును బట్టి అతనికి మంచి బహుమానమీయబడును మనిషి దేవునిమార్గమును నిర్లక్ష్యము చేస్తే దాని కనుగుణముగానే అతనికి గౌరవము కలుగును. దేవుని యొక్క సత్యము మరియు నీతితో మనిషి తన మనస్సు నింపుకొని వికాసము పొందితే, అందుకనుగుణంగా శాశ్వత గౌరవము ఆతని ఆత్మకు కలుగును.

పరిశుద్ధుల ప్రశ్నావళి, మనిషి తన కప్పు కొను వస్త్రమును చూపును.
దానిని తర్ఫీదు చేసికొనుట వలన సంపాదించగలడు,
మధ్యాహ్నపు ఎండ యొక్క వెలుగులో అది పొందబడగలదు,
అర్ధరాత్రి చీకటిలో కూడా పొందవచ్చును,
భుజములమీది బరువు మారగా రెండు వేళలా అవి మార్పునొందును.

పరిశుద్ధుల ప్రశ్నలు తిన్ననివిగాను ఎడతెగకుండాను వుండాలి.
అవి అంగీకార యోగ్యముగాను, ఖచ్చితముగాను వుండాలి.
రక్షణకు, హక్కుగా పొందడానికి, గౌరవానికి అనుకూలంగా నుండి
వస్త్రము కొలదిగా తొలగినట్లున్నప్పుడు, దానిని కాపాడునవిగా నుండాలి.
పరిశుద్ధుల ప్రశ్నలు జీవితము యొక్క పునాదిరాళ్ళు సక్రమంగా అమర్చినట్లుండాలి.
ఆకట్టడము పూర్తి చేయుటకు తీసికొని పోబడేవాళ్లు,
ప్రయాణంలో వుపయోగపడి, ముందుకు సాగడానికి పనికివచ్చేవిగా నుండాలి.
తగ్గిపోతున్నట్లు కనబడే మూలరాళ్ళు, మంచి ఉద్దేశములున్నప్పటికి, చెడ్డ వుద్దేశములున్నప్పటికి, మనిషిని అటూఇటూ గజిబిజి చేసేవుద్దేశము లున్నప్పటికి మారిపోతున్నట్లు కనిపించవు.
పరిశుద్ధుల ప్రశ్నావళి, పరిశుద్ధుల జీవితంలో చుట్టూర ఆవరించియున్న
జీవిత విధానములను ప్రకటించాలి.
ఆ శక్తియుక్తులు ఒకదాని కొకటి అడ్డంగా వ్యతిరేకించేవి,
మనిషి యొక్క ఆత్మను కోరేవి లేక వాటిని వేటాడేవి,
దేవుని సన్నిధిలో ఒప్పుదలను గౌరవించుటకు లేక
తెలియనిదానిని పెంచి పోషించుటకు, ఖాళీగావున్న ప్రదేశమును పూరించుటకు ఎల్లప్పుడు ప్రయత్నించునట్టి ప్రదర్శన వుండుటకు సమానముగా నుండును.
పరిశుద్ధుల ప్రశ్నావళి జవాబులను తెలియజేయుటకు ఒప్పుకొనగలవు.
అంతరంగములో ప్రదర్శించబడి సత్యము యొక్క సమగ్రతకు జవాబునిచ్చుచూ,
ఆత్మకు సూటిగా నుంచినప్పుడు సాధ్యాలను ముందుపెట్టును,
శరీర రీతిగా ఊహించుకొనినవి సఫలమగునట్లు జవాబిచ్చునట్లుండును.
పరిశుద్ధుల ప్రశ్నలకు దేవునకి తెలిసిన జవాబులు కలవు.
అంతరంగమును పునఃశ్శక్తి యుక్తముగా చేయునట్టివి,
ఆత్మకు జవాబుగా సత్యము నుండి వ్యతిరేకంగా నుండు విషయములను వెదకునట్టి స్థితి,
కాలము అభివృద్ధిని సాధిస్తుండగా ఆ విషయములు తగ్గిపోతూ కనబడకుండా వుండే పరిస్థితిని కలిగియుండును.
పరిశుద్ధుల ప్రశ్నావళి శక్తి గలది, మార్పు తేగలిగినది,
అది సరియైనది, నమ్మకమైనది.

అది భద్రత కలది మరియు సంపూర్ణయమయినది.
పరిశుద్ధుల ప్రశ్నావళి శోధనలను జయించుటకు సహాయపడును.
వికాసమునకు అవుసరమైన విషయములను ప్రశ్నించును,
చేయవలసిన ప్రయత్నములన్నియు చేయుటకు నిర్ధారించును.
రహస్యములుండకుండా చేయును.
ఒక పరిశుద్ధుని మీద తొలగించబడని ఏ అవమానము కనబడదు,
ఒక అబద్ధము పుట్టుటకు సత్యమునకు రంగు వేయబడదు.
పరిశుద్ధుల ప్రశ్నావళి, దేవునితో సంబంధములేని స్థితి లేకుండా చేయును,
కుటుంబములో కలహములు తొలగించును,
కోపముతో పలుకు కఠినమైన మాటలను తొలగించును,
పనికిరాని స్థలములకు,
స్థిరత్వములేని స్థలములకు,
వివాదాస్పద స్థలములకు ప్రయాణించకుండా ఆపును.
అజ్ఞానంతో జరుగు విరోధమును ప్రారంభించకుండునట్లు చేయును.
జ్ఞానము కలిగిన చర్చలతో, విడుదలకలుగునట్లు, సమస్యలను సరి చేయును.

పరిశుద్ధుల ప్రశ్నావళి, మనుష్యుని జీవితములో నూతన విషయములను ఎదుగుటకు నియోగించబడిన సమయము.

అది, చేయబడిన నిర్ణయముల ప్రశాంతమైన అవినాభావ సంబంధముల సమయము,
పూర్తికాకుండా వున్న నిర్ణయములకు,
బాగుగా ఆలోచించకుండా చేసిన నిర్ణయములకు
త్వరపడి చేసిన, పనికిమాలిన నిర్ణయములకు
పూర్తి కాకుండా అలాగే విడచిపెట్టుట చేత గాలిలో వ్రేలాడున్న నిర్ణయములకు సంబంధించిన అవినాభావ సంబంధమునైయున్నది.

అది రాత్రి యందుండు పర్వతములను,
నిన్నటి మరియు గత సవత్సరము యొక్క ఎత్తైన సమస్యలను సమానము చేయును.
రాత్రింబవళ్లు నీటితో నింపును,
కనుక దోమలు మరియొక చోటికి పోవును,
ఆదిమానవులు తమ గుహలలోనుందురు.
ప్రతి హృదయములో సంతోషము వెల్లివిరియుటకు ప్రేమతో నివసించుటకు స్వాతంత్ర్య మిచ్చియున్నారు.
కారాగార సమీపములను గురించి,
ఒత్తిడి కలిగించు ప్రదేశములను గురించి
ఎంతో కష్టపడి ప్రయత్నిస్తే గాని, అలసటతీరని పరిసరముతో,
తెలివిగలవారు మరియు అణకువ కలవారు వెళ్లని అట్టి ప్రదేశములలో
అచ్చట తొందరపాటు కలిగినవారు,
బుద్ధిహీనులు, స్వార్థపరులు వుండుట చేత దేవుని సహవాసమునకు

ఆటంకము కలుగునుట్టి ప్రదేశములగుట వలన వారు వెళ్లరు.
తెలివి తక్కువవారు, రహస్యంగా బ్రతికేవారు,
పాపము చేసేవారు ఎక్కువగా నుండే అట్టి ప్రదేశమునకు వెళ్లరు.
పరిశుద్ధుల ప్రశ్నావళి తిరిగి పొందడానికి ఒక పైపులైను వంటిది.
పల్సు మీద వ్రేలుంచును, గుండె మీద చేతినుంచును.
పశ్చాత్తాపముతో హృదయము మీద తన గడ్డమునుంచును.
పైకి ఎక్కే మెట్లు తప్పిపోకుండా చేయును.
బంకమట్టిలో అడుగులు జారకుండా,
బురదలో, పగులుతున్న మంచు గడ్డలమీద, కాలుజారకుండా చేయును.
దగ్గరలోనున్న రాళ్ల సహాయముతో జారిపోతున్న పాదములను భద్ర పరచును.
పరిశుద్ధుల ప్రశ్నావళి, సహాయము కొరకు వేడుకొంటున్న పిలుపుకు జవాబిచ్చును,
సహాయము కొరకు, క్లిష్టపరిస్థితులలో సహాయము కొరకు,
అస్థిరతలో నున్నప్పుడు, వచ్చిన కష్టమునెదుర్కొనుటకు,
అనుకొనని రీతిలో వచ్చిన శోధన నుండి తప్పింపబడుటకు వేయు కేకకు జవాబివ్వగలదు.
ముఖ్య వేదికను నిర్ణయించుటకు సహాయపడగలదు.
ధైర్యంగా మాట్లాడగలిగే స్థితి కలిగియుండుటకు,
తెరలేపుటకు సమయము సిద్ధపరచుటకు,
చేస్తున్న కార్యక్రమములో కావలసిన ధైర్యమును నింపగలిగే స్థితికి దోహద పడును.
అది విషయములను తిరిగి సరిచేయగలదు,
కష్టములను పోగొట్టును, సమతుల్యతలని తీసివేయుటకు,
భవిష్యత్తును చూడగలిగే ఆలోచనాశక్తిని పెంచుటకు,
విజయావకాశములు పెంచుటకును ఉపయోగపడును.
పరిశుద్ధుల ప్రశ్నలు ఎత్తుగా నిలబడుటకు తోడ్పడును
నీడను వదలుటకు, ఖాయపరచుటకు,
పరీక్షించి లోగొనుటకు, పరిశీలించుటకు,
ప్రేమతో జాగ్రత్తగా చూచుకొనుటకు పనికివచ్చును.
అవి గందరగోళ పరిస్థితిని కలిగించవు,
ఆకాశమందలి నక్షత్రములను పరిశీలింప జేయును.

**ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి**

పర్వతముల మధ్యమార్గదర్శక వెలుగు గృహముగాను,

ఒక రేవుకు రక్షణగాను, ప్రయాణమునకు కావలసిన వస్తువులు అందించు నట్లును,

క్షేమకరమైన ప్రయాణమునకు తగిన నమ్మికను కలిగించును.

వర్తమానమును భవిష్యత్తుతో అనగా దేవునితో గమ్యమును చేరునట్లు చేయును.

పరిశుద్ధుల ప్రశ్నావళి సామాన్యస్థితిలో ఆశ్చర్యమును కలిగించునది.

ఒక నిర్ణయము చేయుటకు దైవిక నడిపింపునిచ్చును.

దేవుని చిత్తమును, విజయవంతమైన అవగాహనకు అనుకూలంగా కట్టును,

దేవుని పనికి అందుబాటులో నుండును.

తన ప్రజల జీవితములలో మరియు పరిశుద్ధుల జీవితములలో దేవుని ప్రేమను ప్రకటించునదిగా నుండును.

# నా ప్రజలను ఒక చోట ఐక్యపరచుట

నా ప్రజలను ఐక్యపరచి గుంపుగా కూర్చుట అనునది వారి ఆలోచనకు వ్యతిరేకము.

అది వారి గృహముల నుండి బయలుదేరదు.

అది ఒకానొక నిర్ణీత అభిప్రాయము లేని పనిగా కన్పించును.

నా ప్రజలు ఐక్యమగుట అనునది ముఖ్యముగా ఒకే విశ్వాసము కలవారిలో జరుగును.

రక్షణ శక్తియుక్తులు కల స్థలము నుండి,

స్వార్థముతో వెదకుచున్న, దండయాత్రలను నిలువరించగల స్థలములోను,

అనుమానాస్పద కదలికలను పరిశీలిస్తున్న కన్నులు కలవారి నుండియు,

రానున్న కష్టములను ఎదుర్కొనగలుగు స్థానము నుండియు,

పోరుగువారు గ్రహించి జాగ్రత్త పడగలుగు స్థానమునుండియు జరుగును.

అది దేవునితో నడచు వారి క్షేమము కొరకు,

దండయాత్రల భయము కలిగిన వారి కొరకు,

ఎవరో ఒకరు పర్యవేక్షిస్తున్నారను ధైర్యముతో చక్కగా నిద్రించువారి కొరకు,

బయటి శక్తులు, మనస్సులో ప్రవేశించి చెడగొట్టునప్పుడు వానినుండి రక్షణ కొరకు ఐక్యపరచబడును.

నా ప్రజల ఐక్యత అనునది, గోడలు, ఫెన్సింగులు కలిగినట్టి

రోబోట్లు మరియు పైలెటు లేని విమానములతో నున్నట్టియు,

ఎల్లప్పుడు చూస్తూ వుండే విధంగా సిద్ధపరచిన

వ్యాగన్లు చుట్టూరా సిద్ధపరచబడిన స్థలము వలె నుండును.

నా ప్రజలను ఐక్యపరచి గుంపుచేయుట, ఒకేఒక స్థావరమున్నప్పుడు కుదరదు,

సకాలములో సహాయము అందించలేని పరిస్థితులలో,

సిద్ధపాటు మరియు అందుకు తగిన మనస్సు వాని మీద వారి ఉనికి ఆధారపడియుండు పరిస్థితులలో,

జ్ఞానము మరియు నేర్పు మీదను,

ఒక వుద్దేశముతో నిర్ణయము తీసికొనుట చేతను,

పగటికాలము చేసే పనుల యొక్కయు,

రాత్రియందు జరిగే పనుల యొక్కయు,

గుర్తింపు కలిగిన శక్తుల మీద కట్టబడిన పనుల యొక్కయు,

ఒక అవకాశముతో, కనబడుతున్న స్థలములతో,

జరగడానికి సరిపడే ప్రణాళికలతోనున్నట్టి

సలహా తీసి కొనడానికి అవసరమైన స్థితి ముందుకు వచ్చి నిలబడగలుగుచుండగా, నా ప్రజలను ఐక్యపరచుట కుదరదు.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

నా ప్రజలను ఐక్యపరచుట జ్ఞానము మరియు పరిశీలనను చూపును.
రికార్డు కలిగిన జ్ఞానమును, పూర్తివివరములతో కూడిన జ్ఞానమును
అనాగరికతో కూడిన జ్ఞానమును,
వెంటనే జరుగబోవు దానిగూర్చిన జ్ఞానమును
నిల్వయుంచబడిన జ్ఞానమును చూపును.
నా ప్రజల ఐక్యత అనునది పరిశీలించుటకు, పొందుపరచుటకు,
చేరుటకు అందుబాటులో నుండుటకు, పగుళ్ల వలన కలిగిన మార్పుల కొరకు,
పగిలిన దానిలో ఏ విభాగముల కొరకు, పాడుఅగుట, మరియు దొంగతనములకు,
ఆశ్చర్యపడువారి కొరకు మరియు తమది కాని దానిని దొంగిలించే
బుద్ధి హీనులను విడచుట లేక పట్టుకొనుటకు,
స్వంతదారుగానుండు పరిస్థితిని పోగొట్టుకొని కొద్ది భత్యముతో
సరిపెట్టుకొనే పరిస్థితి యుండినప్పుడు, జ్ఞానము చూపును.
నా ప్రజల ఐక్యతా కార్యక్రమము ఎదురుదాడులకు సిద్ధంగా వుండాలి,
చెడ్డదానిని అంగీకరించుటకు,
ఆలస్యము లేకుండా వెంటనే సహాయము కోరుటకు సిద్ధంగా వుండాలి.
భయముతో పారిపోతున్న పిరికి వారిని, ఆవిధంగా కన్పిస్తూ పారిపోత్ను వారిని గుర్తించాలి.
నా ప్రజలను ఐక్యపరచుట అనుదానికి దేవుని రహస్యప్రేమసిద్ధంగా నున్నది.
భయపెడుతున్న దర్శనములకు కారణముగా నుండును,
చెవులలో శబ్దములు కలిగి, కన్నులకు కనబడుచుండగా,
విజయమును ప్రకటించుటలో సహజంగా కలుగునట్టి సందేహమును పుట్టించునవిగా నుండును.
నా ప్రజలను ఐక్యపరచుట ధైర్యమును, సిద్ధపాటును,
ప్రకటనలను, దేవుని సహాయమును కోరుటను కలిగి యుండును.
ఎవరైనా ఎదిరించనప్పుడు రక్షణ, భవిష్యత్తుకు నివేదికలు,
తన యొక్క నీతిమంతులను మరియు సత్యవంతులను, తమ విశ్వాస మును పెంపుచేసికొనునట్లు,
మనుష్యుల భయము లేకుండా, రక్షణ కవచముగల ప్రదేశములో శాంతి యుతంగా వుండగలుగునట్లు దేవుని అద్భుతములు మరియు ఆయన నియంత్రణ కలిగియుండునట్లు చేయును.

నా ప్రజలను ఏకీకృతపరచుట కాపాడబడునది మరియు కాపులేనిది,
జయించునది మరియు జయింపబడునది
పూర్తిగా సమస్తమును కలిగియున్నది అట్లే సిద్ధపాటులేనిది.
నా ప్రజలను ఐక్యపరచుట అనునది, వారు ఎచ్చట బలహీనత కలిగియున్నారో ఎరుగవలయును,
వారు ఎచ్చట బలవంతులో ఎరుగవలయును.
ఈ రెంటికి భేదము తెలిసికొనుటకు వీటిని ఎరుగవలయును.
ఆక్రమణ చేయువారు బలహీనులను ఎన్నుకొనుట గమనించగలరు,
నిరభ్యంతరముగా లక్ష్యములను చేరుటకు దారులను వారు ఎంచు కొందురు.
రక్షణ లేకుండా, ఖాళీగాను, ఎవ్వరు లేనిస్థితిలో నున్నవారిని ఆక్రమణ దారులు ఎంచుకొందురు.
ఆక్రమణదారులు తాము సవరించుకొనగలుగునట్టి సంపదను ఎంచుకొందురు,
వాటిలో కంటికింపైన ఆభరణము, అంటించబడినను అందముగా కన్పించు ఆభరణమును ఎంచుకొందురు.
వెనుకబడిన ఒక సహవాసి యొక్క తప్పులను సరి చేయుటకు కోరుచూ కోపముతోనున్న యువకులు సాధారణంగా ఆక్రమణ చేయుదురు.
నా ప్రజల ఏకీకరణ, అన్ని కోణముల నుండి పరిశీలించి శిక్షించిన యెడల,
అట్టివారే మరల కన్పిస్తారు.
వారు ముందుజాగ్రత్తలు తీసికొనరు,
ఇంటిలో నుండు స్థానమును ఎరుగరు,
తిరిగి అదే స్థానములో నుంచుటకు కావలసిన సమయముండదు,
సాన్నిహిత్యము కలిగి మరల దర్శించుటకు కావలసిన కోరిక వారికి ఉండదు.
నా ప్రజలను ఐక్యపరచుట అనునది, చెడు పరిస్థితులు సృష్టించు మేఘమును అవి వేయగలుగునట్లు సిద్ధపాటు కలిగియుండును,
పూర్తి చేయుటను ఆపివేయును,
క్రొత్తగా ప్రారంభించిన వారిని బలపరచుటకు పనికిరాదు.
యువకుల ఇష్టములను తృప్తి పరచుటకు తోడ్పడదు.
నా ప్రజల ఏకీకరణ, తమ జీవితములలో ఆనందము నింపుటకు నియోగింపబడినది,
చెడ్డవారు మరియు మతి తప్పినవారి చేత తప్పులలోనికి నడుపబడకుండు నట్లు, తప్పు చేయకుండునట్లు చేయును.
తప్పులకులోనైనవారు, దొంగలు,
త్రాగుబోతులు మరియు ఇండ్లులేనివారు –
అనువారిని కలసినప్పుడు, వారిని ప్రోగుచేయునప్పుడు
మనుష్యులు చెడిపోకుండునట్లు చేయును.

# మనిషి యొక్క తెరలు

మనిషి తెరలు చాలావుంటాయి అవి భిన్నంగా వుంటాయి.
మనిషికి ఉద్దేశప్రకారము సేవచేయును.
దానిగుండా పోవుదానికి సహాయము చేయును లేక వెనుకాడును
దాచిన దానిని వెలికి తీయును,
తన దారిని పోవుటకు తగిన దానిని విడుదలచేయును,
ఆపుటకు తగినది కానిదానిని, నాశనపరచుటకు వీలుకాని దానిని విడచి వెనుకకు మళ్లును.
మనిషి యొక్క తెరలు దాచడానికి వీలుగా చేయబడినాయి.
పట్టుకొనడానికి వీలుగా, పెంపుచేయడానికి వీలుగా,
వేరుచేయడానికి వీలుగా, స్వేచ్ఛగా వెళ్లడానికి వీలుగా
దాని సైజు మరియు మొత్తమును తగ్గించుటకు వీలుగా,
రంగు లేక దాని అల్లిక, పగటివేళ లేక సాయంసమయములో
పనిచేయు స్థానములో లేక ఖాళీగా విశ్రమించు స్థానములో
నిద్రించుటకు మరియు చురుకుగా పనిచేయుటకు తగినట్లుగా అది తయారు చేయబడినది.
మనుష్యుని తెరలు చాలా మార్పులతో మరియు మెలికలతో నుండును,
అది ఆగుటకు కారణము కావచ్చును,
ఒకానొక స్థలములో నీళ్లు కారుటకు కారణము కావచ్చును.
పట్టబడిన దానిని ఆశ్చర్యముగా చూచెదరు.
వెనుక విడచిపెట్టబడిన పద్ధతిని బట్టి,
ఎక్కువ ఆతిథ్యము పొందగలదు.
మనుష్యుని తెరలు, ఒక పరిశ్రమలో నడుపునట్టి పరిస్థితి కలదు,
పనికి ప్రాధాన్యతకల స్థలములలో గుర్తించునట్టి వాటికంటె,
మనిషి యొక్క పనిముట్లు ఐక్యపరచుచూ, పద్ధతిమార్చుచూ పని చేయుటకు సాధ్యపరచును.
మనుష్యుని తెరలు దీపకాంతిలో కనబడతాయి.
వాటిని వుపయోగించడానికి కనబడుతుంటాయి.
లక్ష్యమును సాధించుటకు, తప్పులు లేకుండా చేయుటకు,
పరిశీలనకు, జరిగించుటకు మరియు బదులుగా వుపయోగించుటకు
లేక బాగుజేయుటకు కనబడతాయి.
మనుష్యుని తెరలు ఆకారములోను, సైజులోను భిన్నంగా ఉంటాయి.
అవి చేయు సేవ ననుసరించి, వాటి నిర్మాణము ఎంపికలను బట్టి
వాటిని కలుపుటలో మరియు తయారీలో,
వాటియొక్క జీవిత చక్రము యొక్క ఉనికిని బట్టి వేర్వేరుగా ఉంటాయి.
మనుష్యుని తెరలు చివరికి ప్రకాశవంతంగా వుంటాయి.
వాటి మెరుపులో మరియు నునుపుదనములో,

వాటి రంగులో, దానియొక్క విశ్లేషణ అంశములో నివ్వబడినవి వరాలలో వైవిధ్యం కలిగివుంటాయి.

చాలా పెద్దవాటిని చేరడానికి వీలుగా అవి చాలా పెద్దవిగా వుంటాయి.

ఇతర పరికరములను లేపుటకు లేక తీసివేయుటకు లేక అమర్చుటకు అనువుగా,

అవగాహనతో కూడిన జ్ఞానమును కోరుటలో, జయించుటకు ప్రయత్నించు నప్పుడు కావలసిన సాంకేతిక నిపుణుల ఆలోచనాసరళిలో, వాటిని నడపు విషయ ములలో,

ఇంజనీరింగ్ యొక్క సంభ్రమంలో,
మనుష్యుని కోరికలు తీర్చుటకు కావలసిన
గనుల త్రవ్వకము అనబడే సంభ్రమంలో అవి ఘనంగా వుండును,
మనుష్యుని తెరలు మనుష్యుని పాదముల చెంతకు అదృష్టమును చేర్చును,
మనుష్యుని చేతికి ఆభరణములను ప్రోగు చేసి యిచ్చును,
మనుష్యుని ముంజేయిపై, మనుష్యుని మెడచుట్టూర,
మనుష్యుని ధనాగారంలోనికి అనేక ఆభరణములను చేర్చును.

మనుష్యుని తెరలు వెంటవెంటనే త్రిప్పి వేయుటకు, దొంగతనపు గుర్తులు చూపుటకు పనికివచ్చును,

మరియొకరి ఉద్దేశమునకు ప్రయోజనకరముగా నాశనము చేయబడ వచ్చును,
మనుష్యుని ఉద్దేశప్రకారము నిలుపుదల చేయవచ్చును,
నీరులేని స్థలములలోనికి లాగబడవచ్చును,
గాలిని చెడగొట్టును,
అజమాయిషీదారుల అలసట వలన,
పనిచేయువారి నిర్లక్ష్యము వలన, కాంక్షపరులైన పనివారిచేత,
అనగా దాని లోటుపాట్లు మరియు సున్నితంగా వుండు ప్రదేశము లెరిగినవారు,
దానిలో కలుగజేసికొనడం ప్రయోజనకరంగా వుంటుందని ఎరిగినవారు లేకపోవుట చేత ఈలాగుజరుగును.

మనుష్యుని తెరలు జ్ఞానమును సంపాదించగలవు మరియు పంచిపెట్టగలవు.

అంగీకారముకొరకు పంపబడువాటిని ఎంపికచేసి, బలంగా చేయవచ్చును మరియు వేరుపరచవచ్చును.

ముందు జరిగిన అంశముల నుండి వచ్చు వినోద సంబంధమైన ఫలితములు రాబట్టును.

ఇప్పటి ప్రత్యేక పరిస్థితిలలో జరుగుతున్నదీ,

వేర్వేరు ప్రాంతములలో అనుకూలతనుబట్టి లేక వైరుధ్యమును బట్టి జరుగుచున్నది.

మనుష్యుని దినములో రావడం మరియు పోవడం అనేవి చాలా తేలిక విషయాలు.

అయితే అవి శాశ్వతంగా అనేక కాలముల వరకు గుర్తుండిపోతాయి.

# దేవుని తెరలు

దేవుని తెరలు, అభిప్రాయంలోను విస్తీర్ణంలోను చాలా ఆశ్చర్యకరంగా వుంటాయి.
దేవుని తెరలు చాలా పనులకు సంబంధించినవై యుండును,
చాలా విషయములు నిర్వర్తించును,
మనుష్యుని అనేక మార్గములను కలిపివేయగల శక్తి కలిగియుండును.
దేవుని తెరలు, ఒక స్థలము అచ్చట పనిచేయుస్థితిని కలిగియుండును.
అవి స్థాపించబడి, ప్రభావ సహితంగా వుంటాయి.
అవి ఖాళీ ప్రదేశములో, భూమి మీద, సముద్రములోను మరియు ఆకాశములో స్థానము కలిగి యుంటాయి.
అవి అన్నీ కలసి మనుష్యుని దృష్టికి కనిపించుచుండును,
కానీ అవి ఏమి సాధించుచున్నవి తెలిసికొనుటకు అవకాశముండదు,
దేవుని తెరలు – తమ యొక్క గొప్పతనమును ప్రదర్శించుటలో పని కలిగి యుండును.
క్రొత్తవి కనుగొనుటకును, సంబంధము పెంచుకొనుటకు,
క్రొత్త ప్రయోజనము కొరకు పరిశోధనల కొరకు ఎదురు చూచుచుండును.
పరిస్థితులను బట్టి దేవుని తెరలు రావచ్చును మరియు పోవచ్చును.
దాని అస్థిత్వము కొరకు ఏర్పరచబడిన కాలమును బట్టి,
దానికి సంబంధించిన ప్రాంతములను బట్టి
దేవుడు పూర్తి చేయవలసిన పెంపుదల కలిగియుండును.
దేవుని తెరలు జీవనంతో పాటు చలనము కలిగియుండును
ప్రకృతిలోపాటు చలనము కలిగియుండును.
దేవుని బలమైన బిడ్డల యొక్క కదలికలను బట్టి చలనములుండును.
నీరు తాను పుట్టిన సముద్రమునకు తిరిగివచ్చుట –
చాలా వేగంగా అడ్డదారులలో సైతము వెళుతుండగా లేక నెమ్మదిగా కట్టవెంబడి పోతుండగా గమనించగలము.
దారిలో అడ్డంగా కన్పిస్తున్న చెట్లను తేలికగా
పడగొడుతూ, అవసరమైనప్పుడు బలముతో ఎదుర్కొంటూ,
దాని నాశనమునకు మార్గమును స్థిరపరచుచున్నవి.
అది కరిగిపోయి, ఎండిపోయే వరకు సూర్యరశ్మి వస్తుండగా,
దానిని మాడ్చి వేడి చేయును,
ఎండబెట్టి దాని ఆకారము లేకుండా చేయును,
ఆ కాలమునకు సంబంధించిన పూలు,
ద్రాక్షతీగలోని పండ్లన్నింటిని,

పొలములలో గల పంటలన్నింటిని కొనిపోవును.

నిప్పుకు సంబంధించినవి, ఎండలో మాడుస్తూ మరియు లేకండా చేస్తూ ఖాళీ చేస్తూ మరియు పునర్జన్మనిస్తూ

మార్చుట మరియు దాని ఉనికి యొక్క పవిత్రతను తిరిగికల్పిస్తూ వున్నది.

మనిషి తగిన జాగ్రత్త, తగిన ఆలోచనాశక్తి లేని పరిస్థితిలో లేకుండా

అచ్చుట పొగ మరియు నిప్పు వలన జీవితకాలపు వివాదము లేకుండా చూచుకొనుటకు,

ఆ మంటలతో నిండియున్న స్థలములో అస్థిపంజరము వలె నున్న దానిని దేవుని తెరలు నడిపించును.

బ్రహ్మాండమైన రూపకల్పన కలిగిన పర్వతములను, ఈ భూకంపములు నాశనము చేస్తుండగా,

తిన్నగానున్న గీతలను, వృత్తాకార గీతలను గమనించి,

గర్విష్ఠులు మరియు ఏడ్చుచున్నవారిని పరిశీలించి –

వారిలో అనైక్యత వలన కలిగిన స్థితిని లేక

ఇచ్చుటకు, వంగిపోవుటకు, విశ్రాంతి తీసికొనుటకు

అనగా కట్టించే లక్షణము, తెలివిలో ఉండవలసింది.

ఆ క్రొవ్వొత్తుల నుండి వెలుగుతున్న వెలుగులు మరియు పొగకు సంబంధించిన విషయాలు నీకు అంగీకారంగా ఉండును.

ఆ ప్రాంతంలోని తక్కువ డిగ్రీల వేడిమి,

మంచు, పొగమంచు, కురుస్తున్న మంచు, వడగళ్లు, హిమపాతములతో కూడిన వాతావరణము దానిని ఘనీభవింపజేస్తుండగా

జారిపడుతున్న మంచు ముక్కలు

కాళ్ల క్రింద పడుతున్న చల్లని ముక్కలు,

ఏమాత్రము చురుకుదనము లేకుండా కాళ్లు స్పర్శ లేనివిగా అవుతుండగా,

చలికి వ్రేళ్లు జేబులలో లేక చేతి ముసుగులలో దాచుకొనడానికి ప్రయత్నిస్తుండగా,

ఆ చలికి ముందుకు పోవలసిన సైకిలును అక్కడ ఆపుతుండగా,

రానున్న వెచ్చని రోజుల కొరకు ఎదురు చూస్తూ నిదురించడానికి ప్రయత్నిస్తుండగా,

ఆ రోజులలో సంతోషము, ఆహ్లాదములు అనుభవించడానికి తిరిగి కార్యక్రమములు ప్రారంభించడానికి తగిన సమయము కొరకు ఎదురు చూస్తారు.

దేవుని తెరలు, పొగమంచుతో కూడిననవై యుండ వచ్చును –

చలి ముదురుతుంది. పర్వతముల మీద మేఘములు ఎగుడు దిగుడుగా కనిపిస్తాయి.

ఒక నదివైపుకు వంగి, దగ్గరలో కనిపించని ప్రదేశమునకు,
ఒక బీచ్ వద్ద నున్న ఇసుక, అక్కడ సమీపంలోని ఇళ్లను మూసి వేసే పరిస్థితులలో,
నీరు చాలా వేగంగా వచ్చి ముంచివేయుట వలన అక్కటి వస్తువులు కనబడనిస్థితి,
వర్షము వెలిసిన తరువాత దేవుని వాగ్దానము ప్రకారము, ఇంద్రధనస్సు కన్పించు రీతిగా,
ప్రజలకు హాని, నిప్పు వలన ఇక ఎన్నడు జరుగదని, ప్రకటించిన దేవుని ప్రకటన కనుగుణంగా అగ్ని కన్పించవచ్చును.
దేవుని తెరలు అనునవి, పరిస్థితులనవగాహన చేసికొని,
తగిన సమయములో ప్రత్యక్షమగు పొగవంటిదిగా నుండును.
అది గాలికి ఎగిరిపడు ధూళితో కూడిన తుఫానువలె, అనగా వ్యవసాయం జరుగని ఖాళీ ప్రదేశంలో, ఎగిరిపడుతున్న దుమ్ముధూళివలె నుండును,
ఒక దేవాలయములో నుండి, తగిన కాలంలో తొలగించబడి, గొప్ప సంభవమును సూచించునట్టి ఒక తెరవలె నుండవచ్చును,
ప్రశాంతతలేని శబ్దములతో నిండుకొనిన స్థలంలో, విన్పించబడునట్టి బూరశబ్దముగా, ఒక మంచి సందేశమును ప్రకటించునదిగా నుండును
ఆకాశములో ఈ దిక్కు నుండి ఆ దిక్కు వరకు వేగంగా ప్రయాణించు కాంతి పుంజమువలె, నాట్యమాడుతున్నట్లు కనిపించే కాంతిగా కన్పించును.
పగ తీర్చుకొనేందుకు, భయంకరమైన చెడును భూమియందంతట విస్తరింప చేయునట్టి విధానముగా నుండవచ్చును.
ఒకానొక స్త్రీ, సముద్రమును ఓదార్చుటకు,
ఆ జలమయ ప్రదేశమును, తీరములను,
పెద్ద అలల రాణిగా నుండి, నిబ్బరము మరియు వేగముకల స్త్రీగా కన్పించును.
దేవుని తెరలు అనునవి తమలోనున్న శక్తి చేత మనుష్యుని అజమాయిషీలో నుండవు,
సూర్యుడు వాటిని కొట్టగలడు,
భూమిని చుట్టివచ్చి, దానియొక్క వస్తువులను, దాని పరిమాణమును
తన అజమాయిషీకి తెచ్చుకొనగలదు ఎందుకంటే
మనిషి భూమి మీద పరిశోధనా యాత్రలను చేసి విషయము సంపాదించగలదు.
నా శక్తికణములతో నడుపబడుతున్న తెరలు, నా ప్రజలచేత అజమాయిషీ చేయబడుచున్నవి.
బాధ్యతకలవిగాను, సత్యమైనవిగాను,
ఆధారపడదగినవిగా మరియు నమ్మకమైనవిగా,
దేవుని మెట్టుకు, ఆయన ఆలోచనకు తగినట్లుగా లోబడియుండును.
దేవుని తెరలు సర్దుబాటు చేసి సరిచేయగలవు.
నిర్వహించగలవు, పరీక్షించగలవు.

భావము నెరిగించి విస్తృతము కాగలవు,
మార్పు చేసి మరల ప్రకటన చేయబడగలవు.
దానిని స్థిరపరచి మరల దేవుని చిత్తమునకు అనువుగా నిర్ణయించగలవు.
ఉపగ్రహములను కనుగొంటున్న మనుష్యుని విజ్ఞాన సంపదగల ఈ కాలంలో,
తెలివి అనునది ప్రోత్సాహము పొందని లేనిదాని కొరకు వెదకని స్థితిలో,
చేస్తున్న పరిశోధనలలో, ఆకాశంలో తమ ప్రయత్నములు చేయడానికి కావలసిన ప్రయోగ విధానములు చేసికొనుటకు అనువుగా నుండును.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# నా వధువు సంఘమును ఇంటికి చేర్చుట

మనుష్యుని ఇంటికి చేర్చుట అనునది దేవునికి సంబంధించినది.
భూమిమీద అతని స్వేచ్ఛాయుత ఆలోచనలతో తిరుగుట
మరియు నిలబడుట,
మనుష్యుడు తన స్థానమును వెదకుటలో నుండునట్టి పూర్వాపాదశయై యున్నది.
దేవుని నక్షత్రముల మీద ఏకాగ్రత నిలుపునట్టి అభివృద్ధి సాధించిన మనిషి యొక్క స్థితి,
స్వర్గంలో వెదకుచూ, తానెక్కడ వుండాలి లేక ఎందుకుండాలి, తెలియని ఆశ్చర్యంలో వుండే మనిషి యొక్క స్థితియై యున్నది.
మనిషిని గృహము చేర్చుట అనునది,

ఒక రక్షణ కల్పించునట్టి ప్రదేశముగా ఊహించవచ్చును,
ప్రేమలేని అసీలమ్ (రక్షణ స్థావరము)గా,
చాలా వేడికలిగిన రక్షణ స్థావరముగా,
అచ్చట ఉండువారిని ఆ స్థావరములోనే బంధించి యుంచినట్లుండునది,
కాలము జరుగకుండా ఆగిపోయినట్లుండు స్థలములో
స్వేచ్ఛాయుత ఆలోచనలకు గౌరవముండునట్టి స్థలములో
అదే విషయము తిరిగి కన్పించే విధంగా ఉండు స్థలములో,
అభివృద్ధి ఏమియు లేనిస్థలములో,
చివరికి చెడ్డపేరు మాత్రమే మిగులునట్టి స్థలములో ఉన్నట్లుండును.

మనిషిని ఇంటికి చేర్చుట అనునది సిద్ధపరచు సమయములో ఒక ఆనందమయ అద్భుతముగా ఉండవచ్చును.

దేవునితో బలమైన సంబంధమును సిద్ధపరచుకొనుచుండగా,
పునరేకీకరణకు బలంగా సిద్ధపడుతున్న పునాది కలిగినదిగా,
దారి చాలా సుగమంగా కన్పిస్తున్నప్పుడు ముందుకు సాగిపోతుండగా,
రోడ్డు ప్రక్క నుండు స్తంభములు తప్పని సరియై కన్పిస్తుండగా,
విశ్వాసము అనునది అంతములేని ప్రయాణమునకు శరీరమును ఆత్మను అంతరంగమును సిద్ధపరచుచుండగా –
ఆ దారిలో అశ్రద్ధ అనునది ఉండదు, ఎందుకనగా స్వతంత్ర భావనలు పూర్తిగా చురుకుదనం సంతరించుకొన్నవి.

మనుష్యుని ఇంటికి చేర్చుట అనునది పరిసరాలలో ఆసక్తికి కేంద్రంగా వుంటుంది,

స్థాపనకు ఆసక్తి కేంద్రంగాను,
ఉండవలసినదానికి, ఉన్నదానికి కేంద్ర బిందువుగాను,

దేవుని యొక్క శ్రద్ధకు కేంద్రంగా విడిచిపెట్టబడు దానిని కలిగియుండి, అనగా వదువు సంఘమునకు మనిషి తన వశములో ఉన్నదానిని వదలి పెట్టునట్టిదిగా నుండును,
మనుష్యుని గృహమునకు చేర్చుట అనునది,
జీవితమును పవిత్రత కలిగిన ఘనతతో కూడినదిగా,
అవుసర మనుకొన్నవిధంగా ఒక వరుసలో
కొన్ని బ్లాకులు నిర్మించుటవలన వచ్చిన ఫలితముగా చెప్పవచ్చును.
మనుష్యుని తన నివాసమునకు తెచ్చుట,
నా వధువు సంఘమునకు అందుబాటులో నుండు స్థలములయందుటకు హెచ్చించబడినది,
నా వధువుకు ఇష్టంగా కల్పించునట్లు జాగ్రత్తగా ఉంచబడినది,
దేవుడు మాత్రమే కలుగజేయు సంపదతో ఎంతో ఖర్చు చేయబడినదిగా నా వధువు సంఘము నిత్యత్వమునకు వచ్చునట్లు, తగిన సంక్షేమము కలుగ జేయునట్లు,
ఒకానొక నివాసములో, స్వేచ్ఛ, సత్యము, నీతిమత్వము అనునవి ప్రవేశ ద్వారముల మీద లిఖించబడియున్న స్థితిని కలిగియున్నట్లుగా నుండును.
నా వధువు సంఘమును గృహమునకు చేర్చుట అనునది, నమూనా యొక్క అద్భుతము,
అనుకూలమైన సౌకర్యమును మించినది,
ఆలోచనలను క్రమపరచు విధానములతో,
పరికరములన్నియు,
అవుసరమైన వస్తువులన్నియు,
జ్ఞానముతో కూడిన తెలివి యంతయు,
హృదయము కోరిన విధముగానడపుటకు స్థిరత్వము కలిగియుండును.
నా వధువు సంఘము ఇంటికి తెచ్చుట అనునది –
శాశ్వతమైన ఆకృతి కలది, దాని శక్తియుక్తులు శాశ్వతము,
అది చూడడానికి శాశ్వతమైనదిగా నుండును.
నా ప్రజలను ప్రోగుచేయుటలో శాశ్వతత్వము కలిగినది.
మూలరాయి ఈనాడు దీవిస్తుండగా, అది శాశ్వతమైన కృపగలది
నా పరిశుద్ధుల చేత నడిపింపబడుచు దానిని నడిపించుచున్నది.
నా వధువు సంఘము యొక్క గృహ రాక అనునది, భోజన సమయములో బానిసత్వము కలిగించదు,
అతి పెద్ద మార్కెట్లలో కొనడానికి నడిపించదు,
నీటిని శుభ్రపరచి తీసికొనవలసిన స్థితికి నడిపించదు,
నిప్పును పెంచడానికి ప్రయత్నించదు.
నా వధువు సంఘము యొక్క గృహ రాక అనునది, వర్ణించునప్పుడు మనిషి యొక్క లక్షణములలో ఉత్తమమైన వాటిని ఎంచుకొనును,

దాని ప్రతిరూపమును వర్ణించుటకు ఆలోచనలను ఉపయోగించుటలోను, సరియైన పదములు వాడుట యందును,

అందమైన అలంకరణలకు మరియు సౌకర్యములకు,
ఖాళీగా విశ్రాంతి తీసికొనునప్పుడు, నేర్చుకొనుచున్నప్పుడు,
పరిశీలించి, గమ్యమును చేరుటలోను,
అన్నీ సాధ్యమైనవిగాను, ఆచరణయోగ్యముగాను ఉండునట్లు ఏర్పాటు చేయబడియుండును.

తమ కన్నులు, పరిశోధనల యొక్క విలువైన రూపములను చూచునట్లు భిన్న దృక్పథములు మరియు భిన్న అవకాశములను కలుగజేయును.

నా వధువు సంఘము యొక్క గృహ రాకడ, పరలోకము యొక్క పాటలను వినిపించజేయును.

భూమికి సంబంధించిన పాటలు,
మనుష్యుని యొక్క పాటలు,
జంతువుల యొక్క పాటలు,
జీవితమునకు సంబంధించిన పాటలు,
నా చర్చిలో ఆ కాలములో పాడునట్టి పాటలు
సిద్ధపాటుకు సంబంధించిన పాటలు
ఆనాడున్న సందర్భమునకు సంబంధించిన అన్ని పాటలు విన్పింప జేయును.

నా వధువు సంఘమును గృహమునకు చేర్చుట అనునది,
దేవుని సన్నిధికి మార్గమును సుగమము చేయును,
త్రి యేక దేవుణ్ణి, ఏకంగాను, విడివిడిగాను,
అందరు ఒకటిగా వుండగా మరియు ఒక్కొక్కరు ప్రత్యేకత కలిగి యున్నట్లుగా,
బోధించుటలోను మరియు ఆరాధించుటలోను,
పొగడ్తలు వాస్తవమైనవిగాను, అంగీకారయోగ్యముగాను వుండునట్లు,
దర్శించునప్పుడు కృతజ్ఞత మరియు వందనము కలిగియుండునట్లునూ,
ఆయన సభాసదుల సమక్షంలో దేవుని ఆరాధించునవిగా నుండును.

నా వధువు సంఘము యొక్క గృహ రాక అనునది,
పనులన్నింటిని ఎరుగును,
అది నెమ్మది నెమ్మదిగా వచ్చు నిశ్శబ్దము వంటిది కాదు,
అది ఎంతో సంతోషము మరియు ఆనందముతో
గౌరవించునప్పుడు కప్పుచున్న వస్త్రము వంటిది.
పూర్తిగా గ్రహించుటకు సిద్ధముగా నుంచబడును.

నా పరిశుద్ధులు, దేవుని ఏర్పాటులోగల, ఐశ్వర్యముతో కూడిన తమ గృహము లకు వచ్చుటకు సిద్ధపరచి యుంచినట్లుండును.

# అదనముగా చేర్చబడినవి (అపెండిక్స్)


| | |
|---|---|
| నా లేఖనముల గ్రంథమును గూర్చిన సాక్ష్యము | 541 |
| ఉపోద్ఘాతము | 544 |
| అంకితము | 545 |
| కృతజ్ఞతలు | 546 |
| వ్యక్తిగత విషయము | 547 |
| పుస్తక పరిచయము | 548 |
| రచనలోని ముఖ్య అంశములు | 549 |
| రచయితను గురించి | 550 |

# నా లేఖనముల గ్రంథమును గూర్చిన సాక్ష్యము

"ఈరోజు
నా లేఖనములు, దానియేలు గ్రంథము,
ప్రకటన గ్రంథము అను వానిని గూర్చిన ఆధ్యాత్మిక విశ్లేషణలతో
జతపరచి తెలుపుటకు
నా సేవకుడైన
ఆంథోనితో
మాట్లాడుచున్నాను.
దానిని ఒక పుస్తకముగా ప్రచురించి,
నా నెట్‌వర్క్ యొక్క e పుస్తకముగా
నా వెబ్‌సైట్ కొరకు సేవకుడైనఆంథోని అందుకొన్న దాని
యంతటిని, ఈనాడు ప్రకటించగోరు చున్నాను.
ఎందుకనగా ఈ లేఖనములు మరియు విశ్లేషణల ద్వారా
నా చిత్తము ప్రకటించబడినది.
నా ప్రజలు సిద్ధపడుటకు ప్రోత్సహించబడుదురు.
మరియు ఈ ప్రపంచములో నున్న ప్రజలు, పరలోక
వాసులుగా నగుటకు ఆహ్వానించబడుచున్నారు.
ఈ మాటలు మనుష్యుని కన్నుల ముందు,
చెవులకు విన్పించునట్లు ఉంచినందున
ఆతనికి ఇవ్వబడినది తృణీకరించలేదు.
ఆతనికి చెప్పబడినది దాటిపోలేదు.
ఆతడు నిర్లక్ష్యము చేసినది వదిలివేయలేదు.
వారికి దర్శన మిచ్చినప్పుడు,
వారి జ్ఞానము ఎదుగుతుంది,
జీవితమునకు గమ్యము నెరుగునట్లు చేయును.
నీతిపరుల ప్రయత్నములు మంచికి తగినట్లు అభివృద్ధి చెందును.
నీతిమంతులు శాంతిని సాధించుటకు ఆయుధముగా నగుదురు.
నిన్నటి పాపములు అంతరించిపోవును.
నీతిమంతులు,
దేవుని అజమాయిషీలో వాగ్దానము చేయబడిన భవిష్యత్తును కలిగి యుంటారు.
ప్రేమ గలవారున్న తోటలోనికి సాగే ప్రయాణము కలిగి యుందురు.
ఇవ్వబడుటకు విలువైన సంపదను కలిగియున్న మంచిపెట్టె తెరువబడుటకు సిద్ధంగా నుండును.
క్షమాపణ నిచ్చుటకు సిద్ధంగ ఉన్నవారితో కలిసే అవకాశం ఉండును.

సాక్ష్యము కలిగి సిద్ధపడి, జమకూడిన కృతజ్ఞతగల జనముతో,
కన్పించబోవునట్టి వాటికొరకుపూర్తి అవగాహన కలిగియుండునట్లుండును.
విశ్వాసము లేనివారితో,
నేను మాటలాడుచున్నాను.
అనుమానపు ముసుగు వెనుక దాగుకొనినవారితో,
ఒక్కక్షణం ఆలోచనారాహిత్యంతో వారికి రావలసిన
వారిని పోగొట్టుకొనేవారితో మాట్టాడుచున్నాను.
అందరికి తెలియాలని,
ఒక నూతన ఆనందాన్ని మీరు పొందాలని,
ఒక నిశ్చయత కలిగిన తెలివైనవారుగా ఉండాలని వారినిగూర్చి తలంచు చున్నాను.
వెదకుచున్నవారు, సత్యమును గ్రహించాలని,
గ్రుడ్డివారు దృశ్యాలు చూడాలని,
చెవిటివారు వినాలని,
మూగవారు మాట్లాడాలని,
రక్షించగల శుద్ధిచేయు రక్తమునుబట్టి పాపి ఆశ్చర్యమును పొందాలి,
మనుష్యుల భాషలలో, పరలోక భాష మాట్లాడగలవారుండునట్లు నేను చేతును.
కనుక ప్రేమమయుడైన దేవుడు – మనిషితో సత్యము మాట్లాడుచున్నాడు.
మనుష్యునితో ఎన్నడు అబద్ధమాడలేదు.
ఎన్నడు అతిశయించలేదు.
నరకపు ద్వారముల వెనుక ఏమున్నదీ ఎన్నడు చెప్పలేదు.
కనుక ప్రేమామయుడైన దేవుడు – లేఖనముల గ్రంథమును మీ ముందుచుచున్నాడు.
అనగా ప్రభువు వెబ్‌సైటులో వుంచిన రీతిగా ఉంచుతున్నాడు.
మనిషి పూర్తిగా అర్థం చేసికొనడానికి,
ప్రశ్నించుకొని, తగినవిధంగా నిర్ణయించుకొని
అవుసరతనుబట్టి అంగీకారము లేక వ్యతిరేకించడం అనువానిని,
ఒకవేళ దానిని స్థిరీకరించును, ఇవియన్నియు
దేవుని ఘనమైన విషయములను గురించినవై యున్నవి.
ఇది అతిథుల కొరకు ఏర్పరచబడిన బల్లవలె నున్నది.
ఇది ఖర్చు పెట్టుటకు తగినదిగాను,
మనిషి నోటికి ఇంపుగాను,
అనేకమందిని పోషించుటకును,

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

దేవుని సన్నిధికి తిరిగి తీసుకొనిరావడానికి,
చనిపోయిన తరువాత జరిగే ప్రయాణము కొరకు మార్పు పొందు నట్లుగా నా మూల్యము అందించబడును.

ఇది దేవుని చేత పూర్తిగా డబ్బిచ్చి కొనబడిన ఒక టిక్కెట్టువలె నున్నది.
యేసు ప్రభువైన

నేను,
ఈనాడు మనుష్యునితో మాట్లాడుచున్నాను.
తాను నిర్ణయించుకొనిన ప్రకారము
మనిషి గమ్యము చేరును.
మనిషి చనిపోగా, అతడు సమాధి నుండి లేపబడును.
మనిషి లేపబడగా,
అతడు న్యాయతీర్పు నొందును.
మనిషి తన స్వీయ స్వేచ్ఛ ననుసరించి జీవించుచుండగా
ఆతని భాష మరియు పనులు అతనికి శిక్ష లేక ఘనత తెచ్చును.
మనిషి దైవ కుమారుని విడిచిపెట్టగా,
తండ్రి ఆ విషయమును ఎరుగును.
మనిషి కుమారుడుగా నుండుటకు తగిన రీతిగా నుండలేని యెడల
అతడు ఆ వనము నుండి వెళ్ళగొట్టబడును
కనుక, యేసు ప్రభువునైన నేను ఈనాడు చెప్పుచున్నది –
ఇతరుల కొరకు ప్రత్యేకించబడిన ప్రదేశములలో మనుష్యుని ఉంచుట అనునది ప్రేమపూర్ణుడైన దేవుని ఉద్దేశము కాదు.”

**10-07-2011న 5.26 - 6.30 మధ్య, ఆదివారంనాడు ప్రభువు నుండి పొందిన వాక్కులు ఇవి.**

# ఉపోద్ఘాతము

ఈ క్రింది చేవ్రాత అంశములు విపులంగా మీముందుంచబడినవి.

ఈ దైవిక అంశములు వేలాది సత్యవాక్యాలములుగా వున్నవి అని గ్రహించ వలయును.

వాటి ఉనికిని బట్టి, అవి ఏవిధంగా గ్రహించబడాలి అనే అంశమును గ్రహించుటకు చాలా జాగ్రత్తగా ధ్యానం చేయాలి. ఎందుకనగా ఈనాటి జనాంగములకు అవి ఎంతో ప్రత్యేకతను సంతరించుచున్నవి.

ఈ విషయములు నాచేత రచించబడినవిగానీ లేక నా యాలోచనలచేత వచ్చినవి గానీ కావని, నేను అందరికి చెప్పుకొంటున్నాను. దానిలో నున్న కొన్ని పదసముదాయ ములు, భావనలు చూచినప్పుడు నాకు ఎంతో ఆశ్చర్యము కలుగుచున్నది. దానిలో ఇవ్వబడిన వివరణలు నా శక్తికి మించినవియై యున్నవి. అంతేగాక, చివరి అంశము లలో కొన్ని మొదటి అంశములకు భిన్నంగా వుండి నాకు ఎంతో ఆశ్చర్యం కలిగిం చాయి. ఈ అంశములు దేనికదే విడివిడిగానున్నట్లుగాక ఒక దానితో మరి యొకటి ఒక పద్ధతిలో అనగా ఒక కథలో ప్రారంభం నుండి చివరి వరకు వుండే సమగ్రత కలిగి కనబడుతుంది. ఒక వరుసలోనున్న అనేక అంశములు ఒకదానికి మరియొకటి సంబంధము కలిగి యుంటున్నవి. వాటిని ఒక వరుసలో, ఒక పద్ధతిలో వరుస సంఖ్యనిస్తూ పొందుపరచాను. ఇది చదువుతున్న వారికి ఉపయోగకరంగా ఉంటుంది.

అసలు విషయ వివరణలలో, లేఖకుడు ప్రారంభించినప్పుడు –

"ప్రభువు చెబుతుండగా నేను వింటున్నాను..." అని వ్రాస్తున్నాడు. అప్పుడు చివరిలో దేవుని అంగీకారము పొందిన తరువాత సమయము, తారీఖు అంతేగాక ఆ చోటు కూడా వున్నది వున్నట్లుగా ఇవ్వబడినది. ఈ పద సముదాయము ప్రతిసారీ వ్రాయవలసిన అవుసరము కనిపించుట లేదు. కనుక దయచేసి దీనిని ఇవ్వబడినదిగా తీసికొనండి.

ఈ పుస్తకములోని విషయములు ఇవ్వబడిన క్రమములో వరుసగా పేర్కొనబడినవి. తరువాత 'అ'కారాది పట్టికలో ఇవ్వబడినవి.

ఒక అంశములో అనేక విషయము లుండవచ్చును. కనుక వానికి ఎక్కువ ప్రాధాన్యత నీయలేదు.

ఈ అంశములు దైవికస్వరముతో, మనసులోనికి సూటిగా వినిపించ బడినవి గనుక దీనిని వ్రాసే క్రమంలో విరామ చిహ్నములు మొదలైనవి మానవపరంగా ఇవ్వబడినవి. దీనిలో ఇవ్వబడిన ప్రతి జాగ్రత్తయు దేవునిచేతనే ఇవ్వబడినది.

అనేక మాటలు శబ్దపరంగా కూడా జాగ్రత్తగా కూర్చబడినవి.

ఈ పుస్తకము యొక్క భాషాపరమైన రూపము మనుష్యుడుగా నా స్వంతమైన మాటలను ఒకరకంగాను, దైవిక శబ్దము నుండి వచ్చిన మాటలను మరియొక విధము గాను వ్రాయబడినవి.

వినుట మరియు వ్రాయుట అను విషయములో లేఖకుడు ఎంతో జాగ్రత్తగా వుండి అమర్చడం జరిగినది. ప్రతి మాటయు దైవిక నడిపింపునుబట్టియే, ఎట్టి చేరికలు, మార్పులు లేకుండా ఇవ్వబడినవి.

ఈ అంశములను తీసికొనుటకు ముందుగానీ, తీసికొనునప్పుడుగానీ, తరువాత గాని ఎట్టి డిక్షనరీ లేక థెసారస్ వాడి యుండలేదు.

2011లో A4లో వున్న అంశములను A5 కొలతగల పుస్తకముగా మార్చి, తేలికగా చదవడానికి ఉపయోగపడేట్లు చేయబడినది.

పేరాలు యథాతథంగా ఇవ్వబడినవి.

పుస్తకము పేజీ ప్రారంభిస్తే, వరుసగా నిరాటంకంగా చివరి వరకు చదువు కుంటూ పోవడానికి వీలుగా నున్నది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# అంకితము

ఈ రెండవ పుస్తకమును కూడా నేను ఆయన నడిపింపునుబట్టి సిద్ధపరచి, ఆయనకు కృతజ్ఞత చెల్లించ బద్ధుడనై యున్నాను.

**మనము తిరిగి గృహమునను చేరుటకు**
**- చేయుచున్న కార్యకలాపముల**
**పట్ల ఇష్టము కలిగిన మన ప్రేమగలట్టి**
**న్యాయమూర్తి యగునట్టి మరియు మన**
**విమోచకుడైనట్టి దేవునికి**
**మనిషి యొక్క భక్తికి పాత్రుడు ఆయన ఒక్కడే గనుక.**

**లేఖకుడు**
**ది అడ్వెంట్ ఛారిటబుల్‌ట్రస్ట్**
**హ్యామిల్టన్, న్యూజిల్యాండ్**
**15-7-2011**

# కృతజ్ఞతలు

ప్రవక్తగాను, అపొస్తలుడుగాను నన్ను కలసికొంటూ ఉండిన నా పాస్టరు మరియు ఆయన భార్యకు నా ప్రత్యేక వందనములు తెలుపుకొంటున్నాను. వారు ఇరువురు అనేక పర్యాయములు తమ ఇంటిలోనికి ఆహ్వానించి, బోధించుటకు, ముఖ్య సన్నివేశములకు హాజరు కావడానికి తోడ్పడ్డారు.

'దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు' అను ఈ గ్రంథము పూర్తి కాకముందే, న్యూజిల్యాండ్‌లోని మరొక ప్రదేశమునకు, షుమారు 21 సంవత్సరముల తరువాత, వారు కదలి వెళ్ళారు.

ఆయన సహకారము, సలహా, ప్రోత్సాహములతోపాటు కొన్నిసార్లు నావైపు ప్రశాంతంగా చూచుట ద్వారానే తప్ప, నా యీ దైవిక నడిపింపు, తేలికగా సాధ్యపడేది కాదు.

నాకు దేవుడిచ్చిన ఆ యంశములను, క్రమంగా ఆయనకు అప్పగించి ఆయన పునశ్చరణకు అనగా 2010 డిశంబరు వరకు ఆయన సహాయము పొందాను. మా సహవాస నాయకత్వము ఎల్లప్పుడు తెలియపరచబడుతున్నది.

ప్రియమైన మన తండ్రియైన దేవుడు, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు, పరిశుద్ధాత్మ యొక్క నడిపింపు ద్వారా, ఈ కుటుంబమును, వీరు చేయుచున్న ప్రతి పనిని దీవించివారికి మేలు కలిగించాలనీ, ఇచ్చట న్యూజిల్యాండును అలాగే ప్రపంచ మంతటిలోను ఆయన రాజ్యమును అభివృద్ధి చేయుటలో వారికి తోడ్పడాలని కాంక్షిస్తున్నాను.

**2008 సెప్టెంబరు 1న సోమవారం గం. 10.30 ని.లకు**
ఆయన రాజ్య పతాకము, మొదటగా,
న్యూజిల్యాండ్‌లోని హ్యామిల్టన్‌లో,
జెండాగా ఎగిరినది.

ఆయన రాజ్య పతాకము భారతదేశము, ఆంధ్రప్రదేశ్‌లో,
తెనాలికి దగ్గరగానున్న బుట్టిపాలెంలో
2011 జూలై 31, ఆదివారం,
రీచింగ్ ఫార్‌వార్డ్ మినిస్ట్రీస్, తెనాలి
వారి సహకారంతో ఎగిరింది.

ప్రభువు యొక్క వెబ్‌సైట్ నుండి

# వ్యక్తిగత విషయము

ఈ పుస్తకం చదువుతున్న మీరు, ఈ పుస్తకంలో మన ప్రభువును, దేవుడు నైన తాను, నీ కొరకు ఈ జీవితంలో మరియు అనంతర జీవితంలో ఆయన ఏమి ఉద్దేశిస్తున్నాడో తెలుపుచున్నాడని పూర్తిగా నమ్ముచున్నాను.

మొదటిపుస్తకంలో నున్న ఘనమైన ఆశ్చర్యకర విషయములు, ఈ పుస్తకంలో కూడా ఉన్నాయి అని నమ్ముచున్నాను. దీనిని కూడా నీ కొరకు ఆవిష్కరిస్తున్నాను.

నీవు కూడా, అవగాహన చేసికొనుట ద్వారా, జ్ఞానము మరియు తెలివి కలిగి యుండుట ద్వారా, ఆహ్లాదము పొందగోరుచున్నాను. అన్ని నామములకు పై నామము గల ప్రేమామయుడగు దేవుని నుండి, అట్టి విశ్వాసమును మీకు కలుగవలెనని కాంక్షిస్తున్నాను.

*అగాపే,*
**ఆంథోని**
**ప్రభువ్వ సేవకుడు మరియు లేఖకుడు.**

# పుస్తక పరిచయము

## 'దేవుడు తన లేఖనముల ద్వారా మాట్లాడుచున్నాడు ప్రభువు యొక్క వైబ్‌సైట్ ద్వారా'

ఈ పుస్తకము నేను చదివిన ఇతర పుస్తకములకు భిన్నమైనది. నాకు సాధారణంగా ఆధ్యాత్మిక పుస్తకములను చదివే అలవాటు లేదు గానీ ఈ పుస్తకము అందుకు భిన్నము. మీకు నిరాశ కలిగించను.

పుస్తకము చదివి ఆనందించాను అని చెబుతున్నాను. దానిని చదవడం ప్రారంభించినప్పుడు అది నన్ను ఆకర్షిస్తుందా అనే అనుమానంతో ఉన్నాను. కానీ అది ఆకర్షించింది. వ్రాయబడిన విధానము పద్యరూపంలో కనబడి, చూడడానికి ఉత్సాహాన్ని కలిగించి, నేను అలవాటుపడియున్న బ్లాక్ రచనకు అనుగుణంగా నాకు ఉత్సాహాన్నిచ్చింది. చాలా చిన్నవి మరియు తేలికగా అర్థమయ్యే వాక్యములుండుట చేత, మనం చదివేటప్పుడు అంశాన్ని మరిచిపోకుండా, వారు వ్రాస్తున్నది ఏమిటి అనేది వివరంగా కనిపిస్తుంది.

ఈ పుస్తకాన్ని ఒకేసారి, మొత్తాన్ని చదివే అవకాశం కలుగలేదు. ఎందుకంటే దీనిలో చాలా ఆహ్లాదకరమైన విషయాలున్నాయి. నేను కొద్దిరోజులలో పూర్తి చేశాను, కానీ చదువుకొనేవారెవరైనా దీనిని రోజువారీ క్రమంలో విడగొట్టుకొంటే మంచిది. అది చక్కనిసంతోషదాయకమైన ఉదయముగా మారుస్తుంది. (రాత్రిపూటైతే కమ్మని నిద్రకు నాంది అవుతుంది.)

మాటలు తేలికగా అర్థమగుట చేత, పెద్ద మాటలు, కష్టమైన మాటలు వాడలేదు గనుక డిక్షనరీ అవుసరముండదు. చదవడం వచ్చిన ప్రతివారు దీనిని చదువవచ్చును.

నేను స్వయంగా మత విశ్వాసం కలిగినవాడను కాను గానీ, ఈ గ్రంథము మన విశ్వామును కట్టే బలమైన శక్తిని కలిగి యున్నది. ఈ ఆధ్యాత్మిక గ్రంథరాజమును సృష్టించిన లేఖకునికి హృదయపూర్వక ప్రశంసలు.

**జెడి**

09-06-2013

# రచనలోని ముఖ్య అంశములు



# రచయితను గురించి

2015 అక్టోబరు 26న వ్రాయబడినది.

ఆంథోని (Anthony) గారి వయస్సు 74 సంవత్సరములు, వారు అడ్రీన్ (Adrienne) గారిని వివాహమాడి గత 51 సంవత్సరాలుగా వివాహ జీవితం గడుపుతున్నారు. వారికి ఐదుగురు బిడ్డలు, అందరికి పెళ్లిళ్లు అయ్యాయి. కారొలిన్, అలన్, మారీ, ఎమ్మా, శారా. పదిమంది మనుమలు, మనుమరాంద్రున్నారు. మ్యాత్యూ, ఎల్లా, ఫిరిప్పా, జొనాతాను, జెరెమి, నేరి, జేకె, బిజోర్న్, గీట్రా, మినాకా వారి పేర్లు.

ఆంథోనిగారు 1940 ప్రాంతంలో న్యూజిల్యాండులోని క్యాంటర్‌బరీకు సంబంధించిన స్ప్రింగ్‌టన్‌లో పుట్టి, 1962 నాటికి క్యాంటర్‌బరీ విశ్వవిద్యాలయంలో కెమిస్ట్రీ, లెక్కలు, సబ్జక్టులతో బి.యస్.సి. పట్టా పొందారు. మొదట్లో ఆయన పారిశ్రామిక రసాయనశాస్త్రవేత్తగా పనిచేసి తరువాత నూనె పరిశ్రమలలో బ్రిటన్, ఆస్ట్రేలియా మరియు న్యూజిల్యాండులలో పనిచేశారు. రసాయనిక పరిశ్రమల్లో అమ్మకాలశాఖలో మంచిపేరు గడించారు.

1976 నాటికి ఆ కుటుంబము ప్లాంటే అగాధమునకు మారారు. ఆంథోని గారు 1990 దశకం వరకు అంతిమ కార్యక్రమ నిర్వహణ సంస్థలో న్యూజిల్యాండు లోని హామిల్టన్‌లో పనిచేశారు. దానిలో ఆయన భాగస్వామిగా ఉన్నారు. ఈ సంస్థకు అనేక ఇతర సంస్థలతో దేశంలోని అనేక ప్రదేశాలలో సంబంధం ఉండేది. ఆంథోని గారు అకౌంటింగ్‌లోను, బిజినెస్ నిర్వహణలోను, కంప్యూటర్ పనులలోను ఎంతో ఎక్కువ అనుభవం గడించారు.

అంతిమ కార్యనిర్వహణసంస్థ నుండి విరమించుకొన్న తరువాత 2000 సంవత్సరములో ఆయన తనకుతాను స్వయంగా ఒక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌ను సిద్ధపరచారు. అది న్యూజిల్యాండు వాతావరణానికి సరిపడేట్లు నిర్వహించారు. దీనిలో జాతీయ ఖ్యాతిని గడించిన ఆంథోనిగారు దీనిలోనుండి కూడా 2007లో విరమణ చేశారు. ఆంథోనిగారు వారి తల్లిదండ్రులతోపాటు మెథడిస్ట్ విశ్వాసంలో ఉండేవారు. ఇంతకుముందు బాప్టిస్టు డినామినేషన్‌లో నుండి తరువాత 1990 నుండి పెంతెకోస్తు విశ్వాసంలో ఉన్నారు.

ఆయన, ఆయన భార్య కలసి ఆసియాఖండంలోని అనేక దేశములను దర్శించారు. 2011, 2012, 2013 సంవత్సరాలలో భారతదేశం వెళ్లి ప్రభువు సేవలో పునీతులైనారు.

# తుదిపలుకులు

## దేవుని రాజ్యము యొక్క పతాకము



"నా రాజ్య పతాకము ఒకప్పుడు కొండపై దూరంగా గ్రుచ్చబడియున్నట్టి వస్తువు.
అది ఇప్పుడు భూమి మీద నిలబెట్టబడినది,
సాతాను యొక్క స్థితి మీద దేవుని విజయ ప్రకటన,
సాతాను కాలములో వానినుండి తీసుకొన్నదానిని చూపుచున్న పరలోకము యొక్క ముద్ర,
దేవుని యొక్క అద్భుతమును మనిషికి ప్రకటించుట.
నా రాజ్యము యొక్క పతాకము ఇప్పటికే జరిగిన మార్పులను సూచించును.
త్వరలో కలుగబోవునవి,
విశ్వాసమును బట్టి వచ్చిన మార్పులను,
నా ఆత్మ ద్వారా సాక్ష్యమిచ్చుటకు వచ్చిన మార్పులను
అనుభవ సాక్ష్యములలో వచ్చిన మార్పులను,
మనుష్యుని నమ్మకములలో వచ్చిన మార్పులను గురించినది.
నా రాజ్య పతాకము , నా రాజ్య విస్తరణ పరిధులను పెంచును.
మానవకోటిలో నా ఉనికి యొక్క గురుతును పెంచును,
రానున్న కాలంలో వచ్చే నా రాజ్యమును గూర్చిన అవగాహనను పెంపు చేయును."

**లేఖకుని అంశము : ప్రభువైన యేసు నుండి, రెండవ గ్రంథము యొక్క ముగిపలుకుల కొరకు 2015 నవంబరు 5 గురువారం 12.04-12.23 మధ్య అందుకొనబడినది.**

# పభువు యొక్క లేఖనములు

ప్రభువు యొక్క లేఖనములు చదవడానికి కష్టమైనవి కావు.
పొందటానికి కష్టమైనవి కావు.
అవి ఆత్మకు గానీ, అంతరంగమునకు గానీ కష్టమైనవి కావు
ప్రభువు యొక్క లేఖనములు ఈ కాలమునకు అవుసరమైన సందేశమును కలిగి యుంటాయి.
మనిషి యొక్క సంపూర్ణ వ్యక్తిత్వమునకు తగిన సందేశము గలవి.
అవి నీతిమార్గమునకు నడిపించునట్టి సందేశము కలిగి యుండును.
ప్రభువు యొక్క లేఖనములు చాలా వైవిధ్యమును కలిగి యుండును.
అవి చాలా పెద్దగా ఉంటాయి.
ఒక క్రొత్తభావనకు తగిన నిర్మాణము కలిగి వైవిధ్యము కలిగి ఉంటాయి.
ప్రభువు యొక్క లేఖనములు అవుసరమైన విలువను కలిగి ఉంటాయి.
మనిషి గౌరవమును ఇనుమడింపజేయుటకు తగియుండును.
అనంతరము చేదుగా అనిపించు అనుభవమును కలిగియుండవు.
ప్రభువు యొక్క లేఖనములు మనిషికి అవశ్యము తెలిసికొనవలసినవి.
అతడు సిద్ధపడుటకుగల ఆవశ్యత కొరకు,
ఆతడు చేయవలసిన నిర్ధారణకు ఉపయోగపడునవి.
తాను ఏమి మార్చుకోగలడు, ఏమి మార్చుకొనలేడు అనునవి తెలిసికొనిన వ్యక్తి, తెలివిగలవాడు.
తనకు ఇవ్వబడిన అవకాశము ఎప్పుడు పోవును లేక ఇంకా పూర్తి అయిపోలేదు అనేవి తెలిసికొన్న వ్యక్తి ధన్యుడు.
ఏఏ ముఖ్య విషయములు, అనుసరించాలి, వేటిని విసర్జించాలి అని తెలిసికొనినవాడు తెలివిగలవాడు.
తాను ఒప్పుకొనవలసినదానిని ఒప్పుకొనువాడు తెలివిగలవాడు.
ఆందోళన కలిగినప్పుడు నిబ్బరముగా ఉన్నవాడు తెలివిగలవాడు.
ఏది పొందదగినదో వెదకువాడు,
రెండవ స్థానము కొరకు ఆశపడనివాడు తెలివైనవాడు.
పనిని వాయిదా వేయుట అను తప్పిదమును గ్రహించువాడు ధన్యుడు.
వాయిదా వేయు మూర్ఖుడు వాయిదా వేయుట గంటల గ్లాసులో ఖాళీ ప్రదేశమును దాటి,
ఇసుక అంతయు పోయిన తరువాత,
మనిషి యొక్క గమ్యమును తనతో తీసికొనివచ్చును.
అట్టి పరిస్థితులలో, వాని పొరబాటు అతనిని క్రింది స్థాయిలోనే యుంచును.
ఆయన భవిష్యత్తు కొరకు ప్రవహిస్తున్న రక్తప్రసరణము వలెనే, ఆ ఇసుక జారిపడుతున్నది అని గ్రహించువాడు ఘనుడు.
ఇసుక సమాధి నుండి పైకి లేచుటకు, తనను సిద్ధపరచుకొనువాడు ధన్యుడు.
ఈ లేఖనములు అతని భవష్యత్తు నిత్యసంతోషంగా ఉండునట్లు సూచించునట్లు ఎరిగి, గ్రహించువాడు ధన్యుడు.
తద్వారా ఒక గొప్ప వాగ్దానము పొందుటకు,
అనగా ఏనాడో ఇవ్వబడిన ఆ వాగ్దానమును పొందుటకు ఇష్టపడువాడు ధన్యుడు.

ISBN: 978-0-9922546-2-9

ఆయన యొక్క ఈ రెండవ పుస్తకము, మనుష్యుని నిజ జీవితములోకి దేవుని గూర్చిన జ్ఞానము పెంపు చేయును. దీనికంటె ముందు ఇవ్వవబడిన "Testimony of My Book of Scrolls" లోని 524 నుండి 526వ పేజీలను కూడా చూడండి. ఈనాటి అంత్యకాలపు జ్ఞానము కొరకు కావలసిన అవగాహన దానియేలు గ్రంథము మరియు ప్రకటన గ్రంథము యొక్క ఆధ్యాత్మిక విశ్లేషణ ఇవ్వబడినది. 530వ పేజీలో గ్రంథ సమీక్షను కూడా దయచేసి చూడండి.